GOVERNMENT OF TAMIL NADU

పన్నెండవ తరగతి

HIGHER SECONDARY SECOND YEAR

వ్యాపార గణకశాస్త్రము

ACCOUNTANCY

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

Government of Tamil Nadu

First Edition - 2021

Revised Edition - 2022

Reprint - 2023, 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training

© SCERT 2021

Printing & Publishing

Tamil NaduTextbook and Educational
Services Corporation

www.textbooksonline.tn.nic.in

విషయసూచిక

వ్యాపార గణకశాస్త్రము

యూనిట్	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
యూనిట్ 1	అసంపూర్తిగా ఉన్న రికార్డుల నుంచి ఖాతాలు (ఒంటి పద్దు విధానం)	01	జూన్
యూనిట్ 2	లాభాపేక్ష లేని సంస్థల ఖాతాలు	39	జూలై
యూనిట్ 3	భాగస్వామ్య సంస్థల ఖాతాలు – మూలసిద్ధాంతములు	81	
యూనిట్ 4	భాగస్వామ్య ఖాతాలలో గుడ్‌విల్	119	ఆగస్టు
యూనిట్ 5	భాగస్తుని ప్రవేశం	137	
యూనిట్ 6	భాగస్తుని విరమణ మరియు మరణము	183	సెప్టెంబరు
యూనిట్ 7	కంపెనీ ఖాతాలు	225	అక్టోబరు
యూనిట్ 8	ఆర్థిక నివేదిక విశ్లేషణ	263	నవంబరు
యూనిట్ 9	నిష్పత్తి విశ్లేషణ	293	
యూనిట్ 10	కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ – టాలీ	327	డిసెంబరు

857JC

అంతర్జాల పుస్తకము

4WSNU

మూల్యాంకనము

Dear Students!

This Accountancy textbook is the source of knowledge to provide you with the basic understanding of Accountancy and to make use of your analytical ability to make you an excellent person in applying the accounting principles to real business situations through various activities given in the textbook.

The book contains 10 units, within which the subdivisions and various student activities are given in an organised way to make learning easy, systematic and a pleasure.

The method of using this book effectively to learn the concepts and methods contained in it and explanation of the important items included in the text book are given below to have a better learning experience.

HOW TO USE THE BOOK

UNITS

Units are the broad divisions of the book which contain several subdivisions in each of them so that the students can have understanding of the specific substance in various parts of Accountancy education. Each unit gives the specialised knowledge on the content discussed. The units are to be learnt in the order given in the book to have continuity of learning and proper understanding of the subject matter.

SUBDIVISIONS

All the 10 units in the textbook have been divided into subdivisions that give the basic theory and practice of Accountancy today in an orderly manner.



LEARNING OBJECTIVES

Learning objectives give the level of knowledge to be attained by the students while learning the contents given in the unit.



POINTS TO RECALL

These help in proper understanding of the unit contents by providing a base for learning by recalling what is learnt earlier.

KEY TERMS

The key terms are the important concepts that the students are to be thorough within each unit. The students must be clear about these concepts to have clarity of thought and an able learning about the subject matter.



This section of the unit gives the various information about the present or past events or useful practices in the field of Accountancy relevant to the subject matter discussed in the specific unit.



STUDENT ACTIVITY

This is an exercise given to the students to do as class work or home work or as field work on the chosen topic in each unit. Accountancy education requires practical exposure to various business environment around the world. Student activity will ensure practical application of the principles learnt in the real business situations and help to develop the analytical and entrepreneurial ability of the students.



This is an online support to enrich learning. Using a smart phone with applied QR code app, the students can have access to short lectures or demonstrations by experts or experienced teachers. This is to be a leisure time exercise or else teachers can display them in class rooms.

POINTS TO REMEMBER

It provides a summary of important subject matter discussed in the unit.

SELF-EXAMINATION QUESTIONS

This section contains theoretical questions and practical problems to be answered by the students. Multiple choice questions help in thorough understanding of the concepts and procedures.



Case study helps in application of accounting principles and practices learnt in real business environment by analysing a particular situation. It enables the students to reach higher levels of knowledge, namely, applying, analysing, evaluating and creating new models.

TO EXPLORE FURTHER

This section enables the students to make a further analysis of the concepts and methods learnt through browsing or learning from the reference books. This again is to enrich learning and to help the students to pursue higher education or professional courses.

GLOSSARY

This section helps in understanding the important terminologies used in the text book through comparison of corresponding Tamil terms.

We wish you a meaningful and successful learning.

Team of Authors.

SCOPE OF ACCOUNTANCY EDUCATION

"Accountancy" as a field of knowledge is all pervasive in nature. It offers enormous opportunities for higher education and employment both in India and abroad. The scope after higher secondary programme in Accountancy is given below:

EDUCATIONAL OPPORTUNITIES

Any of the following Degree Programmes can be pursued by the students both on regular mode and distance education mode	Any of the following professional courses/ programmes	Any of the following programmes in India or abroad after a formal degree programme anywhere in colleges, Universities	Any of the following professional courses/ programmes after a formal degree programme	Any of the research programme after a formal post graduation
• B.Com–Bachelor of Commerce (General) • B.Com–(Hons.) • B.Com–(Accounting & Finance) • B.Com–(Corporate Secretaryship) • B.Com–(Computer Applications) • B.Com–(International Business) • B.Com–(Bank Management) • B.B.A–(Bachelor of Business Administration) • B.B.M–(Bachelor of Bank Management) • B.Com–(Co-operation) • M.Com–(Master of Commerce–Five year Integrated programme)	• CA–Chartered Accountancy • CMA–Cost and Management Accountancy • CS–Company Secretaryship • BL–Bachelor of Law – Five year Integrated Programme • CIMA (Chartered Institute of Management Accountants • ACCA (Association of Chartered Certified Accountants (UK)) • CPA (Certified Public Accountant (USA)) • CFP–Certified Financial Planner(USA)	• M.Com–Master of Commerce • M.Com–(Accounting and Finance) • M.Com–(Corporate Secretaryship) • M.Com– (Computer Applications) • M.Com– (International Business and Banking) • M.Com– (Co operative Management) • M.B.A–Master of Business Administration • M.B.A–(Finance) • M.B.A–(Marketing) • M.B.A–(Human Resource Management) • M.B.A–(Advertisement and Salesmanship) • M.B.A–(Hospital Management) • MHRM (Master of Human Resource Management) • MLM (Master of Labour Management)	• Indian Administrative Service (IAS) • Indian Police Service (IPS) • Indian Foreign Service (IFS) • Indian Revenue Service (IRS) • Indian Audit and Account Service (IA&AS) • B.Ed., (Bachelor of Education) and followed by • M.Ed., (Master of Education) Programmes • PG Diploma programme	• M.Phil– Master of Philosophy • Ph.D– Doctor of Philosophy

EMPLOYMENT OPPORTUNITIES

Accounts assistant	Accountant
Audit assistant	Cost analyst
Investment consultant	Financial advisor
Tax practitioner	Chartered Accountant
Company Secretary	Cost and Management Accountant
Teaching	State and Central Government jobs

Details of some of the professional courses in India

Professional course	Name of the institute	Southern India Regional Office address	Chapters in Tamil Nadu
Chartered Accountancy	The Institute of Chartered Accountants of India www.icai.org	ICAI Bhawan, 122, Mahatma Gandhi Road Post box No.3314 Nungambakkam, Chennai - 600034	Coimbatore Erode Madurai Salem Tiruchirapalli Tirunelveli Tirupur Tuticorin Kanchipuram Kumbakonam Sivakasi
Company Secretaryship	The Institute of company secretaries of India www.icsi.edu	9,Wheat Crofts Road, Nungambakkam, Chennai-600034	Coimbatore Madurai Salem
Cost and Management Accountancy	The Institute of Cost Accountants of India www.icma.in	Southern India Regional Council, CMA Bhawan 4,Montieth Lane, Egmore Chennai - 600008	Coimbatore Erode Madurai Mettur-Salem Nellai-Pearl Neyveli Ranipet-Vellore Tiruchirapalli

SCOPE ABROAD

Accountancy students have a wide range of scope abroad.

1. Higher studies
2. Employment opportunities as
    - Teachers
    - Accountants
    - Auditors
    - Financial consultants
    - Export and Import consultants
    - Tax advisors
    - Project consultants.

వ్యాపార గణకశాస్త్రము

ACCOUNTANCY

TELUGU MEDIUM

యూనిట్

1

అసంపూర్తిగా ఉన్న రికార్డుల నుంచి ఖాతాలు (ఒంటి పద్దు విధానం)

ACCOUNTS FROM INCOMPLETE RECORDS

విషయ సూచిక

1.1 పరిచయం
1.2 అసంపూర్ణ రికార్డుల (ఒంటి పద్దు విధానం) అర్థం
1.3 అసంపూర్ణ రికార్డుల లక్షణాలు
1.4 అసంపూర్ణ రికార్డుల – పరిమితులు
1.5 జంట పద్దు విధానం మరియు అసంపూర్ణ రికార్డుల మధ్య వ్యత్యాసాలు
1.6 అసంపూర్ణ రికార్డుల నుంచి ఖాతాలు తయారీ
1.7 అసంపూర్ణ రికార్డుల నుంచి వ్యవహారాల నివేదిక ద్వారా లాభం లేదా నష్టాన్ని కనుగొనడం.
1.8 అసంపూర్ణ రికార్డుల నుంచి ముగింపు లెక్కలు తయారు చేయడం

గుర్తుచేసుకోవలసిన అంశాలు

అసంపూర్ణ రికార్డుల నుంచి ఖాతాలను నేర్చుకునే ముందు ఈ క్రింది అంశాలను గుర్తుంచుకోవాలి:

- జంట పద్దు విధానం మరియు దాని యొక్క సూత్రాలు
- ఖాతాల రకాలు మరియు అకౌంటింగ్ నియమాలు
- ముగింపు లెక్కలు
- రాని బాకీలు, రాని మరియు సంశయాత్మక బాకీల నిధి, తరుగుదల, మొదలైనవాటిని అసంపూర్ణ రికార్డుల విధానములో ముగింపు లెక్కలలో సర్దుబాటు చేయడం.

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- అసంపూర్ణ రికార్డుల యొక్క లక్షణాలు మరియు పరిమితులను అర్థం చేసుకోవడం.
- అసంపూర్ణ రికార్డుల నుండి వ్యవహారాల నివేదిక ద్వారా లాభనష్టాన్ని తయారు చేయడం.
- అసంపూర్ణ రికార్డుల నుండి ముగింపు లెక్కలు తయారు చేయడం.

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- అసంపూర్ణ రికార్డులు
- వ్యవహారాల నివేదిక
- మొత్తం ఋణగ్రస్తుల ఖాతా
- మొత్తం ఋణదాతల ఖాతా

X0CA1

1.1 పరిచయం (Introduction)

విద్యార్థుల కార్యాచరణ 1.1

సమీపంలోని చిన్న దుకాణాన్ని ఒక గంట పాటు సందర్శించండి. అమ్మకం జరిగిన వెంటనే వారు అమ్మకాన్ని నమోదు చేస్తారా? అతను / ఆమె అమ్మకాలు, ఖర్చులు మరియు లాభాలను ఎలా పర్యవేక్షిస్తారో దాని గురించి అమ్మకపుదారుడు నుండి తెలుసుకోండి.

జంట పద్దు విధానంలో ఖాతా పుస్తకాలను నిర్వహించడం కొన్ని సంస్థలకు తప్పనిసరి అగును. ఉదాహరణకు, భారతదేశంలో, భారతీయ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 128 (1) ప్రకారం కంపెనీలు తమ ఖాతా పుస్తకాలను జంట పద్దు విధానంలో నిర్వహించాలి. అటువంటి సంస్థలు ఖాతా పుస్తకాలను జంట పద్దు విధానంలో మాత్రమే నిర్వహించాలి. ఇతర సంస్థలు జంట పద్దు విధానాన్ని పాటించవచ్చు లేదా పాటించకపోవచ్చు. జంట పద్దు విధానాన్ని ఖచ్చితంగా పాటించని సంస్థలు, యజమానులు మరియు అకౌంటెంట్ల అవసరాలు మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా ఖాతా పుస్తకాలు నిర్వహించబడతాయి. ఖాతా పుస్తకాలను పూర్తిగా జంట పద్దు విధానంలో తయారు చేయబడనప్పుడు, ఆ పుస్తకాలను అసంపూర్ణ రికార్డులు అంటారు.

1.2 అసంపూర్ణ రికార్డుల అర్థం (Meaning of incomplete records)

జంట పద్దు విధానంలో ఖాతా పుస్తకాలు ఖచ్చితంగా నిర్వహించబడనప్పుడు, వాటిని అసంపూర్ణ అకౌంటింగ్ రికార్డులు అంటారు. సాధారణంగా, నగదు ఖాతా మరియు ఖాతాదారులు మరియు రుణదాతల వ్యక్తిగత ఖాతాలు పూర్తిగా నిర్వహిస్తారు మరియు మిగిలిన ఖాతాలను అవసరాన్ని బట్టి నిర్వహిస్తారు.

దీని ప్రకారం, కొన్ని వ్యవహారాలు పూర్తిగా నమోదు చేస్తారు. అనగా వ్యవహారాలకు డెబిట్ మరియు క్రెడిట్ అంశాలు రెండూ నమోదు చేస్తారు. ఉదాహరణకు, ఖాతాదారుల నుండి వచ్చిన నగదు మరియు రుణదాతలకు చెల్లించిన నగదు రెండు అంశాలను నమోదు చేస్తారు. కొన్ని వ్యవహారాలు పాక్షికంగా నమోదు చేస్తారు. అనగా, ఒక అంశం మాత్రమే నమోదు చేస్తారు. ఉదాహరణకు, చెల్లించిన ఖర్చులు నగదు ఖాతాలో మాత్రమే నమోదు చేస్తారు. కొన్ని వ్యవహారాలు పూర్తిగా నమోదు చేయరు, అంటే డెబిట్ మరియు క్రెడిట్ అంశాలు రెండూ నమోదు చేయరు. ఉదాహరణకు, స్థిర ఆస్తులపై తరుగుదల. వీటిని సాధారణంగా అసంపూర్ణ రికార్డులు అంటారు.

ఇది పుస్తక నిర్వహణ యొక్క అసంపూర్ణ మరియు అశాస్త్రీయ మార్గం. దీనిని పుస్తక నిర్వహణలో ఒంటి పద్దు విధానం అని అంటారు.

1.3 అసంపూర్ణ రికార్డుల లక్షణాలు (Features of incomplete records)

అసంపూర్ణ రికార్డుల లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి:

(i) **స్వభావం:** ఈ పద్ధతి అశాస్త్రీయమైనది మరియు సక్రమమైన పద్ధతిలో వ్యవహారాలను నమోదు చేయదు, ఈ పద్ధతిలో అకౌంటింగ్ సూత్రాలను మరియు అకౌంటింగ్ ప్రమాణాలను సరిగ్గా పాటించరు.

(ii) **నిర్వహించబడే ఖాతా రకాలు:** సాధారణంగా, నగదు మరియు వ్యక్తిగత ఖాతాలు మాత్రమే పూర్తిగా నిర్వహిస్తారు. వాస్తవిక ఖాతాలు మరియు నామమాత్రపు ఖాతాలు సరిగ్గా నిర్వహించరు. కొన్ని వ్యవహారాలు పూర్తిగా వదలి వేస్తారు.

(iii) **ఒకే విధంగా లేకపోవడం:** వివిధ సంస్థలలో వ్యవహారాలను నమోదు చేయడానికి ఒకే రకమైన పద్ధతి అవలంభించరు. వివిధ సంస్థలు వారి వ్యవహారాలను వారి అవసరాలు మరియు సౌకర్యాలకు అనుగుణంగా నమోదు చేస్తారు.

(iv) **ఆర్థిక నివేదికలు నిజమైన మరియు ఖచ్చితమైన విలువను సూచించదు:** అసంపూర్ణ సమాచారం మరియు ఖాతాలు తప్పయిన రికార్డుల కారణంగా, ఈ రికార్డుల నుండి కనుగొనబడిన లాభం లేదా నష్టం నమ్మదగినది కాదు. ఇది నిజమైన లాభదాయకతను సూచించకపోవచ్చు. ఆస్తులు మరియు అప్పులు నిజమైన మరియు నిజాయితీ గల ఆర్థిక స్థితిని తెలుసుకోలేము.

(v) **అనువైనది:** జంట పద్దు విధానంలో ఖాతా పుస్తకాలను నిర్వహించడానికి చట్టపరమైన బాధ్యతలేని వ్యాపార సంస్థలు మాత్రమే అసంపూర్ణ రికార్డులను నిర్వహిస్తాయి. అందువలన, ఈ పద్ధతిని చిన్న తరహా వ్యాపార సంస్థలైన సొంత వ్యాపారుల మరియు భాగస్వామ్య సంస్థలు నిర్వహిస్తాయి.

(vi) **వ్యక్తిగత మరియు వ్యాపార వ్యవహారాల కలయిక**: సాధారణంగా, యజమానుల వ్యక్తిగత వ్యవహారాలు వ్యాపార వ్యవహారాలతో కలిసి నమోదు చేస్తారు. ఉదాహరణకు, సొంత అవసరాలకు వస్తువుల కొనుగోలు వ్యాపార కొనుగోలుతో పాటు నమోదు చేస్తారు.

1.4 అసంపూర్ణ రికార్డుల పరిమితులు (Limitations of incomplete records)

అసంపూర్ణ రికార్డుల పరిమితులు క్రింది విధంగా ఉన్నాయి.

(i) **రికార్డులు సరిగ్గా నిర్వహణ లేకపోవడం:** ఈ పద్ధతిలో అశాస్త్రీయంగా మరియు అసంపూర్ణంగా పుస్తకాలను నిర్వహిస్తారు. వాస్తవిక మరియు నామమాత్రపు ఖాతాలు సక్రమంగా నిర్వహించరు.

(ii) **అంకణాను తయారు చేయలేము:** అన్ని అంశాలకు ఖాతాలు నిర్వహించనందున ఖాతా పుస్తకాలు అసంపూర్ణంగా ఉంటాయి. అందువలన, ఖాతాల అంకగణితపు ఖచ్చితత్వాన్ని నిరూపించడానికి అంకణా (ట్రయల్ బ్యాలెన్స్) తయారు చేయలేము.

(iii) **వ్యాపారం యొక్క నిజమైన లాభదాయకతను నిర్ధారించలేము:** అందుబాటులో ఉన్న సమాచారం మరియు అంచనాల ఆధారంగా లాభం కనుగొంటారు. అందువలన, వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను ఖచ్చితంగా తయారు చేయలేనందున నిజమైన లాభాలను నిర్ధారించడం కష్టం.

(iv) **వ్యాపారం యొక్క ఆర్థిక స్థితిని నిర్ధారించడం కష్టం:** సాధారణంగా, అసంపూర్ణ రికార్డుల నుండి ఆస్తులు మరియు అప్పుల అంచనా విలువలు మాత్రమే లభిస్తాయి. అందువలన, ఒక నిర్ధిష్ట తేదీ నాటికి వ్యవహారాల స్థితి లేదా ఆర్థిక స్థితిగతుల యొక్క నిజమైన మరియు న్యాయమైన దృక్పథాన్ని నిర్ధారించడం కష్టం.

(v) **లోపాలు మరియు మోసాలను సులభంగా గుర్తించడం సాధ్యం కాదు:** పాక్షిక రికార్డులు మాత్రమే అందుబాటులో ఉన్నందున, లోపాలు మరియు మోసాలను గుర్తించడానికి ఖాతాల అంతర్గత తనిఖీ నిర్వహించడానికి వీలుకాదు.

(vi) **ప్రభుత్వానికి మరియు ఇతర అధికారులకు ఆమోదయోగ్యం కాదు:** ఈ పద్ధతిలో నిర్వహించబడుతున్న ఖాతాలు అసంపూర్ణంగా ఉన్నందున, ఇవి చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా ఉండకపోవచ్చు. అందువలన, ప్రభుత్వం, పన్ను అధికారులు మరియు ఇతర న్యాయ అధికారులు అసంపూర్ణ రికార్డుల నుండి తయారుచేసిన ఖాతాలను అంగీకరించరు.

1.5 జంట పద్దు విధానము మరియు అసంపూర్ణ రికార్డుల (ఒంటిపద్దు విధానము) మధ్య వ్యత్యాసాలు (Differences between double entry system and incomplete records)

వ్యత్యాసం యొక్క ఆధారం	జంట పద్దు విధానము	అసంపూర్ణ రికార్డులు (ఒంటిపద్దు విధానము)
1. వ్యవహారాలను నమోదు చేయుట	అన్ని వ్యవహారాల డెబిట్ మరియు క్రెడిట్ అంశాలు రెండూ నమోదు చేస్తారు.	అన్ని వ్యవహారాల డెబిట్ మరియు క్రెడిట్ అంశాలు పూర్తిగా నమోదు చేయబడవు. కొన్ని వ్యవహారాలకు రెండు అంశాలు నమోదు చేస్తారు. కొన్ని వ్యవహారాలకు పాక్షికంగా నమోదు చేస్తారు మరియు కొన్ని వ్యవహారాలు నమోదు చేయరు.
2. నిర్వహించబడే ఖాతా రకాలు	వ్యక్తిగత, వాస్తవిక మరియు నామమాత్రపు ఖాతాలు పూర్తిగా నిర్వహిస్తారు.	సాధారణంగా, వ్యక్తిగత మరియు నగదు ఖాతాలు మాత్రమే పూర్తిగా నిర్వహిస్తారు. వాస్తవిక మరియు నామమాత్ర ఖాతాలు పూర్తిగా నిర్వహించరు.
3. అంకణా తయారీ	ఖాతాల పుస్తకాలలో నమోదు చేసిన పద్దుల అంకగణిత ఖచ్చితత్వాన్ని తనిఖీ చేయడానికి అంకణా తయారు చేయవచ్చు.	ఖాతాలు అసంపూర్ణంగా ఉన్నందున ఖాతా పుస్తకాలలో నమోదు చేసిన పద్దుల అంకగణిత ఖచ్చితత్వాన్ని తనిఖీ చేయడానికి అంకణా తయారు చేయడం కష్టం.
4. వాస్తవ లాభనష్టాన్ని నిర్ధారించడం	వాస్తవమైన లాభనష్టాన్ని తెలుసుకోవడానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను తయారు చేయవచ్చు.	పూర్తి సమాచారం అందుబాటులో లేనందున వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను ఖచ్చితముగా తయారు చేయలేము. అందువలన కనుగొనబడిన లాభం లేదా నష్టం ఖచ్చితమైనది కాకపోవచ్చు.
5. ఆర్థిక స్థితిని నిర్ధారించడం	వాస్తవమైన ఆర్థిక స్థితిని తెలుసుకోవడానికి ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయవచ్చు.	ఆస్తులు మరియు అప్పులు కేవలం అంచనాలు మరియు అసంపూర్ణమైనవి కావున ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) ఖచ్చితంగా తయారు చేయలేము మరియు వాస్తవమైన ఆర్థిక స్థితిని నిర్ధారించలేము.
6. అనువైనది	ఇది అన్నీ వ్యాపార సంస్థలకు అనుకూలంగా ఉంటుంది.	ఇది కేవలం చిన్న తరహా సొంత వ్యాపార సంస్థలకు మరియు భాగస్వామ్య సంస్థలకు అనుకూలంగా ఉంటుంది.
7. విశ్వసనీయత	ఇది శాస్త్రీయ విధానం మరియు కొన్ని అకౌంటింగ్ సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. కనుక ఇది విశ్వసనీయమైనది.	ఇది అశాస్త్రీయమైనందున ఇది విశ్వసనీయమైనది కాదు.
8. ఆమోదయోగ్యత	అకౌంటింగ్ రికార్డులు పన్ను అధికారులు మరియు ఆర్థిక సంస్థలతో సహా వినియోగదారులందరికీ ఆమోదయోగ్యమైనవి.	అకౌంటింగ్ రికార్డులు వినియోగదారులందరికీ ఆమోదయోగ్యం కాకపోవచ్చును.

1.6 అసంపూర్ణ రికార్డుల నుంచి ఖాతాలు తయారీ (Accounts from incomplete records)

అసంపూర్ణ రికార్డులను నిర్వహించే సంస్థలకు లాభం లేదా నష్టం మరియు ఆర్థిక పరిస్థితిని గురించి తెలుసుకోవడం చాలా అవసరం. అసంపూర్ణ రికార్డులలో ఉన్న సమాచారం మరియు జ్ఞాపకశక్తి ఆధారంగా లాభం లేదా నష్టాన్ని లెక్కించవచ్చు. ముగింపులోని మూలధనం మరియు ప్రారంభంలోని మూలధనం మధ్య వ్యత్యాసాన్ని లాభంగా పరిగణించవచ్చు. ఎందుకంటే ఆ సంస్థలలో మూలధనంలో లాభం సర్దుబాటు చేయబడుతుంది. అలాగే, అందుబాటులో ఉన్న సమాచారం నుండి తప్పిపోయిన అంశాలను తెలుసుకోవచ్చు. తరువాత ముగింపు లెక్కలు తయారు చేయవచ్చును

1.7 వ్యవహారాల నివేదిక ద్వారా అసంపూర్ణ రికార్డుల నుండి లాభనష్టాన్ని కనుగొనడం (Ascertaining profit or loss from incomplete records through statement of affairs)

ఈ పద్ధతిలో, నిర్ధిష్ట కాలం యొక్క ప్రారంభ మూలధనాన్ని (నికర విలువ) ముగింపు మూలధనంతో పోల్చడం ద్వారా లాభం లేదా నష్టం కనుగొంటారు. మూలధనం విలువ (నికర విలువ) పెరిగినప్పుడు అది లాభంగా పరిగణించబడుతుంది, అయితే మూలధనం విలువ తగ్గినప్పుడు అది నష్టంగా పరిగణించబడుతుంది.

ప్రారంభ మరియు ముగింపు మూలధనాలను ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో మరియు సంవత్సరం చివరిలో వ్యవహారాల నివేధికను తయారు చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. వ్యవహారాల నివేదిక అనేది ఒక నిర్ధిష్ట తేదీన ఆస్తులు మరియు అప్పుల నిల్వలను చూపించే ఒక నివేదిక అగును. లాభాలను నిర్ధారించే ఈ పద్ధతిని వ్యవహారాల నివేదిక పద్ధతి లేదా నికర విలువ పద్ధతి లేదా మూలధన పోలిక పద్ధతి అని కూడా అంటారు.

1.7.1 వ్యవహారాల నివేదిక ద్వారా లాభనష్టాన్ని లెక్కించడం (Calculation of profit or loss through statement of affairs)

ముగింపు మూలధనం మరియు ప్రారంభ మూలధనం మధ్య వ్యత్యాసం వ్యాపారం యొక్క లాభం లేదా నష్టంగా పరిగణించబడుతుంది. వ్యాపారం ప్రారంభం మూలధనం నుండి ఏదైనా డబ్బు తీసుకుంటే మరియు వ్యాపారంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనాన్ని తీసుకువస్తే అవసరమైన సర్దుబాట్లు చేయాలి.

ముగింపు మూలధనాన్ని ఆధారంగా తీసుకొనిన, సంవత్సరంలో చేసిన సొంత వాడకాలను ముగింపు మూలధనంతో చేర్చాలి. ఎందుకంటే సొంత వాడకాలు ముగింపు మూలధనాన్ని తగ్గిస్తుంది. సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనాన్ని తీసివేయాలి. ఎందుకంటే ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ముగింపు మూలధనాన్ని పెంచును. ఇది సర్దుబాటు చేసిన ముగింపు మూలధనాన్ని ఇస్తుంది.

సర్దుబాటు చేసిన ముగింపు మూలధనం = ముగింపు మూలధనం + సొంత వాడకాలు – అదనపు మూలధనం

సర్దుబాటు చేసిన ముగింపు మూలధనాన్ని ప్రారంభ మూలధనంతో పోల్చడం ద్వారా లాభనష్టాన్ని నిర్ధారించవచ్చు. వ్యత్యాసం సానుకూలంగా ఉంటే అది లాభం మరియు ప్రతికూలంగా ఉంటే అది నష్టం.

ముగింపు మూలధనం + సొంత వాడకాలు – అదనపు మూలధనం – ప్రారంభ మూలధనం = లాభం/నష్టం

విద్యార్థుల గమనిక:

ప్రారంభ మూలధనం + అదనపు మూలధనం + లాభం / – నష్టం – సొంత వాడకాలు = ముగింపు మూలధనం

లాభం/నష్టం = ముగింపు మూలధనం + సొంత వాడకాలు – అదనపు మూలధనం – ప్రారంభ మూలధనం

1.7.2 వ్యవహారాల నివేదికను తయారు చేయడం ద్వారా లాభనష్టాన్ని తెలుసుకోవడానికి అనుసరించాల్సిన చర్యలు (Steps to be followed to find out the profit or loss by preparing statement of affairs)

వ్యవహారాల నివేదికను తయారుచేసినప్పుడు లాభనష్టాన్ని తెలుసుకోవడానికి అనుసరించాల్సిన చర్యలు క్రింది విధంగా ఉన్నాయి:

1. ఆస్తులు మరియు అప్పులు ప్రారంభ నిల్వలు తీసుకొని సంవత్సరం ప్రారంభంలో వ్యవహారాల నివేదికను తయారు చేయడం ద్వారా ప్రారంభ మూలధనాన్ని నిర్ధారించండం.
2. తరుగుదల, రాని బాకీలు, చెల్లించవలసిన మరియు ముందుగానే చెల్లించిన ఖర్చులు, రావలసిన ఆదాయం, మూలధనంపై వడ్డి, సొంతవాడకాలపై వడ్డి మొదలైన అన్ని సర్దుబాట్లు చేసిన తరువాత అకౌంటింగ్ వ్యవధి ముగింపులో వ్యవహారాల నివేదికను తయారు చేయడం ద్వారా ముగింపు మూలధనాన్ని నిర్ధారించడం.
3. ముగింపు మూలధనానికి సొంతవాడకాలు (నగదు/వస్తు రూపంలో తీసుకొన్నది) కూడండి.
4. సర్దుబాటు చేసిన ముగింపు మూలధనాన్ని పొందడానికి, ప్రవేశపెట్టిన అదనపు మూలధనం మొత్తాన్ని తీసివేయండి.
5. సర్దుబాటు చేసిన ముగింపు మూలధనం నుండి ప్రారంభ మూలధనాన్ని తీసివేయడం ద్వారా లాభనష్టాన్ని నిర్ధారించవచ్చును.
   (అ) సర్దుబాటు చేసిన ముగింపు మూలధనం ప్రారంభ మూలధనం కంటే ఎక్కువగా ఉంటే, అది లాభాన్ని సూచిస్తుంది.
   (ఆ) సర్దుబాటు చేసిన ముగింపు మూలధనం ప్రారంభ మూలధనం కంటే తక్కువగా ఉంటే, అది నష్టాన్ని సూచిస్తుంది.

లాభనష్టాన్ని తెలుసుకోవడానికి క్రింది నమూనా ఉపయోగించబడుతుంది:

---------- తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
సంవత్సర ముగింపు మూలధనం	xxx
కూడండి: సొంత వాడకాలు (సంవత్సరంలో వాడుకొన్నది)	xxx
	xxx
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	xxx
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	xxx
తీసివేయండి: ప్రారంభ మూలధనం	xxx
సంవత్సరానికి లాభం లేదా నష్టం	xxx

ఉదాహరణ 1

క్రింది వివరాల నుండి లాభనష్టాన్ని లెక్కించండి.

వివరాలు	₹
సంవత్సరంలో ప్రారంభ మూలధనం (ఏప్రిల్ 1, 2016)	2,00,000
సంవత్సరంలో ముగింపు మూలధనం (మార్చి 31, 2017)	3,50,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	70,000
సంవత్సరంలో సొంత వాడకాలు	40,000

జవాబు:

2017, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
ముగింపు మూలధనం (31.3.2017 నాటికి)	3,50,000
కూడండి: సంవత్సరపు సొంత వాడకాలు	40,000
	3,90,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	70,000
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	3,20,000
తీసివేయండి : ప్రారంభ మూలధనం (1.4.2016 నాటికి)	2,00,000
సంవత్సరంలో లాభం	**1,20,000**

ఉదాహరణ 2

క్రింది వివరాల నుండి లాభనష్టాన్ని లెక్కించండి:

వివరాలు	₹
2018, ఏప్రిల్ 1 నాటికి మూలధనం	1,60,000
2019, మార్చి 31 నాటికి మూలధనం	1,50,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	25,000
ఆ సంవత్సరం సొంత వాడకాలు	30,000

జవాబు:

2019, మార్చి 31 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
ముగింపు మూలధనం (31.3.2019 నాటికి)	1,50,000
కూడండి: సంవత్సరపు సొంత వాడకాలు	30,000
	1,80,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	25,000
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	1,55,000
తీసివేయండి: ప్రారంభ మూలధనం (1.4.2018 నాటికి)	1,60,000
సంవత్సరంలో జరిగిన నష్టం	**(–) 5,000**

ఉదాహరణ 3

క్రింది వివరాల నుండి తప్పిపోయిన విలువలను కనుగొనండి:

వివరాలు	₹
31.3.2019 నాటికి ముగింపు మూలధనం	1,90,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	50,000
సంవత్సరంలో సొంత వాడకాలు	30,000
1.4.2018న ప్రారంభ మూలధనం	?
31.3.2019తో అంతమయ్యే సంవత్సరానికి నష్టం	40,000

జవాబు:

2019, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
ముగింపు మూలధనం (31.3.2019 నాటికి)	1,90,000
కూడండి: సంవత్సరపు సొంతవాడకాలు	30,000
	2,20,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	50,000
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	1,70,000
తీసివేయండి : ప్రారంభ మూలధనం (1.4.2018 నాటికి) (తేల్చిన నిల్వ)	**2,10,000**
31.3.2019తో ముగింపు సంవత్సరానికి నష్టం	(–) 40,000

ఉదాహరణ 4:

క్రింది వివరాల నుండి 2018, డిసెంబర్ 31 నాటికి మూలధనాన్ని లెక్కించండి:

వివరాలు	₹
2018,జనవరి 1 నాటికి మూలధనం	27,500
యజమాని యొక్క వ్యక్తిగత ఉపయోగం కోసం తీసుకున్న వస్తువులు	5,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	2,500
ఆ సంవత్సరంలో లాభం	10,000

జవాబు:

2018, డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
ముగింపు మూలధనం (31.3.2018 నాటికి) (తేల్చిన నిల్వ)	**35,000**
కూడండి: సంవత్సరంలో సొంత వాడకాలు (వ్యక్తిగత ఉపయోగం కోసం తీసుకున్న వస్తువులు)	5,000
	40,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	2,500
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	37,500
తీసివేయండి: ప్రారంభ మూలధనం (1.1.2018 నాటికి)	27,500
ఆ సంవత్సరంలో లాభం	10,000

ఉదాహరణ 5:

క్రింది వివరాల నుండి తప్పిపోయిన విలువలను లెక్కించండి:

వివరాలు	₹
2017, ఏప్రిల్1 నాటికి మూలధనం	2,50,000
2018, మార్చి31 నాటికి మూలధనం	2,75,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	30,000
ఆ సంవత్సరంలో లాభం	15,000
సంవత్సరంలో సొంత వాడకాలు	?

జవాబు

2018, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
ముగింపు మూలధనం (31.3.2018 నాటికి)	2,75,000
కూడండి: సంవత్సరంలో సొంత వాడకాలు (తేల్చిన నిల్వ)	**20,000**
	2,95,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	30,000
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	2,65,000
తీసివేయండి: ప్రారంభ మూలధనం (1.4.2017 నాటికి)	2,50,000
ఆ సంవత్సరంలో లాభం	15,000



పై సమస్యలోని ఆ సంవత్సరం చేసిన సొంత వాడకాలు ₹ 20,000 అనుటను, మూలధన ఖాతాను తయారు చేయడం ద్వారా కూడా కనుగొనవచ్చు.

మూలధన ఖాతా

Dr **Cr**

తేదీ	వివరాలు	అ.పు.సం	₹	తేదీ	వివరాలు	అ.పు.సం	₹
2018 మార్చి 31	To సొంత వాడకాల ఖాతా (తేల్చిన నిల్వ)		20,000	2017 ఏప్రిల్ 1	By తెచ్చిన నిల్వ		2,50,000
					By నగదు ఖాతా		30,000
31	To తేల్చిన నిల్వ		**2,75,000**	2018 మార్చి 31	By లాభం		15,000
			2,95,000				2,95,000

1.7.3 వ్యవహారాల నివేదిక (Statement of affairs)

ఒక నిర్దిష్ట తేదీన సంస్థ యొక్క ఆస్తులను మరియు అప్పులను సంక్షిప్తంగా చూపుతూ ఆస్థి అప్పుల పట్టిని పోలి ఉండే నివేదికను వ్యవహారాల నివేదిక అంటారు. ఆస్తుల నిల్వలు కుడి వైపున మరియు అప్పుల నిల్వలు ఎడమ వైపున చూపించాలి. ఒక వ్యాపార సంస్థ యొక్క మూలధనాన్ని ఒక నిర్దిష్ట తేదీన తెలుసుకోవడానికి అసంపూర్ణ రికార్డుల నుండి తయారు చేస్తారు. ఈ నివేదిక ఆస్థి అప్పుల పట్టికను పోలి ఉంటుంది. మొత్తం ఆస్తులు మరియు మొత్తం అప్పుల మధ్య వ్యత్యాసమును మూలధనంగా నిర్ణయిస్తారు.

మూలధనం = ఆస్తులు – అప్పులు

వ్యవహారాల నివేదిక ఆస్తులు మరియు అప్పుల జాబితా అయినప్పటికీ, దీనిని ఆస్థి అప్పుల పట్టి అని వ్యవహరించరు ఎందుకంటే వ్యవహారాల నివేదికలో చూపిన అన్ని ఆస్తులు మరియు అప్పుల విలువలు పూర్తిగా ఆవర్జా నిల్వల నుండి తీసుకువచ్చినవి కావు. కొన్ని అంశాలు నిర్వహించిన ఖాతాల నుండి తీసుకొంటారు, కొన్ని అంశాలు సంబంధిత పత్రాల నుండి మరియు కొన్ని నిల్వలు గుర్తున్న అంశాల అంచనాల నుండి మాత్రమే తీసుకొంటారు.

1.7.4 వ్యవహారాల నివేదిక నమూనా (Format of statement of affairs)

---------- పుస్తకాలలో

---------- తేదీన వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹
వివిధ ఋణదాతలు	xxx	చేతిలో నగదు	xxx
చెల్లించవలసిన బిల్లులు	xxx	బ్యాంకులో నగదు	xxx
చెల్లించవలసిన ఖర్చులు	xxx	వివిధ ఋణగ్రస్తులు	xxx
బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్	xxx	వసూలు బిల్లులు	xxx
మూలధనం (తేల్చిన నిల్వ)	xxx	వర్తకములోని సరకు నిల్వ	xxx
		ముందుగా చెల్లించిన ఖర్చులు	xxx
		స్థిర ఆస్తులు	xxx
	xxx		xxx

ఉదాహరణ 6

2018, డిసెంబర్ 31 నాటికి శాంతి యొక్క నిల్వలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

వివరాలు	₹	వివరాలు	₹
వసూలు బిల్లులు	6,000	వివిధ ఋణదాతలు	25,000
చెల్లించవలసిన బిల్లులు	4,000	సరకు నిల్వ	45,000
యంత్రాలు	60,000	ఋణగ్రస్తులు	70,000
ఫర్నిచర్	10,000	నగదు	4,000

2018, డిసెంబర్ 31 నాటికి వ్యవహారాల నివేదికను తయారు చేయండి మరియు ఆ తేదీ నాటికి మూలధనాన్ని లెక్కించండి.

జవాబు:

శాంతి పుస్తకాలలో

2018, డిసెంబర్ 31 నాటికి వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹
వివిధ ఋణదాతలు	25,000	నగదు	4,000
చెల్లించవలసిన బిల్లులు	4,000	సరకు నిల్వ	45,000
మూలధనం (తేల్చిన నిల్వ)	**1,66,000**	ఋణగ్రస్తులు	70,000
		వసూలు బిల్లులు	6,000
		యంత్రాలు	60,000
		ఫర్నిచర్	10,000
	1,95,000		1,95,000

1.7.5 వ్యవహారాల నివేదిక మరియు ఆస్థి అప్పుల పట్టి మధ్య వ్యత్యాసాలు
(Differences between Statement of affairs and Balance sheet)

వ్యత్యాసం యొక్క ఆధారం	వ్యవహారాల నివేదిక	ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)
1. లక్ష్యం	వ్యాపారం యొక్క మూలధనాన్ని లెక్కించడానికి సాధారణంగా వ్యవహారాల నివేదిక తయారు చేస్తారు.	వ్యాపారం యొక్క ఆర్థిక స్థితిని నిర్ధారించడానికి ఆస్తి అప్పుల పట్టిక తయారు చేస్తారు.
2. అకౌంటింగ్ వ్యవస్థ	జంట పద్దు విధానాన్ని ఖచ్చితంగా పాటించనప్పుడు వ్యవహారాల నివేదిక తయారు చేస్తారు.	జంట పద్దు విధానాన్ని ఖచ్చితంగా నిర్వహించినప్పుడు ఆస్తి అప్పుల పట్టిక తయారు చేస్తారు.
3. తయారీకి ఆధారాలు	ఇది పూర్తిగా ఆవర్జా నిల్వలపై ఆధారంగా ఉండదు. సాధ్యమైనంత వరకు ఆవర్జా నిల్వలు తీసుకుంటారు. కొన్ని వివరాలు సంబంధిత పత్రాల నుండి తీసుకుంటారు. మరియు కొన్ని వివరాలు కేవలం అంచనాల నుండి తీసుకుంటారు.	ఆవర్జా నిల్వల ఆధారంగా దీనిని ప్రత్యేకంగా తయారు చేస్తారు.
4. విశ్వసనీయత	ఇది అసంపూర్ణ రికార్డుల ఆధారంగా తయారు చేస్తారు. కనుక ఇది విశ్వసనీయమైనది కాదు.	జంట పద్దు విధానంలో తయారు చేస్తారు. కనుక ఇది విశ్వసనీయమైనది.
5. తప్పిపోయిన అంశాలు	సంపూర్ణంగా రికార్డులు నిర్వహించరు. కావున తప్పిపోయిన అంశాలను కనుగొనడం కష్టం.	అన్ని వ్యవహారాలకు సంబంధించిన రెండు అంశాలు పూర్తిగా నమోదు చేస్తారు. కనుక తప్పిపోయిన అంశాలను సులభంగా కనుగొనవచ్చు.

ఉదాహరణ 7

2017, ఏప్రిల్ 1న గణేష్ తన వ్యాపారాన్ని ₹ 75,000 మూలధనంతో ప్రారంభించాడు. అతను సరియైన ఖాతా పుస్తకాన్ని నిర్వహించలేదు. 31.03.2018 నాటికి అతని పుస్తకాల నుండి ఈ క్రింది వివరాలు అందుబాటులో ఉన్నాయి.

వివరాలు	₹	వివరాలు	₹
నగదు	5,000	ఋణగ్రస్తులు	16,000
సరకు నిల్వ	18,000	ఋణదాతలు	9,000
వసూలు బిల్లులు	7,000	బ్యాంకులో నగదు	24,000
ఫర్నిచర్	3,000	చెల్లించవలసిన బిల్లులు	6,000
భూమి మరియు భవనాలు	30,000		

ఆ సంవత్సరంలో తన సొంత అవసరాలకు ₹ 15,000 తీసుకొన్నాడు. ఆ సంవత్సరంలో అతను ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 20,000. అతని లాభనష్టాన్ని లెక్కించండి.

జవాబు

2018, మార్చి 31 నాటికి గణేష్ యొక్క వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹
ఋణదాతలు	9,000	నగదు	5,000
చెల్లించవలసిన బిల్లులు	6,000	బ్యాంకులో నగదు	24,000
మూలధనం (తేల్చిన నిల్వ)	**88,000**	సరకు నిల్వ	18,000
		ఋణగ్రస్తులు	16,000
		వసూలు బిల్లులు	7,000
		భూమి మరియు భవనాలు	30,000
		ఫర్నిచర్	3,000
	1,03,000		1,03,000

విద్యార్థులకు గమనిక

ముగింపు మూలధనాన్ని తెలుసుకోవడానికి, 2018, మార్చి 31 నాటికి వ్యవహారాల నివేదిక తయారు చేయండి.

2018, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
31.12.2018 నాటికి ముగింపు మూలధనం	88,000
కూడండి: సంవత్సరంలో సొంత వాడకాలు	15,000
	1,03,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	20,000
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	83,000
తీసివేయండి: 1.4.2017 నాటికి ప్రారంభ మూలధనం	75,000
31.03.2018 సంవత్సరంలో లాభం	8,000

ఉదాహరణ 8

డేవిడ్ సరియైన ఖాతాలను సక్రమంగా నిర్వహించలేదు. అతని రికార్డుల నుండి ఈ క్రింది వివరాలు ఇవ్వబడ్డాయి.

వివరాలు	1.4.2018 ₹	31.3.2019 ₹
నగదు	43,000	29,000
సరకు నిల్వ	1,20,000	1,30,000
ఋణగ్రస్తులు	84,000	1,10,000
వివిధ ఋణదాతలు	1,05,000	1,02,000
ఋణం	25,000	20,000
వ్యాపార ప్రాంగణాలు	2,50,000	2,50,000
ఫర్నిచర్	33,000	45,000

ఆ సంవత్సరం అతను ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 45,000 మరియు తన వ్యాపారం నుండి వ్యక్తిగత ఉపయోగం కోసం అతను నెలకు ₹ 2,500 తీసుకొన్నాడు. పై వివరాలతో లాభనష్టాల నివేదికను తయారు చేయండి.

జవాబు :

ప్రారంభ మూలధనం లెక్కింపు

డేవిడ్ పుస్తకాలలో

2018, ఏప్రిల్ 1 నాటికి వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹
వివిధ ఋణదాతలు	1,05,000	నగదు	43,000
ఋణం	25,000	సరకు నిల్వ	1,20,000
మూలధనం (తేల్చిన నిల్వ)	**4,00,000**	వివిధ ఋణగ్రస్తులు	84,000
		వ్యాపార ప్రాంగణాలు	2,50,000
		ఫర్నిచర్	33,000
	5,30,000		5,30,000

ముగింపు మూలధనం లెక్కింపు

2019, మార్చి 31 నాటికి వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹
వివిధ ఋణదాతలు	1,02,000	నగదు	29,000
ఋణం	20,000	సరకు నిల్వ	1,30,000
		వివిధ ఋణగ్రస్తులు	1,10,000
మూలధనం (తేల్చిన నిల్వ)	**4,42,000**	వ్యాపార ప్రాంగణాలు	2,50,000
		ఫర్నిచర్	45,000
	5,64,000		5,64,000

2019, మార్చి 31 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
31.3.2019 నాటికి ముగింపు మూలధనం	4,42,000
కూడండి: సంవత్సరంలో సొంత వాడకాలు (2,500 × 12)	30,000
	4,72,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	45,000
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	4,27,000
తీసివేయండి: 1.4.2018 నాటికి ప్రారంభ మూలధనం	4,00,000
31.3.2019 సంవత్సరంలో లాభం	**27,000**

విద్యార్థుల కార్యాచరణ 1.2

ఆలోచించండి: ఆ సంవత్సరంలో ₹ 45,000 అదనపు మూలధనం పవేశపెట్టారు. ప్రశ్నలో ఇచ్చిన వివరాలను గమనించండి. అదనపు మూలధనం తీసుకురావాల్సిన అవసరానికి ఏదైనా రెండు కారణాలను గురించి ఆలోచించండి.

ఉదాహరణ 9

అహ్మద్ సరియైన ఖాతాల పుస్తకాలను నిర్వహించలేదు. 2018, మార్చి 31 తో అంతమయ్యే సంవత్సరానికి అతను చేసిన లాభనష్టాన్ని కనుగొనండి.

వివరాలు	1.4.2017 ₹	31.3.2018 ₹
బ్యాంకులో నిల్వ	14,000 (Cr.)	18,000 (Dr.)
చేతిలో నగదు	800	1,500
సరకు నిల్వ	12,000	16,000
ఋణగ్రస్తులు	34,000	30,000
ప్లాంటు	80,000	80,000
ఫర్నిచర్	40,000	40,000
ఋణదాతలు	60,000	72,000

అహ్మద్ తన వ్యక్తిగత ఉపయోగం కోసం ₹ 40,000 తీసుకున్నాడు. అతను తన వ్యాపారాన్ని విస్తరించడానికి అదనంగా మూలధనం ₹ 16,000 ప్రవేశపెట్టాడు. ఋణగ్రస్తులపై 5% ఏర్పాటు చేయాలి. ప్లాంటుపై 10% తరుగుదల కల్పించవలెను.

జవాబు:

ప్రారంభ మూలధనం లెక్కింపు

అహ్మద్ పుస్తకాలలో

2017, మార్చి 31 నాటికి వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹
బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్	14,000	చేతిలో నగదు	800
ఋణదాతలు	60,000	సరకు నిల్వ	12,000
మూలధనం (తేల్చిన నిల్వ)	**92,800**	ఋణగ్రస్తులు	34,000
		ప్లాంటు	80,000
		ఫర్నిచర్	40,000
	1,66,800		1,66,800

ముగింపు మూలధనం లెక్కింపు

2018 మార్చి 31 నాటికి వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹	₹
ఋణదాతలు	72,000	బ్యాంకు నిల్వ		18,000
మూలధనం (తేల్చిన నిల్వ)	**1,04,000**	చేతిలో నగదు		1,500
		సరకు నిల్వ		16,000
		ఋణగ్రస్తులు	30,000	
		తీసివేయండి: సంశయాత్మక బాకీల నిధి 5% ఏర్పాటు	1,500	28,500
		ప్లాంటు	80,000	
		తీసివేయండి: తరుగుదల	8,000	72,000
		ఫర్నిచర్		40,000
	1,76,000			1,76,000

2018, మార్చి 31 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
31.3.2018 నాటికి ముగింపు మూలధనం	1,04,000
కూడండి: సంవత్సరంలో సొంత వాడకాలు	40,000
	1,44,000
తీసివేయండి: సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	16,000
సర్దుబాటు తరువాత ముగింపు మూలధనం	1,28,000
తీసివేయండి: 31.3.2017 నాటికి ప్రారంభ మూలధనం	92,800
31.3.2018 తో అంతమయ్యే సంవత్సరానికి లాభం	**35,200**

1.8 అసంపూర్ణ రికార్డుల నుంచి ముగింపు లెక్కలు తయారు చేయడం (Preparation of final accounts from incomplete records)

ఖాతాల పుస్తకాలు అసంపూర్తిగా ఉన్నప్పుడు, ఆదాయాలు, ఖర్చులు ఆస్తులు మరియు అప్పులకు సంబంధించిన వివరాలు అసంపూర్ణంగా ఉంటాయి. అందువలన, వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయడం కష్టంగా ఉంటుంది. కానీ అందుబాటులో ఉన్న సమాచారంతో, తప్పిపోయిన సమాచారాన్ని కనుగొన్న తర్వాత ముగింపు లెక్కలు తయారు చేయవచ్చు.

1.8.1 అసంపూర్ణ రికార్డుల నుంచి ముగింపు లెక్కలు తయారు చేయడానికి పాటించాల్సిన వివిధ దశలు (Steps to be followed to prepare final accounts from incomplete records)

అసంపూర్ణ రికార్డుల నుంచి ముగింపు లెక్కలు తయారుచేసేటప్పుడు క్రింది దశలను పాటించాలి:

1. ప్రారంభ మూలధనాన్ని నిర్ధారించడానికి, ప్రారంభ వ్యవహారాల నివేదికను తయారు చేయాలి.

2. అందుబాటులో ఉన్న సమాచారంతో తప్పిపోయిన విలువలను కనుగొనండి.

దీన్ని గుర్తించడానికి లేదా ఇప్పటికే ఉన్న విలువలకు అవసరమైన సర్దుబాట్లు చేసిన తర్వాత మెమోరాండం ఖాతాలను తయారు చేయవచ్చు. ఉదాహరణకి,

(అ) నగదు కొనుగోలు, నగదు అమ్మకాలు మొదలైన తప్పిపోయిన సమాచారాన్ని కనుగొనడానికి నగదు పుస్తకాన్ని తయారు చేయడం అవసరం కావచ్చు.

(ఆ) మొత్తం ఋణగ్రస్తుల ఖాతా మరియు మొత్తం ఋణదాతల ఖాతాను వరుసగా తయారు చేయడం ద్వారా, అరువు అమ్మకాలు మరియు అరువు కొనుగోళ్లను కనుగొనవచ్చు .

(ఇ) వసూలు బిల్లులు మరియు చెల్లించవలసిన బిల్లుల నిల్వలను తెలుసుకోవడానికి వసూలు బిల్లులు ఖాతా మరియు చెల్లించవలసిన బిల్లుల ఖాతాలను వరుసగా తయారు చేయడం ద్వారా నిర్ధారించవచ్చు.

3. చివరి దశ వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయడం.

ముఖ్యమైన ఖాతాల నమూనాలు, అంటే మొత్తం ఋణగ్రస్తుల ఖాతా, వసూలు బిల్లుల ఖాతా, మొత్తం ఋణదాతల ఖాతా మరియు చెల్లించవలసిన బిల్లుల ఖాతా క్రింద ఇవ్వబడ్డాయి:

(i) మొత్తం ఋణగ్రస్తుల ఖాతా యొక్క నమూనా

Dr **మొత్తం ఋణగ్రస్తుల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ (ప్రారంభ నిల్వ)	xxx	By నగదు ఖాతా (వచ్చిన నగదు)	xxx
		By బ్యాంకు ఖాతా (వచ్చిన చెక్కులు)	xxx
To అమ్మకాల ఖాతా (అరువు అమ్మకాలు)	xxx	By అనుమతించిన డిస్కౌంట్ ఖాతా	xxx
To బ్యాంకు ఖాతా (అనాదరణకు గురైన చెక్కు)	xxx	By అమ్మకాలు వాపస్సు ఖాతా	xxx
To వసూలు బిల్లులు ఖాతా (అనాదరణకు గురైన బిల్లులు)	xxx	By రాని బాకీలు ఖాతా	xxx
		By వసూలు బిల్లుల ఖాతా (వచ్చిన బిల్లులు)	xxx
		By తేల్చిన నిల్వ (ముగింపు నిల్వ)	xxx
	xxx		xxx

ఉదాహరణ 10

క్రింది వివరాల నుండి అరువు అమ్మకాలను కనుగొనండి:

	₹
2018, జనవరి 1న ఋణగ్రస్తులు	40,000
రుణగ్రస్తులు నుండి వచ్చిన నగదు	1,00,000
అనుమతించిన డిస్కౌంట్	5,000
అమ్మకాలు వాపస్సు	2,000
2018, డిసెంబర్ 31న ఋణగ్రస్తులు	60,000

జవాబు:

మొత్తం ఋణగ్రస్తులు ఖాతా

Dr **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	40,000	By నగదు ఖాతా (స్వీకరించినది)	1,00,000
To అమ్మకాల ఖాతా (అరువు)	**1,27,000**	By అనుమతించిన డిస్కౌంట్ ఖాతా	5,000
(తేల్చిన నిల్వ)		By అమ్మకాల వాపస్సుల ఖాతా	2,000
		By తేల్చిన నిల్వ	60,000
	1,67,000		1,67,000

ఉదాహరణ 11:

క్రింది వివరాల నుండి సంవత్సరంలో చేసిన మొత్తం అమ్మకాలను కనుగొనండి.

	₹
2018, ఏప్రిల్ 1న ఋణగ్రస్తులు	50,000
సంవత్సరంలో ఋణగ్రస్తుల నుండి వచ్చిన నగదు	1,50,000
అమ్మకాల వాపస్సులు	15,000
రాని బాకీలు	5,000
2019, మార్చి 31న ఋణగ్రస్తులు	70,000
నగదు అమ్మకాలు	1,40,000

మొత్తం ఋణగ్రస్తులు ఖాతా

Dr **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	50,000	By నగదు ఖాతా	1,50,000
To అమ్మకాల ఖాతా (అరువు)	**1,90,000**	By అమ్మకాల వాపస్సుల ఖాతా	15,000
(తేల్చిన నిల్వ)		By రాని బాకీలు ఖాతా	5,000
		By తేల్చిన నిల్వ	70,000
	2,40,000		2,40,000

మొత్తం అమ్మకాలు = నగదు అమ్మకాలు + అరువు అమ్మకాలు
= ₹ 1,40,000 + ₹ 1,90,000
= ₹ 3,30,000

(ii) వసూలు బిల్లుల ఖాతా నమూనా (Format of bills receivable account)

Dr **వసూలు బిల్లుల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ (ప్రారంభ నిల్వ)	xxx	By నగదు / బ్యాంకు ఖాతా (వసూలు బిల్లులు అదరణ)	xxx
To వివిధ ఋణగ్రస్తుల ఖాతా (ఆ సంవత్సరంలో వచ్చిన వసూలు బిల్లులు)	xxx	By వివిధ ఋణగ్రస్తుల ఖాతా (అనాదరణకు గురైన వసూలు బిల్లులు)	xxx
		By తేల్చిన నిల్వ (ముగింపు నిల్వ)	xxx
	xxx		xxx

ఉదాహరణ 12:

క్రింది వివరాల నుండి, వసూలు బిల్లులను తయారు చేయండి మరియు ఋణగ్రస్తులు నుండి వచ్చిన బిల్లులను లెక్కించండి.

వివరాలు	₹
ప్రారంభ వసూలు బిల్లులు	20,000
ముగింపు వసూలు బిల్లులు	30,000
వసూలు బిల్లులు నుండి వచ్చిన నగదు	60,000
అనాదరణకు గురైన వసూలు బిల్లులు	5,000

జవాబు

Dr **వసూలు బిల్లుల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	20,000	By నగదు ఖాతా	60,000
To ఋణగ్రస్తులు ఖాతా	**75,000**	By ఋణగ్రస్తులు ఖాతా	5,000
(సంవత్సరంలో తీసుకొన్న వసూలు బిల్లులు – తేల్చిన నిల్వ)		(అనాదరణకు గురైన వసూలు బిల్లులు)	
		By తేల్చిన నిల్వ	30,000
	95,000		95,000

ఉదాహరణ 13:

కింది వివరాల నుండి, మొత్తం అమ్మకాలను లెక్కించండి.

వివరాలు	₹
2017, ఏప్రిల్ 1న ఋణగ్రస్తులు	1,50,000
2017, ఏప్రిల్ 1న వసూలు బిల్లులు	40,000
ఋణగ్రస్తుల నుంచి వచ్చిన నగదు	3,90,000
వసూలు బిల్లుల నుండి వచ్చిన నగదు	90,000
అనాదరణకు గురైన వసూలు బిల్లులు	10,000
అమ్మకాల వాపసులు	40,000
2018, మార్చి 31న వసూలు బిల్లులు	30,000
2018, మార్చి 31న వివిధ ఋణగ్రస్తులు	1,30,000
నగదు అమ్మకాలు	2,00,000

జవాబు

Dr **వసూలు బిల్లుల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	40,000	By నగదు ఖాతా	90,000
To ఋణగ్రస్తులు ఖాతా (సంవత్సరంలో తీసుకొన్న వసూలు బిల్లులు – తేల్చిన నిల్వ)	**90,000**	By ఋణగ్రస్తులు ఖాతా (అనాదరణకు గురైన వసూలు బిల్లులు)	10,000
		By తేల్చిన నిల్వ	30,000
	1,30,000		1,30,000

Dr **మొత్తం ఋణగ్రస్తుల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	1,50,000	By నగదు ఖాతా	3,90,000
To వసూలు బిల్లులు ఖాతా (అనాదరణకు గురైనది)	10,000	By అమ్మకాలు వాపసుల ఖాతా	40,000
To అమ్మకాల ఖాతా (అరువు) (తేల్చిన నిల్వ)	4,90,000	By వసూలు బిల్లులు ఖాతా (బిల్లులు స్వీకరణ)	90,000
		By తేల్చిన నిల్వ	**1,30,000**
	6,50,000		6,50,000

మొత్తం అమ్మకాలు = నగదు అమ్మకాలు + అరువు అమ్మకాలు = ₹ 2,00,000 + ₹ 4,90,000 = ₹ 6,90,000.

(iii) మొత్తం రుణదాతల ఖాతా నమూనా

Dr **మొత్తం రుణదాతల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించినది)	xxx	By తెచ్చిన నిల్వ	xxx
To బ్యాంకు ఖాతా (చెక్కులు చెల్లించింది)	xxx	(ప్రారంభ నిల్వ)	
To చెల్లింపు బిల్లుల ఖాతా		By కొనుగోలు ఖాతా	xxx
(బిల్లులు అంగీకరించినది)	xxx	(అరువు కొనుగోలు)	
To వచ్చిన డిస్కౌంట్ ఖాతా	xxx	By బ్యాంకు ఖాతా	xxx
To కొనుగోలు వాపసుల ఖాతా	xxx	(అనాదరణకు గురైన చెక్కులు)	
To తేల్చిన నిల్వ	xxx	By చెల్లింపు బిల్లుల ఖాతా	xxx
(ముగింపు నిల్వ)		(అనాదరణకు గురైనది)	
	xxx		xxx

ఉదాహరణ 14:

క్రింది వివరాల నుండి, అరువు కొనుగోళ్లను లెక్కించండి.

వివరాలు	₹
2018, ఏప్రిల్ 1న రుణదాతలు	50,000
కొనుగోలు వాపసులు	6,000
రుణదాతలకు చెల్లించిన నగదు	1,60,000
2019, మార్చి 31న రుణదాతలు	70,000

జవాబు

Dr **మొత్తం రుణదాతల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించినది)	1,60,000	By తెచ్చిన నిల్వ	50,000
To కొనుగోలు వాపసుల ఖాతా	6,000	By అరువు కొనుగోలు ఖాతా	**1,86,000**
To తేల్చిన నిల్వ	70,000	(తేల్చిన నిల్వ)	
	2,36,000		2,36,000

(iv) చెల్లింపు బిల్లుల ఖాతా నమూనా

Dr **చెల్లింపు బిల్లుల ఖాతా** **Cr**

విపరాలు	₹	విపరాలు	₹
To నగదు / బ్యాంకు ఖాతా (చెల్లింపు బిల్లులు చెల్లించిన)	xxx	By తెచ్చిన నిల్వ (ప్రారంభ నిల్వ)	xxx
To వివిధ ఋణదాతల ఖాతా (అనాదరణకు గురైన చెల్లింపు బిల్లులు)	xxx	By వివిధ ఋణదాతల ఖాతా (అంగీకరించిన బిల్లులు)	xxx
To తేల్చిన నిల్వ (ముగింపు నిల్వ)	xxx		
	xxx		xxx

ఉదాహరణ 15:

క్రింది వివరాల నుండి మొత్తం కొనుగోలును లెక్కించండి.

విపరాలు	₹
2017, ఏప్రిల్ 1న వివిధ ఋణదాతలు	75,000
2017, ఏప్రిల్ 1న చెల్లింపు బిల్లులు	60,000
ఋణదాతలకు చెల్లించిన నగదు	3,70,000
చెల్లింపు బిల్లుల కోసం చెల్లించినది	1,00,000
కొనుగోలు వాపసు	15,000
నగదు కొనుగోలు	3,20,000
2018, మార్చి 31న ఋణదాతలు	50,000
2018, మార్చి 31న చెల్లింపు బిల్లులు	80,000

జవాబు:

Dr **చెల్లింపు బిల్లుల ఖాతా** **Cr**

విపరాలు	₹	విపరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించిన బిల్లులు)	1,00,000	By తెచ్చిన నిల్వ	60,000
To తేల్చిన నిల్వ	80,000	By వివిధ ఋణదాతల ఖాతా (అంగీకరించిన బిల్లులు – తేల్చిన నిల్వ)	**1,20,000**
	1,80,000		1,80,000

Dr **మొత్తం రుణదాతల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించినది)	3,70,000	By తెచ్చిన నిల్వ	75,000
To కొనుగోలు వాపసుల ఖాతా	15,000	By కొనుగోలు ఖాతా (అరువు)	**4,80,000**
To చెల్లింపు బిల్లుల ఖాతా (అంగీకరించిన బిల్లులు)	1,20,000	(తేల్చిన నిల్వ)	
To తేల్చిన నిల్వ	50,000		
	5,55,000		5,55,000

మొత్తం కొనుగోలు = నగదు కొనుగోలు + అరువు కొనుగోలు

= ₹ 3,20,000 + ₹ 4,80,000 = ₹ 8,00,000

ఉదాహరణ 16:

క్రింది వివరాల నుండి మొత్తం ఋణగ్రస్తుల ఖాతా, మొత్తం ఋణదాతల ఖాతా, వసూలు ఖాతా మరియు చెల్లింపు బిల్లుల ఖాతా తయారు చేయడం ద్వారా అరువు అమ్మకాలు మరియు అరువు కొనుగోలు లెక్కించండి.

వివరాలు	ప్రారంభ ₹	ముగింపు ₹
ఋణగ్రస్తులు	60,000	55,000
వసూలు బిల్లులు	5,000	1,000
ఋణదాతలు	25,000	28,000
చెల్లింపు బిల్లులు	2,000	3,000
ఇతర సమాచారం:		
ఋణగ్రస్తుల నుండి వచ్చిన నగదు		1,30,000
ఖాతాదారులకు అనుమతించిన డిస్కౌంట్		5,500
ఋణదాతలకు చెల్లించిన నగదు		70,000
సరఫరాదారులు అనుమతించిన డిస్కౌంట్		3,500
చెల్లింపు బిల్లులకు చెల్లించిన నగదు		7,000
వసూలు బిల్లుల కొరకు వచ్చిన నగదు		14,000
అనాదరణకు గురైన వసూలు బిల్లులు		1,200
రాని బాకీలు		3,500

జవాబు

వసూలు బిల్లుల ఖాతా

Dr Cr

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	5,000	By నగదు ఖాతా	14,000
		By ఋణగ్రస్తులు ఖాతా (అనాదరణకు గురైన వసూల బిల్లులు)	1,200
To ఋణగ్రస్తులు ఖాతా (వసూలు బిల్లులు – తేల్చిన నిల్వ)	**11,200**		
		By తేల్చిన నిల్వ	1,000
	16,200		16,200

మొత్తం ఋణగ్రస్తుల ఖాతా

Dr Cr

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	60,000	By నగదు ఖాతా (స్వీకరించినది)	1,30,000
To వసూలు బిల్లుల ఖాతా (అనాదరణకు గురైనది)	1,200	By అనుమతించిన డిస్కౌంట్ ఖాతా	5,500
To అమ్మకాల ఖాతా (అరువు)	**1,44,000**	By రాని బాకీలు ఖాతా	3,500
(తేల్చిన నిల్వ)		By వసూలు బిల్లుల ఖాతా (వచ్చిన వసూలు బిల్లులు)	11,200
		By తేల్చిన నిల్వ	55,000
	2,05,200		2,05,200

చెల్లింపు బిల్లుల ఖాతా

Dr Cr

వివరాలు	₹	వివరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించిన బిల్లులు)	7,000	By తెచ్చిన నిల్వ	2,000
To తేల్చిన నిల్వ	3,000	By వివిధ ఋణదాతల ఖాతా (బిల్లులు అంగీకరించినది – తేల్చిన నిల్వ)	**8,000**
	10,000		10,000

Dr **మొత్తం ఋణదాతల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించినది)	70,000	By తెచ్చిన నిల్వ	25,000
To స్వీకరించిన డిస్కౌంట్ ఖాతా	3,500	By కొనుగోలు ఖాతా (అరువు) (తేల్చిన నిల్వ)	**84,500**
To చెల్లింపు బిల్లుల ఖాతా (బిల్లులు అంగీకరించినది)	8,000		
To తేల్చిన నిల్వ	28,000		
	1,09,500		1,09,500

ఉదాహరణ 17:

అసంపూర్ణ రికార్డులను నిర్వహించే అబ్దుల్ యొక్క ఈ క్రింది వివరాల నుండి, 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాను మరియు అదే తేదీ నాటికి ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

వివరాలు	1.4.2017 ₹	31.3.2018 ₹
సరుకు నిల్వ	1,00,000	50,000
వివిధ ఋణగ్రస్తులు	2,50,000	3,50,000
నగదు	25,000	40,000
ఫర్నిచర్	10,000	10,000
వివిధ ఋణదాతలు	1,50,000	1,75,000

ఇతర వివరాలు:

	₹		₹
సొంతవాడకాలు	40,000	ఋణగ్రస్తులు నుండి స్వీకరించిన నగదు	5,35,000
స్వీకరించిన డిస్కౌంట్	20,000	ఇతర ఖర్చులు	30,000
అనుమతించిన డిస్కౌంట్	25,000	1.4.2017 నాటికి మూలధనం	2,35,000
ఋణదాతలకు చెల్లించిన నగదు	4,50,000		

జవాబు

Dr **మొత్తం ఋణగ్రస్తుల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	2,50,000	By నగదు ఖాతా (స్వీకరించినది)	5,35,000
To అమ్మకాల ఖాతా (అరువు) (తేల్చిన నిల్వ)	**6,60,000**	By అనుమతించిన డిస్కౌంట్ ఖాతా	25,000
		By తేల్చిన నిల్వ	3,50,000
	9,10,000		9,10,000

Dr **మొత్తం ఋణదాతల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించినది)	4,50,000	By తెచ్చిన నిల్వ	1,50,000
To స్వీకరించిన డిస్కౌంట్ ఖాతా	20,000	By కొనుగోలు ఖాతా (అరువు)	**4,95,000**
To తేల్చిన నిల్వ	1,75,000	(తేల్చిన నిల్వ)	
	6,45,000		6,45,000

అబ్దుల్ పుస్తకాలలో

Dr **2018, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To ప్రారంభ సరుకు నిల్వ	1,00,000	By అమ్మకాలు	6,60,000
To కొనుగోలు	4,95,000	By ముగింపు సరుకు	50,000
To స్థూల లాభం	**1,15,000**		
	7,10,000		7,10,000
To అనుమతించిన డిస్కౌంట్	25,000	By స్థూల లాభం	1,15,000
To ఇతర ఖర్చులు	30,000	By స్వీకరించిన డిస్కౌంట్	20,000
To నికర లాభం	**80,000**		
(మూలధన ఖాతాకు మళ్లింపు)			
	1,35,000		1,35,000

2018, మార్చి 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
వివిధ ఋణదాతలు		1,75,000	నగదు	40,000
మూలధనం	2,35,000		ఫర్నిచర్	10,000
కూడండి: నికర లాభం	80,000		సరకు నిల్వ	50,000
	3,15,000		వివిధ ఋణగ్రస్తులు	3,50,000
తీసివేయండి: సొంతవాడకాలు	40,000	2,75,000		
		4,50,000		4,50,000

ఉదాహరణ 18:

భారతి జంట పద్ధు విధానంలో తన ఖాతాల పుస్తకాలను నిర్వహించలేదు. క్రింది వివరాల నుండి 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆ తేదీ నాటికి ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

నగదు పుస్తకం

Dr **Cr**

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ	32,000	By కొనుగోలు ఖాతా	56,000
To అమ్మకాల ఖాతా	1,60,000	By రుణదాతల ఖాతా	80,000
To ఋణగ్రస్తుల ఖాతా	1,20,000	By సాధారణ ఖర్చుల ఖాతా	24,000
		By వేతనాల ఖాతా	10,000
		By తేల్చిన నిల్వ	1,42,000
	3,12,000		3,12,000

ఇతర సమాచారం:

వివరాలు	1.4.2018 ₹	31.3.2019 ₹
సరకు నిల్వ	40,000	60,000
ఋణగ్రస్తులు	38,000	?
ఋణదాతలు	58,000	52,000
యంత్రము	1,70,000	1,70,000

అదనపు సమాచారం: ₹

(i) అరువు కొనుగోలు 74,000

(ii) అరువు అమ్మకాలు 1,40,000

(iii) ప్రారంభ మూలధనం 2,22,000

(iv) యంత్రంపై సంవత్సరానికి 10% తరుగుదల

జవాబు

భారతి పుస్తకాలలో

మొత్తం ఋణగ్రస్తుల ఖాతా

Dr **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	38,000	By నగదు ఖాతా (స్వీకరించినది)	1,20,000
To అమ్మకాల ఖాతా (అరువు)	1,40,000	By తేల్చిన నిల్వ (తేల్చిన నిల్వ)	**58,000**
	1,78,000		1,78,000
To తెచ్చిన నిల్వ	58,000		

Dr **2019, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా** **Cr**

వివరాలు		₹	వివరాలు		₹
To ప్రారంభ సరకు నిల్వ		40,000	By అమ్మకాలు		
To కొనుగోలు			నగదు	1,60,000	
నగదు	56,000		అరువు	1,40,000	3,00,000
అరువు	74,000	1,30,000	By ముగింపు సరకు నిల్వ		60,000
To వేతనాలు		10,000			
To స్థూల లాభం (తేల్చిన నిల్వ)		**1,80,000**			
		3,60,000			3,60,000
To సాధారణ ఖర్చులు		24,000	By స్థూల లాభం (తెచ్చిన నిల్వ)		1,80,000
To యంత్రంపై తరుగుదల		17,000			
To నికర లాభం		**1,39,000**			
(మూలధన ఖాతాకు మళ్లింపు)					
		1,80,000			1,80,000

2019, మార్చి 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధనం	2,22,000		నగదు		1,42,000
కూడండి: నికర లాభం	1,39,000	3,61,000	సరకు నిల్వ		60,000
వివిధ ఋణదాతలు		52,000	వివిధ ఋణగ్రస్తులు		58,000
			యంత్రాలు	1,70,000	
			తీసివేయండి: తరుగుదల	17,000	1,53,000
		4,13,000			4,13,000

ఉదాహరణ 19:

అర్జున్ కిరాణా వ్యాపారం కొనసాగిస్తాడు మరియు తన ఖాతాల పుస్తకాలను జంట పద్ధు విధానంలో నిర్వహించలేదు. అతని పుస్తకాల నుండి పొందిన సమాచారం క్రింది విధంగా ఉంది:

వివరాలు	1-4-2018 ₹	31-3-2019 ₹
ప్లాంటు మరియు యంత్రాలు	20,000	20,000
సరుకు నిల్వ	9,000	16,000
వివిధ ఋణగ్రస్తులు	2,000	5,300
వివిధ ఋణదాతలు	5,000	4,000
బ్యాంకులో నగదు	4,000	6,000

31.3.2019తో అంతమయ్యే సంవత్సరానికి ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

	₹
ప్రకటనలు	4,700
కొనుగోలు రవాణా	8,000
ఋణదాతలకు చెల్లించిన నగదు	64,000
సొంతవాడకాలు	2,000

సంవత్సరంలో మొత్తం అమ్మకాలు ₹85,000. సంవత్సరంలో కొనుగోళ్ల వాపసు ₹2,000 మరియు అమ్మకపు వాపసు ₹1,000గా ఉన్నాయి. ప్లాంటు మరియు యంత్రాలను 5% తరుగుదల తగ్గించండి. ₹300 సంశయాత్మక బాకీలు ఏర్పాటు చేయండి. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆ తేదీ నాటికి ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు

అర్జున్ పుస్తకాలలో

2018, ఏప్రిల్ 1 నాటికి వ్యవహారాల నివేదిక

అప్పులు	₹	ఆస్తులు	₹
ఋణదాతలు	5,000	బ్యాంకులో నగదు	4,000
ప్రారంభ మూలధనం	**30,000**	సరకు నిల్వ	9,000
(తేల్చిన నిల్వ)		వివిధ ఋణగ్రస్తులు	2,000
		ప్లాంటు మరియు యంత్రము	20,000
	35,000		35,000

Dr **మొత్తం ఋణదాతల ఖాతా** **Cr**

వివరాలు	₹	వివరాలు	₹
To నగదు ఖాతా (చెల్లించినది)	64,000	By తెచ్చిన నిల్వ	5,000
To కొనుగోళ్లు వాపసులు	2,000	By కొనుగోలు ఖాతా (అరువు)	**65,000**
To తేల్చిన నిల్వ	4,000	(తేల్చిన నిల్వ)	
	70,000		70,000

Dr **2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా** **Cr**

వివరాలు		₹	వివరాలు		₹
To ప్రారంభ సరకు నిల్వ		9,000	By అమ్మకాలు	85,000	
To కొనుగోలు			**తీసివేయండి:** వాపసులు	1,000	84,000
అరువు	65,000		By ముగింపు సరకు నిల్వ		16,000
తీసివేయండి: వాపసులు	2,000	63,000			
To కొనుగోలు రవాణా		8,000			
To స్థూల లాభం (తేల్చిన నిల్వ)		**20,000**			
		1,00,000			1,00,000
To ప్రకటనలు		4,700	By స్థూల లాభం (తెచ్చిన నిల్వ)		20,000
To యంత్రంపై తరుగుదల		1,000			
To సంశయాత్మక బాకీలు ఏర్పాటు		300			
To నికర లాభం (మూలధన ఖాతాకు మళ్లింపు)		**14,000**			
		20,000			20,000

2019, మార్చి 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధనం	30,000		బ్యాంకులో నగదు		6,000
కూడండి: నికర లాభం	14,000		సరకు నిల్వ		16,000
	44,000		వివిధ ఋణగ్రస్తులు	5,300	
తీసివేయండి: సొంతవాడకాలు	2,000	42,000	**తీసివేయండి**: ఏర్పాటు	300	5,000
వివిధ ఋణదాతలు		4,000	ప్లాంటు మరియు యంత్రాలు	20,000	
			తీసివేయండి: తరుగుదల	1,000	19,000
		46,000			46,000

ఉదాహరణ 20:

పాండియన్ తన పుస్తకాలను జంట పద్దు విధానంలో నిర్వహించలేదు. ఈ క్రింది వివరాల నుండి 31-12.2018 నాటికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

వివరాలు	1-1-2018 ₹	31-12-2018 ₹
ఫర్నిచర్	30,000	30,000
చేతిలో నగదు	10,000	17,000
ఋణగ్రస్తులు	40,000	60,000
సరుకు నిల్వ	28,000	11,000
వసూలు బిల్లులు	12,000	35,100
బ్యాంకు ఋణం	25,000	25,000
ఋణదాతలు	15,000	16,000

	₹		₹
నగదు అమ్మకాలు	11,200	అరువు అమ్మకాలు	88,800
నగదు కొనుగోలు	4,250	అరువు కొనుగోళ్లు	35,750
కొనుగోలు రవాణా	3,000	అమ్మకాల రవాణా	700
తీసుకొన్న కమిషన్	600	బ్యాంకు రుణంపై వడ్డి	2,500
సొంత వాడకాలు	8,000	అదనపు మూలధనం	14,000
జీతాలు	8,900	కార్యాలయ అద్దె	2,400

సర్దుబాట్లు:

ఫర్నిచర్‌పై 5% తరుగుదల రాయండి. సంశయాత్మక బాకీలు కోసం ఋణగ్రస్తులపై 1% ఏర్పాటు రూపొందించండి.

జవాబు

పాండియన్ పుస్తకాలలో
2018, జనవరి 1 నాటికి వ్యవహారాల నివేధిక

అప్పులు	₹	ఆస్తులు	₹
ఋణదాతలు	15,000	చేతిలో నగదు	10,000
బ్యాంకు ఋణం	25,000	సరుకు నిల్వ	28,000
ప్రారంభ మూలధనం (తేల్చిన నిల్వ)	**80,000**	ఋణగ్రస్తులు	40,000
		వసూలు బిల్లులు	12,000
		ఫర్నిచర్	30,000
	1,20,000		1,20,000

Dr **2018, డిసెంబర్ 31 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా** **Cr**

వివరాలు		₹	వివరాలు		₹
To ప్రారంభ సరకు నిల్వ		28,000	By అమ్మకాలు		
To కొనుగోలు			నగదు	11,200	
నగదు	4,250		అరువు	88,800	1,00,000
అరువు	35,750	40,000	By ముగింపు సరుకు నిల్వ		11,000
To కొనుగోలు రవాణా		3,000			
To స్థూల లాభం (తేల్చిన నిల్వ)		**40,000**			
		1,11,000			1,11,000
To జీతాలు		8,900	By స్థూల లాభం (తెచ్చిన నిల్వ)		40,000
To అమ్మకాల రవాణా		700	By తీసుకొన్న కమిషన్		600
To కార్యాలయ అద్దె		2,400			
To బ్యాంకు రుణంపై వడ్డి		2,500			
To ఫర్నిచర్‌పై తరుగుదల		1,500			
To సంశయాత్మక బాకీలు ఏర్పాటు		600			
To నికర లాభం (మూలధన ఖాతాకు మళ్ళింపు)		**24,000**			
		40,600			40,600

2018, డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధనం	80,000		చేతిలో నగదు		17,000
కూడండి: నికర లాభం	24,000		సరకు నిల్వ		11,000
	1,04,000		వివిధ ఋణగ్రస్తులు	60,000	
కూడండి: అదనపు మూలధనం	14,000		**తీసివేయండి:** సంశయాత్మక బాకీలు ఏర్పాటు	600	59,400
	1,18,000		వసూలు బిల్లులు		35,100
తీసివేయండి: సొంతవాడకాలు	8,000	1,10,000	ఫర్నిచర్	30,000	
బ్యాంకు ఋణం		25,000	**తీసివేయండి:** తరుగుదల	1,500	28,500
వివిధ ఋణదాతలు		16,000			
		1,51,000			1,51,000

గుర్తుంచుకోవలసిన విషయాలు

- ❖ జంట పద్ధు విధానం ప్రకారం అకౌంటింగ్ రికార్డులు ఖచ్చితంగా నిర్వహించనపుడు వాటిని అసంపూర్ణ అకౌంటింగ్ రికార్డులు అంటారు.
- ❖ సాధారణంగా, నగదు మరియు వ్యక్తిగత ఖాతాలు మాత్రమే పూర్తిగా నిర్వహిస్తారు.
- ❖ మూలధనంలో ఏదైనా పెరుగుదల లాభంగా పరిగణించబడుతుంది, తగ్గుదల నష్టంగా పరిగణించబడుతుంది.
- ❖ ముగింపు మూలధనం + సొంత వాడకాలు–అదనపు మూలధనం–ప్రారంభ మూలధనం = లాభం / నష్టం
- ❖ కుడి వైపున ఉన్న ఆస్తుల నిల్వలను మరియు ఎడమ వైపున ఉన్న అప్పుల నిల్వలను చూపించడం ద్వారా ఒక నిర్ధిష్ట రోజున మూలధనాన్ని తెలుసుకోవడానికి వ్యవహారాల నివేదిక తయారు చేస్తారు.
- ❖ అసంపూర్ణ రికార్డుల నుండి మరియు ఇతర పత్రాల నుండి పొందిన సమాచారం నుండి తప్పిపోయిన అంశాలను తెలుసుకోవచ్చు మరియు తరువాత ముగింపు లెక్కలలో తయారు చేస్తారు.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

SXYH4

I. బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. సాధారణంగా అసంపూర్ణ రికార్డులను _____ ద్వారా నిర్వహిస్తారు.
   (అ) కంపెనీలు (ఆ) ప్రభుత్వం
   (ఇ) చిన్నతరహా సొంత వ్యాపారం (ఈ) బహుళజాతి సంస్థలు

2. వ్యవహారాల నివేదిక అనునది ఒక _____
   (అ) ఆదాయం మరియు వ్యయాల నివేదిక (ఆ) ఆస్తులు మరియు అప్పుల నివేదిక
   (ఇ) నగదు వ్యవహారాల సారాంశం (ఈ) అరువు వ్యవహారాల సారాంశం

3. సాధారణంగా ప్రారంభ వ్యవహార నివేదిక _____ విషయాలు తెలుసుకోవడానికి తయారు చేస్తారు.
   (అ) సంవత్సరం ప్రారంభంలో మూలధనం (ఆ) సంవత్సరం చివరిలో మూలధనం
   (ఇ) ఆ సంవత్సరపు లాభాలను కనుగొనడం (ఈ) ఆ సంవత్సరం నష్టాన్ని కనుగొనడం

4. అప్పులకు మించి ఆస్తులు అధికంగా ఉండటం అనునది _____
   (అ) నష్టం (ఆ) నగదు (ఇ) మూలధనం (ఈ) లాభం

5. క్రింది వాటిలో చెల్లింపు బిల్లులకు సంబంధించిన ఏ అంశం మొత్తం ఋణదాతల ఖాతాకు బదిలీ చేయబడుతుంది?
   (అ) చెల్లింపు బిల్లుల ప్రారంభ నిల్వలు (ఆ) చెల్లింపు బిల్లుల ముగింపు నిల్వలు
   (ఇ) ఆ సంవత్సరంలో చెల్లింపు బిల్లులు అంగీకరించబడింది (ఈ) చెల్లింపు బిల్లులకు చెల్లించిన నగదు

6. అరువు అమ్మకాల మొత్తాన్ని లెక్కించడానికి తయారు చేయబడింది.
   (అ) మొత్తం రుణగ్రస్తుల ఖాతా (ఆ) మొత్తం రుణదాతల ఖాతా
   (ఇ) వసూలు బిల్లులు ఖాతా (ఈ) చెల్లింపు బిల్లులు ఖాతా

7. అసంపూర్ణ రికార్డులకు సంబంధించి క్రింది వాటిలో పేర్కొన్న నివేదికలో ఏది సరైనది కాదు?
   (అ) వ్యవహారాలను నమోదు చేయడానికి ఇది అశాస్త్రీయ పద్ధతి
   (ఆ) నగదు మరియు వ్యక్తిగత ఖాతాల కొరకు మాత్రమే రికార్డులు నిర్వహించబడతాయి
   (ఇ) ఇది అన్ని రకాల సంస్థలకు అనుకూలంగా ఉంటుంది.
   (ఈ) పన్ను అధికారులు అంగీకరించరు

8. యజమాని యొక్క ఆస్తులు ₹85,000 మరియు అప్పులు ₹21,000 అయితే, యజమాని యొక్క మూలధనం ఎంత?

(అ) ₹ 85,000 (ఆ) ₹ 1,06,000 (ఇ) ₹ 21,000 (ఈ) ₹ 64,000

9. ప్రారంభంలో మూలధనం ₹10,000 అయినప్పుడు, సంవత్సరంలో సొంతవాడకాలు ₹6,000, సంవత్సరంలో సంపాదించిన లాభం ₹2,000 మరియు ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹3,000, ముగింపు మూలధనం మొత్తాన్ని కనుగొనండి.

(అ) ₹ 9,000 (ఆ) ₹ 11,000 (ఇ) ₹ 21,000 (ఈ) ₹ 3,000

10. ఋణగ్రస్తుల ప్రారంభ నిల్వ ₹ 30,000, స్వీకరించిన నగదు ₹ 1,00,000, అరువు అమ్మకాలు ₹ 90,000; ఋణగ్రస్తుల ముగింపు నిల్వ

(అ) ₹ 30,000 (ఆ) ₹ 1,30,000 (ఇ) ₹ 40,000 (ఈ) ₹ 20,000

సమాధానాలు:

1. (ఇ)	**2.** (ఆ)	**3.** (అ)	**4.** (ఇ)	**5.** (ఇ)	**6.** (అ)	**7.**(ఇ)	**8.** (ఈ)	**9.** (అ)	**10.**(ఈ)

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. అసంపూర్ణ రికార్డులు అంటే ఏమిటి?
2. జంట పద్దు విధానాన్ని అనుసరించనప్పుడు చిన్న తరహా సొంత వ్యక్తిగత వ్యాపారి సాధారణంగా నిర్వహించబడే ఖాతాలను పేర్కొనండి.
3. వ్యవహారాల నివేదిక అంటే ఏమిటి?

III చిన్న సమాధానం ప్రశ్నలు

1. అసంపూర్ణ రికార్డుల (ఒంటిపద్దు విధానం) లక్షణాలు ఏమిటి?
2. అసంపూర్ణ రికార్డుల పరిమితులు ఏమిటి?
3. జంట పద్దు విధానం మరియు అసంపూర్ణ రికార్డుల మధ్య వ్యత్యాసాలను పేర్కొనండి.
4. వ్యవహారాల నివేదిక ద్వారా లాభనష్టాన్ని లెక్కించే విధానాన్ని పేర్కొనండి.
5. వ్యవహారాల నివేదిక మరియు ఆస్తి అప్పుల పట్టి మధ్య వ్యత్యాసాలను పేర్కొనండి.
6. అసంపూర్ణ రికార్డుల నుండి అరువు అమ్మకం మొత్తం ఎలా నిర్ధారించబడుతుంది?

IV అభ్యాసాలు

1. క్రింది వివరాల నుండి లాభనష్టాన్ని లెక్కించండి

వివరాలు	₹
సంవత్సరం ప్రారంభంలో మూలధనం (2018, ఏప్రిల్ 1)	5,00,000
సంవత్సరం చివరల్లో మూలధనం (2019, మార్చి 31)	8,50,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	1,20,000
సంవత్సరంలో సొంత వాడకాలు	70,000

(సమాధానం: లాభం: ₹ 3,00,000)

2.క్రింది వివరాల నుండి లాభనష్టాలను లెక్కించండి

వివరాలు	₹
2018, జనవరి 1 నాటికి మూలధనం	2,20,000
2018, డిసెంబర్ 31 నాటికి మూలధనం	1,80,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	40,000
సంవత్సరంలో సొంత వాడకాలు	50,000

(సమాధానం: నష్టం: ₹ 30,000)

3. క్రింది వివరాల నుండి తప్పిపోయిన విలువను కనుగొనండి.

వివరాలు	₹
31.3.2018 నాటికి ముగింపు మూలధనం	80,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	30,000
సంవత్సరకాలంలో సొంత వాడకాలు	15,000
1.4.2017 నాటికి ప్రారంభ మూలధనం	?
31.3.2018 తో అంతమయ్యే సంవత్సరానికి నష్టం	25,000

(సమాధానం: ప్రారంభ మూలధనం: ₹ 90,000)

4. క్రింది వివరాల నుండి 2018, డిసెంబర్ 31 నాటికి మూలధనాన్ని లెక్కించండి.

వివరాలు	₹
2018, జనవరి 1 నాటికి మూలధనం	1,00,000
యజమాని తన సొంత ఉపయోగం కోసం వస్తువులను తీసుకున్నాడు	30,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	15,000
ఆ సంవత్సరానికి లాభం	60,000

(సమాధానం: ముగింపు మూలధనం: ₹ 1,45,000)

5. క్రింది వివరాల నుండి తప్పిపోయిన విలువను కనుగొనండి.

వివరాలు	₹
2018, ఏప్రిల్ 1 నాటికి మూలధనం	40,000
2019, మార్చి 31 నాటికి మూలధనం	50,000
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	7,000
సంవత్సరానికి లాభం	8,000
సంవత్సరకాలంలో సొంత వాడకాలు	?

(సమాధానం: సొంత వాడకాలు: ₹ 5,000)

6. 2019, మార్చి 31 నాటికి థామస్ పుస్తకాలలో నిల్వలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వివరాలు	₹	వివరాలు	₹
వివిధ ఋణదాతలు	6,00,000	చెల్లించవలసిన బిల్లులు	1,20,000
ఫర్నిచర్	80,000	చేతిలో నగదు	20,000
భూమి మరియు భవనాలు	3,00,000	వసూలు బిల్లులు	60,000
వివిధ ఋణగ్రస్తులు	3,20,000	సరకు నిల్వ	2,20,000

2019, మార్చి 31 నాటికి వ్యవహారాల నివేదికను తయారు చేయండి మరియు ఆ తేదీ నాటికి మూలధనాన్ని లెక్కించండి. **(సమాధానం: మూలధనం: ₹ 2,80,000)**

7. 2018, ఏప్రిల్ 1న సుభా తన వ్యాపారాన్ని ₹1,20,000 మూలధనంతో ప్రారంభించింది. ఆమె సరైన ఖాతా పుస్తకాన్ని నిర్వహించలేదు. 31.3.2019 నాటికి ఆమె పుస్తకాల నుంచి ఈ క్రింది వివరాలు అందుబాటులో ఉన్నాయి.

వివరాలు	₹	వివరాలు	₹
బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్	50,000	వర్తకంలోని సరకు నిల్వ	1,60,000
ఋణగ్రస్తులు	1,80,000	ఋణదాతలు	90,000
వసూలు బిల్లులు	70,000	చెల్లించవలసిన బిల్లులు	2,40,000
కంప్యూటర్	30,000	చేతిలో నగదు	60,000
యంత్రాలు	3,00,000		

ఆ సంవత్సరంలో ఆమె తన వ్యక్తిగత ఉపయోగం కోసం ₹ 30,000 తీసుకొన్నారు. ఆమె సంవత్సరంలో అదనపు మూలధనం ₹ 40,000 ప్రవేశపెట్టినది. ఆమె లాభనష్టాన్ని లెక్కించండి.

(సమాధానం: ముగింపు మూలధనం: ₹ 4,20,000; లాభం:₹2,90,000)

8. రాజు సరైన ఖాతా పుస్తకాలను నిర్వహించలేదు. అతని రికార్డుల నుండి పొందిన వివరాలు క్రింది విధంగా ఉంది:

వివరాలు	1.1.2018 ₹	31.12.2018 ₹
బ్యాంకులో నగదు	80,000	90,000
సరకు నిల్వ	1,80,000	1,40,000
ఋణగ్రస్తులు	90,000	2,00,000
వివిధ ఋణదాతలు	1,30,000	1,95,000
బ్యాంకు ఋణం	60,000	60,000
చెల్లించవలసిన బిల్లులు	80,000	45,000
ప్లాంటు మరియు యంత్రాలు	1,70,000	1,70,000

ఆ సంవత్సరంలో అతను తీసుకువచ్చిన అదనపు మూలధనం ₹50,000 ప్రవేశపెట్టాడు మరియు అతను తన సొంత ప్రయోజనం కోసం వ్యాపారం నుండి నెలకు ₹2,500 తీసుకొన్నాడు. పై సమాచారంతో లాభనష్టాల వ్యవహారాల నివేధిక తయారు చేయండి.

(సమాధానం: ప్రారంభ మూలధనం: ₹2,50,000; ముగింపు మూలధనం:₹ 3,00,000; లాభం:₹30,000)

9. అనంత్ తన పుస్తకాలను జంట పద్ధు విధానం క్రింద నిర్వహించడం లేదు. 2019 మార్చి 31 తో అంతమయ్యే సంవత్సరానికి అతనికి వచ్చిన లాభనష్టాన్ని కనుగొనండి.

వివరాలు	31.3.2018 ₹	31.3.2019 ₹
బ్యాంకులో నిల్వ	5,000 (Dr.)	60,000 (Cr.)
చేతిలో నగదు	3,000	4,500
సరకు నిల్వ	35,000	45,000
వివిధ ఋణగ్రస్తులు	1,00,000	90,000
ప్లాంటు మరియు యంత్రాలు	80,000	80,000
భూమి మరియు భవనాలు	1,40,000	1,40,000
వివిధ ఋణదాతలు	1,70,000	1,30,000

అనంత్ తన సొంత అవసరాలకు ₹ 60,000 తీసుకొన్నాడు. అతను తన వ్యాపారాన్ని విస్తరించడానికి అదనపు మూలధనం ₹ 17,000 ప్రవేశపెట్టాడు. రుణగ్రస్తులకు 5% సౌకర్యం కల్పించుము. ప్లాంట్ మరియు యంత్రాలపై 10% తరుగుదల కల్పించవలెను .

(సమాధానం: ప్రారంభ మూలధనం: ₹ 1,93,000; ముగింపు మూలధనం: ₹ ,57,000; లాభం: ₹ 7,000)

10. క్రింది సమాచారం నుండి అరువు అమ్మకాలను కనుగొనండి:

వివరాలు	₹
2018, ఏప్రిల్ 1న ఋణగ్రస్తులు	1,00,000
ఋణగ్రస్తుల నుండి వచ్చిన నగదు	2,30,000
అనుమతించిన డిస్కౌంట్	5,000
కొనుగోలు వాపసులు	25,000
2019, మార్చి 31న ఋణగ్రస్తులు	1,20,000

(సమాధానం: అరువు అమ్మకాలు: ₹2,80,000)

11. క్రింది వివరాల నుండి సంవత్సరంలో చేసిన మొత్తం అమ్మకాలను కనుగొనండి.

వివరాలు	₹
1.1.2018 నాటికి రుణగ్రస్తులు	1,30,000
సంవత్సరంలో ఋణగ్రస్తుల నుండి వచ్చిన నగదు	4,20,000
అమ్మకాలు వాపసులు	35,000
రాని బాకీలు	15,000
2018, డిసెంబర్ 31 న రుణగ్రస్తులు	2,00,000
నగదు అమ్మకాలు	4,60,000

(సమాధానం: అరువు అమ్మకాలు: ₹ 5,40,000; మొత్తం అమ్మకాలు: ₹ 10,00,000)

12. క్రింది వివరాల నుండి, వసూలు బిల్లులను తయారు చేయండి మరియు ఋణగ్రస్తుల నుండి స్వీకరించిన బిల్లుల మొత్తాన్ని లెక్కించండి.

వివరాలు	₹
సంవత్సరం ప్రారంభంలో వసూలు బిల్లులు	1,40,000
సంవత్సరం చివరిలో వసూలు బిల్లులు	2,00,000
వసూలు బిల్లుల కోసం వచ్చిన నగదు	3,90,000
అనాదరణకు గురైన వసూలు బిల్లులు	30,000

(సమాధానం: వసూలు బిల్లులు అందుకున్నది: ₹ 4,80,000)

13. క్రింది పేర్కొన్న వివరాల నుండి, మొత్తం అమ్మకాలను లెక్కించండి.

వివరాలు	₹	వివరాలు	₹
2018 ఏప్రిల్ 1న ఋణగ్రస్తులు	2,50,000	అనాదరణకు గురైన వసూలు బిల్లులు	15,000
2018 ఏప్రిల్ 1న వసూలు బిల్లులు	60,000	అమ్మకాల వాపసులు	50,000
ఋణగ్రస్తుల నుంచి వచ్చిన నగదు	7,25,000	2019, మార్చి 31 నాటికి వసూలు బిల్లులు	90,000
వసూలు బిల్లులు వచ్చిన నగదు	1,60,000	2019, మార్చి 31 నాటికి వివిధ ఋణగ్రస్తులు	2,40,000
రాని బాకీలు	30,000	నగదు అమ్మకాలు	3,15,000

(సమాధానం: వసూలు బిల్లులు అందుకున్నది: ₹ 2,05,000; అరువు అమ్మకాలు: ₹ 9,85,000; మొత్తం అమ్మకాలు:₹13,00,000)

14. క్రింది వివరాల నుండి, అరువు కొనుగోళ్ళు లెక్కించండి.

వివరాలు	₹
ప్రారంభ రుణదాతలు	1,70,000
కొనుగోలు వాపసులు	20,000
రుణదాతలకు చెల్లించిన నగదు	4,50,000
ముగింపు రుణదాతలు	1,90,000

(సమాధానం: అరువు కొనుగోళ్ళు : ₹ 4,90,000)

15. క్రింది వివరాల నుండి మొత్తం కొనుగోళ్ళు లెక్కించండి.

వివరాలు	₹	వివరాలు	₹
2018 జనవరి 1న వివిధ ఋణదాతలు	30,000	కొనుగోలు వాపసులు	15,000
2018 జనవరి 1న చెల్లింపు బిల్లులు	25,000	నగదు కొనుగోళ్లు	2,25,000
ఋణదాతలకు చెల్లించిన నగదు	1,20,000	2018 డిసెంబర్ 31న రుణదాతలు	25,000
చెల్లింపు బిల్లుల కోసం చెల్లించబడినది	30,000	2018 డిసెంబర్ 31న చెల్లింపు బిల్లులు	20,000

(సమాధానం: చెల్లింపు బిల్లులు అమోదించబడింది: ₹25,000; అరువు కొనుగోళ్లు: ₹1,55,000; మొత్తం కొనుగోళ్ళు: ₹3,80,000)

16. క్రింది వివరాల నుండి మీరు మొత్తం రుణగ్రస్తుల ఖాతా, మొత్తం రుణదాతల ఖాతా, వసూలు బిల్లుల ఖాతా మరియు చెల్లింపు బిల్లుల ఖాతా తయారుచేయడం ద్వారా అరువు అమ్మకాలు మరియు అరువు కొనుగోళ్లను లెక్కించండి.

వివరాలు	₹	వివరాలు	₹
2018, ఏప్రిల్ 1 నాటికి నిల్వలు		**2019, మార్చి 31 నాటికి నిల్వలు**	
వివిధ ఋణగ్రస్తులు	2,40,000	వివిధ ఋణగ్రస్తులు	2,20,000
వసూలు బిల్లులు	30,000	వివిధ ఋణదాతలు	1,50,000
వివిధ ఋణదాతలు	1,20,000	వసూలు బిల్లులు	8,000
చెల్లించవలసిన బిల్లులు	10,000	చెల్లించవలసిన బిల్లులు	20,000
ఇతర వివరాలు:	₹		₹
ఋణగ్రస్తులు నుంచి అందుకున్న నగదు	6,00,000	చెల్లించవలసిన బిల్లుకు వ్యతిరేకంగా చెల్లింపులు	30,000
ఖాతాదారులకు అనుమతించిన డిస్కౌంట్	25,000	వసూలు బిల్లుల కొరకు అందుకోబడిన నగదు	60,000
రుణదాతలకు చెల్లించిన నగదు	3,20,000	అనాదరణకు గురైన వసూలు బిల్లులు	4,000
సరఫరాదారులకు అనుమతించిన డిస్కౌంట్	10,000	రాని బాకీలు	16,000

(సమాధానం: వసూలు బిల్లులు: ₹ 42,000; అరువు అమ్మకాలు: ₹ 6,59,000; వసూలు బిల్లులు అంగీకరించబడినది: ₹ 40,000; అరువు కొనుగోళ్లు ₹ 4,00,000)

17. రాకేశ్ క్రింది వివరాల నుండి, 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతాలను తయారు చేయండి మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టికను తయారుచేయండి.

వివరాలు	31.3.2018 ₹	31.3.2019 ₹
సరకు నిల్వ	2,20,000	1,60,000
ఋణగ్రస్తులు	5,30,000	6,40,000
బ్యాంకులో నగదు	60,000	10,000
యంత్రాలు	80,000	80,000
వివిధ ఋణదాతలు	3,70,000	4,20,000

ఇతర వివరాలు:

వివరాలు	₹	వివరాలు	₹
చెల్లించిన అద్దె	1,20,000	ఋణగ్రస్తుల నుంచి అందుకున్న నగదు	12,50,000
తీసుకొన్న డిస్కౌంట్	35,000	సొంతవాడకాలు	1,00,000
అనుమతించిన డిస్కౌంట్	25,000	నగదు అమ్మకాలు	20,000
రుణదాతలకు చెల్లించిన నగదు	11,00,000	1.4.2018 నాటికి మూలధనం	5,20,000

(సమాధానం: అరువు అమ్మకాలు: ₹13,85,000; అరువు కొనుగోళ్లు: ₹11,85,000; మొత్త లాభం: ₹1,60,000; నికర లాభం: ₹50,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹8,90,000)

18. మేరీ తన పుస్తకాలను జంట పద్ధు విదానంలో నిర్వహించలేదు. క్రింది వివరాల నుండి 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభం మరియు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టికను తయారు చేయండి .

Dr **నగదు పుస్తకం** **Cr**

రసీదులు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ	1,20,000	By కొనుగోలు	1,50,000
To అమ్మకాలు	3,60,000	By ఋణదాతలు	2,50,000
To ఋణగ్రస్తులు	3,40,000	By వేతనాలు	70,000
		By సాధారణ ఖర్చులు	1,27,000
		By తేల్చిన నిల్వ	2,23,000
	8,20,000		8,20,000

ఇతర వివరాలు

వివరాలు	1.4.2018	31.3.2019
సరకు నిల్వ	1,10,000	1,80,000
వివిధ ఋణగ్రస్తులు	1,30,000	?
వివిధ ఋణదాతలు	1,60,000	90,000
ఫర్నిచర్ మరియు అమరికలు	80,000	80,000

అదనపు సమాచారం:	₹
అరువు కొనుగోళ్లు	1,80,000
అరువు అమ్మకాలు	2,90,000
ప్రారంభ మూలధనం	2,80,000

ఫర్నిచర్ మరియు అమరికలపై సంవత్సరానికి 10% తరుగుదల తొలగించండి.

(సమాధానం: ముగింపు ఋణగ్రస్తులు : ₹80,000, స్థూల లాభం:₹3,20,000; నికర లాభం: ₹1,85,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹5,55,000)

19. అరుణ్ హార్డ్‌వేర్ వ్యాపారాన్ని కొనసాగిస్తాడు మరియు తన పుస్తకాలను జంట పద్ధు విధానంలో నిర్వహించలేదు. అతని పుస్తకాల నుంచి ఈ క్రింది వివరాలు సేకరించబడ్డాయి:

వివరాలు	31.12.2017 ₹	31.12.2018 ₹
భూమి మరియు భవనం	2,40,000	2,40,000
వర్తకపు సరకు నిల్వ	1,20,000	1,70,000
ఋణగ్రస్తులు	40,000	51,500
ఋణదాతలు	50,000	45,000
బ్యాంకులో నగదు	30,000	53,000

31.12.2018 తో అంతమయ్యే సంవత్సరానికి ఇతర సమాచారం ఈ క్రింది వాటిని చూపించబడ్డాయి:

	₹
వేతనాలు	65,000
కొనుగోలు రవాణా	7,500
వివిధ ఖర్చులు	28,000
రుణదాతలకు చెల్లించిన నగదు	6,00,000
సొంతవాడకాల	10,000

సంవత్సరంలో మొత్తం అమ్మకాలు ₹7,70,000. సంవత్సరంలో కొనుగోళ్ల వాపసు ₹30,000 మరియు అమ్మకపు వాపసు ₹25,000. భూమి మరియు భవనాలపై 5% తరుగుదల తొలగించండి. సంశయాత్మక బాకీలు ఏర్పాటు ₹1,500. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు మరియు లాభం మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టికను తయారు చేయండి .

(సమాధానం: ప్రారంభ మూలధనం : ₹3,80,000; అరువు కొనుగోళ్లు: ₹6,25,000; స్థూల లాభం: ₹1,35,000; నికర లాభం: ₹86,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹5,01,000)

20. సెల్వం తన పుస్తకాలను జంట పద్ధు విధానంలో ఖాతాలను ఉంచలేదు. దిగువ సమాచారం ద్వారా వర్తకం మరియు లాభ నష్టాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టికను 31-12-2018 నాటికి తయారు చేయండి.

వివరాలు	**1-1-2018** ₹	**31-12-2018** ₹
యంత్రాలు	60,000	60,000
బ్యాంకులో నగదు	25,000	33,000
వివిధ ఋణగ్రస్తులు	70,000	1,00,000
సరకు నిల్వ	45,000	22,000
వసూలు బిల్లులు	20,000	38,000
బ్యాంకు ఋణం	45,000	45,000
వివిధ ఋణదాతలు	25,000	21,000

	₹		₹
నగదు అమ్మకాలు	20,000	అరువు అమ్మకాలు	1,80,000
నగదు కొనుగోలు	8,000	అరువు కొనుగోలు	52,000
వేతనాలు	6,000	జీతాలు	23,500
ప్రకటణల	7,000	బ్యాంకు రుణంపై వడ్డి	4,500
సొంతవాడకాలు	60,000	అదనపు మూలధనం	21,000

సర్దుబాట్లు:

యంత్రాలపై 10% తరుగుదల తొలగించండి. సంశయాత్మక బాకీల ఏర్పాటు కోసం ఋణగ్రస్తులపై 1% నిల్వను రూపొందించండి.

(సమాధానం: ప్రారంభ మూలాధనం: ₹1,50,000; స్థూల లాభం: ₹1,11,000; నికర లాభం:₹69,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం:₹2,46,000)

విద్యార్థుల కార్యాచరణ 1.3

తప్పిపోయిన వివరాలను పూరించండి.

ముగింపు మూలధనం ₹	సొంతవాడకాలు ₹	అదనపు మూలధనం ₹	ప్రారంభ మూలధనం ₹	లాభం / నష్టం ₹
1,00,000	40,000	20,000	90,000	?
?	30,000	40,000	80,000	20,000
70,000	?	30,000	40,000	10,000
60,000	20,000	?	50,000	- 10,000
2,00,000	30,000	10,000	?	1,20,000

సందర్భ పరిశీలన

దీపా ఒక సొంత వ్యాపారి. ఆమె పూర్తి అకౌంటింగ్ రికార్డులను నిర్వహించలేదు. ఆమె నగదు పుస్తకం మరియు వ్యక్తిగత ఖాతాలను నిర్వహిస్తుంది. ఆమెకు ఖాతాల పుస్తకాలను నిర్వహించే సహాయకుడు ఉన్నారు. అకౌంటింగ్ కాలం ముగింపు రోజున, ఆమె సహాయకుడు ఉద్యోగాన్ని విడిచిపెట్టాడు. తన చేతిలో ఉన్న నగదు నిల్వలను నగదు పుస్తకంతో పోల్చినప్పుడు తాను కొంచెం నగదును కోల్పోయానని దీపా తెలుసుకుంటుంది. ఆమె మీకు ఈ క్రింది సమాచారాన్ని అందిస్తుంది. తప్పిపోయిన నగదును లెక్కించండి.

1) మొత్తం అమ్మకాలు నగదు ప్రాతిపదికన జరిగాయి. అమ్మకాలు తప్ప వేరే ఆదాయం రాలేదు.
2) ఆమె సంవత్సరం ప్రారంభంలో ₹ 25,000 నగదు మరియు సంవత్సరం ముగింపులో ₹ 12,000 నగదును కలిగి ఉంది.
3) ఆ సంవత్సరంలో చేసిన అమ్మకాలు ₹ 80,000.
4) ఆమె తన వ్యక్తిగత ఉపయోగం కోసం కొంత డబ్బు తీసుకుంది, కానీ దాని గురించి ఎటువంటి నమోదు చేయలేదు.
5) సంవత్సరం ప్రారంభంలో మూలధనం ₹ 25,000 మరియు సంవత్సరం ముగింపులో మూలధనం ₹ 32,000
6) సంవత్సరానికి లాభం ₹ 35,000
7) కొనుగోలు మరియు ఇతర ఖర్చులు ₹ 55,000

మరింత అన్వేషించడానికి

అమ్మకాలపై సమాచారం అందుబాటులో ఉన్నప్పటికీ, కానీ సరుకు నిల్వ రికార్డులు వివరంగా లేనప్పుడు మొత్త లాభాలను లెక్కించడం సాధ్యమేనా?

పరిశీలన గ్రంథాలు

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. R L Gupta and V K Gupta, Financial Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. S P Jain and K L Narang, Advanced Accountancy Vol – I, 2016, Kalyani Publishers, New Delhi.
4. Dalston L Cecil and Jenitra L Merwin, Financial Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.
5. Accounting, Intermediate Course, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

యూనిట్ 2

లాభాపేక్ష లేని సంస్థల ఖాతాలు

ACCOUNTS OF NOT-FOR-PROFIT ORGANISATION

విషయ సూచిక

2.1 పరిచయం

2.2 లాభాపేక్ష లేని సంస్థల లక్షణాలు

2.3 వసూళ్లు – చెల్లింపుల ఖాతా

2.4 లాభాపేక్ష లేని సంస్థల విలక్షణమైన అంశాలు

2.5 ఆదాయ – వ్యయాల ఖాతా

2.6 ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

గుర్తుచేసుకోవలసిన అంశాలు

RECALL

లాభాపేక్ష లేని సంస్థ యొక్క ఖాతాలను నేర్చుకునే ముందు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి:

- మూలధన వ్యయం
- రాబడి వ్యయం
- విలంబిత రాబడి ఖర్చులు
- మూలధన వసూళ్లు
- రాబడి వసూళ్లు
- సొంత వ్యాపారుల ముగింపు ఖాతాలు

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- లాభాపేక్ష లేని సంస్థ యొక్క లక్షణాలను అర్థం చేసుకోవడం
- లాభాపేక్ష లేని సంస్థకు సంబంధించి ప్రత్యేకమైన అంశాల అకౌంటింగ్ పద్ధతులను అర్థం చేసుకోవడం
- లాభాపేక్ష లేని సంస్థ యొక్క ముగింపు ఖాతాలను తయారు చేయడం

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- లాభాపేక్ష లేని సంస్థ / వ్యాపారేతర సంస్థలు
- వసూళ్లు – చెల్లింపుల ఖాతా
- ఆదాయ – వ్యయాల ఖాతా

Y506P

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 39 10-03-2022 13:40:17

2.1 పరిచయం (Introduction)

కొన్ని సంస్థలు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవలను అందించే ఉద్దేశ్యంతో స్థాపించబడతాయి. కళలు, సంస్కృతి, విద్య, క్రీడలు మొదలైన వాటి అభివృద్ధి కోసం వాటిని ప్రారంభించవచ్చు. ఈ సంస్థలను లాభాపేక్ష లేని సంస్థ అని అందురు. ధర్మసంస్థలు, విద్యాసంస్థలు, సాంస్కృతిక సంఘాలు, క్రీడలు మరియు వినోద సంఘాలు, ఆసుపత్రులు, గ్రంథాలయాలు మరియు సాహిత్య సంఘాలు లాభాపేక్షలేని సంస్థలకు ఉదాహరణలు. వాటిని లాభాపేక్షలేని సంస్థలు లేదా వ్యాపారేతర సంస్థలు అని కూడా అంటారు. వారు విరాళాలు, ప్రభుత్వం నుండి నిధులు మరియు వారి సభ్యుల నుండి చందాలు మొదలైన వాటి ద్వారా నిధులను సేకరిస్తారు. ఈ సంస్థ సక్రమమైన ఖాతా పుస్తకాలను కూడా నిర్వహించాలి. వారు అన్ని నగదు వసూళ్లు మరియు చెల్లింపులకు బాధ్యత వహించాలి. ప్రతి అకౌంటింగ్ సంవత్సరం చివరిలో, మిగులు లేదా లోటు మరియు ఆర్థిక స్థితిని నిర్ధారించడానికి వారు ముగింపు ఖాతాలను కూడా తయారు చేయాలి.

2.2 లాభాపేక్ష లేని సంస్థల లక్షణాలు (Features of not-for-profit organisations)

లాభాపేక్షలేని సంస్థల లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి:

1. లాభం సంపాదించాలనే ఉద్దేశ్యం లేని సంస్థలను లాభాపేక్షలేని సంస్థలు అంటారు.
2. వాటి ప్రధాన లక్ష్యం ఒక నిర్దిష్ట సమూహానికి లేదా ప్రజలకు పెద్ద మొత్తంలో సేవలను అందించడం.
3. సాధారణంగా వారు వ్యాపారం లేదా వ్యాపార కార్యకలాపాలను చేపట్టరు.
4. వారి ప్రధాన ఆదాయ వనరులు సభ్యుల చందా, విరాళాలు, ప్రభుత్వ గ్రాంట్లు మరియు లెగసి.

విద్యార్థుల కార్యాచరణ 2.1

మీరు నాటక సంఘమును ప్రారంభించాలనుకుంటున్నారని అనుకోండి. సంఘం ప్రారంభించే విధానం ఏమిటి? ఆ సంఘం పేరు మరియు లోగోను రూపొందించండి.

అకౌంటింగ్ సంవత్సరం ముగింపులో, లాభాపేక్ష లేని సంస్థలు ఈ క్రింది ముగింపు ఖాతాలు తయారు చేస్తారు:

(i) వసూళ్లు – చెల్లింపుల ఖాతా

(ii) ఆదాయ – వ్యయాల ఖాతా మరియు

(iii) ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

భారత కంపెనీల చట్టం 2013 లోని సెక్షన్ 8 కింద నమోదు చేయబడిన లాభాపేక్షలేని సంస్థలు, భారత కంపెనీల చట్టం, 2013 షెడ్యూల్ III ప్రకారం వారి ఆదాయ – వ్యయాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి తయారు చేయాలి.

గమనిక: ఈ యూనిట్లో భారత కంపెనీల చట్టం 2013 కింద నమోదు కాని లాభాపేక్షలేని సంస్థలను మాత్రమే వ్యవహరిస్తారు. అందువలన, భారతీయ కంపెనీల చట్టం 2013 యొక్క షెడ్యూల్ III ప్రకారం ఆదాయ – వ్యయాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయలేదు.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 40 10-03-2022 13:40:17

విద్యార్థుల కార్యాచరణ 2.2

సమీపంలోని లాభాపేక్ష లేని సంస్థను సందర్శించండి. వారు నిర్వహించే వివిధ పుస్తకాలను గురించి తెలుసుకోవడానికి గణకుని (అకౌంటెంట్)తో సంభాషించండి.

2.3 వసూళ్లు – చెల్లింపుల ఖాతా (Receipts and Payments Account)

వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా అనేది ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో తయారు చేయు లాభాపేక్షలేని సంస్థల నగదు మరియు బ్యాంకు వ్యవహారాల సారాంశమే.

ఇది వాస్తవిక ఖాతా. వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా, నగదు మరియు బ్యాంకు యొక్క ప్రారంభ నిల్వలతో ప్రారంభమవుతుంది మరియు నగదు మరియు బ్యాంకు యొక్క ముగింపు నిల్వలతో ముగుస్తుంది. అన్ని నగదు వసూళ్లు డెబిట్ వైపు చూపాలి మరియు అన్ని నగదు చెల్లింపులు ఈ ఖాతా యొక్క క్రెడిట్ వైపు చూపాలి. అన్ని నగదు వసూళ్లు మరియు నగదు చెల్లింపులు పెట్టుబడి లేదా రాబడి స్వభావం అయినా వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతాలో నమోదు చేస్తారు. అవి ప్రస్తుత సంవత్సరానికి లేదా మునుపటి సంవత్సరాలకు లేదా తరువాతి సంవత్సరాలకు సంబంధించినవి కావచ్చు. అంటే, స్వీకరించిన మొత్తాన్ని లేదా చెల్లించిన కాలంతో సంబంధం లేకుండా, సంవత్సరంలో నగదు స్వీకరించిన లేదా చెల్లించబడినవి అన్ని నమోదు చేస్తారు.

నగదు రహిత అంశాలైన తరుగుదల, చెల్లించవలసిన ఖర్చులు మరియు రావలసిన ఆదాయం, వసూళ్లు మరియు చెల్లింపులు ఖాతాలో చూపరు.

2.3.1 వసూళ్లు – చెల్లింపుల ఖాతా తయారీ దశలు (Steps in preparation of receipts and payments account)

వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా తయారీలో దశలు క్రింది విధంగా ఉన్నాయి:

(i) వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా యొక్క డెబిట్ వైపు చేతిలో ఉన్న నగదు యొక్క ప్రారంభ నిల్వ మరియు అనుకూలమైన బ్యాంకు నిల్వలను నమోదు చేయాలి, బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ ఉంటే, దానిని క్రెడిట్ వైపు నమోదు చేయాలి.

(ii) సంవత్సరంలో వాస్తవ నగదు వసూళ్లు డెబిట్ వైపు నమోదు చేయబడతాయి మరియు సంవత్సరంలో వాస్తవ నగదు చెల్లింపులు క్రెడిట్ వైపు నమోదు చేయబడతాయి.

(iii) నగదు వసూళ్లు మరియు చెల్లింపులను నమోదు చేస్తున్నప్పుడు, రాబడి మరియు పెట్టుబడి అంశాల మధ్య వ్యత్యాసం అవసరం లేదు. అదేవిధంగా, అందుకున్న లేదా చెల్లించిన మొత్తం ప్రస్తుత కాలానికి, మునుపటి కాలానికి లేదా భవిష్యత్ కాలానికి సంబంధించినదా అనే తేడా అవసరం లేదు.

(iv) డెబిట్ వైపు మొత్తం క్రెడిట్ వైపు కంటే ఎక్కువగా ఉంటే, తేల్చిన నిల్వ క్రెడిట్ వైపు కనిపిస్తుంది. ఇది నగదు లేదా బ్యాంకు ముగింపు నిల్వను సూచిస్తుంది.

(v) క్రెడిట్ వైపు మొత్తం డెబిట్ వైపు కంటే ఎక్కువగా ఉంటే, తేల్చిన నిల్వ డెబిట్ వైపు చూపిస్తుంది. ఇది బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్ చూపిస్తుంది.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 41 10-03-2022 13:40:18

వసూళ్లు – చెల్లింపుల ఖాతా నమూన

Dr. ..... అంతమయ్యే సంవత్సరానికి ..... వసూళ్లు – చెల్లింపుల ఖాతా **Cr.**

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ			By తెచ్చిన నిల్వ		
చేతిలో నగదు	xxx		బ్యాంక్ ఓవర్‌డ్రాఫ్ట్		xxx
బ్యాంకులో నగదు	xxx	xxx			
రాబడి వసూళ్లు:			**రాబడి చెల్లింపులు:**		
To చందాలు		xxx	By జీతాలు		xxx
To ప్రవేశ రుసుము		xxx	By చెల్లించిన అద్దె		xxx
To సాధారణ విరాళాలు		xxx	By విద్యుత్ ఛార్జీలు		xxx
To ప్రభుత్వ గ్రాంటు		xxx	By తపాలా		xxx
To పాత వార్తాపత్రికల అమ్మకం		xxx	By అద్దె మరియు పన్నులు		xxx
To పెట్టుబడిపై వడ్డీ		xxx	By భీమా		xxx
To డివిడెండ్		xxx	By ప్రకటనలు		xxx
To వచ్చిన లాకర్ల అద్దె		xxx	By టెలిఫోన్ ఛార్జీలు		xxx
To వచ్చిన అద్దె		xxx	By వినోద ఖర్చులు		xxx
To వివిధ వసూళ్లు		xxx	By ఆడిట్ ఫీజులు		xxx
			By మరమ్మతులు		xxx
పెట్టుబడి వసూళ్లు:			By మైదానము యొక్క రక్షణ		xxx
To జీవిత కాల సభ్యత్వ రుసుము		xxx	By రవాణా ఛార్జీలు		xxx
To నిర్ధిష్ట ప్రయోజనం			By వార్తాపత్రికలు		
కోసం విరాళం		xxx	మరియు పత్రికలు		xxx
To లెగసి (వారసత్వాలు)		xxx	By కార్యాలయ ఖర్చులు		xxx
To ఎండోమెంట్ నిధి		xxx	By తోటపని ఖర్చులు		xxx
To స్థిర ఆస్తుల అమ్మకం		xxx	By వివిధ రకాలైన ఖర్చులు		xxx
To పెట్టుబడుల అమ్మకం		xxx			
To నిర్ధిష్ట ప్రయోజనం కోసం			**పెట్టుబడి చెల్లింపులు:**		
వసూళ్లు లేదా నిధి		xxx	By స్థిర ఆస్తులు		xxx
To నిర్ధిష్ట నిధి			By పెట్టుబడులు		xxx
పెట్టుబడులపై వడ్డీ		xxx	By రుణాలు తిరిగి చెల్లించడం		xxx
To తేల్చిన నిల్వ		xxx	By తేల్చిన నిల్వ		
(బ్యాంక్ ఓవర్‌డ్రాఫ్ట్)			చేతిలో నగదు	xxx	
			బ్యాంకులో నగదు	xxx	xxx
		xxx			xxx

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 42 10-03-2022 13:40:18

విద్యార్థుల కార్యాచరణ 2.3

పెట్టుబడి మరియు రాబడి అంశాల మధ్య వ్యత్యాసాన్ని గుర్తుచేసుకొనుము.

ఉదాహరణ 1:

తమిళ విద్యా సమాజం యొక్క ఈ క్రింది వివరాల నుండి, 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
1.4.2018 నాటికి ప్రారంభ నగదు నిల్వ	18,000	భవనం కొనుగోలు	2,10,000
చెల్లించిన అద్దె	6,000	సిబ్బంది జీతం	55,000
ఇచ్చిన స్కాలర్‌షిప్‌లు	15,200	వచ్చిన చందాలు	2,65,000
స్వీకరించిన ప్రవేశ రుసుము	18,500		

జవాబు:

తమిళ విద్యా సమాజం పుస్తకాలలో

Dr. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ		By చెల్లించిన అద్దె	6,000
చేతిలో నగదు	18,000	By ఇచ్చిన స్కాలర్‌షిప్‌లు	15,200
To ప్రవేశ రుసుము	18,500	By భవనం కొనుగోలు	2,10,000
To వచ్చిన చందాలు	2,65,000	By సిబ్బంది జీతం	55,000
		By తేల్చిన నిల్వ	
		చేతిలో నగదు	**15,300**
	3,01,500		3,01,500

ఉదాహరణ: 2

తిరుచ్చి విద్యా సమాజం యొక్క ఈ క్రింది వివరాల నుండి, 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
1.1.2018 నాటికి ప్రారంభ నగదు నిల్వ	20,000	వచ్చిన లాకర్ల అద్దె	12,000
పెట్టుబడులు	80,000	ఫర్నిచర్ అమ్మకం	5,000
చెల్లించిన గౌరవ వేతనం	3,000	సాధారణ ఖర్చులు	7,000
వసూలైన విరాళాలు	80,000	తపాలా	1,000
చెల్లించిన ఆడిట్ ఫీజులు	2,000	వసూలైన చందాలు	10,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 43 10-03-2022 13:40:18

జవాబు:

తిరుచ్చి విద్యా సమాజం పుస్తకాలలో

Dr. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ		By పెట్టుబడులు	80,000
చేతిలో నగదు	20,000	By గౌరవ వేతనం	3,000
To వసూలైన విరాళాలు	80,000	By ఆడిట్ ఫీజులు	2,000
To వచ్చిన లాకర్ల అద్దె	12,000	By సాధారణ ఖర్చులు	7,000
To ఫర్నిచర్ అమ్మకం	5,000	By తపాలా	1,000
To చందాలు	10,000	By తేల్చిన నిల్వ	
		చేతిలో నగదు	**34,000**
	1,27,000		1,27,000

ఉదాహరణ: 3

చెన్నై స్పోర్ట్స్ క్లబ్ యొక్క ఈ క్రింది వివరాల నుండి 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు–చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹	₹
1.4.2017 నాటికి ప్రారంభ నగదు నిల్వ	10,000	వసూలైన చందాలు		
1.4.2017 నాటికి ప్రారంభ బ్యాంకు నిల్వ	15,000	2016 – 2017	4,500	
చెల్లించిన వడ్డి	5,000	2017 – 2018	65,000	
టెలిఫోన్ ఖర్చులు	7,000	2018 – 2019	5,000	74,500
మైదాన నిర్వహణ	22,500	టోర్నమెంట్ ఖర్చులు		12,500
వచ్చిన జీవిత కాల సభ్యత్వ రుసుము	5,500	టోర్నమెంట్ నిధి వసూళ్లు		15,000
బ్యాట్స్ మరియు బంతులు కొనుగోలు	13,000	ముగింపు నగదు నిల్వ (31.3.2018)		5,000

జవాబు:

చెన్నై స్పోర్ట్స్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ			By చెల్లించిన వడ్డి		5,000
నగదు	10,000		By టెలిఫోన్ ఖర్చులు		7,000
బ్యాంకు	15,000	25,000	By మైదానాల నిర్వహణ		22,500
			By బ్యాట్స్ మరియు బంతులు		
To జీవిత కాల సభ్యత్వ రుసుము		5,500	కొనుగోలు		13,000
To టోర్నమెంట్ నిధి వసూళ్లు		15,000	By టోర్నమెంట్ ఖర్చులు		12,500
To వసూలైన చందాలు			By తేల్చిన నిల్వ		
2016 – 2017	4,500		నగదు	5,000	
2017 – 2018	65,000		బ్యాంకు	**55,000**	60,000
2018 – 2019	5,000	74,500			
		1,20,000			1,20,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 44 10-03-2022 13:40:18

ఉదాహరణ: 4

పూంపుహార్ సాహిత్య సంఘం యొక్క ఈ క్రింది వివరాల నుండి 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు–చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
1.4.2018 నాటికి చేతిలో ప్రారంభ నగదు	5,000	వచ్చిన చందాలు	20,000
1.4.2018 నాటికి బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్	4,000	మరమ్మతులు మరియు పునరుద్ధరణలు	2,500
ప్రింటింగ్ మరియు స్టేషనరీ	1,500	చెల్లించిన రవాణా	2,750
చెల్లించిన వడ్డి	3,250	పుస్తకాలు కొనుగోలు	10,000
పెట్టుబడుల అమ్మకం	1,000	చెల్లించిన భీమా ప్రీమియం	4,000
ఫలహారాల కొనుగోలు	1,500	వివిధ వసూళ్లు	750
చెల్లించవలసిన జీతం	2,000	వచ్చిన ప్రభుత్వ నిధులు	6,000
ఎండోమెంట్ నిధి వసూళ్లు	2,000	ఫలహారాల అమ్మకం	1,500
విద్యుత్ ఛార్జీలు	1,300	భవనాలపై తరుగుదల	2,000
		31.03.2019న బ్యాంకులో నగదు	2,000

జవాబు:

పూంపుహార్ సాహిత్య సంఘం పుస్తకాలలో

Dr. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ		By తెచ్చిన నిల్వ	
చేతిలో నగదు	5,000	బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్	4,000
To పెట్టుబడుల అమ్మకాలు	1,000	By ప్రింటింగ్ మరియు స్టేషనరీ	1,500
To ఎండోమెంట్ నిధి వసూళ్లు	2,000	By చెల్లించిన వడ్డి	3,250
To స్వీకరించిన చందాలు	20,000	By ఫలహారాల కొనుగోలు	1,500
To వివిధ వసూళ్లు	750	By విద్యుత్ ఛార్జీలు	1,300
To వచ్చిన ప్రభుత్వ నిధులు	6,000	By మరమ్మతులు మరియు పునరుద్ధరణలు	2,500
To ఫలహారాల అమ్మకం	1,500	By చెల్లించిన రవాణా	2,750
		By పుస్తకాలు కొనుగోలు	10,000
		By చెల్లించిన భీమా ప్రీమియం	4,000
		By తేల్చిన నిల్వ	
		బ్యాంకులో నగదు	2,000
		చేతిలో నగదు	**3,450**
	36,250		36,250

గమనిక: చెల్లించవలసిన జీతం మరియు తరుగుదల రెండూ నగదు రహిత లావాదేవీలు కాబట్టి, వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతాలో తీసుకోకూడదు.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 45 10-03-2022 13:40:18

ఉదాహరణ: 5

వెల్లూర్ రిక్రియేషన్ క్లబ్ యొక్క ఈ క్రింది వివరాల నుండి 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
1.4.2016 నాటికి ప్రారంభ నగదు నిల్వ	3,000	వినోదం ద్వారా వసూళ్లు	20,000
1.4.2016 నాటికి ప్రారంభ బ్యాంకు నిల్వ	12,000	వసూలైన ప్రవేశ రుసుము	1,000
ఫర్నిచర్ కొనుగోలు	11,000	పురపాలక పన్నులు	22,000
క్రీడా పరికరాలు కొనుగోలు	11,000	ఛారిటీ షో ఖర్చులు	2,000
క్రీడా మైదానం కోసం వసూలైన విరాళాలు	8,000	బిలియర్డ్స్ టేబుల్ కొనుగోలు	15,000
పాత టెన్నిస్ బంతుల అమ్మకం	1,500	కొత్త టెన్నిస్ కోర్టు నిర్మాణం	18,000
వార్తాపత్రికలు కొనుగోలు	500	ఛారిటీ షో వసూళ్లు	2,500
ప్రయాణ ఖర్చులు	4,500	చేతిలో ఉన్న ముగింపు నగదు నిల్వ	8,000

జవాబు :

వెల్లూర్ రిక్రియేషన్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ			By ఫర్నిచర్ కొనుగోలు	11,000
చేతిలో నగదు	3,000		By క్రీడా పరికరాలు	
బ్యాంకులో నగదు	12,000	15,000	కొనుగోలు	11,000
To క్రీడా మైదానం కోసం వసూలైన విరాళాలు		8,000	By వార్తాపత్రికలు కొనుగోలు	500
To పాత టెన్నిస్ బంతుల అమ్మకం		1,500	By ప్రయాణ ఖర్చులు	4,500
To వినోదం ద్వారా వసూళ్లు		20,000	By పురపాలక పన్నులు	22,000
To ప్రవేశ రుసుము		1,000	By ఛారిటీ షో ఖర్చులు	2,000
To ఛారిటీ షో వసూళ్లు		2,500	By బిలియర్డ్స్ టేబుల్ కొనుగోలు	15,000
To తేల్చిన నిల్వ		**44,000**	By కొత్త టెన్నిస్ కోర్టు	
(బ్యాంక్ ఓవర్‌డ్రాఫ్ట్)			నిర్మాణం	18,000
			By తేల్చిన నిల్వ	
			చేతిలో నగదు	8,000
		92,000		92,000

2.4 లాభాపేక్ష లేని సంస్థలకు సంబంధించి ప్రత్యేకమైన అంశాలు (Items peculiar to not-for-profit organisations)

లాభాపేక్షలేని సంస్థల రాబడి మరియు పెట్టుబడి అంశాల మధ్య వ్యత్యాసం ముగింపు ఖాతాలను తయారుచేసేటప్పుడు సహాయపడుతుంది. రాబడి అంశాలు ఆదాయ – వ్యయాల ఖాతాలో నమోదు చేస్తారు. పెట్టుబడి అంశాలు ఆస్తి అప్పుల పట్టిలో నమోదు చేస్తారు. లాభాపేక్షలేని సంస్థలకు సంబంధించి ప్రత్యేకమైన అంశాలు మరియు ఆ సందర్భంలో అనుసరించు అకౌంటింగ్ విధానం క్రింద విధంగా ఉంటుంది.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 46 10-03-2022 13:40:18

(i) చందాలు

లాభాపేక్ష లేని సంస్థలు సాధారణంగా వారి సభ్యుల నుండి నిర్ణీత కాలపరిమితిలో చందాలను సేకరిస్తాయి. వీటిని నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షికానికి సేకరించవచ్చు. కొన్ని ప్రత్యేక సభ్యత్వాలు ఉదాహరణకు టెన్నిస్, బిలియర్డ్స్ మొదలైన వాటికి చందా, టెన్నిస్ లేదా బిలియర్డ్స్ ఆడుతున్న సంబంధిత సభ్యుల నుండి సేకరిస్తారు. చందాలు అన్ని రాబడి వసూళ్లు.

(ii) పెట్టుబడిపై వడ్డి

లాభాపేక్షలేని సంస్థలు చేసే పెట్టుబడులపై సంపాదించిన వడ్డి రాబడి వసూళ్లు.

(iii) పాత క్రీడా పరికరాల అమ్మకం

బంతులు, బ్యాట్లు మొదలైన పాత క్రీడా పరికరాల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం రాబడి వసూళ్లు.

(iv) పాత వార్తాపత్రికల అమ్మకం

పాత వార్తాపత్రికల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం రాబడి వసూళ్లు.

(v) జీవితకాల సభ్యత్వ రుసుము

సభ్యుల నుండి పొందిన జీవితకాల సభ్యత్వ రుసుముగా స్వీకరించిన మొత్తం పెట్టుబడి వసూళ్లు. ఎందుకంటే, ఇది మరలా మరలా పునరావృతం కాదు.

(vi) లెగసీ (వారసత్వం)

సంకల్పం ద్వారా లాభాపేక్షలేని సంస్థకు చేసిన బహుమతిని వారసత్వం (Legacy) అంటారు. ఇది పెట్టుబడి వసూళ్లు.

(vii) ప్రవేశ రుసుము లేదా అనుమతి రుసుము

క్రొత్త సభ్యుల నుండి సంస్థలో ప్రవేశించిన సమయంలో ఒక్కసారి మాత్రమే వసూలు చేసే రుసుము. ఇది ప్రతి సంవత్సరం ప్రవేశించిన కొత్త సభ్యుల నుండి వచ్చే పునరావృత ఆదాయం కనుక ఇది రాబడి వసూళ్లుగా పరిగణించబడుతుంది. దీనిని ప్రవేశ సమయంలో ఖర్చులను తీర్చడానికి ఉపయోగించవచ్చు. ఇది పెట్టుబడి వసూళ్లుగా కూడా పరిగణించబడుతుంది.

(viii) ప్రభుత్వం మరియు ఇతర సంస్థల నుండి నిధులు

లాభాపేక్ష లేని సంస్థలు ప్రభుత్వం మరియు ఇతర సంస్థల నుండి వివిధ రకాల నిధుల (గ్రాంట్ల)ను పొందవచ్చు.

భవనాల నిర్మాణం, ఆస్తుల కొనుగోలు మొదలైన వాటికి పొందిన నిధుల (గ్రాంట్లు) పెట్టుబడి వసూళ్లుగా పరిగణించబడతాయి, ఎందుకంటే అవి స్వాభావికముగా పునరావృతం కావు.

ఆస్తుల నిర్వహణ, జీతాల చెల్లింపు మొదలైన వాటికి స్వీకరించిన నిధులు (గ్రాంట్లు) స్వాభావికముగా పునరావృతమవుతున్నందున వాటిని రాబడి వసూళ్లుగా పరిగణిస్తారు.

(ix) విరాళాలు

ఇవి లాభాపేక్షలేని సంస్థలు బహుమతిగా స్వీకరించిన మొత్తాలు. ఇది సాధారణ విరాళం లేదా నిర్ధిష్ట విరాళం కావచ్చు.

సాధారణ విరాళం: ఎటువంటి నిర్ధిష్ట షరతులు లేకుండా విరాళం స్వీకరిస్తే, అది సాధారణ విరాళం అవుతుంది. ఇది రాబడి వసూళ్లు.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 47 10-03-2022 13:40:20

నిర్ధిష్ట విరాళం: క్రీడలు నిధి (స్పోర్ట్స్ ఫండ్), బహుమతి నిధి మొదలైన వాటికి విరాళాలు వంటి నిర్ధిష్ట ప్రయోజనం కోసం ఒక నిర్ధిష్ట షరతుతో విరాళం స్వీకరించిన, దానిని నిర్ధిష్ట విరాళం అంటారు. ఇది పెట్టుబడి వసూళ్లు.

(x) గౌరవ వేతనం

ఇది సంస్థ యొక్క సాధారణ ఉద్యోగి కాని వ్యక్తికి చెల్లించే వేతనం. ఇది రాబడి వ్యయం.

(xi) క్రీడా సామగ్రి కొనుగోలు

బంతులు, బ్యాట్లు, వలలు మొదలైన క్రీడా సామగ్రి వినియోగించే వస్తువులు. వీటికి చెల్లించిన మొత్తం రాబడి వ్యయంగా తీసుకుంటారు. వినియోగించని క్రీడా సామగ్రి విలువ ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తులుగా చూపుతారు.

(xii) క్రీడా పరికరాల కొనుగోలు

ఇది పెట్టుబడి వ్యయం. ఉదాహరణలు: టేబుల్ టెన్నిస్ టేబుల్, బిలియర్డ్స్ టేబుల్ మొదలైన వాటి కొనుగోలు.

(xiii) గ్రంథాలయం కోసం పుస్తకాల కొనుగోలు

గ్రంథాలయం కోసం కొనుగోలు చేసిన పుస్తకాలు పెట్టుబడి వ్యయం.

లాభాపేక్షలేని సంస్థలకు ప్రత్యేకమైన పెట్టుబడి మరియు ఆదాయ అంశాలకు కొన్ని ఉదాహరణలు క్రింద ఇవ్వబడ్డాయి:

రాబడి వసూళ్లు	పెట్టుబడి వసూళ్లు	రాబడి లేదా పెట్టుబడి వసూళ్లు (సంస్థ యొక్క కార్యకలాపాల ప్రకారం)
చందాలు	జీవిత కాల సభ్యత్వ రుసుము	ప్రవేశ రుసుము లేదా అనుమతి రుసుము
పెట్టుబడిపై వడ్డి	లెగసి (వీలునామా)	విరాళములు
ఫిక్సెడు డిపాజట్టుపై వడ్డి	నిర్ధిష్ట విరాళాలు	ప్రత్యేక రుసుము
పాత క్రీడా సామగ్రి అమ్మకం	స్థిర ఆస్తుల అమ్మకం	ప్రభుత్వం మరియు ఇతర
పాత వార్తాపత్రికల అమ్మకం	ప్రత్యేక నిధులు	సంస్థల నుండి గ్రాంట్లు
స్వీకృతులు లేదా రశీదులు	క్రీడా నిధి	
ఎ) ఆటల పోటి (టోర్నమెంట్)	బహుమతి నిధి	
బి) క్రీడలు		
సి) పోటీలు (మ్యాచ్లు)		
డి) వినోదాలు		
ఇ) విందు		

గమనిక: ఈ విభాగంలో, ప్రవేశ రుసుము లేదా అనుమతి రుసుము, విరాళాలు, ప్రత్యేక రుసుములు మరియు ప్రభుత్వ మరియు ఇతర సంస్థల నుండి వచ్చే నిధులను రాబడి వసూళ్లుగా పరిగణిస్తారు, అయినప్పటికీ వాటిని పెట్టుబడి వసూళ్లుగా కూడా పరిగణించవచ్చు.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 48 10-03-2022 13:40:20

పెట్టుబడి వ్యయం	రాబడి వ్యయం
క్రీడా పరికరాల కొనుగోలు గ్రంథాలయం కోసం పుస్తకాల కొనుగోలు	పారితోషికం (గౌరవ వేతనం) దాతృత్వం (Charity) ఆడిట్ ఫీజు క్రీడా సామగ్రి కొనుగోలు ముద్రణ మరియు స్టేషనరీ తపాలా మరియు కొరియర్ ఛార్జీలు క్రింది వాటికి సంబంధించిన ఖర్చులు ఎ) ఆటల పోటి (టోర్నమెంట్), బి) క్రీడలు, సి) పోటీలు (మ్యాచ్లు), డి) వినోదం ఇ) విందు

2.5 ఆదాయ – వ్యయాల ఖాతా (Income and Expenditure Account)

ఆదాయ – వ్యయాల ఖాతా అనేది ఆర్థిక సంవత్సరం చివరిలో తయారుచేసిన లాభాపేక్షలేని సంస్థ యొక్క ఆదాయం మరియు వ్యయాల సారాంశం. ఇది ఒక నిర్ధిష్ట సంవత్సరానికి సంబంధించిన మిగులు లేదా లోటును తెలుసుకోవడానికి తయారు చేస్తారు.

ఇది స్వాభావికమైన నామమాత్రపు ఖాతా దీనిలో ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన రాబడి వసూళ్లు మరియు రాబడి ఖర్చులు నమోదు చేస్తారు. దీనిని ఖాతా సంకలన (accrual) ప్రాతిపదికన తయారు చేస్తారు.

దీనిని లాభనష్టాల ఖాతా లాగా తయారుచేస్తారు. ఈ ఖాతాలో ఆదాయాలు క్రెడిట్ వైపు మరియు ఖర్చులు డెబిట్ వైపు చూపుతారు. ఇందులో నగదు అంశాలే కాకుండా సంపాదించిననూ ఇంకా స్వీకరించని నగదు రహిత అంశాలు స్థిర ఆస్తుల అమ్మకంపై నష్టం లేదా లాభం, తరుగుదల మొదలైనవి కూడా నమోదు చేస్తారు.

ఇది సంస్థ కార్యకలాపాలను సభ్యులు తెలుసుకోవటానికి మరియు దాని ఖర్చులను తీర్చడానికి దాని ఆదాయం సరిపోతుందో లేదో తెలుసుకోవడానికి సహాయపడుతుంది. ఇచ్చిన వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా నుండి దీనిని తయారు చేయవచ్చు.

2.5.1 వసూళ్లు – చెల్లింపుల ఖాతా నుండి ఆదాయం – వ్యయాల ఖాతాను తయారుచేసే వివిధ దశలు (Steps in preparation of income and expenditure account from receipts and payments account)

వసూళ్ళు మరియు చెల్లింపుల ఖాతా నుండి ఆదాయ వ్యయాల ఖాతాను తయారు చేయునపుడు క్రింది చర్యలు చేపట్టాలి.

(i) వసూళ్లు–చెల్లింపుల ఖాతాలో ప్రారంభ మరియు ముగింపు నగదు మరియు బ్యాంక్ ఖాతా నిల్వలను మినహాయించాలి.

(ii) పెట్టుబడి వసూళ్లు మరియు పెట్టుబడి వ్యయాలు మినహాయించాలి.

(iii) ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన రాబడి వసూళ్లును మాత్రమే ఆదాయ – వ్యయాల ఖాతాలో క్రెడిట్ వైపు తీసుకోవాలి. ముందుగానే వచ్చిన ఆదాయం, ప్రస్తుత సంవత్సరానికి వచ్చే ఆదాయం మరియు మునుపటి సంవత్సరం లేదా సంవత్సరాలకు సంబంధించిన మొత్తానికి తగిన సర్దుబాట్లు చేయాలి.

(iv) అదేవిధంగా, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన రాబడి వ్యయం ఆదాయ – వ్యయాల ఖాతా యొక్క డెబిట్ వైపు మాత్రమే తీసుకోవాలి. మునుపటి సంవత్సరం మరియు ప్రస్తుత సంవత్సరం యొక్క బాకీలను ఖర్చులు మరియు మునుపటి సంవత్సరం మరియు ప్రస్తుత సంవత్సరం ముందుగా చెల్లించిన ఖర్చుల సర్దుబాట్లు చేయాలి.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 49 10-03-2022 13:40:20

(v) నిర్ధిష్ట నిధికి సంబంధించిన ఏదైనా ఆదాయం లేదా వ్యయం ఆదాయ – వ్యయాల ఖాతాకు తీసుకోకూడదు.

(vi) వసూళ్లు–చెల్లింపుల ఖాతాలో నమోదు చేయని రానీ బకాయిలు, తరుగుదల, నష్టాలు లేదా ఆస్తుల అమ్మకంపై లాభం మొదలైన నగదు రహిత అంశాలు ఆదాయ – వ్యయాల ఖాతాలో నమోదు చేయాలి.

(vii) ఆదాయం – వ్యయాల ఖాతా యొక్క తేల్చిన నిల్వ మిగులు లేదా లోటును ఆస్తి అప్పుల పట్టిలో మూలధన నిధికి బదిలీ చేయ్యాలి. ఆదాయం – వ్యయాల ఖాతా యొక్క క్రెడిట్ వైపు మొత్తం డెబిట్ వైపు కంటే ఎక్కువ ఉంటే (వ్యయం కంటే ఎక్కువ ఆదాయం), వ్యత్యాసం మిగులును సూచిస్తుంది. ఆదాయం – వ్యయాల ఖాతా యొక్క డెబిట్ వైపు మొత్తం క్రెడిట్ వైపు కంటే ఎక్కువ ఉంటే (ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు), వ్యత్యాసం లోటును సూచిస్తుంది.

2.5.2 ఆదాయ – వ్యయాల ఖాతా యొక్క నమూన (Format of Income and Expenditure Account)

క్లబ్ / సంస్థ పేరు

Dr. **.... అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా** **Cr.**

వ్యయం	₹	ఆదాయం	₹
To జీతాలు	xxx	By చందాలు	xxx
To దాతృత్వం (ఛారిటీలు)	xxx	By విరాళం	xxx
To అద్దె	xxx	By ప్రవేశ రుసుము	xxx
To చెల్లించిన విరాళం	xxx	By వచ్చిన గ్రాంటు	xxx
To స్టేషనరీ	xxx	By వచ్చిన అద్దె	xxx
To ఆస్తి అమ్మకంపై నష్టం	xxx	By వచ్చిన వడ్డి	xxx
To తరుగుదల	xxx	By ఆస్తి అమ్మకంపై లాభం	xxx
To మిగులు	xxx	By లోటు	xxx
(వ్యయంపై ఆదాయం మిగులు)		(ఆదాయంపై వ్యయం మిగులు)	
	xxx		xxx

* గమనిక: తేల్చిన నిల్వ మిగులు లేదా లోటు ఏదైనా కావచ్చు.

విద్యార్థుల కార్యాచరణ 2.4

మ్యూజిక్ క్లబ్‌కు సంబంధించిన ఐదు ఖర్చుల జాబితా వ్రాయండి.

ఉదాహరణ: 6

ఊటీ రిక్రియేషన్ క్లబ్ యొక్క క్రింది వసూళ్లు – చెల్లింపు ఖాతా నుండి, 31.03.2018తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను తయారు చేయండి.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 50 10-03-2022 13:40:20

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To ప్రారంభ నిల్వ		By క్రీడా సామగ్రి కొనుగోలు	10,000
చేతిలో నగదు	5,000	By స్టేషనరీకి చెల్లించినది	7,000
To వచ్చిన అద్దె	10,000	By కంప్యూటర్ కొనుగోలు	25,000
To పెట్టుబడుల అమ్మకం	8,000	By జీతాలు	20,000
To వచ్చిన చందాలు	54,000	By ముగింపు నిల్వ	
		చేతిలో నగదు	15,000
	77,000		77,000

జవాబు:

ఊటీ రిక్రియేషన్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా Cr.

వ్యయం	₹	ఆదాయం	₹
To క్రీడా సామగ్రికి కొనుగోలు	10,000	By స్వీకరించిన అద్దె	10,000
To స్టేషనరీకి చెల్లించినది	7,000	By స్వీకరించిన చందాలు	54,000
To జీతాలు	20,000		
To మిగులు	**27,000**		
(వ్యయంపై ఆదాయం మిగులు)			
	64,000		64,000

ఉదాహరణ: 7

తిరుచ్చి రిక్రియేషన్ క్లబ్ యొక్క క్రింది వసూళ్లు – చెల్లింపు ఖాతా నుండి 31.03.2018తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను తయారు చేయండి.

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To ప్రారంభ నిల్వ		By ఫర్నిచర్ కొనుగోలు	10,000
చేతిలో నగదు	11,000	By అద్దె	2,800
To వచ్చిన డివిడెండ్	27,600	By కార్యదర్శి గౌరవ వేతనం	15,000
To పాత వార్తాపత్రిక అమ్మకం	3,000	By తపాలా	1,700
To సభ్యుల చందాలు	31,000	By సాధారణ ఖర్చులు	4,350
To లాకర్ల అద్దె	8,000	By ప్రింటింగ్ మరియు స్టేషనరీ	45,000
To పెట్టుబడులపై వడ్డి	1,250	By ఆడిట్ ఫీజులు	5,000
To ఫర్నిచర్ అమ్మకం	5,000	By ముగింపు నిల్వ	
(పుస్తక విలువ రూ. 4,400)		చేతిలో నగదు	3,000
	86,850		86,850

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 51 10-03-2022 13:40:21

జవాబు:

తిరుచ్చి రిక్రియేషన్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా Cr.

వ్యయం	₹	ఆదాయం	₹
To అద్దె	2,800	By వచ్చిన డివిడెండ్	27,600
To కార్యదర్శి గౌరవ వేతనం	15,000	By పాత వార్తాపత్రిక అమ్మకం	3,000
To తపాలా	1,700	By సభ్యుల చందాలు	31,000
To సాధారణ ఖర్చులు	4,350	By లాకర్ల అద్దె	8,000
To ప్రింటింగ్ మరియు స్టేషనరీ	45,000	By పెట్టుబడులపై వడ్డీ	1,250
To ఆడిట్ ఫీజులు	5,000	By ఫర్నిచర్ అమ్మకంపై లాభం (5,000 – 4,400)	600
		By లోటు (ఆదాయంపై వ్యయం మిగులు)	**2,400**
	73,850		73,850

2.5.3 వసూళ్లు – చెల్లింపుల ఖాతా మరియు ఆదాయం – వ్యయాల ఖాతా మధ్య తేడాలు (Differences between receipts and payments account and income and expenditure account)

ఆధారం	వసూళ్లు – చెల్లింపుల ఖాతా	ఆదాయం – వ్యయాల ఖాతా
1. ఉద్దేశం	ఇది నగదు వసూళ్లు మరియు నగదు చెల్లింపులను తెలుసుకోవడానికి తయారు చేస్తారు.	ఇది ప్రస్తుత కాలంలో వ్యయం కంటే ఆదాయం ఎక్కువ (మిగులు) ఉందా లేదా ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ (లోటు) ఉందా అని తెలుసుకోవడానికి తయారు చేస్తారు.
2. ఖాతా స్వభావం	ఇది ఒక వాస్తవిక ఖాతా. ఇది నగదు ఖాతా యొక్క సారాంశం. నగదు వసూళ్లు డెబిట్ వైపు మరియు నగదు చెల్లింపులు క్రెడిట్ వైపు నమోదు చేస్తారు.	ఇది ఒక నామమాత్రపు ఖాతా. ఇది లాభ నష్టాల ఖాతా మాదిరిగానే ఉంటుంది. ఖర్చులు డెబిట్ వైపు ఆదాయాలు క్రెడిట్ వైపు నమోదు చేస్తారు.
3. అకౌంటింగ్‌కు ఆధారం	ఇది నగదు ఖాతా పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. నగదు రహిత అంశాలు నమోదు చేయరు.	ఇది ఖాతా యొక్క సంకలన (accrual) పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. నగదు రహిత అంశాలైన చెల్లించవలసిన ఖర్చులు, తరుగుదల మొదలైనవి కూడా నమోదు చేస్తారు.
4. ప్రారంభ మరియు ముగింపు నిల్వలు	ఇది నగదు మరియు బ్యాంకు యొక్క ప్రారంభ నిల్వతో ప్రారంభమవుతుంది మరియు నగదు మరియు బ్యాంకు ముగింపు నిల్వతో ముగుస్తుంది.	ప్రారంభ నిల్వలు ఉండవు. ఇది మిగులు లేదా లోటుతో ముగుస్తుంది.
5. అంశాల స్వభావం	ఇది స్వాభావికమైన రాబడి లేదా మూలధన అంశాలతో సంబంధం లేకుండా వాస్తవ వసూళ్లు చెల్లింపులు ఇందులో ఉంటాయి.	ఇది రాబడి అంశాలను మాత్రమే కలిగి ఉంటుంది, అనగా రాబడి ఖర్చులు మరియు రాబడి ఆదాయాలు మాత్రమే ఇందులో ఉంటాయి.
6. కాలం	గత కాలం, ప్రస్తుత కాలం మరియు తదుపరి కాలానికి సంబంధించిన సంవత్సరంలో చేసిన అన్ని నగదు వసూళ్లు చెల్లింపులు నమోదు చేస్తారు.	ఇందులో ప్రస్తుత కాలానికి సంబంధించిన అంశాలను మాత్రమే నమోదు చేస్తారు.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 52 10-03-2022 13:40:21

2.5.4 రాబడి వసూళ్ళకు సంబంధించిన అకౌంటింగ్ విధానము (Treatment of revenue receipts)

(a) లాభాపేక్ష లేని సంస్థ ముగింపు ఖాతాలలో చందాలకు సంబంధించి అకౌంటింగ్ విధానము

(ఎ) ఆదాయ – వ్యయాల ఖాతాలో చందాకు సంబంధించి సర్దుబాట్లు

ప్రస్తుత సంవత్సరానికి చందా పొందినప్పుడు, మునుపటి సంవత్సరాలు మరియు తరువాతి సంవత్సరానికి విడిగా ఇచ్చినపుడు, ప్రస్తుత సంవత్సరానికి అందుకున్న చందా క్రింద ఇవ్వబడిన సర్దుబాట్లు చేసిన తరువాత ఆదాయ – వ్యయాల ఖాతా యొక్క క్రెడిట్ వైపు చూపాలి:

(i) ప్రస్తుత సంవత్సరానికి బకాయి ఉన్న చందా కూడాలి.

(ii) ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి మునుపటి సంవత్సరంలో ముందుగానే అందుకున్న చందా ప్రస్తుత సంవత్సరానికి కూడాలి.

ప్రస్తుత సంవత్సరంలో అందుకున్న మొత్తం చందా ఇచ్చినప్పుడు, ప్రస్తుత సంవత్సరంలో స్వీకరించిన మొత్తం చందాలు కింది సర్దుబాట్లు చేసిన తరువాత ఆదాయ – వ్యయాల ఖాతా యొక్క క్రెడిట్ వైపు చూపాలి:

(i) ప్రస్తుత సంవత్సరంలో అందుకున్న మునుపటి సంవత్సరంలో చందా తీసివేయాలి. ప్రస్తుత సంవత్సరానికి బకాయి ఉన్న చందాను కూడాలి.

(ii) మునుపటి సంవత్సరంలో ముందుగానే అందుకున్న ప్రస్తుత సంవత్సరానికి ఉద్దేశించిన చందాను కూడాలి. ప్రస్తుత సంవత్సరంలో ముందుగానే అందుకున్న తరువాతి సంవత్సరానికి ఉద్దేశించిన చందాను తీసివేయాలి.

(బి) ఆస్తి అప్పుల పట్టిలో చందాకు సంబంధించి సర్దుబాట్లు

(i) ప్రస్తుత సంవత్సరానికి బకాయి ఉన్న చందాలు మరియు మునుపటి సంవత్సరానికి ఇంకా రావలసిన బకాయిలు ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు చూపాలి.

(ii) ప్రస్తుత సంవత్సరంలో ముందుగానే పొందిన చందాలు ఆస్తి అప్పుల పట్టిలో అప్పుల వైపు చూపాలి.

Dr. **... తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా** **Cr.**

వ్యయం	₹	ఆదాయం	₹	₹
		By చందాలు	xxx	
		తీసివేయండి: మునుపటి సంవత్సర చందాలు	xxx	
			xxx	
		తీసివేయండి: తరువాతి సంవత్సరానికి చందాలు	xxx	
			xxx	
		కూడండి: ప్రస్తుత సంవత్సరానికి బకాయి చందాలు	xxx	
			xxx	
		కూడండి: మునుపటి సంవత్సరానికి ముందుగానే వచ్చిన ప్రస్తుత సంవత్సర చందాలు	xxx	xxx

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 53 10-03-2022 13:40:21

...నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
తరువాతి సంవత్సరానికి ముందుగానే		రావలసిన చందాలు:	
		ప్రస్తుత సంవత్సరం	xxx
వచ్చిన చందాలు	xxx	మునుపటి సంవత్సరం	xxx

ఉదాహరణ: 8

క్రింది వివరాల నుండి 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాలో చందాగా చూపవలసిన మొత్తాన్ని లెక్కించండి.

స్వీకరించిన చందాలు	₹
2015-16	7,500
2016-17	60,000
2017-18	1,500
	69,000

2016–17 సంవత్సరానికి రావలసిన చందాలు ₹2,400. 2016–2017 సంవత్సరానికి చందాను 2015–2016 సంవత్సరంలో వచ్చిన చందాలు ₹1,000.

జవాబు:

Dr. 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా Cr.

వ్యయం	₹	ఆదాయం	₹	₹
		By చందాలు	60,000	
		కూడండి: 2016–17 కోసం బకాయి చందాలు	2,400	
		కూడండి: 2016–2017 సంవత్సరానికి చందాను 2015–2016లో ముందుగానే స్వీకరించనది	1,000	63,400

విద్యార్థులు గమనిక:

(i) 2015–16 సంవత్సరానికి ₹ 7,500 చందా మరియు 2017–18 సంవత్సరానికి ₹ 1,500 ఇది ప్రస్తుత సంవత్సరానికి సంబంధించినవి కాదు. కాబట్టి వాటిని ఆదాయ, వ్యయాల ఖాతాలో నమోదు చేయకూడదు.

(ii) ప్రస్తుత 2016–17 సంవత్సరానికి బకాయిల చందా ₹ 2,400. ఇది 2016–17లో స్వీకరించబడిన చందా మొత్తంతో చేర్చబడింది.

ఉదాహరణ: 9

2019, మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి క్లబ్ యొక్క ముగింపు ఖాతాలలో ఈ క్రింది అంశాలు ఎలా చూపిస్తారు?

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 54 10-03-2022 13:40:21

Dr. **2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా** **Cr.**

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹
To చందాలు				
2017-2018	5,000			
2018-2019	48,000			
2019-2020	3,000	56,000		

క్లబ్‌లో 300 మంది సభ్యులు ఉన్నారు, ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ₹ 200 చొప్పున చందా చెల్లిస్తున్నారు. 2017– 2018 సంవత్సరానికి ఇంకా బకాయి ఉన్న చందా ₹ 1,000.

జవాబు:

Dr. **2019మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా** **Cr.**

వ్యయం	₹	ఆదాయం	₹	₹
		By చందాలు	48,000	
		కూడండి: 2018–2019 బకాయి చందాలు	12,000	60,000

2019 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹	₹
		బకాయి చందాలు		
2019–20 సంవత్సరానికి		2017 – 2018	1,000	
ముందుగానే వచ్చిన చందాలు	3,000	2018 – 2019	12,000	13,000

విద్యార్థులు గమనిక:

ప్రస్తుత సంవత్సరానికి మొత్తం చందాలు (2018–19) 300 × ₹ 200	= ₹ 60,000
తీసివేయండి: ప్రస్తుత సంవత్సరానికి స్వీకరించిన మొత్తం (2018–19)	= ₹ 48,000
ప్రస్తుత సంవత్సరానికి బకాయి చందాలు (2018–2019)	= ₹ 12,000

ఉదాహరణ: 10

ఒక క్లబ్ 2017మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు ఖాతాలలో ఈ క్రింది వివరాలు ఎలా చూపుతారు. 2016–17 సంవత్సరంలో అందుకున్న చందాలు ₹ 25,000. ఇందులో 2015–16 సంవత్సరానికి చందా ₹ 2,000 మరియు 2017–18 సంవత్సరానికి చందాలు ₹ 1,500 చేరి ఉంది. 2016–17 సంవత్సరానికి చందా ₹ 500 ఇంకా స్వీకరించాల్సి ఉంది.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 55 10-03-2022 13:40:21

జవాబు:

Dr. 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా Cr.

వ్యయం	₹	ఆదాయం	₹	₹
		By చందాలు	25,000	
		తీసివేయండి: 2015–16 సంవత్సరపు చందాలు	2,000	
			23,000	
		తీసివేయండి: 2017–18 సంవత్సరపు చందాలు	1,500	
			21,500	
		కూడండి: 2016–17సంవత్సరపు బకాయిల చందాలు	500	22,000

2017 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
2017–18 సంవత్సరానికి ముందుగానే స్వీకరించిన చందాలు	1,500	2016–2017 సంవత్సరానికి బకాయిల చందాలు	500

ఉదాహరణ: 11

క్లబ్‌కు సంబంధించిన క్రింది వివరాల నుండి 2018 సంవత్సరానికి చందా నుండి వచ్చే ఆదాయాన్ని లెక్కించండి.

వివరాలు	1.1.2018 ₹	31.12.2018 ₹
బకాయిల చందాలు	10,000	7,000
ముందస్తు చందాలు	3,000	5,000

2018 సంవత్సరంలో స్వీకరించిన చందా : ₹ 1,50,000.

జవాబు:

2018 సంవత్సరానికి చందా నుండి వచ్చే ఆదాయాన్ని లెక్కించడం

వివరాలు	₹	₹
2018 సంవత్సరంలో స్వీకరించిన చందాలు		1,50,000
కూడండి: 2018 సంవత్సరానికి చందాలు 2017లో స్వీకరించబడింది	3,000	
2018 సంవత్సరానికి రావలసిన చందాలు	7,000	10,000
		1,60,000
తీసివేయండి: 2017లో రావలసిన చందాలు	10,000	
2018లో ముందుగానే వచ్చిన చందాలు	5,000	15,000
2018 సంవత్సరానికి చందాలు ద్వారా వచ్చిన ఆదాయం		1,45,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 56 10-03-2022 13:40:21

ఉదాహరణ: 12

క్రింది వివరాల నుండి 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాలో చందాను ఎలా చూపిస్తారు.

2018 లో అందుకున్న చందా ₹16,000, ఇందులో 2017 సంవత్సరానికి ₹3,000, 2019 సంవత్సరానికి ₹5,000 కలిగి ఉంది. 2018 సంవత్సరంలో రావలసిన చందా ₹4,000. 2017 సంవత్సరంలో 2018 సంవత్సరానికి చెందిన చందా ₹2,000లను ముందుగానే స్వీకరించబడింది.

జవాబు:

Dr. 2018 డిసంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా Cr.

వ్యయం	₹	ఆదాయం	₹	₹
		By సంవత్సరంలో స్వీకరించిన చందాలు	16,000	
		తీసివేయండి: 2017 సంవత్సరానికి స్వీకరించిన చందాలు	3,000	
			13,000	
		తీసివేయండి: 2019 సంవత్సరానికి స్వీకరించిన చందాలు	5,000	
			8,000	
		కూడండి: 2018 సంవత్సరానికి రావలసిన చందాలు	4,000	
			12,000	
		కూడండి: 2018 సంవత్సరం కోసం చందాను 2017లో	2,000	**14,000**

(బి) క్రీడా సామగ్రి, స్టేషనరీ అంశాలు, ఔషధాలు మొదలైన వినియోగ వస్తువు సర్దుబాటు

(i) సంవత్సరంలో వినియోగించే క్రీడా సామగ్రి, స్టేషనరీ, ఔషధాలు మొదలైన వినియోగ వస్తువులు ఆదాయ – వ్యయాల ఖాతా యొక్క డెబిట్ వైపు చూపాలి.

(ii) వినియోగం = ప్రారంభ సరకు + ప్రస్తుత సంవత్సరంలో కొనుగోలు – ముగింపు సరకు

(iii) సంవత్సరం చివరి నాటికి ముగింపు సరకు ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు చూపాలి.

(iv) పాత క్రీడా సామగ్రి మొదలైన వాటి అమ్మకాలు ఉంటే, అది ఆదాయం – వ్యయాల ఖాతా యొక్క క్రెడిట్ వైపు చూపుతారు లేదా ఆదాయం – వ్యయాల ఖాతా యొక్క డెబిట్ వైపు వినియోగించే సంబంధిత అంశాల నుండి తీసివేయాలి.

ఉదాహరణ: 13

క్రీడా సంఘం యొక్క ముగింపు లెక్కలలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయి?

వివరాలు	₹
క్రీడా సామగ్రి సరకు నిల్వ (01.04.2018)	3,000
ప్రస్తుత సంవత్సరంలో కొనుగోలు చేసిన క్రీడా సామగ్రి	9,000
ప్రస్తుత సంవత్సరంలో పాత క్రీడా సామగ్రి అమ్మకాలు	500
క్రీడా సామగ్రి సరకు నిల్వ (31.03.2019)	4,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 57 10-03-2022 13:40:21

జవాబు:

Dr. **2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా** **Cr.**

వ్యయం	₹	₹	ఆదాయం	₹
To వినియోగించే క్రీడా సామగ్రి:			By పాత క్రీడా సామగ్రి	500
ప్రారంభ సరకు	3,000			
కూడండి : ప్రస్తుత సంవత్సరంలో కొనుగోలు చేసింది	9,000			
	12,000			
తీసివేయండి : ముగింపు సరకు	4,000	8,000		

2019 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
			క్రీడా సామగ్రి సరకు నిల్వ		4,000

ఉదాహరణ: 14

క్రింది వివరాల నుండి 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాకు డెబిట్ చేయాల్సిన ప్రింటింగ్ మరియు స్టేషనరీలను లెక్కించండి మరియు ఇది 2018 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టిలో ఎలా కనిపిస్తుందో కూడా చూపించండి.

2017– 2018 మధ్య స్టేషనరీ కోసం చెల్లించిన మొత్తం	₹ 1,500
2017 ఏప్రిల్ 1న స్టేషనరీ నిల్వ	₹ 300
2018 మార్చి 31న స్టేషనరీ నిల్వ	₹ 200

జవాబు::

Dr. **2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా** **Cr.**

వ్యయం	₹	₹	ఆదాయం	₹	₹
To వినియోగించిన స్టేషనరీ:					
ప్రారంభ సరకు	300				
కూడండి : కొనుగోళ్లు	1,500				
	1,800				
తీసివేయండి: ముగింపు సరుకు	200	1,600			

2018 మార్చి31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
		స్టేషనరీ నిల్వ	200

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 58 10-03-2022 13:40:21

(సి) నిర్ధిష్ట నిధులకు సంబంధించిన ఆదాయాలు మరియు ఖర్చుల సర్దుబాటు

(i) అప్పుల వైపు నిర్ధిష్ట నిధులు చూపించాలి మరియు ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు నిర్ధిష్ట నిధుల పెట్టుబడులు ఖాతాను చూపించాలి.

(ii) నిర్ధిష్ట నిధుల ఖాతాకు సంబంధించిన ఆదాయాలు మరియు ఖర్చులు ఆదాయ – వ్యయాల ఖాతాలో నమోదు చేయకూడదు.

(iii) నిధులకు సంబంధించిన ఆదాయాన్ని నిధుల ఖాతాకు కూడాలి మరియు నిధులకు సంబంధించిన ఖర్చులు నిధుల ఖాతా నుండి సంవత్సరం చివరిలో తయారుచేసిన ఆస్తి అప్పుల పట్టిలో తీసివేయాలి.

(iv) ప్రస్తుత సంవత్సరానికి నిరిధష్ట నిధి పెట్టుబడులపై వడ్డి పెరిగితే, అది అప్పుల వైపు ఉన్న నిధి ఖాతాకు కూడాలి మరియు ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు కూడా పెట్టుబడులపై వడ్డిగా చూపాలి.

ఉదాహరణ: 15

ఈ క్రింది వివరాల నుండి క్లబ్ యొక్క 2017 – 2018 సంవత్సరానికి ముగింపు లెక్కలలో ఎలా కనిపిస్తాయి?

వివరాలు	₹
1.4.2017న బహుమతుల నిధి	60,000
1.4.2017న బహుమతుల నిధి పెట్టుబడి	60,000
వచ్చిన బహుమతుల నిధి పెట్టుబడిపై వడ్డి	6,000
బహుమతులు పంపిణీ	8,000
బహుమతుల నిధి కోసం వచ్చిన విరాళం	12,000

జవాబు:

2018 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
బహుమతుల నిధి	60,000		బహుమతుల నిధి		
కూడండి: బహుమతుల నిధి పెట్టుబడిపై వచ్చిన వడ్డి	6,000		పెట్టుబడి		60,000
కూడండి: బహుమతుల నిధి కోసం విరాళాలు	12,000				
	78,000				
తీసివేయండి: బహుమతులు పంపిణీ	8,000	70,000			

2.6 ఆస్తి అప్పుల పట్టి (Balance Sheet)

ఆస్తి అప్పుల పట్టి అనేది సంస్థ యొక్క ఆర్థిక స్థితిని తెలియజేసే ఒక పట్టి. లాభాపేక్షలేని సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టి తయారీ వర్తకం సంస్థల లాగా ఉంటుంది. ఆర్థిక సంవత్సరం చివరి తేదీ నాటికి ఆస్తులు మరియు అప్పులు ఆస్తి అప్పుల పట్టిలో చూపిస్తారు (అప్పులు ఎడమ వైపున మరియు ఆస్తులను ఆస్తి అప్పుల పట్టి కుడి వైపున చూపిస్తారు).

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 59 10-03-2022 13:40:21

లాభాపేక్ష లేని సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టి తయారీలో ముఖ్యమైన అంశాలు

(ఎ) మూలధన నిధిని సాధారణ నిధి లేదా సేకరించిన నిధి అని కూడా అంటారు. దీనిని అప్పుల వైపు చూపాలి. ఆదాయ – వ్యయాల ఖాతాలో మిగులు మూలధన నిధికి కూడాలి మరియు లోటు ఆస్తి అప్పుల పట్టిలోని మూలధన నిధి నుండి తీసివేయాలి.

విద్యార్థుల గమనిక:

సంస్థ మూలధన నిధి లెక్కలలో ఇవ్వకపోతే, ప్రారంభ మూలధన నిధిని నిర్ధారించడానికి ప్రారంభ ఆస్తి అప్పుల పట్టి తయారు చేయాలి. సంవత్సరం ప్రారంభంలో ఉన్న మొత్తం ఆస్తులు మరియు మొత్తం అప్పుల మధ్య వ్యత్యాసం ప్రారంభ మూలధన నిధి అవుతుంది .

ప్రారంభ మూలధన నిధి = ప్రారంభంలో ఆస్తులు – ప్రారంభంలో అప్పులు.

ఉదాహరణ: 16

31.03.2018 నాటికి కరూర్ సామాజిక క్లబ్ యొక్క మూలధన నిధిని లెక్కించండి.

31.03.2018 నాటికి వివరాలు	₹
ఫర్నిచర్	50,000
భవనాలు	40,000
2017–18 సంవత్సరానికి రావలసిన చందాలు	10,000
2018–19 సంవత్సరానికి ముందుగానే వచ్చిన చందాలు	5,000
స్వీకరించిన రుణం	10,000
పెట్టుబడులు	20,000
చేతిలో నగదు	4,000
బ్యాంకులో నగదు	6,000

జవాబు:

2018 మార్చి31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
మూలధన నిధి	**1,15,000**	భవనాలు	40,000
(తేల్చిన నిల్వ)		ఫర్నిచర్	50,000
స్వీకరించిన రుణం	10,000	పెట్టుబడులు	20,000
ముందుగానే వచ్చిన చందాలు	5,000	రావలసిన చందాలు	10,000
		బ్యాంకులో నగదు	6,000
		చేతిలో నగదు	4,000
	1,30,000		1,30,000

(బి) ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారుచేసేటప్పుడు, నగదు మరియు బ్యాంకు ముగింపు నిల్వ ఆస్తి అప్పుల పట్టి యొక్క ఆస్తుల వైపు చూపించాలి. బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్ ఉంటే, దానిని ఆస్తి అప్పుల పట్టి అప్పుల వైపు చూపించాలి.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 60 10-03-2022 13:40:21

(సి) మునుపటి సంవత్సరం ఆస్తి అప్పుల పట్టిలో కనిపించే ఆస్తులు, అంటే ప్రారంభ ఆస్తి అప్పుల పట్టిలో, ప్రస్తుత సంవత్సర ఆస్తి అప్పుల పట్టి ఆస్తుల వైపు తీసుకోవాలి మరియు సంవత్సరంలో ఏదైనా మార్పు ఉంటే సర్దుబాట్లు చేయాలి. అటువంటి ఆస్తులను తీసుకునేటప్పుడు, కొనుగోలు చేసిన అదనపు ఆస్తులను చేర్చాలి మరియు అమ్మిన ఆస్తులను తీసివేయాలి. అటువంటి ఆస్తులపై తరుగుదల కూడా సర్దుబాటు చేయాలి.

విద్యార్థుల గమనిక: వసూళ్లు – చెల్లింపుల ఖాతాను పరిశీలించి కొనుగోలు చేసిన కొత్త ఆస్తులు లేదా అమ్మిన ఆస్తులను కనుగొనవచ్చును.

(డి) ప్రస్తుత సంవత్సరం చివరి నాటికి ముందుగా చెల్లించిన ఖర్చులు మరియు సంపాదించిన ఆదాయాలు ఆస్తి అప్పుల పట్టి యొక్క ఆస్తుల వైపు చూపించాలి.

(ఇ) ప్రస్తుత సంవత్సరం చివరిలో ఉన్న చెల్లించవలసిన ఖర్చులు మరియు ప్రస్తుత సంవత్సరంలో ముందుగా వచ్చిన ఆదాయాన్ని ఆస్తి అప్పుల పట్టి అప్పుల వైపు చూపించాలి.

(ఎఫ్) క్రీడా నిధులు, బహుమతుల నిధులు మొదలైనవి ఏదైనా నిర్దిష్ట నిధులు ఉంటే, ఈ నిధులను ఆస్తి అప్పుల పట్టి అప్పుల వైపు విడిగా చూపించాలి. ఏదైనా నిధులు ఉన్నచో ఆదాయాన్ని ఆ నిధుల ఖాతాకు చేర్చాలి మరియు నిధులకు సంబంధించిన ఖర్చులను ఆస్తి అప్పుల పట్టిలోని నిధుల ఖాతా నుండి తీసివేయాలి.

(జి) ఏదైనా నిర్దిష్ట నిధులు పెట్టుబడి ఉంటే, దానిని ఆస్తి అప్పుల పట్టి ఆస్తుల వైపు చూపాలి.

మీకు తెలుసా?

అందుబాటులో ఉన్న వివిధ అవర్జా నిల్వల ఆధారంగా లాభాపేక్ష లేని సంస్థ కోసం అంకణా కూడా తయారు చేయవచ్చు. డెబిట్ నిల్వలు మొత్తం క్రెడిట్ నిల్వల మొత్తంకు సమానంగా ఉండాలి. ఖర్చులు, నష్టాలు మరియు ఆస్తులు మొదలగునవి డెబిట్ వైపు చూపాలి. ఆదాయాలు, లాభాలు మరియు అప్పులు మొదలగునవి క్రెడిట్ వైపు చూపాలి.

సమగ్ర అన్ని సర్దుబాట్లుతో కూడిన లెక్కలు:

ఉదాహరణ: 17

స్నేహితుల ఫుట్‌బాల్ క్లబ్ యొక్క కింది వసూళ్లు చెల్లింపుల ఖాతా నుండి 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టిని తయారు చేయండి.

స్నేహితుల ఫుట్‌బాల్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ			By ఫర్నిచర్		7,000
నగదు	1,000		By కొనుగోలు చేసిన క్రీడా సామగ్రి		800
బ్యాంకు	10,000	11,000	By ప్రత్యేక విందు ఖర్చులు		1,500
To చందాలు		5,000	By విద్యుత్ ఛార్జీలు		900
To వారసత్వం (లెగసి)		6,000	By తేల్చిన నిల్వ		
To ప్రత్యేక విందు కోసం			చేతిలో నగదు	1,800	
సేకరణ		2,000	బ్యాంకులో నగదు	12,000	13,800
		24,000			24,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 61 10-03-2022 13:40:22

అదనపు సమాచారం:

(i) 2016 ఏప్రిల్ 1న క్లబ్‌లోని ఫర్నిచర్ ₹12,000. ఫర్నిచర్‌పై తరుగుదల పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం లేదు.

(ii) 2016–2017 సంవత్సరానికి బాకాయి చందా ₹600.

(iii) 31.03.2017న క్రీడా సామగ్రి నిల్వ ₹100.

(iv) 2016 ఏప్రిల్ 1 నాటికి మూలధన నిధి ₹23,000.

జవాబు:

ఫుట్‌బాల్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2017 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా Cr.

వ్యయం	₹	₹	ఆదాయం	₹	₹
To వినియోగించే క్రీడా సామగ్రి కొనుగోళ్లు	800		By చందాలు	5,000	
			కూడండి: 2016–17	600	5,600
తీసివేయండి: ముగింపు నిల్వ	100	700	By ప్రత్యేక విందు కోసం సేకరణ		2,000
To ప్రత్యేక విందు ఖర్చులు		1,500			
To విద్యుత్ ఛార్జీలు		900			
To వ్యయంపై ఆదాయం మిగులు (మిగులు)		**4,500**			
		7,600			7,600

2017 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన నిధి	23,000		ఫర్నిచర్	12,000	
కూడండి: వ్యయంపై			**కూడండి**: అదనపు ఫర్నిచర్	7,000	19,000
ఆదాయం మిగులు (మిగులు)	4,500	27,500	క్రీడా సామగ్రి నిల్వ		100
వీలునామా (లెగసి)		6,000	2016–17 సంవత్సరానికి		
			చందా బాకీలు		600
			బ్యాంకులో నగదు		12,000
			చేతిలో నగదు		1,800
		33,500			33,500

ఉదాహరణ: 18

సేలం రిక్రియేషన్ క్లబ్ 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు చెల్లింపుల ఖాతా క్రింది విధంగా ఉంది.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 62 10-03-2022 13:40:22

సేలం రిక్రియేషన్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్ళు	₹	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ			By ఫర్నిచర్	15,000
చేతిలో నగదు		9,000	By స్టేషనరీ	2,400
To చందాలు			By పెట్టుబడి	12,500
2018 – 2019	12,500		By తపాలా	1,000
2019 – 2020	400	12,900	By తేల్చిన నిల్వ	
To వినోదం ద్వారా వచ్చే ఆదాయం		12,000	చేతిలో నగదు	3,500
To వివిధ వసూళ్లు		500		
		34,400		34,400

అదనపు సమాచారం:

(i) క్లబ్‌లో 450 మంది సభ్యులు ఉన్నారు. వారు ప్రతి ఒక్కరూ ₹30 వార్షిక చందా చెల్లిస్తారు.

(ii) స్టేషనరీ నిల్వ 2018, మార్చి 31న ...300 మరియు 2019, మార్చి 31న ₹500.

(iii) 2018, ఏప్రిల్ 1 నాటికి మూలధన నిధి ₹9,300.

2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను మరియు ఆదే తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు:

2018–2019 సంవత్సరానికి అందుకోవలసిన చందా:

	₹
ప్రస్తుత సంవత్సరానికి చందాలు (450 × ₹30)	13,500
ప్రస్తుత సంవత్సరానికి వచ్చిన చందాలు	12,500
ప్రస్తుత సంవత్సరానికి రావలసిన చందాలు (₹13,500 – ₹12,500)	1,000

సేలం రిక్రియేషన్ క్లబ్ పుస్తకాలలో

Dr. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా Cr.

వ్యయం	₹	₹	ఆదాయం	₹	₹
To స్టేషనరీ	2,400		By చందాలు	12,500	
కూడండి: ప్రారంభ నిల్వ	300		**కూడండి**: 2018–19		
	2,700		రావలసిన చందాలు	1,000	
తీసివేయండి: ముగింపు నిల్వ	500	2,200	(450 × ₹ 30)		13,500
To తపాలా		1,000	By వినోదం ద్వారా వచ్చిన		
To వ్యయంపై ఆదాయం			ఆదాయం		12,000
మిగులు (మిగులు)		**22,800**	By వివిధ వసూళ్లు		500
		26,000			26,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 63 10-03-2022 13:40:22

2019 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన నిధి	9,300		ఫర్నిచర్	15,000
కూడండి: వ్యయంపై ఆదాయం			పెట్టుబడులు	12,500
మిగులు (మిగులు)	22,800	32,100	2018-19 రావలసిన	
ముందుగానే వచ్చిన చందాలు		400	చందాలు	1,000
			స్టేషనరీ నిల్వ	500
			చేతిలో నగదు	3,500
		32,500		32,500

ఉదాహరణ: 19

కోయంబత్తూర్ క్రికెట్ క్లబ్ 2016 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి క్రింది వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా నుండి, 2016 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను మరియు ఆదే తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

కోయంబత్తూర్ క్రికెట్ క్లబ్ పుస్తకాలలో

2016 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు- చెల్లింపుల ఖాతా

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ		By నిర్వహణ ఖర్చు	5,000
బ్యాంకులో నగదు	8,000	By ఫర్నిచర్	15,000
To చందాలు	11,000	By టోర్నమెంట్ ఖర్చులు	1,400
To పాత బ్యాట్లు మరియు బంతుల అమ్మకం	100	By కార్యదర్శి గౌరవ వేతనం	4,500
To టోర్నమెంట్ కోసం చందాలు	2,000	By బ్యాట్లు మరియు బంతులు	7,400
To వారసత్వాలు (లెగసిలు)	20,000	By తేల్చిన నిల్వ	
		బ్యాంకులోనగదు	7,800
	41,100		41,100

అదనపు సమాచారం:

2015 ఏప్రిల్ 1న క్లబ్‌లో బంతులు మరియు బ్యాట్లు నిల్వ ₹3,000 మరియు ముందుగా స్వీకరించిన చందా ₹500. టోర్నమెంట్ ఖాతాలో మిగులు శాశ్వత క్రీడా మైదానం కోసం రిజర్వులో ఉంచాలి. 31.03.2016న రావలసిన చందా ₹2,000. 31.3.2016న బ్యాట్లు మరియు బంతుల నిల్వ ₹1,000.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 64 10-03-2022 13:40:22

జవాబు:

విద్యార్థుల గమనిక:

ప్రారంభ మూలధన నిధిని కనుగొనడానికి, ప్రారంభ ఆస్తి అప్పుల పట్టి తయారు చేయాలి.

కోయంబత్తూర్ క్రికెట్ క్లబ్ పుస్తకాలలో

2015 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన నిధి	**10,500**		బంతులు మరియు బ్యాట్ల నిల్వ	3,000
(తేల్చిన నిల్వ)			బ్యాంకులో నగదు	8,000
ముందుగానే వచ్చిన చందాలు	500			
	11,000			11,000

2016 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా

Dr. **Cr.**

వ్యయం	₹	₹	ఆదాయం	₹	₹
To నిర్వహణ ఖర్చు		5,000	By చందాలు	11,000	
To కార్యదర్శి గౌరవవేతనం		4,500	**కూడండి:** 2015-16 సంవత్సరానికి 2014-15లో		
To బ్యాట్లు మరియు	7,400		ముందుగానే వచ్చిన చందాలు	500	
To బంతులు	3,000			11,500	
కూడండి: ప్రారంభ నిల్వ	10,400		**కూడండి:** 2015-16లో బాకీలు	2,000	13,500
తీసివేయండి: ముగింపు నిల్వ	1,000	9,400	By పాత బ్యాట్స్ మరియు బంతుల అమ్మకం		100
			By ఆదాయంపై వ్యయం మిగులు (లోటు)		**5,300**
		18,900			18,900

2016 మార్చి31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన నిధి	10,500		ఫర్నిచర్	15,000
తీసివేయండి: ఆదాయంపై వ్యయం మిగులు (లోటు)	5,300	5,200	బంతులు మరియు బ్యాట్ల నిల్వ	1,000
క్రీడా మైదానం నిధి కోసం రిజర్వులు:			రావలసిన చందాలు	2,000
టోర్నమెంట్ కోసం చందాలు	2,000		బ్యాంకులో నగదు	7,800
తీసివేయండి: టోర్నమెంట్ ఖర్చులు	1,400	600		
వారసత్వం (లెగసిలు)		20,000		
		25,800		25,800

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 65 10-03-2022 13:40:22

ఉదాహరణ: 20

ఢిల్లీ సాహిత్య క్లబ్ 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి నగదు లావాదేవీల సారాంశం. క్రింది విధంగా ఉంది.

ఢిల్లీ సాహిత్య క్లబ్

2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా

వసూళు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ		By అద్దెలు మరియు రేట్లు	21,000
చేతిలో నగదు	3,200	By ఉపన్యాస ఫీజుల్లు	4,500
To ప్రవేశ రుసుము	2,300	By వివిధ ఖర్చులు	7,200
To చందాలు	46,000	By ఫిక్స్‌డ్ డిపాజిట్	40,000
To జీవిత సభ్యత్వ రుసుము	2,500	By తేల్చిన నిల్వ	
To ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వచ్చిన వడ్డి	500	చేతిలో నగదు	4,300
To ఫర్నిచర్ అమ్మకం 1.4.2018న (పుస్తక విలువ రూ. 25,000)	22,500		
	77,000		77,000

అదనపు సమాచారం

(ఎ) సంవత్సరం ప్రారంభంలో క్లబ్‌లోని పుస్తకాల విలువ ₹20,000 మరియు ఫర్నిచర్ విలువ ₹40,000గా ఉంది.

(బి) ప్రస్తుత సంవత్సరంలో ముందుగానే వచ్చిన చందాలు ₹1,000.

క్లబ్ యొక్క 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా మరియు అదే తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు:

విద్యార్థుల గమనిక

ప్రారంభ మూలధన నిధి కనుగొనడానికి, ప్రారంభ ఆస్తి అప్పుల పట్టి తయారు చేయాలి.

ఢిల్లీ సాహిత్య క్లబ్ పుస్తకాలలో

2018 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
మూలధన నిధి	**63,200**	ఫర్నిచర్	40,000
(తేల్చిన నిల్వ)		పుస్తకాలు	20,000
		చేతిలో నగదు	3,200
	63,200		63,200

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 66 10-03-2022 13:40:22

Dr. **2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా** **Cr.**

వ్యయం	₹	₹	ఆదాయం	₹	₹
To అద్దె మరియు పన్నులు	21,000		By ప్రవేశ రుసుము		2,300
To ఉపన్యాస ఫీజులు	4,500		By చందాలు	46,000	
To వివిధ ఖర్చులు	7,200		**తీసివేయండి:** ప్రస్తుత సంవత్సరంలో ముందుగానే పొందిన చందా	1,000	45,000
To ఫర్నిచర్ అమ్మకంపై నష్టం (25,000-22,500)	2,500				
To వ్యయంపై ఆదాయం మిగులు (మిగులు)	**12,600**		By ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వచ్చిన వడ్డి		500
	47,800				47,800

2019 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన నిధి	63,200		ఫర్నిచర్	40,000	
కూడండి: వ్యయంపై ఆదాయం మిగులు	12,600	75,800	**తీసివేయండి:** అమ్మిన ఫర్నిచర్ పుస్తక విలువ	25,000	15,000
జీవిత సభ్యత్వ రుసుము		2,500	పుస్తకాలు		20,000
ముందుగానే వసూలైన చందాలు		1,000	స్థిర డిపాజిట్		40,000
			చేతిలో నగదు		4,300
		79,300			79,300

ఉదాహరణ: 21

మదురై సిటీ క్లబ్ యొక్క 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా ఈ క్రింది విధంగా ఉంది.

మదురై సిటీ క్లబ్

Dr. **2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా** **Cr.**

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ:			By మైదాన నిర్వహణ		16,500
నగదు	500		By క్రీడా పోటీ ఖర్చులు		19,000
బ్యాంకు	7,000	7,500	By ఫర్నిచర్		11,000
To చందాలు (2016–2017 సంవత్సరానికి చెందిన ₹ 4,000 తో సహా)		30,000	By ఫర్నిచర్		20,000
			By తేల్చిన నిల్వ		
To వారసత్వాలు (లెగసిలు)		9,000	చేతిలో నగదు	1,500	
To హాల్ అద్దె		10,000	బ్యాంకులో నగదు	11,000	12,500
To క్రీడా పోటీ నిధుల వసూళ్లు		22,500			
		79,000			79,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 67 10-03-2022 13:40:22

అదనపు సమాచారం:

2017 ఏప్రిల్ 1న, క్లబ్ పెట్టుబడి ₹40,000 కలిగి ఉంది. క్లబ్ యొక్క పోటి నిధి ఖాతాలో క్రెడిట్ నిల్వ ₹30,000 కలిగి ఉంది. 2017 మార్చి 31న బకాయిల్లో చందాలు ₹4,000, 2018 మార్చి 31న బకాయిల్లో ఉన్న చందాలు ₹4,500. ముగింపు లెక్కలు తయారు చేయండి.

జవాబు:

విద్యార్థుల గమనిక:

ప్రారంభ మూలధన నిధిని కనుగొనడానికి, ప్రారంభ ఆస్తి అప్పుల పట్టి తయారు చేయాలి.

మధురై సిటీ క్లబ్ పుస్తకాలలో

2017 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
మూలధన నిధి		పెట్టుబడులు	40,000
(తేల్చిన నిల్వ)	**21,500**	బాకీ ఉన్న చందాలు	4,000
క్రీడా పోటీ నిధులు	30,000	బ్యాంకులో నగదు	7,000
		చేతిలో నగదు	500
	51,500		51,500

Dr. **2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతా** **Cr.**

వ్యయం	₹	ఆదాయం	₹	₹
To మైదాన నిర్వహణ	16,500	By చందాలు	30,000	
To వివిధ ఖర్చులు	11,000	**తీసివేయండి:** 2016-17 సంవత్సరానికి స్వీకరించినది	4,000	
To వ్యయంపై ఆదాయం			26,000	
మిగులు (మిగులు)	**13,000**	**కూడండి:** ప్రస్తుత సంవత్సరానికి బకాయిలు	4,500	30,500
		By హాల్ అద్దె		10,000
	40,500			40,500

2018 మార్చి31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన నిధి	21,500		ఫర్నిచర్	20,000
కూడండి: వ్యయంపై ఆదాయం			పెట్టుబడులు	40,000
మిగులు (మిగులు)	13,000	34,500	రావలసిన చందాలు	4,500
వీలునామా (లెగసిలు)		9,000	బ్యాంకులో నగదు	11,000
క్రీడా పోటీ నిధి	30,000		చేతిలో నగదు	1,500
కూడండి: క్రీడా పోటీ నిధుల వసూళ్లు	22,500			
	52,500			
తీసివేయండి: పోటి ఖర్చులు	19,000	33,500		
		77,000		77,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 68 10-03-2022 13:40:22

గుర్తుంచుకోవలసిన అంశాలు

- లాభాపేక్షలేని సంస్థలు తరచూ తమ సభ్యులకు లేదా సమాజానికి సేవలను అందించడానికి పనిచేస్తాయి.
- లాభాపేక్షలేని సంస్థ యొక్క మూడు ప్రాథమిక అకౌంటింగ్ నివేదికలు వసూళ్లు – చెల్లింపుల ఖాతా, ఆదాయ – వ్యయాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి ఉన్నాయి.
- వసూళ్లు – చెల్లింపుల ఖాతా అనేది సంక్షిప్తీకరించిన నగదు పుస్తకం, ఇది ఆర్థిక సంవత్సరంలో ప్రభావితం చేసిన అన్ని నగదు వసూళ్లు మరియు నగదు చెల్లింపులను వాటి స్వభావంతో సంబంధం లేకుండా అనగా మూలధనం లేదా రాబడితో సంబంధం లేకుండా, అది ఏ కాలానికి చెందినది అనే దానితో సంబంధం లేకుండా, అనగా మునుపటి లేదా ప్రస్తుత సంవత్సరం లేదా తదుపరి సంవత్సరానికి సంబంధించినదైనప్పటికి నమోదు చేస్తారు.
- ఒక నిర్ధిష్ట ఖాతాలో సంస్థ యొక్క అన్ని కార్యకలాపాల ప్రభావాన్ని వ్యక్తీకరించే మిగులు (ఆదాయ వ్యయం కంటే రాబడి స్వీకరించదగినవి) మరియు లోటు (రాబడి రసీదులను మించిన ఆదాయ వ్యయం) కనుగొనడానికి ఆదాయ – వ్యయాల ఖాతాలు తయారు చేస్తారు.
- ఆస్తులు మరియు అప్పుల ప్రారంభ నిల్వలను పోల్చడం ద్వారా ప్రారంభ మూలధనం కనుగొనవచ్చును .
- అకౌంటింగ్ సంవత్సరం చివరిలో నిర్ణీత తేదీన ఆర్థిక స్థితిని తెలుసుకోవడానికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేస్తారు. ఇందులో మూలధన నిధి లేదా సేకరించిన నిధి, ప్రత్యేక ప్రయోజన నిధులు, దీర్ఘకాలిక అప్పులు మరియు ప్రస్తుత అప్పులు అప్పుల వైపు మరియు స్థిర ఆస్తులు మరియు ప్రస్తుత ఆస్తులు ఆస్తుల వైపు ఉంటుంది.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

I బహుళ ఎంపిక ప్రశ్నలు

BYLMI

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా ఒక _____

(అ) నామమాత్రపు ఖాతా (ఆ) వాస్తవిక ఖాతా
(ఇ) వ్యక్తిగత ఖాతా (ఈ) ప్రతినిధి వ్యక్తిగత ఖాతా

2. వసూళ్లు మరియు చెల్లింపులు ఖాతాలో నమోదు చేసేన వసూళ్లు మరియు చెల్లింపులు

(అ) ఆదాయ స్వభావం మాత్రమే (ఆ) మూలధన స్వభావం మాత్రమే
(ఇ) రాబడి మరియు మూలధన స్వభావం రెండూ (ఈ) పైవి ఏవీ లేవు

3. వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా యొక్క నిల్వ సూచిస్తుంది.

(అ) సంవత్సరంలో జరిగిన నష్టం
(ఆ) ఆ సంవత్సరానికి ఖర్చులకు మించి ఆదాయం
(ఇ) సంవత్సరానికి మొత్తం నగదు చెల్లింపులు
(ఈ) తేదీ నాటికి నగదు మరియు బ్యాంకు నిల్వ

4. ఆదాయ మరియు వ్యయాల ఖాతా అనునది ఒక _____

(అ) నామమాత్రపు ఖాతా (ఆ) వాస్తవిక ఖాతా
(ఇ) వ్యక్తిగత ఖాతా (ఈ) ప్రాతినిధ్యపు వ్యక్తిగత ఖాతా

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 69 10-03-2022 13:40:22

5. ఆదాయ మరియు వ్యయాల ఖాతాను తయారు చేయడం ద్వారా తెలుసుకోబడుతుంది

(అ) లాభం లేదా నష్టం (ఆ) నగదు మరియు బ్యాంకు నిల్వ

(ఇ) మిగులు లేదా లోటు (ఈ) ఆర్థిక స్థితి

6. కింది వాటిలో దేనిని ఆదాయ, వ్యయాల ఖాతాలో నమోదు చేయకూడదు?

(అ) పాత వార్తాపత్రికల అమ్మకం (ఆ) ఆస్తి అమ్మకంపై నష్టం

(ఇ) కార్యదర్శికి చెల్లించిన గౌరవవేతనం (ఈ) ఫర్నిచర్ అమ్మకంపై ఆదాయం

7. ప్రస్తుత సంవత్సరానికి రావలసిన చందా ఇంకనూ వసూలు చేయబడలేదు అనునది

(అ) ఒక ఆస్తి (ఆ) ఒక అప్పు

(ఇ) ఖర్చు (ఆ) పట్టించుకోనవసరం లేని అంశం

8. వారసత్వం (లెగసి) ఒక

(అ) రాబడి వ్యయం (ఆ) మూలధన వ్యయం

(ఇ) రాబడి రసీదు (ఈ) మూలధన వసూళ్లు

9. ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం అందుకున్న విరాళాలు

(అ) రాబడి వసూళ్లు (ఆ) మూలధన వసూళ్లు

(ఇ) ఆదాయ వ్యయం (ఈ) మూలధన వ్యయం

10. ఒక క్లబ్‌లో 500 మంది సభ్యులు ఉన్నారు. ఒక్కొక్కరు వార్షిక చందా ₹100 చెల్లిస్తారు. ప్రస్తుత సంవత్సరానికి చందా చెల్లించాల్సి ఉంది కాని ఇంకా ₹200 రాలేదు. ముందుగా అందుకొన్న చందా ₹300. ఆదాయం మరియు వ్యయాల ఖాతాలో చూపించవలసిన చందా మొత్తాన్ని కనుగొనండి.

(అ) ₹ 50,000 (ఆ) ₹ 50,200 (ఇ) ₹ 49,900 (ఈ) ₹ 49,800

సమాధానాలు

1. (ఆ)	**2.** (ఇ)	**3.** (ఈ)	**4.** (అ)	**5.** (ఇ)	**6.**(ఈ)	**7.**(అ)	**8.** (ఈ)	**9.** (ఆ)	**10.** (అ)

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. లాభాపేక్ష లేని సంస్థ యొక్క అర్థాన్ని పేర్కొనండి.

2. వసూళ్లు – చెల్లింపుల ఖాతా అంటే ఏమిటి?

3. వారసత్వం (లెగసి) అంటే ఏమిటి?

4. జీవిత కాల సభ్యత్వ రుసుముపై చిన్న గమనిక రాయండి.

5. లాభాపేక్ష లేని సంస్థ యొక్క మూలధన వసూళ్లకు నాలుగు ఉదాహరణములనిమ్ము.

6. లాభాపేక్ష లేని సంస్థ యొక్క రాబడి వసూళ్లకు నాలుగు ఉదాహరణములనిమ్ము.

III చిన్న సమాధానం ప్రశ్నలు

1. ఆదాయ – వ్యయాల ఖాతా అంటే ఏమిటి?

2. వసూళ్లు – చెల్లింపుల ఖాతా మరియు ఆదాయ – వ్యయాల ఖాతా మధ్య తేడాలను పేర్కొనండి.

3. లాభాపేక్ష లేని సంస్థ యొక్క ముగింపు లెక్కలలో వార్షిక సభ్యత్వం ఎలా నిర్వహించబడుతుంది?

4. లాభాపేక్ష లేని సంస్థ యొక్క ముగింపు లెక్కలలో ఈ క్రింది అంశాలు ఎలా వ్యవహరించబడతాయి?

(అ) క్రీడా సామగ్రి అమ్మకం (ఆ) జీవిత కాల సభ్యత్వ రుసుము (ఇ) క్రీడా నిధి

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 70 10-03-2022 13:40:22

IV అభ్యాసాలు

1. క్రింద ఇచ్చిన వివరాల నుండి కురుంజీ స్పోర్ట్స్ క్లబ్ యొక్క 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
చేతిలో నగదు (1.1.2018)	4,000	ప్రింటింగ్ ఖర్చులు కోసం చెల్లించినది	2,500
చెల్లించిన జీతాలు	3,000	వసూలైన లాకర్ల అద్దె	1,000
స్వీకరించిన జీవిత కాల సభ్యత్వ రుసుము	10,000	టోర్నమెంట్ వసూళ్లు	14,000
వచ్చిన చందాలు	15,000	టోర్నమెంట్ ఖర్చులు	10,500
వచ్చిన అద్దె	2,000	పెట్టుబడులు కొనుగోలు	25,000

(సమాధానం: నగదు నిల్వ: ₹ 5,000)

2. క్రింద ఇచ్చిన వివరాల నుండి కోయంబత్తూర్ క్రికెట్ క్లబ్ యొక్క 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	₹	వివరాలు	₹
బ్యాంక్ ఓవర్‌డ్రాఫ్ట్ (1.4.2018)		6,000	చెల్లించిన గౌరవవేతనం	2,800
చేతిలో నగదు (1.4.2018)		1,000	నీరు, విద్యుత్ ఛార్జీలు	700
క్రీడా మైదానం నిర్వహణ వేతనాలు		2,000	పోటి ఖర్చులు	2,600
స్వీకరించిన చందాలు:			క్రీడా వస్తువులు కొనుగోలు	1,900
మునుపటి సంవత్సరం	500		పోటి నిధి వసూళ్లు	5,200
ప్రస్తుత సంవత్సరం	9,600		వచ్చిన వారసత్వం (లెగసీ)	2,000
తదుపరి సంవత్సరం	400	10,500	నగదు నిల్వ (31.03.2019)	300
ఇంకా చెల్లించాల్సిన వేతనాలు		2,200	క్రీడా మైదానం కోసం వచ్చిన విరాళం	2,000
చెల్లించిన రుణంపై వడ్డి		2,000		

(సమాధానం : బ్యాంకు నిల్వ : ₹ 2,400)

(సూచన: ఇంకా చెల్లించాల్సిన వేతనాలు నగదు రహిత అంశాలు అందువలన, ఇది వసూళ్లు – చెల్లింపుల ఖాతాలో లెక్కించబడవు)

3. క్రింద ఇచ్చిన వివరాల నుండి మదురై మదర్ థెరిసా మహిళ సంఘం యొక్క 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
1.1.2018 నాటికి నగదు నిల్వ	2,000	చెల్లించిన అగ్నిమాపక భీమా ప్రీమియం	1,500
1.1.2018 నాటికి బ్యాంకు నిల్వ	3,000	వచ్చిన చందాలు	8,500
పాత వార్తాపత్రికల అమ్మకం	500	ఫర్నిచర్ కొనుగోలు	6,000
కొనుగోలు చేసిన స్టేషనరీ	6,000	వార్తాపత్రికల కొనుగోలు	700
చెల్లించిన ఆడిట్ ఫీజు	2,000	ఫర్నిచర్ మీద తరుగుదల	900
స్వీకరించిన ప్రవేశ రుసుము	3,000	31.12.2018 నాటికి నగదు నిల్వ	2,500
ఇతర ఖర్చులు	6,000	రవాణా ఖర్చులు	1,000
ఇచ్చిన స్కాలర్‌షిప్‌లు	2,000	ఫర్నిచర్ అమ్మకం	4,000
పెట్టుబడులపై వడ్డి	2,000		

(సమాధానం: బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్:₹ 4,700)

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 71 10-03-2022 13:40:23

(సూచన: ఫర్నిచర్‌పై తరుగుదల నగదు రహిత లావాదేవీ కాబట్టి వసూళ్లు – చెల్లింపుల ఖాతాలో లెక్కించబడవు)

4. మాయిలాడుదురై రిక్రియేషన్ క్లబ్ మీకు ఈ క్రింది వివరాలను అందిస్తుంది. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
ప్రారంభ నగదు నిల్వ	15,000	కాపలాదారు జీతం	12,000
ప్రారంభ బ్యాంకు నిల్వ	25,000	క్లబ్ వార్షిక రోజు ఖర్చులు	15,000
వచ్చిన విరాళాలు	48,000	విద్యుత్ ఛార్జీలు	16,500
పాత పరికరాలు అమ్మకం	26,000	వినోద ఖర్చులు	13,500
ఫలహారా ఛార్జీలు	13,000	బిలియర్డ్స్ టేబుల్ కొనుగోలు	5,000
క్లబ్ వార్షిక ఉత్సవ వసూళ్లు	18,000	దాతృత్వ ఖర్చులు	3,000
టెన్నిస్ కోర్టు నిర్మాణం	7,000	పెట్టుబడుల అమ్మకం	12,000
ఛారిటీ షో నుండి వసూళ్లు	4,000	ముగింపు నగదు నిల్వ	12,000
చెల్లించిన అద్దె	1,000		

(సమాధానం: బ్యాంకు నిల్వ: ₹ 50,000)

5. క్రింది వివరాల నుండి కడలూరు కబడ్డీ అసోసియేషన్ యొక్క 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతాను తయారు చేయండి.

వివరాలు	₹	వివరాలు	₹
1.4.2018 నాటికి నగదు నిల్వ	11,000	వడ్డి మరియు బ్యాంకు ఛార్జీలు	250
1.4.2018 నాటికి బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్	20,000	ఇతర ఆదాయాలు	350
స్టేషనరీ కొనుగోలు	5,200	మైదానం నిర్వహణ	550
రవాణా ఖర్చులు	1,800	ప్రభుత్వం నుండి గ్రాంట్లు	12,000
స్వీకరించిన డివిడెండ్	3,000	చెల్లించిన టెలిఫోన్ ఛార్జీలు	2,800
సాధారణ ఖర్చులు	500	ఎండోమెంట్ నిధి వసూళ్లు	10,000
ప్రవేశ రుసుము	4,000	చెల్లించిన భీమా ప్రీమియం	2,000
కొరియర్ ఛార్జీలు	2,000	చెల్లించిన విద్యుత్ ఛార్జీలు	5,000
చెల్లించిన పురపాలక పన్నులు	3,000	ముగింపు నగదునిల్వ (31.03.2019)	1,750

(సమాధానం: బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్: ₹ 4,500)

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 72 10-03-2022 13:40:23

6. క్రింది తెన్కాసి తిరువళ్ళువర్ సంఘం యొక్క వసూళ్లు – చెల్లింపుల ఖాతా నుండి, 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను తయారు చేయండి.

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ		By జీతాలు	20,000
చేతిలో నగదు	14,000	By అద్దె	24,000
To స్వీకరించిన వడ్డి	5,000	By ప్రయాణ ఖర్చులు	2,000
To చందాలు	55,000	By ముద్రణ మరియు స్టేషనరీ	6,000
To వారసత్వం (లెగసీ)	48,000	By పెట్టుబడులు	50,000
To ప్రవేశ రుసుము	7,000	By క్రీడా పరికరాల కొనుగోలు	33,000
To ఫర్నిచర్ అమ్మకం	16,000	By తేల్చిన నిల్వ	
(పుస్తక విలువ: ₹ 17,000)		చేతిలో నగదు	10,000
	1,45,000		1,45,000

(సమాధానం : మిగులు : ₹ 14,000)

7. క్రింది కుంబకోణం బాస్కెట్ బాల్ సంఘం యొక్క వసూళ్లు చెల్లింపు ఖాతా నుండి 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను తయారు చేయండి

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ			By చెల్లించిన మైదానపు అద్దె		12,000
చేతిలో నగదు	23,000		By ముద్రణ ఛార్జీలు		5,000
బ్యాంకులో నగదు	12,000	35,000	By బ్యాంకు ఛార్జీలు		1,000
To వచ్చిన హాల్ అద్దె		6,000	By భవనంపై భీమా		2,000
To వచ్చిన చందాలు		9,000	By టోర్నమెంట్ ఖర్చులు		16,000
To జీవిత కాల సభ్యత్వ రుసుము		7,000	By ఆడిట్ ఫీజులు		3,000
To వచ్చిన లాకర్ల అద్దె		2,000	By క్రీడా సామగ్రిలు కొనుగోలు		4,000
			By తేల్చిన నిల్వ		
			చేతిలో నగదు	2,000	
			బ్యాంకులో నగదు	14,000	16,000
		59,000			59,000

(సమాధానం : లోటు : ₹ 26,000)

8. ఈ క్రింది వసూళ్లు – చెల్లింపుల ఖాతా మరియు అదనపు సమాచారం నుండి, 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాలో చూపించవలసిన చందా మొత్తాన్ని లెక్కించండి.

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹
To చందాలు				
2017	28,000			
2018	1,72,000			
2019	12,000	2,12,000		

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 73 10-03-2022 13:40:23

అదనపు సమాచారం: 2018 సంవత్సరానికి రావలసిన చందాలు ₹ 8,000.

(సమాధానం: 2018 సంవత్సరానికి చందాలు: ₹ 1,80,000)

9. క్లబ్ యొక్క 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు లెక్కలలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయి?

Dr. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹
To చందాలు				
2017-2018	10,000			
2018-2019	50,000			
2019-2020	5,000	65,000		

క్లబ్‌లో 200 మంది సభ్యులు ఉన్నారు, ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ₹ 400 చందా చెల్లిస్తారు. 2017– 2018 సంవత్సరానికి ఇంకా బాకీ ఉన్న చందాలు ₹ 2,000.

(సమాధానం : ఆదాయం – వ్యయాల ఖాతా : చందాలు: ₹ 80,000

ఆస్తి అప్పుల పట్టి : ఆస్తులు : రావలసిన చందాలు:₹ 32,000;

అప్పులు : ముందుగా వచ్చిన చందాలు:₹ 5,000)

10. క్లబ్ యొక్క 2017 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు లెక్కలలో ఈ క్రింది వివరాలు ఎలా కనిపిస్తాయో చూపించండి? 2016–17 సంవత్సరంలో స్వీకరించిన చందాలు ₹ 40,000. ఇందులో 2015–16 సంవత్సరానికి ₹ 5,000, 2017–18 సంవత్సరానికి ₹ 3,000 చందా ఉంటుంది. 2016–17 సంవత్సరానికి ఇంకా బాకీ ఉన్న చందాలు ₹1,000.

(సమాధానం : ఆదాయం – వ్యయాల ఖాతా : చందాలు**₹ 33,000**

ఆస్తి అప్పుల పట్టి : ఆస్తులు : రావలసిన చందాలు: ₹ 1,000;

అప్పులు : ముందుగా వచ్చిన చందాలు:₹ 3,000)

11. క్లబ్‌కు సంబంధించిన క్రింది వివరాల నుండి 2018 సంవత్సరానికి చందా ద్వారా వచ్చే ఆదాయాన్ని లెక్కించండి.

వివరాలు	**1.1.2018** ₹	**31.12.2018** ₹
రావలసిన చందాలు	3,000	5,000
ముందుగా వచ్చిన చందాలు	4,000	7,000

సంవత్సరానికి ముందుగా వచ్చిన చందాలు 2018: ₹ 45,000.

(సమాధానం : ఆదాయం – వ్యయాల ఖాతా : చందాలు ₹ 44,000)

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 74 10-03-2022 13:40:23

12. 2018, డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయో చూపించండి?

2018 సంవత్సరంలో స్వీకరించిన చందాలు ₹50,000, ఇందులో 2017 సంవత్సరానికి చందా చందాలు ₹5,000 మరియు 2019 సంవత్సరానికి చందా చందాలు ₹7,000 గా చేర్చబడింది. 2018 సంవత్సరానికి రావలసిన చందాలు ₹6,000. 2018 సంవత్సరానికి గాను చందాను 2017 సంవత్సరంలో ముందుగానే స్వీకరించిన చందాలు ₹4,000..

(సమాధానం : ఆదాయ – వ్యయాల ఖాతా : చందాలు ₹48,000)

13. తూత్తుకుడి యంగ్ పయనీర్స్ సంఘం యొక్క ముగింపు లెక్కలలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయో చూపించండి?

సంఘములో 100 మంది సభ్యులు ఉన్నారు, ప్రతి ఒక్కరికి 25 సంవత్సరాల చందాను చెల్లిస్తున్నారు. సంవత్సరం చివరిలో 10 మంది సభ్యులు చందాను చెల్లించలేదు. కాని నలుగురు సభ్యులు అప్పటికే మరుసటి సంవత్సరానికి చందా మొత్తాన్ని ముందుగానే చెల్లించారు.

(సమాధానం : ఆదాయ – వ్యయాల ఖాతా: చందాలు: ₹2,500;
ఆస్తి అప్పుల పట్టి : అప్పులు : ముందుగానే స్వీకరించిన చందాలు: ₹100;
ఆస్తులు: రావలసిన చందాలు: ₹250)

14. మార్తాండం మహిళా సాంస్కృతిక సంఘం యొక్క ముగింపు లెక్కలలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయో చూపించండి?

	₹
1.4.2018న క్రీడా సామగ్రి నిల్వ	16,000
సంవత్సరంలో కొనుగోలు చేసిన క్రీడా సామగ్రి	84,000
31.3.2019న క్రీడా సామగ్రి నిల్వ	10,000

(సమాధానం : ఆదాయ – వ్యయాల ఖాతా (Dr.): ₹ 90,000;
ఆస్తి అప్పుల పట్టి : ఆస్తులు: క్రీడా సామగ్రి నిల్వ : ₹ 10,000)

15. వేదారణ్యం స్పోర్ట్స్ క్లబ్ యొక్క ముగింపు లెక్కలలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయో చూపించండి?

	₹
బ్యాట్లు మరియు బంతుల ప్రారంభ నిల్వ	3,000
ఆ సంవత్సరంలో కొనుగోలు చేసిన బ్యాట్లు మరియు బంతులు	17,000
పాత బ్యాట్లు మరియు బంతుల అమ్మకం	2,000
బ్యాట్లు మరియు బంతుల ముగింపు నిల్వ	4,000

(సమాధానం : ఆదాయ – వ్యయాల ఖాతా: వాడిన బ్యాట్లు మరియు బంతులు ₹16,000 (Dr.)
పాత క్రీడా సామగ్రి అమ్మకం: ₹ 2,000 (Cr.)
ఆస్తి అప్పుల పట్టి : ఆస్తుల వైపు: బ్యాట్లు మరియు బంతుల నిల్వ : ₹4,000)

16. సీర్గాయి గాయకుల సంఘం యొక్క ఆదాయ – వ్యయ ఖాతాలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయో చూపించండి?

	₹
1.4.2018న స్టేషనరీ నిల్వ	2,600
ఆ సంవత్సరంలో కొనుగోలు చేసిన స్టేషనరీ	6,500
31.3.2019న స్టేషనరీ నిల్వ	2,200

(సమాధానం : ఉపయోగించిన స్టేషనరీ: ₹ 6,900 (Dr.))

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 75 10-03-2022 13:40:23

17. చెన్నై టెన్నిస్ క్లబ్ 2018 ఏప్రిల్ 1న క్రెడిట్ నిల్వ ₹ 24,000 చూపించే క్రీడా నిధులను కలిగి ఉంది. ఆ సంవత్సరంలో నిధి వసూళ్లు ₹ 26,000. సంవత్సరంలో చేసిన క్రీడా ఖర్చులు ₹ 33,000. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి క్లబ్ యొక్క ముగింపు లెక్కలలో ఈ అంశాలు ఎలా కనిపిస్తాయి?

(సమాధానం: ఆస్తి అప్పుల పట్టి : అప్పులు: క్రీడా నిధులు: ₹ 17,000)

18. కారైకుడి స్పోర్ట్స్ క్లబ్ యొక్క 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు ఖాతాలలో ఈ క్రింది అంశాలు ఎలా కనిపిస్తాయి?

వివరాలు	₹
2018 ఏప్రిల్ 1న టోర్నమెంట్ నిధి	90,000
2018 ఏప్రిల్ 1న టోర్నమెంట్ నిధి పెట్టుబడి	90,000
టోర్నమెంట్ నిధి పెట్టుబడిపై వచ్చిన వడ్డి	9,000
టోర్నమెంట్ నిధికి విరాళం	10,000
టోర్నమెంట్ ఖర్చులు	60,000

(సమాధానం : ఆస్తి అప్పుల పట్టి : అప్పులు : టోర్నమెంట్ నిధి : ₹ 49,000
ఆస్తులు: టోర్నమెంట్ నిధి పెట్టుబడి: ₹ 90,000)

19. సేలం స్పోర్ట్స్ క్లబ్ యొక్క మూలధన నిధిని 1.4.2019 నాటికి లెక్కించండి.

వివరాలు	₹	**వివరాలు**	₹
క్రీడా పరికరాలు	30,000	బహుమతుల నిది	10,000
కంప్యూటర్	25,000	బహుమతుల నిధి పెట్టుబడులు	10,000
2018-19 సంవత్సరానికి రావలసిన చందాలు	5,000	చేతిలో నగదు	7,000
2019-20 సంవత్సరానికి ముందుగానే వసూలైన చందాలు	8,000	బ్యాంకులో నగదు	21,000

(సమాధానం : మూలధన నిధి : ₹ 80,000)

20. రామనాథాపురం స్పోర్ట్స్ క్లబ్ పుస్తకంలో ఇవ్వబడిన సమాచారం ద్వారా ఈ కింది వసూళ్లు మరియు చెల్లింపు ఖాతా నుండి 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ-వ్యయాల ఖాతాను మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టిని తయారు చేయండి.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 76 10-03-2022 13:40:23

Dr. **2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా** **Cr.**

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ			By అద్దె		11,000
చేతిలో నగదు	5,000		By వినోదం ఖర్చులు		11,200
బ్యాంకులో నగదు	10,000	15,000	By ఫర్నిచర్		10,000
To చందాలు			By క్రీడా సామగ్రి కొనుగోలు		13,000
2017	12,000		By క్రీడా ఖర్చులు		12,000
2018	33,000		By పెట్టుబడులు		28,000
2019	16,000	61,000	By తేల్చిన నిల్వ		
To ప్రవేశ రుసుము		6,000	చేతిలో నగదు	1,300	
To సాధారణ విరాళాలు		7,000	బ్యాంకులో నగదు	4,000	5,300
To పాత క్రీడల సామగ్రి		1,000			
To అమ్మకాలు					
ఇతర వసూళ్లు		500			
		90,500			90,500

అదనపు సమాచారం:

(i) 2018 జనవరి 1 నాటికి మూలధన నిధి ₹ 30,000.

(ii) క్రీడా సామగ్రి ప్రారంభ నిల్వ ₹3,000 మరియు క్రీడా సామగ్రి ముగింపు నిల్వ ₹ 5,000.

(సమాధానం: మిగులు: ₹2,300; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹48,300)

21. ఏర్కాడ్ యూత్ అసోసియేషన్ యొక్క కింది వసూళ్లు మరియు చెల్లింపు ఖాతా నుండి, 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

Dr. **2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు –చెల్లింపుల ఖాతా** **Cr.**

వసూళ్లు	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ		By జీతాలు	14,000
చేతిలో నగదు	9,600	By కార్యాలయ ఖర్చులు	7,200
To ప్రభుత్వ నిధుల నుండి		By పుస్తకాల కొనుగోలు	15,000
పుస్తకాల కొనుగోలు	10,000	By స్టేషనరీ కొనుగోలు	1,800
To చందాలు	24,800	By వార్తాపత్రిక కొనుగోలు	2,100
To ప్రవేశ రుసుము	2,000	By ప్రదానం చేసిన బహుమతులు	5,000
To బహుమతుల నిధి వసూళ్లు	6,000	By తేల్చిన నిల్వ	
To బ్యాంకు వడ్డి	1,500	చేతిలో నగదు	9,900
To వార్తాపత్రికల అమ్మకాలు	1,100		
	55,000		55,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 77 10-03-2022 13:40:23

అదనపు సమాచారం:

(i) ప్రారంభ మూలధన నిధి ₹ 20,000.

(ii) 1.4.2018న పుస్తకాల నిల్వ ₹ 9,200.

(iii) చందా బాకీ ఇంకా రావలసినది ₹ 1,700.

(iv) 1.4.2018న స్టేషనరీ నిల్వ ₹ 1,200 మరియు 31.3.2019న స్టేషనరీ నిల్వ ₹2,000

(సమాధానం: మిగులు: ₹ 6,800; ఆస్తి అప్పుల పట్టి : ₹37,800)

22. నైవేలి సైన్స్ క్లబ్ యొక్క 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్లు – చెల్లింపుల ఖాతా ఈ క్రింది విధంగా ఉంది.

Dr. 2018 డిసెంబర్31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్ళు – చెల్లింపుల ఖాతా Cr.

వసూళ్లు	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ		By తెచ్చిన నిల్వ		
చేతిలో నగదు	2,400	బ్యాంకు ఓవర్‌డ్రాఫ్ట్		1,000
To చందాలు	8,700	By తపాలా ఖర్చులు		200
To జీవిత కాల సభ్యత్వ రుసుము	5,000	By విజ్ఞాన పరికరాల కొనుగోలు		10,000
To ప్రదర్శనలకు నిధి వసూళ్లు	7,000	By ప్రయోగశాల ఖర్చులు		2,400
To విజ్ఞాన పరికరాలు అమ్మకాలు		By కార్యదర్శి గౌరవవేతనం		5,000
(పుస్తకం విలువ ₹ 5,000)	6,000	By ఆడిట్ ఫీజులు		3,600
To ఇతర ఆదాయాలు	500	By సాధారణ ఛార్జీలు		1,800
		By ప్రదర్శనల ఖర్చులు		5,000
		By తేల్చిన నిల్వ		
		చేతిలో నగదు	200	
		బ్యాంకులో నగదు	400	600
	29,600			29,600

అదనపు సమాచారం:

(i) ప్రారంభ మూలధన నిధి ₹ 6,400

(ii) 2019 సంవత్సరానికి చెందిన చందా ₹ 600

(iii) 1.1.2018 నాటికి విజ్ఞాన పరికరాలు ₹ 5,000

(iv) ప్రదర్శనల కారణంగా మిగులు సొమ్ము కొత్త ఆడిటోరియం కోసం రిజర్వులో ఉంచాలి.

2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ–వ్యయాల ఖాతాను మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: లోటు: ₹ 3,400; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 10,600)

23. శివకాసి పెన్షనర్ రిక్రియేషన్ క్లబ్ యొక్క కింది వసూళ్లు–చెల్లింపుల ఖాతా నుండి, 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 78 10-03-2022 13:40:23

Dr. **2018 డిసెంబర్31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్ళు – చెల్లింపుల ఖాతా** **Cr.**

వసూళ్లు	₹	₹	చెల్లింపులు	₹
To తెచ్చిన నిల్వ			By అద్దె మరియు పన్నులు	18,000
చేతిలో నగదు	10,000		By విద్యుత్ ఖర్చులు	17,000
బ్యాంకులో నగదు	20,000	30,000	By ఫర్నిచర్ కొనుగోలు	12,000
To చందాలు			By బిలియరడ్స్ టేబుల్ కొనుగోలు	70,000
2016 – 2017	5,000		By మరమ్మతులు మరియు	16,000
2017 – 2018	25,000		By ప్రత్యేక విందు ఖర్చులు	4,000
2018 – 2019	6,000	36,000	By ఇతర ఖర్చులు	2,000
To వారసత్వం (లెగసిలు)		40,000	By తేల్చిన నిల్వ	
To హాల్ నుండి అద్దె		14,000	చేతిలో నగదు	1,000
To లాకర్ల అద్దె		5,000		
To ప్రత్యేక విందు కోసం వసూళ్ళు		12,000		
To తేల్చిన నిల్వ				
బ్యాంక్ ఓవర్డ్రాఫ్ట్		3,000		
		1,40,000		1,40,000

అదనపు సమాచారం:

(i) క్లబ్‌లో 300 మంది సభ్యులు ఉన్నారు, ఒక్కొక్కరికి ₹ 100 వార్షిక చందాగా చెల్లిస్తారు.

(ii) 1.4.2017న క్లబ్‌లో ఫర్నిచర్ ₹ 10,000 ఉంది.

(iii) 2016 – 2017 సంవత్సరానికి ఇంకా రావలసిన చందాలు ₹ 1,000.

(సమాధానం: మిగులు: ₹ 4,000; ప్రారంభ మూలధన నిధి : ₹ 46,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 99,000)

24. విరుదునగర్ వాలీబాల్ అసోసియేషన్ 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్ళు చెల్లింపుల ఖాతా క్రింది విధంగా ఉంది.

Dr. **2018 డిసెంబర్31తో అంతమయ్యే సంవత్సరానికి వసూళ్ళు – చెల్లింపుల ఖాతా** **Cr.**

వసూళ్ళు	₹	₹	చెల్లింపులు	₹	₹
To తెచ్చిన నిల్వ			By పోటి ఖర్చులు		25,000
చేతిలో నగదు		5,000	By మైదాన నిర్వహణ		17,000
To చందాలు			By కార్యదర్శి గౌరవ వేతనం		18,000
	10,000		By బ్యాట్లు మరియు బంతుల		22,000
2017			కొనుగోలు		
2018	55,000		By గడ్డి విత్తనాలు		2,000
2019	5,000	70,000	By ఫిక్సెడ్ డిపాజిట్లు		58,000
To విరాళాలు		40,000	By ఇతర ఖర్చులు		3,000
To క్రీడా నిధి వసూళ్ళు		30,000	By తేల్చిన నిల్వ		
To ఫిక్సెడ్ డిపాజిట్టుపై వడ్డి		8,000	చేతిలో నగదు	7,000	
To ఇతర వసూళ్ళు		5,000	బ్యాంకులో నగదు	6,000	13,000
		1,58,000			1,58,000

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 79 10-03-2022 13:40:23

అదనపు సమాచారం:

(i) 1.1.2018న, అసోసియేషన్ పెట్టుబడులు ₹ 10,000, ప్రాంగణం మరియు మైదానాలు ₹ 40,000, బ్యాట్లు మరియు బంతుల నిల్వ ₹ 5,000.

(ii) 2017కు సంబంధించిన ₹ 5,000 చందా ఇంకా రావలసి ఉంది.

(iii) 2018 సంవత్సరానికి రావలసిన చందాలు ₹ 6,000.

2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి ఆదాయ – వ్యయాల ఖాతాను మరియు ఆ తేదీ నాటికి ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: మిగులు ₹ 47,000; ప్రారంభ మూలధన నిధి : ₹ 75,000;
చివరి ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 1,32,000)

సందర్భ పరిశీలన

శంకర్ చెస్ ఆడటానికి ఎంతో ఆసక్తి కలిగి ఉన్నాడు. అతను ఒక చెస్ క్లబ్‌లో చేరాడు. కానీ, అతను సభ్యత్వ రుసుము చెల్లించలేకపోయాడు. అతనికి అకౌంటింగ్ గురించి కొంత వరకు తెలుసు. కానీ క్లబ్బులు మరియు సంఘాల ఖాతా రికార్డులతో అతనికి బాగా పరిచయం లేదు. క్లబ్ యొక్క ఖాతా అతని ఖాతా రికార్డులను నిర్వహించడానికి సహాయం చేయమని సూచించెను, అతను అలా చేయటానికి సహాయం చేస్తే అతను సభ్యత్వ రుసుమును చెల్లించాల్సిన అవసరం లేదు. క్లబ్‌లో ఒక దుకాణం కూడా ఉంది, ఇక్కడ సభ్యులు స్నాక్స్, కాఫీ మరియు టీలను కొనుగోలు చేయవచ్చు. శంకర్ దుకాణంలో కూడా తన సహాయం అందించాడు. క్లబ్ యొక్క కొన్ని నియమాలు మరియు అకౌంటింగ్ పద్ధతుల గురించి అతనికి తెలియదు. కానీ, అతను నేర్చుకోవటానికి చాలా ఆసక్తిగా ఉన్నాడు. అతను ఈ క్రింది వాటికి వివరణ అవసరం అని కోరేను.

1) క్లబ్‌కు ప్రధాన ఆదాయ వనరు ఏమిటి?
2) వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా నగదు పుస్తకం మాదిరిగానే ఉందా?
3) ఒక క్లబ్‌లో ఆదాయం మిగులు ఉన్నప్పుడు సభ్యులను డబ్బు ఉపసంహరించడానికి అనుమతి ఉందా?
4) విరాళాల కోసం అకౌంటింగ్ ప్రక్రియ ఏమిటి?
5) సభ్యులు సంవత్సరం చివరిలో సభ్యత్వ రుసుము చెల్లించకపోతే, ఇది ఖాతా రికార్డులలో ఎలా పరిగణించబడుతుంది మరియు మరియు ఏ విధానాన్ని అనుసరించాలి?

మరింత అన్వేషించడానికి

ఒక మ్యూజిక్ క్లబ్‌లో చాలా మంది సభ్యులు ఉన్నారు. సభ్యులందరి రికార్డులను నిర్వహించడం కష్టమని భావిస్తుంది. కొన్నిసార్లు సభ్యులు చెల్లింపు వివరాలను కనుగొనలేకపోతారు. క్లబ్ వివరాలను సమర్థవంతంగా నమోదు చేయడానికి ఏమైనా మార్గాలు ఉన్నాయా?

పరిశీలన గ్రంథాలు (Reference)

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. R L Gupta and V K Gupta, Financial Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. S P Jain and K L Narang, Advanced Accountancy Vol – I, 2016, Kalyani Publishers, New Delhi.
4. Dalston L Cecil and Jenitra L Merwin, Financial Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.

12th_Accountancy_Telugu_Medium_Unit_2.indd 80 10-03-2022 13:40:23

యూనిట్

3

భాగస్వామ్య సంస్థల ఖాతాలు – మూలసిద్ధాంతములు

ACCOUNTS OF PARTNERSHIP FIRMS– FUNDAMENTALS

విషయ సూచిక

3.1 పరిచయం
3.2 భాగస్వామ్యం యొక్క అర్థం, నిర్వచనం మరియు లక్షణాలు
3.3 భాగస్వామ్య ఒప్పందం
3.4 భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు భారత భాగస్వామ్య చట్టం, 1932లో వర్తించే నియమాలు
3.5 భాగస్వామ్య సంస్థల ముగింపు ఖాతాలు
3.6 భాగస్తుల మూలధన ఖాతాలను నిర్వహించే పద్ధతులు
3.7 భాగస్తుల మూలధనంపై వడ్డి మరియు సొంత వాడకాలపై వడ్డి
3.8 భాగస్తుల జీతం మరియు కమీషన్
3.9 భాగస్తుల అప్పుపై వడ్డి
3.10 భాగస్తుల మధ్య లాభాల పంపిణ
3.11 లాభనష్టాల వినియోగిత ఖాతా

గుర్తుచేసుకోవలసిన అంశాలు

భాగస్వామ్య సంస్థల ఖాతాలను నేర్చుకునే ముందు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి–మూలసిద్ధాంతములు:

- సంస్థ యొక్క రూపాలు
- అకౌంటింగ్ చక్రం

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- భాగస్వామ్యం యొక్క అర్థం మరియు లక్షణాలను అర్థం చేసుకోవడం.
- భాగస్తుల మూలధన ఖాతాలను నిర్వహించడానికి స్థిర మరియు అస్థిర మూలధన పద్ధతులను అర్థం చేసుకోవడం.
- మూలధనంపై వడ్డి, సొంత వాడకాలపై వడ్డి, భాగస్తులకు పారితోషికం మరియు భాగస్తుల అప్పుపై వడ్డి యొక్క లెక్కింపు మరియు అకౌంటింగ్ పద్ధతులను అర్థం చేసుకోవడం.
- భాగస్తుల మధ్య లాభాల పంపిణీలను అర్థం చేసుకోవడం.

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- భాగస్తులు
- భాగస్వామ్య సంస్థ
- భాగస్వామ్య ఒప్పందం
- స్థిర మూలధనం
- అస్థిర మూలధనం
- మూలధనంపై వడ్డి
- సొంత వాడకాలపై వడ్డి
- లాభనష్టాల వినియోగిత ఖాతా

R9IBT

3.1 పరిచయం (Introduction)



విద్యార్థుల కార్యాచరణ 3.1 ఆలోచించండి: రాము విజయవంతమైన సొంత వ్యాపారి. గత 10 సంవత్సరాలుగా అతని వ్యాపారం క్రమంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పుడు, వ్యాపారాన్ని ఒంటరిగా నిర్వహించడం అతనికి కష్టమనిపిస్తుంది. అతని స్నేహితుడు తన వ్యాపారంలో చేరాలని కోరుకుంటాడు మరియు రాముకు సమాన హోదాను పొందాలని కోరుకుంటాడు. కానీ రాము తన సొంత ఆస్తులను, వ్యాపారంపై నియంత్రణను వదులుకోవడానికి ఇష్టపడలేదు. ఈ పరిస్థితిలో రాము తన స్నేహితుడి ఇష్టాన్ని అంగీకరించి, తన వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోకుండా మరియు నియంత్రణను వదలకుండా తన వ్యాపారంలో చేర్చగలరా?

భాగస్వామ్య సంస్థ అనేది ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు, వారి మధ్య జరిగే ఒప్పందం ఆధారంగా వ్యాపారాన్ని అంగీకరించడం మరియు నడిపించడం యొక్క వ్యాపార రూపకల్పన. భాగస్వామ్య వ్యాపారాన్ని కొనసాగించడానికి అంగీకరించిన సభ్యులను విడివిడిగా 'భాగస్తులు' అని మరియు సమిష్టిగా 'భాగస్వామ్య సంస్థ' అని అంటారు. ఆ సంస్థ ఏ పేరు మీద వ్యాపారం కొనసాగిస్తుందో దానిని 'సంస్థ పేరు' అంటారు. భాగస్వామ్య విషయంలో కొందరు వ్యక్తులు కలిసి వ్యాపారం చేయడం యొక్క ఉద్దేశ్యం ఎక్కువ మూలధనాన్ని సమీకరించడం, నైపుణ్యాన్ని సమీకరించడం, బాధ్యతలు మరియు అప్పులను పంచుకోవడం మొదలైనవి కావచ్చు. అందువలన, పరిమిత మూలధనం, చిన్న పరిమాణపు వ్యాపారం వంటి ఏక స్వామ్య యాజమాన్య పరిమితులను అధిగమించడానికి, భాగస్వామ్య సంస్థలు ఏర్పడ్డాయి. భాగస్వామ్య వ్యాపారం నుండి వచ్చే లాభనష్టాన్ని భాగస్వాములు అంగీకరించిన నిష్పత్తిలో పంచుకుంటారు.

భారతదేశంలో, భాగస్వామ్య సంస్థలను భారత భాగస్వామ్య చట్టం, 1932 పరిధిలో నిర్వహిస్తారు. భాగస్వామ్య సంస్థ నమోదు తప్పనిసరి కాదు. ఇది ఐచ్ఛికం. అయినప్పటికీ, భాగస్వామ్య సంస్థలు నమోదు చేసుకోవడం సురక్షితం, తద్వారా భాగస్వాములు నమోదు నుండి కొన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

3.2 భాగస్వామ్యం యొక్క అర్థం, నిర్వచనం మరియు లక్షణాలు (Meaning, definition and features of partnership)

3.2.1 భాగస్వామ్యం యొక్క అర్థం మరియు నిర్వచనం (Meaning and definition of partnership)

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు కలిసి వ్యాపారాన్ని ప్రారంభించి, ఒప్పందం ప్రకారం అందులో వచ్చే లాభనష్టాలను పంచుకొనే ఉద్దేశంలో వ్యక్తుల మధ్య గల సంబంధమునే 'భాగస్వామ్యం' అని అంటారు. వ్యాపారాన్ని అందరూగాని, అందరి తరపున ఒక్కరుగాని నిర్వహించవచ్చు.

భారత భాగస్వామ్య చట్టం, 1932లోని సెక్షన్ 4 ప్రకారం, " అందరూ గాని, అందరి తరపున ఒక్కరు గాని వ్యాపారాన్ని కొనసాగిస్తూ, అందులో వచ్చే లాభనష్టాలను పంచుకోనేందుకు అంగీకరించిన వ్యక్తుల మధ్య గల సంబంధం భాగస్వామ్యం" అని నిర్వచించింది.

3.2.2 భాగస్వామ్య లక్షణాలు (Features of partnership)

భాగస్వామ్యం సంస్థ యొక్క ముఖ్యమైన లక్షణాలు:

1. భాగస్వామ్యం అనేది ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఏర్పాటు చేసిన సంస్థ. సభ్యుల గరిష్ట సంఖ్య 50 గా నిర్వచించబడింది.
2. వ్యాపార సంస్థ యొక్క లాభనష్టాన్ని పంచుకోవడానికి భాగస్వాముల మధ్య ఒప్పందం ఉండాలి. ఒప్పందం లిఖిత పూర్వకంగాని లేదా నోటి మాట ద్వారా గాని ఉండవచ్చు.
3. భాగస్వామ్య ఒప్పందం అనేది ఒక వ్యాపారాన్ని కొనసాగించడం మరియు వ్యాపారం నుండి వచ్చే లాభాలను పంచుకోవడంగా ఉండాలి.
4. భాగస్వామ్యం సంస్థపై అందరి భాగస్తులకు సమాన హక్కు ఉంటుంది. అయితే, అందరి తరపున ఒకరుగాని లేదా సమిష్టిగా గాని వ్యాపారాన్ని నిర్వహించవచ్చు.

మీకు తెలుసా?

భాగస్తుల యొక్క గరిష్ట సభ్యుల సంఖ్య భారత భాగస్వామ్య చట్టం, 1932 లో పేర్కొనబడలేదు/ సూచించలేదు. అయితే, భారతీయ కంపెనీల చట్టం, 2013, గరిష్ట భాగస్తుల సంఖ్యను నిర్దేశిస్తుంది. భారత కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 464 (1) ప్రకారం, సిఫారసు చేయబడిన వ్యక్తుల సంఖ్య కంటే ఎక్కువ మంది వ్యక్తులతో వ్యాపారం నిర్వహించడానికి మరియు ఈ ఉప విభాగం కింద నామినేట్ చేయబడిన వ్యక్తుల సంఖ్య 100 మించకూడదు. కంపెనీలు (ఇతర) నిబంధనలు 2014, రూల్ 10 ఈ పరిమితిని 50 వద్ద నిర్దేశిస్తుంది. కాబట్టి, భాగస్వామ్యంలో సభ్యుల గరిష్ట సంఖ్య 50గా నిర్ణయించింది.

3.3 భాగస్వామ్య ఒప్పందం (Partnership deed)

భాగస్తుల మధ్య కుదిరిన ఒప్పందం సంస్థ ఆవిర్భావానికి పునాది వంటిది. ఒప్పందం అనేది నోటి మాట ద్వారా గాని రాత పూర్వకంగా గాని ఉండవచ్చు. భారతీయ భాగస్వామ్య చట్టం, 1932 ప్రకారం ఒప్పందం రాత పూర్వకంగా ఉండాలనే నిబంధన లేదు. అయితే, భవిష్యత్తులో భాగసస్తుల మధ్య ఏర్పడే మనస్పర్ధలను నివారించడానికి ఒప్పందం రాత పూర్వకంగా ఉంటే మంచిది. ఒక భాగస్వామ్య వ్యాపార సంస్థ నిర్వహించడానికి అవసరమయిన నియమ, నిబంధనలు కలిగి ఉన్న పత్రాన్నే "భాగస్వామ్య ఒడంబడిక లేదా భాగస్వామ్య ఒప్పందం" అంటారు.

3.3.1 భాగస్వామ్య ఒప్పందంలోని అంశాలు (Contents of partnership deed)

సాధారణంగా, భాగస్వామ్య ఒప్పందంలో క్రింది అంశాలు ఉంటాయి:

1. సంస్థ పేరు, స్వభావము మరియు వ్యాపార స్థలం పేరు.
2. వ్యాపారం ప్రారంభించిన తేదీ మరియు వ్యాపారం యొక్క వ్యవధి.
3. అందరి భాగస్తుల పేర్లు మరియు చిరునామాలు.
4. ప్రతి భాగస్తుడు సమకూర్చవలసిన మూలధనాలు.
5. లాభనష్టాల పంపిణీ నిష్పత్తి.
6. ప్రతి భాగస్తునికి అనుమతించబడిన సొంతవాడకాల మొత్తం.
7. మూలధనంపై అనుమతించిన వడ్డి రేటు.
8. భాగస్తుల సొంత వాడకాలపై వడ్డి రేటు.
9. భాగస్తుల నుండి పొందిన అప్పుపై వడ్డి రేటు.
10. భాగస్తుల జీతాలు/ కమిషన్ మొదలైనవి.
11. ఖాతాల నిర్వహణ మరియు ఆడిట్ విధానము.
12. క్రొత్త భాగస్తుడు ప్రవేశించే విధానం.
13. భాగస్తుని విరమణ మరియు విరమించే భాగస్తునికి బకాయిలు చెల్లించడం .
14. భాగస్తుని ప్రవేశం లేదా విరమణ లేదా మరణించిన సమయంలో గుడ్‌విల్ మరియు ఆస్తులు మరియు అప్పుల మదింపు పద్ధతి.
15. భాగస్తుడు మరణించినట్లయితే కార్యనిర్వాహకుల నియామకం మరియు చట్టపరమైన వారసులకు బకాయిలు చెల్లించడం.
16. సంస్థ రద్దయినపుడు ఖాతాలను పరిష్కరించే విధానం.

విద్యార్థుల కార్యాచరణ 3.2

రాజా, రవి భాగస్వామ్యంలోకి ప్రవేశించారు. 2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకోవడానికి వారు మౌఖికంగా అంగీకరించారు. సంవత్సరం చివరలో, రాజా రవి కంటే ఎక్కువ పనిచేసినందున 3/4 లాభాలను కోరాడు. రవి దీనికి అంగీకరించడు. ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవచ్చు?

3.4 భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు భారతదేశ భాగస్వామ్య చట్టం, 1932 లోని వర్తించే నియమాలు (Application of the provisions of the Indian Partnership Act, 1932 in the absence of partnership deed)

భాగస్వామ్య ఒప్పందం లేనపుడు లేదా భాగస్వామ్య ఒప్పందంలో వ్యక్తపరచు ప్రతిపాదన లేనప్పుడు, ఈ చట్టం యొక్క కింది నియమాలు వర్తిస్తాయి:

(i) **భాగస్తులకు పారితోషికం**

ఏ భాగస్తునికి జీతం లేదా పారితోషికం అనుమతించబడదు. (సెక్షన్ 13 (ఎ))

(ii) **లాభం పంచుకునే నిష్పత్తి**

భాగస్తులు లాభనష్టాలను సమానంగా పంచుకోవాలి. (సెక్షన్ 13 (బి))

(iii) **మూలధనంపై వడ్డి**

మూలధనంపై వడ్డిని అనుమతించదు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం ఒకవేళ మూలధనంపై వడ్డి కి అనుమతిస్తే, మూలధనంపై అటువంటి వడ్డి లాభాల నుండి మాత్రమే చెల్లించబడుతుంది. (సెక్షన్ 13 (సి))

(iv) **భాగస్తులు సంస్థకు సమకూర్చిన అప్పుపై వడ్డి**

అప్పుపై సంవత్సరానికి 6% వడ్డి లెక్కించాలి. (సెక్షన్ 13 (డి))

(v) **సొంత వాడకాలపై వడ్డి**

భాగస్తుల సొంత వాడకాలపై వడ్డి విధించరాదు.

ఉదాహరణ 1

A, B, C మరియు D ఒక సంస్థలో భాగస్తులు. సంస్థలో భాగస్వామ్య ఒప్పందం లేదు. మీరు ఈ క్రింది వాటితో ఎలా వ్యవహరిస్తారు?

(i) A అత్యధికంగా మూలధనాన్ని అందించి. అతను సంవత్సరానికి 12% మూలధనంపై వడ్డిని కోరాడు.

(ii) B ప్రతి నెలా ₹ 1,000 తీసుకుంటుంది. ఇతర భాగస్తులు సంస్థకు సంవత్సరానికి 10% సొంత వాడకాలపై వడ్డి చెల్లించమని B ని అడుగుతారు. కానీ, B దీనికి అంగీకరించలేదు.

(iii) C నుండి సంస్థకు ఇచ్చిన అప్పు ₹ 10,000. అతను అప్పు పై సంవత్సరానికి 9% వడ్డిని కోరాడు. A మరియు B దీనికి అంగీకరించలేదు.

(iv) D వ్యాపారం కోసం పూర్తి సమయం గడుపుతున్నందున నెలకు ₹ 5,000 చొప్పున జీతం కోరాడు. B మరియు C దీనికి అంగీకరించలేదు.

(v) మూలధన నిష్పత్తి ప్రకారం లాభాలను పంచుకోవాలని A కోరాడు. కానీ, B , C మరియు D అంగీకరించలేదు.

జవాబు:

సంస్థలో భాగస్వామ్య ఒప్పందం లేనందున, భారత భాగస్వామ్య చట్టం, 1932 లోని నిబంధనలు వర్తిస్తాయి.

(i) ఏ భాగస్తునికి మూలధనంపై వడ్డి చెల్లించాల్సిన అవసరం లేదు. అందువలన మూలధనంపై వడ్డిని స్వీకరించడానికి A కి అర్హత లేదు.

(ii) భాగస్తుని సొంత వాడకాలపై వడ్డి వసూలు చేయకూడదు. అందువలన, B సొంత వాడకాలపై వడ్డిని చెల్లించాల్సిన అవసరం లేదు.

(iii) అప్పుపై వడ్డి సంవత్సరానికి 6% చెల్లించాలి. అందువలన, C అందించిన ₹ 10,000 అప్పుపై సంవత్సరానికి 6% వడ్డిని పొందవచ్చు.

(iv) ఏ భాగస్తునికి ఎటువంటి పారితోషికం చెల్లించాల్సిన అవసరం లేదు. అందువలన, D కి జీతం పొందే అర్హత లేదు.

(v) లాభాలను సమానంగా పంపిణీ చేయాలి.

3.5 భాగస్వామ్య సంస్థల ముగింపు ఖాతాలు (Final accounts of partnership firms)

భాగస్వామ్య సంస్థలు తయారుచేసిన ముగింపు ఖాతాలు:

(ఎ) తయారీ ఖాతా – ఉత్పాదక కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లైతే.

(బి) వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా – లాభదాయకతను నిర్ధారించడానికి

(సి) లాభనష్టాల వినియోగిత ఖాతా – లాభాలు మరియు మిగులును పంపిణీని చూపించడానికి

(డి) ఆస్తి అప్పుల పట్టి – ఆర్థిక స్థితిని నిర్ధారించడానికి.

భాగస్వామ్య సంస్థ యొక్క ముగింపు ఖాతాలను తయారుచేసే విధానం ఈ క్రింది వాటిని మినహాయించి ఏక స్వామ్య వ్యాపారం వలె ఉంటుంది:

(i) ఏక స్వామ్యంలో లాభనష్టాల ఖాతాలోని లాభం లేదా నష్టం నేరుగా యజమాని యొక్క మూలధన ఖాతాకు బదిలీ చేయబడుతుంది. భాగస్వామ్యంలో, లాభనష్టాల ఖాతా నుండి నికర లాభం లేదా నష్టాన్ని బదిలీ చేయడానికి లాభనష్టాల వినియోగిత ఖాతా తయారు చేయస్తారు. లాభనష్టాల వినియోగిత ఖాతాలో, మూలధనంపై వడ్డి , సొంత వాడకాలపై వడ్డి, జీతం మరియు భాగస్తులకు వచ్చే ఇతర పారితోషికం సర్దుబాట్లు చేస్తారు. చివరగా, ఈ ఖాతాలోని నిల్వలను లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ప్రకారం భాగస్తుల మూలధన ఖాతాకు బదిలీ చేస్తారు.

(ii) ఏక స్వామ్య మూలధన ఖాతా నిల్వ మాత్రమే ఏక స్వామ్యము యొక్క ఆస్తి అప్పుల పట్టిలో చూపుతారు. భాగస్వామ్య సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టిలో భాగస్తుల వ్యక్తిగత మూలధన ఖాతాలలో (మరియు కరెంట్ ఖాతాలు) నిల్వలను చూపుతారు.

3.6 భాగస్తుల మూలధన ఖాతాలను నిర్వహించే పద్ధతులు (Methods of maintaining capital accounts of partners)

భాగస్వామ్య వ్యాపారంలో భాగస్తులు పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని భాగస్తుల మూలధనం అంటారు. ఒక భాగస్తుడు నగదు లేదా ఆస్తుల రూపంలో మూలధనాన్ని తీసుకురావచ్చు. ప్రతి భాగస్వామికి, ప్రత్యేక మూలధన ఖాతా నిర్వహించబడుతుంది. సంస్థ యొక్క భాగస్తుల మూలధన ఖాతాలను రెండు పద్ధతుల ద్వారా నిర్వహించవచ్చు: (i) స్థిర మూలధన పద్ధతి మరియు (ii) అస్థిర మూలధన పద్ధతి.

3.6.1 స్థిర మూలధన పద్ధతి (Fixed capital method)

స్థిర మూలధన పద్ధతిలో భాగస్తుల మూలధనం మారదు మరియు ఇది సాధారణంగా అదే మొత్తం స్థిరంగా ఉంటుంది. ప్రతి భాగస్వామికి రెండు ఖాతాలు నిర్వహించబడతాయి (ఎ) మూలధన ఖాతా మరియు (బి) కరెంట్ ఖాతా. ప్రారంభ మూలధనానికి సంబంధించిన లావాదేవీలు, అదనంగా ప్రవేశపెట్టబడిన మూలధనం మరియు శాశ్వతంగా ఉపసంహరించబడిన మూలధనం మూలధన ఖాతాలో నమోదు చేస్తారు మరియు అన్ని ఇతర లావాదేవీలు కరెంట్ ఖాతాలో నమోదు చేస్తారు.

(ఎ) భాగస్తుల మూలధన ఖాతా (Partners' capital account)

వ్యాపారంలో ఒక భాగస్తుడు ప్రవేశపెట్టిన మూలధనం యొక్క అసలు మొత్తంతో మరియు తరువాతి సంవత్సరాల్లో అతను / ఆమె ప్రవేశపెట్టిన అదనపు మూలధనంతో మూలధన ఖాతా క్రెడిట్ అవుతుంది. వ్యాపారం నుండి భాగస్తుడు శాశ్వతంగా ఉపసంహరించుకున్న మూలధనంతో ఖాతా డెబిట్ చేయబడుతుంది. ఈ ఖాతాకు ఇతర అంశాలు డెబిట్ లేదా క్రెడిట్ చేయరు. మూలధన ఖాతా ఎల్లప్పుడూ ఈ పద్ధతి క్రింద క్రెడిట్ నిల్వను చూపిస్తుంది. ఏదైనా అదనపు మూలధనాన్ని ప్రవేశపెట్టకపోతే లేదా మూలధనం శాశ్వతంగా ఉపసంహరించుకోకపోతే మూలధన ఖాతా నిల్వ అలాగే ఉంటుంది.

స్థిర మూలధన పద్ధతిలో భాగస్తుల మూలధన ఖాతా యొక్క నమూనా

Dr. **భాగస్తుల మూలధన ఖాతా** **Cr.**

తేదీ	వివరాలు	A ₹	B ₹	తేదీ	వివరాలు	A ₹	B ₹
	To నగదు/బ్యాంకు ఖాతా	xxx	xxx		By తెచ్చిన నిల్వ	xxx	xxx
	(మూలధన ఉపసంహరణ)				By నగదు/బ్యాంకు ఖాత	xxx	xxx
	To తేల్చిన నిల్వ				(అదనపు మూలధనం)		
	(ముగింపు నిల్వ)	xxx	xxx		(ప్రారంభపు నిల్వ)		
		xxx	xxx			xxx	xxx

(బి) భాగస్తుల కరెంట్ ఖాతా (Partners' current account)

ప్రారంభ మూలధనం, అదనపు మూలధనం ప్రవేశపెట్టడం మరియు మూలధనం శాశ్వతంగా ఉపసంహరించుకోవడం మినహా భాగస్తునికి మరియు సంస్థ మధ్య జరిగే అన్ని లావాదేవీలను నమోదు చేయడానికి భాగస్తుల కరెంట్ ఖాతా తయారు చేస్తారు. ఈ ఖాతా మూలధనంపై వడ్డి , భాగస్తుని జీతం లేదా కమీషన్ మరియు భాగస్తునికి లాభంలో వాటా క్రెడిట్ అవుతుంది. ఈ ఖాతాలో సొంత వాడకలు, సొంత వాడకాలపై వడ్డి మరియు భాగస్తుని నష్టంలో వాటా డెబిట్ చేయబడుతుంది. ఫలితంగా, ఈ ఖాతాలోని నిల్వ మారుతూ ఉంటుంది. కరెంట్ ఖాతా క్రెడిట్ నిల్వ లేదా డెబిట్ నిల్వ చూపిస్తుంది.

స్థిర మూలధన పద్ధతిలో భాగస్తుల కరెంట్ ఖాతా యొక్క నమూనా

Dr. **భాగస్తుల కరెంట్ ఖాతా** **Cr.**

తేదీ	వివరాలు	A ₹	B ₹	తేదీ	వివరాలు	A ₹	B ₹
	To తెచ్చిన నిల్వ*	xxx	xxx		By తెచ్చిన నిల్వ*	xxx	xxx
	(ప్రారంభ డెబిట్ నిల్వ)				By మూలధనంపై వడ్డి ఖాతా	xxx	xxx
	To సొంత వాడకాలు ఖాతా	xxx	xxx		By జీతాలు ఖాతా	xxx	xxx
	To సొంత వాడకాలపై వడ్డి ఖాతా	xxx	xxx		By కమిషన్ ఖాతా	xxx	xxx
	To లాభనష్టాల వినియోగిత ఖాతా	xxx	xxx		By లాభనష్టాల వినియోగిత	xxx	xxx
	(నష్టాలలో వాటా)				ఖాతా (లాభాలలో వాటా)		
	To తేల్చిన నిల్వ**	xxx	xxx		By తేల్చిన నిల్వ **	xxx	xxx
		xxx	xxx			xxx	xxx

గమనిక: * ప్రారంభ నిల్వ భాగస్తునికి క్రెడిట్ నిల్వ లేదా డెబిట్ నిల్వ కావచ్చు.

** ముగింపు నిల్వ భాగస్తునికి క్రెడిట్ నిల్వ లేదా డెబిట్ నిల్వ కావచ్చు.

క్రెడిట్ నిల్వ అంటే సంస్థ భాగస్వామికి చెల్లించవలసిన మొత్తం. ఇది ఆస్తి అప్పుల పట్టిలో అప్పుల వైపు చూపిస్తారు. డెబిట్ నిల్వ అంటే భాగస్తుల నుండి సంస్థకు రావలసిన మొత్తం. ఇది ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు చూపిస్తారు.

ఉదాహరణ: 2

క్రింది వివరాల నుండి, భాగస్తులు శాంతి మరియు సుమతి వారి మూలధనం స్థిరంగా ఉన్నప్పుడు మూలధన ఖాతాలను తయారు చేయండి.

వివరాలు	శాంతి ₹	సుమతి ₹
2018 జనవరి 1న మూలధనం	1,00,000	80,000
2018 జనవరి 1న కరెంట్ ఖాతా (Cr.)	5,000	3,000
2018 జూన్ 1న ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	10,000	20,000
2018 సంవత్సరానికి సొంత వాడకాలు	20,000	13,000
సొంత వాడకాలపై వడ్డి	500	300
2018 లాభాలలో వాటా	10,000	8,000
మూలధనంపై వడ్డి	6,300	5,400
జీతాలు	9,000	0
కమిషన్	0	1,200

జవాబు:

Dr. **భాగస్తుల మూలధన ఖాతా** **Cr.**

తేదీ	వివరాలు	శాంతి ₹	సుమతి ₹	తేదీ	వివరాలు	శాంతి ₹	సుమతి ₹
2018 డిసెంబర్ 31	To తేల్చిన నిల్వ	**1,10,000**	**1,00,000**	2018 జనవరి 1	By తెచ్చిన నిల్వ	1,00,000	80,000
				జూన్ 1	By బ్యాంకు (అదనపు మూలధనం)	10,000	20,000
		1,10,000	1,00,000			1,10,000	1,00,000
				2019 జనవరి 1	By తెచ్చిన నిల్వ	1,10,000	1,00,000

Dr. **భాగస్తుల కరెంట్ ఖాతా** **Cr.**

తేదీ	వివరాలు	శాంతి ₹	సుమతి ₹	తేదీ	వివరాలు	శాంతి ₹	సుమతి ₹
	To సొంత వాడకాలు	20,000	13,000		By తెచ్చిన నిల్వ	5,000	3,000
	To సొంత వాడకాలపై వడ్డి	500	300		By లాభనష్టాల వినియోగిత ఖాతా (లాభాలలో వాటా)	10,000	8,000
	To తేల్చిన నిల్వ	**9,800**	**4,300**		By మూలధనంపై వడ్డి	6,300	5,400
					By జీతాలు	9,000	-
					By కమిషన్	-	1,200
		30,300	17,600			30,300	17,600
					By తెచ్చిన నిల్వ	9,800	4,300

ఉదాహరణ 3

భ్రగదీష్ మరియు నరేష్ స్థిర మూలధన పద్ధతిలో తమ మూలధన ఖాతాలను నిర్వహించే భాగస్తులు. కింది వివరాల నుండి, భాగస్తుల మూలధన ఖాతాలను తయారు చేయండి.

వివరాలు	భ్రగదీష్ ₹	నరేష్ ₹
2018 ఏప్రిల్ 1న మూలధనం	4,00,000	6,00,000
2018 ఏప్రిల్ 1న కరెంట్ ఖాతా	20,000(Cr.)	15,000(Dr.)
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	50,000	0
ఆ సంవత్సరంలో సొంత వాడకాలు	45,000	60,000
సొంత వాడకాలపై వడ్డి	2,000	3,000
సంవత్సరానికి లాభాలలో వాటా	80,000	1,20,000
మూలధనంపై వడ్డి	20,000	30,000
కమిషన్	17,000	0
జీతాలు	0	38,000

జవాబు:

భాగస్తుల మూలధన ఖాతా

Dr. Cr.

తేదీ	వివరాలు	భ్రగదీష్ ₹	నరేష్ ₹	తేదీ	వివరాలు	భ్రగదీష్ ₹	నరేష్ ₹
	To తేల్చిన నిల్వ	**4,50,000**	**6,00,000**		By తేల్చిన నిల్వ	4,00,000	6,00,000
					By బ్యాంకు ఖాతా (అదనపు మూలధనం)	50,000	-
		4,50,000	6,00,000			4,50,000	6,00,000
					By తెచ్చిన నిల్వ	4,50,000	6,00,000

భాగస్తుల కరెంట్ ఖాతా

Dr. Cr.

తేదీ	వివరాలు	భ్రగదీష్ ₹	నరేష్ ₹	తేదీ	వివరాలు	భ్రగదీష్ ₹	నరేష్ ₹
	To తెచ్చిన నిల్వ	-	15,000		By తెచ్చిన నిల్వ	20,000	-
	To సొంతవాడకాలు	45,000	60,000		By లాభనష్టాల వినియోగిత ఖాతా	80,000	1,20,000

	To సొంత వాడకాలపై వడ్డి	2,000	3,000		(లాభాలలో వాటా)		
	To తేల్చిన నిల్వ	**90,000**	**1,10,000**		By మూలధనంపై వడ్డి	20,000	30,000
					By కమిషన్	17,000	-
					By జీతాలు	-	38,000
		1,37,000	1,88,000			1,37,000	1,88,000
					By తెచ్చిన నిల్వ	90,000	1,10,000

3.6.2 అస్థిర మూలధన పద్ధతి (Fluctuating capital method)

ఈ పద్ధతిలో, ప్రతి భాగస్తునికి మూలధన ఖాతా మాత్రమే నిర్వహించబడుతుంది. భాగస్తులు మరియు సంస్థ మధ్య జరిగే లావాదేవీలన్నీ మూలధన ఖాతాలో నమోదు చేస్తారు. ఈ ఖాతా భాగస్తులు ప్రవేశపెట్టిన ప్రారంభ మరియు అదనపు మూలధనం, మూలధనంపై వడ్డి , భాగస్తుని జీతాలు లేదా కమీషన్ మరియు భాగస్తుల లాభంలో వాటా క్రెడిట్ అవుతుంది. మూలధనం ఉపసంహరించుకోవడం, సొంత వాడకాలు, సొంత వాడకాలపై వడ్డి మరియు నష్టంలో వాటా ఈ ఖాతాకు డెబిట్ చేస్తారు. ఫలితంగా, ఈ ఖాతాలోని నిల్వను అస్థిరలకు లోనవుతుంది. ఈ పద్ధతిలో, భాగస్తుల యొక్క మూలధన ఖాతా క్రెడిట్ నిల్వను లేదా డెబిట్ నిల్వను చూపించవచ్చు.

అస్థిర మూలధన పద్ధతిలో మూలధన ఖాతా యొక్క నమూనా

Dr. **భాగస్తుల మూలధన ఖాతా** **Cr.**

తేదీ	వివరాలు	A	B	తేదీ	వివరాలు	A	B
		₹	₹			₹	₹
	To నగదు/బ్యాంకు ఖాతా (మూలధన ఉపసంహరణ)	xxx	xxx		By తెచ్చిన నిల్వ (ప్రారంభపు నిల్వ)	xxx	xxx
	To సొంత వాడకాలు ఖాతా	xxx	xxx		By నగదు/బ్యాంకు ఖాతా (అదనపు మూలధనం)		
	To సొంత వాడకాలపై వడ్డి ఖాతా	xxx	xxx		By మూలధనంపై వడ్డి ఖాతా	xxx	xxx
	To లాభనష్టాల వినియోగిత ఖాతా (నష్టంలో వాటా)	xxx	xxx		By జీతాల ఖాతా	xxx	xxx
					By కమిషన్ ఖాతా	xxx	xxx
	To తేల్చిన నిల్వ	xxx	xxx		By లాభనష్టాల వినియోగిత ఖాతా (లాభంలో వాటా)	xxx	xxx
		xxx	xxx			xxx	xxx

ఉదాహరణ :4

క్రింది సమాచారం నుండి మన్నన్ మరియు సేవగన్ భాగస్తుల మూలధన ఖాతాలు అస్థిర మూలధన పద్ధతిలో ఉన్నప్పుడు వారి మూలధన ఖాతాలను తయారు చేయండి.

వివరాలు	మన్నన్ ₹	సేవగన్ ₹
2018 జనవరి 1న మూలధనం (Cr. నిల్వ)	2,00,000	1,75,000
2018 సమయంలో సొంత వాడకాలు	40,000	35,000
సొంత వాడకాలపై వడ్డి	1,000	500
2018 లాభంలో వాటా	21,000	16,500
మూలధనంపై వడ్డి	12,000	10,500
జీతాలు	18,000	0
కమిషన్	0	2,500

జవాబు:

భాగస్తుల మూలధన ఖాతా

Dr. Cr.

వివరాలు	మన్నన్ ₹	సేవగన ₹	వివరాలు	మన్నన్ ₹	సేవగన ₹
To సొంత వాడకాలు ఖాతా	40,000	35,000	By తెచ్చిన నిల్వ	2,00,000	1,75,000
To సొంత వాడకాలపై వడ్డి ఖాతా	1,000	500	By లాభనష్టాల వినియోగిత ఖాతా	21,000	16,500
To తేల్చిన నిల్వ	**2,10,000**	**1,69,000**	By మూలధనంపై వడ్డి ఖాతా	12,000	10,500
			By జీతాల ఖాతా	18,000	-
			By కమిషన్ ఖాతా	-	2,500
	2,51,000	2,04,500		2,51,000	2,04,500
			By తెచ్చిన నిల్వ	2,10,000	1,69,000

3.6.3 స్థిర మూలధన పద్ధతి మరియు అస్థిర మూలధన పద్ధతి మధ్య తేడాలు (Differences between fixed capital method and fluctuating capital method)

భాగస్తుల మూలధన ఖాతాలను నిర్వహించే స్థిర మూలధన పద్ధతి మరియు అస్థిర మూలధన పద్ధతి మధ్య తేడాలు క్రింది విధంగా ఉన్నాయి:

వ్యత్యాసం యొక్క ఆధారం	స్థిర మూలధన పద్ధతి	అస్థిర మూలధన పద్ధతి
1. ఖాతాల సంఖ్య	ప్రతి భాగస్తునికి రెండు ఖాతాలు నిర్వహించబడతాయి, అవి మూలధన ఖాతా మరియు కరెంట్ ఖాతా.	ప్రతి భాగస్తునికి ఒక ఖాతా మాత్రమే, అంటే మూలధన ఖాతా మాత్రమే నిర్వహించబడుతుంది.

2. మూలధనంలో మార్పు	అదనపు మూలధనం ప్రవేశపెట్టినప్పుడు లేదా మూలధనం శాశ్వతంగా ఉపసంహరించబడినప్పుడు తప్ప మూలధనం మొత్తం మారదు.	కాలానుగుణంగా మూలధన మారుతూ ఉంటుంది.
3. ముగింపు నిల్వ	మూలధన ఖాతా ఎల్లప్పుడూ క్రెడిట్ నిల్వను చూపిస్తుంది. కానీ, కరెంట్ ఖాతా డెబిట్ లేదా క్రెడిట్ నిల్వను చూపిస్తారు.	మూలధన ఖాతా సాధారణంగా క్రెడిట్ నిల్వను చూపిస్తుంది. ఇది డెబిట్ నిల్వను కూడా చూపవచ్చు.
4. సర్దుబాట్లు	మూలధనంపై వడ్డి, సొంత వాడకాలపై వడ్డి, జీతం లేదా కమీషన్, లాభం లేదా నష్టంలో వాటాకు సంబంధించిన అన్ని సర్దుబాట్లు కరెంట్ ఖాతాలో చూపిస్తారు.	మూలధనంపై వడ్డి, సొంత వాడకాలపై వడ్డి, జీతం లేదా కమీషన్, లాభం లేదా నష్టంలో వాటాకు సంబంధించిన అన్ని సర్దుబాట్లు మూలధన ఖాతాలో చూపిస్తారు.

3.7 భాగస్తుల మూలధనంపై వడ్డి మరియు సొంత వాడకాలపై వడ్డి (Interest on capital and interest on drawings of partners)

3.7.1 మూలధనంపై వడ్డి (Interest on capital)

మూలధనంపై వడ్డి అనేది భాగస్తుల మూలధనంపై అనుమతించబడిన వడ్డి . సాధారణంగా, భాగస్తుల మూలధనం లాభనష్టాల పంపిణీ నిష్పత్తికి భిన్నంగా ఉంటే, మూలధనంపై వడ్డిని అనుమతించడానికి భాగస్తులు అంగీకరిస్తారు. ఇది అధిక మూలధనం తెచ్చిన భాగస్తులకు పరిహారం లాంటిది. మూలధనంపై వడ్డిరేటు సాధారణంగా భాగస్తుల అంగీకారంలో భాగస్వామ్య ఒప్పందంలో పేర్కొని ఉండాలి. మూలధనంపై వడ్డి లాభం ఉన్నప్పుడు మాత్రమే అనుమతించబడుతుంది. భాగస్తుల లాభాల విభజనకు ముందు దీనిని చెల్లిస్తారు. భాగస్వామ్య ఒప్పందంలో మూలధనంపై వడ్డిని ప్రత్యేకంగా పేర్కొనకపోతే భాగస్తులలో మూలధనం పై వడ్డి అనుమతించరు.

సంస్థ నష్టపోయినప్పుడు, మూలధనంపై వడ్డి చెల్లించరు. తగినంత లాభం లేనప్పుడు, అంటే, నికర లాభం మూలధనంపై వడ్డి మొత్తం కంటే తక్కువగా ఉన్నపుడు, మూలధనంపై వడ్డి చెల్లించరు, కానీ లాభం ఉన్నప్పుడు అది వారి మూలధన నిష్పత్తిలో భాగస్తులకు పంపిణీ చేస్తారు.

భాగస్వామ్య సంస్థ యొక్క పుస్తకాలలో చేయవలసిన చిట్టా పద్దులు క్రింద పేర్కొనబడినవి.

(ఎ) మూలధనంపై వడ్డిని చెల్లించేటప్పుడు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	మూలధనాలపై వడ్డి ఖాతా Dr.		xxx	
	To భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా			xxx

గమనిక: మూలధనంపై వడ్డి సంస్థ నుండి భాగస్తులకు చెల్లించబడుతుంది. కావున భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా క్రెడిట్ అవుతుంది మరియు మూలధన ఖాతా డెబిట్ అవుతుంది.

(బి) మూలధనంపై వడ్డి ఖాతాను రద్దుచేసినప్పుడు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	లాభనష్టాల వినియోగిత ఖాతా Dr.		xxx	
	To మూలధనాలపై వడ్డి ఖాతా			xxx

3.7.2 మూలధనంపై వడ్డిని లెక్కించడం (Calculation of interest on capital)

మూలధనంపై వడ్డిని సంబంధిత కాలానికి ప్రారంభంలో వున్న మూలధనంపై లెక్కించాలి. సంవత్సరంలో ఏదైనా అదనపు మూలధనం ప్రవేశపెట్టినట్లయితే లేదా మూలధనం ఉపసంహరించుకుంటే, అది మూలధనంలో మార్పుకు కారణమవుతుంది మరియు సంబంధిత కాలానికి మారిన మూలధనంపై వడ్డిని దామాషా ప్రకారం లెక్కించాలి.

మూలధనంపై వడ్డి = మూలధనం మొత్తం × సంవత్సరానికి వడ్డి రేటు × వడ్డి కాలం

విద్యార్థి గమనిక : ప్రారంభ మూలధనం ఇవ్వకపోతే, దానిని ఈ క్రింది విధంగా లెక్కించవచ్చు:

వివరాలు	₹	₹
ముగింపు మూలధనం		xxx
కూడండి : సంవత్సరంలో సొంతవాడకాలు (అస్థిర మూలధనం ఉంటే)	xxx	
సంవత్సరంలో ఉపసంహరించుకొన్న మూలధనం	xxx	xxx
		xxx
తీసివేయండి: సంవత్సరంలో లాభం క్రెడిట్ (అస్థిర మూలధనం ఉంటే)	xxx	
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	xxx	xxx
ప్రారంభ మూలధనం		xxx

ఉదాహరణ: 5

మన్నన్ మరియు రమేష్ 3: 1 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకొంటారు. 2017 ఏప్రిల్ 1 న మూలధనం వరుసగా మన్నన్ ₹ 80,000 మరియు రమేష్ ₹ 60,000 మరియు వారి కరెంట్ ఖాతాలు క్రెడిట్ నిల్వలు వరుసగా ₹ 10,000 మరియు ₹. 5,000. సంవత్సరానికి మూలధనంపై వడ్డి 5% చొప్పున లెక్కించండి. 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి మరియు చిట్టా పద్దులు వ్రాయండి.

జవాబు:

మూలధనంపై వడ్డి లెక్కింపు:

మూలధనంపై వడ్డి = మూలధనం మొత్తం × వడ్డి రేటు × వడ్డి కాలం

మన్నన్ మూలధనంపై వడ్డి = 80,000 x 5/100 = ₹ 4,000

రమేష్ మూలధనంపై వడ్డి = 60,000 x 5/100 = ₹ 3,000

గమనిక: మూలధనంపై వడ్డిని లెక్కించడానికి కరెంట్ ఖాతా యొక్క నిల్వను పరిగణలోకి తీసుకోరు.

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట ₹	క్రెడిట్ ₹
2018	మూలధనాలపై వడ్డి ఖాతా Dr.		7,000	
మార్చి 31	To మన్నన్ కరెంట్ ఖాతా			4,000
	To రమేష్ కరెంట్ ఖాతా			3,000
	(మూలధనంపై వడ్డి చెల్లించినందుకు)			

,,	లాభనష్టాల వినియోగిత ఖాతా Dr. To మూలధనంపై వడ్డి ఖాతా (మూలధనంపై వడ్డి ఖాతాను రద్దుచేసినందుకు)		7,000	 7,000

ఉదాహరణ: 6

ఆంటోనీ మరియు అక్బర్ 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. 2018 జనవరి 1న వారి మూలధన ఖాతా నిల్వలు వరసుగా ఆంటోనీ ₹ 60,000 మరియు అక్బర్ ₹ 40,000. 2018 ఏప్రిల్ 1న ఆంటోనీ ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 10,000. అక్బర్ ఆ సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 5,000. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డి 6% చొప్పున లెక్కించండి.

జవాబు:

మూలధనంపై వడ్డి లెక్కింపు:

ఆంటోనీ మూలధనంపై వడ్డి :

మూలధనంపై వడ్డి = మూలధనం మొత్తం × సంవత్సరానికి వడ్డి రేటు × వడ్డి కాలం

ప్రారంభ మూలధనం (1 సంవత్సరము) $= 60,000 \times \frac{6}{100}$ = ₹ 3,600

అదనపు మూలధనం (9 నెలలు) $= 10,000 \times \frac{6}{100} \times \frac{9}{12}$ = ₹ 450

మూలధనంపై వడ్డి ₹ 4,050

అక్బర్ మూలధనంపై వడ్డి :

ప్రారంభ మూలధనం (1 సంవత్సరము) $= 40,000 \times \frac{6}{100}$ = ₹ 2,400

అదనపు మూలధనం (6 నెలలు) $= 5,000 \times \frac{6}{100} \times \frac{6}{12}$ = ₹ 150

మూలధనంపై వడ్డి ₹ 2,550

గమనిక: అక్బర్ ప్రవేశపెట్టిన అదనపు మూలధనం యొక్క తేదీ ఇవ్వనందున, అదనపు మూలధనంపై వడ్డి సగటున 6 నెలల కాలానికి లెక్కించబడుతుంది.

ఉదాహరణ: 7

2017 జనవరి 1న అరివళగన్ మరియు శ్రీనివాసన్ యొక్క మూలధన ఖాతా వరుసగా ₹ 15,000 మరియు ₹ 10,000 నిల్వలను చూపించింది. 2017 జూలై 1న అరివళగన్ ₹ 5,000 అదనపు మూలధనాన్ని ప్రవేశపెట్టాడు. మరియు 2017 సెప్టెంబర్ 1న శ్రీనివాసన్ ₹ 10,000 అదనపు మూలధనాన్ని ప్రవేశపెట్టాడు. 2017 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డి 6% చొప్పున లెక్కించండి.

జవాబు:

మూలధనంపై వడ్డి లెక్కింపు:

అరివళగన్:

ప్రారంభ మూలధనం (1 సంవత్సరము) $= 15,000 \times \frac{6}{100}$ = ₹ 900

అదనపు మూలధనం (6 నెలలు) $= 5,000 \times \frac{6}{100} \times \frac{6}{12}$ = ₹ 150

మూలధనంపై వడ్డి = ₹ 1,050

శ్రీనివాసన్:

ప్రారంభ మూలధనం (1 సంవత్సరము) $= 10,000 \times \frac{6}{100}$ = ₹ 600

అదనపు మూలధనం (4 నెలలు) $= 10,000 \times \frac{6}{100} \times \frac{4}{12}$ = ₹ 200

మూలధనంపై వడ్డి ₹ 800

ఉదాహరణ: 8

సుభా మరియు సుధా లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకొంటారు. వారు ఈ క్రింది ఆస్థి అప్పుల పట్టి నుండి, 2017 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డి 6% చొప్పున లెక్కించండి.

2017 డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:		స్థిరాస్తులు	30,000
సుభా	15,000	ప్రస్తుత ఆస్తులు	20,000
సుధ	20,000		
ప్రస్తుత అప్పులు	15,000		
	50,000		50,000

ఆ సంవత్సరంలో సుభా మరియు సుధల సొంతవాడకాలు వరుసగా ₹ 2,500 మరియు ₹ 3,500. సంవత్సరంలో సంపాదించిన లాభం ₹ 15,000.

జవాబు:

వివరాలు	సుభా ₹	సుధ ₹
2017 డిసెంబర్ 31న మూలధనం	15,000	20,000
కూడండి: సొంత వాడకాలు	2,500	3,500
	17,500	23,500
తీసివేయండి: ఇప్పటికే క్రెడిట్ చేసిన లాభాలు	7,500	7,500
2017 జనవరి 1 న మూలధనం	10,000	16,000

మూలధనంపై వడ్డి లెక్కింపు:

సుభా:

ప్రారంభ మూలధనం $= 10,000 \times \frac{6}{100}$ = ₹ 600

సుధా:

ప్రారంభ మూలధనం $= 16,000 \times \frac{6}{100}$ = ₹ 960

ఉదాహరణ: 9

బృందా మరియు ప్రవీణ లాభాలు మరియు నష్టాలను 3:4 నిష్పత్తిలో పంచుకొంటారు. వారి ఆస్థి అప్పుల పట్టి నుండి 2017 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డి 6% వద్ద లెక్కించండి.

2017 డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:		ఇతర ఆస్తులు	80,000
బృందా	30,000		
ప్రవీణ	40,000		
లాభనష్టాల వినియోగిత ఖాతా	10,000		
	80,000		80,000

2017 జూలై 1న బృందా ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 6,000. 2017 అక్టోబర్ 1న ప్రవీణ ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 10,000. సంవత్సరంలో బృందా మరియు ప్రవీణ సొంత వాడకాలు వరుసగా ₹ 5,000 మరియు ₹ 7,000. సంవత్సరంలో సంపాదించిన లాభం ₹ 31,000.

జవాబు:

వివరాలు	బృందా		ప్రవీణ	
	₹	₹	₹	₹
2017 డిసెంబర్ 31న మూలధనం		30,000		40,000
కూడండి: సొంత వాడకాలు		5,000		7,000
		35,000		47,000
తీసివేయండి:				
అదనపు మూలధనం	6,000		10,000	
ఇప్పటికే క్రెడిట్ చేసిన లాభాలు	9,000	15,000	12,000	22,000
2017 జనవరి 1న మూలధనం		20,000		25,000

* క్రెడిట్ చేసిన లాభం = సంపాదించిన లాభం ₹ 31,000 – ఆస్థి అప్పుల పట్టి ప్రకారం లాభం నిల్వ ₹ 10,000 = ₹ 21,000. ఈ మొత్తం 3:4 వారి లాభం పంచుకొనే నిష్పత్తిలో పంపిణీ చేయబడింది.

మూలధనంపై వడ్డి లెక్కింపు:

బృందా:

ప్రారంభపు మూలధనం (1 సంవత్సరము)	$= 20,000 \times \frac{6}{100}$	= ₹ 1,200
అదనపు మూలధనం (6 నెలలు)	$= 6,000 \times \frac{6}{100} \times \frac{6}{12}$	= ₹ 180
మూలధనంపై మొత్తం వడ్డి		= ₹ 1,380

ప్రవీణ:

ప్రారంభపు మూలధనం (1 సంవత్సరము) $= 25,000 \times \frac{6}{100}$ $= ₹\ 1,500$

అదనపు మూలధనం (3 నెలలు) $= 10,000 \times \frac{6}{100} \times \frac{3}{12}$ $= ₹\ 150$

మూలధనంపై మొత్తం వడ్డి $₹\ 1,650$

ఉదాహరణ: 10

A మరియు B అందించిన మూలధనం వరుసగా ₹ 4,00,000 మరియు ₹ 2,00,000. వారు లాభం పంచుకొనే నిష్పత్తి 3:2 మరియు సంవత్సరానికి మూలధనంపై వడ్డిని చెల్లించే ముందు లాభం ₹ 27,000. క్రింది ప్రతి పరిస్థితులలో మూలధనంపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి:

(i) మూలధనంపై వడ్డి కి సంబంధించి భాగస్వామ్య ఒప్పందంలో ఏమీ తెలియజేయనపుడు

(ii) భాగస్వామ్య ఒప్పందం ప్రకారం మూలధనంపై వడ్డిని సంవత్సరానికి 3% చొప్పున అనుమతించినప్పుడు

(iii) భాగస్వామ్య ఒప్పందం ప్రకారం మూలధనంపై వడ్డిని సంవత్సరానికి 5% చొప్పున అనుమతించినప్పుడు

జవాబు:

(i) భాగస్వామ్య ఒప్పందంలో మూలధనంపై వడ్డి కి సంబంధించి ఏమీ తెలియజేయలేదు. అందువలన, మూలధనంపై వడ్డి చెల్లించరు.

(ii) మూలధనంపై వడ్డిని చెల్లించే ముందు లాభం ₹ 27,000.

మూలధనంపై వడ్డి లెక్కింపు:

A: $4,00,000 \times \frac{3}{100}$ $= ₹\ 12,000$

B: $2,00,000 \times \frac{3}{100}$ $= ₹\ 6,000$

తగినంత లాభం ఉన్నందున, మూలధనంపై వడ్డి చెల్లించబడుతుంది.

(iii) మూలధనంపై వడ్డిని చెల్లించే ముందు లాభం ₹ 27,000.

మూలధనంపై వడ్డి లెక్కింపు:

A: $4,00,000 \times \frac{5}{100}$ $= ₹\ 20,000$

B: $2,00,000 \times \frac{5}{100}$ $= ₹\ 10,000$

తగినంత లాభం లేనప్పుడు, మూలధనంపై వడ్డిని చెల్లించరు. భాగస్తులకు వారి మూలధన నిష్పత్తి 2:1 లో ₹ 27,000 లాభం పంపిణీ చేయబడుతుంది.

3.7.3 సొంత వాడకాలపై వడ్డి (Interest on drawings)

భాగస్తుల మధ్య ఒప్పందం ఉన్నప్పుడు మాత్రమే భాగస్తులు చేసిన సొంత వాడకాలపై వడ్డి వసూలు చేస్తారు. సొంత వాడకాలపై వడ్డి రేటు భాగస్తులు అంగీకరించిన రేటు ప్రకారం వసూలు చెయ్యాలి. భాగస్వామ్య సంస్థ యొక్క పుస్తకాలలో చేయవలసిన చిట్టా పద్దులు క్రింది విధంగా నమోదు చేయాలి.

(ఎ) సొంత వాడకాలపై వడ్డిని వసూలు చేసేటప్పుడు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	భాగస్తుల మూలధనం / కరంట్ ఖాతా Dr.		xxx	
	To సొంత వాడకాలపై వడ్డి ఖాతా			xxx

గమనిక: సొంత వాడకాలపై వడ్డి భాగస్తుల నుండి సంస్థకు రావాల్సిన మొత్తం. అందువలన భాగస్తుల యొక్క మూలధనం / కరంట్ ఖాతా డెబిట్ చేయబడుతుంది మరియు సొంత వాడకాల ఖాతాపై వడ్డి క్రెడిట్ అవుతుంది.

(బి) సొంత వాడకాలపై వడ్డి ఖాతాను రద్దుచేసినప్పుడు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	సొంత వాడకాలపై వడ్డి ఖాతా Dr.		xxx	
	To లాభనష్టాల వినియోగిత ఖాతా			xxx

3.7.4 సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడం (Calculation of interest on drawings)

సాధారణ పద్ధతి లేదా గుణిజాల పద్ధతి ద్వారా సొంత వాడకాలపై వడ్డిని లెక్కించవచ్చు. నిర్ణీత కాల వ్యవధిలో భాగస్వాములు నిర్ణీత మొత్తాన్ని ఉపసంహరించుకుంటే, సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల పద్ధతి ఆధారంగా లెక్కించవచ్చు. సొంత వాడకాల తేదీలు మరియు సొంత వాడకాల మొత్తం ఆధారంగా, సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడానికి వివిధ పద్ధతులను అనుసరించవచ్చు.

(i) సాధారణ పద్ధతి (Direct method)

ఈ పద్ధతిలో సొంత వాడకాల తేదీ నుండి అకౌంటింగ్ సంవత్సరం ముగింపు తేదీ వరకు సొంత వాడకాలపై వడ్డి లెక్కించడం జరుగుతుంది. సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడానికి క్రింది సూత్రం ఉపయోగిస్తారు:

సొంత వాడకాలపై వడ్డి = సొంత వాడకాల మొత్తం × వడ్డి రేటు × వడ్డి కాలం

వడ్డి కాలం సొంత వాడకాల తేదీ నుండి అకౌంటింగ్ సంవత్సరం ముగింపు తేదీ వరకు తీసుకోవాలి. వేర్వేరు కాల వ్యవధిలో వేర్వేరు మొత్తాలను ఉపసంహరించుకున్నప్పుడు ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుంది.

ఉదాహరణ: 11

వేలన్ ఒక భాగస్తుడు 2018 ఏప్రిల్ 1న ₹ 20,000 ను ఉపసంహరించుకొన్నాడు. సొంత వాడకాలపై వడ్డిని సంవత్సరానికి 10% వసూలు చేస్తారు. 2018 డిసెంబర్ 31న సొంత వాడకాలపై వడ్డిని లెక్కించండి మరియు అస్థిర మూలధన పద్ధతి ద్వారా చిట్టా పద్దులను వ్రాయండి.

జవాబు:

సొంత వాడకాలపై వడ్డి = సొంత వాడకాల మొత్తం × వడ్డి రేటు × వడ్డి కాలం

$$= ₹\ 20,000 \times \frac{10}{100} \times \frac{9}{12} = ₹\ 1,500$$

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2018	వేలన్ మూలధన ఖాతా Dr.		1,500	
డిసెంబర్ 31	To సొంత వాడకాలపై వడ్డి ఖాతా			1,500
	(సొంత వాడకాలపై వడ్డి వసూలు చేసినందుకు)			
,,	సొంత వాడకాలపై వడ్డి ఖాతా Dr.		1,500	
	To లాభనష్టాల వినియోగిత ఖాతా			1,500
	(సొంత వాడకాలపై వడ్డి ఖాతా రద్దు చేసినందుకు)			

ఉదాహరణ: 12

అరుణ్ భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, సొంత వాడకాలపై వడ్డి 12% వసూలు చేయబడుతుంది, 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి అతని సొంత వాడకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

తేదీ	₹
మార్చి 1	6,000
జూన్ 1	4,000
సెప్టెంబర్ 1	5,000
డిసెంబర్ 1	2,000

సొంత వాడకాలపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి.

జవాబు:

సొంత వాడకాలపై వడ్డి = సొంత వాడకాల మొత్తం × వడ్డి రేటు × వడ్డి కాలం

మార్చి 1న సొంత వాడకాలు $= ₹\ 6,000 \times \frac{12}{100} \times \frac{10}{12} = ₹\ 600$

జూన్ 1న సొంత వాడకాలు $= ₹\ 4,000 \times \frac{12}{100} \times \frac{7}{12} = ₹\ 280$

సెప్టెంబర్ 1న సొంత వాడకాలు $= ₹\ 5,000 \times \frac{12}{100} \times \frac{4}{12} = ₹\ 200$

డిసెంబర్ 1న సొంత వాడకాలు $= ₹\ 2,000 \times \frac{12}{100} \times \frac{1}{12} = ₹\ 20$

సొంత వాడకాలపై మొత్తం వడ్డి $= ₹\ 1,100$

ఉదాహరణ: 13

అరుళ్ ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, సొంత వాడకాలపై వడ్డి 12% వసూలు చేయబడుతుంది, 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి అతని సొంత వాడకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

తేదీ	₹
మార్చి 1	3,000
జూన్ 1	3,000
సెప్టెంబర్ 1	3,000
డిసెంబర్ 1	3,000

సొంత వాడకాలపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి.

జవాబు:

సొంత వాడకాలపై వడ్డి = సొంత వాడకాల మొత్తం × వడ్డి రేటు × వడ్డి కాలం

మార్చి 1న సొంత వాడకాలు	=	$₹\ 3,000 \times \frac{12}{100} \times \frac{10}{12}$	= ₹ 300
జూన్ 1న సొంత వాడకాలు	=	$₹\ 3,000 \times \frac{12}{100} \times \frac{7}{12}$	= ₹ 210
సెప్టెంబర్ 1న సొంత వాడకాలు	=	$₹\ 3,000 \times \frac{12}{100} \times \frac{4}{12}$	= ₹ 120
డిసెంబర్ 1న సొంత వాడకాలు	=	$₹\ 3,000 \times \frac{12}{100} \times \frac{1}{12}$	= ₹ 30
సొంత వాడకాలపై మొత్తం వడ్డి			= ₹ 660

ఉదాహరణ: 14

2018 సంవత్సరంలో రాజన్ అను భాగస్తుడు తీసుకొన్న సొంతవాడుకాలు ₹ 30,000. సొంత వాడకాలపై వడ్డిని సంవత్సరానికి 10% వసూలు చేస్తారు. 2018 డిసెంబర్ 31న సొంత వాడకాలపై వడ్డిని లెక్కించండి.

జవాబు:

సొంత వాడకాలపై వడ్డి

$$= 30,000 \times \frac{10}{100} \times \frac{6}{12} = ₹\ 1,500$$

గమనిక: సొంత వాడకాల తేదీ ఇవ్వబడనందున, వడ్డి సగటున ఆరు నెలల కాలానికి లెక్కించడం జరిగింది.

(ii) గుణిజాల పద్ధతి (Product method)

గుణిజాల పద్ధతిలో, గుణిజాల మొత్తం మీద వడ్డి లెక్కిస్తారు. అనగా, సొంత వాడకాల మొత్తం యొక్క గుణిజాలు సొంత వాడకాలు కాలం. గుణిజాలని నెలల పరంగా లెక్కించినట్లయితే, అప్పుడు వడ్డి మొత్తం గుణిజాలపై నెలకు రేటుతో లెక్కిస్తారు. గుణిజాలని రోజుల పరంగా లెక్కిస్తే, రోజుకు చొప్పున మొత్తం గుణిజాల పై వడ్డి లెక్కించబడుతుంది. ఈ పద్ధతిని సాధారణ పద్ధతికి ప్రత్యామ్నాయంగా అన్ని పరిస్థితులలోనూ ఉపయోగించవచ్చు.

మీకు తెలుసా?

గుణిజాల పద్ధతి ఎన్ని రోజులు / నెలలు మొత్తానికి వడ్డి ఒక రోజు / నెలకు వడ్డి కి సమానం అనే సూత్రం ఆధారంగా, సొంతవాడకాల మొత్తం గుణిజాల మొత్తం మరియు వడ్డి కాలం.

గుణిజాల పద్ధతి ప్రకారం సొంత వాడకాలపై వడ్డిని లెక్కించే విధానం క్రింది విధంగా ఉంటుంది:

(i) వ్యక్తిగత గుణిజాలను తెలుసుకోవడానికి సంబంధిత వ్యవధి (నెలల్లో) సొంతవాడకాల ప్రతి మొత్తాన్ని గుణించాలి.

(ii) అన్ని వ్యక్తిగత గుణిజాల మొత్తాన్ని కనుగొనండి.

(iii) క్రింది సూత్రాన్ని ఉపయోగించి ఒక నెల వరకు నిర్ణీత రేటు వద్ద వడ్డిని లెక్కించవచ్చు.

$$\text{సొంత వాడకాలపై వడ్డి} = \text{గుణిజాల మొత్తం} \times \text{సంవత్సరానికి వడ్డి రేటు} \times \frac{1}{12}$$

విద్యార్థులకు గమనిక:

వడ్డి కాలం వ్యవధి రోజుల ఆధారంగా తీసుకుంటే, అప్పుడు ప్రతి సొంత వాడకాల ప్రతి మొత్తాన్ని వ్యక్తిగత గుణిజాని తెలుసుకోవడానికి సంబంధిత కాల వ్యవధి (రోజులలో) గుణించాలి. సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడానికి ఈ క్రింది సూత్రాన్ని ఉపయోగించాలి.

$$\text{సొంత వాడకాలపై వడ్డి} = \text{గుణిజాల మొత్తం} \times \text{సంవత్సరానికి వడ్డి రేటు} \times \frac{1}{365}$$

ఉదాహరణ: 15

అన్బు ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, సొంత వాడకాలపై వడ్డి సంవత్సరానికి 12% లెక్కించబడుతుంది. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి అతని సొంత వాడకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

తేదీ	₹
మార్చి 1	6,000
జూన్ 1	4,000
సెప్టెంబర్ 1	5,000
డిసెంబర్ 1	2,000

గుణిజాల పద్ధతిని ఉపయోగించి, సొంత వాడకాలపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి.

జవాబు:

గుణిజాల పద్ధతిలో సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడం

సొంత వాడకాల తేదీ	సొంత వాడకాలు మొత్తం ₹	డిసెంబర్ 31 వరకు కాలం (నెలలు)	గుణిజాలు ₹
మార్చి 1	6,000	10	60,000
జూన్ 1	4,000	7	28,000
సెప్టెంబర్ 1	5,000	4	20,000
డిసెంబర్ 1	2,000	1	2,000
గుణిజాల మొత్తం			1,10,000

$$\text{సొంత వాడకాలపై వడ్డి} = \text{గుణిజాల మొత్తం} \times \text{వడ్డి రేటు} \times \frac{1}{12}$$

$$= 1,10,000 \times \frac{12}{100} \times \frac{1}{12} = ₹\ 1,100$$

(iii) సగటు కాల పద్ధతి (Average period method)

భాగస్తులు నిర్ణీత కాల వ్యవధిలో నిర్ణీత మొత్తాన్ని సొంత వాడకాలుగా తీసుకొంటే, సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల వ్యవధి ఆధారంగా లెక్కించవచ్చు. నిర్ణీత కాల వ్యవధి అనగా నెలవారీ, మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, 2 నెలలకు ఒకసారి మరియు 4 నెలలకు ఒకసారి తీసుకోవలసిన మొత్తాన్ని సూచిస్తుంది. సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడానికి క్రింది సూత్రాన్ని ఉపయోగిస్తారు:

$$\text{సొంత వాడకాలపై వడ్డి} = \left[\begin{array}{c}\text{సంవత్సరంలో సొంత}\\ \text{వాడకాలు మొత్తం}\end{array}\right] \times \left[\begin{array}{c}\text{సంవత్సరానికి}\\ \text{వడ్డి రేటు}\end{array}\right] \times \left[\frac{\text{సగటు కాలం}}{12}\right]$$

$$\text{సగటు కాలం} = \frac{\left[\begin{array}{c}\text{మొదటి సొంత వాడకాల}\\ \text{తేదీ నుండి చివరి సొంత}\\ \text{వాడకాల తేదీ వరకు}\end{array}\right] + \left[\begin{array}{c}\text{సంవత్సర ముగింపు వరకు}\\ \text{ఉపసంహరణ తేది నెలలు}\end{array}\right]}{2}$$

సగటు కాల పద్ధతి ఈ క్రింది విధంగా లెక్కిస్తారు:

ఈ క్రింది పట్టిక ప్రతి నెల ప్రారంభంలో, మధ్యలో మరియు ప్రతి నెల చివరిలో, త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికొకసారి సొంత వాడకాలుంటే సగటు కాలం (నెల ఆధారంగా) లెక్కింపును చూపుతుంది.

సొంత వాడకాలు సమయం	సగటు కాలం (నెలల్లో)		
	సొంత వాడకాలు సమయం		
	ప్రారంభంలో	ప్రారంభంలో	ప్రారంభంలో
నెలవారీ	$\frac{(12+1)}{2} = 6.5$	$\frac{(11.5+0.5)}{2} = 6$	$\frac{(11+0)}{2} = 5.5$
త్రైమాసికం	$\frac{(12+3)}{2} = 7.5$	$\frac{(10.5+1.5)}{2} = 6$	$\frac{(9+0)}{2} = 4.5$
అర్ధ సంవత్సరం	$\frac{(12+6)}{2} = 9$	$\frac{(9+3)}{2} = 6$	$\frac{(6+0)}{2} = 3$

ఉదాహరణ: 16

జాన్ ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు. అతను క్రమం తప్పకుండా ప్రతినెల ₹ 1,000 చొప్పున సొంత వాడకాలుగా సొమ్ము తీసుకొన్నాడు. సొంత వాడకాలపై వడ్డి సంవత్సరానికి 5% వసూలు చేయబడుతుంది. సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల పద్ధతిని ఉపయోగించి క్రింది సందర్భాలలో లెక్కించండి. అతను

(i) ప్రతి నెల ప్రారంభంలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు

(ii) ప్రతి నెల మధ్యలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు

(iii) ప్రతి నెల చివరిలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు

జవాబు:

సొంత వాడకాలు మొత్తం = 1,000 × 12 = ₹ 12,000

(i) ప్రతి నెల ప్రారంభంలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు:

సగటు కాలం = 6.5

సొంత వాడకాలపై వడ్డి = సంవత్సరంలో సొంత వాడకాలు మొత్తం × సంవత్సరానికి వడ్డి రేటు × $\frac{\text{సగటు కాలం}}{12}$

$$= ₹\ 12{,}000 \times \frac{5}{100} \times \frac{6.5}{12} = ₹\ 325$$

(ii) ప్రతి నెల మధ్యలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు:

సగటు కాలం = 6

సొంత వాడకాలపై వడ్డి = సంవత్సరంలో సొంత వాడకాలు మొత్తం × సంవత్సరానికి వడ్డి రేటు × $\frac{\text{సగటు కాలం}}{12}$

$$= ₹\ 12{,}000 \times \frac{5}{100} \times \frac{6}{12} = ₹\ 300$$

(ii) ప్రతి నెల చివరిలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు:

సగటు కాలం = 5.5

సొంత వాడకాలపై వడ్డి = సంవత్సరంలో సొంత వాడకాలు మొత్తం × సంవత్సరానికి వడ్డి రేటు × $\frac{\text{సగటు కాలం}}{12}$

$$= ₹\ 12{,}000 \times \frac{5}{100} \times \frac{5.5}{12} = ₹\ 275$$

ఉదాహరణ: 17

ప్రియ మరియు కవిత భాగస్తులు. ప్రతి త్రైమాసికం చివరిలో ప్రియ ₹ 4,000 తీసుకొంటుంది. సొంత వాడకాలపై వడ్డి సంవత్సరానికి 6% చొప్పున వసూలు చేయబడుతుంది, 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల పద్ధతిని ఉపయోగించి లెక్కించండి.

జవాబు:

ప్రియ యొక్క సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడం (సగటు కాల పద్ధతిని ఉపయోగించి)

సొంత వాడకాల మొత్తం = 4,000 x 4 = ₹ 16,000

ప్రతి త్రైమాసికం చివరిలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు, సగటు కాలం = 4.5

సొంత వాడకాలపై వడ్డి = సంవత్సరంలో సొంత వాడకాలు మొత్తం × సంవత్సరానికి వడ్డి రేటు × $\frac{\text{సగటు కాలం}}{12}$

$$= ₹\ 16{,}000 \times \frac{6}{100} \times \frac{4.5}{12} = ₹\ 360$$

ఉదాహరణ: 18

వెన్నెల మరియు ఈశ్వరి ఇద్దరు భాగస్తులు. ప్రతి అర్ధ సంవత్సరం ప్రారంభంలో వెన్నెల తీసుకొన్న సొంతవాడకాలు ₹ 5,000. సొంత వాడకాలపై వడ్డి సంవత్సరానికి 6% చొప్పున వసూలు చేయబడుతుంది. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల పద్ధతిని ఉపయోగించి లెక్కించండి.

జవాబు:

వెన్నెల యొక్క సొంత వాడకాలపై వడ్డిని లెక్కించడం (సగటు కాల పద్ధతిని ఉపయోగించి)

సొంత వాడకాల మొత్తం = 5,000 × 2 = ₹ 10,000

ప్రతి అర్ధ సంవత్సరం చివరిలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు, సగటు కాలం = 9

సొంత వాడకాలపై వడ్డీ = సంవత్సరంలో సొంత వాడకాలు మొత్తం × సంవత్సరానికి వడ్డి రేటు × $\frac{\text{సగటు కాలం}}{12}$

$$= ₹\ 10{,}000 \times \frac{4}{100} \times \frac{9}{12} = ₹\ 300$$

3.8 భాగస్తులకు జీతం మరియు కమీషన్ (Salary and commission to partners)

కొన్ని సంస్థలలో భాగస్తులకు పారితోషికం జీతాలు లేదా కమీషన్ అనుమతించవచ్చు. భాగస్తులు వారి సామర్థ్యం మరియు నిర్వహణ పని వంటి నైపుణ్యాన్ని సంస్థకు అందించడం ద్వారా ఇది అనుమతించవచ్చు. అలా అయితే, ఇది భాగస్వామ్య ఒప్పందంలో పేర్కొనబడాలి. భాగస్వామ్య సంస్థ పుస్తకాలలో నమోదు చేయవలసిన చిట్టా పద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

(ఎ) భాగస్తులకు చెల్లించవలసిన జీతాలు మరియు కమీషన్

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	భాగస్తుల జీతాల ఖాతా Dr.		xxx	
	భాగస్తుల కమిషన్ ఖాతా Dr.		xxx	
	To భాగస్తుని మూలధనం / కరెంట్ ఖాతా			xxx

(బి) అకౌంటింగ్ సంవత్సరం చివరిలో భాగస్తుల జీతాలు మరియు కమీషన్ ఖాతాను రద్దు చేయడం

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	లాభనష్టాల వినియోగిత ఖాతా Dr.		xxx	
	To భాగస్తుల జీతాల ఖాతా			xxx
	To భాగస్తుల కమిషన్ ఖాతా			xxx

విద్యార్థులకు గమనిక: సంస్థకు లాభం వచ్చినప్పుడు మాత్రమే భాగస్తులకు పారితోషికం ఇస్తారు. అందువలన, లాభనష్టాల వినియోగిత ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. పారితోషికం భాగస్తులకు చెల్లించవలసి ఉంటే, భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతాకు క్రెడిట్ అవుతుంది.

కమీషన్ వసూలు చేయడానికి ముందు నికర లాభంపై శాతంగా లేదా అటువంటి కమీషన్ వసూలు చేసిన తర్వాత నికర లాభంపై శాతంగా చెల్లిస్తారు. అటువంటి సందర్భాలలో, కమిషన్ క్రింద విధంగా లెక్కించస్తారు:

(i) అటువంటి కమీషన్ వసూలు చేయడానికి ముందు వచ్చిన నికర లాభం శాతంగా భాగస్తులకు కమిషన్ అనుమతిస్తారు కమీషన్ లెక్కించినప్పుడు

$$= \text{కమిషన్ ముందు నికర లాభం} \times \frac{\%\ \text{కమిషన్}}{100}$$

(ii) అటువంటి కమీషన్ వసూలు చేసిన తరువాత వచ్చిన నికర లాభం శాతంగా కమీషన్ లెక్కించినప్పుడు

$$= \text{కమిషన్ ముందు నికర లాభం} \times \frac{\%\ \text{కమిషన్}}{100 + \%\ \text{కమిషన్}}$$

ఉదాహరణ: 19

సయ్యద్, శామ్యూల్ మరియు సుధాకర్ ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్తులు. వారు తమ లాభనష్టాలను సమానంగా పంచుకుంటున్నారు. వారు సంస్థ వ్యాపారానికి చేసిన సహకారం కోసం, భాగస్వామ్య ఒప్పందం నిబంధనల ప్రకారం శామ్యూల్‌కు నెలకు ₹ 2,000 జీతం మరియు సుధాకర్‌కు కమీషన్ సంవత్సరానికి ₹ 6,000 అనుమతిస్తారు. వారి మూలధనం అస్థిర పద్ధతిలో వున్నావని భావించి అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

జవాబు:

శామ్యూలుకు జీతం = 2,000 x 12 = ₹ 24,000

సుధాకర్‌కు కమిషన్ = ₹ 6,000

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	Dr. ₹	Cr. ₹
	శామ్యూల్ జీతం ఖాతా Dr.		24,000	
	To శామ్యూల్ మూలధన ఖాతా			24,000
	(శామ్యూల్ జీతం అతని మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు)			
	సుధాకర్ కమిషన్ ఖాతా Dr.		6,000	
	To సుధాకర్ మూలధన ఖాతా			6,000
	(సుధాకర్ కమిషన్ అతని మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు)			
	లాభనష్టాల వినియోగిత ఖాతా Dr.		30,000	
	To శామ్యూల్ జీతం ఖాతా			24,000
	To సుధాకర్ కమిషన్ ఖాతా			6,000
	(జీతం మరియు కమీషన్ ఖాతా బదిలీ చేసినందుకు)			

ఉదాహరణ: 20

మురళి మరియు సేతు ఇద్దరూ భాగస్వామి సంస్థలో భాగస్తులు. మురళి ఏదైనా కమీషన్ చెల్లించడానికి ముందు వచ్చిన నికర లాభంలో 10% కమీషన్ తీసుకొంటాడు. సేతు అన్ని కమీషన్లు చెల్లించిన తరువాత వచ్చిన నికర లాభంపై 10% కమీషన్ ఇవ్వాలి. ఏదైనా కమీషన్ వసూలు చేయడానికి ముందు 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి నికర లాభం ₹ 1,10,000. మురళి మరియు సేతుకు చెల్లించాల్సిన కమీషన్ మొత్తాన్ని కనుగొనండి.

జవాబు:

కమిషన్ లెక్కింపు:

మురళికి కమిషన్:

$$= \text{కమిషన్ ముందు నికర లాభం} \times \frac{\%\ \text{కమిషన్}}{100}$$

$$= 1,10,000 \times \frac{10}{100} = ₹\ 11,000$$

సేతుకు కమిషన్:

మురళి కమిషన్ తర్వాత నికర లాభం = 1,10,000 –11,000 = ₹ 99,000

$$\text{సేతు కమిషన్} = \text{మురళి కమిషన్ తరువాత నికర లాభం} \times \frac{\%\ \text{కమిషన్}}{100 + \%\ \text{కమిషన్}}$$

$$= 99,000 \times \frac{10}{(100+10)} = ₹\ 9,000$$

3.9 భాగస్తుని అప్పుపై వడ్డి (Interest on loan from partners)

కొన్నిసార్లు భాగస్తుడు సంస్థకు అప్పు లేదా అడ్వాన్స్ ఇవ్వవచ్చు. ఈ సందర్భాల్లో, భాగస్తుడు యొక్క అప్పు లేదా అడ్వాన్స్ ఖాతా పుస్తకాలలో విడిగా నిర్వహించడం జరుగుతుంది. భాగస్తులు తమ అప్పుపై వడ్డి కి లేదా అంగీకరించిన రేటుకు అడ్వాన్స్‌కు అర్హులు. అటువంటి ఒప్పందం లేనప్పుడు, భాగస్తులకు సంవత్సరానికి 6% చొప్పున వడ్డి కి అర్హత ఉంటుంది (భారత భాగస్వామ్య చట్టం, 1932 లోని సెక్షన్ 13 (డి)) సంస్థ యొక్క పుస్తకాలలో ఈ క్రింది చిట్టా పద్దులు వ్రాయాలి.

(ఎ) భాగస్తుల అప్పుపై వడ్డిని చెల్లించినప్పుడు

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	భాగస్తుల అప్పుపై వడ్డి ఖాతా	Dr.		xxx	
	To భాగస్తుల అప్పుల ఖాతా				xxx

గమనిక: భాగస్తుని అప్పుపై వడ్డి సంస్థకు ఖర్చు అయినందున సంస్థ పుస్తకాలలో డెబిట్ అవుతుంది. అప్పుపై వడ్డి భాగస్తునికి చెల్లించవలసిన మొత్తం కావున సాధారణంగా చెల్లించాల్సిన వడ్డిని అప్పు మొత్తానికి కూడబడుతుంది మరియు భాగస్తుని యొక్క రుణ ఖాతా క్రెడిట్ అవుతుంది.

(బి) భాగస్తుల అప్పుపై వడ్డి ఖాతాను రద్దుచేసినప్పుడు

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	లాభనష్టాల ఖాతా	Dr.		xxx	
	To భాగస్తుల అప్పుపై వడ్డి ఖాతా				xxx

విద్యార్థులకు గమనిక: భాగస్తుల అప్పుపై వడ్డి సంస్థ చెల్లించాలి, అనగా సంస్థకు లాభం లేదా నష్టం వచ్చిన కూడ ఈ వడ్డిని చెల్లించాలి. అందువల్ల, భాగస్తుల అప్పుపై వడ్డి లాభనష్టాల ఖాతాకు బదిలీ చేయాలి.

3.10 భాగస్తుల మధ్య లాభాల పంపిణీ (Division of profits among partners)

ఒక సంస్థ యొక్క లాభనష్టాల ఖాతా ప్రకారం నికర లాభాన్ని మూలధనంపై వడ్డి , సొంత వాడకాలపై వడ్డి మొదలైన వాటిని సర్దుబాట్లు చెయ్యాలి. ఈ సర్దుబాట్లు లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేయడం ద్వారా చేయబడతాయి. సంస్థ యొక్క లాభనష్టాల వినియోగిత ఖాతాలోని నిల్వలను భాగస్వామ్య నిష్పత్తి ప్రకారం భాగస్తులకు పంచాలి. లాభం పంచుకునే నిష్పత్తి లేనప్పుడు, లాభమును భాగస్తులకు సమానంగా పంచాలి. భాగస్తుల మధ్య లాభాల పంపిణీ కోసం పుస్తకాలలో క్రింది చిట్టా పద్దులను వ్రాయాలి.

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	లాభనష్టాల వినియోగిత ఖాతా	Dr.		xxx	
	To భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా				xxx

గమనిక: నష్టం ఉంటే, దీనికి వ్యతిరేక పద్దు వ్రాయాలి.

3.11 లాభనష్టాల వినియోగిత ఖాతా (Profit and loss appropriation account)

సంస్థ లాభానష్టాల ఖాతా తయారుచేసిన తరువాత దానిని కొనసాగింపుగా లాభంనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేస్తారు. ఇది భాగస్తుల నుండి వచ్చే మొత్తాలకు మరియు వారికి చెల్లించవలసిన మొత్తాలకు సంబంధించిన లావాదేవీలను సర్దుబాటు చేసే ఉద్దేశ్యంతో తయారు చేస్తారు. ఇది నామమాత్రపు ఖాతా. ఇది లాభానష్టాల ఖాతా నుంచి బదిలీ చేసిన నికర లాభం/నికర నష్టం, సొంత వాడకాలపై వడ్డి తో క్రెడిట్ అవుతుంది. మరియు ఇది మూలధనంపై వడ్డి , జీతం, మరియు భాగస్తుల పారితోషికం డెబిట్ చేస్తారు. ఈ ఖాతాలో మిగిలిన లాభం లేదా నష్టాన్ని భాగస్తుల మూలధన లేదా కరెంట్ ఖాతాకు లాభనష్టాల నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయాలి.

3.11.1 లాభనష్టాల వినియోగిత ఖాతా యొక్క నమూనా

లాభనష్టాల వినియోగిత ఖాతా యొక్క నమూనా క్రింది విధంగా ఉంటుంది:

Dr. **లాభనష్టాల వినియోగిత ఖాతా** **Cr.**

వివరాలు	₹	వివరాలు	₹
To భాగస్తుల మూలధనంపై వడ్డి ఖాతా	xxx	By లాభనష్టాల ఖాతా *	xxx
To భాగస్తుల జీతం ఖాతా	xxx	By భాగస్తుల సొంత వాడకాలపై వడ్డి ఖాతా	
To భాగస్తుల కమిషన్ ఖాతా	xxx		
To భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా	xxx		
	xxx		xxx

*లాభం మొత్తం లాభనష్టాల ఖాతా నుండి బదిలీ చేయబడినది.

ఉదాహరణ: 21

అరులప్పన్ మరియు నల్లసామి ఒక భాగస్వామి సంస్థలో భాగస్తులు. వారు లాభాలు మరియు నష్టాలను 4:1 నిష్పత్తిలో పంచుకొంటారు. 2018 జనవరి 1న వారి మూలధనాలు వరుసగా ₹ 20,000 మరియు ₹ 10,000. భాగస్వామ్య ఒప్పందం ఈ క్రింది వాటిని నిర్దేశిస్తుంది:

(ఎ) మూలధనంపై వడ్డిని సంవత్సరానికి 5% చొప్పున అనుమతించాలి.

(బి) అరులప్పన్ మరియు నల్లసామి నుంచి వసూలు చేసిన సొంత వాడకాలపై వడ్డి వరుసగా ₹ 200 మరియు ₹ 300.

(సి) మూలధనంపై వడ్డిని మరియు సొంత వాడకాలపై వడ్డిని పరిగణనలోకి తీసుకునే ముందు సంస్థ యొక్క నికర లాభం ₹ 18,000.

వారి మూలధనం అస్థిర పద్ధతిలో వున్నవి అని భావించి అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి మరియు 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేయండి.

జవాబు:

చిట్టా పద్దులు

Date	వివరాలు	ఆ.పు.సం	Dr. ₹	Cr. ₹
2018	మూలధనంపై వడ్డి ఖాతా Dr.		1,500	
డిసెంబర్ 31	To అరులప్పన్ మూలధన ఖాతా			1,000
	To నల్లసామి మూలధన ఖాతా			500
	(మూలధనంపై వడ్డి 5% చెల్లించినందుకు)			
,,	లాభనష్టాల వినియోగిత ఖాతా Dr.		1,500	
	To మూలధనంపై వడ్డి ఖాతా			1,500
	(మూలధనంపై వడ్డి ఖాతాను రద్దు చేసినందుకు)			
,,	అరులప్పన్ మూలధన ఖాతా Dr.		200	
	నల్లసామి మూలధన ఖాతా Dr.		300	
	To సొంత వాడకాలపై వడ్డి ఖాతా			500
	(సొంత వాడకాలపై వడ్డి వసూలు చేసినందుకు)			
,,	సొంత వాడకాలపై వడ్డి ఖాతా Dr.		500	
	To లాభనష్టాల వినియోగిత ఖాతా			500
	(సొంత వాడకాలపై వడ్డి ఖాతా రద్దు చేసినందుకు)			
,,	లాభనష్టాల వినియోగిత ఖాతా Dr.		17,000	
	To అరులప్పన్ మూలధన ఖాతా			13,600
	To నల్లసామి మూలధన ఖాతా			3,400
	(లాభాన్ని పంపిణీ చేసినందుకు)			

Dr. 2018 డిసెంబర్ 31 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల వినియోగిత ఖాతా Cr.

వివరాలు	₹	₹	వివరాలు	₹
మూలధనంపై వడ్డి ఖాతా:			By లాభనష్టాల ఖాతా	18,000
అరులప్పన్		1,000	By సొంత వాడకాలపై వడ్డి ఖాతా	
నల్లసామి		500	అరులప్పన్	200
To భాగస్తుల మూలధన ఖాతా (లాభం)			నల్లసామి	300
అరులప్పన్ (4/5)	13,600			
నల్లసామి (1/5)	3,400	**17,000**		
		18,500		18,500

ఉదాహరణ: 22

దురై మరియు వేలన్ 2018 ఏప్రిల్ 1న భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నారు, దురై ₹ 25,000 మరియు వేలన్ ₹ 30,000 మూలధనంగా తీసుకువచ్చారు. ఒప్పందంలో పొందుపరచినవి:

(ఎ) దురై మరియు వేలన్ లాభాలు మరియు నష్టాలను 2:3 నిష్పత్తిలో పంచుకొంటారు.
(బి) భాగస్తులకు మూలధనంపై వడ్డి సంవత్సరానికి 5% వడ్డి ఇవ్వాలి
(సి) వసూలు చేయాల్సిన సొంత వాడకాలపై వడ్డి : దురై ₹ 300 మరియు వేలన్: ₹ 450
(డి) దురై జీతం సంవత్సరానికి ₹ 5,000 ఇవ్వాలి మరియు
(ఇ) వేలన్‌కు చెల్లించాల్సిన కమీషన్ ₹ 2,000

ఆ సంవత్సరంలో, వడ్డి , జీతం మరియు కమీషన్ సర్దుబాటు చేయడానికి ముందు సంస్థ పొందిన లాభం ₹ 20,000. లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేయండి.

జవాబు:

Dr. 2019 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల వినియోగిత ఖాతా Cr.

విపరాలు	₹	₹	విపరాలు	₹
To మూలధనంపై వడ్డి ఖాతా:			By లాభనష్టాల ఖాతా	20,000
దురై (25,000 × 5%)		1,250	By సొంత వాడకాలపై వడ్డి ఖాతా	
వేలన్ (30,000 × 5%)		1,500	దురై	300
To దురైకి జీతం ఖాతా		5,000	వేలన్	450
To వేలన్ కమిషన్ ఖాతా		2,000		
To భాగస్తుల మూలధన ఖాతా				
(లాభం బదిలీ)				
దురై (11,000 × 2/5)	4,400			
వేలన్ (11,000 × 3/5)	6,600	**11,000**		
		20,750		20,750

ఉదాహరణ: 23

రిచర్డ్ మరియు రిజ్వాన్ 2018 జనవరి 1న వరుసగా ₹ 3,00,000 మరియు ₹ 2,00,000 మూలధనాలతో వ్యాపారం ప్రారంభించారు.
భాగస్వామ్య ఒప్పందం ప్రకారం,

(ఎ) మూలధనంపై వడ్డి సంవత్సరానికి 6% చొప్పున చెల్లించాలి.
(బి) రిజ్వాన్‌కు సంవత్సరానికి ₹ 50,000 జీతం చెల్లించాలి.
(సి) రిచర్డ్ అటువంటి కమీషన్ వసూలు చేసిన తరువాత లాభంపై 10% కమీషన్ (మూలధనంపై వడ్డి మరియు రిజ్వాన్‌కు జీతం తర్వాత) చెల్లించాలి.
(డి) ఇద్దరు భాగస్తుల మధ్య లాభం పంచుకునే నిష్పత్తి 3:2.

ఆ సంవత్సరంలో సంస్థ పొందిన లాభం ₹ 3,00,000.

సంస్థ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న తన ఖాతాలను ముగుస్తుందని భావించి లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేయండి.

జవాబు:

Dr. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల వినియోగిత ఖాతా Cr.

వివరాలు	₹	₹	వివరాలు	₹
To మూలధనంపై వడ్డి ఖాతా:			By లాభనష్టాల ఖాతా	3,00,000
రిచర్డ్ (3,00,000 × 6%)	18,000			
To రిజ్వాన్ (2,00,000 × 6%)	12,000	30,000		
To రిజ్వాన్‌కు జీతం		50,000		
To రిచర్డ్‌కు కమిషన్		20,000		
To భాగస్తుల మూలధన ఖాతా (లాభం)				
రిచర్డ్ (3/5)	1,20,000			
రిజ్వాన్ (2/5)	80,000	**2,00,000**		
		3,00,000		3,00,000

గమనిక:

కమిషన్ లెక్కింపు:

కమిషన్ ముందు లాభం = 3,00,000 – (50,000 + 30,000) = ₹ 2,20,000

$$\text{కమిషన్} = \text{కమిషన్ ముందు నికర లాభం} \times \frac{\text{కమిషన్ రేటు}}{(100 + \text{కమిషన్ రేటు})}$$

$$\text{కమిషన్} = 2,20,000 \times \frac{10}{110} = ₹\ 20,000$$



పరిమిత రుణ బాధ్యత భాగస్వామ్యం (LLP)

పరిమిత రుణ బాధ్యత భాగస్వామ్యం (ఎల్ఎల్పి) అనేది ఒక రకమైన భాగస్వామ్యం, దీనిలో భాగస్తుల రుణ బాధ్యత వారి మూలధన పరిమితికి పరిమితం. ఇది దాని భాగస్తుల నుండి స్వతంత్రంగా పనిచేసే చట్టపరమైన సంస్థ. ఇది పరిమిత రుణ బాధ్యత భాగస్వామ్య చట్టం, 2008లోని నిబంధనల ప్రకారం ఏర్పడుతుంది. దీనికి శాశ్వత వారసత్వం ఉంది. LLP యొక్క భాగస్తులలో ఏదైనా మార్పు ఉంటే అది LLP యొక్క ఉనికి, హక్కులు లేదా బాధ్యతలను ప్రభావితం చేయదు. భాగస్వామ్య చట్టం, 1932లోని నిబంధనలు పరిమిత రుణ బాధ్యత భాగస్వామ్యానికి వర్తించవు. ఒక వ్యక్తి లేదా సహకార సంస్థ దాని భాగస్వామి కావచ్చు. భాగస్వామ్య సంస్థ యొక్క బాధ్యతలకు భాగస్తులు వ్యక్తిగతంగా బాధ్యత వహించరు, వారి దుష్ప్రవర్తన లేదా లోపాల వల్ల సంస్థ బాధ్యతలకు వారు బాధ్యత వహిస్తారు.

గుర్తుంచుకోవలసిన అంశాలు

- భాగస్వామ్య సంస్థలో లాభానష్టాలు భాగస్తులు అంగీకరించిన లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ప్రకారం పంచుకొంటారు. లాభం పంచుకునే నిష్పత్తి లేకపోతే, భాగస్తులు లాభాలు లేదా నష్టాలను సమానంగా పంచుకొంటారు.
- భాగస్తుల మధ్య భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు, మూలధనంపై వడ్డి, సొంత వాడకాలపై వడ్డి మరియు జీతాలు లేదా ఇతర పారితోషికం మొదలైనవి ఏ భాగస్తునికి చెల్లించాల్సిన అవసరం లేదు.
- భాగస్తులు తమ రుణంపై వడ్డిని స్వీకరించడానికి లేదా అంగీకరించిన రేటుకు అడ్వాన్స్ పొందటానికి అర్హులు. భాగస్తుల రుణంపై వడ్డి రేటు ఒప్పందం లేనప్పుడు, భాగస్తులు సంవత్సరానికి 6% చొప్పున రుణాలపై వడ్డి కి అర్హులు.
- స్థిర మూలధన పద్ధతిని ఒక సంస్థ అనుసరించినప్పుడు, ప్రతి భాగస్వామి యొక్క మూలధన ఖాతా కాకుండా ప్రతి భాగస్తునికి కరెంట్ ఖాతాలు తయారు చెయ్యాలి .
- అస్థిర మూలధన పద్ధతిని అనుసరించినప్పుడు, ప్రవేశపెట్టిన అదనపు మూలధనం, లాభాల వాటా, మూలధనంపై వడ్డి, సొంత వాడకాలపై వడ్డి మొదలైన అన్ని సర్దుబాట్లు మూలధన ఖాతాలో నమోదు చెయ్యాలి.
- లాభనష్టాల వినియోగిత ఖాతాలో, మూలధనంపై వడ్డి , సొంత వాడకాలపై వడ్డి మరియు భాగస్తుల పారితోషికం అన్ని సర్దుబాట్లు చెయ్యాలి. ఈ ఖాతా ద్వారా లభించే లాభాలు భాగస్తుల మధ్య లాభనష్టాల పంపిణీ నిష్పత్తిలో పంచుకుంటారు.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

9WTAJ

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు, సంస్థ యొక్క లాభాలను భాగస్తులు ఎలా పంచుకుంటారు?
   (అ) సమాన నిష్పత్తిలో (ఆ) మూలధన నిష్పత్తిలో
   (ఇ) (అ) మరియు (ఆ) రెండూ (ఈ) వీటిలో ఏవీ లేవు

2. భాగస్తుల మధ్య భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు మూలధనంపై వడ్డి
   (అ) అనుమతించబడదు (ఆ) బ్యాంకు రేటుతో అనుమతించబడుతుంది
   (ఇ) సంవత్సరానికి 5% అనుమతించబడింది (ఈ) సంవత్సరానికి 6% అనుమతించబడింది

3. భారతీయ భాగస్వామ్య చట్టం, 1932 ప్రకారం, భాగస్తులు అందించే రుణాలపై వడ్డి రేటు
   (అ) సంవత్సరానికి 8% (ఆ) సంవత్సరానికి 12%
   (ఇ) సంవత్సరానికి 5% (ఈ) సంవత్సరానికి 6%

4. క్రింది వాటిలో దేనిని లాభనష్టాల వినియోగిత ఖాతాలో చూపుతారు?
   (అ) కార్యాలయ ఖర్చులు (ఆ) ఉద్యోగుల జీతం
   (ఇ) భాగస్వాముల జీతం (ఈ) బ్యాంకు రుణంపై వడ్డి

5. భాగస్వామ్య సంస్థలో స్థిర మూలధన పద్ధతిని అనుసరించినప్పుడు, ఈ క్రింది వాటిలో ఏది మూలధన ఖాతాలో చూపబడుతుంది?
   (అ) ప్రవేశపెట్టిన అదనపు మూలధనం (ఆ) మూలధనంపై వడ్డి
   (ఇ) సొంత వాడకాలపై వడ్డి (ఈ) లాభాల వాటా

6. ఒక భాగస్తుడు ప్రతి నెల మధ్యలో క్రమం తప్పకుండా నిర్ణీత మొత్తాన్ని ఉపసంహరించుకున్నప్పుడు, సగటున సొంత వాడకాలపై వడ్డిని లెక్కించాల్సిన కాలం

(అ) 5.5 నెలలు (ఆ) 6 నెలలు

(ఇ) 12 నెలలు (ఈ) 6.5 నెలలు

7. క్రింది వాటిలో ఏది సరియైన జత కాదు?

(అ) సొంత వాడకాలపై వడ్డి – మూలధన ఖాతాకు డెబిట్ చేయాలి

(ఆ) మూలధనంపై వడ్డి – మూలధన ఖాతాకు క్రెడిట్ చేయాలి

(ఇ) రుణంపై వడ్డి – మూలధన ఖాతాకు డెబిట్ చేయాలి

(ఈ) లాభాల వాటా – మూలధన ఖాతాకు క్రెడిట్ చేయాలి

8. భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు, భాగస్తులు స్వీకరించడానికి అర్హులు

(అ) జీతం (ఆ) కమిషన్

(ఇ) రుణంపై వడ్డి (ఈ) మూలధనంపై వడ్డి

9. సరియైన దానిని ఎంచుకోండి.

(అ) భాగస్తులు లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకుంటారు.

(ఆ) భాగస్తులు మూలధనంపై వడ్డి సంవత్సరానికి 7% చొప్పున అనుమతించబడుతుంది.

(ఇ) భాగస్తులకు జీతం లేదా పారితోషికం అనుమతించబడదు.

(ఈ) భాగస్తుల రుణంపై వడ్డి సంవత్సరానికి 6% చొప్పున అనుమతించబడుతుంది.

10. సొంత వాడకాలపై వడ్డి, మూలధనంపై వడ్డి మరియు పారితోషికం తర్వాత లాభం, ... 10,500. గీతా, భాగస్వామి, కమీషన్ వసూలు చేసిన తరువాత లాభాలపై 5% కమీషన్ పొందటానికి అర్హులు. కమిషన్ కనుగొనండి.

(అ) ₹ 50 (ఆ) ₹ 150 (ఇ) ₹ 550 (ఈ) ₹ 500

జవాబులు:

1 (అ)	**2** (అ)	**3** (ఈ)	**4** (ఇ)	**5** (అ)	**6** (ఆ)	**7** (ఇ)	**8** (ఇ)	**9** (ఆ)	**10** (ఈ)

II చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. భాగస్వామ్యాన్ని నిర్వచించండి.
2. భాగస్వామ్య ఒప్పందం అంటే ఏమిటి?
3. స్థిర మూలధన పద్ధతి అంటే ఏమిటి?
4. భాగస్తునికి మూలధనంపై వడ్డి చెల్లించడానికి చిట్టా పద్దులు వ్రాయుము.
5. లాభనష్టాల వినియోగిత ఖాతాను ఎందుకు తయారు చేస్తారు?

III చిన్న సమాధాన ప్రశ్నలు

1. భాగస్వామ్య లక్షణాలను పేర్కొనండి.
2. భాగస్వామ్య ఒప్పందంలోని ఏదైనా ఆరు అంశాలను పేర్కొనండి.
3. స్థిర మూలధన పద్ధతి మరియు అస్థిర మూలధన పద్ధతి మధ్య తేడాలను పేర్కొనండి.
4. భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు భారత భాగస్వామ్య చట్టం, 1932లోని నిబంధనల యొక్క సంక్షిప్త గమనికను వ్రాయండి.

5. జయరామన్ అనే భాగస్తుడు ప్రతి నెల మధ్యలో క్రమం తప్పకుండా సొంతవాడకాలకు ₹ 10,000 తీసుకున్నాడు. సొంతవాడకాలపై వడ్డి సంవత్సరానికి 6% చొప్పున వసూలు చేయబడుతుంది. 2018డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి సొంత వాడకాలపై వడ్డిని లెక్కించండి.

(సమాధానం: సొంతవాడకాలపై వడ్డి : ₹ 3,600)

IV అభ్యాసాలు

1. ఆకాష్, బాలా, చంద్రు మరియు డేనియల్ ఒక సంస్థలో భాగస్తులు. భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు మీరు ఈ క్రింది వాటితో ఎలా వ్యవహరిస్తారు?
   (i) ఆకాష్ అత్యధికంగా మూలధనాన్ని అందించి. అతను సంవత్సరానికి 10% మూలధనంపై వడ్డిని కోరాడు.
   (ii) బాలా ప్రతి నెలా ₹ 3,000 తీసుకొన్నాడు. ఇతర భాగస్తులు సంస్థకు సంవత్సరానికి 8% చొప్పున సొంతవాడుకాలపై వడ్డిని చెల్లించమని బాలాను అడుగుతారు. కానీ, బాలా దానికి అంగీకరించలేదు.
   (iii) మూలధన నిష్పత్తి ప్రకారం లాభం పంచుకోవాలని ఆకాష్ కోరాడు. కానీ, ఇతర భాగస్తులు అంగీకరించలేదు.
   (iv) డేనియల్ వ్యాపారం కోసం పూర్తి సమయం గడుపుతున్నందున నెలకు 10,000 చొప్పున జీతం కోరాడు.
   (v) చంద్రు నుండి సంస్థకు ఇచ్చిన ముందస్తు రుణం ₹ 50,000. అతను రుణంపై వడ్డి సంవత్సరానికి 12% చొప్పున కోరాడు.

(సమాధానం: (i) ఏ భాగస్తునికి మూలధనంపై వడ్డి చెల్లించాల్సిన అవసరం లేదు.
(ii) భాగస్తుడు చేసిన సొంతవాడుకాలపై వడ్డి వసూలు చేయకూడదు.
(iii) లాభాలను సమానంగా పంపిణీ చేయాలి
(iv) ఏ భాగస్తునికి పారితోషికం చెల్లించాల్సిన అవసరం లేదు.
(v) రుణంపై వడ్డి సంవత్సరానికి 6% చొప్పున చెల్లించాలి.)

2. క్రింది సమాచారం నుండి, భాగస్తులు రూబన్ మరియు డెరి వారి మూలధనం స్థిరంగా ఉన్నప్పుడు మూలధన ఖాతాలను తయారు చేయండి.

వివరాలు	రూబన్ ₹	డెరి ₹
2018 ఏప్రిల్ 1న మూలధనం	70,000	50,000
2018 ఏప్రిల్ 1న కరెంట్ ఖాతా (Cr.)	25,000	15,000
ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	18,000	16,000
2018 – 2019 సంవత్సరానికి సొంత వాడకాలు	10,000	6,000
సొంత వాడకాలపై వడ్డి	500	300
2018 – 2019 లాభాలలో వాటా	35,000	25,800
మూలధనంపై వడ్డి	3'500	2,500
జీతాలు	0	18,000
కమిషన్	12,000	0

(సమాధానం: మూలధన ఖాతా నిల్వ: రూబన్: ₹ 88,000 (Cr.); డెరి : ₹ 66,000 (Cr.)
కరెంటు ఖాతా నిల్వ రూబన్: ₹ 65,000 (Cr.) ; డెరి ₹ 55,000 (Cr.))

3. అరుణ్ మరియు సెల్వం స్థిర మూలధన పద్ధతిలో తమ మూలధన ఖాతాలను నిర్వహించే భాగస్తులు. క్రింది వివరాల నుండి, భాగస్తుల మూలధన ఖాతాలను తయారుచేయండి.

వివరాలు	అరుణ్ ₹	సెల్వం ₹
2018 జనవరి 1న మూలధనం	2,20,000	1,50,000
2018 జనవరి 1న కరెంట్ ఖాతా	4,250(Dr.)	10,000(Cr.)
సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం	0	70,000
వ్యక్తిగత ఉపయోగం కోసం సొంత వాడకాలు	10,000	20,000
సొంత వాడకాలపై వడ్డి	750	600
2018 లాభాలలో వాటా	22,000	15,000
మూలధనంపై వడ్డి	1,100	750
కమిషన్	6,900	0
జీతాలు	0	6,850

(సమాధానం: మూలధన ఖాతా నిల్వ: అరుణ్: ₹ 2,20,000 (Cr.); సెల్వం ₹ 2,20,000 (Cr.)
కరెంటు ఖాతా నిల్వ అరుణ్: ₹ 15,000 (Cr.); సెల్వం ₹ 12,00 (Cr.))

4. క్రింది సమాచారం నుండి పద్మిని మరియు పద్మల భాగస్తులు, మూలధన ఖాతాలు అస్థిర మూలధన పద్ధతిలో ఉన్నప్పుడు వారి మూలధన ఖాతాలను తయారు చేయండి.

వివరాలు	పద్మిని ₹	పద్మ ₹
2018 జనవరి 1న మూలధనం (Cr.)	5,00,000	4,00,000
2018 సమయంలో సొంత వాడకాలు	70,000	40,000
సొంత వాడకాలపై వడ్డి	2,000	1,000
2018 లాభంలో వాటా	52,000	40,000
మూలధనంపై వడ్డి	30,000	24,000
జీతాలు	45,000	0
కమిషన్	0	21,000

(సమాధానం: మూలధన ఖాతా నిల్వ: పద్మిని: ₹ 5,55,000 (Cr.) ; పద్మ ₹ 4,44,000 (Cr.))

5. మన్నన్ మరియు రమేష్ 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొన్నారు. 2018 ఏప్రిల్ 1న మూలధనం వరుసగా మన్నన్ ₹ 1,50,000 మరియు రమేష్ ₹ 1,00,000 మరియు వారి కరెంట్ ఖాతాలు క్రెడిట్ నిల్వలు వరుసగా ₹ 25,000 మరియు ₹ 20,000. సంవత్సరానికి మూలధనంపై వడ్డి 6% చొప్పున లెక్కించండి. 2018 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరానికి మరియు పద్దుల చిట్టాలు వ్రాయండి.

(సమాధానం: మూలధనంపై వడ్డి : మన్నన్: ₹ 9,000; రమేష్ ₹ 6,000)

6. ప్రకాష్ మరియు సుప్రియ 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. 2018 ఏప్రిల్ 1న వారి మూలధన ఖాతా నిల్వ వరసుగా ప్రకాష్ ₹ 3,00,000 మరియు సుప్రియ ₹ 2,00,000. 2018 జూలై 1న ప్రకాష్ ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 60,000. సుప్రియ ఆ సంవత్సరంలో ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 30,000. 2019 మార్చి 31 తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డి 6% చొప్పున లెక్కించండి. మరియు చిట్టా పద్దులని రాయండి.

(సమాధానం: మూలధనంపై వడ్డి : ప్రకాష్: ₹ 20,700; సుప్రియ: ₹ 12,900)

7. 2018 జనవరి 1న బేగం మరియు ఫాతిమా యొక్క మూలధన ఖాతా వరుసగా ₹ 50,000 మరియు ₹ 40,000 నిల్వలను చూపించింది. 2018 అక్టోబర్ 1న బేగం ₹ 10,000 అదనపు మూలధనాన్ని ప్రవేశపెట్టింది మరియు 2018 మే 1న ఫాతిమా ₹ 9,000 అదనపు మూలధనాన్ని ప్రవేశపెట్టింది. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డి 4% చొప్పున లెక్కించండి.

(సమాధానం: మూలధనంపై వడ్డి : బేగం: ₹ 2,100; ఫాతిమా: ₹ 1,840)

8. సుభ మరియు సుధ లాభాలు మరియు నష్టాలను 2:3 నిష్పత్తిలో పంచుకొంటారు. వారు ఈ క్రింది ఆస్థి అప్పుల పట్టి నుండి, 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డిని 6% చొప్పున లెక్కించండి.

2018 డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			స్థిరాస్తులు	70,000
సుభ	40,000		ప్రస్తుత ఆస్తులు	50,000
సుధ	60,000	1,00,000		
ప్రస్తుత అప్పులు		20,000		
		1,20,000		1,20,000

ఆ సంవత్సరంలో సుభ మరియు సుధ యొక్క సొంతవాడుకాలు వరుసగా ₹ 8,000 మరియు ₹ 10,000. సంవత్సరంలో సంపాదించిన లాభం ₹ 30,000.

(సమాధానం: మూలధనంపై వడ్డి : సుభ: ₹ 1,800; సుధ ₹ 2,600)

9. రాజన్ మరియు దేవన్ లాభాలు మరియు నష్టాలను 2:1 నిష్పత్తిలో పంచుకొంటారు. వారి క్రింది ఆస్థి అప్పుల పట్టి నుండి, 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి మూలధనంపై వడ్డి 6% వద్ద లెక్కించండి.

2018 డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			వివిధ ఆస్తులు	2,20,000
రాజన్	1,00,000			
దేవన్	80,000	1,80,000		
లాభనష్టాల వినియోగిత ఖాతా		40,000		
		2,20,000		2,20,000

2018 ఏప్రిల్ 1న రాజన్ ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 40,000 మరియు 2018 సెప్టెంబర్ 1న దేవన్ ప్రవేశపెట్టిన అదనపు మూలధనం ₹ 30,000. ఆ సంవత్సరంలో రాజన్ మరియు దేవన్ సొంత వాడుకాలు వరుసగా ₹ 20,000 మరియు ₹ 10,000 ఉన్నాయి. సంవత్సరంలో సంపాదించిన లాభం ₹ 70,000.

(సమాధానం: మూలధనంపై వడ్డి : రాజన్: ₹ 5,400; దేవన్: ₹ 3,600)

10. అహమ్మద్ మరియు బషీర్ అందించిన మూలధనం వరుసగా ₹ 60,000 మరియు ₹ 40,000. వారు లాభం పంచుకొనే నిష్పత్తి 2:1 మరియు సంవత్సరానికి మూలధనంపై వడ్డిని చెల్లించే ముందు లాభం ₹ 5,000. క్రింది ప్రతి పరిస్థితులలో మూలధనంపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి:

(i) మూలధనంపై వడ్డి కి సంబంధించి భాగస్వామ్య ఒప్పందంలో ఏమీ తెలియజేయనపుడు

(ii) భాగస్వామ్య ఒప్పందం ప్రకారం మూలధనంపై వడ్డిని సంవత్సరానికి 4% చొప్పున అనుమతించినప్పుడు

(iii) భాగస్వామ్య ఒప్పందం ప్రకారం సంవత్సరానికి 6% చొప్పున మూలధనంపై వడ్డిని అనుమతించినపుడు

(సమాధానం: (i) మూలధనంపై వడ్డి అనుమతించరు

(ii) తగినంత లాభం ఉన్నందున, మూలధనంపై వడ్డి చెల్లిస్తారు.

అహమ్మద్: ₹ 2,400; బషీర్: ₹ 1,600;

(iii) తగినంత లాభం లేనందున మూలధనంపై వడ్డి చెల్లించరు. లాభం ₹ 5,000

భాగస్తులకు వారి మూలధన నిష్పత్తి 3:2 లో పంపిణీ చేస్తారు.)

11. మణి ఒక భాగస్తుడు, అతను 2018 సెప్టెంబర్ 1న ₹ 30,000ను ఉపసంహరించుకొన్నాడు. సొంతవాడకాలపై వడ్డిని సంవత్సరానికి 6% వసూలు చేస్తారు. 2018 డిసెంబర్ 31న సొంతవాడుకాలపై వడ్డిని లెక్కించండి మరియు అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారని అనుకొని చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: మణి సొంతవాడుకాలపై వడ్డి : ₹ 600)

12. సంతోష్ ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, సొంతవాడుకాలపై వడ్డి సంవత్సరానికి 6% వసూలు చేస్తారు. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి అతని సొంత వాడకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

తేది	₹
ఫిబ్రవరి 1	2,000
మే 1	10,000
జూలై 1	4,000
అక్టోబర్ 1	6,000

సొంతవాడకాలపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి.

(సమాధానం: సంతోష్ సొంతవాడకాలపై వడ్డి ₹ 720)

13. కుమార్ భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, సొంతవాడుకాలపై వడ్డి సంవత్సరానికి 6% వసూలు చేయబడుతుంది. 2018, డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి అతని సొంత వాడకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

తేది	₹
మార్చ్1	4,000
జూన్ 1	4,000
సెప్టెంబర్1	4,000
డిసెంబర్ 1	4,000

సొంతవాడకాలపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి.

(సమాధానం: కుమార్ సొంతవాడకాలపై వడ్డి ₹ 440)

14. 2018 సంవత్సరంలో మాథ్యూ అను భాగస్తుడు తీసుకొన్న సొంతవాడుకాలు ₹ 20,000. సొంతవాడుకాలపై వడ్డిని సంవత్సరానికి 10% వసూలు చేస్తారు. 2018 డిసెంబర్ 31న సొంతవాడుకాలపై వడ్డిని లెక్కించండి.

(సమాధానం: మాథ్యూ సొంతవాడుకాలపై వడ్డి ₹ 1,000)

15. సంతోష్ ఒక భాగస్వామ్య సంస్థలో భాగస్తుడు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, సొంతవాడుకాలపై వడ్డి సంవత్సరానికి 6% వసూలు చేయబడుతుంది. 2018 డిసెంబర్ 31 తో అంతమయ్యే సంవత్సరానికి అతని సొంత వాడకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

తేది	₹
ఫిబ్రవరి 1	2,000
మే 1	10,000
జూలై 1	4,000
అక్టోబర్ 1	6,000

గుణిజాల పద్ధతిని ఉపయోగించి సొంత వాడకాలపై వడ్డి మొత్తాన్ని లెక్కించండి.

(సమాధానం: సంతోష్ సొంతవాడుకాలపై వడ్డి : ₹ 720)

16. కవిత ఒక భాగస్వామి సంస్థలో భాగస్తురాలు. ఆమె క్రమం తప్పకుండా ప్రతినెల ₹ 2,500 చొప్పున సొంత వాడకాలుగా సొమ్ము తీసుకొంది. సొంత వాడకాలపై వడ్డి సంవత్సరానికి 4% వసూలు చేయబడుతుంది. సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల పద్ధతిని ఉపయోగించి క్రింది సందర్భాలలో లెక్కించండి. ఆమె

(i) ప్రతి నెల ప్రారంభంలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు

(ii) ప్రతి నెల మధ్యలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు

(iii) ప్రతి నెల చివరిలో సొంత వాడకాలు వాడుకొన్నపుడు

(సమాధానం : కవిత సొంతవాడకాలపై వడ్డి : (i) ₹ 650 (ii) ₹ 600 (iii) ₹ 550)

17. కెవిన్ మరియు ఫ్రాన్సిస్ భాగస్తులు. ప్రతి త్రైమాసికం చివరిలో కెవిన్ ₹ 5,000 తీసుకొంటుంది. సొంతవాడుకాలుపై వడ్డి సంవత్సరానికి 6% చొప్పున వసూలు చేయబడుతుంది. 2019 మార్చి 31 తో అంతమయ్యే సంవత్సరానికి సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల పద్ధతిని ఉపయోగించి లెక్కించండి.

(సమాధానం: కెవిన్ సొంతవాడుకాలపై వడ్డి : ₹ 450)

18. రామ్ మరియు శ్యామ్ ఇద్దరు భాగస్తులు. ప్రతి అర్ధ సంవత్సరం ప్రారంభంలో రామ్ తీసుకొన్న సొంత వాడకాలు ₹ 18,000. సొంత వాడకాలపై వడ్డి సంవత్సరానికి 10% చొప్పున వసూలు చేయబడుతుంది. 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి సొంత వాడకాలపై వడ్డిని సగటు కాల పద్ధతిని ఉపయోగించి లెక్కించండి.

(సమాధానం: రామ్ సొంతవాడుకాలుపై వడ్డి: ₹ 2,700)

19. జనని, కమలి మరియు లక్ష్మీ ఒక భాగస్వామి సంస్థలో లాభనష్టాలను సమానంగా పంచుకొనే భాగస్తులు. వారు సంస్థ వ్యాపారానికి చేసిన పాలుపంచుకొన్నందుకు కోసం, భాగస్వామ్య ఒప్పందం నిబంధనల ప్రకారం కమలికి నెలకు జీతం ₹ 10,000 మరియు లక్ష్మీకి కమీషన్ సంవత్సరానికి ₹ 40,000 అనుమతిస్తారు. వారి మూలధనం అస్థిర పద్ధతిలో వున్నావని భావించి అవసరమైన చిట్టా పద్దులు వ్రాయండి.

20. సిబి మరియు మనోజ్ ఇద్దరూ భాగస్వామి సంస్థలో భాగస్తులు. సిబి ఏదైనా కమీషన్ వసూలు చేయడానికి ముందు వచ్చిన నికర లాభంలో 20% కమీషన్ తీసుకొంటాడు. మనోజ్ అన్ని కమీషన్లు చెల్లించిన తరువాత వచ్చిన నికర లాభంపై 20% కమీషన్ ఇవ్వాలి. ఏదైనా కమీషన్ వసూలు చేయడానికి ముందు 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి నికర లాభం ₹ 60,000. సిబి మరియు మనోజ్‌కు చెల్లించాల్సిన కమీషన్ మొత్తాన్ని కనుగొనండి.

(సమాధానం: సిబికి కమిషన్: ₹ 12,000; మనోజ్‌కు కమిషన్: ₹ 8,000
లాభంలో వాటా: సిబి: ₹ 20,000; మనోజ్: ₹ 20,000

21. ఆనంద్ మరియు నారాయణన్ ఒక భాగస్వామి సంస్థలో భాగస్తులు. వారు లాభాలు మరియు నష్టాలను 5:3 నిష్పత్తిలో పంచుకొంటారు. 2018 జనవరి 1న వారి మూలధనాలు వరుసగా ₹ 50,000 మరియు ₹ 30,000. భాగస్వామ్య ఒప్పందం ఈ క్రింది వాటిని నిర్దేశిస్తుంది:

(ఎ) మూలధనంపై వడ్డిని సంవత్సరానికి 6% చొప్పున అనుమతించాలి.

(బి) ఆనంద్ మరియు నారాయణన్‌ల నుంచి వసూలు చేసిన సొంతవాడుకాలుపై వడ్డి వరుసగా ₹ 1,000 మరియు ₹ 800.

(సి) మూలధనంపై వడ్డిని మరియు సొంతవాడుకాలుపై వడ్డిని పరిగణలోకి తీసుకునే ముందు సంస్థ యొక్క నికర లాభం ₹ 35,000.

వారి మూలధనం అస్థిర పద్ధతిలో వున్నావని భావించి, అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి మరియు 2018 డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: లాభంలో వాటా: ఆనంద్: ₹ 20,000; నారాయణన్: ₹ 12,000)

22. దినేష్, సుకుమార్‌లు 2018 జనవరి 1న భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నారు, దినేష్ ₹ 1,50,000, సుకుమార్ రూ ₹ 1,20,000 మూలధనంగా తీసుకువచ్చారు. ఒప్పందంలో క్రింది వాటిని పేర్కొన్నారు:

(ఎ) దినేష్ మరియు సుకుమార్ లాభాలు మరియు నష్టాలు 2:1 నిష్పత్తిలో పంచుకోవాలి.

(బి) భాగస్తులకు మూలధనంపై వడ్డికి సంవత్సరానికి 4% వడ్డి ఇవ్వాలి.

(సి) వసూలు చేయాల్సిన సొంతవాడకాలపై వడ్డి దినేష్: ₹ 3,600 మరియు సుకుమార్: ₹ 2,200

(డి) దినేష్ జీతం సంవత్సరానికి ₹ 60,000 ఇవ్వాలి మరియు

(ఇ) సుకుమార్‌కు చెల్లించాల్సిన కమీషన్ ₹ 80,000.

31 డిసెంబర్ 2018తో అంతమయ్యే సంవత్సరానికి వడ్డి, జీతం మరియు కమీషన్ సర్దుబాటు చేయడానికి ముందు సంస్థ పొందిన లాభం ₹ 2,20,000. లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: లాభంలో వాటా: దినేష్: ₹ 50,000; సుకుమార్: ₹ 25,000)

23. ఆంటోనీ మరియు రంజిత్ 2018 ఏప్రిల్ 1న వరసుగా ₹ 4,00,000 మరియు ₹ 3,00,000 మూలధనములతో ఒక వ్యాపారాన్ని ప్రారంభించారు. భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, మూలధనంపై వడ్డి సంవత్సరానికి 6% మరియు ఆంటోనీ జీతం మరియు కమీషన్ వసూలు చేసిన తరువాత లాభంపై 25% రంజిత్ కమీషన్ చెల్లించాలి. ఇద్దరు భాగస్తుల మధ్య లాభం పంచుకునే నిష్పత్తి 1:1. ఆ సంవత్సరంలో సంస్థ పొందిన లాభం ₹ 3,65,000.

సంస్థ ప్రతి సంవత్సరం మార్చి 31న తన ఖాతాలను మూసివేస్తుందని భావించి లాభనష్టాల వినియోగిత ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: రంజిత్‌కు కమిషన్: ₹ 48,000; లాభంలో వాటా: ఆంటోనీ: ₹ 96,000; రంజిత్: ₹ 96,000)

సందర్భ పరిశీలన

మలర్ మరియు మణి మంచి స్నేహితులు మరియు క్రీడా సామగ్రిని కొనుగోలు మరియు అమ్మకాల వ్యాపారం ప్రారంభించాలనుకున్నారు. కాబట్టి, వారు ఒక భాగస్వామ్య సంస్థను ఏర్పాటు చేశారు. వారు సమానమైన మూలధనాన్ని తెచ్చారు. మూలధనముతో పాటు మణి వ్యాపారానికి రుణం ఇచ్చాడు. అయితే, భాగస్వామ్య ఒప్పందం లేదు. మలర్ మార్కెటింగ్‌లో ఆరితేరిన వ్యక్తి మరియు ఆమె నైపుణ్యాలతో వ్యాపారానికి విలువను పెంచింది. సంస్థ రెండు వేర్వేరు ఖాతాలను నిర్వహిస్తుంది – మూలధనం మరియు కరెంటు ఖాతాలు. వ్యాపారం ప్రజాదరణ మరియు ఖ్యాతిని పొందింది. కానీ, వ్యాపారం దాని ఖర్చులను భరించలేక పోయింది. అందువలన నష్టాన్ని చవిచూసింది. వ్యాపారం యొక్క మొదటి సంవత్సరం చివరలో, వారు ఈ క్రింది వాటిపై కొంత అపార్థాన్ని కలిగి ఉన్నారు:

1) మలర్ తన అదనపు సామర్థ్యాలు కొరకు నెలకు ₹ 10,000 జీతం తీసుకొంది. కానీ మణి దీనికి అంగీకరించలేదు.
2) మణి కేవలం సంస్థకి ఇచ్చిన రుణంపై వడ్డిని తీసుకొంది. కానీ, వ్యాపారం నష్టపోయిందని ఈ మాటకు మలర్ అంగీకరించలేదు.
3) మణి తన బంధువును ప్రస్తుతమున్న సంస్థలో చేర్చుకోవాలనుకుంటాడు, కాని మలర్ దీనికి అంగీకరించలేదు.

ఈ సమస్యలను పరిష్కరించడానికి వారిద్దరికీ మీ సహాయం కావాలి.

మరింత అన్వేషించడానికి

ఒక సంస్థ బాగా అభివృద్ధి చెందింది మరియు మంచి పేరు సంపాదించింది. దీనిని నగదు పరంగా మదింపు చేయగలమా? మరియు ఖాతాల పుస్తకాలలో నమోదు చేయవచ్చా?

పరిశీలన గ్రంథాలు

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. R L Gupta and V K Gupta, Financial Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. S P Jain and K L Narang, Advanced Accountancy Vol – I, 2016, Kalyani Publishers, New Delhi.
4. Dalston L Cecil and Jenitra L Merwin, Financial Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.
5. Fundamentals of Accounting, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

యూనిట్

4

భాగస్వామ్య ఖాతాలలో గుడ్‌విల్

GOODWILL IN PARTNERSHIP ACCOUNTS

విషయ సూచిక

4.1 పరిచయం
4.2 గుడ్‌విల్ యొక్క స్వభావం
4.3 భాగస్వామ్య సంస్థ యొక్క గుడ్‌విల్ విలువను ప్రభావితం చేసే అంశాలు
4.4 భాగస్వామ్య సంస్థల గుడ్‌విల్ మూల్యాంకన ఆవశ్యకత
4.5 గుడ్‌విల్ యొక్క వర్గీకరణ
4.6 గుడ్‌విల్ మూల్యాంకన పద్ధతులు

గుర్తుచేసుకోవలసిన అంశాలు

భాగస్వామ్య ఖాతాలలో గుడ్‌విల్‌ను నేర్చుకునే ముందు మీరు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి:

- భాగస్వామ్య సంస్థ యొక్క అర్థం మరియు లక్షణాలు
- కంటికి కనబడని ఆస్తులు అర్థం

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- భాగస్వామ్య సంస్థల గుడ్‌విల్ మూల్యాంకన ఆవశ్యకత మరియు గుడ్‌విల్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం.
- గుడ్‌విల్‌ను లెక్కించే వివిధ మూల్యాంకన పద్ధతులను అర్థం చేసుకోవడం.

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- గుడ్‌విల్
- సగటు లాభం
- సాధారణ లాభం
- అత్యధిక లాభం

SI2GN

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 119 10-03-2022 13:49:18

4.1 పరిచయం (Introduction)

విద్యార్థుల కార్యాచరణ 4.1

రవి 10 సంవత్సరాలకు పైగా నగరం యొక్క ప్రధాన భాగంలో ఒక పండ్ల దుకాణాన్ని నడుపుతున్నాడు. ఇది అద్దె దుకాణం. అతను తన దుకాణం కోసం నమ్మకమైన కస్టమర్లను సంపాదించాడు. వ్యాపారం స్థిరంగా అధిక లాభదాయక పద్ధతిలో బాగా పనిచేస్తోంది. ప్రస్తుతం, రవి మరొక నగరంలో ఒక పెద్ద సూపర్ మార్కెట్ ప్రారంభించాలని ఆలోచిస్తున్నాడు. అతను ఇతరులకు ఇవ్వాల్సిన అప్పులన్నీ తీర్చాడు. అతని స్నేహితుడు రాజా, రవి వ్యాపారాన్ని కొని, దాని నుండి అమ్ముడుపోని పండ్లన్నింటినీ తీసుకొని వ్యాపారాన్ని కొనసాగించాలని యోచిస్తున్నాడు. రవి తన వ్యాపారాన్ని అమ్మడానికి ₹ 1,00,000 అడుగుతున్నాడు. కానీ, రవి ఇప్పుడు కలిగి ఉన్న సరుకు విలువ ₹ 5,000 మాత్రమే ఉంటుందని రాజా భావిస్తాడు. కాబట్టి, అతను ఆ వ్యాపారాన్ని కొనడానికి వెనుకాడుతున్నాడు. రాజుకు మీ సలహా ఏమిటి? రవి తన వద్ద ఉన్న ఆస్తి విలువ కంటే ఎక్కువ ధర అడుగుతున్నాడని మీరు ఎందుకు అలా అనుకుంటున్నారు?

గుడ్‌విల్ అనేది వ్యాపారం యొక్క మంచి పేరు లేదా ఖ్యాతి, ఇది వ్యాపారానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది వ్యాపారానికి ఎక్కువ లాభం సంపాదించడానికి వీలు కల్పిస్తుంది. ఇది సంస్థ యొక్క భవిష్యత్తు అదనపు ఆదాయాల ప్రస్తుత విలువ. దీనికి భౌతిక రూపం లేనందున ఇది కనిపించని ఆస్తి. దీనిని ఆస్తి అప్పుల పట్టిలో స్థిర ఆస్తుల వైపు చూపిస్తారు.

వస్తువులు మరియు సేవల యొక్క మంచి నాణ్యత, వ్యాపార ప్రదేశం మొదలైన వివిధ కారణాల వల్ల పాత వ్యాపారం మరియు బాగా స్థిరపడిన వ్యాపార సంస్థ కొంతకాలం ప్రజలలో మంచి పేరు మరియు ఖ్యాతిని పెంచుతుంది. క్రొత్త వ్యాపారంతో పోలిస్తే, ఇది వ్యాపారానికి ఎక్కువ లాభం సంపాదించడానికి వీలు కల్పిస్తుంది. అటువంటి లాభం / ప్రయోజనం యొక్క ద్రవ్య విలువను గుడ్‌విల్ అని పిలుస్తారు.

4.2 గుడ్‌విల్ యొక్క స్వభావం (Nature of goodwill)

గుడ్‌విల్ యొక్క స్వభావాన్ని ఈ క్రింది విధంగా వర్ణించవచ్చు:

(i) గుడ్‌విల్ అనేది కంటికి కనబడని స్థిరాస్థి. దీనికి భౌతిక రూపం లేనందున ఇది కనిపించదు. దాన్ని చూడలేము, తాకలేము.

(ii) వ్యాపార సంస్థ యొక్క లాభదాయకతను బట్టి ఇది ఖచ్చితమైన విలువను కలిగి ఉంటుంది.

(iii) దీనిని వ్యాపారం నుండి వేరు చేయలేము.

(iv) ఇది ఎక్కువ లాభాలను సంపాదించడంలో సహాయపడుతుంది మరియు ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షిస్తుంది.

(v) వ్యాపారం పూర్తిగా లేదా పాక్షికంగా కొనుగోలు చేసినప్పుడు లేదా విక్రయించినప్పుడు మాత్రమే దీనిని కొనుగోలు చేయవచ్చు లేదా అమ్మవచ్చు.

విద్యార్థుల కార్యాచరణ 4.2

భాగస్తుని ఇంటర్వ్యూ చేయండి. సంస్థ యొక్క గుడ్‌విల్‌నకు కారణమైన అంశాలను తెలుసుకోవడానికి అతనితో / ఆమెతో చర్చించండి. మీ ఫలితాలను మొత్తం తరగతికి అందించండి.

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 120 10-03-2022 13:49:18

4.3 భాగస్వామ్య సంస్థ యొక్క గుడ్‌విల్ విలువను ప్రభావితం చేసే అంశాలు (Factors determining the value of goodwill of a partnership firm)

సాధారణంగా, ఈ క్రింది అంశాలు భాగస్వామ్య సంస్థ యొక్క గుడ్‌విల్ విలువను ప్రభావితం చేస్తాయి:

(i) సంస్థ యొక్క లాభదాయకత

సంస్థ యొక్క లాభదాయక సామర్థ్యం దాని గుడ్‌విల్ విలువను ప్రభావితం చేస్తుంది. అధిక లాభాలను ఆర్జించే సంస్థ మరియు భవిష్యత్తులో అధిక లాభాలను ఆర్జించే సామర్థ్యం కలిగి ఉండటం వలన గుడ్‌విల్ విలువ పెరుగుతుంది.

(ii) వ్యాపార సంస్థకు అనుకూలమైన ప్రదేశం

సంస్థ వినియోగదారులకు సులభంగా అందుబాటు ప్రదేశంలో ఉంటే, ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షిస్తుంది. ప్రముఖ ప్రదేశంలో లేని సంస్థతో పోల్చినప్పుడు దాని అమ్మకాలు మరియు లాభం ఎక్కువగా ఉంటుంది. అందువలన, దీని గుడ్‌విల్ విలువ పెరుగుతుంది.

(iii) అందించే వస్తువులు లేదా సేవల మంచి నాణ్యత కలిగి ఉండడం

ఒక సంస్థ తన ఉత్పత్తులు లేదా సేవలలో మంచి నాణ్యతతో వినియోగదారులలో మరియు సాధారణ ప్రజలలో మంచి పేరు తెచ్చుకుంటే, సంస్థకు గుడ్‌విల్ విలువ ఎక్కువగా ఉంటుంది.

(iv) వ్యాపార సంస్థ నడుపుతున్న కాల వ్యవధి

అనేక సంవత్సరాలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న సంస్థ వినియోగదారులకు చాలా కాలం తెలిసినందున అది వినియోగదారులలో అధిక ఖ్యాతిని కలిగి ఉంటుంది. అలాంటి సంస్థ కొత్త సంస్థతో పోల్చినప్పుడు అధిక ఆదాయాలు మరియు ఎక్కువ గుడ్‌విల్ విలువను కలిగి ఉంటుంది.

(v) నిర్వహణ సామర్థ్యం

సమర్థవంతమైన నిర్వహణ సామర్థ్యం కలిగిన సంస్థ ఎక్కువ లాభాలను సంపాదిస్తుంది మరియు తక్కువ సామర్థ్యం గల నిర్వాహక సిబ్బందిని కలిగి ఉన్న సంస్థతో పోలిస్తే దాని గుడ్‌విల్ విలువ ఎక్కువగా ఉంటుంది.

(vi) పోటీ తీవ్రత

వ్యాపార సంస్థలకు అతితక్కువ పోటీ లేదా పోటీ లేకపోతే, గుడ్‌విల్ విలువ ఎక్కువగా ఉంటుంది

(vii) ఇతర అంశాలు

యజమాని యొక్క ప్రజాదరణ, ఆకట్టుకునే ప్రకటనలు మరియు ప్రచారం, వినియోగదారులతో మంచి సంబంధాలు మొదలైనవి వ్యాపారం యొక్క గుడ్‌విల్ విలువను పెంచే ఇతర అంశాలు.

విద్యార్థుల కార్యాచరణ 4.3

ఏవైనా ఐదు వ్యాపారాల చిహ్నాలను సేకరించి, వ్యాపార పేరును గుర్తించమని మీ స్నేహితుడిని అడగండి.

4.4 భాగస్వామ్య సంస్థల గుడ్‌విల్ మూల్యాంకనం ఆవశ్యకత (Need for valuation of goodwill of partnership firms)

భాగస్వామ్య సంస్థల విషయంలో, భాగస్తుల మధ్య పరస్పర హక్కులలో మార్పు వచ్చినప్పుడల్లా, గుడ్‌విల్ యొక్క మూల్యాంకనం చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. భాగస్తుని హక్కులను పరిరక్షించడానికి భాగస్వామ్య సంస్థల గుడ్‌విల్ యొక్క మూల్యాంకనం అవసరమయ్యే పరిస్థితులు:

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 121 10-03-2022 13:49:18

(i) లాభం పంచుకునే నిష్పత్తిలో మార్పు ఉన్నప్పుడు
(ii) కొత్త భాగస్తుని సంస్థలో చేర్చుకున్నప్పుడు
(iii) ఇప్పటికే ఉన్న భాగస్తుడు సంస్థ నుండి విరమణ చేసినప్పుడు లేదా భాగస్తుడు మరణించినప్పుడు
(iv) భాగస్వామ్య సంస్థ రద్దు అయినప్పుడు

4.5 గుడ్‌విల్ యొక్క వర్గీకరణ (Classification of goodwill)

గుడ్‌విల్‌ను సంపాదించిన గుడ్‌విల్ మరియు స్వీయ నిర్ణీత గుడ్‌విల్‌గా వర్గీకరించవచ్చు.

(i) సంపాదించిన లేదా కొనుగోలు చేసిన గుడ్‌విల్

నగదు లేదా వస్తువు రూపంలో చెల్లింపు చేయడం ద్వారా పొందిన గుడ్‌విల్‌ను ఆర్జిత లేదా కొనుగోలు చేసిన గుడ్‌విల్ అంటారు. ఒక సంస్థ ఇప్పటికే ఉన్న వ్యాపారాన్ని కొనుగోలు చేసినప్పుడు, అటువంటి వ్యాపారం కొనుగోలు కోసం చెల్లించిన ధర కొనుగోలు చేసిన వ్యాపారం యొక్క నికర ఆస్తులను (ఆస్తులు – అప్పులు) మించి ఉండవచ్చు. సంపాదించిన నికర ఆస్తుల విలువ కంటే ఎక్కువకు కొనుగోలు చేస్తే అది సంపాదించిన గుడ్‌విల్‌గా పరిగణించబడుతుంది. స్థిరాస్తుల కోసం భారతీయ అకౌంటింగ్ ప్రమాణం 10 (AS10) ప్రకారం, నగదు లేదా నగదుకు సమానమైనది చెల్లించినప్పుడు మాత్రమే గుడ్‌విల్‌ను ఖాతాల పుస్తకాలలో నమోదు చేయాలి. అందువలన, సంపాదించిన గుడ్‌విల్ ఖాతాల పుస్తకాలలో నమోదు చేయవచ్చు. స్థిరాస్తుల క్రింద ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు చూపిస్తారు.

(ii) స్వీయ నిర్ణీత గుడ్‌విల్

ఇది అనుకూలమైన స్థానం, విశ్వసనీయ కస్టమర్లు వంటి వ్యాపార లక్షణాల ఆధారంగా ఒక సంస్థ స్వయంగా నిర్ణయించే గుడ్‌విల్. స్వీయ నిర్ణీత గుడ్‌విల్ ఖాతాల పుస్తకాలలో నమోదు చేయరు.

4.6 గుడ్‌విల్ మూల్యాంకన పద్ధతులు (Methods of valuation of goodwill)

గుడ్‌విల్ విలువకు సాధారణంగా మదింపు చేసే పద్ధతులు క్రింది విధంగా ఉంది:

4.6.1 సగటు లాభ పద్ధతి (Average profit method)

ఈ పద్ధతి ప్రకారం, గుడ్‌విల్ గత కొన్ని సంవత్సరాల సగటు లాభాలను కొనుగోలు చేసిన కొన్ని సంవత్సరాలుగా నిర్ణయిస్తారు. ప్రస్తుత వ్యాపారం యొక్క ప్రస్తుత స్థితికి తీసుకురావడానికి కొత్త వ్యాపారం తీసుకునే సగటు కాల వ్యవధి ఆధారంగా కొనుగోలు సంవత్సరాల సంఖ్య సాధారణంగా నిర్ణయించబడుతుంది. భవిష్యత్తులో గత సగటు లాభం సంపాదించే సంవత్సరాల ఆధారంగా కూడా ఇది నిర్ణయించబడుతుంది.

సగటు లాభాలను లెక్కించేటప్పుడు, లోపాలను సరిదిద్దడంతో పాటు, ఈ క్రింది సర్దుబాట్లు చేయాలి:

సర్దుబాటు చేసిన లాభం = వాస్తవ లాభం
+ గత ఖర్చులు భవిష్యత్తులో అవసరంలేనివి
– గత ఆదాయాలు భవిష్యత్తులో సంపాదించే అవకాశంలేనివి
+ భవిష్యత్తులో రావలసిన అదనపు ఆదాయం
– భవిష్యత్తులో చెల్లించాల్సిన అదనపు ఖర్చులు

సగటు లాభం సాధారణ సగటు లాభం లేదా భారిత సగటు లాభం కావచ్చు.

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 122 10-03-2022 13:49:18

(a) సాధారణ సగటు లాభ పద్ధతి (Simple Average profit method)

ఈ పద్ధతి ప్రకారం, గుడ్‌విల్‌ను సగటు లాభాలను నిర్ధిష్ట సంవత్సరాల కొనుగోలుతో గుణించడం ద్వారా లెక్కిస్తారు. నిర్ధిష్ట సంవత్సరాల సర్దుబాటు చేసిన లాభాలను కూడి దానిని ఆ లాభాల సంవత్సరాల మొత్తం సంఖ్యతో విభజిస్తే సాధారణ సగటు లాభం వస్తుంది.

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

$$\text{సగటు లాభం} = \frac{\text{సంవత్సరాల మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

ఉదాహరణ 1

ఒక సంస్థ యొక్క గత ఐదు సంవత్సరాల లాభాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

2014: ₹ 4,000; 2015: ₹ 3,000; 2016: ₹ 5,000; 2017: ₹ 4,500 మరియు 2018: ₹ 3,500

ఐదు సంవత్సరాల సగటు లాభాలను మూడు సంవత్సరాల కొనుగోలుగా భావించి గుడ్‌విల్ విలువను లెక్కించండి.

జవాబు:

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

$$\text{సగటు లాభం} = \frac{\text{సంవత్సరాల మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$= \frac{4,000 + 3,000 + 5,000 + 4,500 + 3,500}{5}$$

$$= \frac{20,000}{5} = ₹\ 4,000$$

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

= 4,000 × 3 = ₹ 12,000

ఉదాహరణ 2

ఒక సంస్థ యొక్క లాభాలు మరియు నష్టాలు గత నాలుగు సంవత్సరాలలో ఈ క్రింది విధంగా ఉన్నాయి:

2015: ₹ 15,000; 2016: ₹ 17,000; 2017: ₹ 6,000 (నష్టం); 2018: ₹ 14,000

గత నాలుగు సంవత్సరాల సగటు లాభాలను ఐదు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ మొత్తాన్ని లెక్కించాలి.

జవాబు:

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

$$\text{సగటు లాభం} = \frac{\text{సంవత్సరాల మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$= \frac{15,000 + 17,000 - 6,000 + 14,000}{4}$$

$$= \frac{40,000}{4} = ₹\ 10,000$$

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

= 10,000 × 5 = ₹ 50,000

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 123 10-03-2022 13:49:19

ఉదాహరణ 3

విరమణ చేసిన భాగస్తునికి చెల్లింపు కోసం ఒక భాగస్వామ్య సంస్థ తన గుడ్‌విల్‌కు విలువ లెక్కించాలని నిర్ణయించింది. గత నాలుగు సంవత్సరాలుగా ఆ సంస్థ యొక్క లాభాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: 2015: ₹ 40,000; 2016: ₹ 50,000; 2017: ₹ 48,000 మరియు 2018: ₹ 46,000
వ్యాపారాన్ని భాగస్తుడు చూసుకున్నాడు. అతనికి ఎటువంటి పారితోషికం చెల్లించలేదు. భాగస్తుని పారితోషికం లెక్కిస్తే సంవత్సరానికి ₹6,000 వరకు వస్తుంది.

గత నాలుగు సంవత్సరాల సగటు లాభాలను మూడు సంవత్సరాల కొనుగోలుగా భావించి, గుడ్‌విల్ విలువను కనుగొనండి.

జవాబు

$$\text{సగటు లాభం} = \frac{\text{సంవత్సరాల మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$= \frac{40,000 + 50,000 + 48,000 + 46,000}{4}$$

$$= \frac{1,84,000}{4} = ₹\ 46,000$$

భాగస్తుని పారితోషికం సర్దుబాటు చేయడానికి ముందు సగటు లాభం	₹ 46,000
తీసివేయండి: భాగస్తుని పారితోషికం	6,000
సగటు లాభం	40,000

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య
= 40,000 × 3 = ₹ 1,20,000

ఉదాహరణ 4

అరుళ్ వ్యాపార సంస్థ (ఎంటర్ ప్రైజస్)కు, సంబంధించిన క్రింది వివరాల నుండి, మూడు సంవత్సరాల సగటు లాభాలను రెండు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(అ) డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరాలు 2016, 2017 మరియు 2018లో లాభాలు వరుసగా ₹46,000, ₹44,000 మరియు ₹50,000.

(ఆ) 2016 సంవత్సరానికి లాభంలో పునరావృతం కాని ఆదాయం ₹5,000 చేర్చబడింది.

(ఇ) 2017 సంవత్సరపు ముగింపు సరుకు మదింపు విలువ ఎక్కువ ₹10,000.

జవాబు

సర్దుబాటు చేసిన లాభం లెక్కింపు

వివరాలు	2016 ₹	2017 ₹	2018 ₹
లాభం	46,000	44,000	50,000
పునరావృతం కాని ఆదాయం	5,000	-	-
	41,000	44,000	50,000
తీసివేయండి: ముగింపు సరుకు మదింపు విలువ ఎక్కువ	-	10,000	-
	41,000	34,000	50,000
కూడండి: ప్రారంభ సరుకు మదింపు విలువ ఎక్కువ	-	-	10,000
సర్దుబాట్ల తర్వాత లాభం	41,000	34,000	60,000

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 124 10-03-2022 13:49:19

విద్యార్థుల గమనిక: 2017లో ముగింపు సరుకు యొక్క మదింపు ఎక్కువ విలువ ఫలితంగా 2018లో ప్రారంభ సరుకు యొక్క మదింపు విలువ ఎక్కువ అవుతుంది.

$$\text{సగటు లాభం} = \frac{\text{సంవత్సరాల మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$= \frac{41,000 + 34,000 + 60,000}{3}$$

$$= \frac{1,35,000}{3} = ₹\ 45,000$$

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

= 45,000 × 2 = ₹ 90,000

ఉదాహరణ 5

భాగస్వామ్య సంస్థ నిర్వహిస్తున్న వ్యాపారానికి సంబంధించి ఈ క్రింది వివరాలు అందుబాటులో ఉన్నాయి:

(అ) సంపాదించిన లాభాలు: 2016: ₹30,000; 2017: ₹29,000 మరియు 2018: ₹32,000.

(ఆ) 2016 సంవత్సరానికి లాభంలో పునరావృతం కాని ఆదాయం ₹3,000 చేర్చారు.

(ఇ) అగ్నిప్రమాదం వల్ల దెబ్బతిన్న సరుకు 2017 సంవత్సరానికి లాభంలో ₹2,000 తగ్గింది.

(ఈ) సరుకును భీమా చేయలేదు. కానీ, భవిష్యత్తులో సరుకును భీమా చేయాలని నిర్ణయించారు. భీమా ప్రీమియం సంవత్సరానికి ₹ 5,600 గా అంచనా వేయబడింది.

గత మూడు సంవత్సరాల సగటు లాభాలను రెండు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

జవాబు

సర్దుబాటు చేసిన లాభం లెక్కింపు

వివరాలు	**2016** ₹	**2017** ₹	**2018** ₹
లాభం	30,000	29,000	32,000
తీసివేయండి: పునరావృతం కాని ఆదాయం	3,000	-	-
	27,000	29,000	32,000
కూడండి: అగ్నిప్రమాదం వల్ల దెబ్బతిన్న సరుకు (అసాధారణ నష్టం)	-	2,000	-
సర్దుబాట్ల తర్వాత లాభం	27,000	31,000	32,000

$$\text{సగటు లాభం} = \frac{\text{సంవత్సరాల మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$\text{సగటు లాభం} = \frac{27,000 + 31,000 + 32,000}{3}$$

$$= \frac{90,000}{3} = ₹\ 30,000$$

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 125 10-03-2022 13:49:20

విపరాలు	₹
భవిష్యత్తులో చెల్లించవలసిన భీమా ప్రీమియాన్ని సర్దుబాటు చేయడానికి ముందు సగటు లాభం	30,000
తీసివేయండి: భవిష్యత్తులో చెల్లించాల్సిన బీమా ప్రీమియం	5,600
సగటు లాభం	24,400

గుడ్‌విల్ = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

= 24,400 × 2

= ₹ 48,800

(b) భారిత సగటు లాభ పద్ధతి (Weighted average profit method)

ఈ పద్ధతి ప్రకారం, భారిత సగటు లాభాన్ని నిర్దిష్ట సంవత్సరాల కొనుగోలుతో గుణించడం ద్వారా గుడ్‌విల్ లెక్కిస్తారు.

గుడ్‌విల్ = భారిత సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

ఈ పద్ధతిలో, ప్రతి సంవత్సరం లాభానికి బరువులు కేటాయిస్తారు. సంబంధిత సంవత్సరపు లాభంతో కేటాయించిన బరువులను గుణించడం ద్వారా భారిత లాభం నిర్ధారించబడుతుంది. భారిత లాభాల మొత్తాన్ని కేటాయించిన బరువుల మొత్తంతో విభజిస్తే భారిత సగటు లాభం వస్తుంది.

$$\text{భారిత సగటు లాభం} = \frac{\text{భారిత లాభాల మొత్తం}}{\text{మొత్తం బరువులు}}$$

లాభాలు పెరుగుతున్న లేదా తగ్గుతున్న ధోరణిని కనబడినప్పుడు ఈ పద్ధతి ఉపయోగిస్తారు. ఇటీవలి సంవత్సరాల లాభాలకు సాధారణంగా ఎక్కువ బరువు ఇస్తారు.

ఉదాహరణ 6

క్రొత్త భాగస్తుని ప్రవేశ సమయంలో భారిత సగటు పద్ధతిని ఉపయోగించి గత 4 సంవత్సరాల సగటు లాభం యొక్క 3 సంవత్సరాల కొనుగోలులో ఒక సంస్థ తన విలువ లెక్కించాలని నిర్ణయించింది. గత 4 సంవత్సరాల లాభాలు మరియు సంబంధిత బరువులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

విపరాలు	2015	2016	2017	2018
లాభం (₹)	20,000	22,000	24,000	28,000
బరువు	1	2	3	4

గుడ్‌విల్ విలువను లెక్కించండి.

జవాబు

భారిత సగటు లాభం యొక్క లెక్కింపు **(Calculation of weighted average profit)**

సంవత్సరం	లాభాలు (a) ₹	బరువులు (b)	భారిత లాభాలు (a × b) ₹
2015	20,000	1	20,000
2016	22,000	2	44,000
2017	24,000	3	72,000
2018	28,000	4	1,12,000
మొత్తం		10	2,48,000

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 126 10-03-2022 13:49:20

భారిత సగటు లాభం = $\frac{\text{భారిత లాభాల మొత్తం}}{\text{మొత్తం బరువులు}}$

$= \frac{2,48,000}{10} = ₹\ 24,800$

గుడ్‌విల్ = భారిత సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

$= 24,800 \times 3 = ₹\ 74,400$

4.6.2 అధిక లాభ పద్ధతులు (Super profit methods)

ఒక సంస్థ సాధారణ లాభాల కన్నా అధికంగా ఆర్జించిన లాభాన్ని అధిక లాభాలు అంటారు. ఈ పద్ధతులో గుడ్‌విల్ విలువను లెక్కించడానికి అధిక లాభాన్ని గణించి కొనుగోలు సంవత్సరాల సంఖ్యతో గుణించవలెను.

అధిక లాభం = వాస్తవ లాభం – సాధారణ లాభం

సర్దుబాటు చేసిన వాస్తవ లాభాల మొత్తాన్ని నిర్ధిష్ట సంవత్సరాల మొత్తం సంఖ్యలతో విభజించడం ద్వారా సగటు లాభం లెక్కిస్తారు. సాధారణ లాభం అంటే సాధారణ పరిస్థితులలో ఇలాంటి వ్యాపార సంస్థలు సంపాదించిన లాభం.

సాధారణ లాభం = వినియోగించిన మూలధనం × సాధారణ రాబడి రేటు

వినియోగించిన మూలధనం = స్థిర ఆస్తులు + ప్రస్తుత ఆస్తులు – ప్రస్తుత అప్పులు

సాధారణ రాబడి రేటు = ఇది సాధారణ పరిస్థితులలో పరిశ్రమలోని ఇదే తరహా వ్యాపార సంస్థలు లాభం సంపాదించే రేటు.

(అ) అధిక లాభం పద్ధతిలో కొనుగోలు (Purchase of super profit method)

ఈ పద్ధతి ప్రకారం, అధిక లాభాలను నిర్ధిష్ట సంవత్సరాల కొనుగోలుతో గుణించడం ద్వారా గుడ్‌విల్ లెక్కిస్తారు.

గుడ్‌విల్ = అధిక లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

ఉదాహరణ 7

క్రింది వివరాల నుండి, అధిక లాభం యొక్క 3 సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(i) వినియోగించిన మూలధనం: ₹ 2,00,000

(ii) సాధారణ రాబడి రేటు: 15%

(ii) వ్యాపారం యొక్క సగటు లాభం: ₹ 42,000

జవాబు

సాధారణ లాభం = వినియోగించిన మూలధనం × సాధారణ రాబడి రేటు

$= 2,00,000 \times 15\% = ₹\ 30,000$

అధిక లాభం = సగటు లాభం – సాధారణ లాభం

$= 42,000 - 30,000$

$= ₹\ 12,000$

గుడ్‌విల్ = అధిక లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

$= 12,000 \times 3$

= ₹ 36,000

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 127 10-03-2022 13:49:20

ఉదాహరణ 8

క్రింది వివరాల నుండి అధిక లాభం 5 సంవత్సరాల కొనుగోలులో గుడ్‌విల్ విలువను లెక్కించండి:

(a) వినియోగించిన మూలధనం: ₹ 1,20,000

(b) సాధారణ లాభం రేటు: 20%

(c) 5 సంవత్సరాలు నికర లాభం:

2014: ₹ 30,000; 2015: ₹ 32,000; 2016: ₹ 35,000; 2017: ₹ 37,000 మరియు 2018: ₹ 40,000

(d) భాగస్తులకు సంవత్సరానికి ₹ 2,800 పారితోషికం చెల్లించాలి.

జవాబు

$$\text{సగటు లాభం} = \frac{\text{మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$\text{సగటు లాభం} = \frac{30,000 + 32,000 + 35,000 + 37,000 + 40,000}{5}$$

$$\text{సగటు లాభం} = \frac{1,74,000}{5} = ₹\ 34,800$$

వివరాలు	₹
భాగస్తుల పారితోషికం ఇచ్చే ముందు సగటు లాభం	34,800
తీసివేయండి: భాగస్తుల పారితోషికం	2,800
సగటు లాభం	32,000

సాధారణ లాభం = వినియోగించిన మూలధనం × సాధారణ రాబడి రేటు

= 1,20,000 × 20%

= ₹ 24,000

అధిక లాభం = సగటు లాభం – సాధారణ లాభం

= 32,000 – 24,000

= ₹ 8,000

గుడ్‌విల్ = అధిక లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

= 8,000 × 5

= ₹ 40,000

(ఆ) వార్షిక పద్ధతి (Annuity method)

ఈ పద్ధతి ప్రకారం, ప్రస్తుత లాభం యొక్క వార్షిక విలువతో అధిక లాభాన్ని గుణించడం ద్వారా గుడ్‌విల్ యొక్క విలువ లెక్కిస్తారు.

గుడ్‌విల్ = అధిక లాభం × ప్రస్తుత వార్షిక కారకం విలువ

ప్రస్తుత విలువ వార్షిక కారకం అనేది ఒక నిర్ధిష్ట సమయంలో రూపాయి ఒకటి యొక్క ప్రస్తుత విలువ. దీనిని వార్షికపట్టిక నుండి లేదా సూత్రమును ఉపయోగించి కనుగొనవచ్చు.

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 128 10-03-2022 13:49:20

మీకు తెలుసా?

వార్షికం (Annuity) అనేది క్రమమైన వ్యవధిలో ఏకరీతి నగదు ప్రవాహాల శ్రేణిని సూచిస్తుంది. పట్టిక విలువ ప్రతి సంవత్సరం చివరిలో ప్రస్తుత రూపాయి యొక్క విలువను నిర్దిష్ట సంవత్సరాలకు ఇస్తుంది.

వార్షికం (Annuity) కారకాన్ని లెక్కించడానికి క్రింది సూత్రం ఉపయోగిస్తారు:

$$\text{వార్షికం (Annuity) కారకం} = \frac{(1+i)^n - 1}{i(1+i)^n}$$

ఇక్కడ, i = వడ్డీ రేటు

n = అంచనా వేసిన సంవత్సరాల సంఖ్య

ఉదాహరణ 9

క్రింది వివరాల నుండి, వార్షికం పద్ధతిలో గుడ్‌విల్ విలువను లెక్కించండి:

(అ) వినియోగించిన మూలధనం: ₹ 50,000

(ఆ) సాధారణ రాబడి రేటు: 10%

(ఇ) 2016, 2017 మరియు 2018 సంవత్సరాల లాభాలు వరుసగా ₹ 13,000, ₹ 15,000 మరియు ₹ 17,000.

(ఈ) 3 సంవత్సరాలకు ₹ 1 యొక్క వార్షికం యొక్క ప్రస్తుత విలువ 10% వద్ద ₹ 2.4868.

జవాబు

$$\text{సగటు లాభం} = \frac{\text{మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$= \frac{13,000 + 15,000 + 17,000}{3}$$

$$= \frac{45,000}{3}$$

$$= ₹\ 15,000$$

సాధారణ లాభం = వినియోగించిన మూలధనం × సాధారణ రాబడి రేటు

$= 50,000 \times 10\%$

$= ₹\ 5,000$

అధిక లాభం = సగటు లాభం − సాధారణ లాభం

$= 15,000 - 5,000$

$= ₹\ 10,000$

గుడ్‌విల్ = అధిక లాభం × ప్రస్తుత వార్షిక కారకం విలువ

$= 10,000 \times 2.4868 = ₹\ 24,868$

(ఇ) మూలధనీకరణ అధిక లాభ పద్ధతి (Capitalisation of super profit method)

ఈ పద్ధతి ప్రకారం, అధిక లాభాలను సాధారణ రాబడికి మూలధనీకరణ చేయడం ద్వారా గుడ్‌విల్ యొక్క విలువను లెక్కిస్తారు, అనగా గుడ్‌విల్ అనేది అధిక లాభం యొక్క మూలధనీకరణ విలువ.

$$\text{గుడ్‌విల్} = \frac{\text{అధిక లాభం}}{\text{సాధారణ రాబడి రేటు}} \times 100$$

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 129 10-03-2022 13:49:20

ఉదాహరణ 10

క్రింది వివరాల నుండి, అధిక లాభాలను మూలధనీకరణ చేయడం ద్వారా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(అ) వినియోగించిన మూలధనం: ₹ 4,00,000

(ఆ) సాధారణ రాబడి రేటు 10%

(ఇ) 2016 లాభం:: ₹ 62,000; 2017: ₹ 61,000 మరియు 2018: ₹ 63,000

జవాబు

$$\text{సగటు లాభం} = \frac{\text{మొత్తం లాభం}}{\text{సంవత్సరాల సంఖ్య}}$$

$$= \frac{62,000 + 61,000 + 63,000}{3}$$

$$= \frac{1,86,000}{3}$$

$$= ₹\ 62,000$$

$$\text{సాధారణ లాభం} = \text{మూలధనం ఉద్యోగం} \times \text{సాధారణ రాబడి రేటు}$$

$$= 4,00,000 \times 10\%$$

$$= ₹\ 40,000$$

$$\text{అధిక లాభం} = \text{సగటు లాభం} - \text{సాధారణ లాభం}$$

$$= 62,000 - 40,000$$

$$= ₹\ 22,000$$

$$\text{గుడ్‌విల్} = \frac{\text{అధిక లాభం}}{\text{సాధారణ రాబడి రేటు}} \times 100$$

$$= \frac{22,000}{10} \text{x } 100$$

$$= ₹\ 2,20,000$$

4.6.3 మూలధనీకరణ పద్ధతి (Capitalisation method)

ఈ పద్ధతిలో, సగటు లాభాన్ని లేదా అధిక లాభాన్ని సాధారణ రాబడి రేటుతో మూలధనీకరించి వచ్చిన మొత్తం నుండి నికర ఆస్తుల విలువ లేదా వినియోగించిన మూలధనాన్ని తీసివేస్తే గుడ్‌విల్ వస్తుంది.

గుడ్‌విల్ = వ్యాపారం యొక్క మొత్తం మూలధనీకరణ విలువ – వాస్తవ వినియోగించిన మూలధనం

వ్యాపారం యొక్క మొత్తం మూలధనీకరణ విలువ సాధారణ రాబడి రేటు ఆధారంగా సగటు లాభాలను మూలధనీకరణ చేయడం ద్వారా లెక్కిస్తారు.

$$\text{వ్యాపారం యొక్క మూలధనీకరణ విలువ} = \frac{\text{సగటు లాభం}}{\text{సాధారణ రాబడి రేటు}} \times 100$$

వాస్తవ వినియోగించిన మూలధనం = స్థిర ఆస్తులు (గుడ్‌విల్ మినహా) + ప్రస్తుత ఆస్తులు – ప్రస్తుత అప్పులు

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 130 10-03-2022 13:49:20

ఉదాహరణ 11

క్రింది వివరాల నుండి, మూలధనీకరణ పద్ధతి ద్వారా గుడ్‌విల్ విలువను లెక్కించండి:

(అ) సగటు లాభం = ₹ 60,000

(ఆ) సాధారణ రాబడి రేటు = 10%

(ఇ) వినియోగించిన మూలధనం: = ₹ 4,50,000

జవాబు

$$\text{సగటు లాభం యొక్క మొత్తం మూలధనీకరణ విలువ} = \frac{\text{సగటు లాభం}}{\text{సాధారణ రాబడి రేటు}} \times 100$$

$$= \frac{60,000}{10} \times 100$$

$$= ₹\ 6,00,000$$

గుడ్‌విల్ = సగటు లాభం యొక్క మొత్తం మూలధనీకరణ విలువ – వాస్తవ వినియోగించిన మూలధనం

= 6,00,000 – 4,50,000

= ₹ 1,50,000



సగటు లాభ పద్ధతి యొక్క మూలధనీకరణ పద్ధతి మరియు అధిక లాభ మూలధనీకరణ పద్ధతిలో లెక్కించిన గుడ్‌విల్ విలువ సమానంగా ఉంటుంది.

గుర్తుంచుకోవలసిన అంశాలు

- సంపాదించిన గుడ్‌విల్ మాత్రమే ఖాతాల పుస్తకాలలో చూపుతారు. స్వీయ నిర్ణీత గుడ్‌విల్‌ను ఖాతాల పుస్తకాలలో చూపించకూడదు.
- గుడ్‌విల్ మదింపు ప్రయోజనం కోసం సగటు లాభాలను లెక్కించే ముందు నిర్వహణేతర ఖర్చులు మరియు ఆదాయాల సర్దుబాట్లు, ఖర్చులు మరియు ఆదాయాలు మరియు సరుకు యొక్క ఎక్కువ లేదా తక్కువ విలువ వంటి అన్ని సర్దుబాట్లు చేయాలి.
- ఊహించిన అదనపు ఖర్చులు లేదా ఖర్చులలో ఊహించిన పొదుపుల కోసం ఏదైనా సర్దుబాటు సగటు లాభాన్ని లెక్కించిన తర్వాత గుడ్‌విల్ విలువను కనుగొనే ముందు చేయాలి.
- సాధారణ రాబడి రేటు అనేది సాధారణ పరిస్థితులలో పరిశ్రమలో ఇలాంటి వ్యాపార సంస్థలు ఆర్జించే లాభం రేటును సూచిస్తుంది.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

XQ82W

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. క్రింది వాటిలో ఏది సరియైనది?

(అ) గుడ్‌విల్ కంటికి కనబడని ఆస్తి (ఆ) గుడ్‌విల్ ప్రస్తుత ఆస్తి

(ఇ) గుడ్‌విల్ ఒక కల్పిత ఆస్తి (ఈ) గుడ్‌విల్‌ను పొందలేము

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 131 10-03-2022 13:49:20

2. అధిక లాభం మధ్య వ్యత్యాసం.

(అ) వినియోగించిన మూలధనం మరియు సగటు లాభం

(ఆ) ఆస్తులు మరియు అప్పులు

(ఇ) సగటు లాభం మరియు సాధారణ లాభం

(ఈ) ప్రస్తుత సంవత్సరం లాభం మరియు సగటు లాభం

3. సారూప్య సంస్థల రాబడి సగటు రేటుగా పరిగణించబడుతుంది.

(అ) సగటు లాభం (ఆ) సాధారణ రాబడి రేటు

(ఇ) ఊహించిన రాబడి రేటు (ఈ) వీటిలో ఏదీ లేదు

4. క్రింది వాటిలో ఏది సరియైనది?

(అ) అధిక లాభం = మొత్తం లాభం / సంవత్సరాల సంఖ్య

(ఆ) అధిక లాభం = భారిత లాభం / సంవత్సరాల సంఖ్య

(ఇ) అధిక లాభం = సగటు లాభం – సాధారణ లాభం

(ఈ) అధిక లాభం = సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాలు

5. క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి.

(అ) సగటు లాభ పద్ధతిలో గుడ్‌విల్ – సగటు లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

(ఆ) అధిక లాభం పద్ధతిలో గుడ్‌విల్ – అధిక లాభం × కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య

(ఇ) వార్షిక పద్ధతి క్రింద గుడ్‌విల్ – సగటు లాభం × ప్రస్తుత వార్షిక కారకం విలువ

(ఈ) భారిత సగటు కింద గుడ్‌విల్ – భారిత సగటు లాభం × లాభాల పద్ధతి యొక్క సంవత్సరాల సంఖ్య

6. సగటు లాభం ₹ 25,000 మరియు సాధారణ లాభం ₹ 15,000 ఉన్నప్పుడు, అధిక లాభం

(అ) ₹ 25,000 (ఆ) ₹ 5,000

(ఇ) ₹ 10,000 (ఈ) ₹ 15,000

7. 2017 పుస్తక లాభం ₹ 35,000; లాభంలో చేర్చని పునరావృతమయ్యే ఆదాయం ₹ 1,000 మరియు 2017 సంవత్సరంలో వసూలు చేసిన అసాధారణ నష్టం ₹ 2,000, అప్పుడు సర్దుబాటు చేసిన లాభం

(అ) ₹ 36,000 (ఆ) ₹ 35,000

(ఇ) ₹ 38,000 (ఈ) ₹ 34,000

8. వ్యాపారం యొక్క మొత్తం మూలధన విలువ ₹ 1,00,000; ఆస్తులు ₹ 1,50,000 మరియు అప్పులు ₹ 80,000. మూలధనీకరణ పద్ధతి ప్రకారం గుడ్‌విల్ విలువ

(అ) ₹ 40,000 (ఆ) ₹ 70,000

(ఇ) ₹ 1,00,000 (ఈ) ₹ 30,000

జవాబులు:

1 (అ)	**2 (ఇ)**	**3 (ఆ)**	**4 (ఇ)**	**5 (ఇ)**	**6 (ఇ)**	**7(అ)**	**8 (ఈ)**

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 132 10-03-2022 13:49:20

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు.

1. గుడ్‌విల్ అనగా నేమి?
2. సంపాదించిన గుడ్‌విల్ అనగా నేమి?
3. అధిక లాభం అంటే ఏమిటి?
4. సాధారణ రాబడి రేటు అనగా నేమి?
5. భాగస్వామ్య సంస్థ యొక్క గుడ్‌విల్‌ను మదింపు చేసే రెండు సందర్భాలను పేర్కొనండి.

III చిన్న సమాధానం ప్రశ్నలు.

1. గుడ్‌విల్‌ను ప్రభావితం చేసే ఆరు కారకాలను పేర్కొనండి.
2. అధిక లాభాల పద్ధతిలో గుడ్‌విల్ ఎలా లెక్కిస్తారు?
3. మూలధనీకరణ పద్ధతి ప్రకారం గుడ్‌విల్ విలువ ఎలా లెక్కిస్తారు?
4. క్రింది సమాచారం నుండి సగటు లాభాలను లెక్కించండి.

   2016: ₹ 8,000; 2017: ₹ 10,000; 2018: ₹ 9,000

   (సమాధానం: సగటు లాభం: ₹ 9,000)

5. సగటు లాభం ₹ 15,000 ఉన్నప్పుడు సగటు లాభం 2 సంవత్సరాల కొనుగోలుతో గుడ్‌విల్ విలువను లెక్కించండి.

   (సమాధానం: గుడ్‌విల్: ₹ 30,000)

IV అభ్యాసాలు

సాధారణ సగటు లాభ పద్ధతి

1. ఒక సంస్థ లాభాలు గత ఐదు సంవత్సరాలలో ఈ క్రింది విధంగా ఉన్నాయి:

2014: ₹ 10,000; 2015: ₹ 11,000; 2016: ₹ 12,000; 2017: ₹ 13,000 మరియు 2018: ₹ 14,000

ఐదు సంవత్సరాల సగటు లాభం రెండు సంవత్సరాల కొనుగోలుగా భావించి గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(సమాధానం: సగటు లాభం: ₹ 12,000; గుడ్‌విల్: ₹ 24,000)

2. క్రింది వివరాల నుండి, గత నాలుగు సంవత్సరాల సగటు లాభాలను మూడు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

సంవత్సరం	ఫలితం	మొత్తం
2015	లాభం	5,000
2016	లాభం	8,000
2017	నష్టం	3,000
2018	లాభం	6,000

(సమాధానం: సగటు లాభం: ₹ 4,000 ; గుడ్‌విల్: ₹ 12,000)

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 133 10-03-2022 13:49:20

3. భాగస్వామ్య సంస్థకు సంబంధించిన కింది వివరాల నుండి, గత నాలుగు సంవత్సరాల సగటు లాభాలను మూడు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(అ) 2015, 2016, 2017 మరియు 2018 సంవత్సరాలకు లాభాలు వరుసగా ₹ 10,000, ₹ 12,500, ₹ 12,000 మరియు ₹ 11,500.

(ఆ) వ్యాపారాన్ని భాగస్వామి నిర్వహిస్తున్నాడు మరియు అతని పారితోషికం సంవత్సరానికి ₹ 1,500 పై లాభాలను లెక్కించేటప్పుడు ఈ మొత్తం తీసుకోలేదు.

(సమాధానం: సగటు లాభం: ₹ 10,000; గుడ్‌విల్: ₹ 30,000)

4. శ్రీదేవి సంస్థలకు సంబంధించిన క్రింది వివరాల నుండి, మూడు సంవత్సరాల సగటు లాభాలను నాలుగు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(అ) డిసెంబర్ 31తో అంతమయ్యే సంవత్సరాలు 2016, 2017 మరియు 2018లో లాభాలు వరుసగా ₹ 1,75,000, ₹ 1,50,000 మరియు ₹ 2,00,000.

(ఆ) 2016 సంవత్సరపు లాభాలలో పునరావృతం కాని ఆదాయం ₹ 45,000 చేర్చారు.

(ఇ) 2017 సంవత్సరపు ముగింపు నిల్వ ₹ 30,000 ఎక్కువగా విలువ కట్టడమైనది.

(సమాధానం: సగటు లాభం: ₹ 1,60,000; గుడ్‌విల్: ₹ 6,40,000)

5. భాగస్వామ్య సంస్థ నిర్వహిస్తున్న వ్యాపారానికి సంబంధించి ఈ క్రింది వివరాలు అందుబాటులో ఉన్నాయి:

(i) సంపాదించిన లాభాలు: 2016: ₹ 25,000; 2017: ₹ 23,000 మరియు 2018: ₹ 26,000.

(ii) 2016 సంవత్సరపు లాభంలో పునరావృతం కాని ఆదాయం ₹ 2,500 చేర్చారు.

(iii) సరకు నిల్వ అగ్నిప్రమాదం కారణంగా 2017 సంవత్సరపు లాభం నుండి ₹ 3,500 తగ్గించబడింది.

(iv) సరకు నిల్వకు భీమా చేయలేదు. కానీ, భవిష్యత్తులో సరకుకు భీమా చేయాలని నిర్ణయించారు. భీమా ప్రీమియం సంవత్సరానికి ₹ 250గా అంచనా వేశారు.

గత మూడు సంవత్సరాల సగటు లాభాలను రెండు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా మీరు సంస్థ యొక్క గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(సమాధానం: సగటు లాభం: ₹ 24,750; గుడ్‌విల్: ₹ 49,500)

భారిత సగటు లాభ పద్ధతి

6. గత నాలుగు సంవత్సరాల భారిత సగటు లాభం నుంచి మూడు సంవత్సరాల కొనుగోలులో గుడ్‌విల్ విలువను లెక్కించండి.

సంత్సరాలు	లాభం ₹	భారిత
2015	10,000	1
2016	12,000	2
2017	16,000	3
2018	18,000	4

(సమాధానం: భారిత సగటు లాభం: ₹ 15,400; గుడ్‌విల్: ₹ 46,200)

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 134 10-03-2022 13:49:21

అధిక లాభ పద్ధతి కొనుగోలు

7. క్రింది వివరాల నుండి, అధిక లాభం పద్ధతిలో రెండు సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(అ) సంస్థ యొక్క మొత్తం ఆస్తులు ₹ 5,00,000

(ఆ) సంస్థ అప్పులు ₹ 2,00,000

(ఇ) ఈ విధమైన వ్యాపారంలో సాధారణ రాబడి రేటు 12.5%.

(ఈ) సంస్థ సగటు లాభం ₹ 60,000.

(సమాధానం: అధిక లాభం: ₹ 22,500; గుడ్‌విల్: ₹ 45,000).

8. ఒక భాగస్వామ్య సంస్థ నికర లాభాలు గడిచిన మూడు సంవత్సరాలలో ఈ క్రింది విధంగా ఉంది:

2016 : ₹ 20,000; 2017 : ₹ 17,000 మరియు 2018 : ₹ 23,000

పైన పేర్కొన్న కాలానికి సంస్థ యొక్క మూలధన పెట్టుబడి ₹ 80,000. ఒడిదుడుకులను దృష్టిలో ఉంచుకొని, వ్యాపారంలో వినియోగించిన మూలధన పెట్టుబడిపై 15% సాధారణ రాబడి సముచితమైనదని ఉహించి, అధిక లాభంతో 2 సంవత్సరాల కొనుగోలు ఆధారంగా గుడ్‌విల్ విలువను లెక్కించండి.

(సమాధానం: అధిక లాభం: ₹ 8,000; గుడ్‌విల్: ₹ 16,000)

వార్షిక పద్ధతి

9. క్రింది వివరాల నుండి, వార్షిక పద్ధతిలో గుడ్‌విల్ విలువను లెక్కించండి:

(i) సగటు లాభం	₹ 14,000
(ii) సాధారణ లాభం	₹ 4,000
(iii) సాధారణ రాబడి రేటు	15%
(iv) గుడ్‌విల్ కొనుగోలు చేసిన సంవత్సరాలు	5

వార్షిక పట్టిక ప్రకారం సంవత్సరానికి 15%చొప్పున 5 సంవత్సరాలకు ₹ 1 యొక్క ప్రస్తుత విలువ 3.352

(సమాధానం: సూపర్ లాభం: ₹ 10,000; గుడ్‌విల్: ₹ 33,520)

మూలధనీకరణ అధిక లాభ పద్ధతి

10. మూలధనీకరణ అధిక లాభా పద్ధతిలో గుడ్‌విల్ విలువను లెక్కించండి:

(అ) సాధారణ రాబడి రేటు 10%

(ఆ) గత నాలుగు సంవత్సరాలుగా లాభాలు ₹ 30,000, ₹ 40,000, ₹ 50,000 మరియు ₹ 45,000.

(ఇ) పైన పేర్కొన్న ₹ 30,000 లాభంలో ₹ 3,000 పునరావృతం కాని ఆదాయం చేర్చబడింది.

(ఈ) సగటు వినియోగించిన మూలధనం ₹ 3,00,000.

(సమాధానం: సగటు లాభం: ₹ 40,500; అధిక లాభం: ₹ 10,500; గుడ్‌విల్: ₹ 1,05,000)

మూలధనీకరణ పద్ధతి

11. క్రింది వివరాల నుండి, మూలధనీకరణ పద్ధతి ద్వారా గుడ్‌విల్ విలువను లెక్కించండి:

(i) సగటు లాభం

(ii) సాధారణ రాబడి రేటు 10%

(iii) మూలధనం పెట్టుబడి ₹ 1,50,000

(సమాధానం: మొత్తం మూలధనీకరణ విలువ: ₹ 2,00,000; గుడ్‌విల్: ₹ 50,000)

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 135 10-03-2022 13:49:21

సందర్భ పరిశీలన

ప్రియ, ప్రవీణ్ మరియు పూజ గృహోపకరణాల కొనుగోలు మరియు అమ్మకం కోసం భాగస్వామ్య వ్యాపారాన్ని ప్రారంభించారు. వారి మధ్య భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. వారి దుకాణం చాలా మంది సంభావ్య వినియోగదారులతో ఒక ముఖ్యమైన ప్రదేశంలో ఉంది. దుకాణం యొక్క సిబ్బంది బాగా శిక్షణ పొందారు మరియు ప్రేరేపించబడ్డారు. భాగస్తులకు మంచి నిర్వాహక నైపుణ్యాలు ఉన్నాయి. ఫలితంగా, వినియోగదారుల అవసరాలు సమర్థవంతంగా తీర్చబడతాయి. అమ్మకాల తర్వాత సేవతో వినియోగదారులు సంతోషంగా ఉన్నారు. చాలా తక్కువ వ్యవధిలో సంస్థ ప్రజాదరణ మరియు బలమైన వినియోగదారుల ఆదరణ సంపాదించింది.

రెండు సంవత్సరాల తరువాత, వ్యాపారం దాని నికర ఆస్తుల విలువ కంటే ఎక్కువ విలువైనదని భాగస్తులు నిర్ణయించారు. అందువలన, వారు గుడ్‌విల్ విలువను నిర్ణయించి మరియు దానిని సంస్థ పుస్తకాలలో నమోదు చేయాలనుకుంటున్నారు.

క్రింది వాటిని చర్చించండి:

(1) ఈ వ్యాపారంలో గుడ్‌విల్ విలువను ప్రభావితం చేసే అంశాలను గుర్తించండి.

(2) గుడ్‌విల్ యొక్క మూల్యాంకనం పద్ధతుల పేర్లను తెలుపండి.

(3) పుస్తకాలలో గుడ్‌విల్ నమోదు చేయాలనే భాగస్వాముల నిర్ణయంతో మీరు ఏకీభవిస్తున్నారా? మీరు ఏకీభవించకపోతే, అకౌంటింగ్ ప్రమాణాల నిబంధనల ప్రకారం దీనికి కారణాలను వివరించండి.

మరింత అన్వేషించడానికి

భాగస్వామ్య సంస్థ విస్తరించాలని కోరుకుంటుంది, కానీ వ్యాపారాన్ని సమర్థవంతంగా నడపడానికి నిర్వాహక నైపుణ్యాలు ఉన్న ఇద్దరు కంటే ఎక్కువ మంది అవసరం. అంతేకాకుండా, వ్యాపారం విస్తరించడానికి మరింత ఆర్థిక నిధులు అవసరం. అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి?

పరిశీలన గ్రంథాలు:

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. R L Gupta and V K Gupta, Financial Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. S P Jain and K L Narang, Advanced Accountancy Vol – I, 2016, Kalyani Publishers, New Delhi.
4. Dalston L Cecil and Jenitra L Merwin, Financial Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.
5. Fundamentals of Accounting, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

12th_Accountancy_Telugu_Medium_Unit_4.indd 136 10-03-2022 13:49:21

యూనిట్

5

భాగస్తుని ప్రవేశం

ADMISSION OF A PARTNER

విషయ సూచిక

5.1 పరిచయం

5.2 భాగస్తుని ప్రవేశ సమయంలో అవసరమయ్యే సర్దుబాట్లు

5.3 పంపిణీ చేయని రిజర్వులు, లాభనష్టాల పంపిణీ

5.4 ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం

5.5 క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి

5.6 గుడ్‌విల్ కోసం సర్దుబాటు

5.7 క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఆధారంగా మూలధనాల సర్దుబాటు

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- భాగస్తుని ప్రవేశ సమయంలో చేపట్టవలసిన అకౌంటింగ్ విధానమును అర్థం చేసుకోవడం.
- భాగస్తుని ప్రవేశం తరువాత సంస్థ యొక్క పునర్మూల్యాంకన ఖాతా, మూలధన ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి తయారు చేయడం.

గుర్తుచేసుకోవలసిన అంశాలు

RECALL

భాగస్తుని ప్రవేశం గురించి తెలుసుకొనే ముందు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి:

- భాగస్వామ్య సంస్థ యొక్క అర్థం మరియు దాని లక్షణాలు.
- భాగస్వామ్య ఒప్పందం/ ఒడంబడిక.
- భాగస్తుల మూలధన ఖాతాలు
- గుడ్‌విల్ మూల్యాంకనం

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- భాగస్తుని ప్రవేశం
- త్యాగ నిష్పత్తి
- పునర్మూల్యాంకన ఖాతా

IZ8VL

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 137 10-03-2022 14:06:38

5.1 పరిచయం (Introduction)

విద్యార్థుల కార్యాచరణ 5.1

మీరు ఒక సంస్థలో భాగస్తుడు అని అనుకోండి. మీరు మీ సంస్థలో క్రొత్త భాగస్తుని ప్రవేశపెట్టబోతున్నారు. అప్పుడు, మీ భాగస్వామ్య ఒప్పందంలో మీరు చేర్చాలనుకునే ఏదైనా ఐదు ఒప్పందాలను ఆలోచించండి.

ఇప్పటికే ఉన్న భాగస్వామ్య సంస్థలో ఒక వ్యక్తి క్రొత్త భాగస్తుడుగా చేరవచ్చు. దీనిని భాగస్తుని ప్రవేశం అంటారు. వ్యాపార విస్తరణకు అవసరమైన అదనపు మూలధనాన్ని పొందడానికి లేదా క్రొత్త భాగస్తుని యొక్క నిర్వహణ నైపుణ్యాలను లేదా రెండింటిని సద్వినియోగం చేసుకోవడానికి క్రొత్త భాగస్తున్ని చేర్చవచ్చు. సాధారణంగా, క్రొత్త భాగస్తుడు సంస్థకు మూలధనాన్ని తీసుకురావాలి. తద్వారా, అతను/ ఆమె సంస్థ యొక్క భవిష్యత్ లాభనష్టాలను పంచుకునే హక్కు మరియు సంస్థ ఆస్తులపై హక్కు సంక్రమిస్తుంది .

క్రొత్త భాగస్తుని ప్రవేశం వల్ల పాత భాగస్తుల మధ్య గల ఒప్పందం రద్దై, దాని స్థానంలో మరొక క్రొత్త ఒప్పందం అమలులోకి వస్తుంది.

భారత భాగస్వామ్య చట్టం, 1932లోని సెక్షన్ 31 (1) ప్రకారం, భాగస్తుల మధ్య ఒప్పందానికి లోబడి, ప్రస్తుతమున్న అందరి భాగస్తుల అనుమతి లేకుండా ఏ వ్యక్తిని సంస్థలో భాగస్తునిగా పరిచయం చేయడానికి వీలుకాదు.

5.2 భాగస్తుని ప్రవేశ సమయంలో అవసరమయ్యే సర్దుబాట్లు (Adjustments required at the time of admission of a partner)

భాగస్తుని ప్రవేశంలో, క్రొత్త భాగస్తుడు మూలధనాన్ని నగదు లేదా ఆస్తిని లేదా రెండింటినీ తీసుకురావచ్చు. తీసుకువచ్చిన మూలధనాన్ని సంస్థ యొక్క పుస్తకంలో నమోదు చేయడానికి చిట్టా పద్దులు క్రింది విధంగా ఉంటుంది.

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	నగదు లేదా బ్యాంకు ఖాతా Dr.		xxx	
	ఆస్తులు ఖాతా Dr.		xxx	
	To భాగస్తుల మూలధన ఖాతా			xxx

భాగస్వామి ప్రవేశంపై, సాధారణంగా భాగస్తుల పరస్పర హక్కులలో మార్పు ఉంటుంది. సంస్థలో అతని / ఆమె ప్రవేశించిన రోజు నుండి సంస్థ యొక్క అన్ని కార్యకలాపాలకు క్రొత్త భాగస్తుడు బాధ్యత వహిస్తాడు. అందువలన, ప్రవేశానికి ముందు సేకరించిన లాభాలు, నష్టాలు మరియు రిజర్వులు ఇప్పటికే ఉన్న భాగస్తులకు పంపిణీ చేయాలి. అదేవిధంగా, ఆస్తులు మరియు అప్పులు తిరిగి అంచనా వేయాలి మరియు పునర్మూల్యాంకనంపై లాభనష్టాన్ని ప్రస్తుత భాగస్తులకు పంపిణీ చేయాలి. క్రొత్త భాగస్తుడు ప్రవేశ సమయంలో క్రింది సర్దుబాట్లు చేయాలి:

1. పంపిణీ చేయని రిజర్వులు, లాభనష్టాల పంపిణీ
2. ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం
3. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని నిర్ణయించడం
4. గుడ్‌విల్‌కి సర్దుబాటు
5. క్రొత్త లాభనష్టాల నిష్పత్తి ఆధారంగా మూలధన సర్దుబాటు (వారు అంగీకరిస్తే)

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 138 10-03-2022 14:06:38

5.3 పంపిణీ చేయని రిజర్వులు, లాభనష్టాల పంపిణీ
(Distribution of accumulated profits, reserves and losses)

భాగస్తులకు పంపిణీ చేయని మునుపటి సంవత్సరాల లాభనష్టాలను పంపిణీ చేయని లాభనష్టాలు అంటారు. ఏదైనా రిజర్వు మరియు సేకరించిన లాభాలు మరియు నష్టాలు పాత భాగస్తులకు చెందినవి, అందువలన వీటిని పాత భాగస్తులకు పాత లాభనష్టాల నిష్పత్తిలో పంపిణీ చేయాలి. రిజర్వులలో సాధారణ రిజర్వు, రిజర్వు నిధి, కార్మికుల పరిహార నిధి మరియు పెట్టుబడి అస్థిర నిధి ఉన్నాయి. కార్మికుల పరిహార నిధిని ఉన్నచో ఊహించిన అవసరాల కోసం చెల్లించిన తర్వాత మిగిలిన లాభం మొత్తం బదిలీ చేయాలి:

నమోదు చేయవలసిన చిట్టా పద్దులు క్రింది విధంగా ఉన్నాయి:

(అ) పంపిణీ చేయని రిజర్వులు, లాభాలను పంపిణీ చేసినపుడు (పాత నిష్పత్తి ప్రకారం)

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	లాభనష్టాల వినియోగిత ఖాతా Dr.		xxx	
	సాధారణ రిజర్వు ఖాతా Dr.		xxx	
	రిజర్వు నిధి ఖాతా Dr.		xxx	
	కార్మికుల పరిహార నిధి ఖాతా Dr.		xxx	
	పెట్టుబడుల అస్థిర నిధి ఖాతా Dr.		xxx	
	To పాత భాగస్తుల మూలధనం/కరెంట్ ఖాతా (పాత నిష్పత్తి ప్రకారం)			xxx

(బి) పంపిణీ చేయని నష్టాన్ని పంపిణీ చేసినపుడు (పాత నిష్పత్తి ప్రకారం)

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	పాత భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా Dr.		xxx	
	To లాభనష్టాల ఖాతా (పాత నిష్పత్తి ప్రకారం)			xxx



పెట్టుబడి అస్థిర నిధి

పెట్టుబడుల మార్కెట్ విలువ తగ్గింపును సర్దుబాటు చేయడానికి పెట్టుబడి అస్థిర నిధి లాభం నుండి సృష్టించబడుతుంది. పెట్టుబడుల మార్కెట్ విలువ పుస్తక విలువ కంటే ఎక్కువ లేదా సమానంగా ఉంటే, మొత్తం పెట్టుబడి అస్థిర నిధి పాత లాభాల పంపిణీ నిష్పత్తి ప్రకారం పాత భాగస్తుల మూలధన ఖాతాకు బదిలీ చేస్తారు. పెట్టుబడుల మార్కెట్ విలువ పుస్తక విలువ కంటే తక్కువగా ఉంటే, అప్పుడు వ్యత్యాసం పెట్టుబడి అస్థిర నిధి నుండి తీసివేసి పెట్టుబడి అస్థిర నిధి యొక్క మిగిలిన నిల్వలను పాత లాభాల పంపిణీ నిష్పత్తి ప్రకారం పాత భాగస్తుల మూలధన ఖాతాకు బదిలీ చేయాలి.

ఉదాహరణ :1

మాలా మరియు విమల 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకునే భాగస్తులు. 31.3.2017 న వర్షినిని భాగస్తునిగా చేర్చుకొన్నారు. ఆమె ప్రవేశ తేదీన, సంస్థ యొక్క పుస్తకంలో ₹ 50,000 రిజర్వు నిధి చూపించింది. రిజర్వు నిధి పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 139 10-03-2022 14:06:38

జవాబు :

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2017	రిజర్వు నిధి ఖాతా Dr.		50,000	
మార్చి31	To మాలా మూలధన ఖాతా (50,000 x 3/5)			30,000
	To విమల మూలధన ఖాతా (50,000 x 2/5)			20,000
	(రిజర్వు నిధి పాత భాగస్తుల మూలధన ఖాతాకు పాత లాభపంపిణీ నిష్పత్తిలో పంపిణీ చేసినందుకు)			

ఉదాహరణ :2

కవిత మరియు రాధా 4:3 నిష్పత్తిలో లాభనష్టాలను పంచుకునే సంస్థ యొక్క భాగస్తులు. 1.1.2019 న వారు దీపను తమ భాగస్తురాలుగా చేర్చుకున్నారు. ఆ తేదీన, వారి ఆస్తి అప్పుల పట్టిలో లాభనష్టాల ఖాతా యొక్క డెబిట్ నిల్వలను ఆస్థుల వైపు ₹ 70,000 నష్టాన్ని కూడబెట్టినట్లు చూపించింది. భాగస్తుని ప్రవేశ సమయంలో పంపిణీ చేయని నష్టాన్ని పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

జవాబు :

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	కవిత మూలధన ఖాతా Dr.		40,000	
జనవరి 1	రాధా మూలధన ఖాతా Dr.		30,000	
	To లాభనష్టాల ఖాతా			70,000
	(పాత లాభ నిష్పత్తిలో పాత భాగస్తుల మూలధన ఖాతాకు పంపిణీ చేయని నష్టం పంపిణీ చేసినందుకు)			

ఉదాహరణ :3

ఒక సంస్థలో రత్నకుమార్ మరియు ఆరోగ్యదాస్ 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకునే భాగస్తులు. 2017 మార్చి 31 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	30,000
రత్నకుమార్	30,000		ప్లాంటు	60,000
ఆరోగ్యదాస్	50,000	80,000	ఫర్నిచర్	20,000
లాభనష్టాల వినియోగిత ఖాతా		20,000	రుణగ్రస్తులు	10,000
సాధారణ రిజర్వు ఖాతా		5,000	సరుకు నిల్వ	15,000
కార్మికుల పరిహార నిధి		15,000	బ్యాంకులో నగదు	15,000
వివిధ రుణదాతలు		30,000		
		1,50,000		1,50,000

1.4.2017 న డేవిడ్ భాగస్వామ్యంలో ప్రవేశించాడు. పంపిణీ చేయని లాభాలను పంపిణీ చేయడానికి మరియు రిజర్వును పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 140 10-03-2022 14:06:38

జవాబు :

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2017	లాభనష్టాల వినియోగిత ఖాతా	Dr.		20,000	
ఏప్రిల్ 1	సాధారణ రిజర్వు ఖాతా	Dr.		5,000	
	కార్మికుల పరిహార నిధి ఖాతా	Dr.		15,000	
	To రత్నకుమార్ మూలధన ఖాతా (40,000 x 3/5)				24,000
	To ఆరోగ్యదాస్ మూలధన ఖాతా (40,000 x 2/5)				16,000
	(పంపిణీ చేయని లాభం మరియు రిజర్వును పాత భాగస్తుల మూలధన ఖాతాకు పాత లాభాల నిష్పత్తిలో పంపిణీ చేసినందుకు)				

5.4 ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం (Revaluation of assets and liabilities)

భాగస్తుడు భాగస్వామ్యంలోకి ప్రవేశించినప్పుడు, ఆస్తులు, అప్పుల ప్రస్తుత విలువ పుస్తక విలువకు వేరుగా ఉండవచ్చు కాబట్టి ఆస్తులు మరియు అప్పులు తిరిగి అంచనా వేస్తారు. ఆస్తులు మరియు అప్పుల యొక్క ప్రస్తుత విలువలను నిర్ణయించడం ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం అంటారు. ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనకు గల కారణాలు క్రింది విధంగా ఉన్నాయి:

(i) సంస్థ యొక్క వ్యవహారాల స్థితి గురించి నిజమైన మరియు న్యాయమైన అభిప్రాయాన్ని ఇవ్వడం మరియు

(ii) ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం వల్ల వచ్చే లాభాలను పాత భాగస్తులు పంచుకోవడం కోసం.

ఖాతాలలో ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం పరిష్కరించడానికి రెండు మార్గాలు ఉన్నాయి.

(ఎ) ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువ పుస్తకాలలో చూపడం.

(బి) ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువ పుస్తకాలలో చూపక పోవడం.

5.4.1 ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువ పుస్తకాలలో చూపినప్పుడు (When revised value of assets and liabilities are shown in the books)

ఈ పద్ధతిలో, ఆస్తులు మరియు అప్పులు సంస్థ పుస్తకాలలో మరియు భాగస్తుడు ప్రవేశించిన వెంటనే తయారుచేసిన ఆస్థి అప్పుల పట్టిలో వాటిని సవరించిన విలువలతో చూపుతారు. ఆస్తులు మరియు అప్పుల పెరుగుదల లేదా తగ్గుదలని నమోదు చేయడానికి పునర్మూల్యాంకన ఖాతాను తెరుస్తారు. పునర్మూల్యాంకన ఖాతాను లాభనష్టాల సర్దుబాటు ఖాతా అని కూడా అంటారు. ఇది నామమాత్రపు ఖాతా. ఆస్తుల విలువలో పెరుగుదల మరియు అప్పుల విలువలో తగ్గుదల పునర్మూల్యాంకన ఖాతా క్రెడిట్ అవుతుంది. ఈ ఖాతాకు ఆస్తుల విలువలో తగ్గుదల మరియు అప్పుల విలువలో పెరుగుదలను డెబిట్ చేస్తారు. పునర్మూల్యాంకన ఖాతాకు నమోదు కాని అప్పులు డెబిట్ చేస్తారు. నమోదు చేయని ఆస్తులు క్రెడిట్ చేస్తారు. దీని నుండి వచ్చే లాభనష్టాలను పాత లాభాల పంపిణీ నిష్పత్తిలో పాత భాగస్తుల మూలధన ఖాతాలకు బదిలీ చేస్తారు. పునర్మూల్యాంకన ఖాతా యొక్క క్రెడిట్ వైపు మొత్తం డెబిట్ వైపు మొత్తం ఎక్కువగా ఉంటే, వ్యత్యాసం పునర్మూల్యాంకన లాభం అని పునర్మూల్యాంకన ఖాతా యొక్క డెబిట్ వైపు మొత్తం క్రెడిట్ వైపు మొత్తం ఎక్కువగా ఉంటే, వ్యత్యాసం పునర్మూల్యాంకన నష్టం అని అర్థం.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 141 10-03-2022 14:06:39

ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనమును నమోదు చేయడానికి క్రింది చిట్టా పద్దులు:

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	1. ఆస్తి విలువ పెరిగినపుడు			
	సంబంధిత ఆస్తి ఖాతా (విలువ పెరిగిన ఆస్తి) Dr.		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx
	2. ఆస్తి విలువ తగ్గినపుడు			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To సంబంధిత ఆస్తి ఖాతా (విలువ తగ్గిన ఆస్తి)			xxx
	3. అప్పుల విలువ పెరిగినపుడు			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To సంబంధిత అప్పుల ఖాతా (పెరిగిన అప్పుల ఖాతా)			xxx
	4. అప్పుల విలువ తగ్గినపుడు			
	సంబంధిత అప్పుల ఖాతా (తగ్గిన అప్పుల ఖాతా) Dr.		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx
	5. నమోదు కాని ఆస్తులు ఉన్నపుడు			
	సంబంధిత ఆస్తి ఖాతా (నమోదు కాని ఆస్తి) Dr.		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx
	6. నమోదు కాని అప్పులు ఉన్నపుడు			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To సంబంధిత అప్పుల ఖాతా (నమోదు కాని అప్పు)			xxx
	7. పునర్మూల్యాంకన ఖాతా నిల్వను పంపిణీ చేయడానికి			
	(ఎ) పునర్మూల్యాంకనం పై లాభం వస్తే			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To పాత భాగస్తుల మూలధన ఖాతా (పాత నిష్పత్తి ప్రకారం)			xxx
	(బి) పునర్మూల్యాంకనం పై నష్టం వస్తే			
	పాత భాగస్తుల మూలధన ఖాతా (పాత నిష్పత్తి ప్రకారం) Dr.		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx

పునర్మూల్యాంకన ఖాతా నమూనా:

Dr. పునర్మూల్యాంకన ఖాతా Cr.

వివరాలు	₹	వివరాలు	₹
To సంబంధిత ఆస్తి ఖాతా (ఆస్తి విలువ తగ్గినపుడు)	xxx	By సంబంధిత ఆస్తి ఖాతా (ఆస్తి విలువ పెరిగినపుడు)	xxx
To సంబంధిత అప్పుల ఖాతా (ఆస్తి విలువ పెరిగినపుడు)	xxx	By సంబంధిత అప్పుల ఖాతా (ఆస్తి విలువ తగ్గినపుడు)	xxx
To పాత భాగస్తుల మూలధన ఖాతాలు (లాభాల పంపిణీ)*	xxx	By పాత భాగస్తుల మూలధన ఖాతాలు (నష్టాల పంపిణీ)*	xxx
	xxx		xxx

* పునర్మూల్యాంకనంలో లాభం లేదా నష్టం ఉంటుంది.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 142 10-03-2022 14:06:39

ఉదాహరణ :4

రాజేష్ మరియు రమేష్ 3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకొనే భాగస్తులు. రామన్‌ను క్రొత్త భాగస్తుడుగా చేర్చారు మరియు క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 5:3:2గా నిర్ణయించారు. క్రింది పునర్మూల్యాంకనాలు చేస్తారు. చిట్టా పద్దులను నమోదు చేసి, పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

(ఎ) భవనాలు విలువను ₹ 15,000కు పెంచాలి.

(బి) యంత్రాల విలువను ₹ 4,000కు తగ్గించాలి.

(సి) సంశయాత్మక (రాని) బాకీల నిధి ₹ 1,000 ఏర్పాటు చేయాలి.

జవాబు :

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	భవనాలు ఖాతా Dr.		15,000	
	To పునర్మూల్యాంకన ఖాతా			15,000
	(భవనాల విలువ పెరుగుదలను నమోదు చేసినందుకు)			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		5, 000	
	To యంత్రాల ఖాతా			4,000
	To సంశయాత్మక (రాని) బాకీల నిధి ఖాతా			1,000
	(యంత్రాల విలువ తగ్గుదల మరియు నిధి ఏర్పాటు నమోదు చేసినందుకు)			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		10,000	
	To రాజేష్ మూలధన ఖాతా			6,000
	To రమేష్ మూలధన ఖాతా			4,000
	(పునర్మూల్యాంకనపై లాభం పంపిణీ చేసినందుకు)			

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To యంత్రాల ఖాతా		4,000	By భవనాల ఖాతా	15,000
To సంశయాత్మక బాకీల నిధి ఖాతా		1,000		
To పునర్మూల్యాంకనంపై లాభం పంపిణీ				
రాజేష్ మూలధన ఖాతా (3/5)	6,000			
రమేష్ మూలధన ఖాతా (2/5)	4,000	**10,000**		
		15,000		15,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 143 10-03-2022 14:06:39

ఉదాహరణ :5

శ్రీరామ్ మరియు రాజ్ 2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. 2017 ఏప్రిల్ 1న నెల్సన్ భాగస్తుడుగా చేరాడు. క్రింది సర్దుబాట్లు చేయాలి.

(i) సరుకు విలువను ₹ 5,000 పెంచాలి.

(ii) సంస్థ పుస్తకాలలో నమోదు చేయని పెట్టుబడులు ₹ 7,000 ప్రస్తుతం నమోదు చేయండి.

(iii) కార్యాలయ పరికరాల విలువను ₹ 10,000 తగ్గించాలి.

(iv) చెల్లించని వేతనాలు ₹ 9,500 నిధిని ఏర్పాటు చేయండి.

చిట్టా పద్దులు వ్రాయండి మరియు పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

జవాబు :

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2017	సరుకు ఖాతా Dr.		5,000	
ఏప్రిల్ 1	పెట్టుబడుల ఖాతా Dr.		7,000	
	To పునర్మూల్యాంకన ఖాతా			12,000
	(సరుకు విలువలో పెరుగుదల మరియు నమోదు చేయని పెట్టుబడులు నమోదు చేసినందుకు)			
,,	పునర్మూల్యాంకన ఖాతా Dr.		19,500	
	To కార్యాలయ పరికరాల ఖాతా			10,000
	To చెల్లించవలసిన వేతనాల ఖాతా			9,500
	(కార్యాలయ పరికరాల విలువలో తగ్గింపు మరియు చెల్లించవలసిన వేతనాలు నమోదు చేసినందుకు)			
,,	శ్రీరామ్ మూలధన ఖాతా Dr.		5,000	
	రాజ్ మూలధన ఖాతా Dr.		2,500	
	To పునర్మూల్యాంకన ఖాతా			7,500
	(పునర్మూల్యాంకనంపై నష్టం పంపిణీ చేసినందుకు)			

పునర్మూల్యాంకన ఖాతా

Dr. **Cr.**

వివరాలు	₹	వివరాలు	₹	₹
To కార్యాలయ పరికరాల ఖాతా	10,000	By సరుకు ఖాతా		5,000
To చెల్లించవలసిన వేతనాల ఖాతా	9,500	By పెట్టుబడుల ఖాతా		7,000
		By పునర్మూల్యాంకనంపై నష్టం పంపిణీ		
		శ్రీరామ్ మూలధన ఖాతా (2/3)	5,000	
		రాజ్ మూలధన ఖాతా (1/3)	2,500	**7,500**
	19,500			19,500

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 144 10-03-2022 14:06:39

ఉదాహరణ :6

రఘు మరియు శ్యామ్ ఒక సంస్థలో భాగస్తులు వారు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. 2017మార్చి 31 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			యంత్రాలు		30,000
రఘు	40,000		ఫర్నిచర్		10,000
శ్యామ్	30,000	70,000	సరుకు నిల్వ		10,000
వివిధ రుణదాతలు		30,000	రుణగ్రస్తులు	21,000	
			తీసివేయండి: సంశయాత్మక (రాని) బాకీల నిధి ఏర్పాటు	1,000	20,000
			బ్యాంకులో నగదు		30,000
		1,00,000			1,00,000

1.4.2017న క్రింది షరతులతో ప్రకాష్‌ను భాగస్వామ్యానికి చేర్చారు:

(ఎ) అతను ₹ 10,000 మూలధనాన్ని తీసుకురావాలి

(బి) యంత్రాలను ₹ 24,000గా విలువ కట్టారు.

(సి) ఫర్నిచర్ విలువను ₹ 3,000 తగ్గించాలి.

(డి) సంశయాత్మక (రాని) బాకీల నిధి ఏర్పాటు ₹ 3,000 కు పెంచాలి.

(ఇ) పుస్తకాలలో నమోదుకాని ఖాతాల ద్వారా రావలసిన వర్తక రాబడుల విలువ ₹ 1,000 నమోదు చేయాలి.

అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి మరియు ప్రవేశం తరువాత భాగస్తుల యొక్క పునర్మూల్యాంకన ఖాతా మరియు మూలధన ఖాతాను తయారు చేయండి.

జవాబు :

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2017 ఏప్రిల్ 1	బ్యాంకు ఖాతా Dr. To ప్రకాష్ మూలధన ఖాతా (ప్రకాష్ మూలధనం తెచ్చినందుకు)		10,000	 10,000
,,	పునర్మూల్యాంకన ఖాతా Dr. To యంత్రాల ఖాతా To ఫర్నిచర్ ఖాతా To సంశయాత్మక బాకీల నిధి ఖాతా (యంత్రాలు మరియు ఫర్నిచర్ పై తరుగుదల మరియు సంశయాత్మక (రాని) బాకీల నిధి ఏర్పాటు చేసినందుకు)		11,000	 6,000 3,000 2,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 145 10-03-2022 14:06:40

,,	వర్తక రాబడుల ఖాతా To పునర్మూల్యాంకన ఖాతా (నమోదు చేయని వాణిజ్య రాబడులు నమోదు చేసినందుకు)		1,000	 1,000
,,	రఘు మూలధన ఖాతా Dr. శ్యామ్ మూలధన ఖాతా Dr. To పునర్మూల్యాంకన ఖాతా (పునర్మూల్యాంకనం పై నష్టం మూలధన ఖాతాలకు పంపిణీ చేసినందుకు)		6,000 4,000	 10,000

పునర్మూల్యాంకన ఖాతా

Dr. **Cr.**

వివరాలు	₹	వివరాలు	₹	₹
To యంత్రాలు	6,000	By వాణిజ్య రాబడుల ఖాతా		1,000
To ఫర్నిచర్	3,000	By పునర్మూల్యాంకనం పై నష్టం పంపిణీ		
To రాని బాకీల నిధి ఏర్పాటు	2,000	రఘు మూలధన ఖాతా (3/5)	6,000	
		సామ్ మూలధన ఖాతా (2/5)	4,000	**10,000**
	11,000			11,000

భాగస్తుల మూలధన ఖాతాలు

Dr. **Cr.**

తేదీ	వివరాలు	రఘు ₹	శ్యామ్ ₹	ప్రకాష్ ₹	తేదీ	వివరాలు	రఘు ₹	శ్యామ్ ₹	ప్రకాష్ ₹
	To పునర్మూల్యాంకన ఖాతా	6,000	4,000	-		By తెచ్చిన నిల్వ	40,000	30,000	-
	To తేల్చిన నిల్వ	**34,000**	**26,000**	**10,000**		By బ్యాంకు	-	-	10,000
		40,000	30,000	10,000			40,000	30,000	10,000
						By తెచ్చిన నిల్వ	34,000	26,000	10,000

ఉదాహరణ :7

ఆనంద్ మరియు బాలు ఒక సంస్థలో భాగస్తులు వారు 7:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. 2018 మార్చి31 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భూమి	60,000
ఆనంద్	50,000		సరుకు నిల్వ	40,000
బాలు	30,000	80,000	రుణగ్రస్తులు	20,000
వివిధ రుణదాతలు		20,000	చేతిలో నగదు	10,000
లాభనష్టాల ఖాతా		30,000		
		1,30,000		1,30,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 146 10-03-2022 14:06:41

1.4.2018న చంద్రు అనునతనిని క్రింది సర్దుబాట్లకు లోబడి భవిష్యత్ లాభంలో 1/4 వాటా కోసం ₹ 20,000 మూలధనంతో క్రొత్త భాగస్తుడుగా చేర్చారు:

(ఎ) సరుకు నిల్వ విలువను ₹ 3,000 గా తగ్గించాలి.

(బి) సంశయాత్మక (రాని) బాకీల నిధి ₹ 2,000 ఏర్పాటు చేయాలి.

(సి) భూమి విలువను ₹ 10,000గా పెంచాలి.

భాగస్తుని ప్రవేశం తరువాత భాగస్తుల పునర్మూల్యాంకన ఖాతా మరియు మూలధన ఖాతాను తయారు చేయండి.

జవాబు :

పునర్మూల్యాంకన ఖాతా

Dr. **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To సరుకు నిల్వ		3,000	By భూమి ఖాతా	10,000
To సంశయాత్మక బాకీల నిధి ఖాతా		2,000		
To పునర్మూల్యాంకనం పై లాభం పంపిణీ				
ఆనంద్ మూలధన ఖాతా (7/10)	3,500			
బాలు మూలధన ఖాతా (3/10)	1,500	**5,000**		
		10,000		10,000

భాగస్తుల మూలధన ఖాతాలు

Dr. **Cr.**

వివరాలు	ఆనంద్ ₹	బాలు ₹	చంద్రు ₹	వివరాలు	ఆనంద్ ₹	బాలు ₹	చంద్రు ₹
To తేల్చిన నిల్వ	**74,500**	**40,500**	**20,000**	By తెచ్చిన నిల్వ	50,000	30,000	-
				By బ్యాంకు ఖాతా	-	-	20,000
				By పునర్మూల్యాంకన ఖాతా	3,500	1,500	-
				By లాభనష్టాల ఖాతా	21,000	9,000	-
	74,500	40,500	20,000		74,500	40,500	20,000
				By తెచ్చిన నిల్వ	74,500	40,500	20,000

విద్యార్థుల కార్యాచరణ 5.2

తరగతి మొత్తం ఆట: మీ స్థానాన్ని మార్చుకోండి.

ఒక విద్యార్థి లావాదేవీ చెబుతాడు. ఆ లావాదేవీ యొక్క ఫలితం పునర్మూల్యాంకనం లాభం అయితే, ఇతర విద్యార్థులు నిలబడాలి మరియు అది నష్టమైతే వారు కూర్చోవాలి.

ఉదాహరణలు: ఒక విద్యార్థి భవనాల తరుగుదల అని చెప్పినప్పుడు, ఇతర విద్యార్థులు కూర్చోవాలి.

ఒక విద్యార్థి ఫర్నిచర్ పునర్మూల్యాంకనం పెరుగుదల అని చెప్పినప్పుడు, ఇతర విద్యార్థులు నిలబడాలి. ఇది జట్టుగా లేదా జతలలో కూడా ఆడవచ్చు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 147 10-03-2022 14:06:41

5.4.2 ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువలు పుస్తకాలలో చూపనప్పుడు (When revised values of assets and liabilities are not shown in the books)

ఈ పద్ధతిలో, ఆస్తులు మరియు అప్పులు దాని వాస్తవ విలువలు భాగస్తుడు ప్రవేశించిన వెంటనే పుస్తకాలలో తయారు చేయబడిన ఆస్థి అప్పుల పట్టి కూడా చూపుతారు. దాని సవరించిన విలువను చూపరు. పునర్మూల్యాంకనం యొక్క నికర ఫలితం భాగస్తుల మూలధన ఖాతాలకు సర్దుబాటు చేస్తారు. సవరించిన విలువలు ఖాతాల పుస్తకాలలో చూపనప్పుడు తాత్కాలిక ఖాతా అయిన మెమోరాండం పునర్మూల్యాంకన ఖాతా తెరుస్తారు.

5.5 క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి (New profit sharing ratio and sacrificing ratio)

5.5.1 క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి (New profit sharing ratio)

భాగస్తుడు ప్రవేశించే సమయంలో క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తిని నిర్ణయించడం అవసరం ఎందుకంటే, క్రొత్త భాగస్తునికి సంస్థ యొక్క భవిష్యత్తు లాభాలను పంచుకొనే హక్కును పొందుతాడు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి అనగా సంస్థ యొక్క భవిష్యత్తు లాభాలను క్రొత్త భాగస్తునితో సహా అందరు భాగస్తులు పంచుకోవడానికి అంగీకరించే నిష్పత్తి. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి అంగీకరించకపోతే, భాగస్తులు లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకోవాలి.

5.5.2 త్యాగ నిష్పత్తి (Sacrificing ratio)


పాత భాగస్తులు తన లాభ వాటాలో కొంత భాగాన్ని క్రొత్త భాగస్తునికి త్యాగం చేయవచ్చు. త్యాగం అందరు భాగస్తులు లేదా కొంతమంది భాగస్తులు చేయవచ్చు. త్యాగ నిష్పత్తి అంటే క్రొత్త భాగస్తునికి అనుకూలంగా పాత భాగస్తులు చేసిన త్యాగం లేదా ముందుగానే ఇచ్చే లాభం యొక్క నిష్పత్తి. త్యాగ నిష్పత్తిని కనుగొనడంలో ముఖ్య ఉద్దేశ్యం క్రొత్త భాగస్తుడు తీసుకువచ్చిన గుడ్‌విల్‌ను పంచుకోవడం కోసం త్యాగ వాటాను పాత వాటా నుండి క్రొత్త వాటాను తీసివేయడం ద్వారా లెక్కిస్తారు.

త్యాగ వాటా = పాత వాటా – క్రొత్త వాటా

త్యాగ నిష్పత్తి = పాత భాగస్తులు చేసిన త్యాగ వాటా నిష్పత్తి

క్రొత్త భాగస్తుని వాటా పాత భాగస్తులు త్యాగం చేసిన వాటాల మొత్తం.

విద్యార్థుల గమనిక: ప్రశ్నలో క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వనప్పుడు, ప్రశ్నలో ఇచ్చిన సమాచారం ఆధారంగా లెక్కించాలి.



12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 148 10-03-2022 14:06:41

మీకు తెలుసా?

క్రొత్త భాగస్తుని ప్రవేశ సమయంలో కొన్నిసార్లు, పాత భాగస్తుడు కూడా క్రొత్త వాటా పాత వాటా కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లబ్ధి పొందవచ్చు. ఈ సందర్భంలో లబ్ధి పొందిన భాగస్తుడు త్యాగం చేసిన భాగస్తులకు సంస్థ యొక్క మొత్తం గుడ్‌విల్‌లో అతని లాభాల వాటా మేరకు భర్తీ చేయాలి.

త్యాగ నిష్పత్తి మరియు క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తిని వివిధ పరిస్థితులలో లెక్కించండి.

1. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇచ్చినప్పుడు

క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇచ్చినప్పుడు, త్యాగ నిష్పత్తిని ఈ క్రింది విధంగా లెక్కించాలి:

త్యాగ నిష్పత్తి = పాత భాగస్తులు చేసిన త్యాగ వాటా నిష్పత్తి

త్యాగ వాటా = పాత వాటా – క్రొత్త వాటా

ఉదాహరణ :8

అన్బు మరియు రాజు భాగస్తులు వారు 3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకొంటారు. అక్షయ్‌ను భాగస్తుడుగా చేర్చుకొన్నారు. అన్బు, రాజు మరియు అక్షయ్ మధ్య క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 5:3:2. త్యాగ నిష్పత్తిని కనుగొనండి.

జవాబు :

అన్బు మరియు రాజు యొక్క పాత నిష్పత్తి = 3:2 that is, $\frac{3}{5}:\frac{2}{5}$

అన్బు, రాజు మరియు అక్షయ్ యొక్క క్రొత్త నిష్పత్తి = 5:3:2 that is, $\frac{5}{10}:\frac{3}{10}:\frac{2}{10}$

త్యాగ వాటా = పాత వాటా - కొత్త వాటా

అన్బు $= \frac{3}{5}-\frac{5}{10}=\frac{6-5}{10}=\frac{1}{10}$

రాజు $= \frac{2}{5}-\frac{3}{10}=\frac{4-3}{10}=\frac{1}{10}$

అన్బు మరియు రాజుల త్యాగం నిష్పత్తి $\frac{1}{10}:\frac{1}{10}$ అంటే 1:1

2. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వనప్పుడు

(ఎ) త్యాగం చేసిన వాటా ఇచ్చినపుడు

కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వకుండా, కానీ పాత భాగస్తుల త్యాగం చేసిన వాటా ఇచ్చినప్పుడు క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఈ క్రింది విధంగా లెక్కించాలి:

పాత భాగస్తుని క్రొత్త వాటా	= పాత వాటా – త్యాగ వాటా
క్రొత్త భాగస్తుని వాటా	= పాత భాగస్తులు చేసిన త్యాగ వాటాల మొత్తం

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 149 10-03-2022 14:06:41

ఉదాహరణ :9

హరి మరియు సలీం అనే ఇద్దరు భాగస్తులు 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. వారు జోయెల్‌ను 1/8 వాటాలో భాగస్తునిగా చేర్చారు. అతను మొత్తం వాటాను హరి నుండి తీసుకొన్నాడు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని కనుగొనండి.

జవాబు :

త్యాగ నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

పాత భాగస్తులు చేసిన త్యాగ వాటా

హరి $= \frac{1}{8}$

సలీం $= 0$

త్యాగ నిష్పత్తి $= 1:0$

హరి మరియు సలీం యొక్క పాత నిష్పత్తి 5:3 అంటే $\frac{5}{8}:\frac{3}{8}$

పాత భాగస్తుని యొక్క క్రొత్త వాటా = పాత వాటా - త్యాగ వాటా

హరి $= \frac{5}{8}-\frac{1}{8}=\frac{5-1}{8}=\frac{4}{8}$

సలీం $= \frac{3}{8}$

క్రొత్త భాగస్తుని వాటా

జోయెల్ $= \frac{1}{8}$

హరి, సలీమ్ మరియు జోయెల్ యొక్క క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి $\frac{4}{8}:\frac{3}{8}:\frac{1}{8}$ అంటే, 4:3:1

ఉదాహరణ :10

రవి మరియు కుమార్ అనే ఇద్దరు భాగస్తులు 7:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. వారు క్రిస్టీని 3/7 వాటాతో క్రొత్త భాగస్తునిగా చేర్చారు. క్రిస్టీకి రవి నుండి 2/7 వాటా, కుమార్ నుండి 1/7 వాటా లభిస్తుంది. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని కనుగొనండి.

జవాబు :

త్యాగ నిష్పత్తి మరియు క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

త్యాగ వాటాలు $= \frac{2}{7},\frac{1}{7}$

రవి మరియు కుమార్ యొక్క త్యాగ నిష్పత్తి 2:1

పాత లాభనష్టాల పంపిణీ నిష్పత్తి $= 7:3$ or $\frac{7}{10}:\frac{3}{10}$

పాత భాగస్తుల కొత్త వాటా = పాత వాటా - త్యాగ వాటా

రవి $= \frac{7}{10}-\frac{2}{7}=\frac{49-20}{70}=\frac{29}{70}$

కుమార్ $= \frac{3}{10}-\frac{1}{7}=\frac{21-10}{70}=\frac{11}{70}$

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 150 10-03-2022 14:06:41

క్రొత్త భాగస్తుని వాటా

క్రిస్టీ $= \frac{3}{7}$

క్రిస్టీ వాటా యొక్క హారమును సమానం చేయడానికి, 10 చే గుణించి, భాగించండి.

$$= \frac{3}{7} \times \frac{10}{10} = \frac{30}{70}$$

రవి, కుమార్ మరియు క్రిస్టీల క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి $= \frac{29}{70} : \frac{11}{70} : \frac{30}{70} = 29:11:30$

ఉదాహరణ :11

హమీద్ మరియు గోవింద్ అనే ఇద్దరు భాగస్వాములు 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. వారు జాన్‌ను తమ భాగస్తుడుగా చేర్చారు. జాన్‌కు హమీద్ నుండి 1/5 వాటా, గోవింద్ నుండి 1/5 వాటా లభిస్తుంది. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని కనుగొనండి.

జవాబు :

త్యాగ నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

త్యాగ వాటాలు $= \frac{1}{5}, \frac{1}{5}$

హమీద్ మరియు గోవింద్ త్యాగ నిష్పత్తి 1:1

పాత నిష్పత్తి 5:3 అంటే $\frac{5}{8} : \frac{3}{8}$

పాత భాగస్వామి యొక్క క్రొత్త వాటా = పాత వాటా - త్యాగ వాటా

హమీద్ $= \frac{5}{8} - \frac{1}{5} = \frac{25-8}{40} = \frac{17}{40}$

గోవింద్ $= \frac{3}{8} - \frac{1}{5} = \frac{15-8}{40} = \frac{7}{40}$

క్రొత్త భాగస్తుని వాటా

జాన్ = పాత భాగస్వాములు త్యాగం చేసిన వాటాల మొత్తం

$$= \frac{1}{5} + \frac{1}{5} = \frac{2}{5}$$

జాన్ వాటా యొక్క హారంను సమానం చేయడానికి, 8చే గుణించి, భాగించండి

జాన్ వాటా $= \frac{2}{5} \times \frac{8}{8} = \frac{16}{40}$

హమీద్, గోవింద్ మరియు జాన్ యొక్క కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి $\frac{17}{40} : \frac{7}{40} : \frac{16}{40}$ లేదా 17:7:16

(బి) త్యాగం చేసిన వాటా నిష్పత్తి ఇచ్చినప్పుడు

(అ) త్యాగం వాటా పాత భాగస్తుల వాటాపై నిష్పత్తిగా ఇచ్చినప్పుడు

కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వకుండా, త్యాగం చేసిన వాటా పాత భాగస్తుల వాటాపై నిష్పత్తిగా ఇచ్చినప్పుడు, కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి క్రింది విధంగా లెక్కించాలి:

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 151 10-03-2022 14:06:42

పాత భాగస్తుని త్యాగ వాటా	= పాత వాటా x త్యాగ వాటా నిష్పత్తి
పాత భాగస్తుని కొత్త వాటా	= పాత వాటా - త్యాగ వాటా
కొత్త భాగస్తుని వాటా	= పాత భాగస్తుల యొక్క త్యాగ వాటాల మొత్తం

ఉదాహరణ :12

సురేష్ మరియు దినేష్ అనే ఇద్దరు భాగస్వాములు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. వారు రమేష్‌ను కొత్త భాగస్తుడుగా చేర్చారు. సురేష్ తన వాటాలో 1/5, దినేష్ తన వాటాలో 2/5 త్యాగం చేశాడు. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

జవాబు :

త్యాగం నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

పాత వాటా = 3:2 అంటే,సురేష్ $\frac{3}{5}$ మరియు దినేష్ $\frac{2}{5}$

త్యాగ వాటా = పాత వాటా x త్యాగ వాటా నిష్పత్తి

సురేష్ $= \frac{3}{5}\times\frac{1}{5}=\frac{3}{25}$

దినేష్ $= \frac{2}{5}\times\frac{2}{5}=\frac{4}{25}$

సురేష్ మరియు దినేష్ త్యాగ నిష్పత్తి $\frac{3}{25}$ మరియు $\frac{4}{25}$, అంటే 3:4

కొత్త వాటా = పాత వాటా - వాటా త్యాగం

సురేష్ $= \frac{3}{5}-\frac{3}{25}=\frac{15-3}{25}=\frac{12}{25}$

దినేష్ $= \frac{2}{5}-\frac{4}{25}=\frac{10-4}{25}=\frac{6}{25}$

కొత్త భాగస్తుని వాటా = సురేష్ మరియు దినేష్ త్యాగం వాటాల మొత్తం

రమేష్ $= \frac{3}{25}+\frac{4}{25}=\frac{3+4}{25}=\frac{7}{25}$

సురేష్, దినేష్ మరియు రమేష్ యొక్క కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి $= \frac{12}{25}:\frac{6}{25}:\frac{7}{25}$ అంటే, 12:6:7

ఉదాహరణ :13

ప్రశాంత్ మరియు నిషా అనే ఇద్దరు భాగస్తులు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. వారు రమ్యను కొత్త భాగస్తురాలుగా చేర్చారు. ప్రశాంత్ తన వాటాలో 2/5ను, నిషా తన వాటాలో 2/5ను రమ్యకు అప్పగించారు. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ లెక్కించండి.

జవాబు :

త్యాగం నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

పాత వాటా = 3:2 అంటే ప్రశాంత్ $\frac{3}{5}$ మరియు నిషా $\frac{2}{5}$

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 152 10-03-2022 14:06:42

త్యాగం వాటా = పాత వాటా × త్యాగం వాటా నిష్పత్తి

ప్రశాంత్ $= \frac{3}{5} \times \frac{2}{5} = \frac{6}{25}$

నిషా $= \frac{2}{5} \times \frac{2}{5} = \frac{4}{25}$

ప్రశాంత్ మరియు నిషా యొక్క త్యాగం నిష్పత్తి = $\frac{6}{25}$ మరియు $\frac{4}{25}$, అంటే, 3:2

కొత్త వాటా = పాత వాటా - త్యాగం వాటా

ప్రశాంత్ $= \frac{3}{5} - \frac{6}{25} = \frac{15-6}{25} = \frac{9}{25}$

నిషా $= \frac{2}{5} - \frac{4}{25} = \frac{10-4}{25} = \frac{6}{25}$

కొత్త భాగస్తుని వాటా = ప్రశాంత్ మరియు నిషా త్యాగం చేసిన వాటాల మొత్తం

రమ్య $= \frac{6}{25} + \frac{4}{25} = \frac{6+4}{25} = \frac{10}{25}$

ప్రశాంత్, నిషా మరియు రమ్య యొక్క కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి = $\frac{9}{25} : \frac{6}{25} : \frac{10}{25}$ అంటే, 9:6:10

(ii) కొత్త భాగస్తుల వాటాపై త్యాగ వాటా నిష్పత్తి ఇచ్చినప్పుడు

కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వకుండా, కొత్త భాగస్తుల వాటాపై త్యాగం వాటా నిష్పత్తి ఇచ్చినప్పుడు, కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఈ క్రింది విధంగా లెక్కించాలి:

పాత భాగస్తుని కొత్త వాటా	= పాత వాటా - త్యాగం వాటా
త్యాగ వాటా	= కొత్త భాగస్తుని వాటా × త్యాగం వాటా నిష్పత్తి

ఉదాహరణ :14

రమేష్ మరియు రాజు 2: 1 నిష్పత్తిలో లాభాలను పంచుకొనే భాగస్తులు. వారు 1/4 లాభంతో రంజన్ను భాగస్వామ్యంలోకి తీసుకొన్నారు. రంజన్ 3:2 నిష్పత్తిలో పాత భాగస్తుల నుండి వాటాను సొంతం చేసుకున్నాడు. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని లెక్కించండి.

జవాబు :

త్యాగం నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

రంజన్ వాటా $= \frac{1}{4}$

పాత నిష్పత్తి = 2:1 అంటే, $\frac{2}{3} : \frac{1}{3}$

త్యాగం చేసిన వాటా నిష్పత్తి = 3:2 అంటే, $\frac{3}{5} : \frac{2}{5}$

భాగస్తుల త్యాగ వాటా = క్రొత్త భాగస్వామి యొక్క వాటా × వాటా యొక్క నిష్పత్తి త్యాగం

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 153 10-03-2022 14:06:42

రమేష్ $= \frac{1}{4} \times \frac{3}{5} = \frac{3}{20}$

రాజు $= \frac{1}{4} \times \frac{2}{5} = \frac{2}{20}$

రమేష్ మరియు రాజుల త్యాగ నిష్పత్తి $\frac{3}{20}$ మరియు $\frac{2}{20}$, అంటే 3:2

పాత భాగస్తుల కొత్త వాటా = పాత వాటా - త్యాగ వాటా

రమేష్ $= \frac{2}{3} - \frac{3}{20} = \frac{40-9}{60} = \frac{31}{60}$

రాజు $= \frac{1}{3} - \frac{2}{20} = \frac{20-6}{60} = \frac{14}{60}$

కొత్త భాగస్తుని వాటా

రంజన్ $= \frac{1}{4}$

రంజన్ వాటాను హారంను సమానం చేయడానికి, 15 చే గుణించి, భాగించండి.

$$= \frac{1}{4} \times \frac{15}{15} = \frac{15}{60}$$

అందువలన, కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి = $\frac{31}{60} : \frac{14}{60} : \frac{15}{60}$ = 31:14:15

ఉదాహరణ :15

మహేష్ మరియు ధనుష్ అనే ఇద్దరు భాగస్తులు 2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. వారు అరుణ్ ను1/4 వాటా కోసం కొత్త భాగస్తుడుగా చేర్చారు, అరుణ్ తన వాటాలను మహేష్ మరియు ధనుష్ ఇద్దరు నుండి సమాన నిష్పత్తిలో తీసుకొన్నాడు. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని లెక్కించండి.

జవాబు :

త్యాగ నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

అరుణ్ వాటా $= \frac{1}{4}$

త్యాగ వాటా నిష్పత్తి = 1:1(సమానంగా) అనగా $\frac{1}{2} : \frac{1}{2}$

త్యాగ వాటా = క్రొత్త భాగస్తుల వాటా × త్యాగ వాటా నిష్పత్తి

మహేష్ $= \frac{1}{4} \times \frac{1}{2} = \frac{1}{8}$

ధనుష్ $= \frac{1}{4} \times \frac{1}{2} = \frac{1}{8}$

మహేష్ మరియు ధనుష్ త్యాగ నిష్పత్తి $\frac{1}{8} : \frac{1}{8}$ అంటే, 1:1

పాత భాగస్తుల క్రొత్త వాటా = పాత వాటా - వాటా త్యాగం

మహేష్ $= \frac{2}{3} - \frac{1}{8} = \frac{16-3}{24} = \frac{13}{24}$

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 154 10-03-2022 14:06:42

ధనుష్ $= \frac{1}{3} - \frac{1}{8} = \frac{8-3}{24} = \frac{5}{24}$

క్రొత్త భాగస్తుని వాటా

అరుణ్ $= \frac{1}{4}$

అరుణ్ వాటాను హారంను సమానం చేయడానికి, 6చే గుణించి, భాగించండి

$= \frac{1}{4} \times \frac{6}{6} = \frac{6}{24}$

మహేష్, ధనుష్ మరియు అరుణ్ కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి $= \frac{13}{24} : \frac{5}{24} : \frac{6}{24}$ అంటే, 13:5:6.

(సి) త్యాగ వాటా మరియు త్యాగ వాటా నిష్పత్తి ఇవ్వనప్పుడు

కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి, త్యాగ వాటా మరియు త్యాగ వాటా నిష్పత్తి ఇవ్వనప్పుడు, కొత్త భాగస్తుడు యొక్క వాటా మాత్రమే ఇచ్చినప్పుడు, త్యాగ వాటానే పాత వాటా నిష్పత్తి అని ఉహించడం ద్వారా కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కించాలి. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి క్రింది విధంగా లెక్కించాలి.

త్యాగ వాటా	= క్రొత్త భాగస్తుల వాటా x పాత వాటా
పాత భాగస్తుల క్రొత్త వాటా	= పాత వాటా - త్యాగ వాటా

ఉదాహరణ :16

విమల్ మరియు ఆది అనే ఇద్దరు భాగస్తులు 2:1 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. వారు లాభాలలో 1/4 వాటా కోసం జయంను భాగస్తుడుగా చేర్చారు. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని లెక్కించండి.

జవాబు :

త్యాగ నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

త్యాగ వాటా మరియు త్యాగ వాటా నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వనందున, పాత లాభాల పంపిణీ నిష్పత్తితో ఉన్న భాగస్తులలో త్యాగ వాటాను తీసుకోవలసినది. అంటే, 2:1.

విమల్ మరియు ఆది త్యాగ నిష్పత్తి 2: 1

మొత్తం వాటా 1 గా అనుకోవాలి.

జయం వాటా $= \frac{1}{4}$

మిగిలిన వాటా $= 1 - \frac{1}{4} = \frac{4-1}{4}$

$= \frac{3}{4}$

పాత భాగస్తుల కొత్త వాటా = మిగిలిన వాటా × పాత వాటా

విమల్ $= \frac{3}{4} \times \frac{2}{3} = \frac{6}{12}$

ఆది $= \frac{3}{4} \times \frac{1}{3} = \frac{3}{12}$

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 155 10-03-2022 14:06:42

కొత్త భాగస్తుని వాటా

జయం $= \frac{1}{4}$

జయం వాటాను హారంను సమానం చేయడానికి, 3చే గుణించి, భాగించండి

జయం వాటా $= \frac{1}{4} \times \frac{3}{3} = \frac{3}{12}$

విమల్, ఆది మరియు జయం యొక్క కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి = $\frac{6}{12} : \frac{3}{12} : \frac{3}{12}$ అంటే, 2:1:1

ఉదాహరణ :17

అనిల్, సునీల్ మరియు హరి అనే ముగ్గురు ఒక సంస్థలో 4:3:3 నిష్పత్తిలో లాభాలను పంచుకొనే భాగస్తులు. వారు 20% లాభం కోసం రాజాను భాగస్తుడుగా చేర్చారు. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తిని లెక్కించండి.

జవాబు :

త్యాగ నిష్పత్తి మరియు కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కింపు

అనిల్, సునీల్ మరియు హరి యొక్క పాత నిష్పత్తి = 4:3:3 లేదా $\frac{4}{10} : \frac{3}{10} : \frac{3}{10}$

రాజా లాభం = 20% లేదా 20/100 లేదా 1/5

మొత్తం వాటా 1 గా అనుకోవాలి.

మిగిలిన వాటా $= 1 - \frac{1}{5} = \frac{5-1}{5}$

$= \frac{4}{5}$

పాత భాగస్తుల కొత్త వాటా = మిగిలిన వాటా × పాత వాటా

అనిల్ $= \frac{4}{5} \times \frac{4}{10} = \frac{16}{50}$

సునీల్ $= \frac{4}{5} \times \frac{3}{10} = \frac{12}{50}$

హరి $= \frac{4}{5} \times \frac{3}{10} = \frac{12}{50}$

కొత్త భాగస్తుని వాటా

రాజా $= \frac{1}{5}$

రాజా వాటాను, హారంను సమానం చేయడానికి, 10 చే గుణించి, భాగించండి.

రాజా వాటా $= \frac{1}{5} \times \frac{10}{10} = \frac{10}{50}$

అనిల్, సునీల్, హరి మరియు రాజా యొక్క కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి = $\frac{16}{50} : \frac{12}{50} : \frac{12}{50} : \frac{10}{50}$ అంటే, 8:6:6:5. త్యాగ నిష్పత్తి = 4:3:3

5.6 గుడ్‌విల్ సర్దుబాటు (Adjustment for goodwill)

ఒక సంస్థ పలుకుబడి ప్రస్తుత లాభం మరియు సంస్థ సంపాదించే భవిష్యత్తు లాభాలపై కూడా ప్రభావం చూపుతుంది. భాగస్తుని ప్రవేశ సమయంలో, ప్రస్తుత భాగస్తులు తమ లాభంలో కొంత భాగాన్ని కొత్త భాగస్తులకి

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 156 10-03-2022 14:06:42

వాటాను త్యాగం చేస్తారు. అందువల్ల, ఇప్పటికే ఉన్న భాగస్తులు చేసిన త్యాగాన్ని భర్తీ చేయడానికి, సంస్థ యొక్క గుడ్‌విల్ విలువైనదిగా మరియు సర్దుబాటు చేయాలి. మూలధనంతో పాటు, కొత్త భాగస్తుడు గుడ్‌విల్ తీసుకరావచ్చు. ఈ గుడ్‌విల్ త్యాగం చేసే పాత భాగస్తులకు త్యాగం నిష్పత్తిలో పంపిణీ చేస్తారు.

5.6.1 గుడ్‌విల్ సర్దుబాటుకు అకౌంటింగ్ ప్రక్రియలు (Accounting treatment for goodwill)

కొత్త భాగస్తుడు ప్రవేశ సమయంలో గుడ్‌విల్ సర్దుబాటుకు అకౌంటింగ్ ప్రక్రియలు క్రింద చర్చించబడ్డాయి:

1. కొత్త భాగస్తుడు గుడ్‌విల్ కోసం నగదుగా తెచ్చినప్పుడు
2. కొత్త భాగస్తుడు గుడ్‌విల్ కోసం నగదు లేదా ఆస్తిని తీసుకురానప్పుడు
3. కొత్త భాగస్తుడు నగదు లేదా ఆస్తులలో గుడ్‌విల్ యొక్క కొంత భాగాన్ని మాత్రమే తీసుకువచ్చినప్పుడు.
4. ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ (పాత గుడ్‌విల్)

1. కొత్త భాగస్తుడు గుడ్‌విల్ కోసం నగదుగా తెచ్చినప్పుడు

క్రొత్త భాగస్తుడు మూలధన మొత్తంను నగదుగా తెచ్చినప్పుడు, గుడ్‌విల్‌కు అదనంగా, పాత భాగస్తుల త్యాగ నిష్పత్తిలో అది వారికి పంపిణీ చేయబడుతుంది. దాని కోసం కింది చిట్టా పద్దులు వ్రాయాలి.

(i) గుడ్‌విల్ ని నగదుగా తీసుకువచ్చి పాత భాగస్తుల మూలధన ఖాతాకు క్రెడిట్ చేసినప్పుడు:

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	నగదు / బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To పాత భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా (త్యాగ నిష్పత్తిలో)			xxx

(ii) గుడ్‌విల్‌ని ఆస్తులగా తీసుకువచ్చినప్పుడు పాత భాగస్తుల మూలధన ఖాతాకు క్రెడిట్ చేసినప్పుడు:

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	సంబంధిత ఆస్తి ఖాతా Dr.		xxx	
	To పాత భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా (త్యాగ నిష్పత్తిలో)			xxx

(iii) గుడ్‌విల్ కోసం అందుకున్న నగదు పాత భాగస్తులు తీసుకున్నప్పుడు:

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	పాత భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా Dr.		xxx	
	To నగదు / బ్యాంకు ఖాతా			xxx

ఉదాహరణ :18

అముద మరియు భువన ఇద్దరూ భాగస్తులు 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 3/8 వంతు లాభంలో చిత్ర 2019 జనవరి 1న సంస్థలో చేరి, ₹ 8,000 గుడ్‌విల్ వాటా కోసం నగదును తెచ్చింది. వారు అస్థిర మూలధన పద్ధతిలో నిర్వహిస్తారు మరియు భాగస్తులు తమ గుడ్‌విల్ వాటా మొత్తాన్ని తీసుకొంటారు. గుడ్‌విల్ సర్దుబాటు చేయడానికి అవసరమైన చిట్టా పద్దులు నమోదు చేయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 157 10-03-2022 14:06:42

జవాబు :

పాత భాగస్తులు చేసిన త్యాగం ఇవ్వనందున, వారు తమ పాత లాభాల పంపిణీ నిష్పత్తి 5:3 ప్రకారం త్యాగ నిష్పత్తిగా భావించబడుతుంది. కాబట్టి, త్యాగ నిష్పత్తి 5:3.

చిట్టా పద్దులు

Date	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	బ్యాంకు ఖాతా Dr.		8,000	
జనవరి 1	To అముద మూలధన ఖాతా (5/8)			5,000
	To భువన మూలధన ఖాతా (3/8)			3,000
	(గుడ్‌విల్ గా వచ్చిన నగదును అముధ మరియు భువన త్యాగ నిష్పత్తిలో క్రెడిట్ చేసినందుకు)			
,,	అముద మూలధన ఖాతా Dr.		5,000	
	భువన మూలధన ఖాతా Dr.		3,000	
	To బ్యాంకు ఖాతా			8,000
	(భాగస్తులు మొత్తం తీసుకోన్నందుకు)			

ఉదాహరణ :19

అరుణ్, బాబు మరియు చార్లెస్ లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకునే భాగస్తులు. భవిష్యత్ లాభాలలో 1/4 వాటా ఇచ్చి వారు దురైని భాగస్వామ్యంలోకి తీసుకొన్నారు. సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 36,000 మరియు దురై తన గుడ్‌విల్ వాటా నగదుగా తీసుకువచ్చాడు. ఇప్పటికే ఉన్న భాగస్తులు తమ గుడ్‌విల్ వాటాలో సగం మొత్తాన్ని ఉపసంహరించుకుంటారు. అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారని భావించి అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

జవాబు

దురై యొక్క గుడ్‌విల్ వాటా = 36,000 × 1/4 = ₹ 9,000

పాత భాగస్తులు చేసిన త్యాగం ఇవ్వనందున, వారు తమ పాత లాభాల పంపిణీ నిష్పత్తి 1:1:1 ప్రకారం త్యాగ నిష్పత్తిగా భావించబడుతుంది. కాబట్టి, త్యాగం నిష్పత్తి 1:1:1.

చిట్టా పద్దులు

Date	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా Dr.		9,000	
	To అరుణ్ మూలధన ఖాతా			3,000
	To బాబు మూలధన ఖాతా			3,000
	To చార్లెస్ మూలధన ఖాతా			3,000
	(గుడ్‌విల్ గా వచ్చిన నగదును పాత భాగస్తుల మూలధన ఖాతాకు త్యాగ నిష్పత్తిలో క్రెడిట్ చేసినందుకు)			

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 158 10-03-2022 14:06:42

	అరుణ్ మూలధన ఖాతా	Dr.		1,500	
	బాబు మూలధన ఖాతా	Dr.		1,500	
	చార్లెస్ మూలధన ఖాతా	Dr.		1,500	
	బ్యాంకు ఖాతా				4,500
	(పాత భాగస్తులు నగదు ఉపసంహరించబడినందుకు)				

ఉదాహరణ :20

వాసు మరియు దేవి ఇద్దరూ భాగస్తులు వారు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటున్నారు. వారు లాభంలో 1/4 వాటా కోసం నీలాను భాగస్వామ్యంలోకి ప్రవేశిస్తారు. నీలా తన గుడ్‌విల్ వాటాకు ₹ 3,000 నగదు చెల్లించింది . కొత్త నిష్పత్తి 3:3:2. స్థిర మూలధన పద్ధతిలో నిర్వహించబడుతున్నందున, అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

జవాబు :

త్యాగ నిష్పత్తి లెక్కింపు

త్యాగ నిష్పత్తి = పాత వాటా – కొత్త వాటా

వాసు $= \frac{3}{5} - \frac{3}{8} = \frac{24-15}{40} = \frac{9}{40}$

దేవి $= \frac{2}{5} - \frac{3}{8} = \frac{16-15}{40} = \frac{1}{40}$

కాబట్టి, త్యాగ నిష్పత్తి 9:1

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా Dr.		3,000	
	TO వాసు కరెంట్ ఖాతా (9/10)			2,700
	TO దేవి కరెంట్ ఖాతా (1/10)			300
	(గుడ్‌విల్‌గా వచ్చిన నగదును పాత భాగస్తుల మూలధన ఖాతాకు త్యాగ నిష్పత్తిలో క్రెడిట్ చేసినందుకు)			

2. కొత్త భాగస్తుడు గుడ్‌విల్ కోసం నగదు లేదా ఆస్తిని తీసుకురానప్పుడు

(When the new partner does not bring goodwill in cash or in kind)

కొత్త భాగస్తుడు గుడ్‌విల్ కోసం నగదుగా లేదా ఆస్తులను తీసుకురానప్పుడు, అతని గుడ్‌విల్ వాటాను భాగస్తుల మూలధన ఖాతాకు సర్దుబాటు చేయాలి. కింది విధంగా చిట్టా పద్దులు వ్రాయాలి.

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	కొత్త భాగస్తుల మూలధన ఖాతా Dr.		xxx	
	TO పాత భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా (త్యాగం నిష్పత్తిలో)			xxx

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 159 10-03-2022 14:06:42

ఉదాహరణ :21

అశోక్, ముంతాజ్ ఒక సంస్థలో భాగస్తులు వారు 5:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనేవారు. లాభాలలో 2/9 వాటా కోసం తరుణ్ సంస్థలో చేర్చుకోవాలని వారు నిర్ణయించారు. ప్రవేశ తేదీన సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹27,000. తరుణ్ తన గుడ్‌విల్ వాటా కోసం నగదు తీసుకురాలేదు. అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారు అని భావించి గుడ్‌విల్ కు అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

జవాబు

పాత భాగస్తులు చేసిన త్యాగం ఇవ్వనందున, వారు తమ పాత లాభాల పంపిణీ నిష్పత్తి 5:1 ప్రకారం త్యాగ నిష్పత్తిగా భావించబడుతుంది. కాబట్టి, త్యాగం నిష్పత్తి 5: 1.

తరుణ్ యొక్క గుడ్‌విల్ వాటా $= 27,000 \times \frac{2}{9} = ₹\ 6,000$

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	తరుణ్ మూలధన ఖాతా Dr.		6,000	
	To అశోక్ మూలధన ఖాతా (5/6)			5,000
	To ముంతాజ్ మూలధన ఖాతా (1/6)			1,000
	(తరుణ్ గుడ్‌విల్ వాటాను పాత భాగస్తుల మూలధన ఖాతాకు త్యాగ నిష్పత్తిలో క్రెడిట్ చేసినందుకు)			

3. కొత్త భాగస్తుడు గుడ్‌విల్ లో కొంత భాగాన్ని మాత్రమే నగదు లేదా ఆస్తులుగా తీసుకువచ్చినప్పుడు.

కొన్నిసార్లు కొత్త భాగస్తుడు గుడ్‌విల్ లో కొంత భాగాన్ని మాత్రమే నగదు లేదా ఆస్తులుగా తీసుకువస్తాడు. అటువంటి సందర్భాలలో, నగదు లేదా ఆస్తులు సంబంధిత ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. తీసుకురాని మొత్తం కొత్త భాగస్తుని మూలధన ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఈ మొత్తం పాత భాగస్తుల మూలధన ఖాతాకు క్రెడిట్ అవుతుంది. కింది విధంగా చిట్టా పద్దులను వ్రాయాలి.

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	నగదు / బ్యాంకు ఖాతా Dr.		xxx	
	కొత్త భాగస్తుల మూలధన ఖాతా Dr.		xxx	
	To పాత భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా (త్యాగం నిష్పత్తిలో)			xxx

ఉదాహరణ :22

అరవింద్ మరియు బాలాజీ 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. వారు అనిరుద్‌ను భాగస్వామ్యంలోకి చేర్చుకొన్నారు. కొత్త లాభాల పంపిణీ నిష్పత్తి 1:1:1 గా అంగీకరించారు. గుడ్‌విల్ యొక్క అనిరుధ్ వాటా విలువ ₹ 20,000, అందులో అతను ₹ 12,000 నగదు చెల్లించాడు. అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారని భావించి గుడ్‌విల్ కోసం అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 160 10-03-2022 14:06:43

జవాబు

త్యాగ నిష్పత్తి లెక్కింపు

త్యాగ నిష్పత్తి = పాత వాటా – కొత్త వాటా

అరవింద్ $= \frac{3}{5} - \frac{1}{3} = \frac{9-5}{15} = \frac{4}{15}$

బాలాజీ $= \frac{2}{5} - \frac{1}{3} = \frac{6-5}{15} = \frac{1}{15}$

కాబట్టి, త్యాగ నిష్పత్తి 4: 1

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	నగదు ఖాతా Dr.		12,000	
	అనిరుధ్ మూలధన ఖాతా Dr.		8,000	
	To అరవింద్ మూలధన ఖాతా (4/5)			16,000
	To బాలాజీ మూలధన ఖాతా (1/5)			4,000
	(అనిరుద్ గుడ్‌విల్ వాటా పాత భాగస్తుల మూలధన ఖాతాకు క్రెడిట్ చేసినందుకు)			

4. ఇప్పటికే ఉన్న గుడ్‌విల్

గుడ్‌విల్ ఇప్పటికే ఖాతా పుస్తకాలలో ఉంటే, ప్రవేశ సమయంలో భాగస్తులు నిర్ణయిస్తే, పాత లాభాల పంపిణీ నిష్పత్తిలో పాత భాగస్తుల మూలధన ఖాతా / కరెంట్ ఖాతాకు బదిలీ చేయడం ద్వారా దీన్ని రద్దు చేయవచ్చు. కింది చిట్టా పద్దులు వ్రాయాలి:

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	పాత భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా (పాత నిష్పత్తిలో) Dr.		xxx	
	To గుడ్‌విల్ ఖాతా			xxx
	(ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ ను రద్దు చేసినందుకు)			

ఉదాహరణ :23

సతీష్ మరియు సుధాన్ ఒక సంస్థలో భాగస్తులు. వారు 4:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటున్నారు. 2018 ఏప్రిల్ 1న, వారు శశిని భాగస్తులగా చేర్చారు. శశి ప్రవేశించిన తేదీన, సంస్థ పుస్తకాలలో గుడ్‌విల్ విలువ ₹ 35,000. అస్థిర మూలధన ఖాతా పద్ధతిలో నిర్వహించబడుతుందని అనుకోండి మరియు అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి. భాగస్తులు ఈ క్రింది నిర్ణయం తీసుకున్నారు.

(i) ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ మొత్తాన్ని రద్దు చేయండి.

(ii) ప్రస్తుతం ఉన్న గుడ్‌విల్‌లో ₹ 21,000 రద్దు చేయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 161 10-03-2022 14:06:43

జవాబు

(i) ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ మొత్తాన్ని రద్దు చేసినప్పుడు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2018	సతీష్ మూలధన ఖాతా (4/7)	Dr.		20,000	
ఏప్రిల్ 1	సుధాన్ మూలధన ఖాతా (3/7)	Dr.		15,000	
	To గుడ్‌విల్ ఖాతా				35,000
	(ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ రద్దు చేసినందుకు)				

(ii) ప్రస్తుతం ఉన్న గుడ్‌విల్‌లో ₹21,000 రద్దు చేసినప్పుడు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2018	సతీష్ మూలధన ఖాతా (21,000 x 4/7)	Dr.		12,000	
ఏప్రిల్ 1	సుధాన్ మూలధన ఖాతా (21,000 x 3/7)	Dr.		9,000	
	To గుడ్‌విల్ ఖాతా				21,000
	(ప్రస్తుత గుడ్‌విల్ ₹ 21,000 మేరకు రద్దు చేసినందుకు)				

మీకు తెలుసా?

క్రొత్త భాగస్తుడు పాత భాగస్తులకు ప్రైవేట్‌గా గుడ్‌విల్ చెల్లించినప్పుడు, భాగస్వామ్య సంస్థ యొక్క పుస్తకాలలో నమోదు చేయరు.

5.7 కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ఆధారంగా మూలధనాల సర్దుబాటు (Adjustment of capital on the basis of new profit sharing ratio)

కొన్నిసార్లు, పునర్నిర్మించిన సంస్థలో భాగస్తుల మూలధనాలు వారి కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తిలో ఉండాలని భాగస్తులు అంగీకరించవచ్చు. దీనికి రెండు పరిస్థితులు ఉండవచ్చు.

కొత్త భాగస్తులు తన లాభంలో వాటా ప్రకారం దామాషా మూలధనాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది. కొత్త భాగస్తుని మూలధనం పునర్నిర్మించిన సంస్థ మూలధనం ఆధారంగా లేదా పాత భాగస్తుల సంయుక్త మూలధనాల ఆధారంగా వారి లాభాల వాటా ప్రకారం లెక్కించబడుతుంది.

పాత భాగస్తులు వారి కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ప్రకారం తమ మూలధనాన్ని సర్దుబాటు చేసుకోవలసి ఉంటుంది. కొత్త భాగస్తులు వారి లాభ వాటా ప్రకారం మూలధనాన్ని తీసుకువచ్చినప్పుడు, పాత భాగస్తుల యొక్క మూలధనాన్ని కూడా లెక్కించాలి. ఇందులో, పాత భాగస్తుల మూలధన ఖాతాలో తక్కువ లేదా అధికంగా ఉంటే కరెంట్ ఖాతాల ద్వారా సర్దుబాటు చేస్తారు లేదా భాగస్తులు నగదు తీసుకురావచ్చు లేదా ఉపసంహరించుకోవచ్చు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 162 10-03-2022 14:06:43

అన్ని సర్దుబాటుతో లెక్కలు:

ఉదాహరణ :24

వెట్రీ మరియు రంజిత్ భాగస్తులు, వారు 3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. 2017 డిసెంబర్ 31 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి క్రింద విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			ఫర్నిచర్	25,000
వెట్రీ	30,000		సరుకు నిల్వ	20,000
రంజిత్	20,000	50,000	రుణగ్రస్తులు	10,000
రిజర్వు నిధి		5,000	చేతిలో నగదు	35,000
వివిధ రుణదాతలు		45,000	లాభనష్టాల ఖాతా (నష్టం)	10,000
		1,00,000		1,00,000

1.1.2018 న, వారు ఈ క్రింది ఏర్పాట్లతో సూర్యను తమ సంస్థలో భాగస్తుడుగా చేర్చుకుంటారు.

(i) సూర్య 1/4 లాభం వాటా నుండి ₹ 10,000 మూలధనంగా తీసుకువస్తాడు.

(ii) సరుకు విలువ 10% తక్కువగా అంచనా వేయబడింది.

(iii) రుణగ్రస్తులు ₹ 7,500 గా అంచనా వేయబడ్డారు.

(iv) ఫర్నిచర్ విలువ ₹ 40,000 గా మార్చబడుతుంది.

(v) చెల్లించవలసిన వేతనం ₹ 4,500 ఇంకా నమోదు కాలేదు.

భాగస్తుని ప్రవేశం తరువాత పునర్మూల్యాంకన ఖాతా, భాగస్తుల మూలధన ఖాతా మరియు సంస్థ యొక్క ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To సరుకు నిల్వ		2,000	by ఫర్నిచర్ ఖాతా	15,000
To రుణగ్రస్తుల ఖాతా		2,500		
To చెల్లించవలసిన వేతనాల ఖాతా		4,500		
To పునర్మూల్యాంకనపై లాభం పంపిణీ చేసిన మూలధన ఖాతా				
వెట్రీ (3/5)	3,600			
రంజిత్ (2/5)	2,400	**6,000**		
		15,000		15,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 163 10-03-2022 14:06:43

Dr. **భాగస్తుల మూలధన ఖాతాలు** **Cr.**

వివరాలు	వెట్రీ ₹	రంజిత్ ₹	సూర్య ₹	వివరాలు	వెట్రీ ₹	రంజిత్ ₹	సూర్య ₹
To లాభనష్టాల ఖాతా	6,000	4,000	-	By తెచ్చిన నిల్వ	30,000	20,000	-
To తేల్చిన నిల్వ	**30,600**	**20,400**	**10,000**	By రిజర్వు నిధి ఖాతా	3,000	2,000	-
				By పునర్మూల్యాంకన ఖాతా	3,600	2,400	-
				By బ్యాంకు ఖాతా	-	-	10,000
	36,600	24,400	10,000		36,600	24,400	10,000
				తెచ్చిన నిల్వ	30,600	20,400	10,000

2018 జనవరి1 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			ఫర్నిచర్	25,000	
వెట్రీ	30,600		కూడండి: పెరుగుదల	15,000	40,000
రంజిత్	20,400		సరుకు నిల్వ	20,000	
సూర్య	10,000	61,000	తీసివేయండి: తరుగుదల	2,000	18,000
వివిధ రుణదాతలు		45,000	రుణగ్రస్తులు	10,000	
చెల్లించవలసిన వేతనాలు		4,500	తీసివేయండి: తరుగుదల	2,500	7,500
			చేతిలో నగదు	35,000	
			కూడండి: సూర్య మూలధనం	10,000	45,000
		1,10,500			1,10,500

ఉదాహరణ :25

2018 మార్చి 31న రేఖా మరియు మేరీ ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	50,000
రేఖ	50,000		సరుకు నిల్వ	8,000
మేరీ	30,000	80,000	వివిధ రుణగ్రస్తులు	60,000
సాధారణ రిజర్వు		40,000	బ్యాంకులో నగదు	32,000
కార్మికుల పరిహార నిధి		10,000		
వివిధ రుణదాతలు		20,000		
		1,50,000		1,50,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 164 10-03-2022 14:06:43

రేఖ మరియు మేరీ ఇద్దరూ తమ లాభాలు మరియు నష్టాలను 3:1 నిష్పత్తిలో పంచుకుంటారు. వారు కవితను 1/4 వాటా కోసం భాగస్వామ్య సంస్థలో చేర్చుకోవడానికి వారు అంగీకరించారు, అది ఆమెకు పూర్తిగా రేఖా లాభం నుండి తీసుకొంటుంది.

కింది సర్దుబాట్లు అనుసరించబడతాయి:

(i) కవిత మూలధనంగా ₹ 20,000 తీసుకురావాలి. ఆమె గుడ్‌విల్ వాటా విలువ ₹ 4,000 గా అంచనా వేయబడింది. ఆమె గుడ్‌విల్ కోసం నగదు తీసుకురాలేదు.

(ii) భవనంపై 10% తరుగుదల తీసివేయండి .

(iii) సరుకు విలువ ₹ 6,000 గా తిరిగి అంచనా వేయబడుతుంది.

(iv) రుణగ్రస్తులపై 5% సంశయాత్మక బాకీల నిధిని ఏర్పాటు చేయండి.

భాగస్తుల ప్రవేశం తరువాత అవసరమైన ఆవర్జా ఖాతాలు మరియు ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	వివరాలు	₹	₹
To భవనాల ఖాతా	5,000	By పునర్మూల్యాంకనపై నష్టం పంపిణీ		
To సరుకు నిల్వ	2,000	రేఖ మూలధన ఖాతా (3/4)	7,500	
To రాని బాకీల నిధి ఖాతా	3,000	మేరీ మూలధన ఖాతా (1/4)	2,500	10,000
	10,000			10,000

Dr. **భాగస్తుల మూలధన ఖాతాలు** **Cr.**

వివరాలు	రేఖ ₹	మేరీ ₹	కవిత ₹	వివరాలు	రేఖ ₹	మేరీ ₹	కవిత ₹
To పునర్మూల్యాంకన ఖాతా	7,500	2,500	-	By తెచ్చిన నిల్వ	50,000	30,000	-
To రేఖ మూలధన ఖాతా (గుడ్‌విల్ వాటా)	-	-	4,000	By బ్యాంకు ఖాతా	-	-	20,000
				By సాధారణ రిజర్వు ఖాతా	30,000	10,000	-
				By కార్మికుల పరిహార నిధి ఖాతా	7,500	2,500	-
To తేల్చిన నిల్వ	**84,000**	**40,000**	**16,000**	By కవిత మూలధన ఖాతా (గుడ్‌విల్ వాటా)	4,000	-	-
	91,500	42,500	20,000		91,500	42,500	20,000
				తెచ్చిన నిల్వ	84,000	40,000	16,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 165 10-03-2022 14:06:43

2018 ఏప్రిల్ 1 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	50,000	
రేఖ	84,000		**తీసివేయండి:** తరుగుదల	5,000	45,000
మేరీ	40,000		సరుకు నిల్వ	8,000	
కవిత	16,000	1,40,000	**తీసివేయండి:** తరుగుదల	2,000	6,000
వివిధ రుణదాతలు		20,000	వివిధ రుణగ్రస్తులు	60,000	
			తీసివేయండి: రాని బాకీల నిధి	3,000	57,000
			బ్యాంకు (32,000+20,000)		52,000
		1,60,000			1,60,000

ఉదాహరణ :26

అమీర్ మరియు రాజా భాగస్తులు వారు 3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకొంటున్నారు. 31.12.2018 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			యంత్రాలు	60,000
అమీర్	80,000		ఫర్నిచర్	40,000
రాజా	70,000	1,50,000	రుణగ్రస్తులు	30,000
రిజర్వు నిధి		15,000	సరుకు నిల్వ	10,000
వివిధ రుణదాతలు		35,000	ముందుగా చెల్లించిన భీమా	40,000
			బ్యాంకులో నగదు	20,000
		2,00,000		2,00,000

రోహిత్‌ను క్రొత్త భాగస్తుడుగా చేర్చారు. భవిష్యత్ లాభాలలో తన 1/5 వాటా కోసం అతను మూలధనాన్ని ₹ 30,000 తీసుకువచ్చాడు. అతను తన గుడ్‌విల్ వాటా ₹ 10,000 గా తీసుకువచ్చాడు.

పునర్మూల్యాంకనం ఈ క్రింది విధంగా జరిగింది.

(i) సరుకు విలువను ₹ 14,000కు పెంచాలి.

(ii) ఫర్నిచర్‌పై 5% తరుగుదల తీసివేయండి.

(iii) యంత్రాల విలువ ₹ 80,000గా తిరిగి అంచనా వేయబడింది.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 166 10-03-2022 14:06:43

భాగస్తుని ప్రవేశం తరువాత అవసరమైన ఆవర్జా ఖాతాలు మరియు ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు

పునర్మూల్యాంకన ఖాతా

Dr. **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To ఫర్నిచర్ ఖాతా		2,000	By సరుకు ఖాతా	4,000
To పునర్మూల్యాంకనపై లాభం పంపిణీ			By యంత్రాల ఖాతా	20,000
అమీర్ మూలధన ఖాతా(3/5)	13,200			
రాజా మూలధన ఖాతా (2/5)	8,800	**22,000**		
		24,000		24,000

భాగస్తుల మూలధన ఖాతాలు

Dr. **Cr.**

వివరాలు	అమీర్ ₹	రాజా ₹	రోహిత్ ₹	వివరాలు	అమీర్ ₹	రాజా ₹	రోహిత్ ₹
To తేల్చిన నిల్వ	**1,08,200**	**88,800**	**30,000**	By తెచ్చిన నిల్వ	80,000	70,000	-
				By బ్యాంకు ఖాతా	-	-	30,000
				By రిజర్వు నిధి ఖాతా	9,000	6,000	-
				By పునర్మూల్యాంకన ఖాతా	13,200	8,800	-
				By *బ్యాంకు ఖాతా (గుడ్‌విల్ వాటా)	6,000	4,000	-
	1,08,200	88,800	30,000		1,08,200	88,800	30,000
				By తెచ్చిన నిల్వ	1,08,200	88,800	30,000

గమనిక: త్యాగ నిష్పత్తి ఇవ్వనందున మరియు క్రొత్త భాగస్తునియొక్క వాటా ఇచ్చారు. కావున పాత లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 3:2 త్యాగ నిష్పత్తి అని భావించి మరియు గుడ్‌విల్‌లో కొత్త భాగస్తుని వాటా పాత భాగస్తులకు తదనుగుణంగా పంపిణీ చేస్తారు.

బ్యాంకు ఖాతా

Dr. **Cr.**

తేదీ	వివరాలు	₹	తేదీ	వివరాలు	₹
	To తెచ్చిన నిల్వ	20,000		By తేల్చిన నిల్వ	**60,000**
	To రోహిత్ మూలధన ఖాతా	30,000			
	To అమీర్ మూలధన ఖాతా	6,000			
	To రాజా మూలధన ఖాతా	4,000			
		60,000			60,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 167 10-03-2022 14:06:43

2019 జనవరి 1 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			యంత్రాలు	60,000	
అమీర్	1,08,200		కూడండి: పెరుగుదల	20,000	80,000
రాజా	88,800		ఫర్నిచర్	40,000	
రోహిత్	30,000	2,27,000	తీసివేయండి: తరుగుదల	2,000	38,000
వివిధ రుణదాతలు		35,000	రుణగ్రస్తులు		30,000
			సరుకు నిల్వ	10,000	
			కూడండి: పెరుగుదల	4,000	14,000
			ముందుగా చెల్లించిన భీమా		40,000
			బ్యాంకులో నగదు		60,000
		2,62,000			2,62,000

ఉదాహరణ :27

వీణ మరియు పెర్ల్ ఒక సంస్థలో భాగస్తులు వారు 2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటున్నారు. 2018 మార్చి31 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	60,000
వీణ	60,000		యంత్రాలు	30,000
పెర్ల్	40,000	1,00,000	రుణగ్రస్తులు	20,000
సాధారణ రిజర్వు		30,000	సరుకు నిల్వ	10,000
కార్మికుల పరిహార నిధి		10,000	బ్యాంకులో నగదు	30,000
వివిధ రుణదాతలు		10,000		
		1,50,000		1,50,000

01-04-2018న కింది పరిస్థితులలో డెరిని భాగస్తురాలుగా చేర్చారు.

(ఎ) వీణ, పెర్ల్ మరియు డెరి మధ్య కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 5:3:2.

(బి) డెరి ₹ 30,000 మూలధనాన్ని తీసుకురావాలి.

(సి) సరుకు విలువను 20% తగ్గించాలి.

(డి) కార్మికుల పరిహార నిధిపై చెల్లించవలసినది ₹ 1,000.

(ఇ) నమోదు చేయని పెట్టుబడులు ₹ 11,000 పుస్తకాలలోకి తీసుకురావాలి.

(ఎఫ్) సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 30,000 గా అంచనా వేశారు. మరియు డెరి తన గుడ్‌విల్‌లో వాటా కొంత భాగాన్ని నగదుగా తీసుకువచ్చారు. డెరి గుడ్‌విల్‌తో తెచ్చిన మొత్తాన్ని పాత భాగస్తులు తీసుకున్నారు.

భాగస్తుని ప్రవేశం తరువాత అవసరమైన ఆవర్జా ఖాతాలు మరియు ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 168 10-03-2022 14:06:43

జవాబు

పునర్మూల్యాంకన ఖాతా

Dr. **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To సరుకు ఖాతా		2,000	పెట్టుబడుల ఖాతా	11,000
To పునర్మూల్యాంకనపై లాభం పంపిణీ				
వీణ మూలధన ఖాతా (2/3)	6,000			
పెర్ల్ మూలధన ఖాతా (1/3)	3,000	9,000		
		11,000		11,000

వీణ మరియు పెర్ల్ యొక్క పాత నిష్పత్తి = 2:1 అంటే, $\frac{2}{3}:\frac{1}{3}$

వీణ, పెర్ల్ మరియు డెరి యొక్క కొత్త నిష్పత్తి = 5:3:2 అనగా. $\frac{5}{10}:\frac{3}{10}:\frac{2}{10}$

త్యాగ వాటా = పాత వాటా - క్రొత్త వాటా

వీణ $= \frac{2}{3}-\frac{5}{10}=\frac{20-15}{30}=\frac{5}{30}$

పెర్ల్ $= \frac{1}{3}-\frac{3}{10}=\frac{10-9}{30}=\frac{1}{30}$

వీణ మరియు పెర్ల్ యొక్క త్యాగ నిష్పత్తి = 5:1

భాగస్తుల మూలధన ఖాతాలు

Dr. **Cr.**

వివరాలు	వీణ ₹	పెర్ల్ ₹	డెరి ₹	వివరాలు	వీణ ₹	పెర్ల్ ₹	డెరి ₹
To బ్యాంకు ఖాతా	5,000	1,000	-	By తెచ్చిన నిల్వ	60,000	40,000	-
To తేల్చిన నిల్వ	**92,000**	**56,000**	**30,000**	By బ్యాంకు ఖాతా	-	-	30,000
				By సాధారణ రిజర్వు ఖాతా	20,000	10,000	-
				By కార్మికుల పరిహార నిధి ఖాతా (10,000- 1,000)	6,000	3,000	-
				By పునర్మూల్యాంకన ఖాతా	6,000	3,000	-
				By *బ్యాంకు ఖాతా (గుడ్‌విల్ వాటా)	5,000	1,000	-
	97,000	57,000	30,000		97,000	57,000	30,000
				By తెచ్చిన నిల్వ	92,000	56,000	30,000

సంస్థ యొక్క గుడ్‌విల్ ₹ 30,000

డెరి యొక్క గుడ్‌విల్ = 30,000 × 2/10 = ₹ 6,000

వీణ మరియు పెర్ల్ వారి త్యాగ నిష్పత్తి 5:1 లో పంపిణీ చేయాలి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 169 10-03-2022 14:06:43

Dr. **బ్యాంకు ఖాతా** **Cr.**

వివరాలు	₹	వివరాలు	₹
To తెచ్చిన నిల్వ	30,000	By వీణ మూలధన ఖాతా	5,000
To డెరి మూలధన ఖాతా	30,000	By పెర్ల్ మూలధన ఖాతా	1,000
To వీణ మూలధన ఖాతా	5,000	By తేల్చిన నిల్వ	60,000
To పెర్ల్ మూలధన ఖాతా	1,000		
	66,000		66,000

2018 ఏప్రిల్ 1 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			భవనాలు		60,000
వీణ	92,000		యంత్రాలు		30,000
పెర్ల్	56,000		పెట్టుబడులు		11,000
డెరి	30,000	1,78,000	రుణగ్రస్తులు		20,000
కార్మికుల పరిహార నిధి			సరుకు నిల్వ	10,000	
(10,000-9,000)		1,000	**తీసివేయండి:** తరుగుదల	2,000	8,000
వివిధ రుణదాతలు		10,000	బ్యాంకులో నగదు		60,000
		1,89,000			1,89,000

గుర్తుంచుకోవలసిన అంశాలు

- క్రొత్త భాగస్తుని ప్రవేశం తరువాత, సంస్థ క్రొత్త ఒప్పందంతో పునర్నిర్మించబడుతుంది మరియు ప్రస్తుత ఒప్పందం రద్దు అవుతుంది.
- భాగస్తుని ప్రవేశంలో, సాధారణంగా భాగస్తుల పరస్పర హక్కులలో మార్పు ఉంటుంది. క్రొత్త భాగస్తుడు భవిష్యత్ లాభాలను పంచుకునే హక్కును మరియు సంస్థ యొక్క ఆస్తులను పంచుకునే హక్కును పొందుతాడు.
- సంస్థలో అతని / ఆమె ప్రవేశించిన తేదీ నుండి సంస్థ చర్యలకు క్రొత్త భాగస్తుడు బాధ్యత వహిస్తాడు.
- భాగస్తుని ప్రవేశంలో, ప్రవేశానికి ముందు సేకరించిన లాభాలు, పోగుపడిన నష్టాలు మరియు రిజర్వులు పాత నిష్పత్తిలో పాత భాగస్తులకు పంపిణీ చేస్తారు.
- ఒక భాగస్తుని సంస్థలో చేర్చుకున్నప్పుడు, ఆస్తులు మరియు అప్పులు తిరిగి అంచనా వేయాలి మరియు పునర్మూల్యాంకనపై లాభం లేదా నష్టాన్ని పాత నిష్పత్తిలో పాత భాగస్తులకు పంపిణీ చేయాలి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 170 10-03-2022 14:06:44

- ❖ భాగస్తుని ప్రవేశ సమయంలో క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తిని నిర్ణయించడం అవసరం ఎందుకంటే సంస్థ యొక్క భవిష్యత్తు లాభాలను పంచుకోవడానికి క్రొత్త భాగస్వామికి అర్హత ఉంది.
- ❖ క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి అంగీకరించకపోతే, భాగస్తులందరూ లాభనష్టాలను సమానంగా పంచుకుంటారు.
- ❖ క్రొత్త భాగస్తులు తమ లాభంలో కొంత భాగాన్ని క్రొత్త భాగస్తులకి అనుకూలంగా త్యాగం చేస్తారు. ఇప్పటికే పాత భాగస్తులు చేసిన త్యాగాన్ని భర్తీ చేయడానికి, క్రొత్త భాగస్తులు తీసుకువచ్చిన గుడ్‌విల్ త్యాగం చేసే పాత భాగస్తులకు త్యాగ నిష్పత్తిలో పంపిణీ చేస్తారు.
- ❖ త్యాగం నిష్పత్తి అంటే కొత్త భాగస్తులకి అనుకూలంగా పాత భాగస్తులు త్యాగం చేసిన లేదా ముందుగానే ఇచ్చే లాభం యొక్క నిష్పత్తి.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

NPHB9

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము

1. పునర్మూల్యాంకన ఖాతా ఒక

(అ) వాస్తవిక ఖాతా (ఆ) నామమాత్రపు ఖాతా

(ఇ) వ్యక్తిగత ఖాతా (ఈ) వ్యక్తిత్వం లేని ఖాతా

2. పునర్మూల్యాంకనలో, ఆస్తుల విలువ పెరుగుదలకు దారితీస్తుంది.

(అ) లాభం (ఆ) నష్టం (ఇ) ఖర్చు (ఈ) వీటిలో ఏదీ లేదు

3. ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకన పై లాభం లేదా నష్టం మూలధన ఖాతాకు పంపిణీ చేయబడుతుంది

(అ) పాత భాగస్తులు (ఆ) కొత్త భాగస్తులు

(ఇ) అందరు భాగస్తులు (ఈ) త్యాగం చేసే భాగస్తులు

4. పాత లాభం పంపిణీ నిష్పత్తి భాగస్తుని యొక్క క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి కంటే ఎక్కువగా ఉంటే, వ్యత్యాసం అంటారు

(అ) మూలధన నిష్పత్తి (ఆ) త్యాగం నిష్పత్తి

(ఇ) లాభ నిష్పత్తి (ఈ) వీటిలో ఏదీ లేదు

5. ప్రవేశ సమయంలో, క్రొత్త భాగస్తుడు తీసుకువచ్చిన గుడ్‌విల్ మూలధన ఖాతాలకు క్రెడిట్ చేయవచ్చు.

(అ) అందరు భాగస్తులు (ఆ) పాత భాగస్తులు

(ఇ) క్రొత్త భాగస్తులు (ఈ) త్యాగ భాగస్తులు

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 171 10-03-2022 14:06:44

6. భాగస్తుని ప్రవేశానికి సంబంధించి క్రింది వాటిలో ఏది సరియైనది కాదు

(అ) సాధారణంగా భాగస్తుల పరస్పర హక్కులు మారుతాయి.

(ఆ) మునుపటి సంవత్సరాల లాభాలు మరియు నష్టాలు పాత భాగస్తులకు పంపిణీ చేయాలి.

(ఇ) సంస్థ కొత్త ఒప్పందం ప్రకారం పునర్నిర్మించబడుతుంది

(ఈ) ప్రస్తుతం ఉన్న ఒప్పందం రద్దు చేయలేదు

7. జాబితా I ని జాబితా II తో సరిపోల్చండి మరియు క్రింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి సరియైన సమాధానం ఎంచుకోండి.

జాబితా I	జాబితా II
(i) త్యాగం నిష్పత్తి	1. పెట్టుబడి అస్థిర నిధి
(ii) పాత లాభం పంచుకునే నిష్పత్తి	2. సంచిత లాభం
(iii) పునర్మూల్యాంకన ఖాతా	3. గుడ్‌విల్
(iv) మూలధన ఖాతా	4. నమోదు చేయని అప్పు

సంకేతాలు:

	(i)	(ii)	(iii)	(iv)
(అ)	1	2	3	4
(ఆ)	3	2	4	1
(ఇ)	4	3	2	1
(ఈ)	3	1	2	4

8. సరిలేని ఒకదానిని ఎంచుకోండి

(అ) పునర్మూల్యాంకన లాభం (ఆ) సంచిత నష్టం

(ఇ) కొత్త భాగస్తుడు తీసుకువచ్చిన గుడ్‌విల్ (ఈ) పెట్టుబడి అస్థిర నిధి

9. జేమ్స్ మరియు కమల్ 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటున్నారు. వారు సునీలుకు 1/5 వాటా లాభాలను ఇచ్చే భాగస్తునిగా చేర్చారు. త్యాగ నిష్పత్తిని లెక్కించండి.

(అ) 1: 3 (ఆ) 3: 1 (ఇ) 5: 3 (ఈ) 3: 5

10. బాలాజీ మరియు కమలేష్ 2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. వారు భాగస్వామ్యానికి యోగేష్‌ను చేర్చారు. బాలాజీ, కమలేష్ మరియు యోగేష్ మధ్య క్రొత్త లాభం పంచుకునే నిష్పత్తి 3:1:1. బాలాజీ మరియు కమలేష్‌ల త్యాగ నిష్పత్తిని లెక్కించండి.

(అ) 1: 3 (ఆ) 3: 1 (ఇ) 2: 1 (ఈ) 1: 2

సమాధానం:

1. (ఆ)	**2.** (అ)	**3.** (అ)	**4.** (ఆ)	**5.**(ఈ)	**6.** (ఈ)	**7.** (ఆ)	**8.** (ఇ)	**9.** (ఇ)	**10.** (ఈ)

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 172 10-03-2022 14:06:44

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం అంటే ఏమిటి?
2. క్రొత్త భాగస్తుని ప్రవేశ సమయంలో సంస్థలో సేకరించిన లాభాలు మరియు నష్టాలు ఎలా పంపిణీ చేస్తారు?
3. త్యాగం నిష్పత్తి అంటే ఏమిటి?
4. క్రొత్త భాగస్తుని ప్రవేశ సమయంలో ఉన్న గుడ్‌విల్ రద్దు చేసేందుకు చిట్టా పద్దులు వ్రాయండి.
5. క్రింది వాటి నుండి పునర్మూల్యాంకన ఖాతాలో డెబిట్ లేదా క్రెడిట్ అవుతాయా అని పేర్కొనండి.

   (అ) ఆస్తులపై తరుగుదల (ఆ) నమోదు చేయని అప్పు

   (ఇ) చెల్లించాల్సిన ఖర్చుల ఏర్పాటు (ఈ) ఆస్తుల విలువ పెరుగుదల

III చిన్న సమాధానం ప్రశ్నలు

1. భాగస్తుని ప్రవేశ సమయంలో అవసరమైన సర్దుబాట్లు ఏమిటి?
2. ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనమునకు వ్రాయవలసిన చిట్టా పద్దులు ఏమిటి?
3. గుడ్‌విల్ అకౌంటింగ్ ప్రక్రియపై సంక్షిప్త గమనిక రాయండి.

IV అభ్యాసాలు

పంపిణీ కాని లాభాలు, రిజర్వులు మరియు నష్టాల పంపిణీ

1. అరుళ్ మరియు అనిత భాగస్తులు వారు 4:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. 31.3.2018, అజయ్ భాగస్తుడుగా చేర్చుకొన్నారు. ప్రవేశించిన తేదీన, సంస్థ యొక్క పుస్తకంలో ₹ 42,000 సాధారణ రిజర్వులు చూపించింది. సాధారణ రిజర్వులు పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

   (సమాధానం: అరుళ్: ₹ 24,000 (Cr.); అనిత: ₹ 18,000 (Cr.))

2. అంజలి మరియు నిత్య భాగస్తులు వారు 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకునే సంస్థ యొక్క భాగస్తులు. వారు 1.1.2018న వారు ప్రమీలను తమ భాగస్తులుగా చేర్చుకున్నారు. ఆ తేదీన, వారి ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు 40,000గా నష్టాన్ని కూడబెట్టినట్లు చూపించింది. భాగస్తుని ప్రవేశ సమయంలో పంపిణీ చేయని నష్టాన్ని పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

   (సమాధానం: లాభం మరియు నష్టం: అంజలి: ₹ 25,000 (Dr.); నిత్య: ₹ 15,000 (Dr.))

3. ఓవియ మరియు కావ్య 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకునే సంస్థలో భాగస్తులు. వారు అగల్యను భాగస్వామ్యంలోకి చేర్చుకున్నారు. 2019 మార్చి 31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 173 10-03-2022 14:06:44

2019 మార్చి 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు		₹	ఆస్తులు	₹
ములధాన ఖాతాలు			భవనాలు	40,000
ఓవియ	50,000		ప్లాంటు	50,000
కావ్య	40,000	90,000	ఫర్నిచర్	30,000
లాభనష్టాల వినియోగిత ఖాతా		40,000	రుణగ్రస్తులు	20,000
సాధారణ రిజర్వు		8,000	సరుకు నిల్వ	10,000
కార్మికుల పరిహార నిధి		12,000	బ్యాంకులో నగదు	20,000
వివిధ రుణదాతలు		20,000		
		1,70,000		1,70,000

పంపిణీ చేయని లాభాలను పంపిణీ చేయడానికి మరియు రిజర్వును పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

(సమాధానం: ఓవియ: ₹ 37,500; కావ్య: ₹ 22,500)

ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం

4. హరి, మాధవన్ మరియు కేశవన్ భాగస్తులు 5:3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటున్నారు. 2017 ఏప్రిల్ 1 నుండి, వాన్మతిని భాగస్వామ్యములో చేర్చారు మరియు క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 4:3:2:1 గా నిర్ణయించారు. ఈ కింది సర్దుబాట్లు చేయవలసి ఉంది.

   (ఎ) ప్రాంగణ విలువను ₹ 60,000 కు పెంచాలి.

   (బి) సరుకు నిల్వ ₹ 5,000, ఫర్నిచర్ ₹ 2,000 మరియు యంత్రాలను ₹ 2,500 తగ్గించాలి.

   (సి) చెల్లించవలసిన అప్పులు ₹ 500 ఏర్పాటు చేయాలి.

చిట్టా పద్దులు వ్రాసి, పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 50,000)

5. శీను మరియు శివ ఇద్దరూ భాగస్తులు తమ లాభాలు మరియు నష్టాలను 5:3 నిష్పత్తిలో పంచుకొంటారు. కౌసల్యను తమ క్రొత్త భాగస్తురాలుగా చేర్చేటప్పుడు వారు ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారు.

   (ఎ) భవనాల విలువను ₹ 40,000కు పెంచాలి.

   (బి) ఇప్పటి వరకు నమోదు చేయని ₹ 10,000 పెట్టుబడులను పుస్తకంలో నమోదు చెయ్యాలి.

   (సి) యంత్రాల విలువను ₹ 14,000, ఫర్నిచర్ ₹ 12,000 తగ్గించాలి.

   (డి) వివిధ రుణదాతలను ₹ 16,000 రద్దు చేయండి.

చిట్టా పద్దులు వ్రాసి, పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 40,000)

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 174 10-03-2022 14:06:44

6. సాయి మరియు శంకర్ భాగస్వాములు 5:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టి 31 డిసెంబర్, 2017 నాటికి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు			భవనాలు		34,000
సాయి	48,000		ఫర్నిచర్		6,000
శంకర్	40,000	88,000	పెట్టుబడులు		20,000
రుణదాతలు		37,000	రుణగ్రస్తులు	40,000	
చెల్లించవలసిన వేతనాలు		8,000	**తీసివేయండి :** రాని బాకీలు ఏర్పాటు	3,000	37,000
			వసూలు బిల్లులు		12,000
			సరుకు నిల్వ		16,000
			బ్యాంకు		8,000
		1,33,000			1,33,000

2017 డిసెంబర్ 31న, షణ్ముగం 1/4 వాటా లాభం కోసం భాగస్వామ్యంలో చేరాడు. అతను ఈ క్రింది సర్దుబాట్లతో మూలధనం ₹ 12,000 తీసుకువస్తాడు.

(ఎ) ఫర్నిచర్‌ను ₹ 5,000, భవనాన్ని ₹ 50,000లకు విలువ కట్టారు.

(బి) సంశయాత్మక బాకీల నిధి ఏర్పాటును ₹ 5,500కు పెంచాలి.

(సి) ₹ 6,000 నమోదు చేయని పెట్టుబడిని లెక్కలోకి తీసుకురావాలి.

(డి) నమోదు చేయని ₹ 2,500 విలువైన అప్పులు నమోదు చేయాలి.

చిట్టా పద్దులు వ్రాసి భాగస్తుల యొక్క పునర్మూల్యాంకన ఖాతా మరియు మూలధన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 16,000; మూలధన ఖాతాలు: సాయి: ₹ 58,000(Cr.), శంకర్: ₹ 46,000 (Cr.); షణ్ముగం: ₹ 12,000 (Cr.)

7. అమల్ మరియు విమల్ ఇద్దరూ భాగస్వామ్య సంస్థలో భాగస్తులు. వారు 7:5 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. 2019 మార్చి 31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు			భూమి	80,000
అమల్	70,000		ఫర్నిచర్	20,000
విమల్	50,000	1,20,000	సరుకు నిల్వ	25,000
వివిధ రుణదాతలు		30,000	రుణగ్రస్తులు	30,000
లాభనష్టాల ఖాతా		24,000	బ్యాంకు	19,000
		1,74,000		1,74,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 175 10-03-2022 14:06:44

1.4.2018న నిర్మల్‌ను క్రింది సర్దుబాట్లకు లోబడి భవిష్యత్ లాభంలో 1/3 వాటా కోసం ₹ 30,000 మూలధనంతో క్రొత్త భాగస్తుడుగా చేర్చారు:

(ఎ) సరుకు నిల్వ విలువను ₹ 5,000గా తగ్గించాలి.

(బి) సంశయాత్మక (రాని) బాకీల నిధి ₹ 3,000 ఏర్పాటు చేయాలి.

(సి) భూమి విలువను ₹ 20,000గా పెంచాలి.

భాగస్తుని ప్రవేశం తరువాత భాగస్తుల పునర్మూల్యాంకన ఖాతా మరియు మూలధన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ...12,000; మూలధన ఖాతాలు: అమల్ ₹ 91,000 (Cr.), విమల్ ₹ 65,000 (Cr.), నిర్మల్ ₹ 30,000 (Cr.))

త్యాగ నిష్పత్తి మరియు క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కించుట

8. ప్రవీణ మరియు ధాన్య అనే ఇద్దరు భాగస్తులు 7:3 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. వారు మాలినిని భాగస్వామ్యానికి చేర్చారు. ప్రవీణ, ధాన్య మరియు మాలినిలకు క్రొత్త నిష్పత్తి 5: 2: 3. త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: త్యాగ నిష్పత్తి 2: 1)

9. అనంత్ మరియు సుమన్ భాగస్తులు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. వారు 1/5 వాటా కోసం చరణ్‌ను భాగస్తుడుగా చేర్చారు. అతను ఆనంద్ నుండి మొత్తం వాటాను అందుకున్నాడు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 2:2:1; త్యాగ నిష్పత్తి 1: 0)

10. రాజా మరియు రవి అనే ఇద్దరు భాగస్తులు 3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. లాభాల వాటా కోసం వారు రామ్‌ను భాగస్తుడుగా చేర్చారు. రామ్‌కు రాజా నుండి 1/20 వాటా, రవి నుండి 4/20 వాటా లభిస్తుంది. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 11: 4: 5; త్యాగ నిష్పత్తి 1: 4)

11. విమల మరియు కమల ఇద్దరు భాగస్తులు 4:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకున్నారు. వినిత భాగస్వామ్యంలోకి ప్రవేశించింది మరియు ఆమె విమల నుండి 1/14 వాటా మరియు కమల నుండి 1/14 వాటా లభిస్తుంది. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 7: 5: 2; త్యాగ నిష్పత్తి 1:1)

12. గోవింద్ మరియు గోపాల్ భాగస్వామ్య సంస్థలో భాగస్తులు 5:4 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. వారు రహీమ్‌ను భాగస్తుడుగా చేర్చారు. గోవింద్ తన వాటాలో 2/9, గోపాల్ తన వాటాలో 1/9 ను రహీమ్ కోసం త్యాగం చేశారు. కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 35:32:14; త్యాగం నిష్పత్తి 5:2)

13. ప్రేమ మరియు చంద్ర 5:3 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. హేమను భాగస్తురాలుగా చేర్చుకొన్నారు. ప్రేమ ఆమె వాటాలో 1/8 ను, చంద్ర తన వాటాలో 1/8 ను హేమకు త్యాగం చేశారు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 35: 21: 8; త్యాగం నిష్పత్తి 5: 3)

14. కార్తీక్ మరియు కణ్ణన్ లాభాలను సమానంగా పంచుకునే భాగస్తులు. లాభాల వాటాలో 1/4 కోసం వారు కైలాష్‌ను భాగస్తుడుగా చేర్చారు. కైలాష్ తన వాటాను పాత భాగస్తుల నుండి 7: 3 నిష్పత్తిలో పొందుతాడు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 13:17:10; త్యాగ నిష్పత్తి 7: 3)

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 176 10-03-2022 14:06:44

15. సెల్వం మరియు సెంథిల్ ఇద్దరూ 2:3 నిష్పత్తిలో లాభం పంచుకునే భాగస్తులు. శివను లాభంలో 1/5 వాటాతో సంస్థలో చేర్చారు. శివ ఈ వాటాను సెల్వం మరియు సెంథిల్ ఇద్దరి నుండి సమానంగా పొందుతాడు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 3:5:2; త్యాగ నిష్పత్తి 1:1)

16. మాలా మరియు అనిత ఇద్దరూ భాగస్తులు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. మెర్సీ 1/5 వాటా లాభాల వద్ద భాగస్వామ్యంలో చేరింది. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 12:8:5; త్యాగ నిష్పత్తి 3: 2)

17. అంబికా, ధరణి మరియు పద్మ అను ముగ్గురు భాగస్తులు భాగస్వామ్యంలో భాగస్తులు. ముగ్గురు 5:3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. వారు సంయుక్తంగా రమ్యకు 25% లాభం పొందడానికి అనుమతించారు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు త్యాగ నిష్పత్తి లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 15:9:6:10; త్యాగ నిష్పత్తి 5:3:2)

గుడ్‌విల్ సర్దుబాటు

18. అపర్ణ మరియు ప్రియ అనే భాగస్తులు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. బృందా సంస్థ లాభాలలో 1/5 వాటా ఇచ్చి అనుమతించారు మరియు ఆమె ... 10,000 గుడ్‌విల్ వాటాగా నగదును తెచ్చింది. వారు అస్థిర మూలధన పద్ధతిలో నిర్వహిస్తారు మరియు భాగస్తులు తమ గుడ్‌విల్ వాటా మొత్తాన్ని తీసుకొంటారు. గుడ్‌విల్ సర్దుబాటు చేయడానికి అవసరమైన చిట్టా పద్దులు నమోదు చేయండి.

(సమాధానం: గుడ్‌విల్ వాటా: అపర్ణ: ₹ 6,000; ప్రియ: ₹ 4,000)

19. దీపక్, సెంథిల్ మరియు సంతోష్ లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకొనే భాగస్తులు. భవిష్యత్ లాభాలలో 1/3 వాటా ఇచ్చి వారు జెరాల్డ్‌ను భాగస్వామ్యంలోకి తీసుకొన్నారు. సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 45,000 మరియు జెరాల్డ్ తన గుడ్‌విల్ వాటా నగదుగా తీసుకువచ్చాడు. ఇప్పటికే ఉన్న భాగస్తులు తమ గుడ్‌విల్ వాటాలో సగం మొత్తాన్ని ఉపసంహరించుకుంటారు. అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారని భావించి అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: గుడ్‌విల్ వాటా: దీపక్: ₹ 5,000; సెంథిల్: ₹ 5,000; సంతోష్: ₹ 5,000)

20. మాలతి మరియు శోభన ఇద్దరూ భాగస్తులు 5:4 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటున్నారు. వారు లాభంలో 1/3 వాటా కోసం జయశ్రీను భాగస్వామ్యంలోకి ప్రవేశిస్తారు. జయశ్రీ తన గుడ్‌విల్ వాటాకు ₹ 6,000 నగదు చెల్లించింది. క్రొత్త నిష్పత్తి 3:2:1. స్థిర మూలధన పద్ధతిలో నిర్వహించబడుతున్నందున, అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: గుడ్‌విల్ వాటా: మాలతి కరెంటు ఖాతా: ₹ 2,000; శోభన కరెంటు ఖాతా ₹ 4,000)

21. అను మరియు అరుళ్ ఒక సంస్థలో భాగస్తులు 4:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటున్నారు. లాభాలలో 2/5 వాటా కోసం మనోను సంస్థలో చేర్చుకోవాలని వారు నిర్ణయించారు. ప్రవేశ తేదీన సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 25,000. మనో తన గుడ్‌విల్ వాటా కోసం నగదు తీసుకురాలేదు. అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారు అని భావించి గుడ్‌విల్‌కు అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: గుడ్‌విల్ వాటా : అను: ₹ 8,000; అరుళ్: ₹ 2,000)

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 177 10-03-2022 14:06:44

22. వరుణ్ మరియు భరత్ 5:4 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. వారు దామును భాగస్వామ్యంలోకి చేర్చుకొన్నారు. క్రొత్త లాభాల పంపిణీ నిష్పత్తి 1:1:1గా అంగీకరించారు. దాము యొక్క గుడ్‌విల్ వాటా విలువ ₹ 15,000, అందులో అతను ₹ 10,000 నగదు చెల్లించాడు. అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారని భావించి గుడ్‌విల్ కోసం అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: గుడ్‌విల్ వాటా: వరుణ్: ₹10,000; భరత్ ₹ 5,000)

23. శ్యామ్ మరియు జోస్ ఒక సంస్థలో భాగస్తులు. వారు 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటున్నారు. 2018 ఏప్రిల్ 1న, వారు జోయెల్‌ను భాగస్తులుగా చేర్చారు. జోయెల్ ప్రవేశించిన తేదీన, సంస్థ పుస్తకాలలో గుడ్‌విల్ విలువ ₹ 30,000. అస్థిర మూలధన ఖాతా పద్ధతిలో నిర్వహించబడుతుందని అనుకోండి మరియు అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి. భాగస్తులు ఈ క్రింది నిర్ణయం తీసుకున్నారు.

(ఎ) ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ మొత్తాన్ని రద్దు చేయండి.

(బి) ప్రస్తుతం ఉన్న గుడ్‌విల్‌లో ₹ 20,000 రద్దు చేయండి.

(సమాధానం: గుడ్‌విల్: (ఎ) శ్యామ్ ₹ 18,000 (Dr); జోస్ ₹ 12,000 (Dr)
(బి) శ్యామ్ ₹ 12,000 (Dr); జోస్ ₹ 8,000 (Dr))

అన్ని సర్దుబాట్లతో లెక్కలు

24 రాజన్ మరియు సెల్వ భాగస్తులు. వారు 3:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 2017, మార్చి 31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు			భవనాలు	25,000
రాజన్	30,000		ఫర్నిచర్	1,000
సెల్వ	16,000	46,000	సరుకు నిల్వ	20,000
సాధారణ రిజర్వు		4,000	రుణగ్రస్తులు	16,000
రుణదాతలు		37,500	వసూలు బిల్లులు	3,000
			బ్యాంకులో నగదు	12,500
			లాభనష్టాల ఖాతా	10,000
		87,500		87,500

1.4.2017న, వారు ఈ క్రింది ఏర్పాట్లతో గణేషన్‌ను తమ సంస్థలో భాగస్తుడుగా చేర్చుకుంటారు.

(i) గనేషణ్ 1/5 లాభం వాటా నుండి ₹ 10,000 మూలధనంగా తీసుకువస్తాడు.

(ii) సరుకు నిల్వ మరియు ఫర్నిచర్ పై 10% తగ్గించాలి, సంశయాత్మక బాకీలకు రుణగ్రస్తులపై 5% రిజర్వు ఏర్పాటు చెయ్యాలి .

(iii) భవనాల విలువ 20% పెంచాలి.

భాగస్తుని ప్రవేశం తరువాత పునర్మూల్యాంకన ఖాతా, భాగస్తుల మూలధన ఖాతా మరియు సంస్థ యొక్క ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

((సమాధానం: పునర్మూల్యాంకనం లాభం: ₹ 2,100; మూలధన ఖాతాలు: రాజన్: ₹ 27,075;
సెల్వ: ₹15,025; గణేశన్: ₹10,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹89,600)

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 178 10-03-2022 14:06:44

25. సుందర్ మరియు సురేష్ 3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకునే భాగస్తులు. 2017 జనవరి 1 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	40,000
సుందర్	30,000		ఫర్నిచర్	13,000
సురేష్	20,000	50,000	సరుకు నిల్వ	25,000
రుణదాతలు		50,000	రుణగ్రస్తులు	15,000
సాదారణ రిజర్వు		10,000	వసూలు బిల్లులు	14,000
కార్మిక పరిహార నిధి		15,000	బ్యాంకు	18,000
		1,25,000		1,25,000

క్రింది నిబంధనలపై లాభాలలో 1/4 వాటా కోసం సుకుమార్‌ను భాగస్వామ్యంలోకి చేర్చాలని వారు నిర్ణయించుకున్నారు:

(ఎ) సుకుమార్ ₹ 30,000 మూలధనంగా తీసుకురావాలి. అతని గుడ్‌విల్ వాటా విలువ ₹ 5,000 గా అంచనా వేయబడింది. అతను గుడ్‌విల్ కోసం నగదు తీసుకురాలేదు.

(బి) సరుకు నిల్వ విలువ ₹ 20, 000గా అంచనా వేయబడింది.

(సి) ఫర్నిచర్‌పై ₹ 2,000 తరుగుదల తీసివేయండి.

(డి) భవనం విలువ 20% తరుగుదల తీసివేయండి.

భాగస్తుల ప్రవేశం తరువాత అవసరమైన ఆవర్జా ఖాతాలు మరియు ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన నష్టం: ₹15,000; మూలధన ఖాతాలు: సుందర్: ₹ 39,000, సురేష్ ₹ 26,000, సుకుమార్ ₹ 25,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 1,40, 000)

26. 1.1.2017 నాటి జేమ్స్ మరియు జస్టినా యొక్క ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది వారు లాభ నష్టాలను సమానంగా పంచుకొంటారు:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	70,000
జేమ్స్	40,000		సరుకు నిల్వ	30,000
జస్టినా	50,000	90,000	రుణగ్రస్తులు	20,000
రుణదాతలు		35,000	బ్యాంకు	15,000
రిజర్వు నిధి		15,000	ముందుగా చెల్లించిన భీమా	5,000
		1,40,000		1,40,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 179 10-03-2022 14:06:44

పై తేదీన, బాలన్ భవిష్యత్ లాభాలలో 1/5 వాటాతో భాగస్వామిగా చేరాడు. అతని ప్రవేశానికి ఈ క్రింది నిబంధనలున్నవి.

(i) బాలన్ ₹ 25,000 మూలధనంగా తీసుకురావాలి.

(ii) అతని గుడ్‌విల్ వాటా ₹ 10,000 మరియు అతను దానిని నగదుగా తెస్తాడు.

(iii)ఆస్తులను ఈ క్రింది విధంగా విలువ కట్టడమైనది:

భవనం ₹ 80,000; రుణగ్రస్తులు ₹ 18,000; సరుకు నిల్వ ₹ 33,000

భాగస్తుని ప్రవేశం తరువాత అవసరమైన ఆవర్జా ఖాతాలు మరియు ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 11, 000; మూలధన ఖాతాలు: జేమ్స్: ₹ 58, 000; జస్టినా: ₹ 68, 000; బాలన్: ₹ 25,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 1,86,000)

27. అన్బు మరియు శంకర్ 3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకునే వ్యాపారంలో భాగస్తులు. 31.03.2018న భాగస్తుల ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			కంప్యూటర్	40,000
అన్బు	4,00,000		మోటార్ కారు	1,60,000
శంకర్	3,00,000	7,00,000	సరుకు నిల్వ	4,00,000
లాభ నష్టాల ఖాతా		1,20,000	రుణగ్రస్తులు	3,60,000
రుణదాతలు		1,20,000	బ్యాంకు	40,000
కార్మికుల పరిహార నిధి		60,000		
		10,00,000		10,00,000

క్రింది వివరాల ఆధారంగా రాజేష్‌ను 1/5 వాటాకు భాగస్తునిగా చేర్చారు

(i) సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 75,000గా అంచనా వేశారు మరియు రాజేష్ తన గుడ్‌విల్‌లో వాటా కొంత భాగాన్ని నగదుగా తీసుకువచ్చారు.

(ii) రాజేష్ తన ములధనంగా ₹ 1,50,000 తీసుకురావాలి.

(iii)మోటారు కారు విలువ ₹ 2,00,000; సరుకు నిల్వ ₹ 3,80,000 మరియు రుణగ్రస్తులు ₹ 3,50,000గా విలువ కట్టారు.

(iv)కార్మికుల పరిహార నిధిపై చెల్లించవలసినది ₹ 10,000

(v) నమోదు చేయని పెట్టుబడులు ₹ 5,000 పుస్తకాలలోకి తీసుకురావాలి.

రాజేష్ ప్రవేశం తరువాత పునర్మూల్యాంకన ఖాతా, మూలధన ఖాతాలు మరియు ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 15,000; మూలధన ఖాతాలు: అన్బు: ₹ 5,20,000; శంకర్: ₹ 3,80,000; రాజేష్: ₹ 1,50,000; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 11,80,000)

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 180 10-03-2022 14:06:44

విద్యార్థుల కార్యాచరణ 5.3

క్రింది లావాదేవీలను చదవండి మరియు విశ్లేషించండి. క్రింది పట్టికలో ఆస్తి లేదా అప్పులను పూరించండి ✓ తగిన వరుసలో ఉంచండి. మొదటి రెండు లావాదేవీలు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

(1) సరుకు నిల్వ విలువను ₹ 2,500 నుండి ₹ 3,000 వరకు తిరిగి అంచనా వేయాలి.

(2) భవనం ₹ 2,00,000 నుండి ₹ 1,60,000 వరకు తిరిగి అంచనా వేయబడింది.

(3) రుణదాతల నుండి డిస్కౌంట్ పొందవచ్చు కాబట్టి రుణదాతలు ₹ 2,000 నుండి ₹ 1,800 వరకు తిరిగి అంచనా వేయబడింది.

(4) ఫర్నిచర్ విలువ ₹ 2,000 తగ్గించబడింది.

(5) చెల్లించాల్సిన వేతనాలపై ₹1 ,000 ఏర్పాటు చేయండి.

(6) వాహనం ₹ 28,000 నుండి ₹ 20,000గా తిరిగి అంచనా వేయబడింది.

(7) చెల్లించాల్సిన జీతం ₹ 10,000 గా సృష్టించబడింది.

(8) సంశయాత్మక బాకీల నిధి కోసం ₹ 1,000 ఏర్పాటు చేయాలి.

(9) భూమి విలువ ₹ 2,00,000 నుండి ₹ 2,50,000 వరకు అంచనా వేయబడింది.

(10) ఫిట్టింగులను ₹ 20,000 నుండి ₹ 22,000 వరకు తిరిగి అంచనా వేయబడింది.

లావాదేవి సంఖ్య	ఆస్తి/అప్పు	పెరుగుదల	తరుగుదల	పునర్మూల్యాంకన ఖాతా డెబిట్	పునర్మూల్యాంకన ఖాతా క్రెడిట్
1	ఆస్తి	✓			✓
2	ఆస్తి		✓	✓	
3					
4					
5					
6					
7					
8					
9					
10					

పై కార్యాచరణ నుండి మీరు దేనిని నిర్ణయిస్తారు? క్రింద పట్టికను నింపడం ద్వారా మీ అవగాహనను తెలియజేయండి. తగిన పెట్టెలో పెరుగుదల లేదా తరుగుదల రాయండి. ఒక పెట్టె ఉదాహరణగా నింపబడుతుంది.

పునర్మూల్యాంకన ఖాతా	డెబిట్	క్రెడిట్
ఆస్తి	తగ్గుదల	?
అప్పు	?	?

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 181 10-03-2022 14:06:44

సందర్భ పరిశీలన సీత మరియు సుమతి నగరంలోని రద్దీగా ఉన్న ప్రాంతంలో భాగస్వామ్య ప్రాతిపదికన రెస్టారెంట్‌ను ప్రారంభించారు. రెస్టారెంట్ దాని అద్భుతమైన వినియోగదారుల సేవ మరియు నాణ్యమైన ఆహారంతో ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షించింది. రెస్టారెంట్ రెండవ సంవత్సరం చివరి నుండి లాభం పొందడం ప్రారంభించింది. ఐదు సంవత్సరాల తరువాత వారు మరొక రెస్టారెంట్ శాఖను తెరిచి వ్యాపారాన్ని విస్తరించాలని ప్రణాళిక వేశారు. వారి స్నేహితులలో ఒకరైన సూసన్ మార్కెటింగ్‌లో నైపుణ్యాలను కలిగి ఉన్నారు. కాబట్టి సీత మరియు సుమతి మరియు సూసన్ పరస్పరం భాగస్వామ్యంలో చేరడానికి అంగీకరించారు. కానీ, సంస్థకు భాగస్వామ్య ఒప్పందం లేదు. ప్రవేశ సమయంలో, ఆస్తులు మరియు అప్పులు తిరిగి అంచనా వేయబడ్డాయి. భాగస్తులు తమకంటూ ఒక గుడ్‌విల్ సృష్టించారు. త్వరలో సూసన్ తన మార్కెటింగ్ నైపుణ్యాలతో వారి సమీపంలోని కార్యాలయంలోని ఉద్యోగులందరికి ఆహారాన్ని సరఫరా చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీనివల్ల సంస్థకు ఎక్కువ లాభం వచ్చింది.

కింది వాటి గురించి చర్చించండి:

1. సీత మరియు సుమతిలకు భాగస్వామ్య ఒప్పందం ఉండాలని మీరు అనుకుంటున్నారా?
2. భాగస్వామ్య ఒప్పందం లేనప్పుడు, ఏమి చేయాలి?
3. ఇప్పటికే ఉన్న సంస్థలో సూసన్ చేరినప్పుడు చేయవలసిన అకౌంటింగ్ సర్దుబాట్లు ఏమిటి?
4. ఒక సంస్థ తమకంటూ సృష్టించిన గుడ్‌విల్‌ని పుస్తకాలలో నమోదు చేయగలదా?
5. పునర్మూల్యాంకన లాభంపై సుసాన్ వాటాను ఆశించాడు. ఆమెకు వాటా రావడం సాధ్యమేనా?
6. సుసాన్ కొత్త ఒప్పందంపై కమిషన్ను చెల్లించమనికోరాడు. మీరు దీన్ని అంగీకరిస్తున్నారా?

మరింత అన్వేషించడానికి

భాగస్తులు వ్యాపారంలో శాశ్వతంగా కొనసాగించడం తప్పనిసరి కాదా? ఏదైనా ఒక భాగస్వామి భాగస్వామ్యాన్ని విడిచిపెడితే ఏమి జరుగుతుంది? భాగస్వామ్యం పనిచేయడం ఆగిపోతుందా?

పరిశీలనా గ్రంథాలు Reference

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. R L Gupta and V K Gupta, Financial Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. S P Jain and K L Narang, Advanced Accountancy Vol – I, 2016, Kalyani Publishers, New Delhi.
4. Dalston L Cecil and Jenitra L Merwin, Financial Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.
5. Fundamentals of Accounting, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

12th_Accountancy_Telugu_Meduim_Unit_5.indd 182 10-03-2022 14:06:44

యూనిట్

6

భాగస్తుని విరమణ మరియు మరణము

RETIREMENT AND DEATH OF A PARTNER

విషయ సూచిక

భాగస్తుని విరమణ

6.1 పరిచయం

6.2 భాగస్తుని విరమణ సమయంలో అవసరమైన సర్దుబాట్లు

6.3 పంపిణీ చేయని లాభాలు, రిజర్వులు మరియు నష్టాల పంపిణీ

6.4 ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం

6.5 క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ధి నిష్పత్తిని లెక్కించడం

6.6 గుడ్‌విల్ సర్దుబాటు

6.7 విరమణ తేదీ వరకు ప్రస్తుత సంవత్సరం లాభనష్టాల సర్దుబాటు

6.8. విరమించే భాగస్తునికి చెల్లించాల్సిన మొత్తాన్ని పరిష్కరించడం

భాగస్తుని మరణం

6.9 భాగస్తుని మరణంపై సర్దుబాట్లు అవసరం

గుర్తుచేసుకోవలసిన అంశాలు

భాగస్తుని విరమణ మరియు మరణం గూర్చి నేర్చుకోవడానికి ముందు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి:

- భాగస్వామ్య సంస్థ యొక్క అర్థం మరియు లక్షణాలు
- భాగస్వామ్య ఒప్పందం
- భాగస్తుల మూలధన ఖాతాలు
- గుడ్‌విల్ మూల్యాంకనం

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులను ప్రస్తావించడానికి

- భాగస్తుని విరమణ మరియు మరణించిన సమయంలో చేపట్టే అకౌంటింగ్ పద్ధతిని అర్థం చేసుకోవడం
- భాగస్తుని విరమణ మరియు మరణించిన సమయంలో భాగస్వామ్య ఖాతాలను తయారు చేయడం

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- భాగస్తుని విరమణ
- లబ్ధి నిష్పత్తి
- కార్యనిర్వాహకుడు ఖాతా

I3YMS

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 183 10-03-2022 14:25:05

భాగస్తుని విరమణ (RETIREMENT OF A PARTNER)

6.1 పరిచయం (Introduction)



విద్యార్థుల కార్యాచరణ 6.1

భాగస్తుడు భాగస్వామ్య సంస్థను విడిచిపెట్టడానికి గల ఏదైనా మూడు కారణాల గురించి ఆలోచించండి.

భాగస్వామ్య సంస్థ నుండి భాగస్తుడు వెళ్ళిపోవడాన్ని విరమణ అంటారు. భాగస్తుడు అనారోగ్యం, వృద్ధాప్యం, వేరే మంచి అవకాశం, ఇతర భాగస్తులతో విభేదాలు వంటి కారణాలతో విరమించవచ్చు. భాగస్తుని విరమణతో ప్రస్తుతం ఉన్న ఒప్పందం రద్దవుతుంది. మిగిలిన భాగస్తులు సంస్థను పునర్నిర్మించి క్రొత్త ఒప్పందంతో భాగస్వామ్య సంస్థను కొనసాగిస్తారు. ఏ భాగస్తుడైతే సంస్థ నుంచి విరమించుకొంటాడో అతనిని భాగస్వామిని బయటకు వెళ్ళే భాగస్తుడు లేదా విరమించే భాగస్తుడు అంటారు.

భారతీయ భాగస్వామ్యం చట్టం, 1932 లోని సెక్షన్ 32 (1) ప్రకారం భాగస్తుడు సంస్థ నుండి క్రింది విధంగా విరమించవచ్చు.

(ఎ) మిగతా భాగస్వాములందరి సమ్మతితో,

(బి) భాగస్వాములు వ్యక్తపరచు ఒప్పందానికి అనుగుణంగా, లేదా

(సి) ఇష్టప్రకారం భాగస్వామ్యం నుండి విరమించాలంటే మిగతా భాగస్వాములందరికీ లిఖితపూర్వకంగా నోటీసు ఇచ్చి.

విరమణ చేసిన భాగస్వామి తన విరమణ తేదీ వరకు సంస్థ యొక్క అన్ని చర్యలకు బాధ్యత వహిస్తాడు. విరమణ చేసిన తరువాత సంస్థ చేసిన చర్యలకు విరమణ చేసిన భాగస్వామి సంస్థ నుండి తన విరమణ గురించి బహిరంగ నోటీసు ఇవ్వడం అవసరం. మిగిలిన భాగస్వాములు విరమణ చేసిన భాగస్వామికి చెల్లించాల్సిన బాకీ మొత్తాన్ని పరిష్కరించాలి.

6.2 భాగస్తుని విరమణపై అవసరమైన సర్దుబాట్లు (Adjustments required on retirement of a partner)

భాగస్తుని విరమణ తరువాత, సాధారణంగా కొనసాగుతున్న భాగస్వాముల పరస్పర హక్కులు మారుతాయి. సంస్థ నుండి విరమణ చేసిన తేదీ వరకు సంస్థ చర్యలకు విరమణ భాగస్తుడు బాధ్యత వహిస్తాడు. అందువల్ల, అతను విరమణ చేసిన తేదీ వరకు పంపిణీ చేయని లాభాలు, నష్టాలు మరియు రిజర్వులను భాగస్తులందరికీ పంపిణీ చేయాలి. ఆస్తులు మరియు అప్పులు పునర్మూల్యాంకనం చేయాలి, పునర్మూల్యాంకనంపై లాభం లేదా నష్టాన్ని భాగస్తులందరికీ పంపిణీ చేయాలి. భాగస్తుని విరమణ సమయంలో ఈ క్రింది సర్దుబాట్లు అవసరం:

(1) పంపిణీ చేయని లాభాలు, రిజర్వులు మరియు నష్టాల పంపిణీ

(2) ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం

(3) కొత్త లాభానష్టాల పంపిణి నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తిని కనుగొనడం

(4) గుడ్‌విల్ కోసం సర్దుబాటు

(5) విరమణ తేదీ వరకు ప్రస్తుత సంవత్సరం లాభం లేదా నష్టాల సర్దుబాటు

(6) విరమణ చేసిన భాగస్తునికి చెల్లించాల్సిన మొత్తాన్ని పరిష్కరించడం

విద్యార్థి గమనిక: లాభనష్టాల పంపిణీ నిష్పత్తిని నిర్ణయించడం మరియు విరమణ చేసిన భాగస్వామికి చెల్లించాల్సిన మొత్తాన్ని పరిష్కరించడం తప్ప మిగిలిన సర్దుబాట్లన్నీ భాగస్తుని ప్రవేశంపై చేయాల్సిన సర్దుబాట్లతో పోలి ఉంటుంది.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 184 10-03-2022 14:25:06

6.3 పంపిణీ చేయని లాభాలు, రిజర్వులు మరియు నష్టాల పంపిణీ (Distribution of accumulated profits, reserves and losses)

భాగస్తులకు పంపిణీ చేయని గత సంవత్సరాల లాభాలు మరియు నష్టాలను 'పంపిణీ చేయని లాభాలు మరియు నష్టాలు' అంటారు. రిజర్వులో సాధారణ రిజర్వు, రిజర్వు నిధి, కార్మికుల నష్ట పరిహార నిధి మరియు పెట్టుబడి అస్థిర నిధి ఉంటాయి. పంపిణీ చేయని లాభాలు మరియు నష్టాలు భాగస్తులందరికీ చెందినవి కాబట్టి, పాత లాభ నష్టాల నిష్పత్తిలో భాగస్తులందరికీ పంపిణీ చేయాలి. కార్మికుల పరిహార నిధిని కలిగి ఉంటే, ఊహించిన చెల్లింపులు చెల్లించిన తర్వాత అదనపు మొత్తాన్ని పంపిణీ చేయాలి. దీనికి అవసరమైన చిట్టా పద్దులు నమోదు చేయండి:

(ఎ) పంపిణీ చేయని లాభాలు మరియు రిజర్వులను పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	లాభనష్టాల విభజన ఖాతా	Dr.		xxx	
	సాధారణ రిజర్వు ఖాతా	Dr.		xxx	
	రిజర్వు నిధి ఖాతా	Dr.		xxx	
	కార్మికుల పరిహార నిధి ఖాతా	Dr.		xxx	
	పెట్టుబడి అస్థిర నిధి ఖాతా	Dr.		xxx	
	To భాగస్తులందరి మూలధనం / కరెంట్ ఖాతా (పాత నిష్పత్తి ప్రకారం)				xxx

(బి) పంపిణీ చేయని నష్టాన్ని పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	అందరు భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా	Dr.		xxx	
	To లాభనష్టాల ఖాతా (పాత నిష్పత్తి ప్రకారం)				xxx

ఉదాహరణ :1

వివిన్, హరి మరియు జాయ్ లాభాలు మరియు నష్టాలను 3:2:1 నిష్పత్తిలో పంచుకొనే భాగస్తులు. 31.3.2017న హరి విరమించాడు. విరమణ చేసిన తేదీన, సంస్థ పుస్తకాలు ₹60,000 సాధారణ రిజర్వును చూపించాయి. సాధారణ రిజర్వు పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2017	రిజర్వు నిధి ఖాతా	Dr.		60,000	
మార్చి 31	To వివిన్ మూలధన ఖాతా	(60,000 × 3/6)			30,000
	To హరి మూలధన ఖాతా	(60,000 × 2/6)			20,000
	To జాయ్ మూలధన ఖాతా	(60,000 × 1/6)			10,000
	(సాధారణ రిజర్వును పాత లాభనష్టాల నిష్పత్తిలో భాగస్తులందరి మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు)				

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 185 10-03-2022 14:25:06

ఉదాహరణ 2

మేరీ, మీనా మరియు మరియం ఒక సంస్థలో లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకొనే భాగస్తులు. మేరీ 1.1.2019న భాగస్వామ్యం నుండి విరమించింది. ఆ తేదీన, వారి ఆస్తి అప్పుల పట్టిలో ఆస్తుల వైపు ₹75,000ల నష్టాన్ని చూపించింది. పంపిణీ కాని నష్టాన్ని పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	మేరీ మూలధన ఖాతా	Dr.		25,000	
జనవరి 1	మీనా మూలధన ఖాతా	Dr.		25,000	
	మరియం మూలధన ఖాతా	Dr.		25,000	
	To లాభనష్టాలఖాతా				75,000
	(పాత లాభనష్టాల నిష్పత్తిలో భాగస్తులందరి మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు మూలధన ఖాతాకు సంచిత నష్టం బదిలీ చేసినందుకు)				

ఉదాహరణ 3

ప్రిన్స్, దేవ్ మరియు శశిరేఖా ఒక సంస్థలో లాభాలు మరియు నష్టాలను 2:4:1 నిష్పత్తిలో పంచుకొనే భాగస్తులు. 2019 మార్చి31 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	40,000
ప్రిన్స్	30,000		ప్లాంటు	50,000
దేవ్	50,000		ఫర్నిచర్	10,000
శశిరేఖా	20,000	1,00,000	సరుకు నిల్వ	15,000
లాభనష్టాల వినియోగిత ఖాతా		10,000	రుణగ్రస్తులు	20,000
సాధారణ రిజర్వు ఖాతా		15,000	బ్యాంకులోని నగదు	15,000
కార్మికుల పరిహార నిధి		17,000		
వివిధ రుణదాతలు		8,000		
		1,50,000		1,50,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 186 10-03-2022 14:25:06

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	లాభనష్టాల వినియోగిత ఖాతా	Dr.		10,000	
మార్చి 31	సాధారణ రిజర్వు ఖాతా	Dr.		15,000	
	కార్మికుల పరిహార నిధి ఖాతా	Dr.		17,000	
	To ప్రిన్స్ మూలధన ఖాతా (42,000 × 2/7)				12,000
	To దేవి మూలధన ఖాతా (42,000 × 4/7)				24,000
	To శశిరేఖా మూలధన ఖాతా (42,000 × 1/7)				6,000
	(పాత లాభనష్టాల నిష్పత్తిలో పంపిణీ చేయని లాభాలు మరియు రిజర్వు భాగస్తులందరి మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు)				

6.4 ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం (Revaluation of assets and liabilities)

భాగస్తుడు భాగస్వామ్య సంస్థ నుండి విరమణ చేసినప్పుడు, ఆస్తులు మరియు అప్పులు ప్రస్తుత విలువలు పుస్తక విలువకు భిన్నంగా ఉండవచ్చు. కాబట్టి ఆస్తులు మరియు అప్పులు మరల పునర్మూల్యాంకన చేయాలి. ఖాతాలలో ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం పరిష్కరించడానికి రెండు పద్ధతులు ఉన్నాయి.

(ఎ) ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువల పుస్తకాలలో చూపినపుడు

(బి) ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువల పుస్తకాలలో చూపనపుడు

(ఎ) పుస్తకాలలో ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువ చూపినపుడు (When revised value of assets and liabilities are shown in the books):

ఈ పద్ధతిలో, ఆస్తులు మరియు అప్పుల విలువలు పుస్తకాలలోను మరియు భాగస్తుని విరమణ వెంటనే తయారుచేసిన ఆస్థి అప్పుల పట్టిలో వాటిని సవరించిన విలువలలో చూపిస్తారు. ఆస్తులు మరియు అప్పుల విలువలలో పెరుగుదల లేదా తరుగుదలని నమోదు చేయడానికి పునర్మూల్యాంకన ఖాతాను తెరుస్తారు. లాభం మరియు నష్టాల సర్దుబాటు ఖాతా అని పిలువబడే పునర్మూల్యాంకన ఖాతా ఒక నామమాత్రపు ఖాతా. ఆస్తుల విలువలో పెరుగుదల మరియు అప్పుల విలువలో తగ్గుదల పునర్మూల్యాంకన ఖాతా క్రెడిట్ అవుతుంది. ఇది ఆస్తుల విలువలో తగ్గుదల మరియు అప్పుల విలువలో పెరుగుదల డెబిట్ అవుతుంది. పునర్మూల్యాంకన ఖాతాకు నమోదు చేయని ఆస్తులు ఏదైనా ఉంటే క్రెడిట్ అవుతుంది మరియు నమోదు చేయని అప్పులు ఉంటే డెబిట్ చెయ్యాలి. ఈ ఖాతాలో వచ్చే లాభం లేదా నష్టాలను పాత భాగస్వామ్య నిష్పత్తిలో భాగస్తులందరి మూలధన ఖాతాలకు బదిలీ చేస్తారు.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 187 10-03-2022 14:25:06

ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనను నమోదు చేయడానికి చిట్టా పద్దులు :

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	1.ఆస్తి విలువ పెరిగినపుడు			
	సంబంధిత ఆస్తి ఖాతా (విలువ పెరిగిన ఆస్తి) Dr.		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx
	2. ఆస్తి విలువ తగ్గినపుడు			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To సంబంధిత ఆస్తి ఖాతా (విలువ తగ్గిన ఆస్తి)			xxx
	3. అప్పుల విలువ పెరిగినపుడు			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To సంబంధిత అప్పుల ఖాతా			xxx
	4. అప్పుల విలువ తగ్గినపుడు			
	సంబంధిత ఆస్తి ఖాతా (విలువ తగ్గిన ఆస్తి) Dr.		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx
	5. నమోదు కాని ఆస్తులు నమోదు చేసినపుడు			
	సంబంధిత ఆస్తి ఖాతా (నమోదు కాని ఆస్తి) Dr.		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx
	6. నమోదు కాని అప్పులు నమోదు చేసినపుడు			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To సంబంధిత అప్పుల ఖాతా (నమోదు కాని అప్పు)			xxx
	7. పునర్మూల్యాంకన ఖాతా నిల్వలను పంపిణీ చేయడానికి			
	(ఎ) పునర్మూల్యాంకనపై లాభం వస్తే			
	పునర్మూల్యాంకన ఖాతా Dr.		xxx	
	To భాగస్తులందరి మూలధనం ఖాతా (పాత నిష్పత్తి ప్రకారం)			xxx
	(బి) పునర్మూల్యాంకనపై నష్టం వస్తే			
	భాగస్తులందరి మూలధనం ఖాతా Dr. (పాత నిష్పత్తి ప్రకారం)		xxx	
	To పునర్మూల్యాంకన ఖాతా			xxx

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 188 10-03-2022 14:25:06

పునర్మూల్యాంకన ఖాతా నమూనా క్రింది విధంగా ఉంది:

పునర్మూల్యాంకన ఖాతా

Dr. **Cr.**

వివరాలు	₹	వివరాలు	₹
To సంబంధిత ఆస్తి ఖాతా (ఆస్తి విలువ తగ్గినపుడు)	xxx	By సంబంధిత ఆస్తి ఖాతా (ఆస్తి విలువ పెరిగినపుడు)	xxx
To సంబంధిత అప్పుల ఖాతా (ఆస్తి విలువ పెరిగినపుడు)	xxx	By సంబంధిత అప్పుల ఖాతా (ఆస్తి విలువ తగ్గినపుడు)	xxx
To అందరి భాగస్తుల మూలధన ఖాతా (నమోదు కాని అప్పులు పాత భాగస్తుల మూలధనం ఖాతాలు) *	xxx	By అందరి భాగస్తుల మూలధన ఖాతా పాత భాగస్తుల మూలధనం ఖాతాలు (నష్టం పంపిణీ)	xxx
	xxx		xxx

* పునర్మూల్యాంకనలో లాభం లేదా నష్టం రావచ్చు.

ఉదాహరణ 4

రమ్య, సారా మరియు తారా లాభాలు మరియు నష్టాలను 5:3:2 నిష్పత్తిలో పంచుకొనే భాగస్తులు. 2018 ఏప్రిల్ 1న, తారా విరమించింది, విరమణచేసిన తరువాత, ఈ క్రింది సర్దుబాట్లు అంగీకరించబడ్డాయి:

(i) ప్రాంగణ విలువ ₹40,000 పెరిగింది.

(ii) సరకు నిల్వ ₹3,000, యంత్రాల విలువ ₹6,500 తగ్గింది.

(iii)చెల్లించాల్సిన అప్పులకు ₹500 ఏర్పాటు చేయండి.

చిట్టా పద్దులు వ్రాయండి, పునర్మూల్యాంకన ఖాతాను తయారుచేయండి.

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2018 ఏప్రిల్ 1	ప్రాంగణాల ఖాతా Dr.		40,000	
	To పునర్మూల్యాంకన ఖాతా			40,000
	(ప్రాంగణాల విలువ పెరిగినందూకు)			
,,	పునర్మూల్యాంకన ఖాతా Dr.		10,000	
	To సరకునిల్వ ఖాతా			3,000
	To యంత్రాల ఖాతా			6,500
	To చెల్లించాల్సిన అప్పుల ఖాతా			500
	(ఆస్తుల విలువలో తరుగుదల మరియు చెల్లించాల్సిన అప్పుల నమోదు చేసినందుకు)			
,,	పునర్మూల్యాంకన ఖాతా Dr.		30,000	
	To రమ్య మూలధనం ఖాతా			15,000
	To సారా మూలధనం ఖాతా			9,000
	To తారా మూలధనం ఖాతా			6,000
	(పునర్మూల్యాంకనపై లాభం పంపిణీ చేసినందుకు)			

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 189 10-03-2022 14:25:06

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To సరకు నిల్వ ఖాతా		3,000	By ప్రాంగణాల ఖాతా	40,000
To యంత్రాల ఖాతా		6,500		
To చెల్లించాల్సిన అప్పుల ఖాతా		500		
To పునర్మూల్యాంకనపై లాభం పంపిణీ				
రమ్య మూలధనం ఖాతా (5/10)	15,000			
సారా మూలధనం ఖాతా (3/10)	9,000			
తారా మూలధనం ఖాతా (2/10)	6,000	**30,000**		
		40,000		40,000

విద్యార్థుల కార్యాచరణ 6.2

పునర్మూల్యాంకనపై లాభాలను పెంచే ఏవైనా నాలుగు వ్యవహారాలను వ్రాయండి.

ఉదాహరణ 5

ప్రభు, రఘు మరియు శివ 3:2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. 2017 ఏప్రిల్ 1 న ప్రభు భాగస్వామ్యం నుండి విరమణ చేశారు. ఈ క్రింది సర్దుబాట్లు చేయవలసి ఉంది:

(i) భవనం విలువ ₹ 12,000 పెరిగింది.

(ii) ఫర్నిచర్ విలువను ₹ 8,500 తగ్గింది.

(iii) ₹ 6,500 చెల్లించాల్సిన జీతం కోసం ఏర్పాటు చేయండి.

చిట్టా పద్దులు నమోదు చేయండి మరియు పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2017 ఏప్రిల్ 1	భవనాల ఖాతా Dr. To పునర్మూల్యాంకన ఖాతా (భవనం విలువలో పెరుగుదల లెక్కకు తీసుకోన్నందుకు)		12,000	12,000
,,	పునర్మూల్యాంకన ఖాతా Dr. To ఫర్నిచర్ ఖాతా To చెల్లించాల్సిన జీతం ఖాతా (ఫర్నిచర్ విలువలో తగ్గింపు మరియు చెల్లించాల్సిన వేతనాలు లెక్కకు తీసుకోన్నందుకు)		15,000	 8,500 6,500
,,	ప్రభు మూలధన ఖాతా Dr. రఘు మూలధన ఖాతా Dr. శివ మూలధన ఖాతా Dr. To పునర్మూల్యాంకన ఖాతా (పునర్మూల్యాంకనంపై నష్టం మూలధన ఖాతాలకు బదిలీ చేసినందుకు)		1,500 1,000 500	 3,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 190 10-03-2022 14:25:06

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	వివరాలు		₹
To ఫర్నిచర్ ఖాతా	8,500	By భవనాల ఖాతా		12,000
To చెల్లించాల్సిన జీతం ఖాతా	6,500	By పునర్మూల్యాంకనంపై నష్టం పంపిణీ		
		ప్రభు యొక్క మూలధన ఖాతా (3/6)	1,500	
		రఘు యొక్క మూలధన ఖాతా (2/6)	1,000	
		శివ యొక్క మూలధనం (1/6)	500	**3,000**
	15,000			15,000

ఉదాహరణ 6

జాన్, జేమ్స్ మరియు రాజా ఒక సంస్థలో లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకొనే భాగస్తులు. 2019, మార్చి31 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు		₹	ఆస్తులు		₹
To మూలధన ఖాతాలు:			By కార్యాలయ పరికరాలు		70,000
జాన్	80,000		By యంత్రాలు		1,40,000
జేమ్స్	60,000		By వివిధ రుణగ్రస్తులు	52,000	
రాజా	1,00,000	2,40,000	తీసివేయండి: రాని బాకీల		
To వివిధ రుణదాతలు		1,20,000	సంశయాత్మక బాకీల ఏర్పాట్లు	2,000	50,000
			By సరకు నిల్వ		60,000
			By బ్యాంకులో నగదు		40,000
		3,60,000			3,60,000

ఈ క్రింది షరతులకు లోబడి రాజా 2019 మార్చి 31న విరమించాడు:

(i) యంత్రాలు ₹ 1,30,000 గా విలువ కట్టడం జరిగింది.

(ii) కార్యాలయ పరికరాల విలువ ₹ 2,000 తగ్గింది.

(iii) రాని సంశయాత్మక బాకీలు ఏర్పాట్లు ₹ 3,000కు పెంచండి.

(iv) పుస్తకాలలో నమోదు చేయని ₹ 25000 పెట్టుబడులు నమోదు చేయండి.

అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేసి పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	పునర్మూల్యాంకన ఖాతా Dr.		13,000	
మార్చి 31	To యంత్రాలకు ఖాతా			10,000
	To కార్యాలయ పరికరాల ఖాతా			2,000
	To రాని సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతా			1,000
	(యంత్రాలు మరియు ఫర్నిచర్ పై తరుగుదల మరియు రాని సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినందుకు)			

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 191 10-03-2022 14:25:06

,,	పెట్టుబడులు ఖాతా Dr. To పునర్మూల్యాంకన ఖాతా (నమోదు చేయని పెట్టుబడులు నమోదు చేసినందుకు)		25,000	 25,000
,,	పునర్మూల్యాంకన ఖాతా Dr. To జాన్ మూలధన ఖాతా To జేమ్స్ మూలధన ఖాతా To రాజా మూలధన ఖాతా (పునర్మూల్యాంకనంపై లాభం మూలధన ఖాతాలకు బదిలీ చేసినందుకు)		12,000	 4,000 4,000 4,000

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To యంత్రాల ఖాతా		10,000	By పెట్టుబడుల ఖాతా	25,000
To కార్యాలయ పరికరాల ఖాతా		2,000		
To రాని సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతా		1,000		
To పునర్మూల్యాంకన పై లాభం పంపిణీ				
జాన్ మూలధనం ఖాతా (1/3)	4,000			
జేమ్స్ మూలధనం ఖాతా (1/3)	4,000			
రాజా మూలధనం ఖాతా (1/3)	4,000	**12,000**		
		25,000		25,000

(బి) పుస్తకాలలో ఆస్తులు మరియు అప్పుల సవరించిన విలువ చూపనపుడు: (When revised values of assets and liabilities are not shown in the books):

ఈ పద్ధతిలో ఆస్తులు మరియు అప్పుల విలువలు సంస్థ పుస్తకాలలోను, భాగస్తుని విరమణ తర్వాత తయారు చేసిన ఆస్థి అప్పుల పట్టిలో వాటి అసలు విలువలు చూపిస్తారు. పునర్మూల్యాంకనం యొక్క నికర ఫలితం భాగస్వాముల మూలధన ఖాతాలకు సర్దుబాటు చేస్తారు. సవరించిన విలువలు ఖాతా పుస్తకాలలో చూపనందున తాత్కాలిక ఖాతా అయిన మెమోరాండం పునర్మూల్యాంకన ఖాతా తెరుస్తారు.

6.5 క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తిని మరియు లబ్ధి నిష్పత్తిని లెక్కించడం (Determination of new profit sharing ratio and gaining ratio)

6.5.1 క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి (New profit sharing ratio)

భాగస్వామి విరమణ సమయంలో క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తిని లెక్కించడం అవసరం. ఎందుకంటే విరమించే భాగస్తుని లాభాలలోని వాటాను కొనసాగే భాగస్తులు పంచుకొంటారు. కావున కొనసాగే భాగస్తులు భవిష్యత్‌లో ఒక నిర్ణీత నిష్పత్తి ప్రకారం లాభ నష్టాలను పంచుకొనేందుకు ఒక అంగీకారానికి రావాలి లేనియెడల వారు లాభ నష్టాలను సమానముగా పంచుకోవాలి.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 192 10-03-2022 14:25:06

6.5.2 లబ్ది నిష్పత్తి (Gaining ratio)

సంస్థలో కొనసాగే భాగస్తులు విరమించే భాగస్తుని లాభాలలో అతని వాటాలను తీసుకొంటారు. విరమించే భాగస్తుని వాటాలను అందరు భాగస్తులు పంచుకోవచ్చు లేదా కొందరే తీసుకోవచ్చు. లబ్ది నిష్పత్తి అనేది కొనసాగే భాగస్తులు లాభలలో ఎంత లబ్ది పొందారనే దానిని తెలియజేస్తుంది. లబ్ది నిష్పత్తిని కనుగొనడంలో ముఖ్య ఉద్దేశ్యం విరమించే భాగస్తునికి కొనసాగే భాగస్తులు చెల్లించవలసిన గుడ్‌విల్‌ను నిర్ణయించడమే. లబ్ది వాటాను ఈ క్రింది విధంగా లెక్కిస్తారు:

లబ్ది వాటా = క్రొత్తవాటా – పాత వాటా

లబ్ది నిష్పత్తి = కొనసాగే భాగస్తులు పొందిన లబ్ది వాటా నిష్పత్తి

విద్యార్థి గమనిక: క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కలో ఇవ్వనప్పుడు, లెక్కలో ఇచ్చిన వివరాల ఆధారంగా దీనిని లెక్కించాలి.

వివిధ పరిస్థితులలో లబ్ది నిష్పత్తి మరియు క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కించే విధానం

1. క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి ఇచ్చినప్పుడు (When new profit sharing ratio is given)

క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి ఇచ్చినప్పుడు, లబ్ది నిష్పత్తిని మాత్రమే ఈ క్రింది విధంగా లెక్కించాలి:

లబ్ది నిష్పత్తి = కొనసాగే భాగస్తులు పొందిన లబ్ది వాటా నిష్పత్తి

లబ్ది వాటా = క్రొత్తవాటా – పాత వాటా

ఉదాహరణ 7

కిరణ్, వినోథ్ మరియు విమల్ 5:3:2 నిష్పత్తిలో లాభాలను పంచుకొనే భాగస్తులు. కిరణ్ సంస్థ నుంచి విరమించాడు. వినోథ్ మరియు విమల్ మధ్య క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి 2:1. లబ్ది నిష్పత్తిని లెక్కించండి.

జవాబు

లబ్ది వాటా	= క్రొత్తవాటా – పాత వాటా
వినోథ్	$= \frac{2}{3} - \frac{3}{10} = \frac{20-9}{30} = \frac{11}{30}$
విమల్	$= \frac{1}{3} - \frac{2}{10} = \frac{10-6}{30} = \frac{4}{30}$

కాబట్టి, వినోథ్ మరియు విమల్‌ల లబ్ది నిష్పత్తి $\frac{11}{30} : \frac{4}{30}$, అంటే, 11:4

2. క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వనపుడు (When new profit sharing ratio is not given)

(ఎ) విరమించే భాగస్తుని వాటాను ఒకే ఒక భాగస్తుడు మాత్రమే తీసుకొన్నపుడు

క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వనపుడు, విరమించే భాగస్తుని వాటాను కొనసాగే భాగస్తులలో ఒక్కరు మాత్రమే తీసుకొన్నపుడు, క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తిని క్రింది విధంగా లెక్కిస్తారు:

కొనసాగే భాగస్తుని కొత్తవాటా = పాత వాటా + లబ్ది వాటా

ఉదాహరణ 8

ఆర్య, బెనిన్ మరియు చార్లెస్ 3: 3: 2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్తులు. చార్లెస్ విరమించాడు మరియు అతని వాటాను ఆర్య తీసుకొన్నాడు. ఆర్య మరియు బెనిన్ లబ్ది నిష్పత్తి మరియు క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తిని లెక్కించండి.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 193 10-03-2022 14:25:07

ఆర్య లబ్ది వాటా $= \frac{2}{8}$

లబ్ది నిష్పత్తి $= \frac{2}{8} : 0$ అంటే, $\frac{1}{4} : 0$ లేదా 1:0

భాగస్వామి క్రొత్త వాటా = పాత వాటా + లబ్ది వాటా

ఆర్య $= \frac{3}{8}+\frac{2}{8}=\frac{5}{8}$

బెనిన్ $= \frac{3}{8}+0=\frac{3}{8}$

కాబట్టి, ఆర్య మరియు బెనిన్ యొక్క క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి $\frac{5}{8}:\frac{3}{8}$ అంటే 5:3.

(బి) విరమించే భాగస్తుని వాటాను ఒకరి కంటే ఎక్కువ మంది భాగస్వాములు పంచుకొన్నపుడు

(i) విరమించే భాగస్తుని వాటాను పంచుకొనే నిష్పత్తి ఇచ్చినప్పుడు

క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి ఇవ్వకుండా, విరమించే భాగస్తుని యొక్క మొత్తం వాటాను కొనసాగే భాగస్తులు మాత్రమే పొందినప్పుడు, క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి క్రింది విధంగా లెక్కిస్తారు:

కొనసాగుతున్న భాగస్తుల కొత్తవాటా = పాత వాటా + లబ్ది వాటా

లబ్ది వాటా = విరమించే భాగస్తుని వాటా × లబ్ది వాటా నిష్పత్తి

ఉదాహరణ 9

రాహుల్, రవి మరియు రోహిత్ భాగస్వాములు 5:3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొంటారు. రోహిత్ విరమించాడు, అతని వాటాను 3:2 నిష్పత్తిలో రాహుల్ మరియు రవి తీసుకున్నారు. క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తిని లెక్కించండి.

జవాబు

రోహిత్ వాటా $\frac{2}{10}$

లబ్ది వాటా = విరమించే భాగస్తుని వాటా × లబ్ది వాటా నిష్పత్తి

రాహుల్ $= \frac{2}{10}\times\frac{3}{5}=\frac{6}{50}$

రవి $= \frac{2}{10}\times\frac{2}{5}=\frac{4}{50}$

లబ్ది నిష్పత్తి $= \frac{6}{50}:\frac{4}{50}$ అంటే, 3:2

కొనసాగుతున్న భాగస్తుల క్రొత్తవాటా = పాత వాటా + లబ్ది వాటా

రాహుల్ $= \frac{5}{10}+\frac{6}{50}=\frac{25+6}{50}=\frac{31}{50}$

రవి $= \frac{3}{10}+\frac{4}{50}=\frac{15+4}{50}=\frac{19}{50}$

రాహుల్ మరియు రవి యొక్క కొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి $\frac{31}{50}:\frac{19}{50}$ అంటే 31:19.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 194 10-03-2022 14:25:08

ఉదాహరణ 10

కుమార్, కేశవన్ మరియు మనోహర్ భాగస్వాములు వరుసగా 1/2, 1/3 మరియు 1/6 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. మనోహర్ విరమించాడు. అతని వాటాను కుమార్ మరియు కేశవన్ సమానంగా తీసుకుంటారు. క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తిని లెక్కించండి.

జవాబు

మనోహర్ వాటాను కుమార్ మరియు కేశవన్ సమానంగా తీసుకుంటున్నందున లబ్ది నిష్పత్తి 1:1.

మనోహర్ వాటా $= \frac{1}{6}$

లబ్ది వాటా = విరమించే భాగస్తుని వాటా × లబ్ది వాటా నిష్పత్తి

కుమార్ $= \frac{1}{6} \times \frac{1}{2} = \frac{1}{12}$

కేశవన్ $= \frac{1}{6} \times \frac{1}{2} = \frac{1}{12}$

కాబట్టి, కుమార్ మరియు కేశవన్ లబ్ది నిష్పత్తి $\frac{1}{12} : \frac{1}{12}$ అంటే 1:1.

కొనసాగుతున్న భాగస్తుల క్రొత్తవాటా = పాత వాటా + లబ్ది వాటా

కుమార్ $= \frac{1}{2} + \frac{1}{12} = \frac{6+1}{12} = \frac{7}{12}$

కేశవన్ $= \frac{1}{3} + \frac{1}{12} = \frac{4+1}{12} = \frac{5}{12}$

కాబట్టి, కుమార్ మరియు కేశవన్ యొక్క క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి $\frac{7}{12} : \frac{5}{12}$,అంటే 7:5.

(ii) లబ్ది వాటాలో భాగం ఇవ్వనప్పుడు

క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి, లబ్ది వాటా మరియు లబ్ది వాటాలో భాగం ఇవ్వనప్పుడు లబ్ది నిష్పత్తి పాత వాటా నిష్పత్తి ప్రకారం ఉంటుందని భావించి క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి లెక్కించాలి. కాబట్టి, కొనసాగే భాగస్తులు క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి, లబ్ది నిష్పత్తి వారి మధ్య గల పాత లాభ నష్టాల నిష్పత్తి అంతే ఉంటుంది.

ఉదాహరణ 11

రాజా, రోజా మరియు పూజ భాగస్వాములు 4:5:3 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. రోజా సంస్థ నుండి విరమించింది. క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తిని లెక్కించండి.

జవాబు

క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి, లబ్ది వాటా మరియు లబ్ది వాటా నిష్పత్తి ఇవ్వనందున, లబ్ది వాటా పాత నిష్పత్తి ప్రకారం ఉందని ఊహించడం ద్వారా క్రొత్త వాటా లెక్కించబడుతుంది. అందువల్ల, క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి మరియు కొనసాగుతున్న భాగస్వాములైన రాజా మరియు పూజల మధ్య లబ్ది నిష్పత్తి వారి పాత లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి 4:3 గా ఉంటుంది.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 195 10-03-2022 14:25:08

6.5.3 త్యాగ నిష్పత్తి మరియు లబ్ధి నిష్పత్తి మధ్య తేడాలు
(Differences between the sacrificing ratio and the gaining ratio)

ఆధారం	త్యాగ నిష్పత్తి	లబ్ధి నిష్పత్తి
1. అర్థం	ఇది క్రొత్త భాగస్తునికి అనుకూలంగా పాత భాగస్తులు తమ లాభం నుంచి ఏ మేరకు త్యాగం చేస్తారో దానిని త్యాగ నిష్పత్తి అంటారు.	ఇది కొనసాగే భాగస్తులు విరమించిన భాగస్తుని లాభాన్ని ఏ నిష్పత్తి మేరకు పంచుకొంటారో దానిని లబ్ధి నిష్పత్తి అంటారు.
2. అవసరం	ఇది క్రొత్త భాగస్తుడు, లాభాల్లో కొంత తన కోసం త్యాగం చేసిన పాత భాగస్తులకు చెల్లించవలసిన గుడ్‌విల్‌ను లెక్కించడానికి దీనిని లెక్కిస్తారు.	విరమించే భాగస్తునికి చెల్లించవలసిన గుడ్‌విల్ మొత్తాన్ని, కొనసాగే భాగస్తులు ఎవరెవరు ఎంత మొత్తం చెల్లించాలో నిర్ణయించడానికి దీనిని లెక్కిస్తారు.
3. లెక్కించే సమయం	దీనిని క్రొత్త భాగస్తుడు ప్రవేశించే సమయంలో లెక్కిస్తారు.	దీనిని భాగస్తుని విరమణ సమయంలో లెక్కిస్తారు.
4. లెక్కించే విధానం	దీనిని పాత నిష్పత్తి మరియు క్రొత్త నిష్పతుల మధ్య తేడాగా నిర్ణయిస్తారు. త్యాగ నిష్పత్తి = పాత లాభం నిష్పత్తి – క్రొత్త లాభం నిష్పత్తి.	దీనిని క్రొత్త నిష్పత్తి మరియు పాత నిష్పతుల మధ్య తేడాగా నిర్ణయిస్తారు. లబ్ధి నిష్పత్తి = క్రొత్త లాభం నిష్పత్తి – పాత లాభం నిష్పత్తి.

6.6 గుడ్‌విల్ కోసం సర్దుబాటు (Adjustment for goodwill)

ఒక సంస్థ సంపాదించిన పలుకుబడి సంస్థ సంపాదించే ప్రస్తుత మరియు భవిష్యత్తు లాభాలపై ప్రభావం చూపుతుంది. భాగస్తుల విరమణ సమయంలో, కొనసాగే భాగస్తులు విరమణ భాగస్తుల లాభంలో కొంత భాగాన్ని తీసుకొంటారు. అందువల్ల, విరమించే భాగస్తుని యొక్క గుడ్‌విల్ వాటాను లబ్ధి పొందు భాగస్తుల మూలధన ఖాతాల ద్వారా సర్దుబాటు చేస్తారు. దీనికి చిట్టా పద్దులు ఈ క్రింది విధంగా ఉంది.

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	కొనసాగే భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా (లాభించే నిష్పత్తిలో) Dr		xxx	
	To విరమించే భాగస్తుని మూలధనం / కరెంట్ ఖాతా			xxx

ఉదాహరణ 12

సురేష్, సెంథామరై మరియు రాజ్ ఒక సంస్థలో 3:2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్వాములు. సురేష్ భాగస్వామ్యం నుండి విరమించాడు. విరమణ తేదీన సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 36,000. అస్థిర మూలధన పద్ధతి అనుసరిస్తుందని ఊహించి గుడ్‌విల్ కోసం అవసరమైన చిట్టాల పద్దులు నమోదు చేయండి.

జవాబు

క్రొత్త లాభ నష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ధి నిష్పత్తి ఇవ్వనందున కొనసాగే భాగస్తులు చేసిన లాభం తమ పాత లాభనష్టాల పంచుకొనే నిష్పత్తి 2:1 ప్రకారం లబ్ధి పొందుతారని భావించాలి.

అందువలన, లబ్ధి నిష్పత్తి 2:1. గుడ్‌విల్‌లో సురేష్ వాటా $= 36,000 \times \frac{3}{6} =$ ₹ 18,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 196 10-03-2022 14:25:08

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	సెంథామరై మూలధనం ఖాతా (18,000 × 2/3)	Dr.		12,000	
	రాజ్ మూలధనం ఖాతా (18,000 × 1/3)	Dr.		6,000	
	To సురేష్ మూలధనం ఖాతా				18,000
	(గుడ్‌విల్‌లో సురేష్ వాటా సర్దుబాటు చేసినందుకు)				

6.6.1 ఇది వరకే గుడ్‌విల్ ఉన్నపుడు (Existing goodwill)

గుడ్‌విల్ ఇది వరకే ఆస్థి అప్పుల పట్టిలో కనిపిస్తే, విరమణ సమయంలో భాగస్తులు నిర్ణయిస్తే, భాగస్వామ్య పాత లాభనష్టాల నిష్పత్తిలో అందరి భాగస్తుల మూలధన ఖాతా / కరెంట్ ఖాతాకు బదిలీ చేయడం ద్వారా దాన్ని రద్దు చేయవచ్చు . కింది చిట్టా పద్దులు నమోదు వ్రాయాలి :

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	అందరి భాగస్తుల మూలధనం / కరెంట్ ఖాతా (పాత నిష్పత్తిలో)	Dr.		xxx	
	To గుడ్‌విల్ ఖాతా				xxx
	(ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ రద్దు చేసినందుకు)				

ఉదాహరణ 13

నరేష్, మణి మరియు ముత్తు భాగస్వాములు 2:2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 2019, మార్చి 31న ముత్తు సంస్థ నుండి విరమించాడు. ముత్తు విరమణ చేసిన తేదీన, సంస్థ పుస్తకాలలో గుడ్‌విల్ ₹ 40,000గా ఉంది. అస్థిర మూలధన పద్ధతిలో భాగస్తులు క్రింది విధంగా నిర్ణయిస్తే అవసరమైన చిట్టా పద్దుల నమోదు చేయండి.

(ఎ) ఇది వరకే ఉన్న గుడ్‌విల్ మొత్తాన్ని రద్దు చేసినపుడు

(బి) ఇది వరకే ఉన్న గుడ్‌విల్ మొత్తంలో సగం రద్దు చేసినపుడు

జవాబు

(ఎ) ఇది వరకే ఉన్న గుడ్‌విల్ మొత్తాన్ని రద్దు చేసినపుడు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	నరేష్ మూలధనం ఖాతా (40,000 × 2/5)	Dr.		16,000	
మార్చి 31	మణి మూలధనం ఖాతా (40,000 × 2/5)	Dr.		16,000	
	ముత్తు మూలధనం ఖాతా (40,000 × 1/5)	Dr.		8,000	
	To గుడ్‌విల్ ఖాతా				40,000
	(ఇది వరకే ఉన్న గుడ్‌విల్ రద్దు చేసినందుకు)				

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 197 10-03-2022 14:25:09

(బి) ఇది వరకే ఉన్న గుడ్‌విల్ మొత్తంలో సగం రద్దు చేసినపుడు, అనగా ₹ 20,000

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	నరేష్ మూలధనం ఖాతా (20,000 × 2/5)	Dr.		8,000	
మార్చి 31	మణి మూలధనం ఖాతా (20,000 × 2/5)	Dr.		8,000	
	ముత్తు మూలధనం ఖాతా (20,000 × 1/5)	Dr.		4,000	
	To గుడ్‌విల్ ఖాతా				20,000
	(ఇది వరకే ఉన్న గుడ్‌విల్‌లో సగం రద్దు చేసినందుకు)				

6.7 విరమణ తేదీ వరకు ప్రస్తుత సంవత్సరం లాభం లేదా నష్టాల సర్దుబాటు చేయడం (Adjustment for current year's profit or loss upto the date of retirement)

ఒక భాగస్తుడు ఖాతా సంవత్సరం మధ్యలో విరమణ చేసినప్పుడు, విరమణ తేదీ వరకు ప్రస్తుత సంవత్సరపు లాభం లేదా నష్టంలో అతని వాటా అతనికి పంపిణీ చేయాలి. ప్రస్తుత సంవత్సరం అమ్మకాల (టర్నోవర్) ఆధారంగా ఇది అంచనా వేయవచ్చు. గత సంవత్సరపు లాభం లేదా గత సంవత్సరాల సగటు లాభం కూడా ప్రస్తుత సంవత్సరపు లాభాలను అంచనా వేయడానికి ఆధారంగా తీసుకోవచ్చు. క్రింది చిట్టా పద్దులు వ్రాయాలి.

తేదీ	వివరాలు		అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	లాభనష్టాల అనామతు ఖాతా	Dr.		xxx	
	To విరమించే భాగస్తుని మూలధనం/కరెంట్ ఖాతా				xxx
	(విరమణ భాగస్తుని ప్రస్తుత సంవత్సర లాభం తన మూలధన ఖాతాకు క్రెడిట్ చేసినందుకు)				

గమనిక: నష్టం ఉంటే వ్యతిరేక పద్దు వస్తుంది.

ఖాతా వ్యవధి ముగింపులో లాభనష్టాల ఖాతాకు బదిలీ చేయడం ద్వారా లాభనష్టాల అనామతు ఖాతా రద్దు చేయవచ్చు.

మీకు తెలుసా?

లాభనష్టాల అనామతు ఖాతా అనేది విరమణ లేదా మరణించిన భాగస్తుల వాటాను విరమించిన/ మరణించిన తేదీ వరకు ప్రస్తుత సంవత్సరపు లాభం లేదా నష్టం బదిలీ చేయడానికి తెరిచిన ఒక తాత్కాలిక ఖాతా.

ఉదాహరణ 14

జస్టినా, నవీ మరియు రితికా భాగస్వాములు లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకుంటారు. 31.3.2019న రితికా భాగస్వామ్య సంస్థ నుండి విరమించింది. గత సంవత్సరాల లాభాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

2016: ₹ 5,000; 2017: ₹ 10,000 and 2018: ₹ 30,000

విరమణ తేదీ వరకు 2019 సంవత్సరానికి రితికా లాభం వాటాను కనుగొనండి.

(ఎ) మునుపటి సంవత్సరం లాభం ఆధారంగా లాభం పంపిణీ చేసినపుడు

(బి) గత 3 సంవత్సరాల సగటు లాభం ఆధారంగా లాభం పంపిణీ చేసినపుడు

భాగస్తుల మూలధన ఖాతాలు అస్థిరములుగా ఉన్నాయని భావించి అవసరమైన చిట్టా పద్దులు నమోదు చేయండి.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 198 10-03-2022 14:25:09

జవాబు

(ఎ) మునుపటి సంవత్సరం లాభం ఆధారంగా లాభం పంపిణీ చేయాలంటే:

3 నెలల కాలానికి లాభంలో రితికా వాటా $= 30,000 \times \frac{3}{12} \times \frac{1}{3} = ₹\ 2,500$

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	లాభనష్టాల అనామతు ఖాతా Dr.		2,500	
మార్చి 31	To రితికా మూలధనం ఖాతా			2,500
	(రితికా ప్రస్తుత సంవత్సర లాభం ఆమె మూలధన ఖాతాకు క్రెడిట్ చేసినందుకు)			

(బి) గత 3 సంవత్సరాల సగటు లాభం ఆధారంగా లాభం పంపిణీ చేయాలంటే:

సగటు లాభం $= \frac{5,000 + 10,000 + 30,000}{3}$

$= 15,000$

3 నెలల కాలానికి లాభంలో రితికా వాటా $= 15,000 \times \frac{3}{12} \times \frac{1}{3} = ₹\ 1,250$

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2019	లాభనష్టాల అనామతు ఖాతా Dr.		1,250	
మార్చి 31	To రితికా మూలధనం ఖాతా			1,250
	(రితికా ప్రస్తుత సంవత్సర లాభం ఆమె మూలధన ఖాతాకు క్రెడిట్ చేసినందుకు)			

6.8 విరమించే భాగస్తునికి చెల్లించాల్సిన మొత్తాన్ని పరిష్కరించడం (Settlement of the amount due to the retiring partner)

భాగస్వామ్య సంస్థ నుండి విరమించిన భాగస్తునికి గుడ్‌విల్, పంపిణీ చేయని లాభాలు మరియు నష్టాలు, పునర్మూల్యాంకనముపై లాభం లేదా నష్టం, చెల్లించాల్సిన పారితోషికం మొదలైనవి సర్దుబాట్లు చేసిన తరువాత అతని మూలధన ఖాతా నిల్వలే భాగస్వామికి చెల్లించాల్సిన బాకీ మొత్తం అవుతుంది. భాగస్వామ్య ఒప్పందంలో నిర్దేశించిన పద్ధతిలో పరిష్కారం చేయాలి. విరమించే భాగస్తునికి చెల్లించాల్సిన మొత్తం ఈ క్రింది మార్గాలలో పరిష్కరించబడుతుంది:

(i) చెల్లించాల్సిన పూర్తి మొత్తాన్ని వెంటనే నగదుగా చెల్లించడం.

(ii) చెల్లించాల్సిన పూర్తి మొత్తాన్ని భాగస్వామి రుణం ఖాతాకు బదిలీ చేయడం.

(iii) మొత్తంలో కొంత భాగాన్ని వెంటనే నగదుగా చెల్లించి, బకాయిని భాగస్వామి రుణం ఖాతాకు బదిలీ చేయడం

దీనికి క్రింది విధంగా చిట్టా పద్దులు వ్రాయాలి:

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 199 10-03-2022 14:25:09

(ఎ) చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే నగదు రూపంలో చెల్లించినప్పుడు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	విరమించే భాగస్తుని మూలధనం ఖాతా Dr.		xxx	
	To నగదు / బ్యాంకు ఖాతా			xxx

(బి) చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే నగదుగా చెల్లించలేనప్పుడు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	విరమించే భాగస్తుని మూలధనం ఖాతా Dr.		xxx	
	To విరమించే భాగస్తుని రుణం ఖాతా			xxx

(సి) చెల్లించాల్సిన మొత్తాన్ని పాక్షికంగా వెంటనే నగదు రూపంలో చెల్లించినప్పుడు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	విరమించే భాగస్తుని మూలధనం ఖాతా Dr.		xxx	
	To నగదు / బ్యాంకు ఖాతా (చెల్లించిన మొత్తం)			xxx
	To విరమించే భాగస్తుని రుణం ఖాతా			xxx

విరమించిన భాగస్తుని యొక్క రుణం ఖాతా పూర్తిగా చెల్లించే వరకు విరమణ తర్వాత తయారుచేసిన ఆస్తి అప్పుల పట్టిలో అప్పుల వైపు కనిపిస్తుంది.

విద్యార్థుల కార్యాచరణ 6.3

భాగస్తుడు ఒక భాగస్వామ్య సంస్థ నుండి విరమించాడు. భాగస్వామ్య సంస్థ నుండి విరమణ చేసిన తరువాత అతనికి చెల్లించాల్సిన మొత్తం ₹ 25,000. అతను వెంటనే ₹ 15,000 తీసుకొన్నాడు. మిగిలినది సంస్థ యందు ఉంది. అతను విరమణ చేసిన తరువాత ఖాతా పుస్తకాలలో ఎలాంటి ప్రభావం చూపుతుంది?

మీకు తెలుసా?

విరమణ/ మరణించిన భాగస్తునికి చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే నగదు రూపంలో చెల్లించకపోతే మరియు ఖాతా పరిష్కారమునకు సంబంధించి ఎటువంటి ఒప్పందం కుదుర్చుకోకపోతే, 1932, భారత భాగస్వామ్య చట్టం సెక్షన్ 37 లోని నిబంధనలు వర్తిస్తాయి.

సెక్షన్ 37 ప్రకారం, విరమించిన భాగస్తుడు లేదా విరమణ లేదా మరణించిన భాగస్తుడు యొక్క ప్రతినిధులు ఈ క్రింది ఎంపికలలో దేనినైనా ఎంచుకోవడానికి అర్హులు:

(ఎ) లాభాల వాటాను సంస్థ ఆస్తిలో వాటాగా ఉపయోగించడం లేదా

(బి) సంస్థలో అతని వాటా మొత్తంపై సంవత్సరానికి 6 శాతం చొప్పున వడ్డీ పొందడం.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 200 10-03-2022 14:25:09

ఉదాహరణ 15

కవిత, కుముధ మరియు లలిత భాగస్వాములు వారు వరుసగా 5:3:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. కుముధ 2018, డిసెంబర్ 31న సంస్థ నుండి విరమించింది. విరమణ చేసిన తేదీన, ఆమె మూలధన ఖాతా ₹ 2,00,000 క్రెడిట్ నిల్వను చూపిస్తుంది. క్రింది వాటికి చిట్టా పద్దులు నమోదు చేయండి.

(i) చెల్లించాల్సిన మొత్తం చెక్కు ద్వారా వెంటనే చెల్లించాలి.

(ii) చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించలేదు.

(iii) చెక్కు ద్వారా వెంటనే ₹ 70,000 చెల్లించారు.

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
2018 డిసె. 31	(i) కుముధ మూలధన ఖాతా Dr. To బ్యాంకు ఖాతా (చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించినందుకు)		2, 00,000	 2, 00,000
,,	(ii) కుముధ మూలధన ఖాతా Dr. To కుముధ రుణం ఖాతా (చెల్లించాల్సిన మొత్తం రుణం ఖాతాకు బదిలీ చేసినందుకు)		2,00,000	 2,00,000
,,	(iii) కుముధ మూలధన ఖాతా Dr. To బ్యాంకు ఖాతా To కుముధ రుణం ఖాతా (₹70,000 చెల్లించి మిగిలిన మొత్తాన్ని రుణం ఖాతాకు బదిలీ చేసినందుకు)		2,00,000	 70,000 1,30,000

ఉదాహరణ 16

మణి, రామ, దేవన్ ఒక సంస్థలో భాగస్వాములు. వారు తమ లాభాలు మరియు నష్టాలను వరుసగా 4:3:3 నిష్పత్తిలో పంచుకున్నారు. 2019 మార్చి 31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	80,000
మణి	50,000		సరుకు నిల్వ	20,000
రామ	50,000		ఫర్నిచర్	70,000
దేవన్	50,000	1,50,000	రుణగ్రస్తులు	20,000
వివిధ రుణదాతలు		20,000	చేతిలో నగదు	10,000
లాభనష్టాల ఖాతా		30,000		
		2,00,000		2,00,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 201 10-03-2022 14:25:09

మణి ఈ క్రింది సర్దుబాట్లకు లోబడి 31.03.2019న భాగస్వామ్య సంస్థ నుండి విరమించాడు:

(i) సరుకు నిల్వ పై తరుగుదల ₹5,000

(ii) ₹1,000 రాని సంశయాత్మక బాకీల నిధికి ఏర్పాటు చేయండి.

(iii) భవనాలు విలువ ₹16,000 పెరిగింది.

(iv) మణికి చెల్లించవలసిన మొత్తం వెంటనే చెల్లించలేదు.

విరమణ తర్వాత భాగస్తుల పునర్మూల్యాంకన ఖాతా మరియు మూలధన ఖాతాను తయారు చేయండి.

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To సరుకు నిల్వ ఖాతా		5,000	By భవనాల ఖాతా	16,000
To రాని సంశయాత్మక బాకీల నిధి ఖాతా		1,000		
To పునర్మూల్యాంకనపై లాభం పంపిణీ				
మణి మూలధన ఖాతా (4/10)	4,000			
రామ మూలధన ఖాతా (3/10)	3,000			
దేవన్ మూలధన ఖాతా (3/10)	3,000	**10,000**		
		16,000		16,000

Dr. **భాగస్తుల మూలధన ఖాతాలు** **Cr.**

వివరాలు	మణి ₹	రామ ₹	దేవన్ ₹	వివరాలు మణి	మణి ₹	రామ ₹	దేవన్ ₹
To మణి రుణం ఖాతా	**66,000**			By తెచ్చిన నిల్వ	50,000	50,000	50,000
To తేల్చిన నిల్వ		**62,000**	**62,000**	By పునర్మూల్యాంకన ఖాతా	4,000	3,000	3,000
				By లాభనష్టాల ఖాతా	12,000	9,000	9,000
	66,000	62,000	62,000		66,000	62,000	62,000
				By తెచ్చిన నిల్వ		62,000	62,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 202 10-03-2022 14:25:09

విస్తృతమైన లెక్కలు

ఉదాహరణ 17

చార్లెస్, ముత్తు మరియు శేఖర్ భాగస్వాములు వారు 3:4:2 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటున్నారు. 2018, డిసెంబర్31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి క్రింద విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			ఫర్నిచర్	20,000
చార్లెస్	30,000		సరుకు నిల్వ	40,000
ముత్తు	40,000		రుణగ్రస్తులు	30,000
శేఖర్	20,000	90,000	బ్యాంకులో నగదు	42,000
కార్మికుల పరిహార నిధి		27,000	లాభనష్టాల ఖాతా (నష్టం)	18,000
వివిధ రుణదాతలు		33,000		
		1,50,000		1,50,000

1.1.2019న, చార్లెస్ ఈ క్రింది ఏర్పాట్లపై భాగస్వామ్య సంస్థ నుండి విరమించాడు:

(i) సరుకు నిల్వ విలువ 10% పెరుగుతుంది.

(ii) ఫర్నిచర్ పై 5% తరుగుదల ఏర్పాటు చేయండి.

(iii) రాని బాకీలు కోసం ₹ 1,000 ఏర్పాటు చేయండి.

(iv) చెల్లించని మరమ్మతుల ఖర్చు ₹ 11,000 ఇంకా నమోదు కాలేదు.

(v) చార్లెస్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని చెక్కు ద్వారా చెల్లించాలి.

పునర్మూల్యాంకన ఖాతా, భాగస్తుల మూలధన ఖాతా మరియు విరమణ తర్వాత సంస్థ ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	వివరాలు	₹	₹
To ఫర్నిచర్ ఖాతా	1,000	By సరుకు నిల్వ ఖాతా		4,000
To రాని బాకీలు ఏర్పాటు ఖాతా	1,000	By పునర్మూల్యాంకనపై నష్టం పంపిణీ		
To చెల్లించవలసిన మరమ్మతుల ఖాతా	11,000	చార్లెస్ మూలధన ఖాతా (3/9)	3,000	
		ముత్తు మూలధన ఖాతా (4/9)	4,000	
		శేఖర్ మూలధన ఖాతా (2/9)	2,000	**9,000**
	13,000			13,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 203 10-03-2022 14:25:09

Dr. **భాగస్తుల మూలధన ఖాతాలు** **Cr.**

వివరాలు	చార్లెస్ ₹	ముత్తు ₹	శేఖర్ ₹	వివరాలు	చార్లెస్ ₹	ముత్తు ₹	శేఖర్ ₹
To లాభనష్టాల ఖాతా	6,000	8,000	4,000	By తెచ్చిన నిల్వ	30,000	40,000	20,000
To పునర్మూల్యాంకన ఖాతా (నష్టం)	3,000	4,000	2,000	By కార్మికుల			
To బ్యాంకు	30,000	-	-	పరిహార నిధి	9,000	12,000	6,000
To తెచ్చిన నిల్వ		**40,000**	**20,000**				
	39,000	52,000	26,000		39,000	52,000	26,000
				By తెచ్చిన నిల్వ	-	40,000	20,000

2019 జనవరి 1 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			ఫర్నిచర్	20,000	
ముత్తు	40,000		తీసివేయండి : తరుగుదల	1,000	19,000
శేఖర్	20,000	60,000	సరుకు నిల్వ	40,000	
వివిధ రుణదాతలు		33,000	కూడండి: పెరుగుదల	4,000	44,000
చెల్లించవలసిన మరమ్మతులు		11,000	రుణగ్రస్తులు	30,000	
			తీసివేయండి: రాని బాకీల ఏర్పాటు	1,000	29,000
			బ్యాంకులో నగదు	42,000	
			తీసివేయండి: చార్లెస్‌కు చెల్లించిన మొత్తం	30,000	12,000
		1,04,000			1,04,000

ఉదాహరణ 18

రఘు, రవి మరియు రమేష్ సంస్థలో భాగస్వాములు వారు 2:3:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 2019, మార్చి31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			భవనాలు		60,000
రఘు	30,000		యంత్రాలు		70,000
రవి	40,000		సరకు నిల్వ		20,000
రమేష్	20,000	90,000	రుణగ్రస్తులు	18,000	
రిజర్వు నిధి		36,000	తీసివేయండి: రాని		
వివిధ రుణదాతలు		50,000	బాకీల ఏర్పాటు	1,000	17,000
			బ్యాంకులో నగదు		9,000
		1,76,000			1,76,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 204 10-03-2022 14:25:09

క్రింది షరతులకు లోబడి రమేష్ 31.3.2019న విరమించాడు:

(i) సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 24,000 గా నిర్ణయించారు.

(ii) యంత్రాలపై 10% తరుగుదల ఏర్పాటు చేయండి.

(iii) భవనాల విలువ 20% పెరుగుతుంది.

(iv) సరకు నిల్వ విలువ ₹ 2000 పెరుగుతుంది.

(v) రాని బాకీల ఏర్పాటు ₹ 1,000 పెంచండి.

(vi) రమేష్ చెల్లించవలసిన మొత్తాన్ని వెంటనే చెల్లించలేదు.

అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి మరియు విరమణ తర్వాత సంస్థ ఆస్తి అప్పుల పట్టి చూపించండి.

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To యంత్రాలు ఖాతా		7,000	By భవనాలు ఖాతా	12,000
To రాని బాకీల ఏర్పాటు ఖాతా		1,000	By సరుకు నిల్వ ఖాతా	2,000
To పునర్మూల్యాంకన పై లాభం పంపిణీ				
రఘు మూలధన ఖాతా (2/6)	2,000			
రవి మూలధన ఖాతా (3/6)	3,000			
రమేష్ మూలధన ఖాతా (1/6)	1,000	**6,000**		
		14,000		14,000

Dr. **భాగస్తుల మూలధన ఖాతాలు** **Cr.**

వివరాలు	రఘు ₹	రవి ₹	రమేష్ ₹	వివరాలు	రఘు ₹	రవి ₹	రమేష్ ₹
To రమేష్ మూలధన ఖాతా	1,600	2,400	-	By తెచ్చిన నిల్వ	30,000	40,000	20,000
To రమేష్ రుణం ఖాతా			31,000	By రిజర్వు నిధి ఖాతా	12,000	18,000	6,000
To తేల్చిన నిల్వ	**42,400**	**58,600**	-	By పునర్మూల్యాంకన ఖాతా	2,000	3,000	1,000
				By రఘు మూలధన ఖాతా	-	-	1,600
				By రవి మూలధన ఖాతా	-	-	2,400
	44,000	61,000	31,000		44,000	61,000	31,000
				By తెచ్చిన నిల్వ	42,400	58,600	-

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 205 10-03-2022 14:25:10

2019, మార్చి 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			భవనాలు	60,000	
రఘు	42,400		కూడండి : పెరుగుదల	12,000	72,000
రవి	58,600	1,01,000	యంత్రాలు	70,000	
రమేష్ రుణం		31,000	తీసివేయండి: తరుగుదల	7,000	63,000
వివిధ రుణదాతలు		50,000	సరుకు నిల్వ	20,000	
			కూడండి : పెరుగుదల	2,000	22,000
			రుణగ్రస్తులు	18,000	
			తీసివేయండి: రాని బాకీల ఏర్పాటు	2,000	16,000
			బ్యాంకులో నగదు		9,000
		1,82,000			1,82,000

విద్యార్థుల గమనిక

1. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తి ఇవ్వనందున, కొనసాగే భాగస్తులు వారి పాత లాభనష్టాల నిష్పత్తి 2:3 ప్రకారం పంచుకొంటారని భావించాలి.

2. గుడ్‌విల్‌లో రమేష్ వాటా $= 24,000 \times \frac{1}{6} = ₹\ 4,000$

   రమేష్‌కు చెల్లించవలసిన గుడ్‌విల్‌లో కొనసాగే భాగస్తుల వాటా

   రఘు: $4,000 \times 2/5 = ₹\ 1,600$

   రవి: $4,000 \times 3/5 = ₹\ 2,400$

ఉదాహరణ 19

ముత్తు, మురళి మరియు మనోజ్ ఒక సంస్థలో భాగస్వాములు మరియు 3:1:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటున్నారు. 2018, డిసెంబర్ 31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి క్రింద ఇవ్వబడింది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			యంత్రాలు	45,000
ముత్తు	20,000		ఫర్నిచర్	5,000
మురళి	25,000		రుణగ్రస్తులు	30,000
మనోజ్	20,000	65,000	సరుకు నిల్వ	20,000
సాధారణ రిజర్వు		6,000		
రుణదాతలు		29,000		
		1,00,000		1,00,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 206 10-03-2022 14:25:10

ఈ క్రింది షరతులకు లోబడి మనోజ్ 2018, డిసెంబర్ 31న విరమించాడు :

(i) ముత్తు మరియు మురళి 3: 2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు.

(ii) ఆస్తులను ఈ క్రింది విధంగా మదింపు చేశారు:

యంత్రాలు ₹ 43,000, సరుకు నిల్వ ₹ 27,000, రుణగ్రస్తులు ₹ 28,000.

(iii) సంస్థ గుడ్‌విల్ విలువ ₹ 30,000

(iv) మనోజ్‌కు చెల్లించవలసిన మొత్తం వెంటనే చెల్లించలేదు.

మనోజ్ విరమణ తరువాత అవసరమైన ఆవర్జా ఖాతాలను మరియు ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To యంత్రాలు ఖాతా		2,000	By సరుకు నిల్వ ఖాతా	7,000
To రుణగ్రస్తులు ఖాతా		2,000		
To పునర్మూల్యాంకనము పై లాభం పంపిణీ				
ముత్తు మూలధన ఖాతా	1,500			
మురళి మూలధన ఖాతా	500			
మనోజ్ మూలధన ఖాతా	1,000	**3,000**		
		7,000		7,000

Dr. **భాగస్తుల మూలధన ఖాతా లు** **Cr.**

వివరాలు	ముత్తు ₹	మురళి ₹	మనోజ్ ₹	వివరాలు	ముత్తు ₹	మురళి ₹	మనోజ్ ₹
To మనోజ్ మూలధన ఖాతా	3,000	7,000	-	By తెచ్చిన నిల్వ	20,000	25,000	20,000
To మనోజ్ రుణం ఖాతా			33,000	By సాధారణ రిజర్వు ఖాతా	3,000	1,000	2,000
To తేల్చిన నిల్వ	**21,500**	**19,500**		By పునర్మూల్యాంకన ఖాతా (లాభం)	1,500	500	1,000
				By ముత్తు మూలధన ఖాతా			3,000
				By మనోజ్ మూలధన ఖాతా			7,000
	24,500	26,500	33,000		24,500	26,500	33,000
				By తెచ్చిన నిల్వ	21,500	19,500	

గమనిక:

(i) లబ్ధి నిష్పత్తిని లెక్కించడం :

లబ్ధి వాటా = క్రొత్తవాటా – పాత వాటా

ముత్తు $= \frac{3}{5} - \frac{3}{6} = \frac{18-15}{30} = \frac{3}{30}$

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 207 10-03-2022 14:25:10

మురళి = $\frac{2}{5}-\frac{1}{6}=\frac{12-5}{30}=\frac{7}{30}$

కాబట్టి, ముత్తు మరియు మురళిల లబ్ది నిష్పత్తి 3:7

(ii) గుడ్‌విల్ సర్దుబాటు

సంస్థ గుడ్‌విల్ = ₹ 30,000

మనోజ్‌కు గుడ్‌విల్‌లో వాటా = $30,000 \times \frac{2}{6}$ = ₹ 10,000

ఇది ముత్తు మరియు మురళి యొక్క మూలధన ఖాతాలలో 3:7 యొక్క నిష్పత్తిలో సర్దుబాటు చేయాలి.

అనగా,

ముత్తు : $10,000 \times \frac{3}{10}$ = ₹ 3,000

మురళి : $10,000 \times \frac{7}{10}$ = ₹ 7,000

2018, డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు			యంత్రాలు	45,000	
ముత్తు	21,500		తీసివేయండి : తరుగుదల	2,000	43,000
మురళి	19,500	41,000	ఫర్నిచర్		5,000
మనోజ్ రుణం ఖాతా		33,000	రుణగ్రస్తులు	30,000	
వివిధ రుణదాతలు		29,000	తీసివేయండి: రాని బాకీల ఏర్పాటు	2,000	28,000
			సరుకు నిల్వ	20,000	
			కూడండి : పెరుగుదల	7,000	27,000
		1,03,000			1,03,000

భాగస్తుని మరణం (DEATH OF A PARTNER)

6.9 భాగస్తుని మరణంతో అవసరమైన సర్దుబాట్లు.

భాగస్తులు మరణించినప్పుడు, భాగస్వామ్యం రద్దు లేదా పునర్నిర్మాణం చెయ్యాలి. భాగస్తుల మరణంపై క్రింది సర్దుబాట్లు అవసరమవుతుంది :

(1) పంపిణీ కాని లాభాలు, రిజర్వు మరియు నష్టాల పంపిణీ

(2) ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం

(3) క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తిని లెక్కించడం.

(4) గుడ్‌విల్ సర్దుబాటు.

(5) మరణించిన తేదీ వరకు ప్రస్తుత సంవత్సరపు లాభనష్టాల సర్దుబాటు.

(6) మరణించిన భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించడం.

భాగస్తుడు మరణించినపుడు ఖాతా పుస్తకాలలో చేయవలసిన సర్దుబాట్లు భాగస్తుని విరమణ విషయంలో చేసే సర్దుబాట్లు ఇక్కడ చెయ్యాలి. మరణించిన భాగస్తునికి చెల్లించవలసిన మొత్తం చెల్లింపులు మాత్రం వేరుగా

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 208 10-03-2022 14:25:10

ఉంటుంది. విరమణ విషయంలో భాగస్తునికి సంస్థ నుండి చెల్లించవలసిన మొత్తం అతనికి చెల్లించబడుతుంది. భాగస్తుడు మరణించినపుడు మరణించిన భాగస్తుని యొక్క కార్యనిర్వాహకుడికిగాని, అతని వారసులకు గాని చెల్లిస్తారు. మరణించిన భాగస్తునికి చెల్లించవలసిన మొత్తం చెల్లింపులకు సంబంధించి క్రింది చిట్టా పద్దులు వ్రాయాలి.

(i) మరణించిన భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని మరణించిన భాగస్తుని యొక్క కార్యనిర్వాహకుడికి లేదా అతని వారసులకు బదిలీ చేయడం.

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	మరణించిన భాగస్తుని మూలధనం ఖాతా Dr.		xxx	
	To మరణించిన భాగస్తుని కార్యనిర్వాహకుడు ఖాతా			xxx

(ii) చెల్లింపు చేసే పద్ధతులు

(a) చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే నగదుగా చెల్లించినప్పుడు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	మరణించిన భాగస్తుని కార్యనిర్వాహకుడు ఖాతా Dr.		xxx	
	To నగదు / బ్యాంకు ఖాతా			xxx

(b) చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే నగదుగా చెల్లించనప్పుడు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	మరణించిన భాగస్తుని కార్యనిర్వాహకుడు ఖాతా Dr.		xxx	
	To మరణించిన భాగస్తుని యొక్క కార్యనిర్వాహక రుణం ఖాతా			xxx

(c) చెల్లించాల్సిన మొత్తాన్ని పాక్షికంగా వెంటనే నగదుగా చెల్లించినప్పుడు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	మరణించిన భాగస్తుని కార్యనిర్వాహకుడు ఖాతా Dr.		xxx	
	To నగదు / బ్యాంకు ఖాతా (చెల్లించిన మొత్తం)			xxx
	To మరణించిన భాగస్తుని యొక్క కార్యనిర్వాహక రుణం ఖాతా			xxx

ఉదాహరణ: 20

రత్న, భాస్కర్ మరియు ఇబ్రహీం వరుసగా 2:3:4 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్వాములు. రత్న 2018, డిసెంబర్ 31న మరణించారు. ఆమెకు చెల్లించాల్సిన మొత్తం ₹ 1,00,000 క్రెడిట్ నిల్వలను చూపించింది. క్రింది సందర్భంలో చిట్టా పద్దులను నమోదు చేయండి.

(ఎ) చెల్లించాల్సిన మొత్తం చెక్కు ద్వారా వెంటనే చెల్లించినపుడు.

(బి) చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించనపుడు.

(సి) ₹ 60,000 చెక్కు ద్వారా వెంటనే చెల్లించినపుడు.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 209 10-03-2022 14:25:10

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	అ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	(ఎ) రత్న యొక్క కార్యనిర్వాహకుడు ఖాతా Dr.		1,00,000	
	To బ్యాంకు ఖాతా			1,00,000
	(చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించినందుకు)			
	(బి) రత్నా కార్యనిర్వాహకుడు ఖాతా Dr.		1,00,000	
	To రత్న యొక్క కార్యనిర్వాహకుని రుణం ఖాతా			1,00,000
	(చెల్లించాల్సిన మొత్తం రుణం ఖాతాకు బదిలీ చేసినందుకు)			
	(సి) రత్న కార్యనిర్వాహకుడు ఖాతా Dr.		1,00,000	
	To బ్యాంకు ఖాతా			60,000
	To రత్న యొక్క కార్యనిర్వాహకుని రుణం ఖాతా			40,000
	(₹ 60,000 చెల్లించి, మిగిలిన మొత్తాన్ని రుణ ఖాతాకు బదిలీ బదిలీ చేసినందుకు)			

మీకు తెలుసా?

భాగస్వామ్య సంస్థ యొక్క భాగస్తుల జీవితానికి జీవిత భీమా చేయవచ్చు. జీవిత భీమా వ్యక్తిగత జీవిత భీమా మరియు ఉమ్మడి జీవిత భీమా రెండూ కావచ్చు. వ్యక్తిగత జీవిత భీమా విషయంలో, భాగస్వామి మరణించినప్పుడు మాత్రమే భీమా పాలసి పరిపక్వం చెందుతుంది మరియు భీమా మొత్తం భీమా సంస్థ నుండి స్వీకరిస్తారు..

ఉమ్మడి జీవిత భీమా ఉన్నప్పుడు అందరి భాగస్తుల జీవితానికి ఒకే భీమా తీసుకొంటారు. భాగస్వాములో ఎవరైనా మరణించినప్పుడు, భీమా పాలసి పరిపక్వం చెందుతుంది మరియు హామీ ఇవ్వబడిన మొత్తం అందుతుంది. రెండు రకాల పాలసీలలో భీమా ప్రీమియం భాగస్వామ్య సంస్థచే చెల్లించబడుతుంది. భీమా సంస్థ నుండి అందుకున్న మొత్తాన్ని మరణించిన భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని పరిష్కరించడానికి ఉపయోగిస్తారు.

ఉదాహరణ: 21

సుందర్, వివేక్ మరియు పాండియన్ భాగస్వాములు వారు 3:2:1 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటున్నారు. 2018, డిసెంబర్ 31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి క్రింద విధంగా ఉంది:

2018, డిసెంబర్ 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు:			భూమి	80,000
సుందర్	50,000		సరకు నిల్వ	20,000
వివేక్	40,000		రుణగ్రస్తులు	30,000
పాండియన్	10,000	1,00,000	బ్యాంకులో నగదు	14,000
సాధారణ రిజర్వు		36,000	లాభనష్టాల ఖాతా (నష్టం)	6,000
వివిధ రుణదాతలు		14,000		
		1,50,000		1,50,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 210 10-03-2022 14:25:10

1.1.2019న, పాండియన్ మరణించాడు మరియు అతని మరణం తరువాత ఈ క్రింది ఏర్పాట్లు చేయబడ్డాయి:

(i) సరకు నిల్వ 10% తగ్గుతుంది.

(ii) భూమి విలువ ₹ 11,000 పెరిగింది.

(iii) రుణగ్రస్తులు విలువను ₹ 3,000 తగ్గించండి.

(iv) పాండియన్‌కు చెల్లించాల్సిన మొత్తం చెల్లించబడలేదు.

పునర్మూల్యాంకనం ఖాతా, భాగస్తుల మూలధన ఖాతా మరియు మరణం తరువాత సంస్థ ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To సరకు నిల్వ ఖాతా		2,000	By భూమి ఖాతా	11,000
To రుణగ్రస్తులు ఖాతా		3,000		
పునర్మూల్యాంకనము పై లాభం పంపిణీ				
సుందర్ మూలధన ఖాతా (3/6)	3,000			
వివేక్ మూలధన ఖాతా (2/6)	2,000			
పాండియన్ మూలధన ఖాతా(1/6)	1,000	**6,000**		
		11,000		11,000

Dr. **భాగస్తుల మూలధన ఖాతాలు** **Cr.**

వివరాలు	సుందర్ ₹	వివేక్ ₹	పాండియన్ ₹	వివరాలు	సుందర్ ₹	వివేక్ ₹	పాండియన్ ₹
To లాభనష్టాల ఖాతా	3,000	2,000	1,000	By తెచ్చిన నిల్వ	50,000	40,000	10,000
To పాండియన్ కార్యనిర్వాహకుని ఖాతా			16,000	By సాధారణ రిజర్వు ఖాతా	18,000	12,000	6,000
To తేల్చిన నిల్వ	**68,000**	**52,000**		By పునర్మూల్యాంకన ఖాతా (లాభం)	3,000	2,000	1,000
	71,000	54,000	17,000		71,000	54,000	17,000
				By తెచ్చిన నిల్వ	68,000	52,000	

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 211 10-03-2022 14:25:10

2019, జనవరి 1 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు		₹
మూలధన ఖాతాలు:			భూమి	80,000	
సుందర్	68,000		కూడండి : పెరుగుదల	11,000	91,000
వివేక్	52,000	1,20,000	సరకు నిల్వ	20,000	
పాండియన్ కార్యనిర్వాహకుడు ఖాతా		16,000	తీసివేయండి: తరుగుదల	2,000	18,000
వివిధ రుణదాతలు		14,000	రుణగ్రస్తులు	30,000	
			తీసివేయండి: తరుగుదల	3,000	27,000
			బ్యాంకులో నగదు		14,000
		1,50,000			1,50,000

ఉదాహరణ 22

రమేష్, రవి మరియు ఆకాష్ భాగస్వాములు వారు తమ మూలధన నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 31.12.2017 నాటికి వారి ఆస్థి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

2017, డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			ప్లాంటు మరియు యంత్రాలు		45,000
రమేష్	30,000		సరకు నిల్వ		22,000
రవి	30,000		రుణగ్రస్తులు		15,000
ఆకాష్	20,000	80,000	బ్యాంకులో నగదు		10,000
సాధారణ రిజర్వు		8,000	చేతిలో నగదు		4,000
వివిధ రుణదాతలు		8,000			
		96,000			96,000

ఆకాష్ 31.3.2018న మరణించారు. ఆకాష్ మరణం తరువాత, ఈ క్రింది సర్దుబాట్లు చేశారు:

(i) ప్లాంటు మరియు యంత్రాలు ₹ 54,000గా విలువ కట్టారు.

(ii) సరకు నిల్వ ₹ 1,000 తగ్గింది.

(iii) సంస్థ గుడ్‌విల్ ₹ 24,000గా విలువ కట్టారు.

(iv) మరణానికి ముందు పూర్తయిన మూడు సంవత్సరాల లాభం యొక్క సగటు లాభం ఆధారంగా ఆకాష్‌కు లాభాలు వాటా గత ఆర్థిక సంవత్సరం ముగింపు నుండి మరణించిన తేదీ వరకు లెక్కించబడుతుంది. 2015, 2016 మరియు 2017 సంవత్సరాల్లో లాభం వరుసగా ₹ 66,000, ₹ 60,000 మరియు ₹ 66,000.

ఆకాష్ మరణించిన వెంటనే అవసరమైన ఆవర్జా ఖాతాలు మరియు ఆస్థి అప్పుల పట్టి తయారు చేయండి.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 212 10-03-2022 14:25:10

జవాబు

Dr. **పునర్మూల్యాంకన ఖాతా** **Cr.**

వివరాలు	₹	₹	వివరాలు	₹
To సరకు నిల్వ ఖాతా		1,000	By ప్లాంటు మరియు యంత్రాలు ఖాతా	9,000
To పునర్మూల్యాంకనము పై లాభం పంపిణీ				
రమేష్ మూలధన ఖాతా (3/8)	3,000			
రవి మూలధన ఖాతా (3/8)	3,000			
ఆకాష్ మూలధన ఖాతా (2/8)	2,000	**8,000**		
		9,000		9,000

Dr. **భాగస్తుల మూలధన ఖాతాలు** **Cr.**

వివరాలు	రమేష్ ₹	రవి ₹	ఆకాష్ ₹	వివరాలు	రమేష్ ₹	రవి ₹	ఆకాష్ ₹
To ఆకాష్ మూలధనం ఖాతా	3,000	3,000		By తెచ్చిన నిల్వ	30,000	30,000	20,000
To ఆకాష్ కార్యనిర్వాహకుని ఖాతా			**34,000**	By సాధారణ రిజర్వు ఖాతా	3,000	3,000	2,000
To తేల్చిన నిల్వ	**33,000**	**33,000**		By పునర్మూల్యాంకన ఖాతా (లాభం)	3,000	3,000	2,000
				By లాభనష్టాల అనామతు ఖాతా			4,000
				By రమేష్ మూలధనం ఖాతా			3,000
				By రవి మూలధనం ఖాతా			3,000
	36,000	36,000	34,000		36,000	36,000	34,000
				By తెచ్చిన నిల్వ	33,000	33,000	

2018, డిసెంబర్ 31 నాటికి ఆస్థి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు:			ప్లాంటు మరియు యంత్రాలు	45,000	
రమేష్	33,000		కూడండి : పెరుగుదల	9,000	54,000
రవి	33,000	66,000	సరకు నిల్వ	22,000	
ఆకాష్ కార్యనిర్వాహకుని ఖాతా		34,000	తీసివేయండి: తరుగుదల	1,000	21,000
వివిధ రుణదాతలు		8,000	రుణగ్రస్తులు		15,000
			బ్యాంకులో నగదు		10,000
			చేతిలో నగదు		4,000
			లాభనష్టాల అనామతు ఖాతా		4,000
		1,08,000			1,08,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 213 10-03-2022 14:25:10

లెక్కించు విధానం (Working notes):

(i) లాభనష్టాల పంపిణీ నిష్పత్తి

లాభనష్టాల పంపిణీ నిష్పత్తి = మూలధన నిష్పత్తి = 30,000: 30,000: 20,000 అంటే, 3:3:2

రమేష్ మరియు రవి మధ్య లబ్ధి నిష్పత్తి = పాత లాభం పంచుకొనే నిష్పత్తి = 3: 3 అంటే 1: 1

(ii) ప్రస్తుత సంవత్సరం లాభంలో ఆకాష్ వాటాను లెక్కించడం

$$\text{సగటు లాభం} = \frac{66,000+60,000+66,000}{3} = \frac{1,92,000}{3} = ₹\ 64,000$$

మరణించిన తేదీ వరకు ప్రస్తుత సంవత్సరం లాభం = 64,000 × 3/12 = ₹ 16,000

ప్రస్తుత సంవత్సరపు లాభంలో ఆకాష్ వాటా = 16,000 × 2/8 = ₹ 4,000

(iii) ఆకాష్‌కు గుడ్‌విల్‌లో వాటా = 24,000 × 2/8 = ₹ 6,000

దీనిని 1:1 నిష్పత్తిలో రమేష్ మరియు రవి చెల్లించాలి.

గుర్తుంచుకోవలసిన అంశాలు

- భాగస్వామి పదవీ విరమణలో, ఇప్పటికే ఉన్న ఒప్పందం రద్దువుతుంది. సంస్థ పునర్నిర్మించబడి ఇతర భాగస్తులు క్రొత్త ఒప్పందంతో భాగస్వామ్య సంస్థను కొనసాగిస్తారు.
- సంస్థ నుండి విరమణ చేసిన తేదీ వరకు సంస్థ చర్యలకు విరమించే భాగస్తుడు బాధ్యత వహించాలి.
- భాగస్తుని విరమణ సమయంలో, విరమణ తేదీ వరకు సేకరించిన లాభాలు మరియు నష్టాలు మరియు రిజర్వులు పాత లాభనష్టాల పంపిణీ నిష్పత్తిలో భాగస్వాములందరికీ పంపిణీ చెయ్యాలి.
- భాగస్వామి భాగస్వామ్య సంస్థ నుండి విరమణ చేసినప్పుడు, ఆస్తులు మరియు అప్పులు తిరిగి అంచనా వేసి పాత లాభనష్టాల పంపిణీ నిష్పత్తిలో భాగస్వాములందరికీ తిరిగి పునర్మూల్యాంకనంపై లాభం లేదా నష్టాన్ని పంపిణీ చేయాలి.
- భాగస్తుని విరమణ సమయంలో, కొనసాగే భాగస్వాములు విరమణ భాగస్వామి లాభంలో కొంత భాగాన్ని పొందుతారు. అందువల్ల విరమణ చేసే భాగస్వామి యొక్క గుడ్‌విల్ వాటాను కొనసాగే భాగస్వాముల మూలధన ఖాతాల ద్వారా సర్దుబాటు చెయ్యాలి.
- లబ్ధి నిష్పత్తి అంటే కొనసాగే భాగస్వాములు లాభంలో పొందే వాటా లబ్ధి నిష్పత్తి, క్రొత్త వాటాలో పాత వాటా తీసివేయగా వస్తుంది.
- విరమణ చేసిన భాగస్వామికి చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే నగదు రూపంలో చెల్లించడం లేదా భాగస్వామి యొక్క రుణం ఖాతాకు చెల్లించాల్సిన మొత్తాన్ని బదిలీ చేయడం, లేదా మొత్తంలో కొంత భాగాన్ని వెంటనే నగదు రూపంలో చెల్లించి, బకాయిలను రుణానికి బదిలీ చేయడం ద్వారా భాగస్వామి ఖాతా పరిష్కరించవచ్చు.
- ఒక భాగస్వామి మరణించినప్పుడు సంస్థ నుండి చెల్లించాల్సిన మొత్తాన్ని మరణించిన భాగస్వామి యొక్క కార్యనిర్వాహకుడు లేదా అతని వారసులకు చెల్లిస్తారు.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 214 10-03-2022 14:25:10

స్వీయ పరీక్ష ప్రశ్నలు

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము

1. భాగస్తుడు భాగస్వామ్య సంస్థ నుండి జూన్ 30న విరమించాడు. సంస్థ యొక్క అన్ని చర్యలకు అతను బాధ్యత ----

(అ) ప్రస్తుత ఖాతా వ్యవధి ముగింపు (ఆ) మునుపటి ఖాతా వ్యవధి ముగింపు

(ఇ) అతను విరమణ చేసిన తేదీ వరకు (ఈ) అతని చివరి పరిష్కారం తేదీ వరకు

2. భాగస్వామ్య సంస్థ నుండి భాగస్వామి విరమణ చేసిన తరువాత, పంపిణీ కాని లాభాలు మరియు నష్టాలు భాగస్వాములకు ---------- నిష్పత్తి ప్రకారం పంపిణీ చేస్తారు.

(అ) కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి (ఆ) పాత లాభనష్టాల పంపిణీ నిష్పత్తి

(ఇ) లబ్ది నిష్పత్తి (ఈ) త్యాగ నిష్పత్తి

3. భాగస్వామి విరమణ చేసిన తరువాత, సాధారణ రిజర్వ్ ---------- ఖాతాకు బదిలీ చేయబడుతుంది.

(అ) భాగస్తులందరి మూలధన ఖాతా (ఆ) పునర్మూల్యాంకన ఖాతా

(ఇ) కొనసాగుతున్న భాగస్వాముల మూలధన ఖాతా (ఈ) మెమోరాండం పునర్మూల్యాంకన ఖాతా

4. పునర్మూల్యాంకన ఖాతా, అప్పుల పెరుగుదలకు దారితీస్తుంది

(అ) లబ్ది (ఆ) నష్టం (ఇ) లాభం (ఈ) వీటిలో ఏదీ లేదు

5. భాగస్వామి విరమణ సమయంలో, లబ్ది నిష్పత్తిని లెక్కించడానికి గల కారణం

(అ) పునర్మూల్యాంకన లాభం లేదా నష్టాన్ని బదిలీ చేయడానికి

(ఆ) పంపిణీ కాని లాభాలు మరియు నష్టాలను పంపిణీ చేయడం

(ఇ) గుడ్‌విల్‌ను సర్దుబాటు చేయడానికి

(ఈ) వీటిలో ఏదీ లేదు

6. విరమణ చేసిన భాగస్వామికి చెల్లించవలసిన మొత్తాన్ని వెంటనే చెల్లించకపోతే, అది ----- ఖాతాకు బదిలీ చేయబడుతుంది.

(అ) బ్యాంకు ఖాతా (ఆ) విరమణ భాగస్వామి మూలధన ఖాతా

(ఇ) విరమణ భాగస్వామి రుణం ఖాతా (ఈ) ఇతర భాగస్వాముల మూలధన ఖాతా

7. 'A' అనునతడు భాగస్వామ్య సంస్థలో ఒక భాగస్వామి. అతను 2019 మార్చి 31న మరణించాడు. అతనికి చెల్లించాల్సిన మొత్తం ₹ 25,000, అది వెంటనే చెల్లించబడలేదు. ఇది ----- ఖాతాకు బదిలీ చేయబడుతుంది.

(అ) A మూలధన ఖాతా (ఆ) A కరెంటు ఖాతా

(ఇ) A కార్యనిర్వాహక ఖాతా (ఈ) A కార్యనిర్వాహక రుణ ఖాతా

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 215 10-03-2022 14:25:10

8. A, B మరియు C భాగస్వాములు వారు 2:2:1 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. B విరమణ చేసిన తరువాత, సంస్థ గుడ్‌విల్ విలువ ₹ 30,000 గా ఉంది. B కోసం A మరియు C చెల్లించవలసిన మొత్తం కనుగొనండి:

(అ) ₹ 20,000 మరియు ₹ 10,000 (ఆ) ₹ 10,000 మరియు ₹ 20,000

(ఇ) ₹ 8,000 మరియు ₹ 4,000 (ఈ) ₹ 15,000 మరియు ₹ 15,000

9. A, B మరియు C భాగస్వాములు వారు 4:2:3 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. C విరమించాడు A మరియు B ల మధ్య క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి ----------

(అ) 4:3 (ఆ) 3:4 (ఇ) 2:1 (ఈ) 1:2

10. X, Y మరియు Z భాగస్వాములు లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకుంటారు. X అను భాగాస్తుడు 2019, ఏప్రిల్ 1 న మరణించాడు. 2018 లాభం ₹ 36,000 ఆధారంగా 2019 లాభంలో X యొక్క వాటాను కనుగొనండి:

(అ) ₹ 1,000 (ఆ) ₹ 3,000 (ఇ) ₹ 12,000 (ఈ) ₹ 36,000

సమాధానాలు

1 (ఇ)	**2(ఆ)**	**3(అ)**	**4(ఆ)**	**5 (ఇ)**	**6(ఇ)**	**7(ఈ)**	**8(అ)**	**9(ఇ)**	**10(అ)**

II. చాలా చిన్న సమాధాన ప్రశ్నలు

1. భాగస్తుని విరమణ అంటే ఏమిటి?
2. లబ్ధి నిష్పత్తి అంటే ఏమిటి?
3. లబ్ధి నిష్పత్తిని లెక్కించడం యొక్క ఉద్దేశ్యం ఏమిటి?
4. మరణించిన భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని మరణించిన భాగస్తుని యొక్క కార్యనిర్వాహకుడికి బదిలీ చేయడానికి చిట్టా పద్దును వ్రాయండి.

III. చిన్న సమాధానం ప్రశ్నలు

1. భాగస్వామ్య సంస్థలో భాగస్తుని విరమణ సమయంలో చేసిన సర్దుబాట్లను జాబితా వ్రాయండి.
2. త్యాగ నిష్పత్తి మరియు లబ్ధి నిష్పత్తి మధ్య తేడాను గుర్తించండి.
3. బయటకు వెళ్ళే భాగస్తునికి చెల్లించవలసిన మొత్తాన్ని పరిష్కరించే మార్గాలు ఏమిటి?

IV అభ్యాసాలు

భాగస్తుని విరమణ

పంపిణీ కాని లాభాలు, రిజర్వులు మరియు నష్టాల పంపిణీ

1. ధీనా, సూర్య మరియు జానకి భాగస్వాములు వారు 5:3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు . 31.3.2018 న ధీనా పదవీ విరమించాడు. విరమణ తేదీన, సంస్థ యొక్క పుస్తకాలు 50,000 రిజర్వ్ నిధి చూపించాయి. రిజర్వ్ నిధి బదిలీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

(సమాధానం: రిజర్వ్ నిధి : ధీనా: ₹ 25,000 (Cr.); సూర్య: ₹ 15,000 (Cr.); జానకి: ₹ 10,000 (Cr.))

2. రోసీ, రతి మరియు రాణి భాగస్వాములు. వారు లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకుంటారు. రతి 1.1.2018న భాగస్వామ్యం నుండి విరమించింది. ఆ తేదీన, వారి ఆస్తుల వైపు ₹ 45,000 నష్టాన్ని చూపించింది. పంపిణీ కాని నష్టాన్ని పంపిణీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

(సమాధానం: రోసీ: ₹ 15,000 (Dr.); రతి: ₹ 15,000 (Dr.); రాణి: ₹ 15,000 (Dr.))

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 216 10-03-2022 14:25:10

3. ఆకాష్, ముఖేష్ మరియు సంజయ్ భాగస్వాములు. వారు 3:2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 31 మార్చి, 2017 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు			భవనాలు	1,10,000
ఆకాష్	40,000		వాహనాలు	30,000
ముఖేష్	60,000		వర్తకంలోని సరకు నిల్వ	26,000
సంజయ్	30,000	1,30,000	రుణగ్రస్తులు	25,000
లాభ నష్టాల వినియోగిత ఖాతా		12,000	చేతిలో నగదు	15,000
సాధారణ రిజర్వు		24,000		
కార్మికుల పరిహార నిధి		18,000		
చెల్లింపు బిల్లులు		22,000		
		2,06,000		2,06,000

పంపిణీ కాని సంచిత లాభాలను బదిలీ చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి మరియు భాగస్వాముల మూలధన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: ఆకాష్ మూలధనం: ₹ 67,000 (Cr.); ముఖేష్ మూలధనం: ₹ 78,000 (Cr.); సంజయ్ మూలధనం: ₹ 39,000 (Cr.))

ఆస్తులు మరియు అప్పుల పునర్మూల్యాంకనం

4. రోజా, నీల మరియు కనక భాగస్వాములు వారు 4:3:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 1 ఏప్రిల్ 2017న, రోజా పదవీ విరమణ చేసిన తరువాత, ఈ క్రింది సర్దుబాట్లుకు అంగీకరించారు.

(i) భవనాల విలువను ₹ 30,000 పెంచండి.

(ii) సరకు నిల్వ ₹ 5,000, ఫర్నిచర్‌ను ₹ 12,000 తరుగుదల తీసేవేయండి.

(iii) ₹ 1,000 చెల్లించవలసిన బాధ్యత ఏర్పాటు చేయండి.

చిట్టా పద్దులను నమోదు చేయండి, పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 12,000)

5. వినోథ్, కార్తీ మరియు ప్రణవ్ భాగస్వాములు. వారు 2:2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 2018 ఏప్రిల్ 1న ప్రణవ్ భాగస్వామ్యం నుండి పదవీ విరమించాడు. క్రింది సర్దుబాట్లు చేయవలసి ఉంది.

(i) భూమి మరియు భవనం విలువను ₹ 18,000 పెరిగింది.

(ii) యంత్రాల విలువను ₹ 15,000 తగ్గింది.

(iii) బకాయిల ఖర్చు ₹ 8000 ఏర్పాటు చేయండి.

చిట్టా పద్దులు నమోదు చేయండి మరియు పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన నష్టం: ₹ 5,000)

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 217 10-03-2022 14:25:11

6. చంద్రు, విశాల్ మరియు రమణన్ భాగస్వాములు వారు లాభాలు మరియు నష్టాలను సమానంగా పంచుకుంటారు. 31 మార్చి, 2018 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు		₹	ఆస్తులు		₹
మూలధన ఖాతాలు			ఫర్నిచర్		60,000
చంద్రు	60,000		యంత్రాలు		1,20,000
విశాల్	70,000		వివిధ రుణగ్రస్తులు	33,000	
రమణన్	70,000	2,00,000	తీసివేయండి: సంశయాత్మక బాకీల నిధి	3,000	30,000
చెల్లింపు బిల్లులు		80,000			
			వసూలు బిల్లులు		50,000
			చేతిలో నగదు		20,000
		2,80,000			2,80,000

క్రింది షరతులకు లోబడి రమణన్ 31 మార్చి 2019న పదవి విరమించాడు:

(i) యంత్రాలు ₹ 1,50,000 గా విలువ కట్టారు.

(ii) ఫర్నిచర్ విలువ ₹ 10,000 తగ్గించబడింది.

(iii) సంశయాత్మక బాకీల నిధిని ₹ 5,000కు పెంచండి.

(iv)పుస్తకాలలో నమోదు చేయని ₹ 30,000 పెట్టుబడిని ఇప్పుడు నమోదు చేయండి.

అవసరమైన చిట్టా పద్దులను నమోదు మరియు పునర్మూల్యాంకన ఖాతాను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 48,000)

కొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ధి నిష్పత్తి

7. కయల్, మాలా మరియు నీలా భాగస్వాములు 2:2:1 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. కయల్ విరమించింది. మాలా మరియు నీలా క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి 3:2. లబ్ధి నిష్పత్తిని లెక్కించండి.

(సమాధానం: లబ్ధి నిష్పత్తి: 1:1)

8. సునీల్, సుమతి మరియు సుందరి భాగస్వాములు 3:3:4 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. సుందరి విరమణ చేసింది మరియు ఆమె వాటాను పూర్తిగా సునీల్ తీసుకుంటాడు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ధి నిష్పత్తిని లెక్కించండి.

(సమాధానం: లబ్ధి నిష్పత్తి: 4:0; కొత్త నిష్పత్తి: 7:3)

9. రాము, సోము, గోపు భాగస్వాములు 3:5:7 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. గోపు విరమణ చేశాడు, అతని వాటాను 3:1 నిష్పత్తిలో రాము మరియు సోము కొనుగోలు చేస్తారు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ధి నిష్పత్తిని లెక్కించండి.

(సమాధానం: లబ్ధి నిష్పత్తి: 3:1; క్రొత్త నిష్పత్తి: 11:9)

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 218 10-03-2022 14:25:11

10. నవీన్, రవి మరియు కుమార్ భాగస్వాములు వరుసగా 1/2, 1/4 మరియు 1/4 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటారు. కుమార్ విరమణ చేశాడు మరియు అతని వాటాను నవీన్ మరియు రవి సమానంగా తీసుకుంటారు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తిని లెక్కించండి.

(సమాధానం: క్రొత్త నిష్పత్తి 5:3; లబ్ది నిష్పత్తి 1:1)

11. మణి, గని మరియు సోని భాగస్వాములు 4:5:6 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. మణి సంస్థ నుండి విరమించాడు. క్రొత్త లాభనష్టాల పంపిణీ నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తిని లెక్కించండి.

(సమాధానం: క్రొత్త లాభం నిష్పత్తి మరియు లబ్ది నిష్పత్తి 5:6)

గుడ్‌విల్ సర్దుబాటు

12. రాజన్, సుమన్ మరియు జగన్ భాగస్వాములు 4:3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. సుమన్ భాగస్వామ్యం నుండి విరమించాడు. విరమణ తేదీన సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 45,000. అస్థిర మూలధన పద్ధతిని అనుసరిస్తారనే భావనపై గుడ్‌విల్ కోసం అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేయండి.

(సమాధానం: సుమన్ గుడ్‌విల్ వాటా: ₹ 15000;
రాజన్ మూలధనం ₹ 10000 **(Dr.)**; జగన్ మూలధనం ₹5000 **(Dr.)**

13. బాలు, చంద్రు మరియు నిర్మల్ భాగస్వాములు. 5:3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 2018 మార్చి 31న నిర్మల్ సంస్థ నుండి విరమించాడు. నిర్మల్ విరమణ చేసిన తేదీన, సంస్థ యొక్క పుస్తకాలలో ₹ 60,000 గుడ్‌విల్ కనిపించింది. అస్థిర మూలధన ఖాతాను అనుసరిస్తారనే భావించి భాగస్వాములు క్రింది విధంగా నిర్ణయించుకుంటే అవసరమైన చిట్టా పద్దులు నమోదు చేయండి.

(ఎ) ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ పూర్తి మొత్తాన్ని రద్దు చేయడం.

(బి) ఇప్పటికే ఉన్న గుడ్‌విల్ సగం రద్దు చేయడం.

((సమాధానం: బాలు మూలధనం ₹ 30,000 **(Dr.)**,
చంద్రు మూలధనం ₹ 1,800, నిర్మల్ మూలధనం ₹ 12,000 **(Dr.)**,
బాలు మూలధనం ₹ 15,000 చంద్రు మూలధనం ₹ 9,000 **(Dr.)**;
నిర్మల్ మూలధనం: ₹ 6,000 **(Dr.)**

విరమించే వరకు ప్రస్తుత సంవత్సరం లాభం లేదా నష్టాల సర్దుబాటు

14. రాణి, జయ మరియు రతి భాగస్వాములు. వారు 2:2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 31.3.2018న రతి భాగస్వామ్యం నుండి విరమించింది. మునుపటి సంవత్సరాల లాభం క్రింది విధంగా ఉంది: 2014: ₹ 10,000; 2015: ₹ 20,000; 2016: ₹ 18,000 మరియు 2017: ₹ 32,000

విరమణ తేదీ వరకు 2018 సంవత్సరానికి రతి లాభంలో వాటాను కనుగొనండి.

(ఎ) మునుపటి సంవత్సరం లాభం ఆధారంగా లాభం పంపిణీ చేసినప్పుడు

(బి) గత 4 సంవత్సరాల సగటు లాభం ఆధారంగా లాభం పంపిణీ చేసినప్పుడు, భాగస్వాముల మూలధనము అస్థిరముగా వున్నాయని భావించి అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేయండి.

(సమాధానం: (ఎ) రతి లాభం వాటా: ₹ 1,600); (బి) రతి లాభం వాటా: ₹ 1,000)

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 219 10-03-2022 14:25:11

విరమించే భాగస్తునికి చెల్లించాల్సిన మొత్తాన్ని పరిష్కరించడం

15. కవిన్, మాధన్ మరియు రంజిత్ భాగస్వాములు వరుసగా 4:3:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. కవిన్ సంస్థ నుండి 2018 డిసెంబర్ 31న పదవీ విరమించాడు. విరమణ చేసిన తేదీన అతని మూలధన ఖాతా క్రెడిట్ నిల్వ ₹ 1,50,000 చూపిస్తుంది. చిట్టా పద్దులను నమోదు చేయండి.

(ఎ) చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించినపుడు.

(బి) చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించనపుడు.

(సి) ₹ 1,00,000 చెల్లించి భవిష్యత్తులో బకాయిలు చెల్లించినపుడు.

(సమాధానం: (ఎ) కవిన్ రుణం : శూన్యం; (బి) కవిన్ రుణం: ₹ 1,50,000; (సి) కవిన్ రుణం: ₹ 50,000)

16. మంజు, చారు మరియు లావణ్య భాగస్వాములు 5:3:2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 2018 మార్చి31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు			భవనాలు	1,00,000
మంజు	70,000		ఫర్నిచర్	80,000
చారు	70,000		సరకు నిల్వ	60,000
లావణ్య	70,000	2,10,000	రుణగ్రస్తులు	40,000
వివిధ రుణదాతలు		40,000	చేతిలో నగదు	20,000
లాభ నష్టాల ఖాతా		50,000		
		3,00,000		3,00,000

మంజు ఈ క్రింది సర్దుబాట్లకు లోబడి 31.03.2018 న భాగస్వామ్య సంస్థ నుండి విరమణ అయ్యారు:

(i) సరకు నిల్వ ₹ 10,000 తరుగుదల ఏర్పాటు చేయండి.

(ii) సంశయాత్మక బాకీల కోసం ₹ 3,000 నిధిని ఏర్పాటు చేయండి.

(iii)భవనాల విలువ ₹ 28,000 పెరిగింది.

విరమణ తర్వాత భాగస్వాముల పునర్మూల్యాంకన ఖాతా మరియు మూలధన ఖాతాలను తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 15,000; మంజు రుణం ఖాతా: ₹ 1,02,500 (Cr.), మూలధన ఖాతా: చారు: ₹ 89,500 (Cr.); లావణ్య: ₹ 83,000 (Cr.))

విస్తృతమైన లెక్కలు

17. కన్నన్, రహీమ్ మరియు జాన్ భాగస్వాములు వారు 5:3:2 నిష్పత్తిలో లాభం మరియు నష్టాలను పంచుకుంటారు. 2017, డిసెంబర్ 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు			భవనాలు	90,000
కన్నన్	1,00,000		యంత్రాలు	60,000
రహీమ్	80,000		రుణగ్రస్తులు	30,000
జాన్	40,000	2,20,000	సరకు నిల్వ	20,000
			బ్యాంకులో నగదు	50,000
కార్మికుల పరిహార నిధి		30,000	లాభ నష్టాల ఖాతా (నష్టం)	20,000
రుణదాతలు		20,000		
		2.70,000		2,70,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 220 10-03-2022 14:25:11

జాన్ కింది షరతులకు లోబడి జాన్ 1 జనవరి 2018 న విరమణ చేశాడు:

(i) భవనాల విలువ 10% పెంచండి

(ii) సరకు నిల్వ 5% తరుగుదల తీసేయండి..

(iii)రానీ బాకీల నిధి ₹ 1,000 ఏర్పాటు చేయండి.

(iv)₹ 8,000 నమోదు చేయని అప్పులు గుర్తించారు.

(v) విరమణ చేసిన భాగస్వామికి వెంటనే చెల్లించాలి.

పునర్మూల్యాంకన ఖాతా, భాగస్వాముల మూలధన ఖాతాలు మరియు విరమణ తర్వాత సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టిని తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన నష్టం: ₹ 1,000; మూలధన ఖాతా: కన్నన్: ₹ 1,04,500, రహీమ్: ₹ 82,700, జాన్‌కు చెల్లించిన మొత్తం ₹41,800; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: 2,15,200)

18. సరన్, అరుణ్ మరియు కరణ్ భాగస్వాములు వారు 4:3:3 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. 31.12.2016 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు			భవనాలు		60,000
సరన్	60,000		యంత్రాలు		40,000
అరుణ్	50,000		పెట్టుబడి		20,000
కరణ్	40,000	1,50,000	సరకు నిల్వ		12,000
సాదారణ రిజర్వు		15,000	రుణగ్రస్తులు	25,000	
రుణదాతలు		35,000	తీసివేయండి : రానీ బాకీలు ఏర్పాటు	1000	24,000
			బ్యాంకులో నగదు		44,000
		2,00,000			2,00,000

కరణ్ ఈ క్రింది షరతులకు లోబడి 1.1.2017న విరమణ చేశాడు:

(i) సంస్థ యొక్క గుడ్‌విల్ ₹ 21,000గా విలువ కట్టారు.

(ii) యంత్రం విలువ 10% పెరిగింది.

(iii) భవనాల విలువ ₹ 80,000 గా విలువ కట్టారు.

(iv)రానీ బాకీలు ఏర్పాటు ₹ 2,000 కు పెంచండి.

(v) సరకు నిల్వపై ₹ 2,000 తరుగుదల ఏర్పాటు చేయండి .

(vi)కరణ్ చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించలేదు .

అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి మరియు పదవీ విరమణ తర్వాత సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹ 21,000; మూలధన ఖాతా: సరన్: ₹70,800; అరుణ్: ₹ 58,100; కరణ్ రుణం ఖాతా: ₹ 57,100; ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 2,21,000)

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 221 10-03-2022 14:25:11

19. రాజేష్, సతీష్ మరియు మథన్ వరుసగా 3:2:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకొనే భాగస్వాములు. 31.3.2017 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి క్రింద ఇవ్వబడింది.

అప్పులు	₹	₹	ఆస్తులు	₹	₹
మూలధన ఖాతాలు			ప్రాంగణం		4,00,000
రాజేష్	4,00,000		యంత్రాలు		4,20,000
సతీష్	3,00,000		రుణగ్రస్తులు		1,60,000
మాథన్	2,50,000	9,50,000	సరకు నిల్వ		3,00,000
సాదారణ రిజర్వు		1,20,000	బ్యాంకులో నగదు		20,000
రుణదాతలు		50,000			
చెల్లింపు బిల్లులు		1,80,000			
		13,00,000			13,00,000

కింది షరతులకు లోబడి మథన్ 31 మార్చి, 2017న విరమణ చేశాడు:

(i) రాజ్ మరియు సతీష్ 3: 2 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు

(ii) ఆస్తులను ఈ క్రింది విధంగా మదింపు చేయాలి:

యంత్రం ₹ 3,90,000, సరకు నిల్వ ₹ 2,90,000, రుణగ్రస్తులు ₹ 1,52,000.

(iii) సంస్థ గుడ్‌విల్ విలువ ₹ 1,20,000గా నిర్ణయించారు.

మథన్ విరమణ చేసిన వెంటనే అవసరమైన ఆవర్జా ఖాతాలు మరియు ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన నష్టం: ₹ 48,000; మథన్ లోన్: ఖాతా ₹ 2,82,000;
రాజేష్ మూలధన ఖాతా : ₹ 4,24,000; సతీష్ మూలధన ఖాతా : ₹ 3,16,000;
ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 12,52,000)

భాగస్తుని మరణం

20. జనని, జానకి మరియు జమున భాగస్తులు. వారు వరుసగా 3:3:1 నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకుంటారు. జానకి 2017 డిసెంబర్ 31న మరణించారు. ఆమె చెల్లించాల్సిన మొత్తం ₹ 1,40,000 క్రెడిట్ నిల్వను చూపించింది. క్రింది సంధర్భాలకు చిట్టా పద్దులు నమోదు చేయండి .

(ఎ) చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించారు .

(బి) చెల్లించాల్సిన మొత్తం వెంటనే చెల్లించలేదు .

(సి) ₹ 75, 000 చెల్లించారు మరియు భవిష్యత్తులో బకాయిలు చెల్లిస్తారు.

21. వర్ష, శాంతి మరియు మాధురి భాగస్వాములు వారు 5:4:3 నిష్పత్తిలో లాభాలను పంచుకుంటున్నారు. 2017 డిసెంబర్ 31 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి క్రింద విధంగా ఉంది:

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు			ప్రాంగణం	1,20,000
వర్ష	80,000		సరకు నిల్వ	40,000
శాంతి	60,000		రుణగ్రస్తులు	50,000
మాధురి	20,000	1,60,000	బ్యాంకులో నగదు	18,000
సాధారణ రిజర్వు		48,000	లాభ నష్టాల ఖాతా (నష్టం)	12,000
వివిధ రుణదాతలు		32,000		
		2,40,000		2,40,000

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 222 10-03-2022 14:25:11

1.1.2018న, మాధురి మరణించింది. మరియు ఆమె మరణం తరువాత ఈ క్రింది ఏర్పాట్లు చేసారు:

(i) సరకు నిల్వను ₹ 5,000 తరుగుదల ఏర్పాటు చేయండి.

(ii) ప్రాంగణం విలువ 20% పెరిగింది.

(iii) రాని బాకీలు ఏర్పాటు ₹ 4,000 చేయండి.

(iv)మాధురి బాకీ మొత్తం చెల్లించలేదు.

పునర్మూల్యాంకన ఖాతా, భాగస్వాముల మూలధన ఖాతాలు మరియు మరణం తరువాత సంస్థ యొక్క ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

((సమాధానం: పునర్మూల్యాంకన లాభం: ₹15,000; వర్ష మూలధనం ఖాతా: ₹1,01,250;
శాంతి మూలధనం ఖాతా: .. 77,000; మాధురి కార్యనిర్వహకుని ఖాతా : ₹ 32,750;
ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 2,43,000)

22. విజయన్, సుధన్ మరియు సుమన్ తమ మూలధన నిష్పత్తిలో లాభాలు మరియు నష్టాలను పంచుకునే భాగస్వాములు. 31.12.2018 నాటికి వారి ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

31.12.2018 నాటికి ఆస్తి అప్పుల పట్టి

అప్పులు	₹	₹	ఆస్తులు	₹
మూలధన ఖాతాలు			భవనాలు	80,000
విజయన్	70,000		సరకు నిల్వ	45,000
సుధన్	50,000		రుణగ్రస్తులు	25,000
సాధారణ రిజర్వు	30,000	1,50,000	బ్యాంకులోని నగదు	20,000
రుణదాతలు		18,000	చేతిలోని నగదు	15,000
లాభ నష్టాల ఖాతా		17,000		
		1,85,000		1,85,000

సుమన్ 31.3.2019న మరణించాడు. సుమన్ మరణం తరువాత, ఈ క్రింది సర్దుబాట్లు చేశాడు:

(i) భవనం విలువ ₹ 1,00,000 గా తేల్చారు.

(ii) సరకు నిల్వ పై ₹ 5,000 తరుగుదల తీసేయండి.

(iii) సంస్థ యొక్క గుడ్‌విల్ విలువ ₹ 36,000గా తేల్చారు.

(iv) మరణానికి ముందు పూర్తి చేసిన మూడు సంవత్సరాల లాభం సగటు ఆధారంగా గత ఆర్థిక సంవత్సరం ముగింపు నుండి మరణించిన తేదీ వరకు లాభం వాటాగా నిర్ణయించారు .

2016, 2017 మరియు 2018 ల లాభం వరుసగా ₹ 40,000, ₹ 50,000 మరియు ₹ 30,000. సుమన్ మరణించిన వెంటనే అవసరమైన ఆవర్జా ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి తయారు చేయండి.

(సమాధానం: పునర్మూల్యాంకన లాభం ₹15000, విజయన్ మూలధనం ఖాతా ₹ 81200, సుధన్
మూలధనం ఖాతా ₹ 58000, సుమన్ కార్యనిర్వహకుని ₹ 45,800,
ఖాతా ఆస్తి అప్పుల పట్టి మొత్తం: ₹ 2,02,000)

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 223 10-03-2022 14:25:11

సందర్భ పరిశీలన

అరుణ్, బాలు, చరణ్ భాగస్వామ్య సంస్థలో భాగస్తులు. కొన్ని సంవత్సరాల తరువాత, చరణ్ అనారోగ్యం కారణంగా సంస్థను విడిచిపెట్టాలని అనుకున్నాడు. మిగతా ఇద్దరు భాగస్తులు దీనికి అంగీకరించారు. రిజర్వులు మరియు ఆస్తులు మరియు అప్పుల యొక్క పునర్మూల్యాంకనం కోసం సర్దుబాట్లు చేసిన తరువాత, చరణ్ యొక్క మూలధన ఖాతా ₹ 1,40,000 నిల్వ చూపించింది. కానీ, అరుణ్, బాలు చరణ్‌కు ₹ 1,65,000 చెల్లించారు. అతని విరమణ తరువాత, సంస్థ యొక్క సేవలో లోపం కారణంగా సంస్థ ఖాతాదారులలో ఒకరు సంస్థపై కేసు దాఖలు చేసారు.

క్రింది వాటి గురించి చర్చించండి:

1. అనారోగ్యం కాకుండా, విరమణకు కారణాలగు ఇతర అంశాలు ఏవి?
2. చరణ్ సంస్థను విడిచిపెట్టినప్పుడు ఖాతాల్లో చేయవలసిన సర్దుబాట్లు ఏమిటి?
3. చరణ్‌కు 1,40,000 రూపాయలకు బదులుగా 1,65,000 రూపాయలు చెల్లించడానికి కారణం ఏమిటి?
4. చరణ్ చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించడానికి సంస్థ వద్ద తగినంత నగదు లేకపోతే, ఏమి చేయవచ్చు?
5. ఖాతాదారుడు దాఖలు చేసిన కేసుకు చరణ్ బాధ్యత వహించాలా?

మరింత అన్వేషించడానికి

భాగస్వామి మరణం తరువాత, మిగిలిన భాగస్తులు భాగస్వామ్య సంస్థను మూసివేయడానికి అంగీకరిస్తే, ఏమి చేయాలి?

పరిశీలనా గ్రంథాలు : Reference

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. R L Gupta and V K Gupta, Financial Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. S P Jain and K L Narang, Advanced Accountancy Vol – I, 2016, Kalyani Publishers, New Delhi.
4. Dalston L Cecil and Jenitra L Merwin, Financial Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.
5. Fundamentals of Accounting, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

12th-Accountancy_Telugu_Medium_Unit_6.indd 224 10-03-2022 14:25:11

యూనిట్

7

కంపెనీ ఖాతాలు

COMPANY ACCOUNTS

విషయ సూచిక

7.1 పరిచయం

7.2 కంపెనీ అర్థం మరియు నిర్వచనం

7.3 కంపెనీ లక్షణాలు

7.4 వాటాల అర్థం మరియు వాటాల రకాలు

7.5 వాటా మూలధన విభాగాలు

7.6 ఈక్విటీ వాటాల జారీ

7.7 ఈక్విటీ వాటాల జారీ ప్రక్రియ

7.8 వాయిదాలలో నగదుకు వాటాల జారీ

7.9 ఏక మొత్తంగా నగదుకు వాటాల జారీ

7.10 నగదు కాకుండా ఇతర ప్రతిఫలం కోసం వాటాల జారీ

గుర్తుచేసుకోవలసిన అంశాలు

RECALL

కంపెనీ ఖాతాలను నేర్చుకునే ముందు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి:

- జాయింట్ స్టాక్ కంపెనీ
- జంట పద్దు విధానం

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- వాటా జారీ, జప్తు మరియు వాటాలను తిరిగి జారీచేయడానికి సంబంధించిన చట్టబద్ధమైన నిబంధనలను అర్థం చేసుకోవడం.
- వాటా జారీ, జప్తు మరియు మరియు వాటాలను తిరిగి జారీ చేయడానికి సంబంధించిన ఖాతా వ్యవహారాలను అర్థం చేసుకోవడం.

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- ఆధిక్యపు వాటాలు
- ఈక్విటీ వాటాలు
- అధిక చందా
- ప్రో రాటా కేటాయింపు
- ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము
- పిలుపుల సొమ్ము బకాయి

QL4OA

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 225 10-03-2022 14:27:51

ఈక్విటీ 7.1 పరిచయం (Introduction)



విద్యార్థుల కార్యాచరణ 7.1

క్రింది వాటిని చదవండి. అందులో, మీరు సాధారణంగా ఏమి కనుగొన్నారు? వాటిలో మీరు ఏమి అర్థం చేసుకున్నారు?

తమిళనాడు న్యూస్‌ప్రింట్ అండ్ పేపర్స్ లిమిటెడ్ (TNPL)

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (BHEL)

ఇన్ఫోసిస్ లిమిటెడ్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

మానవ అవసరాలు మరియు కోరికలు ఎల్లప్పుడూ పెరుగుతుంటాయి. వాటిని తీర్చాలంటే పెద్ద ఎత్తున ఉత్పత్తిని కొనసాగించాలి. ఇందుకోసం వ్యాపార యూనిట్లకు పెద్ద మొత్తంలో మూలధనం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిర్వాహక నైపుణ్యాలు అవసరం. ఏకస్వామ్య వ్యాపారం మరియు భాగస్వామ్య సంస్థలు వీటిని సమకూర్చడానికి పెద్ద మొత్తంలో మూలధనాన్ని సేకరించలేకపోవచ్చు. ఈ పరిమితిని అధిగమించడానికి, 'కంపెని వ్యవస్థ' అనే భావన ఉనికిలోకి వచ్చింది. కంపెనీల మూలధనాన్ని 'వాటాలు' అని పిలిచే చిన్న యూనిట్లుగా విభజించవచ్చు. వాటాలను కొనుగోలు చేయడానికి మరియు వ్యాపారంలో పెట్టుబడులు పెట్టడానికి సాధారణ ప్రజలను ఆహ్వానించడం ద్వారా కంపెనీకి అవసరమైన మూలధనాన్ని సమకూర్చుకోవచ్చు. ఈ పెట్టుబడిదారులను 'వాటాదారులు లేదా కంపెనీ సభ్యులు' అంటారు. వాటాలను జారీ చేయడం ద్వారా సేకరించిన డబ్బును వాటా మూలధనం అంటారు. డివిడెండ్ రూపంలో వాటాదారులకు లాభాలను పంపిణీ చేస్తారు.

సభ్యులందరూ కంపెనీ నిర్వహణలో పాల్గొనడం ఆచరణాత్మకమైన పని కాదు. కాబట్టి, వారు సాధారణ వార్షిక సమావేశంలో, వ్యాపార నిర్వహణలో పాల్గొనే డైరెక్టర్ల బోర్డును నియమిస్తారు. వాటాదారుల రుణ బాధ్యత, వారి వాటాల ముఖ విలువకు పరిమితం. పరిమిత కంపెనీ ఇతర రకాల వ్యాపార సంస్థలకు భిన్నంగా ఉంటుంది. దీనికి ప్రత్యేక చట్టపరమైన సంస్థగా ఉంటుంది.

7.2 కంపెనీ యొక్క అర్థం మరియు నిర్వచనం (Meaning and definition of a company)

కంపెనీ అనేది స్వచ్ఛందంగా ఏర్పడిన వ్యక్తుల సంఘం. దీనికి ప్రత్యేక నాయకత్వం ఉంటుంది. ఇది శాశ్వత వారసత్వాన్ని కలిగి ఉంటుంది. ఇందులో సభ్యుల రుణబాధ్యత పరిమితం.

లార్డ్ జస్టిస్ లిండ్లీ ప్రకారం, "ఒక కంపెనీ అనేది నగదు లేదా నగదు విలువను అందించే సాధారణ స్టాక్ (వాటా)గా వర్తకం లేదా వాణిజ్యంలో పెట్టుబడి పెట్టి అందులో వచ్చే లాభం మరియు నష్టాలను పంచుకొనే ఉద్దేశ్యంతో ఏర్పడిన, కొంత మంది వ్యక్తుల సంఘం అని అర్థం. వారు అందించిన సాధారణ స్టాక్ (వాటా)ను డబ్బుతో సూచిస్తారు. ఇదియే కంపెని యొక్క మూలధనం. దానిలో పాలుపంచుకొను వ్యక్తిని లేదా దీనిని రూపొందించిన వారిని లేదా ఇది ఎవరికి చెందుతుందో వారిని కంపెనీ సభ్యులంటారు. ప్రతి సభ్యుడు మూలధనంలో అతని భాగం అతని వాటా అవుతుంది".

7.3 కంపెనీ లక్షణాలు (Characteristics of a company)

కంపెనీ లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి:

(ఎ) **స్వచ్ఛంద సంఘం:** ఒక కంపెనీ అనేది కొంత మంది వ్యక్తుల స్వచ్ఛంద సంఘం. కంపెనీని ఏర్పాటు చేయమని ఏ చట్టమూ వ్యక్తులను బలవంతం చేయదు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 226 10-03-2022 14:27:51

(బి) **ప్రత్యేక న్యాయసత్వం:** కంపెనీ ఒక కల్పిత వ్యక్తి. ఇది ఒక ప్రత్యేక న్యాయసత్యం కలిగి ఉంటుంది. ఇది దాని సభ్యుల నుండి వేరుగా మరియు భిన్నంగా ఉంటుంది.

(సి) **అధికార ముద్ర:** ఒక కంపెనీకి అధికార ముద్ర ఉంటుంది. దీనిని కంపెనీకి సంబంధించిన పత్రాలపై వేస్తారు.

(డి) **శాశ్వత వారసత్వం:** ఒక కంపెనీ నిరంతరం కొనసాగుతుంది. దాని సభ్యుల మార్పుల వల్ల దాని మనుగడ ప్రభావితం కాదు. ఇది చట్టం ద్వారా మాత్రమే మూసివేయబడుతుంది.

(ఇ) **పరిమిత బాధ్యత :** కంపెనీ వాటాదారుల రుణ బాధ్యత వారు కలిగి ఉన్న వాటాల ముఖ విలువకు మాత్రమే పరిమితమైనది.

(ఎఫ్) **వాటాల బదిలీ:** ఒక ప్రైవేట్ కంపెనీ మినహాయించి కంపెనీ వాటాలు స్వేచ్ఛగా బదిలీ చేసుకోవచ్చు.

7.4 వాటాల అర్థం మరియు రకాలు (Meaning and types of shares)

కంపెనీ యొక్క మూలధనం స్థిర మొత్తంలో చిన్న చిన్న యూనిట్లుగా విభజిస్తారు. ఈ యూనిట్లను వాటా అంటారు. కంపెనీ రెండు రకాల వాటాలను జారీ చేయవచ్చు (i) ఆధిక్యపు వాటాలు మరియు (ii) ఈక్విటీ వాటాలు.

(i) ఆధిక్యపు వాటాలు (Preference shares)

ఆధిక్యపు వాటాలు ఈక్విటీ వాటాల కంటే ఈ క్రింది రెండు ప్రాధాన్యత హక్కులను కలిగి ఉంటుంది.

(ఎ) కంపెనీ యొక్క జీవిత కాలంలో నిర్ణీత రేటుకు డివిడెండ్‌ను పొందే ప్రాధాన్యత మరియు

(బి) కంపెనీను పరిసమాప్తి (మూసివేసేటప్పుడు) మూలధనం తిరిగి చెల్లించేటప్పుడు మొదట ప్రాధాన్యత.

(ii) ఈక్విటీ వాటాలు (Equity shares)

ఈక్విటీ వాటాలు అంటే ఆధిక్యపు వాటాలుకాని వాటాలని అర్థం. ఈ వాటాలకు ఎటువంటి ప్రాధాన్యత హక్కులు ఉండవు. డివిడెండ్ రేటు ఈక్విటీ వాటాలపై ముందుగా నిర్ణయించబడదు, ఇది కంపెని సంపాదించిన లాభాలపై ఆధారపడి ఉంటుంది. ఆధిక్యపు వాటాదారులకు చెల్లింపులు చేసిన తర్వాత ఈక్విటీ వాటాదారులకు చెల్లించడం జరుగుతుంది. ఈక్విటీ వాటాలను సాధారణ వాటాలు అని కూడా అంటారు.

7.5 వాటా మూలధన వర్గీకరణలు (Divisions of share capital)

కంపెనీ వాటా మూలధనాన్ని క్రింద పేర్కొన్న విధంగా వర్గీకరించవచ్చు:

(i) అధీకృత మూలధనం (Authorised capital)

కంపెనీ సంస్థాపనా పత్రం ద్వారా అధికారం పొందిన మూలధనం అని దీని అర్థం. ఇది కంపెనీ గరిష్ట మూలధనం సేకరించడానికి అనుమతించబడిన మొత్తం. దీనిని నమోదు మూలధనం లేదా నామమాత్రపు మూలధనం అని కూడా అంటారు.

(ii) జారీ చేసిన మూలధనం (Issued capital)

చందా కోసం అధీకృత మూలధనంలో ప్రజలకు జారీచేసిన భాగాన్ని జారీ చేసిన మూలధనం అంటారు.

(iii) చందా మూలధనం (Subscribed capital)

ఇది జారీ మూలధనములో ప్రజలు కొనడానికి అంగీకరించిన భాగాన్ని "చందా మూలధనం" అంటారు. ఇది ధరఖాస్తుదారులకు కంపెనీ ద్వారా కేటాయించబడింది.

(iv) పిలిచిన మూలధనం (Called up capital)

ఇది చెల్లింపు కోసం కంపెనీ పిలిచిన మూలధనం, చందా మూలధనంలో కొంత భాగాన్ని సూచిస్తుంది.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 227 10-03-2022 14:27:51

(v) చెల్లించిన మూలధనం (Paid up capital)

ఇది పిలిచిన మూలధనంలో వాటాదారులు చెల్లించిన భాగాన్ని "చెల్లించిన మూలధనం" అంటారు.

(vi) రిజర్వు మూలధనం (Reserve capital)

చందా మూలధనంలో కొంత మొత్తాన్ని కంపెనీ పరిసమాప్తి (మూసివేయు) సమయంలో మాత్రమే వసూలు చేయడానికి వీలుగా ఉంచిన మూలధనాన్ని "రిజర్వ్ మూలధనం" అని అంటారు.



విద్యార్థుల కార్యాచరణ 7.2

కంపెనీ వార్షిక నివేదికలో ఈ క్రింది సమాచారం ఉంది. దాని వాటాల ముఖ విలువ ఒక్కొక్కటి ₹ 10. కంపెనీ యొక్క నమోదిత మూలధనం, జారీ చేసిన మూలధనం, చందా మూలధనం మరియు పిలిచిన మూలధనాన్ని గుర్తించండి. కంపెనీ జారీ చేసిన వాటాల సంఖ్యను కూడా కనుగొనండి.

- ₹ 5,00,000
- ₹ 2,00,000
- ₹ 3,00,000
- ₹ 3,50,000

7.6 ఈక్విటీ వాటాలు జారీ (Issue of equity shares)

ఒక పబ్లిక్ కంపెనీ తన మూలధనాన్ని సమకూర్చుకోవడాన్ని క్రింది మార్గాల్లో ఈక్విటీ వాటాలను జారీ చేయవచ్చు:

1 ప్రజలకు జారీచేయడం

2 ప్రైవేట్ ప్లేస్మెంట్

3 రైట్స్ జారీ

4 బోనస్ వాటాల జారీ

1. ప్రజలకు జారీచేయడం (Public issue)

పబ్లిక్ కంపెనీ పరిచయ పత్రం జారీచేయడం ద్వారా ప్రజలకు ఈక్విటీ వాటాలను జారీ చేయడాన్ని ప్రజలకు వాటాల జారీ అంటారు. ఇది ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌గాను మరియు తరువాత పబ్లిక్ ఆఫర్ రెండు కావచ్చు.

2. ప్రైవేట్ ప్లేస్మెంట్ (Private placement)

ప్రైవేట్ ప్లేస్మెంట్ అంటే ఈక్విటీ వాటా యొక్క ఏదైనా ఆఫర్ లేదా ఒక ప్రైవేట్ ప్లేస్మెంట్ ఆఫర్ లెటర్ జారీ చేయడం ద్వారా ఒక కంపెనీ (పబ్లిక్ ఆఫర్ ద్వారా కాకుండా) ఎంచుకున్న వ్యక్తుల సమూహానికి ఈక్విటీ వాటాలను చందా కోసం ఆహ్వానం అని అర్థం. ఇది భారతీయ కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 42లో పేర్కొన్న షరతులకు లోబడి ఉండాలి.

3. రైట్స్ జారీ (Rights issue)

కంపెనీ తనకు ఇప్పటికే ఉన్న వాటాదారులకు ఈక్విటీ వాటాలను లెటర్ ఆఫ్ ఆఫర్ ద్వారా జారీ చేయడాన్ని రైట్స్‌ల జారీ అంటారు.

4. బోనస్ వాటాల జారీ (Bonus issue)

పోగుచేసిన లాభం నుండి ఉచితంగా కంపెనీ ఇప్పటికే ఉన్న తన వాటాదారులకు ఈక్విటీ వాటాలను జారీ చేయడాన్ని బోనస్ వాటాల జారీ అంటారు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 228 10-03-2022 14:27:51

7.7 ఈక్విటీ వాటాల జారీ ప్రక్రియ (Process of issue of equity shares)

భారతీయ కంపెనీల చట్టం యొక్క నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కంపెనీ తన వాటాలను జారీ చేయవచ్చు.

(i) చందా కొరకు ఆహ్వానం : పబ్లిక్ కంపెనీ పరిచయ పత్రమును జారీ చేయడం ద్వారా దాని వాటాల చందాను పొందడానికి సాధారణ ప్రజలను ఆహ్వానించాలి.

(ii) దరఖాస్తు సొమ్ము స్వీకరించడం : పరిచయ పత్రం ఆధారంగా, దరఖాస్తుదారులు షెడ్యూల్ బ్యాంకులో దరఖాస్తులో పేర్కొన్న సొమ్ము మొత్తాన్ని జమ చేయాలి. దరఖాస్తు సొమ్ము వాటా నామమాత్రపు విలువలో కనీసం 5 శాతం ఉండాలి.

(iii) వాటాల కేటాయింపు: పరిచయ పత్రంలో పేర్కొన్న కనీస చందాను ప్రజల నుండి పొందినప్పుడు, కంపెనీ తన వాటాలను కేటాయించవచ్చు. వాటాలను కేటాయించలేని వారికి, వారి దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లించాలి. కనీస చందా స్వీకరించకపోతే, అందుకున్న మొత్తం దరఖాస్తు సొమ్మును దరఖాస్తుదారులకు తిరిగి చెల్లించాలి.

మీకు తెలుసా?

భారతీయ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 39 ప్రకారం, దరఖాస్తు సొమ్ము వాటా నామమాత్రపు విలువలో కనీసం 5 శాతం ఉండాలి లేదా సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డు నిర్దేశించిన శాతం మొత్తం ఉండాలి. (SEBI) మార్గదర్శకాల ప్రకారం, కనీస దరఖాస్తు సొమ్ము జారీ ధరలో 25 శాతం కంటే తక్కువ ఉండకూడదు.

ఒక కంపెనీ నగదు కోసం లేదా నగదు కాకుండా ఇతర ప్రతిఫలం కోసం ఈక్విటీ వాటాలను జారీ చేయవచ్చు. నగదు కోసం వాటాలు జారీ చేసినపుడు నగదును (ఎ) వాయిదాలలో లేదా (బి) ఏక మొత్తంలో స్వీకరించవచ్చు.

7.8 వాయిదాలలో నగదుకు వాటాలను జారీ చేసినపుడు (Issue of shares for cash in instalments)

వాటా మూలధనాన్ని ఈ క్రింది విధంగా వాయిదాల ద్వారా పొందవచ్చు:

దరఖాస్తు సొమ్ము అని పిలువబడే మొదటి వాయిదా
కేటాయింపు సొమ్ము అని పిలువబడే రెండవ వాయిదా
మొదటి పిలుపు సొమ్ము అని పిలువబడే మూడవ వాయిదా
చివరి పిలుపు సొమ్ము అని పిలువబడే చివరి వాయిదా

కేటాయింపు తరువాత, అవసరం వచ్చినప్పుడు పిలుపుల సొమ్ము చెల్లించమని కంపెనీ కోరవచ్చు. వాటాల కొనుగోలు ధరలో మిగిలిన వాయిదాలు చెల్లించమని పాక్షికంగా చెల్లించిన వాటాలను కలిగి ఉన్న వాటాదారులకు కంపెని పిలుపులను చెల్లించమని కోరుతుంది. అవి ఒకటి కంటే ఎక్కువ పిలుపులు ఉండవచ్చు. ఈ పిలుపులను మొదటి పిలుపు, రెండవ పిలుపు, మూడవ పిలుపులని క్రమ సంఖ్యల ద్వారా వేరుచేయవచ్చు. చివరి వాయిదా ఆఖరి పిలుపు అవుతుంది. 'మరియు చివరి' అనే పదాలు చివరి పిలుపుకు చేర్చబడతాయి. ఉదాహరణం, మూడవ పిలుపు ఆఖరి పిలుపు అయితే, దీనిని 'మూడవ మరియు చివరి పిలుపు' అని పిలుస్తారు.

మీకు తెలుసా?

ఒక కంపెనీ నియమావళిలో పొందుపరిచిన విధంగా పిలుపులు సొమ్ము చెల్లించాలి. కానీ నియమావళిలో ఇటువంటి నిబంధనలు లేనప్పుడు, భారతీయ కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ F లోని జాబితా I లో ఇచ్చిన క్రింది నిబంధనలు వర్తిస్తాయి.

రెండు పిలుపుల మధ్య ఒక నెల వ్యవధి ఉండాలి.

ఒక పిలుపు మొత్తం వాటా ముఖ విలువలో 25% మించకూడదు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 229 10-03-2022 14:27:52

ఈక్విటీ వాటాలను నగదుకు సమ విలువ లేదా ప్రీమియంతో జారీ చేయవచ్చు. కంపెనీ ముఖ విలువకు (నామమాత్రపు విలువ) సమానమైన ధర వద్ద వాటాలను జారీ చేసినప్పుడు, దానిని సమ విలువలో జారీ చేయడం అంటారు. కంపెనీ ముఖ విలువ కంటే అధిక ధరకు వాటాలను జారీ చేసినప్పుడు, వాటిని ప్రీమియంతో జారీ అంటారు. అదనపు ధరను ప్రీమియం అంటారు.

(i) సమ విలువతో వాటాలను నగదుకు జారీ చేసినప్పుడు (When shares are issued for cash at par)

దీనికి సంబంధించి వ్రాయవలసిన చిట్టా పద్దులు క్రింది విధంగా ఉన్నాయి:

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	1. దరఖాస్తుతో పాటు దరఖాస్తు సొమ్ము వచ్చినప్పుడు			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా			xxx
	2. వాటా దరఖాస్తుపై వచ్చిన సొమ్మును వాటా మూలధన ఖాతాకు మళ్ళించినపుడు			
	వాటా దరఖాస్తు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	3. తిరస్కరించబడిన దరఖాస్తులకు దరఖాస్తు సొమ్మును తిరిగి చెల్లించినప్పుడు			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr.		xxx	
	To బ్యాంకు ఖాతా			xxx
	4. వాటా కేటాయింపుపై సొమ్ము రావలసినందుకు			
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	5. వాటా కేటాయింపు సొమ్ము వచ్చినప్పుడు			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా			xxx
	6. వాటా మొదటి పిలుపు పై సొమ్ము రావలసినందుకు			
	ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	7. వాటా మొదటి పిలుపు సొమ్ము వచ్చినప్పుడు			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా			xxx

ఉదాహరణ 1

థాయ్ లిమిటెడ్ 1,00,000 ఈక్విటీ వాటాలను ఒక్కొక్కటి ₹ 10 చొప్పున జారీ చేసింది, దరఖాస్తుపై ₹ 5, కేటాయింపుపై ₹ 2, మొదటి పిలుపుపై ₹ 2 మరియు చివరి పిలుపుపై ₹ 1 చెల్లించాలి. అన్ని వాటాలు చందాయింది మరియు సొమ్ము మొత్తం అందింది. చిట్టా పద్దులను నమోదు చేయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 230 10-03-2022 14:27:52

జవాబు:

థాయ్ లిమిటెడ్ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా Dr. To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)		5,00,000	5,00,000
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr. To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (వాటా దరఖాస్తుపై సొమ్మును, వాటా మూలధన ఖాతాకు మళ్ళించినందుకు)		5,00,000	5,00,000
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా Dr. To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (కేటాయింపు సొమ్ము రావలసినందుకు)		2,00,000	2,00,000
	బ్యాంకు ఖాతా Dr. To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (వాటా కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)		2,00,000	2,00,000
	ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా Dr. To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (మొదటి పిలుపు పై సొమ్ము రావలసినందుకు)		2,00,000	2,00,000
	బ్యాంకు ఖాతా Dr. To ఈక్విటీ వాటా మొదట పిలుపు ఖాతా (మొదటి పిలుపు సొమ్మును వచ్చినందుకు)		2,00,000	2,00,000
	ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా Dr. To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)		1,00,000	1,00,000
	బ్యాంకు ఖాతా Dr. To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (రెండవ మరియు చివరి పిలుపు సొమ్మును వచ్చినందుకు)		1,00,000	1,00,000

7.8.1 తక్కువ చందా (Under subscription)

ప్రజలకు జారీచేసిన అన్ని వాటాలు ఒక్కొకసారి పూర్తిగా చందా కాకపోవచ్చు. జారీచేసిన వాటాల సంఖ్య చందాయైన వాటాల సంఖ్య కంటే తక్కువగా ఉన్నప్పుడు, దానిని తక్కువ చందా అంటారు. అటువంటి పరిస్థితులలో, దరఖాస్తు చేసుకున్న వారందరికీ పరిచయపత్రంలో పేర్కొన్న విధంగా వాటాలను కేటాయిస్తారు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 231 10-03-2022 14:27:52

ఉదాహరణ 2

జాయ్ కంపెనీ వాటా ఒక్కొక్కటి ₹ 10 విలువ గల 10,000 ఈక్విటీ వాటాలను జారీ చేసింది; వీటిపై చెల్లింపులు దరఖాస్తుపై ₹ 5, కేటాయింపుపై ₹ 3 మరియు మొదటి మరియు చివరి పిలుపు పై ₹ 2. 9,000 వాటాలను కొనడానికి ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. డైరెక్టర్లు మొత్తం 9,000 వాటాలను కేటాయించారు మరియు సొమ్మును అందుకున్నారు. అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

జాయ్ కంపెనీ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (9,000 × 5) Dr.		45,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా			45,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr.		45,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			45,000
	(వాటా దరఖాస్తుపై సొమ్మును, వాటా మూలధన ఖాతాకు మళ్ళించినందుకు)			
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా Dr.		27,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			27,000
	(కేటాయింపు సొమ్ము రావలసినందుకు)			
	బ్యాంకు ఖాతా Dr.		27,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా			27,000
	(వాటా కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)			
	ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా Dr.		18,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			18,000
	(మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)			
	బ్యాంకు ఖాతా Dr.		18,000	
	To ఈక్విటీ వాటాకు మొదటి మరియు చివరి పిలుపు ఖాతా			18,000
	(మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము వచ్చినందుకు)			

7.8.2 అధిక చందా (Over subscription)

దరఖాస్తు చేసిన వాటాల సంఖ్య, జారీ చేసిన వాటాల సంఖ్య కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, దానిని అధిక చందా అని అంటారు. ఈ క్రింది మూడు ప్రత్యామ్నాయ మార్గాలు ఈ పరిస్థితిని పరిష్కరించవచ్చు:

(ఎ) కొన్ని దరఖాస్తులు పూర్తిగా అంగీకరించబడ్డాయి మరియు కొన్ని దరఖాస్తులు పూర్తిగా తిరస్కరించబడతాయి మరియు తిరస్కరించబడిన దరఖాస్తుదారులకు దరఖాస్తుల సొమ్ము తిరిగి ఇవ్వబడుతుంది.

బి) దరఖాస్తు చేసిన వాటాల సంఖ్యకు అనులోమానుపాతంలో దరఖాస్తుదారులందరికి వాటాలు కేటాయించబడతాయి. దీనిని ప్రో రాటా కేటాయింపు అని అంటారు. అదనపు దరఖాస్తులపై సొమ్మును తిరిగి చెల్లించవచ్చు లేదా కేటాయింపు సొమ్ము మరియు పిలుపు సొమ్ములో సర్దుబాటు కోసం ఉంచవచ్చు.

(సి) పై రెండింటి కలయికను కూడా ఉపయోగించవచ్చు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 232 10-03-2022 14:27:52

ఉదాహరణ 3

భారత్ లిమిటెడ్ ప్రజలకు ₹ 10 విలువ గల 1,00,000 ఈక్విటీ వాటాలను ముఖ విలువపై జారీ చేసింది. వాటాలపై చెల్లింపు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

దరఖాస్తుతో ప్రతి వాటాపై	₹ 5
కేటాయింపుతో ప్రతి వాటాపై	₹ 3
మొదటి మరియు చివరి పిలుపుతో ప్రతి వాటాపై	₹ 2

దరఖాస్తు సొమ్ము 1,20,000 వాటాలకు అందుకుంది. అదనపు దరఖాస్తు సొమ్ము వెంటనే తిరిగి చెల్లించవలెను. పై వాటిని నమోదు చేయడానికి చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు

భారత్ లిమిటెడ్ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (1,20,000 × 5)	Dr.		6,00,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా				6,00,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (1,00,000 × 5)	Dr.		5,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				5,00,000
	(వాటా దరఖాస్తుపై సొమ్మును, వాటా మూలధన ఖాతాకు మళ్ళించినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (20,000 × 5)	Dr.		1,00,000	
	To బ్యాంకు ఖాతా				1,00,000
	(అదనపు వాటాల దరఖాస్తు సొమ్మును తిరిగి ఇచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా	Dr.		3,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				3,00,000
	(వాటా కేటాయింపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా	Dr.		3,00,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				3,00,000
	(వాటా కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా	Dr.		2,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				2,00,000
	(వాటా మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా	Dr.		2,00,000	
	To ఈక్విటీ వాటాకు మొదటి మరియు చివరి పిలుపు ఖాతా				2,00,000
	(మొదటి వాటా మరియు చివరి పిలుపు సొమ్మును వచ్చినందుకు)				

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 233 10-03-2022 14:27:53

ఉదాహరణ 4

ఖాన్ లిమిటెడ్ వాటా ఒక్కొక్కటి ₹ 10 చొప్పున 50,000 వాటాలను దరఖాస్తుపై ₹ 4, కేటాయింపుపై ₹ 4 , మొదటి మరియు చివరి పిలుపుపై ₹ 2 చెల్లించేటట్లు ప్రజలకు జారీ చేసింది. 65,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి. డైరెక్టర్లు ప్రో రాటా ప్రాతిపదికన 50,000 వాటాలను కేటాయించాలని మరియు అదనపు దరఖాస్తు సొమ్మును కేటాయింపు కోసం ఉపయోగించాలని వారు నిర్ణయించుకున్నారు. అన్ని మొత్తాలను స్వీకరించినట్లు పేర్కొన్న అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

ఖాన్ లిమిటెడ్ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (65,000 × 4)	Dr.		2,60,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా				2,60,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (50,000 × 4)	Dr.		2,00,000	
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా				2,00,000
	To (వాటా దరఖాస్తు సొమ్మును, వాటా మూలధన ఖాతాకు మళ్ళించినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (15,000 × 4)	Dr.		60,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				60,000
	(అదనపు వాటా దరఖాస్తు సొమ్మును కేటాయింపుకు ఉపయోగించినందుకు)				
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా	Dr.		2,00,000	
	To ఈక్విటీ వాటా మూలధనానికి ఖాతా				2,00,000
	(వాటా కేటాయింపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (2,00,000 – 60,000)	Dr.		1,40,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				1,40,000
	(వాటా కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా (50,000 × 2)	Dr.		1,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				1,00,000
	(వాటా మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా	Dr.		1,00,000	
	To ఈక్విటీ వాటాకు మొదటి మరియు చివరి పిలుపు ఖాతా				1,00,000
	(మొదటి వాటా మరియు చివరి పిలుపు సొమ్ము వచ్చినందుకు)				

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 234 10-03-2022 14:27:53

ఉదాహరణ 5

సుధా లిమిటెడ్ వాటా ఒక్కొక్కటి ₹ 10 చొప్పున 1,00,000 వాటాలను దరఖాస్తుపై ₹ 3, కేటాయింపుపై ₹ 4 మిగిలిన మొత్తాన్ని అవసరమైన మేరకు ప్రజలకు జారీ చేశారు. 1,40,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి, వాటిని డైరెక్టర్లు ఈ క్రింది విధంగా కేటాయించారు.

60,000 వాటాలకు దరఖాస్తుదారులకు – పూర్తిగాను

75,000 వాటాలకు దరఖాస్తుదారులకు – 40,000 వాటాలు (అదనపు దరఖాస్తు సొమ్ము కేటాయింపు కోసం ఉపయోగించబడుతుంది)

5,000 వాటాలకు దరఖాస్తుదారులకు – కేటాయింపు లేదు

రావలసిన సొమ్ము పూర్తిగా అందుకుంది. కేటాయింపు మొత్తాన్ని స్వీకరించే వరకు చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

సుధా లిమిటెడ్ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (1,40,000 × 3)	Dr.		4,20,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా				4,20,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (1,00,000 × 3)	Dr.		3,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				3,00,000
	(వాటా దరఖాస్తుపై సొమ్మును, వాటా మూలధన ఖాతాకు మళ్ళించినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (5,000 × 3)	Dr.		15,000	
	To బ్యాంకు ఖాతా				15,000
	(అదనపు దరఖాస్తు సొమ్ము తిరిగి ఇచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (35,000 × 3)	Dr.		1,05,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				1,05,000
	(అదనపు వాటా దరఖాస్తు సొమ్మును కేటాయింపుకు ఉపయోగించినందుకు)				
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (1,00,000 × 4)	Dr.		4,00,000	
	To ఈక్విటీ వాటా మూలధనానికి ఖాతా				4,00,000
	(వాటా కేటాయింపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా	Dr.		2,95,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				2,95,000
	(వాటా కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)				

లెక్కింపు వివరణ:

వాటాలకు అందిన	దరఖాస్తులు కటాయించిన వాటాలు	అందిన దరఖాస్తు సొమ్ము	దరఖాస్తు సొమ్ము	కేటాయింపు సొమ్ముకు సర్దుబాటు చేసినది	తిరిగి చెల్లించినది
60,000	60,000	1,80,000	1,80,000	-	-
75,000	40,000	2,25,000	1,20,000	1,05,000	
5,000	-	15,000	-	-	15,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 235 10-03-2022 14:27:53

7.8.3 ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము (Calls in advance)

వాటాల పిలుపులపై అదనంగా అందిన మొత్తాన్ని ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము అంటారు. ఇది దరఖాస్తు లేదా కేటాయింపు లేదా పిలుపులకు చెల్లించే అదనపు సొమ్ము. అటువంటి అదనపు మొత్తాన్ని తిరిగి చెల్లించవచ్చు లేదా భవిష్యత్తులో చెల్లింపు కోసం సర్దుబాటు చేయవచ్చు. భవిష్యత్ చెల్లింపు కోసం అటువంటి మొత్తాన్ని సర్దుబాటు చేయాలని కంపెనీ నిర్ణయించుకుంటే, అదనపు మొత్తాన్ని ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము ఖాతాలో అనే ప్రత్యేక ఖాతాకు కూడా బదిలీ చేస్తుంది.

ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము కంపెనీ వాటా మూలధనంలో భాగం కాదు. అటువంటి మొత్తానికి డివిడెండ్ చెల్లించరు. ఆస్తి అప్పుల పట్టిలో, ప్రస్తుత అప్పుల క్రింద చూపిస్తారు.

భారతీయ కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 50 ప్రకారం, కంపెనీ నియమావళిలో పొందుపరచినట్లయితే మాత్రమే ముందుగా వచ్చిన పిలుపుల సొమ్మును అంగీకరిస్తారు. భారతీయ కంపెనీల చట్టం, 2013 జాబితా F ప్రకారం, కంపెనీ నియమావళి అనుమతిస్తే సంవత్సరానికి 12% మించకుండా ముందుగా వచ్చిన పిలుపులపై వడ్డీని చెల్లించవచ్చు.

విద్యార్థుల గమనిక :

కేటాయింపు సొమ్ముకు సర్దుబాటు కోసం వాటాలపై అందిన అదనపు దరఖాస్తు సొమ్మును ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము ఖాతాకు బదిలీ చేయాలి.

దీనికి ఈ క్రింది చిట్టా పద్దులను నమోదు చేయాలి.

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	(ఎ) కేటాయింపు మరియు పిలుపులపై ముందుగా వచ్చిన సొమ్ము			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము ఖాతా			xxx
	(బి) పిలుపు (ల) వైపు సర్దుబాటు చేయడానికి			
	ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము ఖాతా Dr.		xxx	
	To వాటా పిలుపు ఖాతా			xxx

ఉదాహరణ 6

అరుణ మిల్స్ లిమిటెడ్ ₹ 10 ఈక్విటీ వాటాలను ₹ 5,00,000 నమోదు చేయబడిన మూలధనతో, ఈ క్రింది విధంగా చెల్లించాల్సిన 20,000 వాటాలను జారీ చేసింది; దరఖాస్తుపై ఒక్కో వాటాకు ₹ 4, కేటాయింపుపై ఒక్కో వాటాకు ₹ 4, మొదటి మరియు చివరి పిలుపులో ఒక్కో వాటాకు ₹ 2. జారీ చేసిన అన్ని వాటాలు చందాయైనవి. చెల్లించాల్సిన సొమ్ము అంతా సక్రమంగా అందుకుంది.

కానీ కేటాయింపులో, ఒక వాటాదారు తన 300 వాటాలపై చెల్లించాల్సిన పూర్తి మొత్తాన్ని చెల్లించాడు.

పై వాటిని నమోదు చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 236 10-03-2022 14:27:53

జవాబు:

అరుణ మిల్స్ లిమిటెడ్ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (20,000 × 4)	Dr.		80,000	
	To వాటా దరఖాస్తు ఖాతా				80,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)				
	వాటా దరఖాస్తు ఖాతా	Dr.		80,000	
	To వాటా మూలధన ఖాతా				80,000
	(వాటా దరఖాస్తుపై సొమ్మును, వాటా మూలధన ఖాతాకు మళ్ళించినందుకు)				
	వాటా కేటాయింపు ఖాతా (20,000 × 4)	Dr.		80,000	
	To వాటా మూలధన ఖాతా				80,000
	(కేటాయింపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (20,000 × 4) + (300x2)	Dr.		80,600	
	To వాటా కేటాయింపు ఖాతా				80,000
	To ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము ఖాతా (300 × 2)				600
	(కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)				
	వాటా మొదటి మరియు చివరి పిలుపుల ఖాతా (20,000 × 2)	Dr.		40,000	
	To వాటా మూలధన ఖాతా				40,000
	(మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (19,700 × 2)	Dr.		39,400	
	ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము ఖాతా	Dr.		600	
	To వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా				40,000
	(మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము వచ్చినందుకు మరియు ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము సర్దుబాటు చేసినందుకు)				

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 237 10-03-2022 14:27:54

7.8.4 పిలుపుల సొమ్ము బకాయి (Calls in arrear)

కేటాయింపు లేదా పిలుపుల సొమ్ము చెల్లించాల్సిన వాటాదారులు ఆ సొమ్ము చెల్లించడంలో విఫలమైనప్పుడు, చెల్లించని మొత్తాన్ని పిలుపుల సొమ్ము బకాయి అంటారు. మరో మాటలో చెప్పాలంటే, పిలిచిన మొత్తంలో చెల్లించిన మొత్తాన్ని పిలుపుల సొమ్ము బకాయి అంటారు.

భారతీయ కంపెనీల చట్టం, 2013 టేబుల్ F ప్రకారం, కంపెనీ నియమావళి ప్రకారం సంవత్సరానికి 10% మించకుండా పిలుపుల బకాయిలపై వడ్డీ వసూలు చేయవచ్చు.

పిలుపుల సొమ్ము బకాయిలకు రెండు రకాల అకౌంటింగ్ పద్ధతులు ఉన్నాయి.

(i) పిలుపుల సొమ్ము బకాయి ఖాతా ప్రారంభించనప్పుడు

ఈ పద్ధతి ప్రకారం, వాటాదారులు చెల్లించని మొత్తం ఆ మొత్తాన్ని సేకరించే వరకు లేదా వాటాలను జప్తు చేసే వరకు సంబంధిత పిలుపు ఖాతాలోనే ఉంటుంది.

(ii) పిలుపుల సొమ్ము బకాయి ఖాతా ప్రారంభించేటప్పుడు

ఈ పద్ధతి ప్రకారం, వాటాదారులు చెల్లించని మొత్తాన్ని పిలుపుల సొమ్ము బకాయి ఖాతా అనే ప్రత్యేక ఖాతాకు డెబిట్ చేయడం ద్వారా బదిలీ చేస్తారు. పిలుపుల బకాయి వసులైనప్పుడు లేదా వాటా జప్తు అయినప్పుడు, బకాయి ఖాతాలోని పిలుపులు జమ చేయబడతాయి.

ఉదాహరణ 7

జయం టైర్స్ ఈ క్రింది విధంగా చెల్లించాల్సిన ₹ 10 చొప్పున 15 వేల సాధారణ వాటాలను జారీ చేసింది.

దరఖాస్తుపై ₹ 3; కేటాయింపుపై ₹ 5; మొదటి మరియు చివరి పిలుపుపై ₹ 2. మొత్తం సొమ్మును అందుకుంది. కానీ 100 వాటాలను పొందియున్న ఒక వాటాదారుడు పిలుపు సొమ్ము చెల్లించడంలో విఫలమయ్యాడు. పిలుపుల సొమ్ము బకాయి ఖాతాను ఉపయోగించి పిలుపుల కోసం అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా (15,000 × 2)	Dr.		30,000	
	To వాటా మూలధన ఖాతా				30,000
	(వాటా మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (14,900 × 2)	Dr.		29,800	
	బకాయిలో పిలుపు ఖాతా (100 × 2)	Dr.		200	
	To ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా				30,000
	(పిలుపులపై అందుకున్న సొమ్ము మరియు పిలుపుల బకాయి ఖాతాలో అందుకోని సొమ్ము మళ్ళించినందుకు)				

7.8.5 వాటాల జప్తు (Forfeiture of shares)

కేటాయింపు మరియు / లేదా పిలుపు సొమ్ము చెల్లించడంలో వాటాదారు విపలమైనప్పుడు, వాటాలు జప్తు చేయవచ్చు. జప్తుతో, వాటా కేటాయింపు రద్దు చేయబడుతుంది మరియు ఆ మేరకు వాటా మూలధనం తగ్గుతుంది. వాటాలు జప్తు అయిన తర్వాత వ్యక్తి కంపెనీ యొక్క వాటాదారునిగా అర్హత కోల్పోతాడు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 238 10-03-2022 14:27:54

జప్తు వలన, ఇప్పటివరకు వాటాదారు వాటాలపై చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది, ఇది కంపెనీకి లాభం మరియు వాటాల జప్తు ఖాతాకు క్రెడిట్ చేయబడుతుంది. వాటాల జప్తు ఖాతాను వాటా మూలధనం క్రింద ఆస్తి అప్పుల పట్టి యందు ప్రత్యేకముగా చూపుతారు.

కంపెనీ పుస్తకాలలో ఈ క్రింది చిట్టా పద్దులు వ్రాయాలి.

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (పిలిచిన మొత్తం) Dr.		xxx	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (చెల్లించని మొత్తం)			xxx
	To ఈక్విటీ వాటా పిలుపు ఖాతా (చెల్లించని మొత్తం)			xxx
	To వాటాల జప్తు ఖాతా (ఇప్పటివరకు చెల్లించిన మొత్తం)			xxx
	(కేటాయింపు మరియు పిలుపు సొమ్ము చెల్లించనందుకు వాటాల జప్తు)			

ఉదాహరణ 8

తంజావూర్ మోటార్స్ లిమిటెడ్ కంపెని సమ విలువలో జారీ చేసిన ప్రతి వాటాపై ₹ 10 చొప్పున 500 ఈక్విటీ వాటాలను అనిత కలిగి ఉంది. ఆమె దరఖాస్తుపై ₹ 3, కేటాయింపులపై ₹ 5 చెల్లించింది, కాని మొదటి మరియు చివరి పిలుపుపై ₹ 2 చెల్లించలేకపోయింది. పిలుపు సొమ్ము చెల్లించలేనందుకు డైరెక్టర్లు వాటాలను జప్తు చేసారు. వాటాల జప్తును నమోదు చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

జవాబు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (500 × 10) Dr.		5,000	
	To ఈక్విటీ వాటా పిలుపు ఖాతా (500 × 2)			1,000
	To వాటాల జప్తు ఖాతా (500 × 8)			4,000
	(పిలుపు సొమ్ము చెల్లించలేనందుకు 500 వాటాలు జప్తు చేసినందుకు)			

ఉదాహరణ 9

ముత్తు వాటా ఒక్కొక్కటి ₹ 10 చొప్పున 20 ఈక్విటీ వాటాలను కలిగి ఉన్నాడు, వాటిపై అతను దరఖాస్తుపై ₹ 2 చెల్లించాడు, కాని కేటాయింపుపై ₹ 3 మరియు మొదటి పిలుపుపై ₹ 1 చెల్లించలేకపోయాడు. మొదటి పిలుపు తర్వాత డైరెక్టర్లు వాటాలను జప్తు చేసారు. వాటాల జప్తును నమోదు చేయడానికి చిట్టా పద్దులు వ్రాయండి.

జవాబు

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (20 × 6) Dr.		120	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (20 × 3)			60
	To ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా (20 × 1)			20
	To వాటాల జప్తు ఖాతా (20 × 2)			40
	(వాటాలు జప్తు చేసినందుకు)			

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 239 10-03-2022 14:27:54

విద్యార్థుల గమనిక :

ఈక్విటీ వాటా మూలధన ఖాతా ₹ 6 పిలువబడే మొత్తంతో డెబిట్ చేయబడుతుంది.

7.8.6 జప్తు చేసిన వాటాలను మరలా జారీ చేయడం (Re-issue of forfeited shares)

జప్తు చేసిన వాటాలను కంపెనీ మరలా జారీ చేయవచ్చు. వాటాలను ఏ ధరకైనా మరలా జారీ చేయవచ్చు. కానీ, మరలా జారీ చేసిన ధర జప్తు చేసిన వాటాలపై చెల్లించని మొత్తం కంటే తక్కువగా ఉండకూడదు.

ఉదాహరణ: దరఖాస్తు సొమ్ముగా ఇప్పటికే ₹ 4 చెల్లించిన ₹ 10 వాటాలను జప్తు చేసి, పూర్తిగా చెల్లించినట్లుగా మరలా జారీ చేస్తే, కనీసం ₹ 6 క్రొత్త ధర (10 ₹ 4 = 6) గా నిర్ణయించాలి. జప్తు చేసిన వాటాలను నష్టంతో మరల జారీ చేసినప్పుడు, అటువంటి నష్టాన్ని వాటాల జప్తు ఖాతాకు డెబిట్ చేయాలి. జప్తు వాటాలను ప్రీమియంలో మరలా జారీ చేసినప్పుడు, అటువంటి ప్రీమియం మొత్తం సెక్యూరిటీల ప్రీమియం ఖాతాకు జమ చేయబడుతుంది. చిట్టా పద్దులు మరలా జారీ చేసినపుడు, ఈ క్రింది విధంగా నమోదు చెయ్యాలి.

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	(i) సమ విలువలో మరలా జారీ చేసినపుడు			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	(ii) ప్రీమియంలో మరలా జారీ చేసినపుడు			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	To సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా			xxx
	(iii) నష్టంతో మరలా జారీ చేసినపుడు			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	వాటాల జప్తు ఖాతా (మరలా జారీపై నష్టం) Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx

మరలా జారీ చేసినపుడు జప్తు చేసిన వాటాలపై చెల్లించని మొత్తం కంటే ధర ఎక్కువగా ఉంటే, అది మరలా జారీపై లాభానికి దారితీస్తుంది, ఇది మూలధన లాభంగా పరిగణించబడుతుంది మరియు మూలధన రిజర్వు ఖాతాకు బదిలీ చేయబడుతుంది. దీనికి క్రింది చిట్టా పద్దులు నమోదు చేయాలి:

తేదీ	వివరాలు	ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	వాటాల జప్తు ఖాతా Dr.		xxx	
	To మూలధన రిజర్వు ఖాతా			xxx

జప్తు చేసిన వాటాలలో కొంత భాగాన్ని మాత్రమే మరలా జారీ చేసినప్పుడు, మరల జారీ చేసిన వాటాలపై అనుపాతంలో ఉన్న లాభం మూలధన రిజర్వు ఖాతాకు బదిలీ చేయాలి. లాభం యొక్క అనుపాత మొత్తం ఈ క్రింది విధంగా లెక్కించబడుతుంది:

$$\frac{\text{మొత్తం జప్తు సొమ్ము}}{\text{జప్తు చేసిన మొత్తం వాటాల సంఖ్య}} \times \text{మరలా జారీ చేసిన వాటాల సంఖ్య}$$

వాటాల జప్తులో మిగిలిన మొత్తాన్ని వాటాల జప్తు ఖాతాను వాటా మూలధనం క్రింద ఆస్థి అప్పుల పట్టి యందు ప్రత్యేకముగా చూపిస్తారు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 240 10-03-2022 14:27:54

ఉదాహరణ 10

ఒక్కో వాటాకు ₹ 3 చొప్పున చివరి పిలుపు చెల్లించనందుకు త్యాగుకు జారీ చేసిన ₹ 10 విలువ గల 200 ఈక్విటీ వాటాలను అను అనే కంపెనీ జప్తు చేసింది. ఈ వాటాలను లక్ష్మణుకు 36 చొప్పున మరలా జారీ చేశారు. జప్తు మరియు మరలా జారీ కోసం చిట్టా పద్దులను వ్రాయండి.

జవాబు

అను కంపెనీ పుస్తకాలలో

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు			ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా	(200 × 10)	Dr.		2,000	
	To ఈక్విటీ వాటా చివరి పిలుపు ఖాతా	(200 × 3)				600
	To వాటాల జప్తు ఖాతా	(200 × 7)				1,400
	(200 వాటాలు జప్తు చేసినందుకు)					
	బ్యాంకు ఖాతా	(200 × 6)	Dr.		1,200	
	వాటాల జప్తు ఖాతా	(200 × 4)	Dr.		800	
	To వాటా మూలధన ఖాతా	(200 × 10)				2,000
	(జప్తు వాటాలు మరలా జారీ చేసినందుకు)					
	వాటాల జప్తు ఖాతా	(1,400-800)	Dr.		600	
	To మూలధన రిజర్వు ఖాతా					600
	(వాటాలను మరలా జారీ చేసినపుడు వచ్చిన లాభాన్ని మూలధన రిజర్వుకు మళ్ళించినందుకు)					

ఉదాహరణ 11

మారుతి లిమిటెడ్ ₹ 10 విలువ గల ఒక్కో వాటాకు ₹ 4 చొప్పున చివరి పిలుపు చెల్లించనందుకు 150 ఈక్విటీ వాటాలను జప్తు చేసింది. వీటిలో 100 వాటాలకు ₹ 9 వాటాలను మరలా జారీ చేశారు. జప్తు మరియు మరలా జారీ కోసం చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

మారుతి లిమిటెడ్ పుస్తకాలలో

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు			ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా	(150 × 10)	Dr.		1,500	
	To ఈక్విటీ వాటా చివరి పిలుపు ఖాతా	(150 × 4)				600
	To వాటాల జప్తు ఖాతా	(150 × 6)				900
	(150 వాటాలు జప్తు చేసినందుకు)					
	బ్యాంకు ఖాతా	(100 × 9)	Dr.		900	
	వాటాల జప్తు ఖాతా	(100 × 1)	Dr.		100	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా	(100 × 10)				1,000
	(100 జప్తు చేసిన వాటాలు ఒక్కో వాటా ₹ 9 మరలా జారీ చేసినందుకు)					

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 241 10-03-2022 14:27:54

	వాటాల జప్తు ఖాతా Dr. To మూలధనం రిజర్వు ఖాతా (జప్తు వాటాలను మరలా జారీ చేసినపుడు వచ్చిన లాభాన్ని మూలధన రిజర్వు ఖాతాకు మళ్ళించినందుకు)		500	 500

లెక్కింపు వివరణ :-

150 వాటాలకు జప్తుపై లాభం = ₹ 900

100 వాటాలకు జప్తుపై లాభం = $\frac{900}{150} \times 100 =$ = ₹ 600

లాభం లేదా నష్టం = జప్తుపై వచ్చిన లాభం – మరలా జారీపై వచ్చిన నష్టం = 600 – 100

నికర లాభం = ₹ 500

ఉదాహరణ 12

జెమిని లిమిటెడ్ మహేష్‌కు ఒక్కొక్కటి ₹ 10 చొప్పున 20 ఈక్విటీ వాటాలపై, ₹ 7 పిలిచింది, దీనిపై మహేష్ ఒక్కో వాటాకు ₹ 5 చొప్పున దరఖాస్తు మరియు కేటాయింపు సొమ్ము చెల్లించాడు. ఈ వాటాలను జప్తు చేసి 15 వాటాలను ఒక్కో వాటాకు ₹ 7 చొప్పున చెల్లించిన వాటాకు ₹ 6 అందుకోవడం ద్వారా నరేష్‌కు మరలా జారీ చేయబడింది. జప్తు మరియు మరలా జారీ కోసం చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు

జెమిని లిమిటెడ్ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు			ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా	(20 × 7)	Dr.		140	
	To ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా	(20 × 2)				40
	To వాటాల జప్తు ఖాతా	(20 × 5)				100
	(₹ 7 పిలిచిన 20 వాటాలను జప్తు చేసినందుకు)					
	బ్యాంకు ఖాతా	(15 × 6)	Dr.		90	
	వాటాల జప్తు ఖాతా		Dr.		15	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా	(15 × 7)				105
	(15 జప్తు చేసిన వాటాలు ఒక్కో వాటాకు ₹ 6 మరలా జారీ చేసినందుకు)					
	వాటాల జప్తు ఖాతా		Dr.		60	
	To మూలధన రిజర్వు ఖాతా					60
	(జప్తు వాటాలను మరలా జారీ చేసినపుడు వచ్చిన లాభాన్ని మూలధన రిజర్వు ఖాతాకు మళ్ళించినందుకు)					

వివరణ :- మూలధన రిజర్వుకు మార్చడానికి లెక్కింపు

15 మరలా జారీ చేసిన వాటాలపై వచ్చిన లాభం $15 = \frac{100}{20} \times 15 = 75$

తీసివేయండి: మరలా జారీపై నష్టం $\frac{15}{60}$

మూలధన రిజర్వుకు మార్చడం

వాటాల జప్తు ఖాతాలో మిగిలిన వాటాల జప్తు (40 – 15) = ₹ 25 ఆస్తి అప్పుల పట్టిలో చూపించాలి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 242 10-03-2022 14:27:54

ఉదాహరణ 13

జెనిఫర్ లిమిటెడ్ 10,000 ఈక్విటీ వాటాలను ఒక్కొక్కటి ₹ 10 చొప్పున జారీ చేసింది. చెల్లింపులు ఒక్కో వాటాకు దరఖాస్తుపై ₹ 3, కేటాయింపుపై ₹ 3, మొదటి పిలుపుపై ₹ 2 మరియు రెండవ మరియు చివరి పిలుపుపై ₹ 2 చొప్పున జారీ చేసింది. జారీ చేసిన వాటాలపై పూర్తిగా చందా అయింది. రెండవ మరియు చివరి పిలుపుపై చెల్లించడంలో విఫలమైన సుబ్బా వద్ద ఉన్న 100 వాటాలపై పిలుపుల సొమ్ము మినహా మొత్త సొమ్ము వసూలైంది. అతని వాటాలను జప్తు చేసి హేమాకు ప్రతి వాటాకు ₹ 7 చొప్పున మరలా జారీ చేశారు. పై వ్యవహారాలకు చిట్టా పద్దులు నమోదు వ్రాయండి.

జవాబు

జెనిఫర్ లిమిటెడ్ పుస్తకాలలో
చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.పు.సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (10,000 × 3)	Dr.		30,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా				30,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా	Dr.		30,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				30,000
	(దరఖాస్తు సొమ్ము వాటా మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు)				
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (10,000 × 3)	Dr.		30,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				30,000
	(కేటాయింపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (10,000 × 3)	Dr.		30,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				30,000
	(కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా (10,000 × 2)	Dr.		20,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				20,000
	(మొదటి పిలుపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (10,000 × 2)	Dr.		20,000	
	To ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా				20,000
	(మొదటి పిలుపు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (10,000 × 2)	Dr.		20,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				20,000
	(రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (9,900 × 2)	Dr.		19,800	
	To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా				19,800
	(రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (100 × 10)	Dr.		1,000	
	To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా				200
	To వాటాల జప్తు ఖాతా				800
	(100 వాటాలు జప్తు చేసినందుకు)				

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 243 10-03-2022 14:27:54

	బ్యాంకు ఖాతా (100 × 7)	Dr.		700	
	వాటాల జప్తు ఖాతా A/c	Dr.		300	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (100 × 10)				1,000
	(జప్తు చేసిన వాటాలను మరలా జారీ చేసినందుకు)				
	వాటాల జప్తు ఖాతా (800-300)	Dr.		500	
	To మూలధన రిజర్వు ఖాతా				500
	(జప్తు వాటాలను మరలా జారీ చేసినపుడు వచ్చిన లాభాన్ని మూలధన రిజర్వు ఖాతాకు మళ్ళించినందుకు)				

ఉదాహరణ 14

X కంపెనీ ₹ 10 విలువ గల 10,000 ఈక్విటీ వాటాలను జారీ చేసింది. వాటాలపై సొమ్ము చెల్లింపు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

దరఖాస్తులో	₹ 2
కేటాయింపుపై	₹ 4
మొదటి పిలుపులో	₹ 2
రెండవ మరియు చివరి పిలుపులో	₹ 2

30,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 10,000 వాటాలకు దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. మిగిలిన దరఖాస్తులకు అనులోమానుపాతంలో కేటాయింపులు జరిగాయి. అదనపు దరఖాస్తు సొమ్ము కేటాయింపుకు సర్దుబాటు చేశారు. డైరెక్టర్లు రెండు పిలుపు చేసారు మరియు 600 వాటాలపై చివరి పిలుపు మినహా పూర్తి మొత్తాన్ని స్వీకరించారు, తరువాత వాటిని జప్తు చేశారు. వాటిలో 400 వాటాలను ప్రతి వాటాకు ₹ 7 చొప్పున పూర్తిగా చెల్లించినట్లు మరలా జారీ చేశారు. చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు

X కంపెనీ పుస్తకాలలో

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	ఆ.పు. సం.	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (30,000 × 2) Dr.		60,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా			60,000
	(ఒక్కో వాటాకు 30,000 వాటాలపై ₹ 2 దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (10,000 × 2) Dr.		20,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			20,000
	(దరఖాస్తు సొమ్ము వాటా మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు)			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr.		40,000	
	To బ్యాంకు ఖాతా (10,000 × 2)			20,000
	Toఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా A/c (10,000 × 2)			20,000
	(తిరస్కరించబడిన దరఖాస్తుల కోసం తిరిగి చెల్లించిన దరఖాస్తు సొమ్ము మరియు కేటాయింపుల కోసం సర్దుబాటు చేయబడిన అదనపు దరఖాస్తు సొమ్ము)			

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 244 10-03-2022 14:27:54

	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (10,000 × 4) To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (కేటాయింపు సొమ్ము రావలసినందుకు)	Dr.		40,000	 40,000
	బ్యాంకు ఖాతా(40,000-20,000) To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)	Dr.		20,000	 20,000
	ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా (10,000 × 2) To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (మొదటి పిలుపు సొమ్ము రావలసినందుకు)	Dr.		20,000	 20,000
	బ్యాంకు ఖాతా To ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా (మొదటి పిలుపు సొమ్ము వచ్చినందుకు)	Dr.		20,000	 20,000
	ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (10,000 × 2) To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (వాటా రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)	Dr.		20,000	 20,000
	బ్యాంకు ఖాతా (9,400 × 2) To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (వాటాలలో రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము వచ్చినందుకు)	Dr.		18,800	 18,800
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (600 × 10) To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (600 × 2) To వాటాల జప్తు ఖాతా (600 × 8) (చివరి పిలుపు సొమ్ము చెల్లించనందుకు వాటాలు జప్తు చేసినందుకు)	Dr.		6,000	 1,200 4,800
	బ్యాంకు ఖాతా(400 × 7) వాటాల జప్తు ఖాతా(400 × 3) To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (జప్తు వాటాలు ఒక్కో వాటా ₹ 7 చొప్పున మరలా జారీ చేసినందుకు)	Dr. Dr.		2,800 1,200	 4,000
	వాటాల జప్తు ఖాతా To మూలధన రిజర్వు ఖాతా (జప్తు వాటాలను మరలా జారీ చేసినపుడు వచ్చిన లాభాన్ని మూలధన రిజర్వు ఖాతాకు మళ్ళించినందుకు)	Dr.		2,000	 2,000

లెక్కింపు వివరణ:

600 వాటాలకు జప్తుపై లాభం = ₹ 4,800

400 వాటాలకు జప్తుపై లాభం = $\frac{4,800}{600} \times 400$ ₹ 3,200

తీసివేయండి :మరలా జారిపై నష్టం	1,200
నికర లాభం మూలధన రిజర్వుకు బదిలీ	2,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 245 10-03-2022 14:27:54

7.8.7 వాటాలను ప్రీమియంతో జారీ చేయడం (Shares issued at premium)

కంపెనీ తన వాటాలను ముఖ విలువ (ముద్రిత విలువ) కన్నా ఎక్కువ విలువకు జారీ చేసినప్పుడు "ప్రీమియానికి వాటాల జారీ చేయడం" అని అంటారు. ముద్రిత విలువకు, జారీ విలువకు మధ్యగల తేడాను "ప్రీమియం" అంటారు. దీనిని సెక్యూరిటీల ప్రీమియం ఖాతాకు బదిలీ చేయాలి. సెక్యూరిటీల ప్రీమియం మొత్తాన్ని దరఖాస్తు సొమ్ము లేదా కేటాయింపు సొమ్ము లేదా పిలుపులో చేర్చవచ్చు. సెక్యూరిటీల ప్రీమియం ఖాతా రిజర్వులు మరియు మిగులు కింద ఆస్తి అప్పుల పట్టిలో ప్రత్యేకముగా చూపిస్తారు.

సెక్యూరిటీల ప్రీమియం నమోదు కోసం చిట్టా పద్దులు క్రింది విధంగా ఉన్నాయి:

తేదీ	వివరాలు	ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	(i) దరఖాస్తు సొమ్ముతో ప్రీమియం మొత్తం వసూలు చేసినపుడు			
	(ఎ) దరఖాస్తు సొమ్మును స్వీకరించడానికి (దరఖాస్తు సొమ్ము + ప్రీమియం)			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా			xxx
	(బి) దరఖాస్తు సొమ్మును మూలధన ఖాతాకు మళ్లించినందుకు			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా			xxx
	(ii) కేటాయింపు సొమ్ము/ పిలుపు సొమ్ముతో ప్రీమియం వసూలు చేసినపుడు			
	(ఎ) కేటాయింపు / పిలుపు సొమ్ము రావలసినందుకు (కేటాయింపు / పిలుపు సొమ్ము + ప్రీమియం)			
	ఈక్విటీ వాటా కేటాయింపు / పిలుపు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా			xxx
	(బి) కేటాయింపు / పిలుపు సొమ్ము వచ్చినప్పుడు			
	బ్యాంకు ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా కేటాయింపు / పిలుపు ఖాతా			xxx
	(iii) ప్రీమియం వసూలు కాని వాటాలను జప్తు చేసినపుడు			
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా Dr.		xxx	
	సెక్యూరిటీల ప్రీమియం ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా			xxx
	To ఈక్విటీ వాటా పిలుపు ఖాతా			xxx
	To వాటాల జప్తు ఖాతా			xxx

విద్యార్థుల గమనిక: ప్రీమియం వచ్చిన వాటాలను జప్తు చేస్తున్నప్పుడు, సెక్యూరిటీల ప్రీమియం ఖాతా డెబిట్ చేయకూడదు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 246 10-03-2022 14:27:55

ఉదాహరణ 15

షెరో హెల్త్ కేర్ లిమిటెడ్ 3,00,000 ఈక్విటీ వాటాకు ₹ 10 చొప్పున ధరఖాస్తులను ఆహ్వానించింది ఈ చెల్లింపులు క్రింది విధంగా వాటాకు ₹ 2 ప్రీమియంతో:

దరఖాస్తుపై ₹ 3

కేటాయింపుపై ₹ 5 (ప్రీమియంతో సహా)

మొదటి మరియు చివరి పిలుపులో ₹ 4

అధిక చందా అయింది మరియు 4,00,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి. అదనపు దరఖాస్తులను డైరెక్టర్లు తిరస్కరించారు. రావలసిన సొమ్ము పూర్తిగా స్వీకరించింది. చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

గమనిక: తిరస్కరించబడిన వాటాల సంఖ్య = 4,00,000 - 3,00,000 = 1,00,000

షెరో హెల్త్ కేర్ లిమిటెడ్ పుస్తకాలలో

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు	ఆ.వ్ు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (4,00,000 × 3) Dr.		12,00,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా			12,00,000
	(4,00,000 వాటాలపై దరఖాస్తు సొమ్ము ప్రతి వాటాకు ₹ 3 చొప్పున వచ్చినందుకు)			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (3,00,000 × 3) Dr.		9,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			9,00,000
	(వాటా దరఖాస్తు సొమ్ము వాటా మూలధనానికి బదిలీ చేసినందుకు)			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (1,00,000 × 3)		3,00,000	
	To బ్యాంకు ఖాతా			3,00,000
	(తిరస్కరించబడిన దరఖాస్తుల సొమ్ము తిరిగి ఇచ్చినందుకు)			
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (3,00,000 × 5) Dr.		15,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (3,00,000 × 3)			9,00,000
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (3,00,000 × 2)			6,00,000
	(3,00,000 వాటాలపై ₹ 2 ప్రీమియంతో సహా ప్రతి వాటాకు ₹ 5 కేటాయింపు సొమ్ము రావలసినందుకు)			
	బ్యాంకు ఖాతా (3,00,000 × 5) Dr.		15,00,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా			15,00,000
	(కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)			
	ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా Dr.		12,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా(3,00,000 × 4)			12,00,000
	(పిలుపుల సొమ్ము రావలసినందుకు)			
	బ్యాంకు ఖాతా Dr.		12,00,000	
	To ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా			12,00,000
	(పిలుపు సొమ్ము వచ్చినందుకు)			

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 247 10-03-2022 14:27:55

ఉదాహరణ 16

కృతిక కంపెనీ 10% ప్రీమియంతో వాటా ఒక్కొక్కటి ₹ 10 చొప్పున, దరఖాస్తుపై ₹ 2, కేటాయింపుపై ₹ 3 (ప్రీమియంతో సహా), మొదటి పిలుపుపై ₹ 3 మరియు రెండవ మరియు చివరి పిలుపుపై ₹ 3 వాటాలను జారీ చేసింది. క్రింది పరిస్థితులలో వాటాల జప్తుకు సంబంధించిన లావాదేవీలను చిట్టా పద్దులను నమోదు చేయండి.

(i) 50 వాటాలను పొంది ఉన్న మోహన్ రెండవ మరియు చివరి పిలుపు చెల్లించడంలో విఫలమయ్యాడు మరియు అతని వాటాలు జప్తు చేయబడ్డాయి.

(ii) 50 వాటాలను పొంది ఉన్న మోహన్ కేటాయింపు సొమ్ము, మొదటి పిలుపు మరియు రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము చెల్లించడంలో విఫలమయ్యాడు మరియు అతని వాటాలు జప్తు చేయబడ్డాయి.

(iii) 50 వాటాలను పొంది ఉన్న మోహన్ కేటాయింపు సొమ్ము మరియు మొదటి పిలుపు చెల్లించడంలో విఫలమయ్యాడు మరియు మొదటి పిలుపు తర్వాత అతని వాటాలు జప్తు చేయబడ్డాయి.

జవాబు:

కృతిక కంపెనీ పుస్తకాలలో

చిట్టా పద్దులు

(i) చివరి పిలుపు సొమ్ము చెల్లించనప్పుడు

తేదీ	వివరాలు		ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (50 × 10)	Dr.		500	
	To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (50 × 3)				150
	To కోల్పోయిన వాటాలు ఖాతా (50 × 7)				350
	(50 వాటాలు జప్తు చేసినందుకు)				

గమనిక: ప్రీమియం మొత్తాన్ని కంపెనీ అందుకున్నందున, ప్రీమియం రద్దు చేయకూడదు.

(ii) కేటాయింపు, మొదటి పిలుపు సొమ్ము మరియు రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము చెల్లించనప్పుడు

తేదీ	వివరాలు		ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	వాటా మూలధన ఖాతా (50 × 10)	Dr.		500	
	వాటా ప్రీమియం ఖాతా (50 × 1)	Dr.		50	
	To వాటా కేటాయింపు ఖాతా (50 × 3)				150
	To వాటా మొదటి పిలుపు ఖాతా (50 × 3)				150
	To వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (50 × 3)				150
	To వాటాలు జప్తు ఖాతా (50 × 2)				100
	(50 వాటాలు జప్తు చేసినందుకు)				

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 248 10-03-2022 14:27:55

(iii) కేటాయింపు మరియు మొదటి పిలుపు సొమ్ము చెల్లించనప్పుడు

తేదీ	వివరాలు		ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	వాటా మూలధన ఖాతా (50 × 7)	Dr.		350	
	వాటా ప్రీమియం ఖాతా (50 × 1)	Dr.		50	
	To వాటా కేటాయింపు ఖాతా (50 × 3)				150
	To వాటా మొదటి పిలుపు ఖాతా (50 × 3)				150
	To వాటాలు జప్తు ఖాతా (50 × 2)				100
	(50 వాటాలు జప్తు చేసినందుకు)				

ఉదాహరణ 17

దివ్య లిమిటెడ్ ప్రో రేటా ప్రాతిపదికన ₹ 10 విలువగల 10,000 ఈక్విటీ వాటాలను 14,000 వాటాలను దరఖాస్తుదారులకు ప్రతి వాటాకు ₹ 2 ప్రీమియంతో కేటాయించింది. అదనపు దరఖాస్తు సొమ్ము కేటాయింపు సొమ్ముకు సర్దుబాటు చేయబడుతుంది. వాటాలు దరఖాస్తుపై ₹ 2, కేటాయింపుపై ₹ 5 (2 ప్రీమియంతో సహా), మొదటి పిలుపుపై ₹ 3 మరియు చివరి పిలుపుపై ₹ 2చెల్లించవలసి ఉంటుంది. వికాస్ అను వాటాదారుడు తన 300 వాటాలకు మొదటి పిలుపు మరియు చివరి పిలుపు చెల్లించడంలో విఫలమయ్యాడు. అతని వాటాలు జప్తు చేయబడ్డాయి మరియు వాటిలో 200 వాటాలు ప్రతి వాటా ₹ 9 చొప్పున మరలా జారీ చేసారు. అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

దివ్య లిమిటెడ్ పుస్తకాలలో

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.వు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (14,000 × 2)	Dr.		28,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా				28,000
	(14,000 వాటాలపై దరఖాస్తు సొమ్మువచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (10,000 × 2)	Dr.		20,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				20,000
	(దరఖాస్తు సొమ్ము వాటా మూలధనానికి బదిలీ చేసినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా(4,000 × 2)	Dr.		8,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				8,000
	(అదనపు దరఖాస్తు సొమ్ము కేటాయింపుకు సర్దుబాటు చేసినందుకు)				
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (10,000 × 5)	Dr.		50,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (10,000 × 3)				30,000
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (10,000 × 2)				20,000
	(కేటాయింపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (50,000 – 8,000)	Dr.		42,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				42,000
	(కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)				

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 249 10-03-2022 14:27:55

	ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా (10,000 × 3) To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (మొదటి పిలుపు సొమ్ము రావలసినందుకు)	Dr.		30,000	 30,000
	బ్యాంకు ఖాతా (9,700 × 3) To ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా (మొదటి పిలుపు సొమ్ము 9,700 వాటాలు వచ్చినందుకు)	Dr.		29,100	 29,100
	ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (10,000 × 2) To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (రెండవ మరియు చివరి పిలుపుల సొమ్ము రావలసినందుకు)	Dr.		20,000	 20,000
	బ్యాంకు ఖాతా (9,700 × 2) To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (9,700 వాటాలకు రెండవ మరియు చివరి పిలుపుల సొమ్ము వచ్చినందుకు)	Dr.		19,400	 19,400
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (300 × 10) To ఈక్విటీ వాటా మొదటి పిలుపు ఖాతా(300 × 3) To ఈక్విటీ వాటా రెండవ మరియు చివరి పిలుపు ఖాతా (300 × 2) To వాటాల జప్తు ఖాతా (మొదటి మరియు రెండవ పిలుపు సొమ్ము చెల్లించనందుకు 300 వాటాలను జప్తు చేసినందుకు)	Dr.		3,000	 900 600 1,500
	బ్యాంకు ఖాతా (200 × 9) వాటాల జప్తు ఖాతా To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (జప్తు చేసిన 200 వాటాలను మరలా జారీ చేసినందుకు)	Dr. Dr.		1,800 200	 2,000
	వాటాల జప్తు ఖాతా To మూలధన రిజర్వు ఖాతా (జప్తు చేసిన 200 వాటాలను మరలా జారీపై వచ్చిన లాభం మూలధన రిజర్వు ఖాతాకు బదిలీ చేసినందుకు)	Dr.		800	 800

లెక్కింపు వివరణ :

300 వాటాల జప్తుపై లాభం = ₹ 1,500

200 వాటాల జప్తుపై లాభం = $\frac{1,500}{300} \times 200$ = 1,000

తీసివేయండి: మరలా జారీపై నష్టం = 200

నికర లాభం మూలధన రిజర్వుకు బదిలీ = 800

ఉదాహరణ 18

తంగమ్ లిమిటెడ్ ఒక్కొక్క వాటాను ₹ 10 చొప్పున 50,000 ఈక్విటీ వాటాలను, ఒక్కొక్క వాటాకు ₹ 2 ప్రీమియంతో జారీచేసింది. మొత్తాన్ని ఈ క్రింది విధంగా చెల్లించాలి.

దరఖాస్తుపై ₹ 5

కేటాయింపుపై ₹ 5 (ప్రీమియంతో సహా)

మొదటి మరియు చివరి పిలుపులో ₹ 2

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 250 10-03-2022 14:27:55

జారీ చేసిన వాటాలు చందాయైనవి మరియు వాటిపై సొమ్ము వసూలైంది. కాని ప్రియకు కేటాయించిన 500 వాటాలపై కేటాయింపు మొత్తం మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము చెల్లించడంలో విఫలమైంది. ఆమె వాటాలు జప్తు చేయబడ్డాయి. జప్తు చేసిన అన్ని వాటాలను ₹ 8 చొప్పున దేవికి మరలా జారీ చేశారు. చిట్టా పద్దులను నమోదు చేయండి.

జవాబు:

తంగం లిమిటెడ్ పుస్తకాలలో

చిట్టా పద్దులు

తేదీ	వివరాలు		ఆ.పు. సం ₹	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (50,000 × 5)	Dr.		2,50,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా				2,50,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా	Dr.		2,50,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				2,50,000
	(దరఖాస్తు సొమ్ము మూలధన ఖాతాకు బదిలీ చేసినందుకు)				
	ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (50,000 × 5)	Dr.		2,50,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (50,000 × 3)				1,50,000
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (50,000 × 2)				1,00,000
	(కేటాయింపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (49,500 × 5)	Dr.		2,47,500	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా				2,47,500
	(500 వాటాల మినహా కేటాయింపు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా (50,000 × 2)	Dr.		1,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా				1,00,000
	(మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము రావలసినందుకు)				
	బ్యాంకు ఖాతా (49,500 × 2)	Dr.		99,000	
	To ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా				99,000
	(మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము వచ్చినందుకు)				
	ఈక్విటీ వాటా మూలధన ఖాతా (500 × 10)	Dr.		5,000	
	సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (500 × 2)	Dr.		1,000	
	To ఈక్విటీ వాటా కేటాయింపు ఖాతా (500 × 5)				2,500
	To ఈక్విటీ వాటా మొదటి మరియు చివరి పిలుపు ఖాతా(500 × 2)				1,000
	To వాటాల జప్తు ఖాతా (500 × 5)				2,500
	(కేటాయింపు, మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము చెల్లించనందుకు 500 వాటాలను జప్తు చేసినందుకు)				
	బ్యాంకు ఖాతా (500 × 8)	Dr.		4,000	
	వాటాల జప్తు ఖాతా (500 × 2)	Dr.		1,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా(500 × 10)				5,000
	(జప్తు చేసిన 500 వాటాలను మరలా జారీ చేసినందుకు)				

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 251 10-03-2022 14:27:55

	వాటాల జప్తు వాటాలు ఖాతా (2,500-1,000) Dr. To మూలధన రిజర్వు ఖాతా (జప్తు వాటాలను మరలా జారీపై వచ్చిన లాభం మూలధన రిజర్వు ఖాతాకు బదిలీ చేసినందుకు)		1,500	 1,500

7.9 ఏకమొత్తంగా నగదుకు వాటాలను జారీ చేయుట (Issue of shares for cash in lumpsum)

వాటాలు సమ విలువకు (ముఖ విలువ) లేదా ప్రీమియంతో జారీ చేసిన వాటాలు ఏకమొత్తం చెల్లింపులో చెల్లించబడినప్పుడు, వాటాలను ఏక మొత్తంగా నగదుకు జారీ అని చెప్పవచ్చు.

సంబంధిత చిట్టా పద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

తేదీ	వివరాలు	ఆ.వ్ు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	(i) దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు బ్యాంకు ఖాతా Dr. To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా		xxx	 xxx
	(ii) దరఖాస్తు సొమ్ము బదిలీ చేసినందుకు ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr. To ఈక్విటీ వాటా మూలధన ఖాతా సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (ప్రీమియంలో జారీ చేస్తే)		xxx	 xxx

ఉదాహరణ 19

సారా కంపెనీ వాటాకు ₹ 10 చొప్పున 10,000 ఈక్విటీ వాటాలను మొత్తం సొమ్ము దరఖాస్తుతో చెల్లించేటట్లు జారీ చేసింది. వాటాలు జారీ చేసిన దీనికి చిట్టా పద్దులు నమోదు చేయండి.

(i) సమ విలువ (ముఖ విలువ)తో వాటాలు జారీ చేస్తే,

(ii) ప్రతి వాటాకు ₹ 2 ప్రీమియంతో జారీ చేస్తే.

జవాబు:

సారా కంపెనీ పుస్తకాలలో

చిట్టా పద్దులు

(i) సమ విలువ జారీ చేసినపుడు

తేదీ	వివరాలు	ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (10,000 x10) Dr. To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా (దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)		1,00,000	 1,00,000
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr. To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (దరఖాస్తు సొమ్ము వాటా మూలధనానికి బదిలీ చేసినందుకు)		1,00,000	 1,00,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 252 10-03-2022 14:27:55

(ii) ప్రీమియంతో జారీ చేసినపుడు

తేదీ	వివరాలు	ఆ. వ్ర. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	బ్యాంకు ఖాతా (10,000 × 12) Dr.		1,20,000	
	To ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా			1,20,000
	(దరఖాస్తు సొమ్ము వచ్చినందుకు)			
	ఈక్విటీ వాటా దరఖాస్తు ఖాతా Dr.		1,20,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా (10,000 × 10)			1,00,000
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (10,000 × 2)			20,000
	(దరఖాస్తు సొమ్ము వాటా మూలధనానికి బదిలీ చేసినందుకు)			

7.10 నగదు రహిత ఇతర ప్రతిఫలం కోసం వాటాల జారీ (Issue of shares for consideration other than cash)

కంపెనీ, భూమి మరియు భవనాలు, యంత్రాలు మొదలైన స్థిర ఆస్తులను కొనుగోలు చేసేటప్పుడు నగదు రహిత ఇతర ప్రతిఫలం కోసం వాటాలను జారీ చేయవచ్చు. అటువంటి పరిస్థితిలో, ఈ క్రింది చిట్టా పద్దులు నమోదు చేస్తారు.

తేదీ	వివరాలు	ఆ. వ్ర. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	(i) ఆస్తి కొనుగోలు చేసినపుడు			
	సంబంధిత ఆస్తి ఖాతా Dr.		xxx	
	To విక్రేతకు ఖాతా			xxx
	(ii) వాటాల జారీ చేసినపుడు			
	విక్రేత ఖాతా Dr.		xxx	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			xxx
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (ప్రీమియంలో జారీ చేస్తే)			xxx

కంపెనీ వ్యాపారం కొనుగోలు చేసినప్పుడు, వ్యవస్థాపకులకు వారి సేవలకు ప్రతిఫలంగా మరియు వారి కమీషన్ కోసం బ్రోకర్లు మరియు అండర్ రైటర్లకు కూడా వాటాలను జారీ చేయవచ్చు.

ఉదాహరణ 20

రాజన్ లిమిటెడ్ ₹ 6,00,000 విలువ గల యంత్రాలను జగన్ ట్రేడర్స్ నుండి కొనుగోలు చేసింది. దీనికి ఒక్కో వాటా ₹ 10 విలువ గల పూర్తిగా చెల్లించిన ఈక్విటీ వాటాలను జారీ చేసింది. క్రింది స్థాయిలలో నమోదు చేయడానికి చిట్టా పద్దులు నమోదు చేయండి. (ఎ) వాటాలు సమ (ముఖ) విలువతో వాటాలను జారీ చేస్తే (బి) వాటాలు 50% ప్రీమియంతో జారీ చేస్తే.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 253 10-03-2022 14:27:55

జవాబు:

రాజన్ లిమిటెడ్ పుస్తకాలలో

చిట్టా పద్దులు

(ఎ) వాటాలు సమ (ముఖ) విలువతో వాటాలను జారీ చేసినప్పుడు

తేదీ	వివరాలు	ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	యంత్రాలు ఖాతా Dr.		6,00,000	
	To జగన్ ట్రేడర్స్ ఖాతా			6,00,000
	(యంత్రాల కొనుగోలు చేసినందుకు)			
	జగన్ ట్రేడర్స్ ఖాతా Dr.		6,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా			6,00,000
	(పూర్తిగా చెల్లించిన ఒక్కొక్కరికి ₹ 10 చొప్పున 60,000 వాటాలను జారీ చేసినందుకు)			

(బి) వాటాలు 50% ప్రీమియంతో జారీ చేసినప్పుడు

తేదీ	వివరాలు	ఆ.పు. సం	డెబిట్ ₹	క్రెడిట్ ₹
	యంత్రాలు ఖాతా Dr.		6,00,000	
	To జగన్ ట్రేడర్స్ ఖాతా			6,00,000
	(యంత్రాల కొనుగోలు చేసినందుకు)			
	జగన్ ట్రేడర్స్ ఖాతా Dr.		6,00,000	
	To ఈక్విటీ వాటా మూలధన ఖాతా40,000 × 10)			4,00,000
	To సెక్యూరిటీల ప్రీమియం ఖాతా 40,000 × 5)			2,00,000
	(50% ప్రీమియంతో ఒక్కొక్కరికి ₹ 10 చొప్పున 40,000 వాటాలను జారీ చేసినందుకు)			

విద్యార్థుల గమనిక :

జారీ చేయవలసిన వాటాల సంఖ్యను లెక్కించడం

మొత్తం సొమ్ము = ₹ 6,00,000

వాటాల ముఖ విలువ = ₹ 10

ప్రీమియం = 50%; కాబట్టి, ప్రీమియం మొత్తం = 10 × 50% = ₹ 5

జారీ ధర = ముఖ విలువ + ప్రీమియం = 10 + 5 = ₹ 15

$$\text{జారీ చేయవలసిన ఈక్విటీ వాటాల సంఖ్య} = \frac{\text{మొత్తం సొమ్ము}}{\text{జారీ ధర}} = \frac{6,00,000}{15} = 40,000 \text{ వాటాలు}$$

విద్యార్థుల కార్యాచరణ 7.3

మూడు లిమిటెడ్ కంపెనీల పరిచయ పత్రములను సేకరించండి. వాటిని చదవండి మరియు ఈ అధ్యాయములో మీరు నేర్చుకున్న వివరాలను గుర్తించండి. వాటిలో ఇచ్చిన వివరాలను మరియు సమాచారాన్ని విశ్లేషించండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 254 10-03-2022 14:27:55

గుర్తుంచుకోవలసిన అంశాలు

- ❖ అధీకృత మూలధనం అనేది సంస్థాపన పత్రం ద్వారా అధికారం పొందిన మూలధనంగా కంపెనీ సమకూర్చగల గరిష్ట మొత్తం
- ❖ రిజర్వు మూలధనం అనేది కంపెనీను పరిసమాప్తి (మూసివేసే) సమయంలో పిలవబడే చందా మూలధనంలో భాగం.
- ❖ పబ్లిక్ కంపెనీ పరిచయ పత్రం ద్వారా ఈక్విటీ వాటాలను ప్రజలకు జారీ చేయడాన్ని ప్రజలకు నేరుగా వాటాల జారీ అంటారు.
- ❖ వాయిదాల ద్వారా వాటా మూలధనాన్ని స్వీకరించినప్పుడు, మొదటి వాయిదాను దరఖాస్తుల సొమ్ము అంటారు.
- ❖ చందాయైన వాటాల సంఖ్య ఆఫర్ చేసిన వాటాల సంఖ్య కంటే తక్కువగా ఉన్నప్పుడు, దీనిని తక్కువ చందా అంటారు.
- ❖ పరిచయ పత్రములో పేర్కొన్న కనీస చందా ప్రజల నుంచి చందాయైనప్పుడు ఒక సంస్థ వాటాలను కేటాయించవచ్చు.
- ❖ దరఖాస్తులను వాటా అనుపాతంలో కేటాయించినప్పుడు దానిని ప్రో–రాటా కేటాయింపు అంటారు.
- ❖ వాటా పిలుపు విలువపై చెల్లించిన అదనపు మొత్తాన్ని ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము అంటారు.
- ❖ కేటాయింపుల ద్వారా లేదా పిలుపులపై చెల్లించాల్సిన మొత్తాన్ని వాటాదారు విఫలమైనప్పుడు, చెల్లించని మొత్తాన్ని పిలుపుల బకాయి అంటారు.
- ❖ కంపెనీ ముఖ విలువ (నామమాత్రపు విలువ) కంటే అధిక ధరకు వాటాలను జారీ చేసినప్పుడు దానిని వాటాల ప్రీమియంతో జారీ చేయడం అంటారు.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

NOFQA

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. ఆధిక్యపు వాటా అనునది

(i) ఇది నిర్ణీత రేటుకు డివిడెండ్ చెల్లింపుకు సంబంధించి ఆధిక్యపు హక్కును కలిగి ఉంటుంది.

(ii) పరిసమాప్తి మూలధనం తిరిగి చెల్లింపుకు సంబంధించి ఆధిక్యపు హక్కును కలిగి ఉంటుంది

(అ) (i) మాత్రమే సరైనది (ఆ) (ii) మాత్రమే సరైనది

(ఇ) (i) మరియు (ii) రెండూ సరైనవి (ఈ) రెండూ (i) మరియు (i) తప్పు

2. కంపెనీ పరిసమాప్తిలో మాత్రమే పిలువబడే వాటా మూలధనం యొక్క భాగాన్ని _____ అంటారు.

(అ) అధీకృత మూలధనం (ఆ) పిలువబడిన మూలధనం

(ఇ) మూలధన రిజర్వు (ఈ) రిజర్వు మూలధనం

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 255 10-03-2022 14:27:56

3. జప్తు సమయంలో, వాటా మూలధన ఖాతా మొత్తం డెబిట్ చేయబడుతుంది.

(అ) ముఖ విలువ (ఆ) నామమాత్రపు విలువ

(ఇ) చెల్లించిన మొత్తం (ఈ) పిలువబడిన మొత్తం

4. జప్తు చేసిన వాటాలను మరలా జారీ చేసిన తరువాత, జప్తు వాటాల ఖాతాలోని నిలువ ---- ఖాతాకు బదిలీ చేస్తారు.

(అ) సాధారణ రిజర్వు ఖాతా (ఆ) మూలధనం రిజర్వు ఖాతా

(ఇ) సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (ఈ) మిగులు ఖాతా

5. సమ విలువ కంటే అధికంగా అందుకున్న మొత్తాన్ని దేనికి_____క్రెడిట్ చేస్తారు.

(అ) సెక్యూరిటీల ప్రీమియం ఖాతా (ఆ) ముందస్తు పిలుపు ఖాతా

(ఇ) వాటా మూలధన ఖాతా (ఈ) వాటాల జప్తు ఖాతా

6. క్రిందివాటిలో ఏది తప్పు?

(అ) జారీ చేసిన మూలధనం అధీకృత మూలధనం కంటే ఎక్కువ కాదు

(ఆ) తక్కువ చందా విషయంలో, జారీ చేసిన మూలధనం కంటే చందా మూలధనం తక్కువగా ఉంటుంది

(ఇ) రిజర్వు మూలధనం పరిసమాప్తి సమయంలో పిలువబడును

(ఈ) చెల్లించిన మూలధనం అనేది పిలువబడే మూలధనంలో ఒక భాగం అని పిలుస్తారు

7. ఆస్తుల కొనుగోలు కోసం వాటాలను జారీ చేసినప్పుడు, ఆ మొత్తానికి ------ ఖాతాకు క్రెడిట్ చేయాలి.

(అ) విక్రేత ఖాతా (ఆ) వివిధ ఆస్తులు ఖాతా

(ఇ) వాటా మూలధన ఖాతా (ఈ) బ్యాంకు ఖాతా

8. జతను సరిపోల్చండి మరియు సరైన ఎంపికను గుర్తించండ

(1) తక్కువ చందా - (i) పిలుపుల కోసం ముందుగా చెల్లించిన మొత్తం

(2) అధిక చందా - (ii) ఆఫర్ చేసిన వాటాలపై అధిక చందా

(3) పిలుపుల బకాయి - (iii) ఆఫర్ చేసిన వాటాల తక్కువ చందా

(4)ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము - (iv) పిలుపులపై చెల్లించని మొత్తం

	(1)	(2)	(3)	(4)
(అ)	(i)	(ii)	(iii)	(iv)
(ఆ)	(iv)	(iii)	(ii)	(i)
(ఇ)	(iii)	(ii)	(iv)	(i)
(ఈ)	(iii)	(iv)	(i)	(ii)

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 256 10-03-2022 14:27:56

9. ₹ 8 చెల్లించిన ₹ 10 విలువగల వాటాను జప్తు చేసింది. కనుక, మరల జారీ చేసినప్పుడు కనీస ధర

(అ) ప్రతి వాటా ₹ 10 (ఆ) ప్రతి వాటా ₹ 8

(ఇ) ప్రతి వాటా ₹ 5 (ఈ) ప్రతి వాటా ₹ 2

10. సుప్రీం లిమిటెడ్ ప్రతి వాటాకు ₹ 2 చివరి పిలుపు చెల్లించనందుకు ₹ 10 విలువ గల 100 వాటాలను జప్తు చేసింది. ఈ వాటాలన్నీ వాటాకు ₹ 9 చొప్పున మరల జారీ చేసారు. మూలధన రిజర్వు ఖాతాకు ఎంత మొత్తం బదిలీ చేయబడుతుంది?

(అ) ₹ 700 (ఆ) ₹ 800

(ఇ) ₹ 900 (ఈ) ₹ 1,000

సమాధానాలు:

1 (ఇ)	**2**(ఈ)	**3**(ఈ)	**4**(ఆ)	**5** (అ)	**6**(ఆ)	**7**(ఇ)	**8**(ఇ)	**9**(ఈ)	**10**(అ)

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. వాటా అంటే ఏమిటి?
2. అధిక చందా అంటే ఏమిటి?
3. పిలుపుల బకాయి అనగా నేమి?
4. సెక్యూరిటీల ప్రీమియం ఖాతా గురించి క్లుప్తంగా రాయండి.
5. వాటాలను ఎందుకు జప్తు చేస్తారు?

III చిన్న సమాధానం ప్రశ్నలు

1. అత్యధికపు వాటాలు మరియు ఈక్విటీ వాటాల మధ్య తేడాలను పేర్కొనండి.
2. ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము గురించి క్లుప్తంగా రాయండి.
3. జప్తు చేసిన వాటాలను మరలా జారీ అంటే ఏమిటి?
4. (అ) అధీకృత మూలధనం (ఆ) రిజర్వు మూలధనం గురించి క్లుప్తంగా రాయండి.
5. నగదు రహిత ఇతర ప్రతిఫలం కోసం వాటాల జారీ అంటే ఏమిటి?

IV అభ్యాసాలు

1. ప్రోగ్రెస్ లిమిటెడ్ కంపెనీ 50,000 ల వాటాలను వాటా 1కి ₹ 10 చొప్పున జారీ చేసింది. వాటా విలువను దరఖాస్తుపై ₹ 2, కేటాయింపుపై ₹ 4, మొదటి పిలుపుపై ₹ 2 మరియు చివరి పిలుపుపై ₹ 2 వసూలు చేస్తారు. అన్ని వాటాలపై సొమ్ము వసూలు అయింది. చిట్టా పద్దులను నమోదు చేయండి.

తక్కువ చందా (Under subscription)

2. సంపత్ కంపెనీ 25,000ల ఈక్విటీ వాటాలను వాటా 1కి ₹ 10 చొప్పున జారీ చేసింది. వాటా విలువను దరఖాస్తుపై ₹ 3, కేటాయింపుపై ₹ 4, మొదటి మరియు చివరి పిలుపుపై ₹ 3 వసూలు చేసింది. 24,000 వాటాకు ప్రజలు నుండి చందా అయింది. డైరెక్టర్లు 24,000 వాటాలను కేటాయించారు మరియు వాటిపై సొమ్ము అందింది. అవసరమైన చిట్టా పద్దులను నమోదు చేయండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 257 10-03-2022 14:27:56

అధిక చందా (Over subscription)

3. శరణ్య లిమిటెడ్ కంపెనీ ప్రజలకు ₹ 10 విలువ గల 20,000 ఈక్విటీ వాటాలను ముఖ విలువపై జారీ చేసింది. వాటాలపై చెల్లింపు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

దరఖాస్తుతో ప్రతి వాటాపై₹ 3

కేటాయింపుతో ప్రతి వాటాపై ₹ 4

మొదటి మరియు చివరి పిలుపుతో ప్రతి వాటాపై ₹ 3

దరఖాస్తు సొమ్ము 30,000 వాటాలకు స్వీకరించంది. అదనపు దరఖాస్తు సొమ్ము వెంటనే తిరిగి చెల్లింస్తారు. పై వాటిని నమోదు చేయడానికి చిట్టా పద్దులను నమోదు చేయండి.

4. గజా లిమిటెడ్ కంపెనీ ప్రజలకు వాటా 1కి ₹ 10 విలువ గల 40,000 ఈక్విటీ వాటాలను దరఖాస్తుపై ₹ 2, కేటాయింపుపై ₹ 5 మరియు మొదటి మరియు చివరి పిలుపుపై ₹ 3 జారీ చేసింది. 50,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి. ప్రో రాటా ప్రాతిపదికన 40,000 వాటాలను కేటాయించాలని డైరెక్టర్లు నిర్ణయించారు మరియు దరఖాస్తు సొమ్ము మిగులు కేటాయింపు కోసం సర్దుబాటు చేస్తారు. అన్ని చెల్లింపుల మొత్తాలను సక్రమంగా స్వీకరించారని ఊహిస్తూ చిట్టా పద్దులను నమోదు చేయండి.

5. లలితా లిమిటెడ్ కంపెనీ వాటా 1కి ₹ 10 విలువ గల 30,000 ఈక్విటీ వాటాలను ప్రజలకు జారీ చేసింది. దరఖాస్తుపై ప్రతి వాటాకు ₹ 2, వాటా కేటాయింపుపై ₹ 3 మరియు మిగిలినవి అవసరమైనప్పుడు చెల్లించాలి. 50,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి, వీటిపై డైరెక్టర్లు కేటాయించారు:

10,000 వాటాలకు దరఖాస్తుదారులు ₹ పూర్తి కేటాయింపు

35,000 వాటాలకు దరఖాస్తుదారులు – 20,000 వాటాలు (అదనపు మొత్తాన్ని కేటాయింపులో సర్దుబాటు చేస్తారు)

10,000 వాటాలకు దరఖాస్తు – పూర్తి కేటాయింపు లేదు

రావలసిన సొమ్ము పూర్తిగా వసూలైంది. కేటాయింపు వచ్చేవరకు చిట్టా పద్దులను వ్రాయండి.

ముందుగా వచ్చిన పిలుపుల సొమ్ము (Calls in advance)

6. అంజలి ఫ్లోర్ లిమిటెడ్ కంపెనీ, వాటా 1కి ₹ 10 విలువ గల ₹ 4,00,000 నమోదు మూలధనంలో, 30,000 వాటాలను జారీ చేసింది. దరఖాస్తుపై ప్రతి వాటాకు ₹ 2, కేటాయింపుపై ప్రతి వాటాకు ₹ 5, మరియు మొదటి పిలుపుపై ₹ 3 వాటాలన్నీ చందాయైంది.

రావలసిన సొమ్ము వసూలైంది, కాని కేటాయింపుపై, ఒక వాటాదారుడు తన 500 వాటాలపై మొత్తాన్ని చెల్లించాడు. వ్యవహారాలను నమోదు చేయడానికి చిట్టా పద్దులను వ్రాయండి.

పిలుపుల సొమ్ము బకాయి (Calls in arrear)

7. ముత్తు లిమిటెడ్ కంపెనీ వాటా 1కి ₹ 10 విలువ గల 50,000 ఈక్విటీ వాటాలను ఈ క్రింది విధంగా జారీ చేసింది.

దరఖాస్తుపై ₹ 2; కేటాయింపుపై ₹ 4; మొదటి మరియు చివరి పిలుపుపై ₹ 4.

1,000 వాటాలను పొంది ఉన్న ఒక వాటాదారు పూర్తి సొమ్ము సక్రమంగా చెల్లించాడు. కాని పిలుపు సొమ్ము చెల్లించడంలో విఫలమయ్యాడు. పిలుపుల సొమ్ము బకాయి ఖాతా ఉపయోగించి పిలుపుల సొమ్ము బకాయికి అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి

(సమాధానం: పిలుపుల సొమ్ము బకాయి: ₹ 4,000)

వాటాల జప్తు (Forfeiture of Shares)

8. వనావిల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ వాటా 1కి ₹ 10 విలువ గల 1,000 ఈక్విటీ వాటాలను అర్జున్ అనునతడు సమ విలువలో జారీ చేసిన వాటిని కలిగి ఉన్నాడు. అతను దరఖాస్తుపై ₹ 3, కేటాయింపుపై

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 258 10-03-2022 14:27:56

₹ 4 చెల్లించాడు, కాని మొదటి మరియు చివరి పిలుపుపై ₹ 3 చెల్లించలేకపోయాడు. డైరెక్టర్లు పిలుపు సొమ్ము చెల్లించనందుకు వాటాలను జప్తు చేశారు. వాటాల జప్తు కోసం చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: వాటాల జప్తు ఖాతా: ₹ 7,000)

9. లక్షిత్ వాటా 1కి ₹ 10 విలువ గల 50 వాటాలను కొనుగోలు చేశాడు. దానిపై అతను దరఖాస్తుపై ₹ 2 చెల్లించాడు, కాని కేటాయింపుపై ₹ 4 మరియు మొదటి పిలుపుపై ₹ 2 చెల్లించలేకపోయాడు. మొదటి పిలుపు తర్వాత డైరెక్టర్లు వాటాలను జప్తు చేశారు. వాటాల జప్తును నమోదు చేయడానికి చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: వాటాల జప్తు ఖాతా: ₹ 100)

వాటాలను మరలా జారీ చేయడం (Reissue of shares)

10. గౌతమ్ లిమిటెడ్ కంపెనీ 500 ఈక్విటీ వాటాలను ₹ 10 చొప్పున రాగవ్‌కు జారీ చేసింది. వాటాకు ₹ 2 చొప్పున చివరి పిలుపు చెల్లించనందుకు ఈ వాటాలను జప్తు చేసి, ప్రతి వాటాకు ₹ 8 చొప్పున మధన్‌కు మరలా జారీ చేసింది. జప్తు మరియు మరలా వాటాల జారీ కోసం చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: మూలధన రిజర్వ్ ఖాతా: ₹ 3,000)

11. ప్రతి వాటాపై ₹ 4 పిలుపు సొమ్ము చెల్లించని కారణంగా నివేతా లిమిటెడ్ కంపెనీ ఒక్కొక్కటి ₹ 10 విలువగల 1000 ఈక్విటీ వాటాలను జప్తు చేసింది. వాటిలో 800 వాటాలను ₹ 7 మేరకు మరలా జారీ చేసింది. జప్తు మరియు మరలా జారీ అయినందుకు చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: మూలధన రిజర్వ్ ఖాతా: ₹ 2,400)

12. నాథియా టెక్స్‌టైల్స్ లిమిటెడ్ వాటా 1కి ₹ 10 విలువ గల ₹ 8 పిలిచిన 100 వాటాలను జప్తు చేసింది. దీనిపై మయూరి ప్రతి వాటాకు ₹ 6 దరఖాస్తు మరియు కేటాయింపు సొమ్ము చెల్లించింది. ఈ వాటాలలో 75 వాటాలను ₹ 7 చెల్లించి సౌందర్యకు మరలా జారీ చేశారు. జప్తు మరియు మరలా జారీ కోసం చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: మూలధన రిజర్వ్ ఖాతా: ₹ 375)

13. సైమన్ లిమిటెడ్ ప్రతి వాటాకు ₹ 10 చొప్పున 5000 ఈక్విటీ వాటాలను దరఖాస్తుపై ₹ 1, కేటాయింపుపై ₹ 5, మొదటి పిలుపుపై ₹ .2 మరియు రెండవ మరియు చివరి పిలుపుపై ₹ .2 చెల్లించేటట్లు జారీ చేసింది. వాటాలు పూర్తిగా చందా చేయబడింది. రెండవ మరియు చివరి పిలుపు చెల్లించడంలో విఫలమైన చెలియన్ వద్ద ఉన్న 2,000 వాటాను మినహాయించి పూర్తి సొమ్ము స్వీకరించింది. అతని వాటాలను జప్తు చేసి ఇలంగోకు ప్రతి వాటాకు ₹ 8 చొప్పున మరలా జారీ చేసింది. పై వ్యవహారాలకు చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: మూలధన రిజర్వ్ ఖాతా: ₹ 12,000)

14. కాంచన లిమిటెడ్ కంపెనీ వాటా 1కి ₹ 10 విలువ గల 50,000 ఈక్విటీ వాటాలను జారీ చేసింది.

దరఖాస్తుపై	₹ 1
కేటాయింపుపై	₹ 5
మొదటి పిలుపుపై	₹ 2
రెండవ మరియు చివరి పిలుపుపై	₹ 2

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 259 10-03-2022 14:27:56

70,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి. 8,000 వాటాలకు దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. మిగిలిన దరఖాస్తులకు అనులోమానుపాతంలో కేటాయింపులు జరిగాయి. డైరెక్టర్లు రెండు పిలుపులు పిలిచారు మరియు 1,500 వాటాలపై చివరి పిలుపు మినహా పూర్తి మొత్తాన్ని స్వీకరించారు, తరువాత వాటిని జప్తు చేశారు. తరువాత 1,200 జప్తు వాటాలను ప్రతి వాటా ₹ .8లకు మరలా జారీ చేశారు. దీనికి చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: మూలధన రిజర్వ్ ఖాతా: ₹ 7,200)

ప్రీమియంతో వాటాల జారీ (Shares issued at premium)

15. విశ్వనాథ్ ఫర్నిచర్ లిమిటెడ్ ప్రతి వాటకు ₹ 2 ప్రీమియంతో ₹ .10 విలువ గల 20,000 ఈక్విటీ వాటాలకు దరఖాస్తులను ఆహ్వానించింది.

₹ 2 దరఖాస్తుపై
₹ 5 కేటాయింపుపై ₹ 5 (ప్రీమియంతో సహా)
₹ 5 మొదటి మరియు చివరి పిలుపుపై

అధిక చందా అయింది. 30,000 వాటాలకు దరఖాస్తులు వచ్చాయి. అదనపు దరఖాస్తులను డైరెక్టర్లు తిరస్కరించారు. వాటాలపై రావలసిన సొమ్ము వసూలైంది. దీనికి చిట్టా పద్దులను వ్రాయండి.

16. యునైటెడ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ₹ 10 విలువ గల ఈక్విటీ వాటాలను10% ప్రీమియంతో దరఖాస్తుపై ₹ 3, కేటాయింపుపై ₹ 4 (ప్రీమియంతో సహా), మొదటి పిలుపుపై ₹ 2 మరియు రెండవ మరియు చివరి పిలుపుపై ₹ 2 చొప్పున వాటాలను జారీ చేసింది.

క్రింది పరిస్థితులలో వాటాల జప్తుకు సంబంధించిన వ్యవహారాలకు చిట్టా పద్దులను నమోదు వ్రాయండి.

(i) 250 వాటాలను పొంది ఉన్న మోహన్ రెండవ మరియు చివరి పిలుపు చెల్లించడంలో విఫలమయ్యాడు మరియు అతని వాటాలు జప్తు చేయబడ్డాయి.

(ii) 250 వాటాలను పొంది ఉన్న మోహన్ కేటాయింపు సొమ్ము, మొదటి పిలుపు మరియు రెండవ మరియు చివరి పిలుపు సొమ్ము చెల్లించడంలో విఫలమయ్యాడు మరియు అతని వాటాలు జప్తు చేయబడ్డాయి.

(iii) 250 వాటాలను పొంది ఉన్న మోహన్ కేటాయింపు సొమ్ము మరియు మొదటి పిలుపు సొమ్ము చెల్లించడంలో విఫలమయ్యాడు మరియు మొదటి పిలుపు తర్వాత అతని వాటాలు జప్తు చేయబడ్డాయి.

(సమాధానం: వాటాల జప్తుఖాతా: **(i)** ₹ 2,000; **(ii)** ₹ 750; **(iii)** ₹ 750)

17. కస్తూరి లిమిటెడ్ కంపెనీ ₹ 10 విలువ గల 20,000 ఈక్విటీ వాటాలను ₹ 2 ప్రీమియంతో జారీచేసింది. 30,000 వాటాలను దరఖాస్తుదారులకు ప్రో రేటా ప్రాతిపదికనలో కేటాయించింది. చెల్లించవలసిన మొత్తం దరఖాస్తుపై ₹ 3, కేటాయింపుపై ₹ 5 (2 ప్రీమియంతో సహా) మరియు మొదటి పిలుపుపై ₹ 2 మరియు చివరి పిలుపుపై ₹ 2. సుబిన్, అనే వాటాదారు తన 500 వాటాలకు మొదటి పిలుపు మరియు చివరి పిలుపు చెల్లించడంలో విఫలమయ్యాడు. అతని వాటాలు జప్తు చేశారు మరియు వాటిలో 400 వాటాలు ప్రతి వాటా ₹ 8 చొప్పున మరలా జారీ చేశారు. అవసరమైన చిట్టా పద్దులను వ్రాయండి.

(సమాధానం: మూలధన రిజర్వ్ ఖాతా: **₹ 1,600**)

18. వైరమ్ లిమిటెడ్ ఒక్కొక్క వాటాను ₹ 10 చొప్పున 60,000 ఈక్విటీ వాటాలను, ఒక్కొక్క వాటాకు ₹ 2 ప్రీమియంతో జారీచేసింది. మొత్తాన్ని ఈ క్రింది విధంగా చెల్లించాలి.

దరఖాస్తుపై	₹ 6
కేటాయింపుపై	₹ 4 (ప్రీమియంతో సహా)
మొదటి మరియు చివరి పిలుపులో	₹ 2

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 260 10-03-2022 14:27:56

జారీ చేసిన వాటాలు చందాయైంది మరియు వాటిపై సొమ్ము వసూలైంది. కాని సరితకు కేటాయించిన 1,000 వాటాలపై కేటాయింపు మొత్తం మొదటి మరియు చివరి పిలుపు సొమ్ము చెల్లించడంలో విఫలమైంది. ఆమె వాటాలు జప్తు చేయబడ్డాయి. జప్తు చేసిన అన్ని వాటాలను ₹ 7 చొప్పున పరిమళకు మరలా జారీ చేశారు. చిట్టా పద్దులను చేయండి.

(సమాధానం: మూలధన రిజర్వ్ ఖాతా: ₹ 3,000)

ఏకమొత్తంగా నగదుకు వాటాలను జారీ చేయుట (Issue of shares for cash in lumpsum)

19. అబ్దుల్ లిమిటెడ్ కంపెనీ దరఖాస్తుపై పూర్తిగా చెల్లించాల్సిన ₹ 10 విలువగల 50,000 ఈక్విటీ వాటాలను జారీ చేసింది. ఈ క్రింది విధంగా వాటాల జారీ చేస్తే చిట్టా పద్దులను నమోదు చేయండి.
(i) సమ విలువ (ముఖ విలువ)తో వాటాలు జారీ చేస్తే, (ii) ప్రతి వాటాకు ₹ 3 ప్రీమియంతో జారీ చేస్తే.

నగదు రహిత ఇతర ప్రతిఫలం కోసం వాటాల జారీ (Issue of shares for consideration other than cash)

20. పారడైజ్ లిమిటెడ్ కంపెనీ ₹ 4,40,000 ఆస్తులను సుగునా ఫర్నిచర్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసింది. దీనికి ప్రతిఫలంగా ₹ 10 విలువగల ఈక్విటీ వాటాలను జారీ చేసింది. క్రింది సందర్భాలకు చిట్టా పద్దులను నమోదు చేయండి.: (అ) సమ విలువ (ముఖ విలువ)తో వాటాలు జారీ చేస్తే మరియు (ఆ) ప్రతి వాటాకు 10% ప్రీమియంతో జారీ చేస్తే.

(సమాధానం: (అ) వాటా మూలధన ఖాతా ₹ 4,40,000; (ఆ) వాటా మూలధన ఖాతా ₹ 4,00,000; సెక్యూరిటీల ప్రీమియం ఖాతా ₹ 40,000)



విద్యార్థుల కార్యాచరణ 7.4

తప్పిపోయిన వివరాలతో క్రింది చిట్టా పద్దులను పూర్తి చేయండి.

తేదీ	వివరాలు	ఆ.పు. సం.	డెబిట్ ₹	క్రెడిట్ ₹
1.	_____ Dr. To వాటా దరఖాస్తు ఖాతా (దరఖాస్తు సొమ్ము ప్రతి వాటాకు @ 2 వచ్చినందుకు)		2,00,000	_____
2.	వాటా దరఖాస్తు ఖాతా Dr. To వాటా మూలధన ఖాతా (వాటా దరఖాస్తు సొమ్మును _____ వాటాల కోసం _____ బదిలీ చేసినందుకు)		_____	2,00,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 261 10-03-2022 14:27:56

సందర్భ పరిశీలన

మాలా మరియు మేరీ భాగస్వామ్య వ్యాపారంలోకి ప్రవేశించారు. వ్యాపారం యొక్క పనితీరు మరియు లాభదాయకత బాగా ఉంది. మరింత మూలధనాన్ని పెట్టుబడి పెట్టడం ద్వారా తమ సంస్థను విస్తరించాలని వారు అనుకొన్నారు. కానీ, వారిద్దరికీ తక్కువ వ్యక్తిగత పొదుపులు ఉన్నాయి, అది వారి వ్యాపారాన్ని విస్తరించడానికి సరిపోదు కాబట్టి, వారు తమ వ్యాపారాన్ని పరిమిత కంపెనీగా మార్చాలని నిర్ణయించుకున్నారు మరియు దానిని M&M లిమిటెడ్‌గా నమోదు చేశారు. వారు అధీకృత మూలధనం ₹ 10,00,000 ని 1,00,000 యూనిట్లుగా విభజించడానికి కంపెనీకి అధికారం ఉంది. ప్రారంభించడానికి M&M లిమిటెడ్ ఒక విక్రేత నుండి భూమి, ఫర్నిచర్ మరియు బిగింపులు వంటి కొన్ని స్థిర ఆస్తులను కొనుగోలు చేసింది. కానీ, M&M లిమిటెడ్ నగదు లేదా చెక్కును చెల్లించలేదు.

M&M లిమిటెడ్ వాటాలను కొనుగోలు చేయమని ప్రజలను ఆహ్వానిస్తూ వార్తాపత్రికలో ఈ ప్రకటన ఇచ్చింది. చందా కోసం 50,000 వాటాలను ప్రజలకు జారీ చేశారు. దాని లాభదాయకత మరియు ప్రజాదరణ కారణంగా M&M లిమిటెడ్ 60,000 వాటాలకు దరఖాస్తు అందింది.

ఇప్పుడు, ఈ క్రింది వాటి గురించి చర్చించండి:

1. ఎక్కువ మూలధనాన్ని సేకరించకుండా, ఒక భాగస్వామ్య సంస్థను పరిమిత సంస్థగా ఎందుకు మార్చవచ్చు?
2. వాటాల జారీ ద్వారా కాకుండా, ఆర్థిక సహాయాన్ని పెంచడానికి ఏ ఇతర వనరులు అందుబాటులో ఉన్నాయి?
3. M&M లిమిటెడ్ యొక్క నమోదు మూలధనం అంటే ఏమిటి?
4. ఒక్కొక్క వాటా విలువ ఎంత?
5. స్థిర ఆస్తులను కొనుగోలు చేసినందుకు M&M లిమిటెడ్ క్రెడిట్ నిబంధనలు కాకుండా విక్రేతకు చెల్లించగల ఇతర మార్గం ఉందా?
6. M&M లిమిటెడ్‌కు 1,00,000 కంటే ఎక్కువ వాటాలను జారీ చేయడానికి అనుమతి ఉందా?
7. M&M లిమిటెడ్ జారీ చేసిన వాటా మూలధనం ఎంత ?
8. అధిక చందాతో డైరెక్టర్లు ఎలా వ్యవహరిస్తారు?

మరింత అన్వేషించడానికి

ఏదైనా కంపెనీలో పెట్టుబడులు పెట్టడానికి ముందు, వాటాదారులు లేదా ఏదైనా సంభావ్య పెట్టుబడిదారులు కంపెనీ పనితీరును తెలుసుకోవాలనుకోవచ్చు. అలాంటి సమాచారం ఎక్కడ నుండి తెలుసుకొంటారు?

Reference

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S. Chand Publishing, New Delhi.
2. S P Jain and K L Narang, Corporate Accounting I, 9th ed., 2018, Kalyani Publishers, New Delhi.
3. Fundamentals of Accounting, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

12th_Accountancy_Telugu_Meduim_Unit_7.indd 262 10-03-2022 14:27:56

యూనిట్

8

ఆర్థిక నివేదిక విశ్లేషణ

FINANCIAL STATEMENT ANALYSIS

విషయసూచిక

8.1 పరిచయం

8.2 ఆర్థిక నివేదికలు

8.3 కంపెనీల ఆర్థిక నివేదికలు

8.4 ఆర్థిక నివేదిక విశ్లేషణ

8.5 ఆర్థిక నివేదిక విశ్లేషణ సాధనాలు

8.6 తులనాత్మక నివేదికల తయారీ

8.7 సాధారణ పరిమాణ నివేదికల తయారీ

8.8 ధోరణి విశ్లేషణ

గుర్తుచేసుకోవలసిన అంశాలు

ఆర్థిక నివేదిక విశ్లేషణనేర్చుకునే ముందు మీరు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి

- అకౌంటింగ్ సూత్రాలు
- భారతీయ అకౌంటింగ్ ప్రమాణాలు
- లాభనష్టాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారీ

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- ఆర్థిక నివేదిక విశ్లేషణ యొక్క అర్థం మరియు లక్ష్యాలను అర్థం చేసుకోవడం
- ఆర్థిక నివేదిక విశ్లేషణ యొక్క సాధనాలను అర్థం చేసుకోవడం
- ఆర్థిక నివేదికలను విశ్లేషించడానికి సాధనాలను ఉపయోగించడం

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- ఆర్థిక నివేదికలు
- ఆర్థిక నివేదిక విశ్లేషణ
- సాధారణ పరిమాణ నివేదిక
- తులనాత్మక నివేదిక
- ధోరణి విశ్లేషణ

2BM6J

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 263 10-03-2022 15:45:45

8.1 పరిచయము (Introduction)

వ్యాపార సంస్థలు వాటి లాభదాయకత మరియు ఆర్థిక స్థితిని తెలుసుకోవడానికి ఆర్థిక సంవత్సరం చివరిలో ఆదాయ నివేదికలను, ఆస్తి అప్పుల పట్టిని తయారు చేస్తాయి. ఈ నివేదికలు వివిధ ఖర్చుల మొత్తాలు, ఆదాయాలు, నికర ఫలితాల మొత్తాలను ఇస్తాయి, అనగా నిర్ణీత కాలానికి లాభం లేదా నష్టం మరియు ఆర్థిక సంవత్సరం చివరి తేదీ నాటికి ఆస్తులు మరియు అప్పులు మరియు మూలధన నిల్వలను తెలియజేస్తాయి. కావున, ఆర్థిక నివేదికలు సమాచార వనరులు లాంటివి. కాని ఈ నివేదికలు వివిధ అంశాల మధ్య సంబంధాన్ని గాని లేదా నిర్ణీత కాలంలో ఈ అంశాల మొత్తంలో మార్పులకు గల కారణాలను గాని, మార్పుల ప్రభావాన్ని గాని తెలియజేయవు. ఈ కారణాల వలన వివిధ ఆర్థిక నివేదికల విశ్లేషణ సాధనాలను ఉపయోగించవలసి ఉంటుంది.

8.2. ఆర్థిక నివేదికలు (Financial statements)

8.2.1 ఆర్థిక నివేదికల అర్థం (Meaning of financial statements)

వ్యాపార సంస్థలు ఆర్థిక సంవత్సరం చివరిలో వ్యాపార కార్యాచరణ ఫలితాలను, ఆర్థిక స్థితిని తెలుసుకోవడానికి 'ఆర్థిక నివేదికల'ను తయారు చేస్తాయి. సంస్థలు ప్రాథమికంగా ఆదాయ నివేదిక మరియు ఆస్తి అప్పుల పట్టిని తయారు చేస్తాయి. ఆదాయ నివేదికలలో తయారీ ఖాతా మరియు వర్తక మరియు లాభనష్టాల ఖాతా ఉంటాయి. ఈ నివేదిక ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన వ్యాపార కార్యకలాపాల నికర ఫలితాన్ని తెలియజేస్తుంది. ఆస్తి అప్పుల పట్టి సంస్థ ఆస్తులు, అప్పులను సూచిస్తూ నిర్ణీత తేది నాటికి సంస్థ యొక్క 'ఆర్థిక స్థితి'ని తెలియజేస్తుంది.

వ్యాపార సంస్థలు పై రెండు ప్రాథమిక నివేదికలతో పాటు, నగదు ప్రవాహ నివేదిక, నిధుల ప్రవాహ నివేదిక మరియు ఆర్థిక స్థితిలో మార్పుల నివేదికను కూడా తయారు చేస్తాయి.

8.2.2 ఆర్థిక నివేదికల లక్షణాలు (Features of financial statements)

ఆర్థిక నివేదికల లక్షణాలు క్రింది విధంగా ఉంటుంది:

(i) ఆర్థిక సంవత్సరం చివరిలో ఖాతాలలో నమోదు చేసిన కార్యకలాపాల ఆధారంగా ఆర్థిక నివేదికలు తయారు చేయబడుతాయి.

(ii) ఈ నివేదికలను సంస్థ మొత్తాన్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేస్తారు.

(iii) ఒకే రకమైన స్వభావం గల స్థిరాస్తులు, చరాస్తులు వాటి గురించి సమాచారాన్ని అర్థవంతగా ఒకేచోట అందిస్తుంది.

(iv) ఆర్థిక నివేదికలను చారిత్రక ధర ఆధారంగా తయారు చేస్తారు.

(v) ఆర్థిక నివేదికలను అకౌంటింగ్ సూత్రాలు మరియు అకౌంటింగ్ ప్రమాణాల ఆధారంగా తయారు చేస్తారు. కావున ఆర్థిక నివేదికలు యదార్థంగాను, పోల్చదగినవిగాను ఉంటాయి.

(vi) ఆర్థిక నివేదికల తయారీకి కొన్ని సందర్భాల్లో సొంత నిర్ణయాలకు అవకాశం ఉంది. ఉదాహరణకు, తరుగుదల పద్ధతి ఎంపిక, రిజర్వుల నిష్పత్తి ఎంత శాతం ఉంచాలో నిర్ణయించడం మొదలగునవి.

8.2.3 ఆర్థిక నివేదికల యొక్క ప్రాముఖ్యత (Significance of financial statements)

ఆర్థిక స్థితి నివేదికలు వ్యాపార సంస్థ యొక్క నిర్వహణ ఫలితాన్ని మరియు ఆర్థిక స్థితిని వెల్లడిస్తాయి. వివిధ రకాల వాటాదారులకు ఆర్థిక నివేదికల యొక్క ప్రాముఖ్యత క్రింది విధంగా ఉంటుంది:

(i) **నిర్వహణకు:** ఆర్థిక నివేదికలు నిర్వాహకులు నిర్ణయాలు తీసుకోవటానికి మరియు వివిధ రంగాలలో వ్యాపార కార్యకలాపాలను నియంత్రించడానికి అవసరమైన సమాచారాన్ని అందిస్తాయి.

(ii) **వాటాదారులకు:** ఒక వ్యాపారం వృద్ధి గూర్చి తెలుసుకొని వాటాదారులుగా కొనసాగడానికి అవకాశం ఉన్నాదా లేదా నిర్ణయించడానికి ఆర్థిక నివేదికలు వాటాదారులకు సహాయపడతాయి.

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 264 10-03-2022 15:45:45

(iii) **భవిష్యత్ పెట్టుబడిదారులకు:** సెక్యూరిటీల విలువను అంచనా వేసి వాటిని ఇతర వ్యాపార సెక్యూరిటీలతో పోల్చి తదనుగుణంగా వారి పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకోవడానికి ఆర్థిక నివేదికలు ఉపయోగపడతాయి.

(iv) **రుణదాతలకు:** రుణదాతలు ఆర్థిక నివేదికల ద్వారా వ్యాపారం గురించి మరియు అప్పులు తిరిగి చెల్లించే సామర్థ్యం గురించి సమాచారాన్ని పొందగలుగుతారు.

(v) **బ్యాంకర్లకు:** ఋణం లేదా ఓవర్‌డ్రాఫ్ట్ మొత్తాన్ని కవర్ చేయడానికి తగిన భద్రత ఉందా అని అంచనా వేయడానికి ఆర్థిక నివేదికలలో ఇచ్చిన సమాచారం బ్యాంకర్లకు ఉపయోగపడుతుంది.

(vi) **ప్రభుత్వానికి:** వ్యాపార సంస్థలు చెల్లించవలసిన పన్నును అంచనా వేయడానికి మరియు పారిశ్రామిక విధానాలను రూపొందించడానికి మరియు సవరించడానికి ఆర్థిక నివేదికలు ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది.

(vii) **ఉద్యోగులకు:** ఆర్థిక నివేదికల ద్వారా, ఉద్యోగులు కంపెనీ జీతాలు చెల్లించే సామర్థ్యం గురించి మరియు ఉద్యోగులకు కంపెనీలో భవిష్యత్తులో వృద్ధి ఉందా అనే దాని గురించి తెలుసుకోవచ్చు.

8.2.4 ఆర్థిక నివేదికల పరిమితులు (Limitations of financial statements)

ఆర్థిక నివేదికల పరిమితులు క్రింది విధంగా ఉన్నాయి:

(i) **గుణాత్మక అంశాల సమాచారం లేకపోవడం:** వ్యాపార నిర్ణయాలు తీసుకోవటానికి గుణాత్మక అంశాల సమాచారం కూడా ముఖ్యం. ఉదాహరణకు ఉద్యోగుల సామర్థ్యం, నిర్వహణ యొక్క నైపుణ్యాలు మొదలైనవి. ఆర్థిక నివేదికలు ఈ అంశాలను పరిగణంలోనికి తీసుకోవు.

(ii) **గత సమాచారాల రికార్డు:** గత వివరాల ఆధారంగా ఆర్థిక నివేదికలు తయారు చేస్తారు. కాబట్టి వారు ప్రస్తుత పరిస్థితిని వెల్లడించకపోవచ్చు.

(iii) **ధరల స్థాయిలో మార్పులను పట్టించుకోదు:** ఆర్థిక నివేదికలలో ధర స్థాయిలలో మార్పులు పరిగణనలోకి తీసుకోరు. అందువలన, ఇవి ప్రస్తుత పరిస్థితిని వెల్లడించకపోవచ్చు.

(iv) **ఒకే రకమైన అకౌంటింగ్ పద్ధతులు అనుసరించకపోవడం:** వేర్వేరు వ్యాపార సంస్థలు వేర్వేరు అకౌంటింగ్ పద్ధతులను అనుసరిస్తాయి. కాబట్టి, రెండు వ్యాపార సంస్థలను పోల్చడం కష్టం అవుతుంది.

(v) **మధ్యంతర నివేదికలను మాత్రమే అందిస్తుంది:** ప్రతి ఆర్థిక సంవత్సరం చివరిలో ఆర్థిక నివేదికలు తయారు చేస్తారు. అయితే, వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేసినప్పుడు మాత్రమే, ఆ వ్యాపారం యొక్క ఖచ్చిత స్థితి తెలుస్తుంది. అందువల్ల, ఆర్థిక నివేదికలు వ్యాపార సంస్థ యొక్క ఖచ్చితమైన స్థితిని వెల్లడించవు.

(vi) **బాహ్య వినియోగదారులకు పరిమిత ప్రాప్యత:** బయటి వ్యక్తులకు తక్కువ ప్రాప్యత ఉండడం వలన ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన సమాచారం తరచుగా లభించదు.

(vii) **వ్యక్తిగత నిర్ణయాల వలన ప్రభావితమవుతుంది:** ఆర్థిక నివేదికల తయారీ వ్యక్తిగత నిర్ణయాల ద్వారా ప్రభావితమవుతుంది. కాబట్టి, నివేదికలు ఏకపక్షంగా ఉండవచ్చు.

8.3 కంపెనీల ఆర్థిక నివేదికలు (Financial statements of companies)

కంపెనీల ఆర్థిక నివేదికలు తయారు చేసేటప్పుడు భారతీయ కంపెనీల చట్టం, 2013 ప్రకారం ఈ క్రింది నియమాలను పాటించాలి:

(i) సెక్షన్ 2 (40) ప్రకారం, ఆర్థిక నివేదికలలో ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్), లాభనష్టాల ఖాతా / ఆదాయ మరియు వ్యయాల ఖాతా, నగదు ప్రవాహ నివేదిక, ఈక్విటీలో మార్పుల నివేదిక మరియు పైన పేర్కొన్న వాటికి వివరణాత్మక సూచనలు పొందుపరచబడాలి.

(ii) భారతీయ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 129 (1) ప్రకారం, ఆర్థిక నివేదికలు కంపెనీ వ్యవహారాల గురించి వాస్తవమైన మరియు న్యాయమైన అభిప్రాయాలు అందించాలి మరియు సెక్షన్ 133 క్రింద ప్రకటించిన అకౌంటింగ్ ప్రమాణాలకు లోబడి ఉండాలి.

(iii) ఇంకా, సెక్షన్ 129 (1) భారతీయ కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ III లో ఇచ్చిన నమూనా ప్రకారం ఆర్థిక నివేదికలు తయారు చేయబడాలని నిర్దేశిస్తుంది.

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 265 10-03-2022 15:45:46



కంపెనీ యొక్క ఆర్థిక నివేదికలు భారతీయ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 129(1)లో పేర్కొన్న అకౌంటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే, కంపెనీ తన ఆర్థిక నివేదికలో అకౌంటింగ్ ప్రమాణాలకు భిన్నంగా ఉన్న ఆర్థిక నివేదికలను, వ్యత్యాసానికి గల కారణాలను మరియు ఆ వ్యత్యాసం వలన కలుగు ఆర్థిక పరిణామాలను పొందుపరచాలి.



విద్యార్థుల కార్యాచరణ 8.1

మీ తరగతికి ఒక ఆడిటర్‌ను ఆహ్వానించి, వారితో వివిధ రంగాలలోని వ్యాపార సంస్థల ఆర్థిక నివేదికల తయారీ గురించి చర్చించండి.

గమనిక: లాభం మరియు నష్టం యొక్క నివేదిక (షెడ్యూల్ III యొక్క భాగం II) మరియు ఆస్తి అప్పుల పట్టి (షెడ్యూల్ III యొక్క భాగంI) అర్థం చేసుకోవడానికి మాత్రమే ఇక్కడ అందించబడ్డాయి, పరీక్షల కోసం కాదు.

భారతీయ కంపెనీల చట్టం, 2013 షెడ్యూల్ III

భాగం II – లాభనష్టాల నివేదిక

కంపెనీ పేరు ----------

------- తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల నివేదిక

(రూపాయిలు ----)

	వివరాలు	సూచిక సంఖ్య	ప్రస్తుత సంవత్సర నివేదిక	గత సంవత్సర నివేదిక
	1	2	3	4
I	కార్యకలాపాల (అమ్మకాల) ద్వారా వచ్చిన ఆదాయం		xxx	xxx
II	ఇతర ఆదాయం		xxx	xxx
III	మొత్తం ఆదాయం (I+II)		xxx	xxx
IV	ఖర్చులు:			
	వినియోగించిన సరుకు విలువ		xxx	xxx
	కొనుగోలు చేసిన వర్తకపు సరుకు		xxx	xxx
	పూర్తయిన వస్తువుల సరకు నిల్వలో మార్పులు		xxx	xxx
	వర్క్ ఇన్ ప్రోగ్రెస్		xxx	xxx
	వర్తకపు సరుకు		xxx	xxx
	కార్మికులకు సంక్షేమ ఖర్చులు		xxx	xxx
	ఆర్థిక ఖర్చులు		xxx	xxx
	తరుగుదల మరియు రుణ విమోచన ఖర్చులు		xxx	xxx
	ఇతర ఖర్చులు		xxx	xxx
	మొత్తం ఖర్చులు		xxx	xxx
V	అపూర్వమైన మరియు అసాధారణ వ్యయం మరియు పన్ను చెల్లించక ముందు లాభం (III-IV)		xxx	xxx
VI	అసాధారణమైన మొత్తాలు		xxx	xxx
VII	అసాధారణ మొత్తాలు & పన్నుముందు లాభం (V-VI)		xxx	xxx
VIII	అసాధారణ మొత్తాలు		xxx	xxx

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 266 10-03-2022 15:45:46

IX	పన్ను ముందు లాభం (VII-VIII)		xxx	xxx
X	పన్ను ఖర్చులు:			
	(1) ప్రస్తుత పన్ను		xxx	xxx
	(2) దీర్ఘకాలిక పన్ను		xxx	xxx
XI	నిరంతర కార్యకలాపాల నుండి లాభం (నష్టం) (VII-VIII)		xxx	xxx
XII	కార్యకలాపాలను నిలిపివేయడం ద్వారా లాభం (నష్టం)		xxx	xxx
XIII	కార్యకలాపాలను నిలిపివేసే పన్ను వ్యయం		xxx	xxx
XIV	కార్యకలాపాలను నిలిపివేయడం ద్వారా లాభం (నష్టం) (పన్ను తరువాత) (XII-XIII)		xxx	xxx
XV	ప్రస్తుత లాభం (నష్టం) (XI+XIV)		xxx	xxx
XVI	ప్రతి ఈక్విటీ వాటాకి ఆదాయాలు:			
	(1) ప్రాథమిక		xxx	xxx
	(2) పలుచన		xxx	xxx

భాగం – I ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

కంపెనీ పేరు ----------

---------- తేది నాటికి ఆస్తి అప్పుల పట్టి

(రూపాయిలు ------)

వివరాలు	**సూచిక సంఖ్య**	**ప్రస్తుత సం॥ ముగింపు తేది నాటికి నివేదిక**	**గత సంవత్సర ముగింపు తేది నాటికి నివేదిక**
1	**2**	**3**	**4**
I. ఈక్విటీ మరియు అప్పులు			
1. వాటాదారుల నిధులు			
ఎ) వాటా మూలధనం			
బి) రిజర్వులు మరియు మిగులు			
సి) వాటా వారెంట్లపై వచ్చిన నగదు			
2. దరఖాస్తుపై చెల్లింపు పెండింగ్‌లో ఉన్న వాటాల కేటాయింపు			
3. దీర్ఘకాలిక అప్పులు			
ఎ) దీర్ఘకాలిక రుణాలు			
బి) విలంబిత పన్ను అప్పులు (నికర)			
సి) ఇతర దీర్ఘకాలిక అప్పులు			
డి) దీర్ఘకాలిక కేటాయింపులు/ఏర్పాటు			
4. స్వల్పకాలిక అప్పులు			
ఎ) స్వల్పకాలిక రుణాలు			
బి) వాణిజ్య చెల్లింపులు			
సి) ఇతర స్వల్పకాలిక అప్పులు			
డి) స్వల్పకాలిక కేటాయింపులు/ఏర్పాటు			
మొత్తం			
II. ఆస్తులు			
1. దీర్ఘకాలిక ఆస్తులు			
ఎ) **స్థిరాస్తులు**			
i) కంటికి కనబడే ఆస్తులు			

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 267 10-03-2022 15:45:46

ii) కనిపించని ఆస్తులు iii) మూలధన వర్క్ ఇన్ ప్రోగ్రెస్ iv) అభివృద్ధి చెందుతున్న కనిపించని ఆస్తులు బి) దీర్ఘకాలిక పెట్టుబడులు సి) దీర్ఘకాలిక నికర పన్ను ఆధారిత ఆస్తులు (నికర) డి) దీర్ఘకాలిక రుణాలు మరియు అడ్వాన్స్ ఇ) ఇతర దీర్ఘకాలిక ఆస్తులు **2. చరాస్తులు** ఎ) ప్రస్తుత పెట్టుబడులు బి) సరకునిల్వ (ఇన్వెంటరీలు) సి) వాణిజ్య రాబడులు డి) నగదు లేదా నగదుకు సమానమైనవి ఇ) స్వల్పకాలిక రుణాలు మరియు అడ్వాన్స్ ఎఫ్) ఇతర చరాస్తులు **మొత్తం**			

మీకు తెలుసా?

కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ III ప్రకారం, ఆర్థిక నివేదికలలో చేర్చబడిన మొత్తాలను కంపెనీ అమ్మకాలు ఆధారంగా ఈ క్రింది విధంగా పూర్తి చేయవచ్చు:

అమ్మకాలు	పూర్తి చేయడానికి
(ఎ) వంద కోట్ల రూపాయల కన్నా తక్కువ	సమీప (దగ్గరి) వందలు, వేలు, లక్షలు లేదా మిలియన్లు లేదా వాటి దశాంశాలు.
(బి) వంద కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ	సమీప (దగ్గరి) లక్షలు, మిలియన్లు లేదా కోట్లు లేదా దాని దశాంశాలకు.

యూనిట్ల కొలత ఉపయోగించినట్లయితే, అన్ని ఆర్థిక నివేదికలలో ఒకే విధంగా ఉపయోగించాలి.

8.4 ఆర్థిక నివేదిక విశ్లేషణ (Financial statement analysis)

8.4.1 ఆర్థిక నివేదిక విశ్లేషణ యొక్క అర్థం (Meaning of financial statement analysis)

ఆర్థిక నివేదిక విశ్లేషణ అంటే నివేదికలోని వివిధ అంశాలను, వాటి మధ్య పరస్పర సంబంధాలను కనుగొనడం మరియు మూల్యాంకనం చేయడం మరియు పోల్చడం. ఇది వ్యాపార సంస్థ యొక్క పనితీరును, మరియు ఆర్థిక స్థితిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

విశ్లేషణకు అనువుగా వివరాలను మార్చి ఆర్థిక సాధనాలను ఉపయోగించి నివేదికలోని అంశాల మధ్య సంబంధాన్ని విశ్లేషిస్తారు. ఈ విశ్లేషణ ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటారు. ఈ విధంగా ఆర్థిక నివేదిక విశ్లేషణలో విశ్లేషణ మరియు ప్రతిక్షేపించడం కూడా ఉంటుంది.

విశ్లేషణ అంటే లెక్కించిన వాటిని పరిశీలించడం, వాటిని పోల్చి చూసి వాటి మధ్య సంబంధాన్ని నిర్ణయిస్తారు. దాని పనితీరును లేదా మార్పులకు గల కారణాలను గుర్తిస్తారు. ప్రతిక్షేపణ విశ్లేషణ ఫలితాలను గూర్చి వివరిస్తుంది, వ్యాఖ్యానిస్తుంది.

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 268 10-03-2022 15:45:46

8.4.2 ఆర్థిక నివేదిక విశ్లేషణ యొక్క లక్ష్యాలు (Objectives of financial statement analysis)

ఈ క్రింది లక్ష్యాలతో ఆర్థిక నివేదిక విశ్లేషణ చేయవచ్చు:

1. లాభదాయకతను మరియు లాభార్జన సామర్థ్యాన్ని విశ్లేషించడం
2. సంస్థ యొక్క దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక ఆర్థిక స్థోమతను అధ్యయనం చేయడం
3. కార్యకలాపాలు మరియు ఆస్తుల ఉపయోగం యొక్క సామర్థ్యాన్ని నిర్ణయించడం
4. నిర్వహకులు మరియు ఉద్యోగుల సామర్థ్యాన్ని నిర్ణయించడం
5. అమ్మకాలు, ఉత్పత్తి మొదలైన వాటి ధోరణిని నిర్ణయించడం.
6. భవిష్యత్తు కోసం అంచనా వేయడం మరియు బడ్జెట్లను సిద్ధం చేయడం.
7. సంస్థలోని వివిధ విభాగాల మధ్య పోలిక, అదే పరిశ్రమలోని వేరొక సంస్థతో పోల్చడం.

మీకు తెలుసా?

సంస్థ యందు పోలిక అనేది సంస్థలోని వివిధ శాఖలు, విభాగాలు మొదలైన వాటి మధ్య పోలిక.

మరొక సంస్థతో పోలిక అనేది ఒక సంస్థను ఇతర సంస్థతో లేదా పరిశ్రమలోని సంస్థలతో పోల్చడం.

8.4.3 ఆర్థిక నివేదిక విశ్లేషణ యొక్క పరిమితులు (Limitations of financial statement analysis)

ఆర్థిక నివేదిక విశ్లేషణ యొక్క పరిమితులు క్రింది విధంగా ఉన్నాయి:

1. ఆర్థికేతర సమాచారాన్ని విస్మరించడం, ధర స్థాయి మార్పులను విస్మరించడం వంటి ఆర్థిక నివేదికల యొక్క అన్ని పరిమితులు ఆర్థిక నివేదిక విశ్లేషణకు కూడా వర్తిస్తాయి.
2. ఆర్థిక నివేదిక విశ్లేషణ ఒక మార్గం మాత్రమే కాని ఇది అంతం కాదు. అంటే, ఇది నిర్వహకులకు మరియు ఇతర వాటాదారులకు ఒక సాధనం మాత్రమే. అంతర్గత మరియు బాహ్య కారకాలకు ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక విశ్లేషకులు మాత్రమే ఫలితాలను నిర్ధారించగలరు.
3. ఆర్థిక నివేదికలను విశ్లేషించడానికి వృత్తిపరమైన పరిజ్ఞానం అవసరం.
4. విశ్లేషించబడిన సమాచారం యొక్క వ్యాఖ్యానం వ్యక్తిగత తీర్పును కలిగి ఉంటుంది. వేర్వేరు నిపుణులు వేర్వేరు అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు.

8.5 ఆర్థిక నివేదిక విశ్లేషణ సాధనాలు (Tools of financial statement analysis)

ఆర్థిక నివేదికలను విశ్లేషించడానికి వివిధ సాధనాలు ఉపయోగిస్తారు. విశ్లేషణ యొక్క ప్రయోజనం ఆధారంగా సాధనాలు ఎంపిక చేస్తారు. క్రిందివి ఆర్థిక నివేదికలను విశ్లేషించడానికి ఉపయోగించే అత్యంత సాధారణ సాధనాలు:

(i) తులనాత్మక నివేదిక (Comparative statement)

వ్యాపార సంస్థ యొక్క రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల ఆర్థిక నివేదికలలో కనిపించే వివిధ అంశాలలో నికర పెరుగుదల లేదా తగ్గుదలని తెలిపే నివేదికను తులనాత్మక నివేదిక అంటారు. ఇది వివిధ కాలాల వాస్తవ మొత్తాలను, ఆ మొత్తాల యొక్క హెచ్చు తగ్గుల యొక్క ఖచ్చితమైన మొత్తమును మరియు పెరుగుదల లేదా తగ్గుదల యొక్క శాతమును చూపిస్తుంది. రెండు ప్రాథమిక తులనాత్మక నివేదికలు తయారు చేస్తారు. తులనాత్మక ఆదాయ నివేదిక మరియు తులనాత్మక ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్).

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 269 10-03-2022 15:45:46

(ii) సాధారణ పరిమాణ నివేదికలు (Common-size statements)

సాధారణ పరిమాణ నివేదికలు వివిధ అంశాల మధ్య సంబంధాన్ని సాధారణ ప్రాతిపదికన చూపించడం. అనగా ఇవి సాధారణ ఆధారమైన శాతం రూపంలో వ్యక్తీకరించబడతాయి. సాధారణ ఆధారాలు మొత్తం ఆస్తులు లేదా మొత్తం ఈక్విటీ మరియు అప్పులు లేదా కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం (నికర అమ్మకాలు). సాధారణ పరిమాణ నివేదికలలో సాధారణ పరిమాణ ఆదాయ నివేదిక మరియు సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) ఉంటాయి.

అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని సాధారణ పరిమాణ ఆదాయ నివేదికలో 100గా తీసుకుంటారు మరియు వివిధ ఖర్చులు మరియు ఆదాయం అమ్మకాల ద్వారా సంపాదించిన ఆదాయంలో శాతంగా వ్యక్తీకరించబడతాయి. సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టిలో, ఆస్తి అప్పుల పట్టి మొత్తం అంటే మొత్తం ఆస్తులు లేదా మొత్తం ఈక్విటీ మరియు అప్పులను 100గా తీసుకుంటారు మరియు వివిధ ఆస్తులు మరియు అప్పులు, మొత్తం ఆస్తులు లేదా మొత్తం ఈక్విటీ మరియు అప్పులలో శాతంగా తెలుపుతారు.

సాధారణ పరిమాణ నివేదికలను మునుపటి సంవత్సరం నివేదికలతో పోల్చవచ్చు. అలాగే, ఒకే అకౌంటింగ్ సూత్రాలను అనుసరించే ఒకే రకమైన సంస్థల నివేదికలలో పోల్చవచ్చు.

(iii) ధోరణి విశ్లేషణ (Trend analysis)

ధోరణి జరగబోయే దానిని సూచిస్తుంది. ధోరణి విశ్లేషణ అనేది నిర్ణీత కాలానికి జరగబోయే దానిని అధ్యయనం చేయడం. ధోరణి పెరుగుతున్న ధోరణి కావచ్చు లేదా క్షీణిస్తున్న లేదా క్రమరహిత ధోరణి కావచ్చు. రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలానికి సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించడానికి తులనాత్మక పరిమాణ నివేదన పద్ధతిని ఉపయోగించడం కష్టం. అందువలన, ధోరణి విశ్లేషణను ఉపయోగిస్తారు. ఒక సంవత్సరం, సాధారణంగా మొదటి సంవత్సరం, మూల సంవత్సరంగా తీసుకుంటారు. మూల సంవత్సరం యొక్క మొత్తాలను 100గా తీసుకుంటారు. ఇతర సంవత్సరాలకు సంబంధించిన మొత్తాలు మూల సంవత్సర మొత్తంలో శాతంగా తెలుపుతారు. ఈ విధంగా, ధోరణి నిర్ణయిస్తారు.

(iv) నిధుల ప్రవాహ విశ్లేషణ (Funds flow analysis)

'ఫండ్' అనే పదం చర మూలధనాన్ని సూచిస్తుంది. చర మూలధనం అంటే చర అప్పుల మీద చర ఆస్తుల మిగులు. 'ప్రవాహం' అనే పదానికి కదలిక అని అర్థం. 'అంతర ప్రవాహం' మరియు 'బాహ్య ప్రవాహం' రెండింటి కలయిక. నిధుల ప్రవాహ విశ్లేషణ అనేది నిధుల ప్రవాహ నివేదిక తయారీకి సంబంధించినది. ఇది ఒక నిర్దిష్ట వ్యవధిలో నిధుల అంతరప్రవాహం (వనరులు) మరియు నిధుల బాహ్య ప్రవాహమును సూచిస్తుంది. క్రెడిట్ యోగ్యత అంచనా వేయడానికి ఆర్థిక ప్రణాళికలు మరియు బడ్జెట్‌ల తయారీకి నిధుల ప్రవాహ విశ్లేషణ ఉపయోగపడుతుంది.

(v) నగదు ప్రవాహ విశ్లేషణ (Cash flow analysis)

నగదు ప్రవాహ విశ్లేషణ నగదు ప్రవాహ నివేదిక తయారీకి సంబంధించినది. ఇది నిర్ణీత కాలానికి నగదు మరియు నగదు సమానమైన వాటి అంతర ప్రవాహం మరియు బాహ్య ప్రవాహాన్ని వెల్లడిస్తుంది. నగదు అనగా చేతిలో నగదు మరియు బ్యాంకులో డిపాజిట్లు. నగదుతో సమానం అంటే స్వల్పకాలిక పెట్టుబడులను సూచిస్తుంది, వీటిని స్వల్పకాలంలో నగదుగా మార్చవచ్చు. వ్యాపార సంస్థ యొక్క ద్రవ్యత్వపు మరియు ఆర్థిక స్థోమత నిష్పత్తులను లెక్కించడంలో నగదు ప్రవాహ విశ్లేషణ సహాయపడుతుంది.

8.6 తులనాత్మక నివేదికల తయారీ (Preparation of comparative statements)

తులనాత్మక నివేదిక ఐదు నిలువు వరుసలను కలిగి ఉంటుంది. తులనాత్మక నివేదికలను తయారుచేసేటప్పుడు అనుసరించాల్సిన దశలు క్రింది విధంగా ఉన్నాయి:

(i) వరుస 1: ఆదాయ నివేదిక లేదా ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) లోని వివరాలు ఈ వరుసలో నమోదు చేయబడతాయి.

(ii) వరుస 2: మొదటి సంవత్సరానికి చెందిన మొత్తాన్ని నమోదు చేయండి.

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 270 10-03-2022 15:45:46

(iii) వరుస 3: రెండవ సంవత్సరానికి చెందిన మొత్తాన్ని నమోదు చేయండి.

(iv) వరుస 4: మొదటి సంవత్సరం మొత్తానికి మరియు రెండవ సంవత్సరం మొత్తానికి మధ్య వ్యత్యాసాన్ని చూపండి. రెండవ సంవత్సరంలో విలువ పెరిగితే, ప్లస్(+) గుర్తును జతచేయాలి మరియు విలువ తగ్గితే మైనస్(–) గుర్తు ఉంచాలి.

(v) వరుస 5: వరుస 4 లో చూపిన మొత్తాన్ని (పెరుగుదల లేదా తగ్గుదల చెందిన మొత్తం) వరుస 2 (మొదటి సంవత్సరం మొత్తం) ద్వారా విభజించడం ద్వారా వరుస 4 లో చూపిన వ్యత్యాసం మొత్తం శాతం పెరుగుదల లేదా తగ్గుదల చూపిస్తుంది. అంటే,

$$\text{పెరుగుదల లేదా తరుగుదల శాతం} = \frac{\text{పెరుగుదల లేదా తరుగుదల మొత్తం}}{\text{మొదటి సంవత్సర మొత్తం)}} \times 100$$

తులనాత్మక నివేదికల నమూనా

వివరాలు	**మొదటి సంవత్సరం**	**రెండవ సంవత్సరం**	**మొత్తంలో పెరుగుదల (+) లేదా తగ్గుదల (-)**	**పెరుగుదల (+) లేదా తగ్గుదల (-) శాతంలో**
	₹	₹	₹	
(1)	**(2)**	**(3)**	**(4)**	**(5)**



క్షితిజ సమాంతర విశ్లేషణ (Horizontal analysis)

అనేక సంవత్సరాలకు సంబంధించిన మొత్తాలను విశ్లేషణ చేయవలసి వచ్చినపుడు చేసే విశ్లేషణను క్షితిజ సమాంతర విశ్లేషణ అంటారు. సాధారణంగా, ఒక సంవత్సరాన్ని మూల సంవత్సరంగా తీసుకుంటారు మరియు ఇతర సంవత్సరాలకు సంబంధించిన మొత్తాలను మూల సంవత్సరంతో పోలుస్తారు. తులనాత్మక నివేదికలు మరియు ధోరణి శాతాలు క్షితిజ సమాంతర విశ్లేషణకు ఉదాహరణలు.

నిలువు విశ్లేషణ (Vertical analysis)

విశ్లేషణ కోసం ఒక అకౌంటింగ్ సంవత్సరానికి సంబంధించిన మొత్తాలను మాత్రమే లెక్కలోనికి తీసుకొనే విశ్లేషణను నిలువు విశ్లేషణ అంటారు. ఇక్కడ, ఒకే అకౌంటింగ్ కాలానికి సంబంధించిన వివిధ ఆర్థిక నివేదికలలోని అంశాల మధ్య సంబంధమును కనుగొంటారు. సాధారణ పరిమాణ నివేదికల తయారీ మరియు నిష్పత్తుల గణన నిలువు విశ్లేషణకు ఉదాహరణలు.

ఉదాహరణ 1

క్రింది వివరాల నుండి తరుణ్ కంపెనీ లిమిటెడ్ యొక్క తులనాత్మక ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	**2016-17**	**2017-18**
	₹	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	2,00,000	2,50,000
ఇతర ఆదాయం	50,000	40,000
ఖర్చులు	1,50,000	1,20,000

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 271 10-03-2022 15:45:46

జవాబు:

తరుణ్ కంపెనీ లిమిటెడ్ యొక్క

2017, మార్చి 31 మరియు 2018, మార్చి 31 తో ముగిసిన సంవత్సరాలకు తులనాత్మక ఆదాయ నివేదిక

వివరాలు	2016-17	2017-18	మొత్తంలో పెరుగుదల (+) లేదా తగ్గుదల(–)	పెరుగుదల (+) లేదా తగ్గుదల (–) శాతంలో
	₹	₹	₹	
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	2,00,000	2,50,000	+50,000	+25
కూడండి: ఇతర ఆదాయం	50,000	40,000	–10,000	–20
మొత్తం ఆదాయం	2,50,000	2,90,000	+40,000	+16
తీసివేయండి : ఖర్చులు	1,50,000	1,20,000	–30,000	–20
పన్ను ముందు లాభం	1,00,000	1,70,000	+70,000	+70

విద్యార్థుల గమనిక: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ పెరుగుదల శాతం లెక్కింపు

$$\frac{\text{పెరుగుదల లేదా తరుగుదల మొత్తం}}{\text{మొదటి సంవత్సరానికి మొత్తం}} \times 100 = \frac{50,000}{2,00,000} \times 100 = 25\%$$

విద్యార్థుల కార్యాచరణ 8.2

మునుపటి సంవత్సరం ఆదాయ నివేదికతో ప్రస్తుత సంవత్సరం ఆదాయ నివేదికను పోలిస్తే పన్ను ముందు లాభం 70 శాతం పెరిగింది. ఈ పెరుగుదలకు ఏవైనా మూడు కారణాలను పరిశీలించండి.

ఉదాహరణ 2

క్రింది వివరాల నుండి అబ్దుల్ కంపెనీ లిమిటెడ్ యొక్క తులనాత్మక ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2015-16 ₹	2016-17 ₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	3,00,000	3,60,000
ఇతర ఆదాయం	1,00,000	60,000
ఖర్చులు	2,00,000	1,80,000
ఆదాయపు పన్ను	30%	30%

జవాబు

అబ్దుల్ కంపెనీ లిమిటెడ్ యొక్క 2016, మార్చి 31 మరియు 2017, మార్చి 31తో ముగిసిన సంవత్సరాలకు తులనాత్మక ఆదాయ నివేదిక

వివరాలు	2015-16	2016-17	మొత్తంలో పెరుగుదల (+) లేదా తగ్గుదల (–)	పెరుగుదల (+) లేదా తగ్గుదల (–) శాతంలో
	₹	₹	₹	
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	3,00,000	3,60,000	+60,000	+20
కూడండి : ఇతర ఆదాయం	1,00,000	60,000	–40,000	–40
మొత్తం ఆదాయం	4,00,000	4,20,000	+20,000	+5
తీసివేయండి : ఖర్చులు	2,00,000	1,80,000	–20,000	–10
పన్ను ముందు లాభం	2,00,000	2,40,000	+40,000	+20
తీసివేయండి : పన్ను (30%)	60,000	72,000	+12,000	+20
పన్ను తర్వాత లాభం	1,40,000	1,68,000	+28,000	+20

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 272 10-03-2022 15:45:46

ఉదాహరణ 3

క్రింది వివరాల నుండి మేరీ కంపెనీ లిమిటెడ్ యొక్క తులనాత్మక ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2015-16	2016-17
	₹	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	4,00,000	5,00,000
నిర్వహణ ఖర్చులు	2,00,000	1,80,000
ఆదాయపు పన్ను (పన్ను ముందు లాభంలో%)	20	50

జవాబు

మేరీ కంపెనీ లిమిటెడ్ యొక్క 2016, మార్చి 31 మరియు 2017, మార్చి 31తో ముగిసిన సంవత్సరాలకు తులనాత్మక ఆదాయ నివేదిక

వివరాలు	2015-16	2016-17	మొత్తంలో పెరుగుదల (+) లేదా తగ్గుదల (–)	పెరుగుదల (+) లేదా తగ్గుదల (–) శాతంలో
	₹	₹	₹	
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	4,00,000	5,00,000	+1,00,000	+25
తీసివేయండి : నిర్వహణ ఖర్చులు	2,00,000	1,80,000	–20,000	–10
పన్ను ముందు లాభం	2,00,000	3,20,000	+1,20,000	+60
తీసివేయండి : ఆదాయపు పన్ను	40,000	1,60,000	+1,20,000	+300
పన్ను తర్వాత లాభం	1,60,000	1,60,000	-	-

*** గమనిక: ఆదాయపు పన్ను లెక్కింపు**

2015-16 సంవత్సరానికి 2,00,000 x 20% = ₹ 40,000

2016-17 సంవత్సరానికి 3,20,000 x 50% = ₹ 1,60,000

ఉదాహరణ 4

చంద్ర లిమిటెడ్ యొక్క ఈ క్రింది ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) నుండి 2016 మార్చి 31 మరియు 2017 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి తులనాత్మక ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

వివరాలు	2016, మార్చి 31	2017, మార్చి 31
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
వాటాదారుల నిధి	1,00,000	2,60,000
దీర్ఘకాలిక అప్పులు	50,000	60,000
ప్రస్తుత అప్పులు	25,000	30,000
మొత్తం	1,75,000	3,50,000
II ఆస్తులు		
దీర్ఘకాలిక ఆస్తులు	1,00,000	2,00,000
చరాస్తులు	75,000	1,50,000
మొత్తం	1,75,000	3,50,000

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 273 10-03-2022 15:45:46

జవాబు

చంద్ర కంపెనీ లిమిటెడ్ యొక్క 2016, మార్చి 31 మరియు 2017, మార్చి 31 నాటి తులనాత్మక ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

వివరాలు	2015-16	2016-17	మొత్తంలో పెరుగుదల (+) లేదా తగ్గుదల (–)	పెరుగుదల (+) లేదా తగ్గుదల (–) శాతంలో
	₹	₹	₹	
I ఈక్విటీ మరియు అప్పులు				
వాటాదారుల నిధి	1,00,000	2,60,000	+1,60,000	+160
దీర్ఘకాలిక అప్పులు	50,000	60,000	+10,000	+20
ప్రస్తుత అప్పులు	25,000	30,000	+5,000	+20
Total	1,75,000	3,50,000	+1,75,000	+100
II ఆస్తులు				
దీర్ఘకాలిక ఆస్తులు	1,00,000	2,00,000	+1,00,000	+100
చరాస్తులు	75,000	1,50,000	+75,000	+100
మొత్తం	1,75,000	3,50,000	+1,75,000	+100

ఉదాహరణ 5

క్రింది వివరాల నుండి 2016, మార్చి31 మరియు 2017, మార్చి 31 నాటి మలర్ కంపెనీ లిమిటెడ్ యొక్క తులనాత్మక ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

వివరాలు	2016, మార్చి 31	2017, మార్చి 31
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
1. వాటాదారుల నిధి		
ఎ) వాటా మూలధనం	2,00,000	2,50,000
బి) రిజర్వులు మరియు మిగులు	50,000	50,000
2. దీర్ఘకాలిక అప్పులు		
దీర్ఘకాలిక రుణాలు	30,000	60,000
3. ప్రస్తుత అప్పులు		
వాణిజ్య చెల్లింపులు	20,000	60,000
మొత్తం	3,00,000	4,20,000
II ఆస్తులు		
1. దీర్ఘకాలిక ఆస్తులు		
ఎ) స్థిరాస్తులు	1,00,000	1,50,000
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	50,000	75,000
2. చరాస్తులు		
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	75,000	1,50,000
నగదు లేదా నగదుకు సమానమైనవి	75,000	45,000
మొత్తం	3,00,000	4,20,000

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 274 10-03-2022 15:45:46

జవాబు

మలర్ కంపెనీ లిమిటెడ్ యొక్క 2016, మార్చి31 మరియు 2017, మార్చి 31 నాటికి తులనాత్మక ఆస్తి అప్పుల పట్టీ

వివరాలు	2015-16	2016-17	మొత్తంలో పెరుగుదల (+) లేదా తగ్గుదల (–)	పెరుగుదల (+) లేదా తగ్గుదల (–) శాతంలో
	₹	₹	₹	
I ఈక్విటీ మరియు అప్పులు				
1. వాటాదారుల నిధి				
ఎ) వాటా మూలధనం	2,00,000	2,50,000	+50,000	+25
బి) రిజర్వులు మరియు మిగులు	50,000	50,000	-	-
2. దీర్ఘకాలిక అప్పులు				
దీర్ఘకాలిక రుణాలు	30,000	60,000	+30,000	+100
3. ప్రస్తుత అప్పులు				
వాణిజ్య చెల్లింపులు	20,000	60,000	+40,000	+200
మొత్తం	3,00,000	4,20,000	+1,20,000	+40
II ఆస్తులు				
1. దీర్ఘకాలిక ఆస్తులు				
ఎ) స్థిరాస్తులు	1,00,000	1,50,000	+50,000	+50
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	50,000	75,000	+25,000	+50
2. చరాస్తులు				
సరకునిల్వ (ఇన్వెంటరీలు)	75,000	1,50,000	+75,000	+100
నగదు లేదా నగదుకు సమానమైనవి	75,000	45,000	–30,000	–40
మొత్తం	3,00,000	4,20,000	+1,20,000	+40

విద్యార్థుల కార్యాచరణ 8.3

సమూహ కార్యాచరణ: వార్తాపత్రికలు లేదా వ్యాపార పత్రికలు లేదా వెబ్‌సైట్‌ల నుండి ఇలాంటి కంపెనీల ఆర్థిక నివేదికలను సేకరించి పోల్చండి మరియు వాటిని విశ్లేషించండి.

8.7 సాధారణ – పరిమాణ నివేదికల తయారీ (Preparation of common-size statements)

సాధారణ పరిమాణ నివేదికలు మూడు నిలువు వరుసలతో తయారు చేస్తారు. సాధారణ పరిమాణ నివేదికలను తయారు చేయడానికి క్రింది పద్ధతిని అనుసరిస్తారు.

(i) వరుస 1: ఆదాయ నివేదిక లేదా ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)లోని వివరాలు ఈ వరుసలో వ్రాయాలి.

(ii) వరుస 2: సంపూర్ణ మొత్తాన్ని నమోదు చేయాలి.

(iii) వరుస 3: 100ను సాధారణ ఆధారంగా తీసుకోండి. ఉదాహరణకు, అమ్మకాల నుండి వచ్చే ఆదాయాన్ని ఆదాయ నివేదికకు ఆధారంగా తీసుకోవచ్చు మరియు ఆస్తి అప్పుల పట్టి మొత్తం ఆస్తి అప్పుల పట్టి యొక్క ఆధారంగా తీసుకోవచ్చు. సాధారణ ఆధారంగా వరుస 2 లోని అన్ని వివరాలకు శాతాన్ని లెక్కించండి మరియు వాటిని వరుస 3 లో నమోదు చేయండి.

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 275 10-03-2022 15:45:47

సాధారణ-పరిమాణ నివేదిక యొక్క నమూనా

వివరాలు	సంపూర్ణ మొత్తం	శాతం

ఉదాహరణ 6

కుమార్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఈ క్రింది వివరాల నుండి 2018, మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి సాధారణ -పరిమాణ ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2017-18
	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	5,00,000
ఇతర ఆదాయం	20,000
ఖర్చులు	3,00,000

జవాబు

కుమార్ కంపెనీ లిమిటెడ్ 2018, మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి సాధారణ పరిమాణ ఆదాయ నివేదిక

వివరాలు	సంపూర్ణ మొత్తం	అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయ శాతం
	₹	
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	5,00,000	100
కూడండి: ఇతర ఆదాయం	20,000	4
మొత్తం ఆదాయం	5,20,000	104
తీసివేయండి : ఖర్చులు	3,00,000	60
పన్ను ముందు లాభం	2,20,000	44

గమనిక: ఇతర ఆదాయానికి శాతం లెక్కించడం

$$\frac{20,000}{5,00,000} \times 100 = 4\%$$

ఉదాహరణ 7

క్రింది వివరాల నుండి మణి మరియు కని కంపెనీ లిమిటెడ్ 2019, మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి సాధారణ పరిమాణ ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	మణి కంపెనీ	కని కంపెనీ
	₹	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	2,00,000	2,50,000
ఇతర ఆదాయం	30,000	25,000
ఖర్చులు	1,10,000	1,25,000

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 276 10-03-2022 15:45:47

జవాబు

2019, మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి సాధారణ పరిమాణ ఆదాయ నివేదిక

వివరాలు	మణి కంపెనీ లిమిటెడ్		కని కంపెనీ లిమిటెడ్	
	సంపూర్ణ మొత్తం	అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయ శాతం	సంపూర్ణ మొత్తం	అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయ శాతం
	₹		₹	
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	2,00,000	100	2,50,000	100
కూడిక: ఇతర ఆదాయం	30,000	15	25,000	10
మొత్తం ఆదాయం	2,30,000	115	2,75,000	110
తీసివేత: ఖర్చులు	1,10,000	55	1,25,000	50
పన్ను ముందు లాభం	1,20,000	60	1,50,000	60

ఉదాహరణ 8

ఈ క్రింది వివరాల నుండి శివ లిమిటెడ్ 2016, మార్చి 31 మరియు 2017, మార్చి 31 తో ముగిసిన సంవత్సరాలకు సాధారణ పరిమాణ ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2015-16	2016-17
	₹	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	2,00,000	3,00,000
ఇతర ఆదాయం	25,000	75,000
ఖర్చులు	2,50,000	1,50,000
ఆదాయపు పన్ను శాతం	40	40

జవాబు

శివ లిమిటెడ్ యొక్క 2016,
మార్చి 31 మరియు 2017, మార్చి 31తో ముగిసిన సంవత్సరాలకు సాధారణ పరిమాణ ఆదాయ నివేదిక

వివరాలు	సంపూర్ణ మొత్తం 2015-16	అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయ శాతం 2015-16	సంపూర్ణ మొత్తం 2016-17	అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయ శాతం 2016-17
	₹		₹	
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	2,00,000	100.00	3,00,000	100
కూడండి: ఇతర ఆదాయం	25,000	12.50	75,000	25
మొత్తం ఆదాయం	2,25,000	112.50	3,75,000	125
తీసివేయండి : ఖర్చులు	2,50,000	125.00	1,50,000	50
పన్ను ముందు లాభం/నష్టం	-25,000	-12.50	2,25,000	75
తీసివేయండి: ఆదాయపు పన్ను (40%)	-	-	90,000	30
పన్ను తర్వాత లాభం	-25,000	-12.50	1,35,000	45

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 277 10-03-2022 15:45:47

ఉదాహరణ 9

మరియా కంపెనీ లిమిటెడ్ 2018, మార్చి 31 నాటి సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

వివరాలు	2018 , మార్చి 31
	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
వాటాదారుల నిధులు	4,00,000
దీర్ఘకాలిక అప్పులు	3,20,000
ప్రస్తుత అప్పులు	80,000
మొత్తం	8,00,000
II ఆస్తులు	
దీర్ఘకాలిక ఆస్తులు	6,00,000
చరాస్తులు	2,00,000
మొత్తం	8,00,000

జవాబు

మరియా కంపెనీ లిమిటెడ్ యొక్క 2018, మార్చి 31 నాటికి సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి

వివరాలు	సంపూర్ణ మొత్తం	మొత్తం ఆస్తుల శాతం
	₹	
I ఈక్విటీ మరియు అప్పులు		
వాటాదారుల నిధులు	4,00,000	50
దీర్ఘకాలిక అప్పులు	3,20,000	40
ప్రస్తుత అప్పులు	80,000	10
మొత్తం	8,00,000	100
II ఆస్తులు		
దీర్ఘకాలిక ఆస్తులు	6,00,000	75
చరాస్తులు	2,00,000	25
మొత్తం	8,00,000	100

ఉదాహరణ 10

షర్మిలా కంపెనీ లిమిటెడ్ మరియు సంగీత కంపెనీ లిమిటెడ్ యొక్క 2019, మార్చి 31 కోసం సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

వివరాలు	షర్మిలా కంపెనీ లిమిటెడ్	సంగీత కంపెనీ లిమిటెడ్
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
వాటాదారుల నిధులు	5,00,000	11,00,000
దీర్ఘకాలిక అప్పులు	4,00,000	7,00,000
ప్రస్తుత అప్పులు	1,00,000	2,00,000
మొత్తం	10,00,000	20,00,000
II ఆస్తులు		
దీర్ఘకాలిక ఆస్తులు	6,50,000	18,00,000
చరాస్తులు	3,50,000	2,00,000
మొత్తం	10,00,000	20,00,000

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 278 10-03-2022 15:45:47

జవాబు

షర్మిలా కంపెనీ లిమిటెడ్ మరియు సంగీత కంపెనీ లిమిటెడ్ యొక్క 2019, మార్చి 31 నాటి సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి

వివరాలు	షర్మిలా కంపెనీ లిమిటెడ్		సంగీత కంపెనీ లిమిటెడ్	
	సంపూర్ణ మొత్తం	మొత్తం ఆస్తుల శాతం	సంపూర్ణ మొత్తం	మొత్తం ఆస్తుల శాతం
	₹		₹	
I ఈక్విటీ మరియు అప్పులు				
వాటాదారుల నిధులు	5,00,000	50	11,00,000	55
దీర్ఘకాలిక అప్పులు	4,00,000	40	7,00,000	35
ప్రస్తుత అప్పులు	1,00,000	10	2,00,000	10
మొత్తం	10,00,000	100	20,00,000	100
II ఆస్తులు				
దీర్ఘకాలిక ఆస్తులు	6,50,000	65	18,00,000	90
చరాస్తులు	3,50,000	35	2,00,000	10
మొత్తం	10,00,000	100	20,00,000	100

ఉదాహరణ 11

సలీమ్ కంపెనీ లిమిటెడ్ యొక్క 2017, మార్చి 31 మరియు 2018, మార్చి 31 నాటి సాధారణ పరిమాణ ఆర్థిక నివేదికలను తయారు చేయండి.

వివరాలు	2017 మార్చి 31	2018 మార్చి 31
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
1.వాటాదారుల నిధి		
ఎ) వాటా మూలధనం	5,00,000	6,00,000
బి) రిజర్వులు మరియు మిగులు	4,00,000	3,60,000
2. దీర్ఘకాలిక అప్పులు		
దీర్ఘకాలిక రుణాలు	8,00,000	2,40,000
3. ప్రస్తుత అప్పులు		
వాణిజ్య చెల్లింపులు	3,00,000	-
మొత్తం	20,00,000	12,00,000
II ఆస్తులు		
1. దీర్ఘకాలిక ఆస్తులు		
ఎ) స్థిరాస్తులు	10,00,000	6,00,000
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	5,00,000	2,40,000
2. చరాస్తులు		
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	3,00,000	1,20,000
నగదు లేదా నగదుకు సమానమైనవి	2,00,000	2,40,000
మొత్తం	20,00,000	12,00,000

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 279 10-03-2022 15:45:47

జవాబు

సలీమ్ కంపెనీ లిమిటెడ్ యొక్క 2017, మార్చి 31 మరియు 2018, మార్చి 31 నాటికి
సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి

వివరాలు	2017, మార్చి 31 సంపూర్ణ మొత్తం ₹	2017, మార్చి 31 మొత్తం ఆస్తుల శాతం	2018, మార్చి 31 సంపూర్ణ మొత్తం ₹	2018, మార్చి 31 మొత్తం ఆస్తుల శాతం
I ఈక్విటీ మరియు అప్పులు				
1.వాటాదారుల నిధి				
ఎ) వాటా మూలధనం	5,00,000	25	6,00,000	50
బి) రిజర్వులు మరియు మిగులు	4,00,000	20	3,60,000	30
2. దీర్ఘకాలిక అప్పులు				
దీర్ఘకాలిక రుణాలు	8,00,000	40	2,40,000	20
3. ప్రస్తుత అప్పులు				
వాణిజ్య చెల్లింపులు	3,00,000	15	-	-
మొత్తం	20,00,000	100	12,00,000	100
II ఆస్తులు				
1. దీర్ఘకాలిక ఆస్తులు				
ఎ) స్థిరాస్తులు	10,00,000	50	6,00,000	50
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	5,00,000	25	2,40,000	20
2. చరాస్తులు				
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	3,00,000	15	1,20,000	10
నగదు లేదా నగదుకు సమానమైనవి	2,00,000	10	2,40,000	20
మొత్తం	20,00,000	100	12,00,000	100

8.8 ధోరణి విశ్లేషణ (Trend analysis)

ధోరణి విశ్లేషణను లెక్కించడానికి క్రింది పద్ధతిని అనుసరిస్తారు:

(i) ప్రారంభ సంవత్సరాన్ని మూల సంవత్సరంగా తీసుకోవాలి.

(ii) మూల సంవత్సరానికి సంబంధించిన సంఖ్యలను 100గా తీసుకోవాలి.

(iii) ఇతర సంవత్సరాలకు సంబంధించిన మొత్తాలను మూల సంవత్సరానికి శాతంగా వ్యక్తీకరించి మరియు ధోరణిని లెక్కించండి.

ఉదాహరణ 12

క్రింది వివరాలతో కురింజి కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ వేలల్లో		
	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	120	132	156
ఇతర ఆదాయం	50	38	65
ఖర్చులు	100	135	123

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 280 10-03-2022 15:45:47

జవాబు

కురింజి కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి విశ్లేషణ

వివరాలు	₹ వేలల్లో			ధోరణి శాతం		
	2015-16	2016-17	2017-18	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	120	132	156	100	110	130
కూడండి: ఇతర ఆదాయం	50	38	65	100	76	130
మొత్తం ఆదాయం	170	170	221	100	100	130
తీసివేయండి : ఖర్చులు	100	135	123	100	135	123
లాభం	70	35	98	100	50	140

గమనిక: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయానికి ధోరణి శాతం లెక్కించుట:

$$2016\text{-}17 \text{ సంవత్సరానికి } : \frac{132}{120} \text{x } 100 = 110\%$$

$$2017\text{-}18 \text{ సంవత్సరానికి } : \frac{156}{120} \text{x } 100 = 130\%$$

ఉదాహరణ 13

క్రింది వివరాల నుండి ముల్లై కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ లక్షల్లో		
	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	100	120	160
ఇతర ఆదాయం	20	24	20
ఖర్చులు	20	14	40
ఆదాయ పన్ను	30%	30%	30%

జవాబు

ముల్లై కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి విశ్లేషణ

వివరాలు	₹ లక్షల్లో			ధోరణి శాతం		
	2015-16	2016-17	2017-18	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	100	120	160	100	120	160
కూడండి: ఇతర ఆదాయం	20	24	20	100	120	100
మొత్తం ఆదాయం	120	144	180	100	120	150
తీసివేయండి: ఖర్చులు	20	14	40	100	70	200
పన్ను ముందు లాభం	100	130	140	100	130	140
తీసివేయండి: ఆదాయపు పన్ను (30%)	30	39	42	100	130	140
పన్ను తర్వాత లాభం	70	91	98	100	130	140

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 281 10-03-2022 15:45:47

ఉదాహరణ 14

క్రింది వివరాల నుండి నైదల్ కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ లక్షల్లో		
	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	150	135	90
ఇతర ఆదాయం	25	5	15
ఖర్చులు	125	75	50
ఆదాయ పన్ను	40%	40%	40%

జవాబు

నైదల్ కంపెనీ లిమిటెడ్ ధోరణి విశ్లేషణ

వివరాలు	₹ లక్షల్లో			ధోరణి శాతం		
	2015-16	2016-17	2017-18	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	150	135	90	100	90	60
కూడండి: ఇతర ఆదాయం	25	5	15	100	20	60
మొత్తం ఆదాయం	175	140	105	100	80	60
తీసివేయండి: ఖర్చులు	125	75	50	100	60	40
పన్ను ముందు లాభం	50	65	55	100	130	110
తీసివేయండి: ఆదాయపు పన్ను (40%)	20	26	22	100	130	110
పన్ను తర్వాత లాభం	30	39	33	100	130	110

ఉదాహరణ 15

ఈ క్రింది వివరాల నుండి పాలై కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ లక్షల్లో		
	మొదటి సంవత్సరం	రెండవ సంవత్సరం	మూడవ సంవత్సరం
I ఈక్విటీ మరియు అప్పులు			
వాటాదారుల నిధులు	250	275	300
దీర్ఘకాలిక అప్పులు	100	125	100
ప్రస్తుత అప్పులు	50	40	80
మొత్తం	400	440	480
II ఆస్తులు			
దీర్ఘకాలిక ఆస్తులు	300	360	390
చరాస్తులు	100	80	90
మొత్తం	400	440	480

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 282 10-03-2022 15:45:47

జవాబు

పాలై కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి విశ్లేషణ

వివరాలు	₹ లక్షల్లో			ధోరణి శాతం		
	1వ సం॥	2వ సం॥	3వ సం॥	1వ సం॥	2వ సం॥	3వ సం॥
I ఈక్విటీ మరియు అప్పులు						
వాటాదారుల నిధులు	250	275	300	100	110	120
దీర్ఘకాలిక అప్పులు	100	125	100	100	125	100
ప్రస్తుత అప్పులు	50	40	80	100	80	160
మొత్తం	400	440	480	100	110	120
II ఆస్తులు						
దీర్ఘకాలిక ఆస్తులు	300	360	390	100	120	130
చరాస్తులు	100	80	90	100	80	90
మొత్తం	400	440	480	100	110	120

ఉదాహరణ 16

క్రింది వివరాల నుండి భూమి కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ లక్షల్లో		
	1వ సం॥	2వ సం॥	3వ సం॥
I ఈక్విటీ మరియు అప్పులు			
1. వాటాదారుల నిధి			
ఎ) వాటా మూలధనం	200	254	212
బి) రిజర్వులు మరియు మిగులు	60	60	90
2. దీర్ఘకాలిక అప్పులు			
దీర్ఘకాలిక రుణాలు	140	154	168
3. ప్రస్తుత అప్పులు			
వాణిజ్య చెల్లింపులు	40	60	80
మొత్తం	440	528	550
II ఆస్తులు			
1. దీర్ఘకాలిక ఆస్తులు			
ఎ) స్థిరాస్తులు	200	236	206
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	80	100	120
2. చరాస్తులు			
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	120	132	144
నగదు లేదా నగదుకు సమానమైనవి	40	60	80
మొత్తం	440	528	550

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 283 10-03-2022 15:45:47

జవాబు

భూమి కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి విశ్లేషణ

వివరాలు	₹ లక్షల్లో			ధోరణి శాతం		
	1వ సం॥	2వ సం॥	3వ సం॥	1వ సం॥	2వ సం॥	3వ సం॥
I ఈక్విటీ మరియు అప్పులు						
1. వాటాదారుల నిధి						
ఎ) వాటా మూలధనం	200	254	212	100	127	106
బి) రిజర్వులు మరియు మిగులు	60	60	90	100	100	150
2. దీర్ఘకాలిక అప్పులు						
దీర్ఘకాలిక రుణాలు	140	154	168	100	110	120
3. ప్రస్తుత అప్పులు						
వాణిజ్య చెల్లింపులు	40	60	80	100	150	200
మొత్తం	440	528	550	100	120	125
II ఆస్తులు						
1. దీర్ఘకాలిక ఆస్తులు						
ఎ) స్థిరాస్తులు	200	236	206	100	118	103
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	80	100	120	100	125	150
2. చరాస్తులు						
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	120	132	144	100	110	120
నగదు లేదా నగదుకు సమానమైనవి	40	60	80	100	150	200
మొత్తం	440	528	550	100	120	125



విద్యార్థుల కార్యాచరణ 8.4

సమూహ కార్యాచరణ: గణకశాస్త్రం మరియు ఇతర పాఠ్యాంశములలో కనీసం నాలుగు తరగతి పరీక్షల మార్కులను నమోదు చేయండి. ధోరణి శాతాన్ని ఉపయోగించి మీ మార్కులను విశ్లేషించండి.

గుర్తుంచుకోవలసిన విషయాలు

- ఆర్థిక నివేదికలు సాధారణంగా రెండు ప్రాథమిక నివేదికలను సూచిస్తాయి, అవి ఆదాయ నివేదిక మరియు ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్).
- గమనికలు మరియు షెడ్యూల్లు కూడా ఆర్థిక నివేదికలలో భాగం.
- ఆర్థిక నివేదికల విశ్లేషణ తులనాత్మక నివేదిక, సాధారణ పరిమాణ నివేదిక, ధోరణి విశ్లేషణ, ఆర్థిక ప్రవాహ నివేదిక మరియు నగదు ప్రవాహ నివేదిక వంటి సాధనాలను కలిగి ఉంటుంది.
- తులనాత్మక నివేదిక అనేది ఒక వ్యాపార సంస్థ యొక్క ఆర్థిక నివేదికలలోని వివిధ అంశాల యొక్క నికర పెరుగుదల లేదా తగ్గుదలని రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల నివేదికను తులనాత్మక నివేదిక అంటారు.
- సాధారణ పరిమాణ నివేదికలు కొన్ని సాధారణ ఆధారంలతో వివిధ అంశాల మధ్య సంబంధాన్ని చూపుతాయి, ఇవి సాధారణ పరిమాణ ఆధారంలో శాతంగా తెలుపుతారు.
- ధోరణి విశ్లేషణ అనేది నిర్ణీతకాలంలో మొత్తాలలో మార్పులను అధ్యయనాన్ని సూచిస్తుంది.

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 284 10-03-2022 15:45:47

స్వీయ పరీక్ష ప్రశ్నలు

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. క్రిందివాటిలో ఏది సరైనది కాదు?

అ) గమనికలు మరియు షెడ్యూల్లు ఆర్థిక నివేదికలలో భాగం.

ఆ) ఆర్థిక నివేదిక విశ్లేషణ యొక్క సాధనాలు సాధారణ–పరిమాణ నివేదికలను కలిగి ఉంటాయి.

ఇ) ధోరణి విశ్లేషణ అనేది సంవత్సరంలో మొత్తంలో మార్పుల అధ్యయనాన్ని సూచిస్తుంది

ఈ) సాధారణ పరిమాణ నివేదికలు కొన్ని సాధారణ ఆధారంలతో వివిధ అంశాల మధ్య సంబంధాన్ని చూపుతాయి, ఇవి సాధారణ పరిమాణ ఆధారంలో శాతంగా తెలుపుతారు.

2. ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) వ్యాపార సంస్థ యొక్క ఆర్థిక స్థితి గురించి సమాచారాన్ని అందిస్తుంది

అ) కాల వ్యవధిలో ఆ) ఒక నిర్దిష్ట తేదీ నాటిక

ఇ) పేర్కొన్న కాలానికి ఈ) నిర్దిష్ట అకౌంటింగ్ కాలానికి

3. వివిధ సంవత్సరాల వివరాలను విశ్లేషించడానికి క్రింది వాటిలోఏ ఆర్థిక నివేదికల విశ్లేషణ అనుకూలంగా ఉంటుంది?

అ) నగదు ప్రవాహ నివేదిక ఆ) సాధారణ పరిమాణ నివేదిక

ఇ) తులనాత్మక నివేదిక ఈ) ధోరణి విశ్లేషణ

4. ఆర్థిక నివేదిక _____ ను వెల్లడించదు.

అ) ద్రవ్యేతర సమాచారం ఆ) గత సమాచారం

ఇ) స్వల్పకాలిక సమాచారం ఈ) దీర్ఘకాలిక సమాచారం

5. క్రింది వాటిలో ఏది ఆర్థిక నివేదిక విశ్లేషణ సాధనం కాదు?

అ) ధోరణి విశ్లేషణ ఆ) సాధారణ పరిమాణ నివేదిక

ఇ) తులనాత్మక నివేదిక ఈ) ప్రామాణిక వ్యయం

6. 'నిధి (ఫండ్)' అనే పదాన్ని సూచిస్తుంది

అ) ప్రస్తుత అప్పులు ఆ) చర మూలధనం ఇ) స్థిర ఆస్తుల ఈ) దీర్ఘకాలిక ఆస్తులు

7. క్రింది వాటిలో ఏది సరైనది కాదు?

అ) ఆర్థిక నివేదికల యొక్క అన్ని పరిమితులు ఆర్థిక నివేదిక విశ్లేషణకు కూడా వర్తిస్తాయి.

బి) ఆర్థిక నివేదిక విశ్లేషణ సాధనాలు మాత్రమే కాని ముగింపు కాదు.

ఇ) ఆర్థిక నివేదికలను విశ్లేషించడంలో నిపుణుల జ్ఞానం అవసరం లేదు.

ఈ) ప్రతిక్షేపణలో విశ్లేషించబడిన సమాచార వివరణ వ్యక్తిగత అభిప్రాయాలను కలిగి ఉంటుంది.

8. కంపెనీ అమ్మకాలు ₹ 1,25,000 నుండి ₹ 1,50,000 కు పెరిగాయి. తులనాత్మక ఆదాయ నివేదికలలో ఇది ఎలా కనిపిస్తుంది?

అ) + 20 % ఆ) + 120 % ఇ) – 120 % ఈ) – 20 %

9. సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్లో), దీర్ఘకాలిక ఆస్తుల శాతం 75 అయితే, ప్రస్తుత ఆస్తుల శాతం ఎంత?

అ) 175 ఆ) 125 ఇ) 25 ఈ) 100

10. వ్యాపారం యొక్క మొదటి సంవత్సరం ఖర్చులు ₹ 88,000. రెండవ సంవత్సరంలో ఖర్చులు ₹ 88,000 కు పెరిగింది. రెండవ సంవత్సరం ధోరణి శాతం ఎంత?

అ) 10 % ఆ) 110 % ఇ) 90 % ఈ) 11%

సమాధానాలు	**1.** (ఇ)	**2.** (ఆ)	**3.** (ఈ)	**4.** (అ)	**5.** (ఈ)	**6.** (ఆ)	**7.**(ఇ)	**8.** (అ)	**9.** (ఇ)	**10.**(ఆ)

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 285 10-03-2022 15:45:48

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. ఆర్థిక నివేదిక అంటే ఏమిటి?
2. ఆర్థిక నివేదికల విశ్లేషణ యొక్క సాధనాలను జాబితా చేయండి.
3. చర మూలధనం అంటే ఏమిటి?
4. ఇతర విశ్లేషణ సాధనాల కంటే ధోరణి విశ్లేషణ ఎప్పుడు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది?

III చిన్న సమాధానం ప్రశ్నలు

1. 'గత సమాచారం ఆధారంగా ఆర్థిక నివేదికలు తయారు చేయబడతాయి'. దీని పరిమితి వివరించండి.
2. నగదు ప్రవాహ విశ్లేషణపై సంక్షిప్త వ్యాఖ్యా రాయండి.
3. ఆర్థిక నివేదికలు యొక్క ఏదైనా మూడు పరిమితులను క్లుప్తంగా వివరించండి.
4. తులనాత్మక నివేదికను తయారు చేయడంలో ఉన్న దశలను వివరించండి.
5. సాధారణ పరిమాణ నివేదికను తయారుచేసే విధానాన్ని వివరించండి.

IV అభ్యాసము

తులనాత్మక నివేదిక విశ్లేషణ

1. క్రింది వివరాల నుండి అరుల్ కంపెనీ లిమిటెడ్ యొక్క తులనాత్మక ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2015-16 ₹	2016-17 ₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	50,000	60,000
ఇతర ఆదాయం	10,000	30,000
ఖర్చులు	40,000	50,000

(సమాధానం: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం: 20%; ఇతర ఆదాయం: 200% ; మొత్తం ఆదాయం: 50% ; ఖర్చులు: 25% ; పన్ను ముందు లాభం: 100%)

2. క్రింది వివరాల నుండి భరణి కంపెనీ లిమిటెడ్ యొక్క తులనాత్మక ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2016-17 ₹	2017-18 ₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	30,000	45,000
ఇతర ఆదాయం	4,000	6,000
ఖర్చులు	10,000	15,000
ఆదాయ పన్ను	30%	30%

(సమాధానం: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం: 50%; ఇతర ఆదాయం: 50%; మొత్తం రాబడి: 50%; ఖర్చులు: 50% ; పన్ను ముందు లాభం: 50%; పన్ను: 50%; పన్ను తర్వాత లాభం: 50%;)

3. క్రింది వివరాల నుండి, డేనియల్ కంపెనీ లిమిటెడ్ యొక్క తులనాత్మక ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2015-16 ₹	2016-17 ₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	40,000	50,000
నిర్వహణ ఖర్చులు	25,000	27,500
ఆదాయపు పన్ను (పన్ను ముందు లాభంలో%)	30	30

(సమాధానం: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం: 25% ; ఖర్చులు: 10%; పన్ను ముందు లాభం: 50%; పన్ను: 50%; పన్ను తర్వాత లాభం: 50%;)

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 286 10-03-2022 15:45:48

4. క్రింది వివరాల నుండి ముత్తు కంపెనీ లిమిటెడ్ యొక్క ఆర్థిక స్థితి యొక్క తులనాత్మక నివేదికను తయారు చేయండి.

వివరాలు	2017, మార్చి 31	2018, మార్చి 31
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
వాటాదారుల నిధి	4,00,000	4,40,000
దీర్ఘకాలిక అప్పులు	1,50,000	1,65,000
ప్రస్తుత అప్పులు	75,000	82,500
మొత్తం	6,25,000	6,87,500
II ఆస్తులు		
దీర్ఘకాలిక ఆస్తులు	5,00,000	6,00,000
చరాస్తులు	1,25,000	87,500
మొత్తం	6,25,000	6,87,500

(సమాధానం: వాటాదారుల నిధి: 10%; దీర్ఘకాలిక అప్పులు: 10%; ప్రస్తుత అప్పులు: 10%; మొత్తం ఈక్విటీ మరియు అప్పులు: 10%; దీర్ఘకాలిక ఆస్తులు: 20%; చరాస్తులు: -30%; మొత్తం ఆస్తులు: 10%;)

5. క్రింది వివరాల నుండి, కాలా కంపెనీ లిమిటెడ్ యొక్క ఆర్థిక స్థితి యొక్క తులనాత్మక నివేదికను తయారు చేయండి .

వివరాలు	2017, మార్చి 31	2018, మార్చి 31
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
1. వాటాదారుల నిధి		
ఎ) వాటా మూలధనం	3,00,000	3,60,000
బి) రిజర్వులు మరియు మిగులు	50,000	50,000
2. దీర్ఘకాలిక అప్పులు		
దీర్ఘకాలిక రుణాలు	50,000	40,000
3. ప్రస్తుత అప్పులు		
వాణిజ్య చెల్లింపులు	20,000	12,000
మొత్తం	4,20,000	4,62,000
II ఆస్తులు		
1. దీర్ఘకాలిక ఆస్తులు		
ఎ) స్థిరాస్తులు	2,50,000	2,90,000
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	50,000	40,000
2. చరాస్తులు		
సరకు నిల్వ(ఇన్వెంటరీలు)	80,000	1,00,000
నగదు లేదా నగదుకు సమానమ్మొనవి	40,000	32,000
మొత్తం	4,20,000	4,62,000

(సమాధానం: వాటా మూలధనం: 20%; రిజర్వులు మరియు మిగులు: శూన్యం; దీర్ఘకాలిక అప్పులు: -20%; ప్రస్తుత అప్పులు: -40%; మొత్తం ఈక్విటీ మరియు అప్పులు: 10%; స్థిర ఆస్తులు: 16%; దీర్ఘకాలిక పెట్టుబడులు: - 20%; సరకు నిల్వ(ఇన్వెంటరీలు) : 25%; నగదు మరియు నగదుకు సమానమైనవి: -20%; మొత్తం ఆస్తులు: 10%;)

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 287 10-03-2022 15:45:48

సాధారణ పరిమాణ నివేదిక

6. రాజా కంపెనీ లిమిటెడ్ యొక్క ఈ క్రింది వివరాల నుండి 2017, మార్చి 31 తో ముగిసిన సంవత్సరానికి సాధారణ పరిమాణ ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2016-17
	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	4,50,000
ఇతర ఆదాయం	67,500
ఖర్చులు	1,35,000

(సమాధానం: 2016-17: ఇతర ఆదాయం: 15%; మొత్తం ఆదాయం: 115%; ఖర్చులు: 30%; పన్ను ముందు లాభం: 85%;)

7. క్రింది వివరాల నుండి మరియా మరియు కాలా కంపెనీల లిమిటెడ్ యొక్క 2019, మార్చి 31 తో ముగిసిన సంవత్సరానికి సాధారణ పరిమాణ ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	మరియా కంపెనీ	కాలా కంపెనీ
	₹	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	1,00,000	2,00,000
ఇతర ఆదాయం	10,000	30,000
ఖర్చులు	70,000	1,20,000

(సమాధానం: మరియా కంపెనీ లిమిటెడ్: ఇతర ఆదాయం: 10%; మొత్తం ఆదాయం: 110%; ఖర్చులు: 70%; పన్నుకు ముందు లాభం: 40%; కాలా కంపెనీ లిమిటెడ్ : ఇతర ఆదాయం: 15%; మొత్తం ఆదాయం: 115%; ఖర్చులు: 60%; పన్ను ముందు లాభం: 55%;

8. ఈ క్రింది వివరాల నుండి సామ్ కంపెనీ లిమిటెడ్ యొక్క సాధారణ పరిమాణ ఆదాయ నివేదికను తయారు చేయండి.

వివరాలు	2015-16	2016-17
	₹	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	4,00,000	5,00,000
ఇతర ఆదాయం	80,000	50,000
ఖర్చులు	2,40,000	2,50,000
ఆదాయపు పన్ను	30%	30%

(సమాధానం: 2015-16: ఇతర ఆదాయం: 20%; మొత్తం ఆదాయం: 120%; ఖర్చులు: 60%; పన్ను ముందు లాభం: 60%; పన్ను: 18%; పన్ను తర్వాత లాభం: 42%; 2016-17: ఇతర ఆదాయం: 10%; మొత్తం ఆదాయం: 110%; ఖర్చులు: 50%; పన్ను ముందు లాభం: 60%; పన్ను: 18% పన్ను తర్వాత లాభం: 42%;)

9. మీనా కంపెనీ లిమిటెడ్ యొక్క 2018, మార్చి 31 నాటి సాధారణ పరిమాణ ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

వివరాలు	2018, మార్చి 31
	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
వాటాదారుల నిధులు	2,00,000
దీర్ఘకాలిక అప్పులు	1,60,000
ప్రస్తుత అప్పులు	40,000
మొత్తం	4,00,000
II ఆస్తులు	
దీర్ఘకాలిక ఆస్తులు	3,00,000
చరాస్తులు	1,00,000
మొత్తం	4,00,000

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 288 10-03-2022 15:45:48

(సమాధానం: వాటాదారుల నిధి: 50%; దీర్ఘకాలిక అప్పులు : 40%; ప్రస్తుత అప్పులు: 10%; దీర్ఘకాలిక ఆస్తులు: 75%; చరాస్తులు: 25%;)

10. రాణి కంపెనీ లిమిటెడ్ యొక్క ఈ క్రింది వివరాల నుండి ఆర్థిక స్థితి యొక్క సాధారణ పరిమాణ నివేదికను సిద్ధం చేయండి.

వివరాలు	**2016, మార్చి 31**	**2017, మార్చి 31**
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
వాటాదారుల నిధులు	5,40,000	6,00,000
దీర్ఘకాలిక అప్పులు	2,70,000	2,50,000
ప్రస్తుత అప్పులు	90,000	1,50,000
మొత్తం	9,00,000	10,00,000
II ఆస్తులు		
దీర్ఘకాలిక ఆస్తులు	7,20,000	8,00,000
చరాస్తులు	1,80,000	2,00,000
మొత్తం	9,00,000	10,00,000

(సమాధానం: 2015-16: వాటాదారుల నిధి: 60%; దీర్ఘకాలిక అప్పులు: 30%; ప్రస్తుత అప్పులు: 10%; దీర్ఘకాలిక ఆస్తులు: 80% ప్రస్తుత ఆస్తులు: 20%; 2016-17: వాటాదారుల నిధి: 60%; దీర్ఘకాలిక అప్పులు: 25%; ప్రస్తుత అప్పులు: 15%; దీర్ఘకాలిక ఆస్తులు: 80%; చరాస్తులు : 20%;)

11. యాస్మిన్ కంపెనీ లిమిటెడ్ మరియు శక్తి కంపెనీ లిమిటెడ్ యొక్క ఈ క్రింది వివరాల నుండి ఆర్థిక స్థితి యొక్క సాధారణ పరిమాణ నివేదికను సిద్ధం చేయండి.

వివరాలు	**యాస్మిన్ కంపెనీ లిమిటెడ్**	**శక్తి కంపెనీ లిమిటెడ్**
	₹	₹
I ఈక్విటీ మరియు అప్పులు		
1. వాటాదారుల నిధి		
ఎ) వాటా మూలధనం	2,00,000	3,00,000
బి) రిజర్వులు మరియు మిగులు	50,000	60,000
2. దీర్ఘకాలిక అప్పులు		
దీర్ఘకాలిక రుణాలు	1,50,000	1,80,000
3. ప్రస్తుత అప్పులు		
వాణిజ్య చెల్లింపులు	1,00,000	60,000
మొత్తం	5,00,000	6,00,000
II ఆస్తులు		
1. దీర్ఘకాలిక ఆస్తులు		
ఎ) స్థిరాస్తులు	2,00,000	3,00,000
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	50,000	1,20,000
2. చరాస్తులు		
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	2,00,000	90,000
నగదు లేదా నగదుకు సమానమైనవి	50,000	90,000
మొత్తం	5,00,000	6,00,000

(సమాధానం: యాస్మిన్ కంపెనీ లిమిటెడ్: వాటా మూలధనం: 40%; రిజర్వులు మరియు మిగులు: 10%; దీర్ఘకాలిక అప్పులు: 30%; ప్రస్తుత అప్పులు : 20%; స్థిర ఆస్తులు: 40%; దీర్ఘకాలిక పెట్టుబడులు: 10%; సరకు నిల్వ(ఇన్వెంటరీలు) : 40 %; నగదు లేదా నగదుకు సమానమైనవి : 10% ; శక్తి కంపెనీ లిమిటెడ్: వాటా మూలధనం: 50%; నిల్వలు మరియు మిగులు: 10%; ప్రస్తుతేతర అప్పులు: 30%; ప్రస్తుత అప్పులు: 10%; స్థిర ఆస్తులు: 50%; ప్రస్తుత పెట్టుబడులు: 20%; సరకు నిల్వ (ఇన్వెంటరీలు): 15% ; నగదు లేదా నగదుకు సమానమైనవి: 15%;)

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 289 10-03-2022 15:45:48

ధోరణి విశ్లేషణ

12. క్రింది వివరాల నుండి, కాలా కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ వేలల్లో		
	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	400	500	600
ఇతర ఆదాయం	100	150	200
ఖర్చులు	200	290	350

(సమాధానం: 2016-17: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం: 125%; ఇతర ఆదాయం: 150%; మొత్తం ఆదాయం: 130%; ఖర్చులు: 145%; పన్నుకు ముందు లాభం: 120%; 2017-18: అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం: 150% ; ఇతర ఆదాయం : 200%; మొత్తం ఆదాయం: 160%; ఖర్చులు: 175%; పన్ను ముందు లాభం: 150%;)

13. క్రింది వివరాల నుండి, కవితా కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ వేలల్లో		
	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	100	125	150
ఇతర ఆదాయం	20	25	30
ఖర్చులు	100	120	80
ఆదాయ పన్ను	30%	30%	30%

(సమాధానం: 2016-17: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం: 125%; ఇతర ఆదాయం: 125%; మొత్తం ఆదాయం: 125%; ఖర్చులు: 120%; పన్ను ముందు లాభం: 150%; పన్ను: 150% ; పన్ను తర్వాత లాభం: 150%; 2017-18: కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం: 150%; ఇతర ఆదాయం: 150% ; మొత్తం ఆదాయం: 150%; ఖర్చులు: 80% పన్ను ముందు లాభం: 500%; పన్ను: 500% ; పన్ను తర్వాత లాభం: 500%;)

14. క్రింది వివరాల నుండి, కుమార్ కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ వేలల్లో		
	2015-16	2016-17	2017-18
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	300	270	150
ఇతర ఆదాయం	50	80	60
ఖర్చులు	250	200	125
ఆదాయ పన్ను %	40	40	40

(సమాధానం: 2016-17: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం: 90%; ఇతర ఆదాయం: 160%; మొత్తం ఆదాయం: 100%; ఖర్చులు: 80%; పన్ను ముందు లాభం: 150%; పన్ను: 150%; పన్ను తర్వాత లాభం: 150%; 2017-18: అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం: 50%; ఇతర ఆదాయం: 120%; మొత్తం ఆదాయం: 60%; ఖర్చులు: 50%; పన్ను ముందు లాభం: 85%; పన్ను: 85%; పన్ను తర్వాత లాభం: 85%;)

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 290 10-03-2022 15:45:48

15. క్రింది వివరాల నుండి, అను కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ వేలల్లో		
	1వ సం॥	2వ సం॥	3వ సం॥
I ఈక్విటీ మరియు అప్పులు			
వాటాదారుల నిధులు	500	550	600
దీర్ఘకాలిక అప్పులు	200	250	240
ప్రస్తుత అప్పులు	100	80	120
మొత్తం	800	880	960
II ఆస్తులు			
దీర్ఘకాలిక ఆస్తులు	600	720	780
చరాస్తులు	200	160	180
మొత్తం	800	880	960

(సమాధానం: సంవత్సరం 2 : వాటాదారుల నిధి: 110%; దీర్ఘకాలిక అప్పులు : 125%; ప్రస్తుత అప్పులు : 80%; మొత్తం ఈక్విటీ మరియు అప్పులు : 110%; దీర్ఘకాలిక ఆస్తులు: 120%; ప్రస్తుత ఆస్తులు: 80%; మొత్తం ఆస్తులు: 110%; సంవత్సరం 3: వాటాదారుల నిధి: 120%; దీర్ఘకాలిక అప్పులు : 120%; ప్రస్తుత అప్పులు : 120%; మొత్తం ఈక్విటీ మరియు అప్పులు : 120%; దీర్ఘకాలిక ఆస్తులు : 130%; ప్రస్తుత ఆస్తులు: 90%; మొత్తం ఆస్తులు: 120%;)

16. క్రింది వివరాల నుండి, బాబు కంపెనీ లిమిటెడ్ యొక్క ధోరణి శాతాలను లెక్కించండి.

వివరాలు	₹ వేలల్లో		
	1వ సం॥	2వ సం॥	3వ సం॥
I ఈక్విటీ మరియు అప్పులు			
1. వాటాదారుల నిధి			
ఎ) వాటా మూలధనం	100	127	106
బి) రిజర్వులు మరియు మిగులు	30	30	45
2. దీర్ఘకాలిక అప్పులు			
దీర్ఘకాలిక రుణాలు	70	77	84
3. ప్రస్తుత అప్పులు			
వాణిజ్య చెల్లింపులు	20	30	40
మొత్తం	220	264	275
II ఆస్తులు			
1. దీర్ఘకాలిక ఆస్తులు			
ఎ) స్థిరాస్తులు	100	118	103
బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	40	50	60
2. చరాస్తులు			
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	60	66	72
నగదు లేదా నగదుకు సమానమ్మెనవి	20	30	40
మొత్తం	220	264	275

(సమాధానం: సంవత్సరం 2: వాటా మూలధనం: 127%; రిజర్వులు మరియు మిగులు: 100%; దీర్ఘకాలిక అప్పులు: 110%; ప్రస్తుత అప్పులు: 150%; మొత్తం ఈక్విటీ మరియు అప్పులు: 120%;

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 291 10-03-2022 15:45:48

స్థిర ఆస్తులు: 118%; దీర్ఘకాలిక పెట్టుబడులు: 125%; సరకు నిల్వ(ఇన్వెంటరీలు): 110%;
నగదు లేదా నగదుకు సమానమైనవి: 150%; మొత్తం ఆస్తులు: 120%;
సంవత్సరం 3: వాటా మూలధనం: 106%; రిజర్వులు మరియు మిగులు: 150% ; దీర్ఘకాలిక అప్పులు: 120%;
ప్రస్తుత అప్పులు : 200%; మొత్తం ఈక్విటీ మరియు అప్పులు: 125%; స్థిర ఆస్తులు: 103%;
దీర్ఘకాలిక పెట్టుబడులు: 150%; సరకు నిల్వ (ఇన్వెంటరీలు): 120%;
నగదు లేదా నగదుకు సమానమైనవి: 200%; మొత్తం ఆస్తులు: 125%;)

సందర్భ పరిశీలన

రవి మరియు రహీమ్ ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు మరియు అమ్మకం భాగస్వామ్య వ్యాపారాన్ని ప్రారంభించారు. వారి వ్యాపారం విజయవంతమైంది. వారు తమ వ్యాపారాన్ని విస్తరించాలను కొన్నారు . కానీ, అలా చేయడానికి వారికి తగినంత డబ్బు లేదు. కాబట్టి వారు తమ వ్యాపారాన్ని కంపెనీగా మార్చి రవి మరియు రహీమ్ కంపెనీ లిమిటెడ్ గా నమోదు చేసుకున్నారు. మొదటి రెండేళ్ళలో, వారు చట్టపరమైన లాంఛనాలు, సిబ్బంది ఎంపిక మరియు అనేక అకౌంటింగ్ రికార్డుల నిర్వహణలో బిజీగా ఉన్నారు. కంపెనీల చట్టం, 2013 సూచించిన విధంగా వారు ఆర్థిక నివేదికలను తయారుచేశారు. ఐదేళ్ల తరువాత, వ్యాపారం బాగా జరుగుతుందో లేదో తెలుసుకోవాలనే ఆతృతలో ఉన్నారు. వారు తమ వ్యాపార ఫలితాలను సొంత వ్యాపారంతో పోల్చారు. ఇప్పుడు, ఈ క్రింది వాటిని చర్చించండి:

- రవి మరియు రహీమ్ కంపెనీ లిమిటెడ్ ఆర్థిక నివేదికలను అంచనా వేయడానికి ఎవరు ఆసక్తి చూపుతారు మరియు ఎందుకు?
- కంపెనీల చట్టం, 2013 ప్రకారం రవి మరియు రహీమ్ కంపెనీ లిమిటెడ్ ఆర్థిక నివేదికల తయారీలో ఎందుకు పాటించాల్సిన అవసరం ఉంది?
- రవి మరియు రహీమ్ కంపెనీ లిమిటెడ్ తన ఆర్థిక నివేదికలను సమీక్షించడానికి కొన్ని సాధనాలను సిఫారసు చేయండి.
- రవి మరియు రహీమ్ కంపెనీ లిమిటెడ్ మూడేళ్ళకు సమాచారాన్ని పోల్చడానికి మరియు విశ్లేషించడానికి ఉత్తమ సాధనం ఏమిటి?
- రవి మరియు రహీమ్ కంపెనీ లిమిటెడ్ తమ ఉద్యోగులు నైపుణ్యం మరియు ప్రేరణ కలిగి ఉన్నారో లేదో తెలుసుకోవాలనుకుంటున్నారు. దాని ఆర్థిక నివేదికల నుండి దీనిని విశ్లేషించడం సాధ్యమేనా?
- రవి మరియు రహీమ్ కంపెనీ లిమిటెడ్ వారి వ్యాపార ఫలితాలను సొంత వ్యాపారి యొక్క వ్యాపార ఫలితాలతో పోల్చడానికి వారు తీసుకున్న నిర్ణయం గురించి మీరు ఆలోచించారా? ఇది న్యాయమైన ఫలితాన్ని ఇస్తుందా?

మరింత అన్వేషించడానికి

ఆర్థిక నివేదికలలోని అనేక మొత్తాలను సాధారణ శీర్షిక క్రింద ఏకీకృతం చేయడం మరియు ఆర్థిక నివేదికలను విశ్లేషించడం సాధ్యమేనా?

పరిశీలనా గ్రంథాలు :

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. S.N. Maheswari, Mangement Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. Dalston L Cecil and Jenitra L Merwin, Management Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.
4. Accounting, Intermediate Course, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

12th-Accountancy-Unit-08_Telugu Medium.indd 292 10-03-2022 15:45:48

యూనిట్

9

నిష్పత్తి విశ్లేషణ

RATIO ANALYSIS

విషయ సూచిక

9.1. పరిచయం

9.2. అకౌంటింగ్ నిష్పత్తుల అర్థం

9.3. నిష్పత్తి విశ్లేషణ యొక్క అర్థం మరియు నిర్వచనం

9.4. నిష్పత్తి విశ్లేషణ యొక్క లక్ష్యాలు

9.5. నిష్పత్తుల వర్గీకరణ

9.6. నిష్పత్తుల లెక్కింపు

9.7. నిష్పత్తి విశ్లేషణ యొక్క ప్రయోజనాలు

9.8. నిష్పత్తి విశ్లేషణ యొక్క పరిమితులు

గుర్తుచేసుకోవలసిన అంశాలు

నిష్పత్తి విశ్లేషణ నేర్చుకునే ముందు మీరు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి:

- లాభనష్టాల నివేదిక
- ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)
- స్థూల లాభం
- నికర లాభం
- అమ్మిన వస్తువుల సరుకు విలువ

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- అకౌంటింగ్ నిష్పత్తుల అర్థం మరియు వర్గీకరణను అర్థం చేసుకోవడం.
- వివిధ నిష్పత్తులను లెక్కించడం.

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- నిష్పత్తి
- నిష్పత్తి విశ్లేషణ
- ద్రవ్యత్వపు నిష్పత్తులు
- దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత నిష్పత్తులు
- లాభదాయక నిష్పత్తులు
- టర్నోవర్ నిష్పత్తులు
- వాటాదారుల నిధులు

GH5VW

9.1 పరిచయం (Introduction)



విద్యార్థుల కార్యాచరణ 9.1

క్రింది నివేదిక చదవండి.

ఒక సొంత వ్యాపారి తన వ్యాపారం నుండి సంవత్సరానికి. ₹1,00,000 లాభం పొందుతాడు.

- ఈ లాభం ఎక్కువగా ఉందా? కారణాలు చెప్పండి.
- పై సమాచారం మరింత లాభదాయకంగా ఉందో లేదో చెప్పడానికి సరిపోతుందని మీరు అనుకుంటున్నారా?
- వ్యాపారి వ్యాపార కార్యకలాపాలు మెరుగ్గా ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి మీకు ఇంకా ఏ సమాచారం అవసరం?

పై వివరాలను ఆలోచించి తరగతిలో చర్చించండి.

ఆర్థిక విశ్లేషణ ద్వారా వ్యాపార సంస్థల యొక్క ఆర్థిక స్థితి మరియు నిర్వహణ పని తీరును నిర్ణయించవచ్చు. ఆర్థిక నివేదికల విశ్లేషణలో ఆర్థిక నివేదికలలోని వివరాలను పరిశీలించడం మరియు తార్కిక నిర్ణయాలు తీసుకోవడం ఉంటుంది. ఆర్థిక విశ్లేషణకు సాధారణ పరిమాణ నివేదిక, తులనాత్మక (పోలిక) నివేదిక, నిష్పత్తి విశ్లేషణ, నగదు ప్రవాహ నివేదిక వంటి వివిధ సాధనాలను ఉపయోగిస్తారు. నిష్పత్తి విశ్లేషణ చాలా ముఖ్యమైన ఆర్థిక విశ్లేషణ సాధనాల్లో ఒకటి. నిష్పత్తి విశ్లేషణలో ఆర్థిక నివేదికలను విశ్లేషించడానికి వివిధ నిష్పత్తులను లెక్కించడం జరుగుతుంది. వ్యాపార సంస్థ పని తీరును కొలవడానికి ఇది ఒక ముఖ్యమైన మరియు శక్తివంతమైన సాధనం.

9.2. అకౌంటింగ్ నిష్పత్తుల అర్థం (Meaning of accounting ratios)

నిష్పత్తి అనేది రెండు సంబంధిత అంశాల లేదా పరస్పర ఆధారిత అంశాల మధ్య సంబంధమును గణిత రూపంలో తెలియజేస్తుంది. ఇది రెండు అంశాల మధ్య సంఖ్యాపరంగా లేదా పరిమాణాత్మక సంబంధాన్ని సూచిస్తుంది. ఇది ఒక అంశాన్ని మరొక సంబంధిత అంశంతో విభజించడం ద్వారా లెక్కించబడుతుంది. అకౌంటింగ్ సమాచారం ఆధారంగా నిష్పత్తులను లెక్కించినప్పుడు, వాటిని 'అకౌంటింగ్ నిష్పత్తులు' అంటారు.

అకౌంటింగ్ నిష్పత్తులు ఈ క్రింది రూపాల్లో ఏదేని రూపంలో వ్యక్తీకరించవచ్చు:

(i) **స్వచ్ఛమైన (Pure)**: దీనిలో, నిష్పత్తిని సంఖ్య ఇంకొక సంఖ్యలో ఎంత భాగమో తెలియజేస్తుంది. ఉదాహరణకు, 2 లేదా 2:1.

(ii) **శాతం (Percentage)**: దీనిలో, నిష్పత్తిని శాతం రూపంలో తెలియజేస్తుంది. ఉదాహరణకు, 25%.

(iii) రెట్లు (**Times**): దీనిలో, నిష్పత్తి ఒక నిర్దిష్ట మొత్తంలో ఎన్ని రెట్లు అని సూచిస్తుంది. ఉదాహరణ 4 రెట్లు

9.3. నిష్పత్తి విశ్లేషణ యొక్క అర్థం మరియు నిర్వచనం (Meaning and definition of ratio analysis)

నిష్పత్తి విశ్లేషణ అనేది ఒక సాధనం, ఇది వివిధ నిష్పత్తులను లెక్కించడం ద్వారా ఆర్థిక నివేదికలను విశ్లేషిస్తుంది. దీనిలో, వివిధ నిష్పత్తుల లెక్కింపు మరియు విశ్లేషణ ఆధారంగా ఫలితాలు నిర్ణయించబడతాయి.

మైయర్స్ ప్రకారం, నిష్పత్తి విశ్లేషణ అనేది "వ్యాపారంలో వివిధ ఆర్థిక కారకాల మధ్య సంబంధ విశ్లేషణ".

9.4. నిష్పత్తి విశ్లేషణ యొక్క లక్ష్యాలు (Objectives of ratio analysis)

నిష్పత్తి విశ్లేషణ యొక్క లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి:

(i) అకౌంటింగ్ మొత్తాలను సంగ్రహించడం
(ii) ఆర్థిక నివేదికల విశ్లేషణను సులభతరం చేయడం
(iii) వ్యాపారం యొక్క నిర్వహణ సామర్థ్యాన్ని విశ్లేషించడం
(iv) బడ్జెట్ తయారీ మరియు అంచనా వేయడంలో సహాయపడడం
(v) సంస్థ లోపలి బడ్జట్ తయారీ మరియు సంస్థల మధ్య కార్యకలాపాలను పోల్చడం


9.5. నిష్పత్తుల వర్గీకరణ (Classification of ratios)

నిష్పత్తులను రెండు వర్గాలుగా వర్గీకరించవచ్చు.

(i) సాంప్రదాయ వర్గీకరణ
(ii) క్రియాత్మక వర్గీకరణ

9.5.1. సాంప్రదాయ వర్గీకరణ (Traditional Classification)

నిష్పత్తుల సాంప్రదాయ వర్గీకరణ నిష్పత్తులను లెక్కించే ఆర్థిక నివేదికల ఆధారంగా జరుగుతుంది. సాంప్రదాయ వర్గీకరణ ప్రకారం, నిష్పత్తులు ఇలా వర్గీకరిస్తారు: (i) ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) నిష్పత్తులు, (ii) ఆదాయ నివేదిక నిష్పత్తులు మరియు (iii) నివేదికల మధ్య నిష్పత్తులు.



పటము 9.1 నిష్పత్తుల సాంప్రదాయ వర్గీకరణ

పటము 9.1 సాంప్రదాయ వర్గీకరణ ప్రకారం నిష్పత్తుల యొక్క కొన్ని ఉదాహరణలు ఇస్తుంది:

(i) ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) నిష్పత్తి (Balance sheet ratio)

నిష్పత్తిలోని రెండు అంశాలు ఆస్తి అప్పుల పట్టి నుండి తీసుకుంటే, అది ఆస్తి అప్పుల పట్టి నిష్పత్తిగా అవుతుంది.

(ii) ఆదాయ నివేదిక నిష్పత్తి (Income statement ratio)

నిష్పత్తిలోని రెండు అంశాలు ఆదాయ నివేదిక నుండి తీసుకుంటే, అది ఆదాయ నివేదిక నిష్పత్తి అవుతుంది.

(iii) నివేదికల మధ్య నిష్పతి (Inter statement ratio)


ఒక నిష్పత్తిని ఆదాయ నివేదిక నుండి ఒక అంశంతో మరియు ఆస్తి అప్పుల పట్టి నుండి మరొక అంశంతో లెక్కించినట్లయితే, దానిని నివేదికల మధ్య నిష్పత్తి అంటారు.

9.5.2. క్రియాత్మక వర్గీకరణ (Functional classification)

క్రియాత్మక వర్గీకరణ, నిష్పత్తులను లెక్కించబడవలసిన ప్రయోజనం ఆధారంగా వర్గీకరించబడతాయి మరియు ఇది సాధారణంగా ఉపయోగించే వర్గీకరణ. క్రియాత్మక వర్గీకరణ నిష్పత్తులు క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

(i) ద్రవ్యత్వపు నిష్పత్తులు
(ii) దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత నిష్పత్తులు
(iii) టర్నోవర్ నిష్పత్తులు
(iv) లాభదాయక నిష్పత్తులు

పటము 9.2 క్రియాత్మక వర్గీకరణ ప్రకారం నిష్పత్తుల యొక్క కొన్ని ఉదాహరణలు ఇస్తుంది.



పటము 9.2 నిష్పత్తుల క్రియాత్మక వర్గీకరణ

9.6 నిష్పత్తుల లెక్కింపు (Computation of ratios)

9.6.1 ద్రవ్యత్వపు నిష్పత్తులు (Liquidity ratios)

ద్రవ్యత్వపు అనేది సులభంగా నగదుగా మార్చగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. ద్రవ్యత్వపు నిష్పత్తులు వ్యాపార సంస్థ స్వల్పకాలిక అప్పులను తీర్చగల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి సహాయపడతాయి. దీర్ఘకాలిక ఆస్తులతో (స్థిరాస్తులు) పోల్చినప్పుడు స్వల్పకాలిక ఆస్తులు (ప్రస్తుత ఆస్తులు) ఎక్కువ ద్రవ్యంగా ఉంటాయి. ద్రవ్యత్వపు నిష్పత్తులను స్వల్పకాలిక ఆర్థిక స్థోమత నిష్పత్తులు అని కూడా అంటారు.

ద్రవ్యత్వపు నిష్పత్తులు రెండు నిష్పత్తులు. (i) ప్రస్తుత నిష్పత్తి మరియు (ii) శీఘ్ర నిష్పత్తి.

(i) ప్రస్తుత నిష్పత్తి (Current ratio)

ప్రస్తుత నిష్పత్తి ఒక వ్యాపార సంస్థ యొక్క ప్రస్తుత ఆస్తులు మరియు ప్రస్తుత అప్పుల మధ్య నిష్పత్తి. ప్రస్తుత ఆస్తులను ప్రస్తుత అప్పులతో విభజించడం ద్వారా దీనిని లెక్కిస్తారు. ప్రస్తుత నిష్పత్తి ఒక వ్యాపారం సంస్థ చెల్లించాల్సిన ప్రస్తుత అప్పులను తీర్చగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు:

ప్రస్తుత నిష్పత్తి = ప్రస్తుత ఆస్తులు / ప్రస్తుత అప్పులు

ప్రస్తుత ఆస్తులు	ప్రస్తుత అప్పులు
ప్రస్తుత ఆస్తులు నగదు రూపంలో లేదా నగదుకు సమానమైన ఆస్తులు లేదా సులభంగా నగదుగా మార్చవచ్చు లేదా స్వల్పకాలంలో నగదుగా లేదా నగదుకు సమానంగా మార్చవచ్చు. అంటే, ఇది ఒక సంవత్సరంలో లేదా ఆపరేటింగ్ చక్రం వ్యవధిలో నగదుగా మార్చవచ్చు.	ప్రస్తుత అప్పులు తక్కువ వ్యవధిలో తిరిగి చెల్లించగల అప్పులు. అనగా, ఒక సంవత్సరంలోపు లేదా ఆపరేటింగ్ చక్రం వ్యవధిలో చెల్లించాలి.
ప్రస్తుత ఆస్తులు : (i) ప్రస్తుత పెట్టుబడులు (ii) సరకు నిల్వ (స్టాక్) (iii) వాణిజ్య వసూలు (వసూలు బిల్లులు మరియు వివిధ రుణగ్రస్తులు సంశయాత్మక బాకీల నిధి తీసివేయగా వచ్చిన మొత్తం) (iv) నగదు మరియు నగదుకు సమానమైనవి (చేతిలో నగదు, బ్యాంకు వద్ద నగదు మొదలైనవి) (v) స్వల్పకాలిక రుణాలు మరియు అడ్వాన్స్‌లు (vi) ఇతర ప్రస్తుత ఆస్తులు (ముందుగా చెల్లించిన ఖర్చులు, సంపాదించిన ఆదాయం మొదలైనవి)	**ప్రస్తుత అప్పులు:** (i) స్వల్పకాలిక రుణాలు (ii) వాణిజ్య చెల్లింపులు (చెల్లించవలసిన బిల్లులు మరియు రుణదాతలు) (iii) ఇతర ప్రస్తుత అప్పులు (చెల్లించాల్సిన ఖర్చులు, ముందుగా వచ్చిన ఆదాయం మొదలైనవి) (iv) స్వల్పకాలిక నిధులు

ప్రస్తుత నిష్పత్తి ఎక్కువగా ఉంటే, ద్రవ్య పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లే ఎందుకంటే సంస్థ తన ప్రస్తుత అప్పులను చెల్లించడానికి మెరుగైన స్థితిలో ఉంటుంది. అయినప్పటికీ ఈ నిష్పత్తి చాలా ఎక్కువ ఉంటే నిర్వహణ యొక్క అసమర్థ పెట్టుబడి విధానాలను సూచిస్తుంది.



ఆపరేటింగ్ చక్రం అనే ప్రక్రియ ఒక ఆస్తి కొనుగోలు నుండి ఆ ఆస్తిని నగదు లేదా నగదుకు సమానమైనదిగా మార్చడం వరకు గల కాలాన్ని సూచిస్తుంది.

ఉదాహరణ 1

క్రింది వివరాల నుండి ప్రస్తుత నిష్పత్తిని కనుగొనండి.

వివరాలు	₹	వివరాలు	₹
ప్రస్తుత పెట్టుబడులు	80,000	వాణిజ్య రుణదాతలు	1,60,000
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	1,60,000	చెల్లింపు బిల్లులు	1,00,000
వాణిజ్య రాబడులు	4,00,000	చెల్లించవలసిన ఖర్చులు	1,40,000
నగదు లేదా నగదుకు సమానమైనవి	1,20,000		
ముందుగా చెల్లించిన ఖర్చులు	40,000		

జవాబు

$$\text{ప్రస్తుత నిష్పత్తి} = \frac{\text{ప్రస్తుత ఆస్తులు}}{\text{ప్రస్తుత అప్పులు}} = \frac{8,00,000}{4,00,000} = 2:1$$

ప్రస్తుత ఆస్తులు = ప్రస్తుత పెట్టుబడులు + సరకునిల్వ + వాణిజ్య రాబడులు
+ నగదు మరియు నగదుకు సమానమైనవి + ముందుగా చెల్లించిన ఖర్చులు
= 80,000 + 1,60,000 + 4,00,000 + 1,20,000 + 40,000 = ₹ 8,00,000

ప్రస్తుత అప్పులు = వాణిజ్య రుణదాతలు +చెల్లింపు బిల్లులు + చెల్లించాల్సిన ఖర్చులు
= 1,60,000 + 1,00,000 + 1,40,000 = ₹ 4,00,000

(ii) శీఘ్ర నిష్పత్తి (Quick ratio)

శీఘ్ర నిష్పత్తి ప్రస్తుత అప్పులకు శీఘ్ర ఆస్తుల మధ్య సంబంధాన్ని ఈ నిష్పత్తి తెలియజేస్తుంది. ఇది ఒక వ్యాపార సంస్థ దాని ప్రస్తుత అప్పులను చెల్లించాల్సిన స్థితిలో ఉందో లేదో సూచిస్తుంది. శీఘ్ర ఆస్తులు సరకు నిల్వ మరియు ముందుగా చెల్లించిన ఖర్చులు పోను మిగిలిన ప్రస్తుత ఆస్తులు. దీనిని ద్రవ్య నిష్పత్తి లేదా ఆమ్ల పరీక్ష నిష్పత్తి అని కూడా అంటారు. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు:

శీఘ్ర నిష్పత్తి = శీఘ్ర ఆస్తులు / ప్రస్తుత అప్పులు

శీఘ్ర ఆస్తులు = ప్రస్తుత ఆస్తులు – సరకు నిల్వ (ఇన్వెంటరీలు) – ముందుగా చెల్లించిన ఖర్చులు

శీఘ్ర నిష్పత్తి అధికంగా ఉంటే, సంస్థ యొక్క స్వల్పకాలిక ఆర్థిక స్థితి మెరుగ్గా ఉన్నట్లు



సరకు నిల్వ (ఇన్వెంటరీల)ను ద్రవ ఆస్తిగా పరిగణించరు. ఎందుకంటే సరకు నిల్వను విక్రయించి నగదుగా మార్చడానికి కొంత సమయం పడుతుంది. అదేవిధంగా, ముందుగా చెల్లించిన ఖర్చులు ద్రవ్య ఆస్తులుగా పరిగణించబడవు. ఎందుకంటే అవి నిర్ణీత తేదీకి ముందుగా చెల్లించిన ఖర్చులు. వీటిని నగదుగా మార్చలేము మరియు దాని నుండి ప్రయోజనం మాత్రమే పొందవచ్చు. అందువల్ల వాటిని ద్రవ్య ఆస్తులుగా పరిగణించరు.



సాధారణంగా, 2:1 సరియైన ప్రస్తుత నిష్పత్తిగా పరిగణించబడుతుంది; 1:1 సరియైన శీఘ్ర నిష్పత్తిగా పరిగణించబడుతుంది. అయితే, ఇది వ్యాపారానికి వ్యాపారానికి మరియు పరిశ్రమ పరిశ్రమకు మారుతూ ఉంటుంది.

ఉదాహరణ 2

క్రింద ఇచ్చిన వివరాల నుండి అనంత్ నిర్మాణాల కంపెనీ లిమిటెడ్ యొక్క శీఘ్ర నిష్పత్తిని లెక్కించండి.

వివరాలు	₹
మొత్తం ప్రస్తుత అప్పులు	1,00,000
మొత్తం ప్రస్తుత ఆస్తులు	2,50,000
సరకు నిల్వ (ఇన్వెంటరీ)	50,000
ముందుగా చెల్లించిన ఖర్చులు	15,000

జవాబు

$$\text{శీఘ్ర నిష్పత్తి} = \frac{\text{శీఘ్ర ఆస్తులు}}{\text{ప్రస్తుత అప్పులు}} = \frac{1,85,000}{1,00,000} = 1.85:1$$

శీఘ్ర ఆస్తులు = ప్రస్తుత ఆస్తులు – సరకునిల్వ – ముందుగా చెల్లించిన ఖర్చులు
= 2,50,000 – 50,000 – 15,000
= ₹ 1,85,000

ఉదాహరణ 3

2019 మార్చి 31 నాటికి మహేష్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆస్తి అప్పుల పట్టి ఈ క్రింది విధంగా ఉంది:

వివరాలు	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
ఈక్విటీ వాటా మూలధనం	2,00,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు	50,000
3. ప్రస్తుత అప్పులు	
(అ) స్వల్పకాలిక రుణాలు	17,000
(ఆ) వాణిజ్య చెల్లింపులు	25,000
(ఇ) ఇతర ప్రస్తుత అప్పులు	
చెల్లించవలసిన ఖర్చులు	3,000
(ఈ) స్వల్పకాలిక కేటాయింపులు	5,000
మొత్తం	**3,00,000**

II ఆస్తులు	₹
1. దీర్ఘకాలిక ఆస్తుల	
స్థిరాస్తులు	
(అ) కంటికి కనబడే ఆస్తులు	1,50,000
2. ప్రస్తుత ఆస్తులు	
(అ) సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	45,000
(ఆ) వాణిజ్య రాబడులు	70,000
(ఇ) నగదు మరియు నగదుకు సమానమైనవి	30,000
(ఈ) ఇతర ప్రస్తుత ఆస్తులు ముందుగా చెల్లించిన ఖర్చులు	5,000
మొత్తం	**3,00,000**

(i) ప్రస్తుత నిష్పతి (ii) శీఘ్ర నిష్పత్తిని లెక్కించండి

జవాబు

$$\text{(i) ప్రస్తుత నిష్పత్తి} = \frac{\text{ప్రస్తుత ఆస్తులు}}{\text{ప్రస్తుత అప్పులు}} = \frac{1,50,000}{50,000} = 3:1$$

ప్రస్తుత ఆస్తులు = సరకు నిల్వ + వాణిజ్య రాబడులు + నగదు మరియు నగదుకు సమానమైన + ముందుగా చెల్లించిన ఖర్చులు

= 45,000 + 70,000 + 30,000 + 5,000 = ₹ 1,50,000

ప్రస్తుత అప్పులు = స్వల్పకాలిక రుణాలు + వాణిజ్య చెల్లింపులు + చెల్లించ వలసిన ఖర్చులు + స్వల్పకాలిక కేటాయింపులు

= 17,000 + 25,000 + 3,000 + 5,000 = ₹ 50,000

$$\text{(ii) శీఘ్ర నిష్పత్తి} = \frac{\text{శీఘ్ర ఆస్తులు}}{\text{ప్రస్తుత అప్పులు}} = \frac{1,00,000}{50,000} = 2:1$$

శీఘ్ర ఆస్తులు = మొత్తం ప్రస్తుత ఆస్తులు – సరకునిల్వ – ముందుగా చెల్లించిన ఖర్చులు

= 1,50,000 – 45,000 – 5,000 = ₹ 1,00,000

విద్యార్థుల కార్యాచరణ 9.2

ఒక నిర్దిష్ట తేదీ నాటికి ప్రస్తుత ఆస్తులు మరియు ప్రస్తుత అప్పులపై ఐదు ఒకేలాంటి సొంత వ్యాపార సంస్థల నుండి సమాచారాన్ని సేకరించండి. ద్రవ్యత్వపు నిష్పత్తులను లెక్కించండి మరియు వాటి ద్రవ్యత్వపు స్థానాన్ని సరిపోల్చండి.

9.6.2. దీర్ఘకాలిక ఆర్థికస్తోమత నిష్పత్తులు (Long term solvency ratios)

దీర్ఘకాలిక ఆర్థికస్తోమత నిష్పత్తులు అంటే ఒక సంస్థ తన దీర్ఘకాలిక అప్పులను చెల్లించే సామర్థ్యం. దీర్ఘకాలిక ఆర్థికస్తోమత నిష్పత్తులు వ్యాపార సంస్థ యొక్క అప్పులను దీర్ఘకాలంలో తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిర్ణయించడంలో సహాయపడతాయి. వ్యాపార సంస్థ యొక్క దీర్ఘకాలిక ఆర్థికస్తోమతను అంచనా వేయడానికి క్రింది నిష్పత్తులను సాధారణంగా లెక్కిస్తారు:

(i) రుణ ఈక్విటీ నిష్పత్తి (ii) యాజమాన్య నిష్పత్తి (iii) మూలధన గేరింగ్ నిష్పత్తి

(i) రుణ ఈక్విటీ నిష్పత్తి (Debt equity ratio)

వ్యాపార సంస్థ యొక్క దీర్ఘకాలిక అప్పు తీర్చే సామర్థ్యాన్ని అంచనా వేయడానికి రుణ ఈక్విటీ నిష్పత్తి లెక్కిస్తారు. రుణ ఈక్విటీ నిష్పత్తి దీర్ఘకాలిక అప్పు మరియు వాటాదారుల నిధుల మధ్య సంబంధాన్ని వెల్లడిస్తుంది. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు:

$$\text{రుణ ఈక్విటీ నిష్పత్తి} = \frac{\text{దీర్ఘకాలిక అప్పులు}}{\text{వాటాదారుల నిధులు}}$$

దీర్ఘకాలిక అప్పులు	వాటాదారుల నిధులు
దీర్ఘకాలిక అప్పులు బాండ్లు, రుణపత్రాలు, (డిబెంచర్లు) మరియు ఇతరదీర్ఘకాలిక అప్పులు ఉన్నాయి.	వాటాదారుల నిధులు = ఈక్విటీ వాటా మూలధనం + ఆధిక్యపు వాటా మూలధనం + రిజర్వులు మరియు మిగులు



- లాభం మరియు నష్టం యొక్క నివేదికలలో డెబిట్ బ్యాలెన్స్ రిజర్వులు మరియు మిగులు శీర్షిక క్రింద ప్రతికూల మొత్తంగా చూపబడుతుంది.
- వాటాదారుల నిధులను ఈ క్రింది విధంగా లెక్కించవచ్చు:

వాటాదారుల నిధులు = మొత్తం ఆస్తులు – దీర్ఘకాలిక అప్పులు – ప్రస్తుత అప్పులు

సాధారణంగా, రుణ ఈక్విటీ నిష్పత్తి తక్కువగా ఉన్నప్పుడు దీర్ఘకాలిక రుణదాతలు రిస్క్ అవకాశం తక్కువ. అధిక నిష్పత్తి అధిక రిస్క్ సూచిస్తుంది. ఎందుకంటే వ్యాపార సంస్థ బయటివారికి అప్పులు చెల్లించడం కష్టంగా ఉంటుంది.



సాధారణంగా, 1:1 యొక్క రుణ ఈక్విటీ నిష్పత్తి సంతృప్తికరంగా పరిగణించబడుతుంది. అయితే, ఇది వ్యాపారానికి, వ్యాపారానికి, పరిశ్రమకు పరిశ్రమకు మారుతూ ఉంటుంది.

ఉదాహరణ 4

క్రింది వివరాల నుండి, రుణ ఈక్విటీ నిష్పత్తిని లెక్కించండి:

31.03.2018 నాటికి ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) (సంగ్రహించినది)

వివరాలు	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(అ) వాటా మూలధనం	
ఈక్విటీ వాటా మూలధనం	1,00,000
(ఆ) రిజర్వులు మరియు మిగులు	60,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు (డిబెంచర్లు)	80,000
3. ప్రస్తుత అప్పులు	
(అ) వాణిజ్య చెల్లింపులు	50,000
(ఆ) ఇతర ప్రస్తుత అప్పులు	
చెల్లించవలసిన ఖర్చులు	30,000
మొత్తం	**3,20,000**

జవాబు

$$\text{రుణ ఈక్విటీ నిష్పత్తి} = \frac{\text{దీర్ఘకాలిక అప్పులు}}{\text{వాటాదారుల నిధులు}} = \frac{80,000}{1,60,000} = 0.5:1$$

దీర్ఘకాలిక అప్పులు = రుణపత్రాలు (డిబెంచర్లు) = ₹ 80,000
వాటాదారుల నిధులు = ఈక్విటీ వాటా మూలధనం + రిజర్వులు మరియు మిగులు
= 1,00,000 + 60,000 = ₹ 1,60,000

(ii) యాజమాన్య నిష్పత్తి (Proprietary ratio)

యాజమాన్య నిష్పత్తి మొత్తం ఆస్తులు వాటాదారుల నిధులు ఏ అనుపాతంలో ఉందో ఈ నిష్పత్తి తెలియజేస్తుంది. యజమాని నిష్పత్తి వాటాదారుల నిధుల నుండి ఎంత మొత్తం ఆస్తులలో పెట్టుబడి పెట్టారో తెలుపుతుంది. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు :

$$\text{యాజమాన్య నిష్పత్తి} = \frac{\text{వాటాదారుల నిధులు}}{\text{మొత్తం ఆస్తులు}}$$

యాజమాన్య నిష్పత్తి ఎక్కువగా ఉంటే, అప్పు ఇచ్చేవారికి మరియు రుణదాతలకు సంతృప్తి ఎక్కువ, ఎందుకంటే నిధుల సేకరణకు సంస్థ బాహ్య ఆర్థిక వనరులపై తక్కువగా ఆధారపడి ఉంది.

ఉదాహరణ 5

పయనీర్ కంపెనీ లిమిటెడ్ యొక్క కింది ఆస్తి అప్పుల పట్టి నుండి యాజమాన్య నిష్పత్తిని లెక్కించండి:

31.3.2019 నాటికి పయనీర్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆస్తి అప్పుల పట్టి

వివరాలు	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(అ) వాటా మూలధనం	
(i) ఈక్విటీ వాటా మూలధనం	1,00,000
(ii) ఆధిక్యపు వాటా మూలధనం	75,000
(ఆ) రిజర్వులు మరియు మిగులు	25,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు	-
3. ప్రస్తుత అప్పులు	
వాణిజ్య చెల్లింపులు	2,00,000
మొత్తం	**4,00,000**
II ఆస్తులు	
1. దీర్ఘకాలిక ఆస్తులు	
(అ) స్థిరాస్తులు	2,75,000
(ఆ) దీర్ఘకాలిక పెట్టుబడులు	50,000
2. ప్రస్తుత ఆస్తులు	
నగదు మరియు నగదుకు సమానమైనవి	75,000
మొత్తం	**4,00,000**

జవాబు

$$\text{యాజమాన్య నిష్పత్తి} = \frac{\text{వాటాదారుల నిధులు}}{\text{మొత్తం ఆస్తులు}} = \frac{2,00,000}{4,00,000} = 0.5:1$$

వాటాదారుల నిధులు = ఈక్విటీ వాటా మూలధనం + ఆధిక్యపు వాటా మూలధనం + రిజర్వులు మరియు మిగులు
= 1,00,000 + 75,000 + 25,000
= ₹ 2,00,000

(iii) మూలధన గేరింగ్ నిష్పత్తి (Capital gearing ratio)

మూలధన గేరింగ్ నిష్పత్తి ఈక్విటీ వాటాదారుల నిధులకు స్థిర ఆదాయాన్ని కలిగి ఉన్న నిధుల మధ్య గల అనుపాతాన్ని తెలియజేస్తుంది. స్థిర ఆదాయం సంపాదించే నిధులు, స్థిర వడ్డీ మరియు స్థిర డివిడెండ్ సంపాదించే నిధులు ఉన్నాయి. ఇవి క్రింది విధంగా లెక్కించబడుతుంది:

$$\text{మూలధన గేరింగ్ నిష్పత్తి} = \frac{\text{స్థిర వడ్డీ లేదా స్థిర డివిడెండ్ ఉన్న నిధులు}}{\text{ఈక్విటీ వాటాదారుల నిధులు}}$$

స్థిర వడ్డీ లేదా స్థిర డివిడెండ్ ఉన్న నిధులు	ఈక్విటీ వాటాదారుల నిధులు
ఆధిక్యపు వాటా మూలధనం రుణపత్రాలు (డిబెంచర్లు), బాండ్లు స్థిర వడ్డీ చెల్లింపులతో దీర్ఘకాలిక రుణాలు	ఈక్విటీ వాటాదారుల నిధులు = ఈక్విటీ వాటా మూలధనం + రిజర్వులు మరియు మిగులు

మూలధన గేరింగ్ నిష్పత్తి దీర్ఘకాలిక ఆర్థిక స్థోమతను మరియు మూలధన నిర్మాణమును తెలిజేస్తుంది. మూలధన గేరింగ్ నిష్పత్తి ఒకటి కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, సంస్థకి అధిక ప్రేరణ సామర్థ్యం ఉందని అర్థం.

ఉదాహరణ 6

క్రింది వివరాల నుండి మూలధన గేరింగ్ నిష్పత్తిని లెక్కించండి:

31.03.2018 నాటి ఆస్తి అప్పుల పట్టి (సంగ్రహించినది)

వివరాలు	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(అ) వాటా మూలధనం	
ఈక్విటీ వాటా మూలధనం	2,00,000
6% ఆధిక్యపు వాటా మూలధనం	1,00,000
(ఆ) రిజర్వులు మరియు మిగులు	
సాధారణ రిజర్వులు	1,25,000
మిగులు	75,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు (8% డిబెంచర్లు)	2,00,000
3. ప్రస్తుత అప్పులు	
వాణిజ్య చెల్లింపులు	1,50,000
పన్ను కోసం కేటాయింపు	50,000
మొత్తం	**9,00,000**

$$\text{మూలధన గేరింగ్ నిష్పత్తి} = \frac{\text{స్థిర వడ్డీ మరియు స్థిర డివిడెండ్ ఉన్న నిధులు}}{\text{ఈక్విటీ వాటాదారుల నిధులు}}$$

$$= \frac{3,00,000}{4,00,000} = 0.75:1$$

స్థిర వడ్డీ మరియు డివిడెండ్ ఉన్న నిధులు = 6% ఆధిక్యపు వాటా మూలధనం + 8% డిబెంచరు
= 1,00,000 + 2,00,000 = ₹ 3,00,000

ఈక్విటీ వాటాదారుల నిధులు = ఈక్విటీ వాటా మూలధనం + సాధారణ రిజర్వులు + మిగులు
= 2,00,000 + 1,25,000 + 75,000 = ₹ 4,00,000

ఉదాహరణ 7

అరుణన్ కంపెనీ లిమిటెడ్ యొక్క 31.03.2019 నాటికి ఆస్తి అప్పుల పట్టి నుండి క్రింది నిష్పత్తులను లెక్కించండి.

(i) రుణ–ఈక్విటీ నిష్పత్తి (ii) యాజమాన్య నిష్పత్తి మరియు (iii) మూలధన గేరింగ్ నిష్పత్తి.

31.03.2019 నాటికి అరుణన్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆస్తి అప్పుల పట్టి

వివరాలు	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(అ) వాటా మూలధనం	
ఈక్విటీ వాటా మూలధనం	1,50,000
8% ఆధిక్యపు వాటా మూలధనం	2,00,000
(ఆ) రిజర్వులు మరియు మిగులు	1,50,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు (9% డిబెంచర్లు)	4,00,000
3. ప్రస్తుత అప్పులు	
బ్యాంకుల నుండి స్వల్పకాలిక రుణాలు	25,000
వాణిజ్య చెల్లింపులు	75,000
మొత్తం	**10,00,000**
II ఆస్తులు	
1. దీర్ఘకాలిక ఆస్తులు	
స్థిరాస్తులు	7,50,000
2. ప్రస్తుత ఆస్తులు	
(అ) సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	1,20,000
(ఆ) వాణిజ్య రాబడులు	1,00,000
(ఇ) నగదు మరియు నగదుకు సమానమైనవి	27,500
(ఈ) ఇతర ప్రస్తుత ఆస్తులు	
ముందుగా చెల్లించిన ఖర్చులు	2,500
మొత్తం	**10,00,000**

జవాబు

$$\text{(i) రుణ ఈక్విటీ నిష్పత్తి} = \frac{\text{దీర్ఘకాలిక అప్పులు}}{\text{వాటాదారుల నిధులు}} = \frac{4,00,000}{5,00,000} = 0.8:1$$

దీర్ఘకాలిక రుణం = 9% డిబెంచర్లు = ₹ 4,00,000

వాటాదారుల నిధులు = ఈక్విటీ వాటా మూలధనం + ఆధిక్యపు వాటా మూలధనం + రిజర్వులు మరియు మిగులు

= 1,50,000 + 2,00,000 + 1,50,000 = ₹ 5,00,000

$$\text{(ii) యాజమాన్య నిష్పత్తి} = \frac{\text{వాటాదారుల నిధులు}}{\text{మొత్తం ఆస్తులు}} = \frac{5,00,000}{10,00,000} = 0.5:1$$

$$\text{(iii) మూలధన గేరింగ్ నిష్పత్తి} = \frac{\text{స్థిర వడ్డీ మరియు డివిడెండ్ ఉన్న నిధులు}}{\text{ఈక్విటీ వాటాదారుల నిధులు}} = \frac{6,00,000}{3,00,000} = 2:1$$

స్థిర వడ్డీ లేదా డివిడెండ్ ఉన్న నిధులు = 8% ఆధిక్యపు వాటా మూలధనం + 9% డిబెంచర్లు

= 2,00,000 + 4,00,000 = ₹ 6,00,000

ఈక్విటీ వాటాదారుల నిధులు = ఈక్విటీ వాటా మూలధనం + రిజర్వులు మరియు మిగులు

= 1,50,000 + 1,50,000 = ₹ 3,00,000

9.6.3. టర్నోవర్ నిష్పత్తులు (Turnover ratios)

కార్యకలాపాల ద్వారా ఆదాయాన్ని సంపాదించడానికి ఆస్తులు లేదా ఇతర అంశాలు ఎంత సమర్థవంతంగా ఉపయోగించబడుతున్నాయో టర్నోవర్ నిష్పత్తులు తెలుపుతాయి. వాటిని కార్యాచరణ నిష్పత్తులు లేదా సామర్థ్య నిష్పత్తులు అని కూడా పిలుస్తారు. ఇవి వివిధ అంశాల కదలిక వేగాన్ని చూపుతాయి. పోల్చినప్పుడు అంశాలకు సంబంధించి అవి ఎన్నిసార్లు అని తెలియజేస్తుంది.

ముఖ్యమైన టర్నోవర్ నిష్పత్తులు:

(i) సరకునిల్వ (ఇన్వెంటరీ) టర్నోవర్ నిష్పత్తి,
(ii) వాణిజ్య వసూళ్లు టర్నోవర్ నిష్పత్తి
(iii) వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి,
(iv) స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి

(i) సరకునిల్వ (ఇన్వెంటరీ) టర్నోవర్ నిష్పత్తి (Inventory turnover ratio)

ఒక నిర్దిష్ట అకౌంటింగ్ వ్యవధిలో కార్యకలాపాల (అమ్మకాలు) నుండి ఆదాయాన్ని సంపాదించడానికి సరకు నిల్వ ఎన్నిసార్లు మారిందో ఇది సూచిస్తుంది. ఇది కార్యకలాపాల (అమ్మకాల) ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం (అమ్మిన సరుకు విలువ) ఒక నిర్ధిష్ట కాలంలో సగటు సరకు నిల్వతో పోల్చబడుతుంది. ఈ నిష్పత్తి క్రింది విధంగా లెక్కిస్తారు.

$$\text{సరకునిల్వ (ఇన్వెంటరీ) టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}}{\text{సగటు సరకునిల్వ}}$$

అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం = వాణిజ్యంలో సరుకు కొనుగోళ్లు + పూర్తయిన వస్తువుల సరకునిల్వలో మార్పులు + ప్రత్యక్ష ఖర్చులు

(లేదా)

= అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – స్థూల లాభం

విద్యార్థులకు గమనిక:

అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం అనునది నికర అమ్మకాలు.

సరకు నిల్వలో మార్పులు = ప్రారంభ సరకు నిల్వ – ముగింపు సరకు నిల్వ

ప్రత్యక్ష ఖర్చులు = వేతనాలు + కొనుగోలు రవాణా + సరుకు రవాణా + పోర్ట్ ఛార్జీలు + ఆక్ట్రోయి + దిగుమతి సుంకం + బొగ్గు, గ్యాస్, ఇంధనం మరియు శక్తి + ఇతర ప్రత్యక్ష ఖర్చులు

$$\text{సగటు సరకు నిల్వలు} = \frac{\text{ప్రారంభ సరకు నిల్వ} + \text{ముగింపు సరకు నిల్వ}}{2}$$

ఈ నిష్పత్తిని లెక్కించడానికి, అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం యొక్క విలువను తీసుకొంటారు. అనూహ్యంగా, నికర వాస్తవిక విలువ అమ్మిన సరుకు విలువ కంటే తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే సరకు నిల్వ విలువను పరిగణనలోకి తీసుకుంటారు. సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి ఎక్కువగా ఉంటే, సరకు నిల్వ టర్నోవర్ సామర్థ్యం ఎక్కువ. ఒకొక్కసారి, తక్కువ పరిమాణంలో కొనడం అదేవిధంగా తగినంత సరకు నిల్వ లేకపోవడం అధిక సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తులు రావడానికి కారణమవుతుంది. సరకు నిల్వలో ఉపయోగించని వస్తువులు చేర్చడం వలన సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి తక్కువగా ఉంటుంది. అందువలన, సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి దానితో సంబంధం ఉన్న అంశాలతో కలిపి విశ్లేషించాలి.

విద్యార్థులకు గమనిక:

ప్రారంభ సరకు నిల్వ లేనప్పుడు, సగటు సరకు నిల్వకు బదులుగా ముగింపు సరకు నిల్వ తీసుకోవచ్చు.

సరకు నిల్వ మార్పిడి కాలం

సరకు నిల్వ మార్పిడి కాలం అంటే సరకు నిల్వను విక్రయించడానికి తీసుకున్న కాలం. సరకునిల్వ మార్పిడి కాలం తక్కువగా ఉంటే, సరకు నిల్వ నిర్వహణ అధిక సామర్థ్యాన్ని సూచిస్తుంది. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు.

$$\text{సరకు నిల్వ మార్పిడి కాలం (రోజుల్లో)} = \frac{\text{సంవత్సరంలో రోజుల సంఖ్య}}{\text{సరకునిల్వ టర్నోవర్ నిష్పత్తి}}$$

$$\text{సరకు నిల్వ మార్పిడి కాలం (నెలల్లో)} = \frac{\text{సంవత్సరంలో నెలల సంఖ్య}}{\text{సరకునిల్వ టర్నోవర్ నిష్పత్తి}}$$

ఉదాహరణ 8

సానియా కంపెనీ లిమిటెడ్ యొక్క సమాచారం నుండి సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి మరియు సరకు నిల్వ మార్పిడి కాలం (నెలల్లో) లెక్కించండి.

వివరాలు	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	1,90,000
ఆ సంవత్సరం ప్రారంభం సరకు నిల్వ	40,000
ఆ సంవత్సరం ముగింపు సరకు నిల్వ	20,000
ఆ సంవత్సరంలో చేసిన కొనుగోళ్లు	90,000
కొనుగోలు రవాణా	10,000

జవాబు

$$\text{సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}}{\text{సగటు సరకు నిల్వ}} = \frac{1,20,000}{30,000} = 4 \text{ సార్లు.}$$

అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం

= ప్రారంభ సరకు నిల్వ + నికర కొనుగోళ్లు + ప్రత్యక్ష ఖర్చులు (కొనుగోలు రవాణా) – ముగింపు సరకునిల్వ

= 40,000 + 90,000 + 10,000 – 20,000

= ₹ 1,20,000

$$\text{సగటు సరకు నిల్వలు} = \frac{\text{ప్రారంభ సరకు నిల్వ + ముగింపు సరకు నిల్వ}}{2}$$

$$= \frac{40,000 + 20,000}{2} = ₹ 30,000$$

$$\text{సరకు నిల్వ మార్పిడి కాలం (నెలల్లో)} = \frac{\text{సంవత్సరంలో నెలల సంఖ్య}}{\text{సరకునిల్వ టర్నోవర్ నిష్పత్తి}} = \frac{12}{4} = 3 \text{ నెలలు}$$

(ii) వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి (Trade receivables turnover ratio)

వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తిని అకౌంటింగ్ వ్యవధిలో సగటు వాణిజ్య రాబడులతో కార్యకలాపాల (అమ్మకాల) ద్వారా వచ్చే క్రెడిట్ ఆదాయాన్ని పోల్చడం ద్వారా లెక్కిస్తారు. వాణిజ్య రాబడుల నుండి నగదు సేకరణ వేగాన్ని ఇది చూపిస్తుంది. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు.

$$\text{వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా క్రెడిట్ ఆదాయం}}{\text{సగటు వాణిజ్య రాబడులు}}$$

$$\text{సగటు వాణిజ్య రాబడులు} = \frac{\text{ప్రారంభ వాణిజ్య రాబడులు + ముగింపు వాణిజ్య రాబడులు}}{2}$$

వాణిజ్య రాబడులు = వాణిజ్య రుణగ్రస్తులు + వసూలు బిల్లులు

వాణిజ్య ఆదాయాలు అరువు అమ్మకాల నుండి మాత్రమే ఉత్పన్నమవుతున్నందున కార్యకలాపాల (అమ్మకాల) ద్వారా వచ్చిన అరువు ఆదాయం (నికర అరువు అమ్మకాలు) వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి కోసం తీసుకోబడుతుంది. వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి ఎక్కువ ఉంటే రాబడుల సేకరణ సామర్థ్యం ఎక్కువగా ఉందని అర్థం.

విద్యార్థులకు గమనిక:

వాణిజ్య రాబడులలో ప్రారంభ రాబడులు లేనప్పుడు, ఈ నిష్పత్తిని లెక్కించడానికి సగటు వాణిజ్య రాబడులకి బదులుగా ముగింపు వాణిజ్య రాబడులను తీసుకోవాలి.

రుణ వసూలు కాలం (Debt collection period)

రుణ వసూలు కాలం అంటే వాణిజ్య రాబడుల నుండి రావలసిన మొత్తాన్ని సేకరించడానికి అయ్యే సగటు కాలం. రుణ వసూలు కాలం తక్కువగా ఉంటే వాణిజ్య రాబడుల నగదు వసూలు చేసే నిర్వహణ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని దీని అర్థం. రుణ వసూలు కాలమును ఈ క్రింది విధంగా లెక్కిస్తారు:

$$\text{రుణ వసూలు కాలం (రోజుల్లో)} = \frac{\text{సంవత్సరంలో రోజుల సంఖ్య}}{\text{వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి}}$$

$$\text{రుణ వసూలు కాలం (నెలల్లో)} = \frac{\text{సంవత్సరంలో నెలల సంఖ్య}}{\text{వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి}}$$

ఉదాహరణ 9

హరిని లిమిటెడ్ కార్యకలాపాల (అమ్మకాల) ద్వారా వచ్చిన క్రెడిట్ ఆదాయం ₹ 9,60,000. అకౌంటింగ్ వ్యవధి ముగింపులో రుణగ్రస్తులు మరియు వసూలు బిల్లులు వరుసగా ₹ 1,00,000 మరియు ₹ 60,000. వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తిని మరియు నెలల్లో వసూలు కాలాన్ని లెక్కించండి.

జవాబు

$$\text{వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా క్రెడిట్ ఆదాయం}}{\text{సగటు వాణిజ్య రాబడులు}} = \frac{9,60,000}{1,60,000} = 6 \text{ సార్లు}$$

వాణిజ్య రాబడులు = రుణగ్రస్తులు + వసూలు బిల్లులు = 1,00,000 + 60,000 = ₹ 1,60,000

విద్యార్థులకు గమనిక:

ప్రారంభ వాణిజ్య రాబడులు ఇవ్వబడనందున ముగింపు వాణిజ్య రాబడులను సగటు వాణిజ్య రాబడులకు బదులుగా తీసుకోబడింది.

$$\text{రుణ వసూలు కాలం (నెలల్లో)} = \frac{\text{సంవత్సరంలో నెలల సంఖ్య}}{\text{వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి}} = \frac{12}{6} = 2 \text{ నెలలు}$$

(iii) వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి (Trade payables turnover ratio)

వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి అకౌంటింగ్ వ్యవధిలో నికర అరువు కొనుగోళ్లను సగటు వాణిజ్య చెల్లింపులతో పోల్చడం ద్వారా లెక్కిస్తారు. ఇది వాణిజ్య చెల్లింపులదారులకు నగదు త్వరగా చెల్లించడాన్ని చూపిస్తుంది. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు:

$$\text{వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{నికర అరువు కొనుగోళ్లు}}{\text{సగటు వాణిజ్య చెల్లింపులు}}$$

$$\text{నికర అరువు కొనుగోళ్లు} = \text{మొత్తం అరువు కొనుగోళ్లు} - \text{కొనుగోలు వాపసులు}$$

$$\text{సగటు వాణిజ్య చెల్లింపులు} = \frac{\text{ప్రారంభ వాణిజ్య చెల్లింపులు} + \text{ముగింపు వాణిజ్య చెల్లింపులు}}{2}$$

$$\text{వాణిజ్య చెల్లింపులు} = \text{వాణిజ్య రుణదాతలు} + \text{చెల్లింపు బిల్లులు}$$

వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి ఎక్కువగా ఉంటే, చెల్లించాల్సిన వాణిజ్యాన్ని నిర్వహించడంలో నిర్వాహకులు మరింత సమర్థవంతంగా పని చేస్తుందని అర్థం. సరఫరాదారులకు చెల్లించవలసిన మొత్తం త్వరగా చెల్లిస్తారని అర్థం.

విద్యార్థులకు గమనిక:

ప్రారంభ వాణిజ్య చెల్లింపులు లేనప్పుడు, సగటు వాణిజ్య చెల్లింపులకు బదులుగా ముగింపు వాణిజ్య చెల్లింపులు తీసుకోవచ్చు.

అరువు చెల్లింపు కాలం (Credit payment period)

అరువు చెల్లింపు కాలం అంటే చెల్లించవలసిన ఖాతాల చెల్లింపు కోసం వ్యాపారం తీసుకునే సగటు సమయం. అరువు చెల్లింపు కాలం తక్కువగా ఉన్నప్పుడు, చెల్లించవలసిన ఖాతాల చెల్లింపులను నిర్వహించడంలో నిర్వహణ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని అర్థం. ఇది వాణిజ్య చెల్లింపుల మొత్తం త్వరగా పరిష్కరించబడుతుదని అర్థం. అరువు చెల్లింపు కాలమును ఈ క్రింది విధంగా లెక్కిస్తారు:

$$\text{అరువు చెల్లింపు కాలం (రోజుల్లో)} = \frac{\text{సంవత్సరంలో రోజుల సంఖ్య}}{\text{వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి}}$$

$$\text{అరువు చెల్లింపు కాలం (నెలల్లో)} = \frac{\text{సంవత్సరంలో నెలల సంఖ్య}}{\text{వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి}}$$

ఉదాహరణ 10

కల్పన కంపెనీ లిమిటెడ్ ద్వారా పొందిన సమాచారం నుండి, వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి మరియు అరువు చెల్లింపు కాలం (రోజుల్లో) లెక్కించండి.

వివరాలు	₹
2018 – 2019 లో అరువు కొనుగోళ్లు	1,00,000
1.4.2018 నాటికి వాణిజ్య రుణదాతలు	20,000
31.3.2019 నాటికి వాణిజ్య రుణదాతలు	10,000
1.4.2018 నాటికి చెల్లింపు బిల్లులు	4,000
31.3.2019 నాటికి చెల్లింపు బిల్లులు	6,000

జవాబు

$$\text{వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{నికర అరువు కొనుగోళ్లు}}{\text{సగటు వాణిజ్య చెల్లింపులు}} = \frac{1,00,000}{20,000} = 5 \text{ సార్లు}$$

$$\text{సగటు వాణిజ్య చెల్లింపులు} = \frac{\text{ప్రారంభ వాణిజ్య చెల్లింపులు + ముగింపు వాణిజ్య చెల్లింపులు}}{2}$$

$$= \frac{(20,000 + 4,000) + (10,000 + 6,000)}{2} = \frac{40,000}{2} = ₹\ 20,000$$

$$\text{అరువు చెల్లింపు కాలం (రోజుల్లో)} = \frac{\text{సంవత్సరంలో రోజుల సంఖ్య}}{\text{వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి}} = \frac{365}{5} = 73 \text{ రోజులు}$$

(iv) స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి (Fixed assets turnover ratio)

స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి కార్యకలాపాల (అమ్మకాల) ద్వారా వచ్చిన ఆదాయానికి సంబంధించి సంవత్సరంలో స్థిర ఆస్తులను ఎన్నిసార్లు టర్నోవర్ అయ్యిందో తెలియజేస్తుంది. ఈ నిష్పత్తి స్థిరాస్తుల వినియోగం యొక్క సామర్థ్యాన్ని సూచిస్తుంది.

$$\text{స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}}{\text{సగటు స్థిరాస్తులు}}$$

$$\text{సగటు స్థిరాస్తులు} = \frac{\text{ప్రారంభ స్థిరాస్తులు + ముగింపు స్థిరాస్తులు}}{2}$$

స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి ఎక్కువగా ఉంటే, స్థిరాస్తుల వినియోగంలో నిర్వహణ సామర్థ్యం ఎక్కువగా ఉన్నట్లు భావించాలి.

విద్యార్థులకు గమనిక:

ప్రారంభ స్థిరాస్తులు ఇవ్వనపుడు, సగటు స్థిరాస్తులకు బదులుగా ముగింపు స్థిరాస్తులను తీసుకోవచ్చు.



అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయానికి బదులుగా అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయ వ్యయాన్ని మార్చడం ద్వారా కూడా స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తిని లెక్కించవచ్చు.

ఉదాహరణ 11

ఆషికా కంపెనీ లిమిటెడ్ యొక్క క్రింది సమాచారం నుండి, స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తిని లెక్కించండి:

(i) ఆ సంవత్సరంలో అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 60,00,000.

(ii) సంవత్సరం చివరిలో స్థిరాస్తులు ₹ 6,00,000.

జవాబు

$$\text{స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}}{\text{సగటు స్థిరాస్తులు}} = \frac{60,00,000}{6,00,000} = 10 \text{ సార్లు}$$

విద్యార్థులకు గమనిక:

ప్రారంభ స్థిరాస్తులు ఇవ్వనందున, సగటు స్థిరాస్తులకు బదులుగా ముగింపు స్థిరాస్తులు తీసుకోబడింది.

ఉదాహరణ 12

డెల్ఫీ కంపెనీ లిమిటెడ్ నుండి పొందిన క్రింది సమాచారం నుండి (i) సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి (ii) వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి (iii) వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి మరియు (iv) స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి లెక్కించండి.

వివరాలు	**2018, మార్చి31** ₹	**2019, మార్చి31** ₹
సరకు నిల్వ	1,40,000	1,00,000
వాణిజ్య రాబడులు	80,000	60,000
వాణిజ్య చెల్లింపులు	40,000	50,000
స్థిరాస్తులు	5,50,000	5,00,000

అదనపు సమాచారం:

(i) ఆ సంవత్సరంలో అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 10,50,000

(ii) ఆ సంవత్సరంలో కొనుగోళ్లు ₹ 4,50,000

(iii) అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం ₹ 6,00,000.

అమ్మకాలు మరియు కొనుగోళ్లను అరువు లావాదేవీలుగా భావించండి.

జవాబు

$$\text{(i) సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయవ్యయం}}{\text{సగటు సరకు నిల్వ}} = \frac{6,00,000}{1,20,000} = 5 \text{ సార్లు}$$

$$\text{సగటు సరకు నిల్వలు} = \frac{\text{ప్రారంభ సరకు నిల్వ + ముగింపు సరకు నిల్వ}}{2}$$

$$= \frac{1,40,000 + 1,00,000}{2} = \frac{2,40,000}{2} = ₹\ 1,20,000$$

$$\text{(ii) వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా క్రెడిట్ ఆదాయం}}{\text{సగటు వాణిజ్య రాబడులు}}$$

$$= \frac{10,50,000}{70,000} = 10 \text{ సార్లు}$$

$$\text{సగటు వాణిజ్య రాబడులు} = \frac{\text{ప్రారంభ వాణిజ్య రాబడులు + ముగింపు వాణిజ్య రాబడులు}}{2}$$

$$= \frac{80,000 + 60,000}{2} = \frac{1,40,000}{2} = ₹\ 70,000$$

$$\text{(iii) వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{నికర అరువు కొనుగోళ్లు}}{\text{సగటు వాణిజ్య చెల్లింపులు}} = \frac{4,50,000}{45,000} = 10 \text{ సార్లు}$$

$$\text{సగటు వాణిజ్య చెల్లింపులు} = \frac{\text{ప్రారంభ వాణిజ్య చెల్లింపులు + ముగింపు వాణిజ్య చెల్లింపులు}}{2}$$

$$= \frac{40,000 + 50,000}{2} = \frac{90,000}{2} = ₹\ 45,000$$

$$\text{(iv) స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి} = \frac{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}}{\text{సగటు స్థిరాస్తులు}} = \frac{10,50,000}{5,25,000} = 2 \text{ సార్లు}$$

$$\text{సగటు స్థిరాస్తులు} = \frac{\text{ప్రారంభ స్థిరాస్తులు + ముగింపు స్థిరాస్తులు}}{2}$$

$$= \frac{5,50,000 + 5,00,000}{2} = \frac{10,50,000}{2} = ₹\ 5,25,000$$

9.6.4. లాభదాయక నిష్పత్తులు (Profitability ratios)

వ్యాపార సంస్థ యొక్క లాభదాయకతను అంచనా వేయడానికి లాభదాయకత నిష్పత్తులు సహాయపడతాయి. ఈ నిష్పత్తులు వ్యాపారంలో పనిచేసే వనరుల వినియోగం పరంగా వ్యాపారం యొక్క సంపాదన సామర్థ్యాన్ని విశ్లేషించడానికి సహాయపడతాయి. సాధారణంగా ఈ నిష్పత్తులు శాతంగా వ్యక్తీకరించబడతాయి.

సాధారణంగా ఉపయోగించే లాభదాయకత నిష్పత్తులు

(i) స్థూల లాభ నిష్పత్తి
(ii) నిర్వహణ వ్యయ నిష్పత్తి
(iii) నిర్వహణ లాభ నిష్పత్తి
(iv) నికర లాభ నిష్పత్తి
(v) పెట్టుబడిపై రాబడి

(i) స్థూల లాభ నిష్పత్తి (Gross profit ratio)

స్థూల లాభ నిష్పత్తిలో అమ్మకాల ద్వారా వచ్చిన నికర ఆదాయంలో స్థూల లాభం యొక్క అనుపాతాన్ని లెక్కిస్తారు. స్థూల లాభ నిష్పత్తి అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంలో లభించే లాభం మొత్తాన్ని చూపుతుంది. దీనిని క్రింద విధంగా లెక్కిస్తారు:

$$\text{స్థూల లాభ నిష్పత్తి} = \frac{\text{స్థూల లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

స్థూల లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం

స్థూల లాభ నిష్పత్తి అధికంగా ఉంటే అధిక లాభదాయకతను సూచిస్తుంది. ఒక వ్యాపార సంస్థ చెల్లించాల్సిన పరోక్ష ఖర్చులు చెల్లించడానికి కావలసినంత ఉన్నదని భావించాలి.

ఉదాహరణ 13

క్రింది సమాచారం నుండి స్థూల లాభం నిష్పత్తి లెక్కించండి:

అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 1,00,000, అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం ₹ 80,000 మరియు కొనుగోళ్లు ₹ 62,500.

జవాబు

$$\text{స్థూల లాభ నిష్పత్తి} = \frac{\text{స్థూల లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

$$= \frac{20,000}{1,00,000} = x\ 100 = 20\%$$

స్థూల లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం
= 1,00,000 – 80,000 = ₹ 20,000

(ii) నిర్వహణ వ్యయ నిష్పత్తి (Operating cost ratio)

నిర్వహణ వ్యయ నిష్పత్తి అంటే అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయానికి నిర్వహణ వ్యయం యొక్క నిష్పత్తి. ఈ నిష్పత్తి వ్యాపారం యొక్క నిర్వహణ సామర్థ్యానికి పరీక్ష లాంటిది. ఇది కింద విధంగా లెక్కించబడుతుంది.

$$\text{నిర్వహణ వ్యయ నిష్పత్తి} = \frac{\text{నిర్వహణ వ్యయం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

నిర్వహణ వ్యయం అనేది వ్యాపారం యొక్క నిర్వహణ కార్యకలాపాలతో సంబంధం ఉన్న వ్యయం
నిర్వహణ వ్యయం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం + నిర్వహణ ఖర్చులు
నిర్వహణ ఖర్చులు = ఉద్యోగుల ప్రయోజన ఖర్చులు + తరుగుదల + కార్యాలయం మరియు నిర్వహణ ఖర్చులు, అమ్మకం మరియు పంపిణీకి సంబంధించిన ఇతర ఖర్చులు

తక్కువ నిర్వహణ వ్యయ నిష్పత్తి అధిక లాభదాయకతను సూచిస్తుంది. తక్కువ నిర్వహణ వ్యయ నిష్పత్తి వ్యాపారంలో అప్పులపై వడ్డీ మరియు స్థిర ఆస్తుల అమ్మకంపై నష్టం వంటి నిర్వహణేతర ఖర్చులను చెల్లించడానికి తగినంత సామర్థ్యం ఉందని సూచిస్తుంది.

ఉదాహరణ 14

2018, మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి మరియా కంపెనీ లిమిటెడ్ యొక్క లాభనష్టాల నివేదిక ఈ క్రింది విధంగా ఉంది. నిర్వహణ వ్యయ నిష్పత్తిని లెక్కించండి.

లాభ నష్టాల నివేదిక

వివరాలు	వివరణ సంఖ్య	మొత్తం ₹
I. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం		8,00,000
II. ఇతర ఆదాయం		20,000
III. మొత్తం రాబడి (I +II)		**8,20,000**
IV. ఖర్చులు:		
వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు		4,50,000
సరకు నిల్వలో మార్పులు		-40,000
ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఖర్చులు	1	22,000
ఇతర ఖర్చులు	2	68,000
మొత్తం ఖర్చులు		5,00,000
V. పన్ను ముందు లాభం(III-IV)		**3,20,000**

ఖాతాలకు వివరణ

వివరాలు	మొత్తం ₹
1. ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఖర్చులు	
వేతనాలు (ప్రత్యక్ష)	10,000
జీతాలు	12,000
మొత్తం	22,000
2. ఇతర ఖర్చులు	
పరిపాలనా ఖర్చులు	20,000
అమ్మకం మరియు పంపిణీ ఖర్చులు	28,000
స్థిరాస్తి అమ్మకంపై నష్టం	20,000
మొత్తం	68,000

జవాబు

$$\text{నిర్వహణ వ్యయ నిష్పత్తి} = \frac{\text{నిర్వహణ వ్యయం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{4,80,000}{8,00,000} = \times 100 = 60\%$$

అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయ వ్యయం = వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోళ్లు + వాణిజ్యంలో సరకు నిల్వ మార్పులు + ప్రత్యక్ష ఖర్చులు (వేతనాలు)

= 4,50,000 + (40,000) + 10,000 = ₹ 4,20,000

నిర్వహణ ఖర్చులు = పరిపాలనా ఖర్చులు + అమ్మకం మరియు పంపిణీ ఖర్చులు + ఉద్యోగుల ప్రయోజనాల ఖర్చులు (జీతాలు)

= 20,000 + 28,000 + 12,000 = ₹ 60,000

నిర్వహణ వ్యయం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం + నిర్వహణ ఖర్చులు

= 4,20,000 + 60,000= ₹ 4,80,000

విద్యార్థులకు గమనిక:

స్థిరాస్తుల అమ్మకంపై నష్టం అనేది నిర్వహణేతర వ్యయం. కాబట్టి, దీనిని పరిగణనలోనికి తీసుకోకూడదు.

(iii) నిర్వహణ లాభ నిష్పత్తి (Operating profit ratio)

నిర్వహణ లాభ నిష్పత్తి అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయానికి నిర్వహణ లాభానికి మధ్య నిష్పత్తిని ఇస్తుంది. నిర్వహణ లాభ నిష్పత్తి వ్యాపార సంస్థ యొక్క కార్యాచరణ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. దీనిని క్రింది విధంగా లెక్కిస్తారు :

$$\text{నిర్వహణ లాభ నిష్పత్తి} = \frac{\text{నిర్వహణ లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

ప్రత్యామ్నాయంగా, నిర్వహణ లాభ నిష్పత్తి క్రింది విధంగా లెక్కించవచ్చు.

నిర్వహణ లాభ నిష్పత్తి = 100 – నిర్వహణ వ్యయ నిష్పత్తి

నిర్వహణ లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – నిర్వహణ వ్యయం

అధిక నిర్వహణ లాభ నిష్పత్తి అధిక లాభదాయకతను సూచిస్తుంది. అధిక నిర్వహణ లాభ నిష్పత్తి, వ్యాపారంలో సందర్భ వ్యయాలకు చెల్లించాల్సిన మొత్తం ఎక్కువగా ఉందని అర్థం.

విద్యార్థులకు గమనిక:

నిర్వహణ వ్యయ నిష్పత్తి + నిర్వహణ లాభ నిష్పత్తి = 100%

ఉదాహరణ 15

క్రింది సందర్భాలలో నిర్వహణ లాభ నిష్పత్తిని లెక్కించండి.

సందర్భం 1: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 10,00,000, నిర్వహణ లాభం ₹ 1,50,000.

సందర్భం 2: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 15,00,000, నిర్వహణ వ్యయం ₹ 12,00,000.

సందర్భం 3: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 20,00,000, అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంపై స్థూల లాభం 30%, నిర్వహణ ఖర్చులు ₹ 4,00,000.

జవాబు

$$\text{సందర్భం 1 : నిర్వహణ లాభ నిష్పత్తి} = \frac{\text{నిర్వహణ లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

$$= \frac{1,50,000}{10,00,000} \times 100 = 15\%$$

$$\text{సందర్భం 2: నిర్వహణ లాభ నిష్పత్తి} = \frac{\text{నిర్వహణ లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

$$= \frac{3,00,000}{15,00,000} \times 100 = 20\%$$

నిర్వహణ లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – నిర్వహణ వ్యయం

= 15,00,000 – 12,00,000 = ₹ 3,00,000

$$\text{సందర్భం 3: నిర్వహణ లాభ నిష్పత్తి} = \frac{\text{నిర్వహణ లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

$$= \frac{2,00,000}{20,00,000} \times 100 = 10\%$$

స్థూల లాభం $= 20,00,000 \times \frac{30}{100} = ₹ 6,00,000$

నిర్వహణ లాభం = స్థూల లాభం – నిర్వహణ ఖర్చులు

నిర్వహణ లాభం = 6,00,000 – 4,00,000 = ₹ 2,00,000

(iv) నికర లాభ నిష్పత్తి (Net profit ratio)

నికర లాభ నిష్పత్తి అంటే అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంపై నికర లాభం. దీనిని క్రింద విధంగా లెక్కించవచ్చు:

$$\text{నికర లాభ నిష్పత్తి} = \frac{\text{పన్ను తర్వాత నికర లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100$$

పన్ను తర్వాత నికర లాభం = స్థూల లాభం + పరోక్ష ఆదాయం – పరోక్ష ఖర్చులు – పన్ను (లేదా)
పన్ను తర్వాత నికర లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం – నిర్వహణ ఖర్చులు – నిర్వహణేతర ఖర్చులు + నిర్వహణేతర ఆదాయం – పన్ను

నికర లాభ నిష్పత్తి వ్యాపార సంస్థ యొక్క మొత్తం లాభదాయకతను చూపుతుంది. నికర లాభ నిష్పత్తి ఎక్కువగా ఉంటే అధిక లాభదాయకతను సూచిస్తుంది.

ఉదాహరణ 16

వ్యాపార సంస్థ యొక్క క్రింది వివరాల నుండి నికర లాభ నిష్పత్తిని లెక్కించండి.

వివరాలు	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	3,50,000
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం	1,50,000
పరిపాలన ఖర్చులు	50,000
అమ్మకం ఖర్చులు	10,000

జవాబు

$$\text{నికర లాభ నిష్పత్తి} = \frac{\text{పన్ను తర్వాత నికర లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{1,40,000}{3,50,000} \times 100 = 40\%$$

నికర లాభం = అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం – అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం – పరిపాలన ఖర్చులు – అమ్మకపు ఖర్చులు
= 3,50,000 – 1,50,000 – 50,000 – 10,000 = ₹ 1,40,000

విద్యార్థులకు గమనిక:

పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని భావించడమైనది.

ఉదాహరణ 17

ముఖేష్ కంపెనీ లిమిటెడ్ క్రింది లాభనష్టాల నివేదిక నుండి లెక్కించండి
(i) స్థూల లాభ నిష్పత్తి (ii) నికర లాభ నిష్పత్తి.

ముఖేష్ కంపెనీ లిమిటెడ్ లాభనష్టాల నివేదిక

వివరాలు	మొత్తం ₹
I. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	5,00,000
II. ఇతర ఆదాయం:	
పెట్టుబడి ద్వారా వచ్చిన ఆదాయం	40,000
III. మొత్తం ఆదాయాలు (I+II)	**5,40,000**
IV. ఖర్చులు:	
వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు	1,80,000
సరకునిల్వలో మార్పులు	20,000
ఉద్యోగుల ప్రయోజనాల ఖర్చు	30,000
ఇతర ఖర్చులు	1,10,000
పన్ను కోసం ఏర్పాటు	50,000
మొత్తం ఖర్చులు	3,90,000
V. సంవత్సరానికి లాభం	**1,50,000**

జవాబు

(i) $$\text{స్థూల లాభ నిష్పత్తి} = \frac{\text{స్థూల లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{3,00,000}{5,00,000} \times 100 = 60\%$$

స్థూల లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం
= 5,00,000 – 2,00,000 = ₹ 3,00,000

అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం = వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు + సరకు నిల్వలో మార్పులు
= 1,80,000 + 20,000 = ₹ 2,00,000

(ii) $$\text{నికర లాభ నిష్పత్తి} = \frac{\text{పన్ను తర్వాత నికర లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{1,50,000}{5,00,000} \times 100 = 30\%$$

ఉదాహరణ 18

నవీన్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఈ క్రింది వాణిజ్య కార్యకలాపాల నుండి లెక్కించండి.

(i) స్థూల లాభ నిష్పత్తి (ii) నికర లాభ నిష్పత్తి (iii) నిర్వహణ వ్యయ నిష్పత్తి (iv) నిర్వహణ లాభ నిష్పత్తి

లాభనష్టాల నివేదిక

వివరాలు	₹
I. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	20,000
II. ఇతర ఆదాయం:	
పెట్టుబడి ద్వారా వచ్చిన ఆదాయం	200
III. మొత్తం ఆదాయాలు (I+II)	**20,200**
IV. ఖర్చులు:	
వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు	17,000
సరకు నిల్వలో మార్పులు	-1,000
ఆర్థిక ఖర్చులు	300
ఇతర ఖర్చులు (పరిపాలన మరియు అమ్మకాలు)	2,400
మొత్తం ఖర్చులు	18,700
V. పన్ను ముందు లాభం (III - IV)	**1,500**

జవాబు

(i) $$\text{స్థూల లాభ నిష్పత్తి} = \frac{\text{స్థూల లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{4,000}{20,000} \times 100 = 20\%$$

అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం = వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు + సరకు నిల్వలో మార్పులు + ప్రత్యక్ష ఖర్చులు
= 17,000 – 1,000 + 0 = ₹ 16,000

స్థూల లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం
= 20,000 – 16,000 = ₹ 4,000

(ii) $$\text{నికర లాభ నిష్పత్తి} = \frac{\text{పన్ను తర్వాత నికర లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{1,500}{20,000} \times 100 = 7.5\%$$

విద్యార్థులకు గమనిక:

పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని భావించబడమైనది.

(iii) నిర్వహణ వ్యయ నిష్పత్తి $= \frac{\text{నిర్వహణ వ్యయం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{18,400}{20,000} \times 100 = 92\%$

నిర్వహణ వ్యయం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం + నిర్వహణ ఖర్చులు

నిర్వహణ ఖర్చులు = ఇతర ఖర్చులు = ₹ 2,400

నిర్వహణ వ్యయం = 16,000 + 2,400 = ₹ 18,400

(iv) నిర్వహణ లాభ నిష్పత్తి $= \frac{\text{నిర్వహణ లాభం}}{\text{అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం}} \times 100 = \frac{1,600}{20,000} \times 100 = 8\%$

నిర్వహణ లాభం = అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం – నిర్వహణ వ్యయం

= 20,000 – 18,400 = ₹ 1,600

(v) పెట్టుబడిపై రాబడి (Return on Investment (ROI))

పెట్టుబడిపై రాబడి వడ్డీ మరియు పన్ను చెల్లించక ముందు నికర లాభం మరియు ఉపయోగించిన మూలధనం (వాటాదారుల నిధులు మరియు దీర్ఘకాలిక అప్పులు) మధ్య గల నిష్పత్తిని తెలియజేస్తుంది. ఈ నిష్పత్తి వ్యాపారంలో ఉపయోగించిన మూలధనం ఎంత సమర్థవంతంగా ఉపయోగించబడుతుందో కొలుస్తుంది. ఇది వ్యాపార సంస్థ యొక్క మొత్తం లాభదాయకతను కొలుస్తుంది. దీనిని క్రింది విధంగా లెక్కించవచ్చు.

నిర్వహణ వ్యయ నిష్పత్తి $= \frac{\text{వడ్డీ మరియు పన్ను ముందు నికర లాభం}}{\text{ఉపయోగించిన మూలధనం}} \times 100$

ఉపయోగించిన మూలధనం = వాటాదారుల నిధులు + దీర్ఘకాలిక అప్పులు

పెట్టుబడిపై అధిక రాబడి వ్యాపారంలో ఎక్కువ రాబడిని సూచిస్తుంది మరియు పెట్టుబడిపై తక్కువ రాబడి తక్కువ రాబడిని చూపుతుంది.

ఉదాహరణ 19

బాబు కంపెనీ మిటెడ్ యొక్క 2018 మార్చి 31 నాటికి ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) యొక్క సారాంశం ఈ క్రింది విధంగా ఉంది:

వివరాలు	మొత్తం ₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(ఎ) వాటా మూలధనం	70,000
(బి) రిజర్వులు మరియు మిగులు	25,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు	30,000
3. ప్రస్తుత అప్పులు	
(ఎ) వాణిజ్య చెల్లింపులు	20,000
(బి) ఇతర ప్రస్తుత అప్పులు	15,000
(సి) స్వల్పకాలిక ఏర్పాటు	42,000
మొత్తం	**2,02,000**

సంవత్సరానికి వడ్డీ మరియు పన్ను చెల్లించక ముందు నికర లాభం ₹ 25,000. ఆ సంవత్సరంలో ఉపయోగించిన మూలధనంపై రాబడిని లెక్కించండి.

జవాబు

$$\text{పెట్టుబడిపై రాబడి} = \frac{\text{వడ్డీ మరియు పన్ను ముందు నికర లాభం}}{\text{ఉపయోగించిన మూలధనం}} \times 100$$

$$= \frac{25,000}{1,25,000} = x\ 100 = 20\%$$

ఉపయోగించిన మూలధనం = వాటా మూలధనం + రిజర్వులు మరియు మిగులు + దీర్ఘకాలిక రుణాలు

= 70,000 + 25,000 +30,000 = ₹ 1,25,000



విద్యార్థుల కార్యాచరణ 9.3

తరగతి మొత్తం కార్యాచరణ: క్రింది పరిస్థితులకు కారణాలు మరియు పరిణామాలను చర్చించండి:

- గత సంవత్సరం మార్జిన్‌తో పోలిస్తే డిపార్ట్‌మెంటల్ స్టోర్ నికర లాభం తగ్గింది.
- ఒక వ్యాపారి తన సరఫరాదారులకు రుణం తిరిగి చెల్లించడానికి 30 రోజులు అనుమతించబడ్డారు, కాని అతను తీసుకున్న రోజులు 45 అగును.
- రుణ సేకరణ కాలం పెరుగుతోంది.

9.7. నిష్పత్తి విశ్లేషణ యొక్క ప్రయోజనాలు (Advantages of ratio analysis)

నిష్పత్తి విశ్లేషణ యొక్క ప్రయోజనాలు క్రింది విధంగా ఉన్నాయి:

(i) కార్యాచరణ సామర్థ్యాన్ని కొలవవచ్చు: నిష్పత్తి విశ్లేషణ నిర్వహణ వ్యయం మరియు ఆదాయాల మధ్య సంబంధాన్ని కనుగొనడం ద్వారా మరియు ప్రస్తుత నిష్పత్తులను గత నిష్పత్తులతో పోల్చడం ద్వారా వ్యాపారం యొక్క కార్యాచరణ సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

(ii) ఆర్థిక స్థోమతను కనుగొనవచ్చు: నిష్పత్తి విశ్లేషణ వ్యాపార సంస్థ యొక్క ద్రవ్యతను లేదా స్వల్పకాలిక ఆర్థిక స్థోమత మరియు దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత సామర్థ్యాన్ని కనుగొనడానికి సహాయపడుతుంది.

(iii) పెట్టుబడి నిర్ణయాలను సులభతరం చేస్తుంది : నిష్పత్తి విశ్లేషణ లాభదాయకమైన పెట్టుబడి ఎంపికలకు సంబంధించి సక్రమమైన నిర్ణయాలు తీసుకోవడానికి నిర్వహకులకు సహాయపడుతుంది.

(iv) లాభదాయకతను విశ్లేషించవచ్చు : నిష్పత్తి విశ్లేషణ ద్వారా వ్యాపార సంస్థ యొక్క అమ్మకాలు మరియు పెట్టుబడి ఆధారంగా లాభదాయకతను విశ్లేషించడానికి సహాయపడుతుంది.

(v) కంపెనీలో పోలిక: సంస్థ యొక్క వివిధ విభాగాల పనితీరును పోల్చడానికి వాటికి సంబంధించిన నిష్పత్తులను పోల్చడం ద్వారా సాధ్యమవుతుంది.

(vi) కంపెనీల మధ్య పోలిక : నిష్పత్తి విశ్లేషణ సంస్థ యొక్క పనితీరును ఇతర సంస్థలతో పోల్చడానికి సహాయపడుతుంది.

9.8. నిష్పత్తి విశ్లేషణ యొక్క పరిమితులు (Limitations of ratio analysis)

నిష్పత్తి విశ్లేషణ యొక్క పరిమితులు క్రింది విధంగా ఉన్నాయి:

(i) నిష్పత్తులు సూచనలను మాత్రమే ఇస్తాయి: నిష్పత్తులు లెక్కింపు చివరి అంశం కాదు. కానీ అవి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించడానికి మార్గాలను మాత్రమే అందిస్తాయి. నిష్పత్తుల నిర్వహకులు లేదా నిపుణులు ఒకే రకమైన అంశాలను విశ్లేషణ చేయవచ్చు.

(ii) **ఆర్థిక సమాచారం యొక్క ఖచ్చితత్వం:** నిష్పత్తుల యొక్క ఖచ్చితత్వం ఆర్థిక నివేదికల నుండి తీసుకున్న ఆర్థిక సమాచారం యొక్క ఖచ్చితత్వంపై ఆధారపడి ఉంటుంది. ఆర్థిక నివేదికలు సరికానివి అయితే, వాటి ఆధారంగా లెక్కించిన నిష్పత్తులు కూడా సరైనవి కావు.

(iii) **ఆర్థిక నివేదికలను ఒకే విధంగా తయారు చేయడం:** సంస్థలు ఒకే రకమైన అకౌంటింగ్ పద్ధతులను స్థిరంగా అనుసరిస్తున్నప్పుడు మాత్రమే నిష్పత్తి విశ్లేషణ సహాయంతో ఇతర సంస్థలతో పోల్చినపుడు అర్థవంతంగా ఉంటుంది.

(iv) **ప్రమాణాలు లేదా నిబంధనలు అందుబాటులో లేకపోవడం:** అంగీకరించిన ప్రమాణాలు లేదా నిబంధనలు కలిగి ఉన్న నిష్పత్తులను పోల్చినపుడు మాత్రమే పోలిక అర్థవంతంగా ఉంటుంది. కొన్ని ఆర్థిక నిష్పత్తులు మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడిన ప్రమాణాలను కలిగి ఉన్నాయి. కొన్ని నిష్పత్తులు, ప్రమాణాలతో లేనందున పోలిక సాధ్యం కాదు.

(v) **ధర స్థాయిలో మార్పు:** నిష్పత్తి విశ్లేషణ ఆర్థిక నివేదికలలో ఇచ్చిన పాత సమాచారం ఆధారంగా లెక్కిస్తారు. ఇది ధర స్థాయిలో మరియు ప్రస్తుత విలువలో మార్పును లెక్కలోకి తీసుకోదు.

గుర్తుంచుకోవలసిన విషయాలు

- అకౌంటింగ్ నిష్పత్తి అనేది ఆర్థిక నివేదికలలో చూపిన రెండు లేదా అంతకంటే ఎక్కువ అంశాల మధ్య ఉన్న సంబంధం యొక్క గణిత ప్రాతినిధ్యం.
- కార్యకలాపాల ఆధారంగా నిష్పత్తులను ద్రవ్యత్వపు నిష్పత్తులు, దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత నిష్పత్తులు, లాభదాయకత నిష్పత్తులు మరియు టర్నోవర్ నిష్పత్తులుగా వర్గీకరించవచ్చు.
- స్వల్పకాలిక ఆర్థిక అప్పులను తీర్చడానికి వ్యాపార సంస్థ యొక్క సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ద్రవ్యత నిష్పత్తులు సహాయపడతాయి.
- దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత నిష్పత్తులు వ్యాపారం యొక్క అప్పులను దీర్ఘకాలంలో తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిర్ణయించడంలో సహాయపడతాయి.
- వ్యాపారం యొక్క లాభార్జన సామర్థ్యాన్ని విశ్లేషించడానికి లాభదాయకత నిష్పత్తులు లెక్కిస్తారు మరియు లాభదాయకత నిష్పత్తులు సాధారణంగా ఇది ఒక శాతంగా తెలుపుతారు.
- కార్యకలాపాల నుండి ఆదాయాన్ని సంపాదించడానికి ఆస్తులు లేదా ఇతర వస్తువులు ఎంత సమర్థవంతంగా ఉపయోగించబడుతున్నాయో టర్నోవర్ నిష్పత్తులు చూపుతాయి.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

XFCI6

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. రెండు అంశాల మధ్య సంబంధాన్ని కొలవ గల గణిత వ్యక్తీకరణను _____ అంటారు.

(అ) ఫలితాలు (ఆ) నిష్పత్తి (ఇ) నమూనా (ఈ) తీర్మానం

2. ప్రస్తుత నిష్పత్తి _____ దీనిని సూచిస్తుంది.

(అ) స్వల్పకాలిక రుణ పరిష్కార సామర్థ్యం (ఆ) నిర్వహణ సామర్థ్యం

(ఇ) లాభదాయకత (ఈ) దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత సామర్థ్యం

3. సరకు నిల్వ మరియు ముందుగా చెల్లించిన ఖర్చులను మినహాయించి ప్రస్తుత ఆస్తులను _____ అంటారు.

(అ) నిల్వలు (ఆ) వాస్తవిక ఆస్తులు (ఇ) నిధులు (ఈ) శీఘ్ర ఆస్తులు

4. రుణ ఈక్విటీ నిష్పత్తి యొక్క కొలత _____

(అ) స్వల్పకాలిక ఆర్థిక స్థోమత (ఆ) దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత

(ఇ) లాభదాయకత (ఈ) సామర్థ్యం

5. జాబితా I ని జాబితా II తో సరిపోల్చడానికి ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి సరియైన సమాధానం ఎంచుకోండి.

జాబితా I	జాబితా II
(i) ప్రస్తుత నిష్పత్తి	1. ద్రవ్యత
(ii) నికర లాభ నిష్పత్తి	2. సామర్థ్యం
(iii) రుణ ఈక్విటీ నిష్పత్తి	3. దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత
(iv) సరకునిల్వ టర్నోవర్ నిష్పత్తి	4. లాభదాయకత

	(i)	(ii)	(iii)	(iv)
(అ)	1	4	3	2
(ఆ)	3	2	4	1
(ఇ)	4	3	2	1
(ఈ)	1	2	3	4

6. సంస్థ యొక్క ద్రవ్యతను పరీక్షించడానికి, క్రింది నిష్పత్తులలో ఏది ఉపయోగపడుతుంది?

(i) శీఘ్ర నిష్పత్తి (ii) నికర లాభ నిష్పత్తి

(iii) రుణ–ఈక్విటీ నిష్పత్తి (iv) ప్రస్తుత నిష్పతి

క్రింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి సరియైన సమాధానం ఎంచుకోండి:

(అ) (i) మరియు (ii) (ఆ) (i) మరియు (iv) (ఇ) (ii) మరియు (iii) (ఈ) (ii) మరియు (iv)

7. మొత్తం ఆస్తులకు వాటాదారుల నిధుల నిష్పత్తి _____ అంటారు.

(అ) యాజమాన్య నిష్పత్తి (ఆ) మూలధన గేరింగ్ నిష్పత్తి

(ఇ) రుణ ఈక్విటీ నిష్పత్తి (ఈ) ప్రస్తుత నిష్పత్తి

8. క్రింది వాటిలో ఏది సరి జత కాదు?

(అ) ద్రవ నిష్పత్తి – నిష్పత్తి (ఆ) స్థూల లాభ నిష్పత్తి – శాతం

(ఇ) స్థిర ఆస్తుల టర్నోవర్ నిష్పత్తి – శాతం (ఈ) రుణ ఈక్విటీ నిష్పత్తి – నిష్పత్తి

9. ప్రస్తుత అప్పులు రూ. ₹ 40,000; ప్రస్తుత ఆస్తులు రూ. 1,00,000; సరుకు నిల్వ రూ. ₹ 20,000. ఉంటే శీఘ్ర నిష్పత్తి

(అ) 1:1 (ఆ) 2.5:1 (ఇ) 2:1 (ఈ) 1:2

10. అమ్మకం ద్వారా వచ్చే ఆదాయ వ్యయం రూ. ₹ 3,00,000; సంవత్సరం ప్రారంభంలో సరకు నిల్వ రూ. 60,000; సంవత్సరం ముగింపులో సరకు నిల్వ రూ. ₹ 40,000. సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి

(అ) 2 సార్లు (ఆ) 3 సారు (ఇ) 6 సారు (ఈ) 8 సార్లు

సమాధానాలు::	1. (ఆ)	2. (అ)	3. (ఈ)	4. (ఆ)	5. (అ)	6. (ఆ)	7.(అ)	8. (ఇ)	9. (ఇ)	10.(ఇ)

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. అకౌంటింగ్ నిష్పత్తులు అంటే ఏమిటి?
2. శీఘ్ర నిష్పత్తి అంటే ఏమిటి?
3. రుణ ఈక్విటీ నిష్పత్తి అంటే ఏమిటి?

4. పెట్టుబడిపై రాబడి నిష్పత్తి ఏమి సూచిస్తుంది?

5. నిష్పత్తి విశ్లేషణ యొక్క ఏదైనా రెండు పరిమితులను పేర్కొనండి.

III చిన్న సమాధానం ప్రశ్నలు

1. నిష్పత్తి విశ్లేషణ యొక్క లక్ష్యాలను వివరించండి.

2. సరకు నిల్వ మార్పిడి కాలం అంటే ఏమిటి? ఇది ఎలా లెక్కించబడుతుంది?

3. నిర్వహణ లాభం ఎలా కనుగొనబడుతుంది?

4. నిష్పత్తి విశ్లేషణ యొక్క ఏదైనా మూడు ప్రయోజనాలను పేర్కొనండి.

5. నిష్పత్తి విశ్లేషణ యొక్క పరిమితులను రాయండి.

IV అభ్యాసాలు

ద్రవ్యత్వపు నిష్పత్తులు

1. క్రింది సమాచారం నుండి ప్రస్తుత నిష్పత్తిని లెక్కించండి.

వివరాలు	₹	వివరాలు	₹
ప్రస్తుత పెట్టుబడులు	40,000	స్థిరాస్తులు	5,00,000
సరకు నిల్వ (ఇన్వెంటరీలు)	2,00,000	వాణిజ్య రుణదాతలు	80,000
వాణిజ్య రుణగ్రస్తులు	1,20,000	చెల్లింపు బిల్లులు	50,000
వసూలు బిల్లులు	80,000	చెల్లించవలసిన ఖర్చులు	20,000
నగదు లేదా నగదుకు సమానమైనవి	10,000	దీర్ఘకాలిక అప్పులు	3,00,000

(సమాధానం: ప్రస్తుత నిష్పత్తి: 3:1)

2. క్రింది సమాచారం నుండి శీఘ్ర నిష్పత్తిని లెక్కించండి. మొత్తం ప్రస్తుత అప్పులు ₹ 2,40,000; మొత్తం ప్రస్తుత ఆస్తులు ₹ 4,50,000; సరకు నిల్వ (ఇన్వెంటరీ)లు ₹ 70,000; ముందుగా చెల్లించిన ఖర్చులు:₹ 20,000.

(సమాధానం: శీఘ్ర నిష్పత్తి:: 1.5:1)

3. 2019, మార్చి 31 నాటికి లక్ష్మీ కంపెనీ ఆస్తి అప్పుల పట్టీ (బ్యాలెన్స్ షీట్) ఈ క్రింది విధంగా ఉంది:

వివరాలు		₹
I ఈక్విటీ మరియు అప్పులు		
1. వాటాదారుల నిధులు		
ఈక్విటీ వాటా మూలధనం		4,00,000
2. దీర్ఘకాలిక అప్పులు		2,00,000
దీర్ఘకాలిక రుణాలు		
3. ప్రస్తుత అప్పులు		
(ఎ) స్వల్పకాలిక రుణాలు		50,000
(బి) వాణిజ్య చెల్లింపులు		3,10,000
(సి) ఇతర ప్రస్తుత అప్పులు చెల్లించవలసిన ఖర్చులు		15,000
(డి) స్వల్ప కాలిక ఏర్పాటు		25,000
మొత్తం		**10,00,000**
II ఆస్తులు		
1. దీర్ఘకాలిక ఆస్తులు		
(ఎ) స్థిరాస్తులు		4,00,000
కంటికి కనబడే ఆస్తులు		

2. ప్రస్తుత ఆస్తులు	
(ఎ) సరకు నిల్వ (ఇన్వెంటరీ)లు	1,60,000
(బి) వాణిజ్య రుణగ్రస్తులు	3,20,000
(సి) నగదు మరియు నగదుకు సమానమైనవి	80,000
(డి) ఇతర ప్రస్తుత ఆస్తులు ముందుగా చెల్లించిన ఖర్చులు	40,000
మొత్తం	**10,00,000**

(i) ప్రస్తుత నిష్పత్తి (ii) శీఘ్ర నిష్పత్తిని లెక్కించండి:

(సమాధానం: (i) ప్రస్తుత నిష్పత్తి: 1.5: 1; (ii) శీఘ్ర నిష్పత్తి: 1:1)

దీర్ఘకాలిక ఆర్థిక స్థోమత నిష్పత్తులు

4. కింది సమాచారం నుండి రుణ ఈక్విటీ నిష్పత్తిని లెక్కించండి.

2019, మార్చి 31, నాటికి ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) (సంగ్రహించు)

వివరాలు	మొత్తం ₹
I. ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(ఎ) వాటా మూలధనం	
ఈక్విటీ వాటా మూలధనం	6,00,000
(బి) రిజర్వులు మరియు మిగులు	2,00,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు (డిబెంచర్లు)	6,00,000
3. ప్రస్తుత అప్పులు	
(ఎ) వాణిజ్య చెల్లింపులు	1,60,000
(బి) ఇతర ప్రస్తుత అప్పులు చెల్లించవలసిన ఖర్చులు	40,000
మొత్తం	**16,00,000**

(సమాధానం: రుణ ఈక్విటీ నిష్పత్తి: 0.75:1)

5. సుందరం కంపెనీ యొక్క క్రింది ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) నుండి యాజమాన్య నిష్పత్తిని లెక్కించండి:

31.3.2019 నాటికి సుందరం కంపెనీ ఆస్తి అప్పుల పట్టి

వివరాలు	మొత్తం ₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(ఎ) వాటా మూలధనం	
(i) ఈక్విటీ వాటా మూలధనం	2,50,000
(ii) ఆధిక్యపు వాటా మూలధనం	1,50,000
(బి) రిజర్వులు మరియు మిగులు	50,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు	-
3. ప్రస్తుత అప్పులు	
వాణిజ్య చెల్లింపులు	1,50,000
మొత్తం	**6,00,000**

II ఆస్తులు	
1. దీర్ఘకాలిక ఆస్తులు	
(ఎ) స్థిరాస్తులు	4,60,000
(బి) దీర్ఘకాలిక పెట్టుబడులు	1,00,000
2. ప్రస్తుత ఆస్తులు	
నగదు మరియు నగదుకు సమానమైనవి	40,000
మొత్తం	**6,00,000**

(సమాధానం: యాజమాన్య నిష్పత్తి: 0.75:1)

6. క్రింది సమాచారం నుండి మూలధన గేరింగ్ నిష్పత్తిని లెక్కించండి:

31.03.2018 నాటికి ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) (సంగ్రహించు)

వివరాలు	మొత్తం ₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(ఎ) వాటా మూలధనం	
ఈక్విటీ వాటా మూలధనం	4,00,000
5% ఆధిక్యపు వాటా మూలధనం	1,00,000
(బి) రిజర్వులు మరియు మిగులు సాధారణ రిజర్వు	2,50,000
మిగులు	1,50,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు (6% డిబెంచర్లు)	3,00,000
3. ప్రస్తుత అప్పులు	
వాణిజ్య చెల్లింపులు	1,20,000
పన్ను కోసం ఏర్పాటు	30,000
మొత్తం	**13,50,000**

(సమాధానం: మూలధన గేరింగ్ నిష్పత్తి: 0.5:1)

7. జేమ్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క 31.03.2019 నాటికి ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) నుండి క్రింది నిష్పత్తులను లెక్కించండి.

(i) రుణ–ఈక్విటీ నిష్పత్తి (ii) యాజమాన్య నిష్పత్తి (iii) మూలధన గేరింగ్ నిష్పత్తి

31.03.2019 నాటికి జేమ్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

వివరాలు	మొత్తం ₹
ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(ఎ) వాటా మూలధనం	
ఈక్విటీ వాటా మూలధనం	2,50,000
6% ఆధిక్యపు వాటా మూలధనం	2,00,000
(బి) రిజర్వులు మరియు మిగులు	1,50,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు (8% డిబెంచర్లు)	3,00,000
3. ప్రస్తుత అప్పులు	
(ఎ) బ్యాంకుల నుండి స్వల్పకాలిక రుణాలు	2,00,000
(బి) వాణిజ్య చెల్లింపులు	1,00,000
మొత్తం	**12,00,000**

II ఆస్తులు	
1. దీర్ఘకాలిక ఆస్తులు	
స్థిరాస్తులు	8,00,000
2. ప్రస్తుత ఆస్తులు	
(ఎ) సరకునిల్వ (ఇన్వెంటరీలు)	1,20,000
(బి) వాణిజ్య రాబడులు	2,65,000
(సి) నగదు మరియు నగదుకు సమానమైనవి	10,000
(డి) ఇతర ప్రస్తుత ఆస్తులు ముందుగా చెల్లించిన ఖర్చులు	5,000
మొత్తం	**12,00,000**

(సమాధానం: (i) రుణ–ఈక్విటీ నిష్పత్తి : 0.5:1; (ii) యాజమాన్య నిష్పత్తి:0.5:1; (iii) మూలధన గేరింగ్ నిష్పతి: 1.25:1)

టర్నోవర్ నిష్పత్తులు

8. దేవి కంపెనీ లిమిటెడ్ యొక్క సమాచారం నుండి సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి మరియు సరకు నిల్వ మార్పిడి కాలం (నెలల్లో) లెక్కించండి.

వివరాలు	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	12,00,000
ఆ సంవత్సరంలో ప్రారంభం సరకు నిల్వ	1,70,000
ఆ సంవత్సరంలో ముగింపు సరకు నిల్వ	1,30,000
ఆ సంవత్సరంలో చేసిన కొనుగోలు	6,90,000
కొనుగోలు రవాణా	20,000

(సమాధానం: సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి: 5 సార్లు; సరకు నిల్వ మార్పిడి కాలం: 2.4 నెలలు)

9. వేలవన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అమ్మకం ద్వారా వచ్చిన అరువు ఆదాయం ₹ 10,00,000. ఆర్థిక సంవత్సర చివరిలో, సంస్థ యొక్క రుణగ్రస్తులు మరియు వసూలు బిల్లులు వరుసగా ₹ 1,10,000 మరియు ₹ 1,40,000. వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తిని మరియు రుణ వసూలు కాలం (నెలల్లో) లెక్కించండి.

(సమాధానం: వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి: 4 సార్లు; రుణ సేకరణ కాలం: 3 నెలలు)

10. అర్జున్ కంపెనీ లిమిటెడ్ నుండి పొందిన ఈ క్రింది అంశాల నుండి, వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి మరియు అరువు చెల్లింపు కాలం (రోజుల్లో) లెక్కించండి.

వివరాలు	₹
2018 – 2019 సమయంలో అరువు కొనుగోళ్లు	9,50,000
1.4.2018 నాటికి వాణిజ్య రుణదాతలు	60,000
31.3.2019 నాటికి వాణిజ్య రుణదాతలు	50,000
1.4.2018 నాటికి చెల్లింపు బిల్లులు	45,000
31.3.2019 నాటికి చెల్లింపు బిల్లులు	35,000

(సమాధానం: వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి: 10 సార్లు; అరువు చెల్లింపు కాలం: 36.5 రోజులు)

11. గీతా కంపెనీ యొక్క క్రింది సమాచారం నుండి స్థిర ఆస్తుల టర్నోవర్ నిష్పత్తిని లెక్కించండి

(i) సంవత్సరంలో అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం ₹55,00,000.

(ii) సంవత్సరం చివరిలో స్థిరాస్తులు ₹ 5,00,000.

(సమాధానం: స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి: 11 సార్లు)

12. అరుణ కంపెనీ లిమిటెడ్ నుండి పొందిన క్రింది సమాచారం నుండి (i) సరకునిల్వ టర్నోవర్ నిష్పత్తి (ii) వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి (iii) వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి మరియు (iv) స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి లెక్కించండి.

వివరాలు	**2018, మార్చి31,** ₹	**2019, మార్చి 31** ₹
సరకు నిల్వ	3,60,000	4,40,000
వాణిజ్య రాబడులు	7,40,000	6,60,000
వాణిజ్య చెల్లింపులు	1,90,000	2,30,000
స్థిరాస్తులు	6,00,000	8,00,000

అదనపు సమాచారం:
(i) ఆ సంవత్సరంలో అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 35,00,000
(ii) ఆ సంవత్సరంలో కొనుగోలు ₹ 21,00,000
(iii) అమ్మకం ద్వారా వచ్చే ఆదాయ వ్యయం ₹ 16,00,000.
అమ్మకాలు మరియు కొనుగోళ్లను అరువు అమ్మకాలు మరియు అరువు కొనుగోళ్లు అని అనుకోండి.

(సమాధానం: (i) సరకునిల్వ టర్నోవర్ నిష్పత్తి: 4 సార్లు; (ii) వాణిజ్య రాబడుల టర్నోవర్ నిష్పత్తి: 5 సార్లు; (iii) వాణిజ్య చెల్లింపుల టర్నోవర్ నిష్పత్తి: 10 సార్లు; (iv) స్థిరాస్తుల టర్నోవర్ నిష్పత్తి: 5 సార్లు)

లాభదాయక నిష్పత్తులు

13. క్రింది సమాచారం నుండి స్థూల లాభ నిష్పత్తిని లెక్కించండి:
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 2,50,000, అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం ₹ 2,10,000 మరియు కొనుగోళ్లు ₹ 1,80,000.

(సమాధానం: స్థూల లాభ నిష్పత్తి 16%)

14. 2018, మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి పద్మ కంపెనీ యొక్క లాభ నష్టాల నివేదిక ఈ క్రింది విధంగా ఉంది.

లాభ నష్టాల నివేదిక

వివరాలు	**వివరణ సంఖ్య**	**మొత్తం** ₹
I. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం		15,00,000
II. ఇతర ఆదాయం		40,000
III. మొత్తం రాబడి **(I +II)**		**15,40,000**
IV. **ఖర్చులు**:		
వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు		8,60,000
సరకు నిల్వలో మార్పులు		40,000
ఉద్యోగుల ప్రయోజనాల ఖర్చు (జీతాలు)		1,60,000
ఇతర ఖర్చులు	1	1,70,000
మొత్తం ఖర్చులు		12,30,000
V. పన్ను ముందు లాభం (III-IV)		**3,10,000**

ఖాతాలకు వివరణ

వివరాలు	**మొత్తం** ₹
1. ఇతర ఖర్చులు	
కార్యాలయం మరియు పరిపాలనా ఖర్చులు	50,000
అమ్మకం మరియు పంపిణీ ఖర్చులు	90,000
ఫర్నిచర్ అమ్మకంపై నష్టం	30,000
	1,70,000

(సమాధానం: నిర్వహణ వ్యయ నిష్పత్తి 80%)

15. క్రింది సందర్భాలలో నిర్వహణ లాభ నిష్పత్తిని లెక్కించండి.
సందర్భం 1: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 8,00,000, నిర్వహణ లాభం ₹ 2,00,000.
సందర్భం 2: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 20,00,000, నిర్వహణ వ్యయం ₹ 14,00,000.
సందర్భం 3: అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం ₹ 10,00,000, అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంపై స్థూల లాభం 25%, నిర్వహణ ఖర్చులు ₹ 1,00,000

(సమాధానం: నిర్వహణ లాభ నిష్పత్తి – సందర్భం 1:25%; సందర్భం 2:30%; సందర్భం 3:15%)

16. క్రింది వివరాల నుండి వ్యాపార సంస్థ యొక్క నికర లాభ నిష్పత్తిని లెక్కించండి.

వివరాలు	₹
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	9,60,000
అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం	5,50,000
కార్యాలయం మరియు పరిపాలన ఖర్చులు	1,45,000
అమ్మకం మరియు పంపిణీ ఖర్చులు	25,000

(సమాధానం: నికర లాభ నిష్పత్తి 25%)

17. డెరిక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క లాభ నష్టాల నివేదిక నుండి
(i) స్థూల లాభ నిష్పత్తి (ii) నికర లాభ నిష్పత్తిని లెక్కించండి.

లాభ నష్టాల నివేదిక

వివరాలు	₹
I. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	24,00,000
II. ఇతర ఆదాయం:	
పెట్టుబడి ద్వారా వచ్చిన ఆదాయం	70,000
III. మొత్తం ఆదాయాలు **(I+II)**	**24,70,000**
IV. ఖర్చులు:	
వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు	18,80,000
సరకు నిల్వలో మార్పులు	- 80,000
ఉద్యోగుల ప్రయోజనాల ఖర్చు	2,90,000
ఇతర ఖర్చులు	1,10,000
పన్ను కోసం ఏర్పాటు	30,000
మొత్తం ఖర్చులు	22,30,000
సంవత్సరానికి లాభం	**2,40,000**

(సమాధానం: (i) స్థూల లాభ నిష్పత్తి 25% (ii) నికర లాభ నిష్పత్తి 10%)

18. రోవినా కంపెనీ లిమిటెడ్ యొక్క క్రింది వాణిజ్య కార్యకలాపాల నుండి (i) స్థూల లాభ నిష్పత్తి (ii) నికర లాభ నిష్పత్తి (iii) నిర్వహణ వ్యయ నిష్పత్తి (iv) నిర్వహణ లాభ నిష్పత్తిని లెక్కించండి.

లాభ నష్టాల నివేదిక

వివరాలు	₹
I. అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం	4,00,000
II. ఇతర ఆదాయం:	
పెట్టుబడి ద్వారా వచ్చిన ఆదాయం	4,000
III. మొత్తం ఆదాయాలు (I+II)	4,04,000
IV ఖర్చులు:	
వాణిజ్యంలో ఉన్న నిల్వ కొనుగోలు	2,10,000
సరకు నిల్వలో మార్పులు	30,000
ఆర్థిక ఖర్చులు	24,000
ఇతర ఖర్చులు (పరిపాలన మరియు అమ్మకాలు)	60,000
మొత్తం ఖర్చులు	3,24,000
V పన్ను ముందు లాభం (III - IV)	80,000

(సమాధానం: (i) స్థూల లాభ నిష్పత్తి 40% (ii) నికర లాభ నిష్పత్తి 20%
(iii) నిర్వహణ వ్యయ నిష్పత్తి 75% (iv) నిర్వహణ లాభ నిష్పత్తి 25%)

19. 2019, మార్చి 31 నాటికి అబ్దుల్ కంపెనీ యొక్క ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) యొక్క సారం ఈ క్రింది విధంగా ఉంది:

వివరాలు	₹
I ఈక్విటీ మరియు అప్పులు	
1. వాటాదారుల నిధులు	
(ఎ) వాటా మూలధనం	2,00,000
(బి) రిజర్వులు మరియు మిగులు	50,000
2. దీర్ఘకాలిక అప్పులు	
దీర్ఘకాలిక రుణాలు	1,50,000
3. ప్రస్తుత అప్పులు	
(ఎ) వాణిజ్య చెల్లింపులు	1,30,000
(బి) ఇతర ప్రస్తుత అప్పులు	5,000
(సి) స్వల్పకాలిక ఏర్పాటు	20,000
మొత్తం	**5,55,000**

సంవత్సరానికి వడ్డీ మరియు పన్ను చెల్లించక ముందు నికర లాభం ... 60,000. ఆ సంవత్సరంలో ఉపయోగించిన మూలధనంపై రాబడిని లెక్కించండి.

(సమాధానం:: ఉపయోగించిన మూలధనంపై రాబడి: 15%)

సందర్భ పరిశీలన

ఐదుగురు స్నేహితులు ఒక్కొక్కరు ₹ 50,000 పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకుంటారు. అయితే, ఈ ఐదుగురికీ వారి పెట్టుబడి నిర్ణయానికి భిన్నమైన ప్రమాణాలు ఉన్నాయి. ఫాతిమా తన పెట్టుబడి నుండి అధిక రాబడిని పొందాలనుకుంటుంది. తేన్మొళి బాగా పనిచేస్తున్న సంస్థలో పెట్టుబడులు పెట్టాలనుకుంటుంది. ఖర్చులను అదుపులో ఉంచుకునే సంస్థలో పెట్టుబడులు పెట్టాలని నివేథా కోరుకుంటుంది. సుప్రజ ఒక నైతిక పెట్టుబడిదారు. ఆమె కంపెనీకి సరుకులు సరఫరా చేసేవారి బకాయిలను వారు సకాలంలో అందుకునేలా జాగ్రత్త పడుతారు. దివ్య మంచి ఆర్థిక ద్రవ్యత్వపు స్థానం ఉన్న కంపెనీలో పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నది.

వారు మూడు వేర్వేరు కంపెనీల ఆర్థిక నివేదికలను పోల్చాలని మరియు నిష్పత్తులను లెక్కించాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరికీ వారి పెట్టుబడి నిర్ణయానికి తగిన నిష్పత్తులను సూచించండి.

మరింత అన్వేషించడానికి

మరింత సమాచారాన్ని ఉపయోగించినప్పుడు నిష్పత్తులను లెక్కించడం కష్టమవుతుంది. దీనికి ఏదైనా పరిష్కారం అందుబాటులో ఉందా?

పరిశీలనా గ్రంథాలు

1. M C Shukla, T S Grewal and S C Gupta, Advanced Accounts, Volume II 19th ed., 2017, S.Chand Publishing, New Delhi.
2. S.N. Maheswari, Mangement Accounting, 11th ed., 2014, Sultan Chand and Sons, New Delhi.
3. Dalston L Cecil and Jenitra L Merwin, Management Accounting, 3rd ed., 2017, Learntech Press, Trichy.
4. Accounting, Intermediate Course, 2017, The Institute of Chartered Accountants of India, New Delhi.

యూనిట్

10

కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ – టాలీ

COMPUTERISED ACCOUNTING SYSTEM-TALLY

విషయ సూచిక

10.1 పరిచయం
10.2. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ యొక్క అనువర్తనాలు (CAS)
10.3 స్వయంచాలక (ఆటోమేటెడ్) అకౌంటింగ్ వ్యవస్థ
10.4 అకౌంటింగ్ నివేదికల రూపకల్పన
10.5. ఇతర సమాచార వ్యవస్థతో డేటా మార్పిడి
10.6. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ యొక్క అనువర్తనాలు – Tally తో GST ప్యాకేజ్
10.7. అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ యొక్క ఆచరణాత్మక అనువర్తనం – Tally .ERP 9

గుర్తుచేసుకోవలసిన అంశాలు

గుర్తుచేసుకోవలసిన అంశాలు కంప్యూటరీకరించిన అకౌంటింగ్ విధానం – Tally నేర్చుకునే ముందు ఈ క్రింది అంశాలను గుర్తుచేసుకోవాలి:

- అకౌంటింగ్ యొక్క ప్రాథమిక సూత్రాలు
- జంట పద్దు విధానం
- అకౌంటింగ్ యొక్క ప్రాథమిక నియమాలు
- కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ (CAS)
- చిట్టా పద్దులు వ్రాయడం
- సహాయక చిట్టాలు
- ఆవర్జాలో నమోదు చేయుట
- ముగింపు ఖాతాలు

అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు అర్థం చేసుకోవడానికి

- స్వయంచాలక అకౌంటింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం
- Tally ERP 9 ఉపయోగించి ఖాతాల పుస్తకాలను నిర్వహించడం మరియు నివేదికలను రూపొందించడం.

తెలుసుకోవలసిన ముఖ్య పదాలు

- టాలీ యొక్క గేట్‌వే
- అకౌంటింగ్ సమూహాలు
- అకౌంటింగ్ లక్షణాలు
- వసూళ్లు వోచర్
- చెల్లింపు వోచర్
- ఎదురు (కాంట్రా) వోచర్
- కొనుగోలు వోచర్
- అమ్మకాల వోచర్
- చిట్టా వోచర్

AW8F2

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 327 10-03-2022 15:11:00

10.1 పరిచయం (Introduction)



విద్యార్థుల కార్యాచరణ 10.1

అకౌంటింగ్ రికార్డులను నిర్వహించడానికి స్వయంచాలక (ఆటోమేటెడ్) అకౌంటింగ్ వ్యవస్థ ఎంత ప్రయోజనకరంగా ఉందో తెలుసుకోవడానికి పెద్ద కంపెనీ అకౌంటెంట్‌ను ఇంటర్వ్యూ చేయండి

కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ అనేది కంప్యూటర్లను ఉపయోగించి ఖాతాలను నిర్వహించే వ్యవస్థ. ఇది ఖాతాలను నిర్వహించడానికి మరియు అకౌంటింగ్ నివేదికలను తయారు చేయడానికి అకౌంటింగ్ కార్యకలాపాల ను కంప్యూటరీకరించిన ప్రక్రియ ఇందులో ఉంటుంది. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ వివిధ నివేదికలను రూపొందించడానికి అకౌంటింగ్ కార్యకలాపాలను, ఇన్‌పుట్‌గా తీసుకొంటుంది మరియు అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ద్వారా వాటిని ప్రాసెస్ చేస్తుంది.

10.2. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ యొక్క అనువర్తనాలు (Applications of Computerised Acounting System (CAS))

కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ యొక్క అనువర్తనాలు క్రింది విధంగా ఉన్నాయి:

1. **అకౌంటింగ్ రికార్డులను నిర్వహించడం:** కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థలో అకౌంటింగ్ రికార్డులను చాలా కాలం పాటు సులభంగా మరియు సమర్థవంతంగా నిర్వహించవచ్చు. దీనికి పెద్ద మొత్తంలో భౌతిక స్థలం అవసరం లేదు. ఇది డేటా మరియు సమాచారాన్ని త్వరగా మరియు కచ్చితంగా తిరిగి పొందు అవకాశం కలిగిస్తుంది.
2. **సరకునిల్వ (ఇన్వెంటరీ) నిర్వహణ:** కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ సరకునిల్వ సమర్థవంతముగా నిర్వహించడానికి మార్గం సుగమం చేస్తుంది. వేగంగా కదిలే, నెమ్మదిగా కదిలే మరియు వాడుకలో లేని సరకునిల్వను గుర్తించవచ్చు. సరకు నిల్వ, సరకు నిల్వ ఎంత ఉంది, సరుకు నిల్వ స్థాయి మొదలైన వాటి గురించి నవీకరించబడిన సమాచారాన్ని తక్షణమే పొందవచ్చు.
3. **చెల్లించవలసిన జీతాలు:** పేరోల్ అనేది ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాన్ని లెక్కించడం. ఉద్యోగుల వేతనం పని చేసిన గంటలు లేదా రోజులు లేదా ఉత్పత్తి చేసిన యూనిట్ల ఆధారంగా లెక్కించవచ్చు. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ ఉద్యోగుల హాజరును నమోదు చేస్తుంది, జీతం మొత్తాన్ని లెక్కిస్తుంది మరియు ప్రావిడెంట్ ఫండ్స్ మరియు ఆదాయపు పన్ను వంటి మొదలైన తగ్గింపులను చేస్తుంది.
4. **నివేదికల తయారీ:** కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ వివిధ దినచర్య మరియు నిర్దిష్ట ప్రయోజన నివేదికలను రూపొందించడానికి సహాయపడుతుంది.
5. **డేటాను పంపడం / స్వీకరించడం:** అకౌంటింగ్ డేటా మరియు సమాచారాన్ని సంస్థలో అవసరమైన వారి నుండి మరియు సంస్థ బయట వారికి పంపవచ్చు లేదా స్వీకరించవచ్చు.
6. **పన్ను:** కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ వివిధ పన్నులను లెక్కించడానికి మరియు వీటిని తీసి, ప్రభుత్వ ఖాతాలో జమ చేయడానికి సహాయపడుతుంది.

10.3 స్వయంచాలక అకౌంటింగ్ వ్యవస్థ (Automated accounting system)

స్వయంచాలక అకౌంటింగ్ వ్యవస్థ అనేది అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ సహాయంతో నవీనమైన అకౌంటింగ్ రికార్డులను నిర్వహించే ఒక విధానం. చేతివ్రాత (మాన్యువల్) అకౌంటింగ్ వ్యవస్థ కింద ఎంట్రీలు వేర్వేరు పుస్తకాల ఖాతాలలో తయారు చేయబడతాయి, అయితే అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలు ఒక ఫీల్డ్ లేదా ఒక చోట మాన్యువల్ ఎంట్రీని అనుమతిస్తాయి. అక్కడ నుండి, సాఫ్ట్‌వేర్ స్వయంచాలకంగా లావాదేవీని సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలోని అన్ని ఇతర సంబంధిత రికార్డులతో సంబంధం కలిగి ఉంటుంది.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 328 10-03-2022 15:11:01

10.4 అకౌంటింగ్ నివేదికల రూపకల్పన (Designing the accounting reports)

అకౌంటింగ్ నివేదిక అనేది అకౌంటింగ్ సమాచారం యొక్క సంకలనం, ఇది వ్యాపార సంస్థ యొక్క అకౌంటింగ్ రికార్డుల నుండి తీసుకొన్న సమాచారాన్ని సంకలన చేస్తుంది. అకౌంటింగ్ నివేదికలను సాధారణ నివేదికలు మరియు ప్రత్యేక ప్రయోజన నివేదికలుగా వర్గీకరించవచ్చు.

సాధారణ అకౌంటింగ్ నివేదికలు

(ఎ) రోజు వారి పుస్తకాలు / చిట్టా

(బి) ఆవర్జా పుస్తకము (లెడ్జర్)

(సి) అంకణా (ట్రయల్ బ్యాలెన్స్)

(డి) ఆదాయ నివేదిక

(ఇ) ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

(ఎఫ్) నగదు ప్రవాహ నివేదిక

సాధారణ అకౌంటింగ్ నివేదికలతో పాటు వినియోగదారు యొక్క అవసరాలకు అనుగుణంగా తయారుచేసిన నివేదికను ప్రత్యేక ప్రయోజన నివేదిక అంటారు.

అకౌంటింగ్ నివేదికల రూపకల్పనలో ఉన్న దశలు క్రింది విధంగా ఉన్నాయి:

1. నివేదికను రూపొందించే లక్ష్యాన్ని నిర్వచించండి
2. నివేదిక యొక్క నిర్మాణాన్ని పేర్కొనండి
3. రికార్డుల నుండి డేటాను తిరిగి పొందడానికి, సవరించడానికి, జోడించడానికి లేదా తొలగించడానికి డేటాబేస్‌తో సంభాషించడానికి డేటాబేస్ ప్రశ్నలను సృష్టించడం.

10.5. ఇతర సమాచార వ్యవస్థతో డేటా మార్పిడి (Data exchange with other information system)

నిర్వహణ సమాచార వ్యవస్థ అనేది నిర్వహణ యొక్క అన్ని స్థాయిలలో నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన సమాచారాన్ని అందించే వ్యవస్థ. వీటిలో ఉత్పత్తి సమాచార వ్యవస్థ, మార్కెటింగ్ సమాచార వ్యవస్థ, మానవ వనరుల సమాచార వ్యవస్థ మరియు అకౌంటింగ్ సమాచార వ్యవస్థ ఉన్నాయి. అకౌంటింగ్ సమాచార వ్యవస్థ ఆర్థిక డేటాను సేకరిస్తుంది, వాటిని ప్రాసెస్ చేస్తుంది మరియు వివిధ వినియోగదారులకు సమాచారాన్ని అందిస్తుంది. అకౌంటింగ్ సమాచార వ్యవస్థకు సమాచారం అందించడానికి తయారీ, మార్కెటింగ్ మరియు మానవ వనరులు వంటి సమాచార వ్యవస్థల నుండి డేటా అవసరం అవుతుంది. అదేవిధంగా, ఇతర సమాచార వ్యవస్థలకు సమాచారాన్ని అందించడానికి అకౌంటింగ్ సమాచార వ్యవస్థ డేటా అవసరం. అందువల్ల, సమాచార వ్యవస్థల మధ్య డేటా మార్పిడి అనివార్యం. ఉదాహరణకు, చెల్లించాల్సిన వేతనాల మొత్తాన్ని లెక్కించడానికి ఉత్పత్తి సమాచార వ్యవస్థ మరియు మానవ వనరుల సమాచార వ్యవస్థ నుండి డేటా అవసరం అవుతుంది.

10.6 కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ యొక్క అనువర్తనాలు (Application of computerised accounting system – Tally with GST package)

Tally అనేది ఎక్కువగా ఉపయోగించే ఫైనాన్షియల్ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌లో ఒకటి. దీనిని వివిధ రకాల వ్యాపార మరియు పరిశ్రమ సంస్థలు ఉపయోగిస్తాయి. ఇది సమగ్ర వ్యాపార అకౌంటింగ్ మరియు సరకు నిల్వ నిర్వహణ సాఫ్ట్‌వేర్, ఇది బహుళ భాషా కార్యకలాపాలు, ఆన్‌లైన్ విధులు, చట్టబద్ధంగా మద్దతు ఇచ్చే నివేదికలు మొదలైన వివిధ సౌకర్యాలను అందిస్తుంది.

2009లో, Tally Solutions Tally.ERP 9 అనే సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టింది. ఈ సాఫ్ట్‌వేర్ సమగ్ర వ్యాపార నిర్వహణ పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది అన్ని ఖాతాల పుస్తకాలను నిర్వహిస్తుంది. వసూళ్లు కోసం వోచర్లు, చెల్లింపు, అమ్మకాలు, కొనుగోళ్లు మొదలైన వివిధ రకాల వోచర్లను లావాదేవీలను నమోదు చేయడానికి

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 329 10-03-2022 15:11:01

ఉపయోగించవచ్చు. ఇది పుస్తక నిర్వహణ యొక్క జంట పద్దు విధానాల సూత్రాన్ని అనుసరిస్తుంది. ఇది 2017లో, భారతీయ వస్తువుల మరియు సేవల పన్ను (GST) అవసరాలకు అనుగుణంగా నవీనకరించబడింది.

10.7. అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ యొక్క ఆచరణాత్మక అనువర్తనం – Tally.ERP 9

అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ యొక్క ఆచరణాత్మక అనువర్తనం – Tally

1. ప్రారంభ Tally (**Starting Tally**)


క్రింద ఇచ్చిన విధంగా రెండు మార్గాల్లోనూ ప్రారంభించవచ్చు:

Click on Start > All Programs > Tally.ERP 9 > Tally.ERP 9 icon

(or)

Click on Tally.ERP 9 icon (shortcut) on the desktop

మీరు క్రొత్తగా ఇన్‌స్టాల్ చేసిన Tally–ని తెరిచినపుడు పటము 10.1 లో చూపిన విధంగా తెర కనిపిస్తుంది.



పటము 10.1 కొత్తగా ఇన్‌స్టాల్ చేసిన Tally తెర

Tally ప్రారంభించిన తర్వాత, తెరపై ఎంపికల జాబితా నుండి ఉపయోగించాల్సిన పద్ధతిని ఎంచుకోండి. మీకు లైసెన్స్ అందుబాటులో ఉంటే, 'Activate Your License' ఎంచుకోండి. లేకపోతే ''Work in Education Mode' ఎంచుకోండి.



Tally.ERP 9 ను లైసెన్స్ లేకుండా ఉపయోగించవచ్చు. కానీ, లావాదేవీల తేదీకి 1, 2 మరియు 31 మాత్రమే నమోదు చేయవచ్చు.

అభ్యాసం కోసం, 'Work in Education Mode' ఎంపిక చేయబడింది. ఎంచుకున్న తర్వాత, పటము 10.2లో చూపిన విధంగా తెర కనిపిస్తుంది.


2. **కంపెనీని రూపొందించడం (Creation of a company)**

Tally లో ఖాతాలను నిర్వహించాల్సిన కంపెనీ యొక్క వివరాలను నమోదు చేయడం చాలా అవసరం. కంపెనీలను రూపొందించడానికి, ఈ క్రింది దశలను అనుసరించాలి:


Company Info > Create Company

Tally యొక్క మొదటి తెరలో సృష్టించి కంపెనీని ఎంచుకున్న తరువాత, పటము 10.3 లో చూపిన విధంగా కంపెనీ రూపొందించిన తెరపై కనిపిస్తుంది

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 330 10-03-2022 15:11:01



పటము 10.2 Tally లో మొదటి తెర



పటము 10.3 కంపెనీ సృష్టించిన తెర.

టాలీ పేరు, చిరునామా, పుస్తకాలు మరియు ఆర్థిక సంవత్సర వివరాలు, భద్రతా నియంత్రణ, ప్రాథమిక కరెన్సీ సమాచారం మొదలైనవాటిని అడుగుతుంది. ప్రస్తుతం, Tally-కి అవసరమైన విధంగా కంపెనీ యొక్క అన్ని వివరాలను అందించండి. అన్ని ఎంట్రీలను పూర్తయిన తర్వాత డేటాను అంగీకరించడానికి మరియు కంపెనీలను సృష్టించడానికి 'అవును' ఎంచుకోండి.

విద్యార్థి గమనిక:

అభ్యాస ప్రయోజనం కోసం, పేరును మాత్రమే నమోదు చేయండి మరియు మిగతావన్నీ దానిలో ఉన్నాయని నిర్ధారించుకోండి.

పై దశలను అనుసరించడం ద్వారా చాలా కంపెనీలను రూపొందించవచ్చు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 331 10-03-2022 15:11:01

3. గేట్వే ఆఫ్ టాలీ (Gateway of Tally)


ఒక కంపెనీని సృష్టించిన తరువాత మరియు ప్రతిసారీ Tally ని ప్రారంభించిన తరువాత, పటము 10.4 లో చూపిన విధంగా టాలీ యొక్క తెర కనిపిస్తుంది. ఈ తెరను గేట్వే ఆఫ్ టాలీ అంటారు. ఇది ఎడమ పేన్‌లో ఎంచుకున్న కంపెనీల జాబితా క్రింద ఎంచుకున్న సంస్థను ప్రదర్శిస్తుంది.

గేట్వే ఆఫ్ టాలీ లావాదేవీలు మరియు నివేదికలు వంటి ఎంపికల జాబితా కుడి పేన్‌లో చూపిస్తుంది. ప్రతి జాబితా ఎంపికకు సత్వరమార్గం కీ ఎంపిక యొక్క పేరు నుండి వచ్చిన అక్షరం, ఇది ఎరుపు రంగులో హైలైట్ అయివుంటుంది.

Tally ERP 9 తో శీఘ్ర పరస్పర చర్య కోసం F1 మరియు F2 వంటి బటన్లతో నిలువు బటన్ బార్ తెర కుడి వైపున ఉంటుంది.

దిగువ క్షితిజ సమాంతర సమాచార ప్యానెల్‌లో ఉత్పత్తి, వెర్షన్, లైసెన్స్, కాన్ఫిగరేషన్ మరియు కాలిక్యులేటర్ వివరాలు ప్రదర్శించబడతాయి.

గేట్వే ఆఫ్ టాలీ తెర క్రింది విధముగా కనిపిస్తుంది:



పటము 10.4 గేట్వే ఆఫ్ టాలీ

4. ముగింపు టాలీ (Closing Tally)

Tally ని మూసివేయడానికి ఈ క్రింది రెండు మార్గాలు ఉన్నాయి:

Press Esc Key > Press Enter or Y or Click on Yes

(or)

Press Ctrl + Q


5. కంపెనీలను ఎంచుకోవడం (Select a company)

మీరు బహుళ కంపెనీలను రూపొందించినట్లయితే ఒక నిర్దిష్ట కంపెనీను ఎంచుకోవడానికి, Tally-ని తెరిచిన తరువాత, నిలువు బటన్ బార్ నుండి F1 (Cmp ఎంచుకోండి) క్లిక్ చేయండి. Tally.ERP 9 ఇప్పటికే సృష్టించిన కంపెనీల జాబితాతో ఎంచుకొన్న కంపెనీ తెరపై ప్రదర్శిస్తుంది. అకౌంటింగ్ నిర్వహించాల్సిన కంపెనీలను ఎంచుకోండి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 332 10-03-2022 15:11:01

6. కంపెనీ లక్షణాలు (Company features)

కంపెనీలను సృష్టించిన తరువాత Tally.ERP 9 యొక్క లక్షణాలను సెటప్ చేయడం అవసరం. Tally ERP 9 లోని లక్షణాలు వినియోగదారు అవసరానికి అనుగుణంగా ఆర్థిక రికార్డులను నిర్వహించడానికి ఐచ్ఛిక ఎంపికలుగా అందించబడిన సామర్థ్యాల సమితి అగును. కంపెనీ లక్షణాల జాబితాకు వెళ్లడానికి నిలువు బటన్ బార్ నుండి F11: ఫీచర్స్ క్లిక్ చేయండి. ఇది అకౌంటింగ్ లక్షణాలు, సరకునిల్వ లక్షణాలు మొదలైనవి కలిగి ఉంటుంది. పటము 10.5 లో చూపిన విధంగా కంపెనీ లక్షణాలు తెర కనిపిస్తుంది.



పటము 10.5 కంపెనీ లక్షణాలు తెర

7. అకౌంటింగ్ లక్షణాలు (Accounting Features)

సాధారణ అకౌంటింగ్ లక్షణాలలో 'ఖాతాలను మాత్రమే నిర్వహించండి', 'ఖాతాలను మరియు సరకు నిల్వను సమగ్రపరచండి' మరియు 'లాభ నష్టానికి బదులుగా ఆదాయ / వ్యయాల ఖాతాలను వాడండి'. ఇతర అకౌంటింగ్ లక్షణాలలో ఇన్వాయిస్ మరియు బ్యాంకింగ్ లక్షణాలు మొదలైనవి ఉంటాయి.

అభ్యాస ప్రయోజనం కోసం, అకౌంటింగ్ అంశాలు మాత్రమే తీసుకొంటారు మరియు సరకు నిల్వ లక్షణాలు తీసుకోరు .


కంపెనీ లక్షణాల జాబితా నుండి అకౌంటింగ్ లక్షణాలను ఎంచుకోండి. సాధారణ అకౌంటింగ్ లక్షణాల క్రింద, 'ఖాతాలను మాత్రమే నిర్వహించు ఎంపికకు 'అవును' సెట్ చేయండి. అన్ని ఇతర లక్షణాలను సాధారణ విలువలు వదిలివేసి, 'అవును' అంగీకరించండి.

పటము 10.6 లో చూపిన విధంగా అకౌంటింగ్ లక్షణాల తెర కనిపిస్తుంది. (తదుపరి పేజీ చూడండి).

8. చట్టబద్ధమైన మరియు పన్నుల లక్షణాలు (Statutory and Taxation features)

చట్టపరమైన మరియు పన్ను లక్షణాలలో వస్తువులు మరియు సేవల పన్ను (GST), విలువ ఆధారిత పన్ను (VAT) మరియు వనరుల నుండి పన్ను తీసివేయబడుతుంది (TDS). వస్తువులు మరియు సేవల పన్నును ప్రారంభించడానికి చేయడానికి 'వస్తువులు మరియు సేవల పన్నును ప్రారంభించు' కోసం 'అవును' ఎంపికను ఎంచుకోండి. అభ్యాస ప్రయోజనం కోసం ' లేదు' యొక్క సాధారణ విలువకు ఎంపిక చేయబడింది.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 333 10-03-2022 15:11:03



పటము 10.6 అకౌంటింగ్ లక్షణాల తెర

9. అకౌంటింగ్ సమూహాలను సృష్టించడం (Creating Accounting Groups)

Tally-లోని ఒక సమూహం అదే లక్షణాలతో కూడిన ఆవర్జా (లెడ్జర్ల) సమూహం అగును. ఇప్పటికే సృష్టించిన అకౌంటింగ్ సమూహాలు ఉన్నాయి. చాలా కంపెనీలు వాటిని అకౌంటింగ్‌లో విస్తృతంగా ఉపయోగిస్తాయి. ఈ ముందే నిర్వచించిన అకౌంటింగ్ సమూహాలు వివిధ ఖాతాలను ఆస్తులు, బాధ్యతలు, ఆదాయం మరియు ఖర్చులుగా వర్గీకరించే ప్రాథమిక అకౌంటింగ్ సూత్రానికి అనుగుణంగా ఉంటాయి. అవి క్రింద చూపించబడ్డాయి:

	List of Groups
1	Bank Accounts
2	Bank OCC A/c
3	Bank OD A/c
4	Branch / Divisions
5	Capital Account
6	Cash-in-Hand
7	Current Assets
8	Current Liabilities
9	Deposits (Assets)
10	Direct Expenses
11	Direct Incomes
12	Duties & Taxes
13	Expenses (Direct)
14	Expenses (Indirect)
15	Fixed Assets
16	Income (Direct)
17	Income (Indirect)

	List of Groups
18	Indirect Expenses
19	Indirect Incomes
20	Investments
21	Loans & Advances (Asset)
22	Loans (Liability)
23	Misc.Expenses (ASSET)
24	Provisions
25	Purchase Accounts
26	Reserves & Surplus
27	Retained Earnings
28	Sales Accounts
29	Secured Loans
30	Stock-in-Hand
31	Sundry Creditors
32	Sundry Debtors
33	Suspense A/c
34	Unsecured Loans


సమూహాలను ప్రాథమిక సమూహాలు మరియు ఉప సమూహాలుగా వర్గీకరించారు. ప్రాథమిక సమూహాలలో మూలధన ఖాతా, ప్రస్తుత అప్పులు, స్థిరాస్తులు మరియు ప్రస్తుత ఆస్తులు మొదలైనవి ఉన్నాయి. ఉప సమూహంలో నిల్వలు మరియు రిజర్వులు, వివిధ రుణదాతలు, వివిధ రుణగ్రస్తులు మరియు మొదలైనవి ఉన్నాయి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 334 10-03-2022 15:11:03

ముందే నిర్వచించిన సమూహాలను చూడటానికి:

Gateway of Tally > Masters > Accounts Info > Groups > Single Group > Display

ఎంచుకున్న తర్వాత, పటము 10.7 లో చూపిన విధంగా టాలీ యొక్క తెర కనిపిస్తుంది.



పటము 10.7 సమూహాల జాబితా

ఏదైనా అదనపు సమూహాలు అవసరమైతే, దానిని ఈ క్రింది విధంగా రూపొందించవచ్చు:

Gateway of Tally > Masters > Accounts Info > Groups > Single Group > Create

10. ఆవర్జా ఖాతాలు (Ledger Accounts)

Tally లో, లావాదేవీలను నమోదు చేయడానికి మీరు సంబంధిత ఆవర్జా (లెడ్జర్) ఖాతాతో లావాదేవీలను గుర్తించాలి. Tally–కి రెండు ముందే నిర్వచించిన ఆవర్జా (లెడ్జర్)లు ఉన్నాయి, నగదు మరియు లాభనష్టాల ఖాతా. వినియోగదారు వారి అవసరాల ఆధారంగా వివిధ ఇతర ఆవర్జా (లెడ్జర్)ను రూపొందించు కోవచ్చు.

ఆవర్జా (లెడ్జర్) రూపొందించడానికి:

Gateway of Tally > Masters > Accounts Info > Ledgers > Single Ledger > Create

ఎంచుకున్న తర్వాత, పటము 10.8 లో చూపిన విధంగా టాలీ తెర కనిపిస్తుంది.

ఒక ఆవర్జా (లెడ్జర్)ను రూపొందించేటప్పుడు పేరు మరియు ఆవర్జా (లెడ్జర్) ఖాతాను ఏ సమూహం కింద వస్తుందో వర్గీకరించాలి. అన్ని ఇతర లక్షణాలను మార్చకుండా 'అవును' అంగీకరించండి.


11. సమూహం మరియు లెడ్జర్ మార్చడం (Modification of group and ledger)

సమూహం మరియు ఆవర్జా (లెడ్జర్) మార్చవచ్చు లేదా తొలగించవచ్చు. మీరు వినియోగదారు నిర్వచించిన సమూహం / ఆవర్జా (లెడ్జర్) వివరాలను పూర్తిగా సవరించవచ్చు. ముందుగా నిర్వచించిన సమూహం / ఆవర్జా (లెడ్జర్) కోసం పేరు మాత్రమే మార్చవచ్చు. ముందుగా నిర్వచించిన సమూహం / ఆవర్జా (లెడ్జర్)ను తొలగించలేరు. అయినప్పటికీ, వినియోగదారు నిర్వచించిన సమూహం / ఆవర్జా (లెడ్జర్) తొలగించవచ్చు.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 335 10-03-2022 15:11:04

ఆవర్జా (లెడ్జర్)ను తొలగించడానికి:

Gateway of Tally > Masters > Accounts Info > Ledgers > Single Ledger > Alter > Select the Ledger to be deleted > Alt D > Yes



పటము 10.8 ఆవర్జా (లెడ్జర్)ను రూపొందించుట

12. వోచర్లు (Vouchers)

వోచర్ అనేది లావాదేవీల వివరాలను కలిగి ఉన్న పత్రం. లావాదేవీలు వోచర్ ఎంట్రీల ద్వారా నమోదు చేయబడతాయి. Tally కి ముందుగా నిర్వచించిన వోచర్లు కొనుగోళ్లు, అమ్మకాలు, చెల్లింపులు, వసూళ్లు మరియు ఎదురు (కాంట్రా) కలిగి ఉంది.

వోచర్ రకాల జాబితా చూడడానికి:

Gateway of Tally > Masters > Accounts Info > Voucher Types > Display

వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా, అదనపు వోచర్ రకాన్ని రూపొందించవచ్చు. కంపెనీలలో ఈ క్రింది కొన్ని ప్రధాన అకౌంటింగ్ వోచర్లు ఉపయోగించబడతాయి:

i) వసూళ్లు వోచర్ (Receipt Voucher)
ii) చెల్లింపు వోచర్ (Payment Voucher)
iii) ఎదురు వోచర్ (Contra Voucher)
iv) కొనుగోలు వోచర్ (Purchase Voucher)
v) అమ్మకాల వోచర్ (Sales Voucher)
vi) చిట్టా వోచర్ (Journal Voucher)

(i) వసూళ్లు వోచర్ (Receipt Voucher)

వసూళ్లకు సంబంధించిన అన్ని లావాదేవీలు నగదు ద్వారా లేదా బ్యాంకు ద్వారా వసూళ్లు వోచర్ ఉపయోగించి నమోదు చేస్తారు. ఈ వోచర్‌లో, నగదు లేదా బ్యాంకు ఖాతాలను డెబిట్ చేయడానికి మరియు ఇతర ఆవర్జా (లెడ్జర్) ఖాతాలను క్రెడిట్ చేయడానికి ఉపయోగించబడుతుంది.

వసూళ్లను నమోదు చేయడానికి:

Gateway of Tally > Transactions > Accounting Vouchers > F6:Receipt

(ii) చెల్లింపు వోచర్ (Payment Voucher)

చెల్లింపులకు సంబంధించిన అన్ని లావాదేవీలు నగదు లేదా బ్యాంకు ద్వారా చెల్లింపు వోచర్‌ను ఉపయోగించి నమోదు చేస్తారు. ఈ వోచర్‌లో, నగదు లేదా బ్యాంకు ఖాతాలను క్రెడిట్ చేయడానికి మరియు ఇతర ఆవర్జా (లెడ్జర్) ఖాతాలను డెబిట్ చేయడానికి ఉపయోగించబడుతుంది.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 336 10-03-2022 15:11:04

చెల్లింపును నమోదు చేయడానికి:

Gateway of Tally > Transactions > Accounting Vouchers > F5:Payment

(iii) ఎదురు వోచర్ (Contra Voucher)

ఎదురు వోచర్‌ను ఉపయోగించి నగదు ఖాతా మరియు బ్యాంకు ఖాతా రెండింటినీ కలిగి ఉన్న లావాదేవీ నమోదు చేసారు ఈ లావాదేవీ బ్యాంకు ఖాతాలోకి నగదు జమ చేయడం లేదా బ్యాంకు ఖాతా నుండి నగదు ఉపసంహరించుకోవడం కోసం కావచ్చు.

ఎదురు నమోదు చేయడానికి:

Gateway of Tally > Transactions > Accounting Vouchers > F4:Contra

(iv) కొనుగోలు వోచర్ (Purchase Voucher)

వస్తువుల నగదు మరియు అరువు కొనుగోళ్లను నమోదు చేయడానికి కొనుగోలు వోచర్లు ఉపయోగిస్తారు.

కొనుగోలు నమోదు చేయడానికి:

Gateway of Tally > Transactions > Accounting Vouchers > F9:Purchase

(vi) అమ్మకాల వోచర్ (Journal Voucher)

సరకు నగదు మరియు అరువు అమ్మకాలు రెండింటినీ నమోదు చేయడానికి అమ్మకాల వోచర్లు ఉపయోగిస్తారు.

అమ్మకాలను నమోదు చేయడానికి:

Gateway of Tally > Transactions > Accounting Vouchers > F8:Sales

(vi) చిట్టా వోచర్ (Journal Voucher)

నగదు, బ్యాంకు, కొనుగోళ్లు మరియు అమ్మకాలు కాకుండా తరుగుదల, సంశయాత్మక బాకీలు నిధికి కేటాయింపు వంటి ఇతర లావాదేవీలను నమోదు చేయడానికి తగిన జర్నల్ వోచర్లు ఉపయోగించబడతాయి.

చిట్టా నమోదు చేయడానికి:

Gateway of Tally > Transactions > Accounting Vouchers > F7:Journal

వోచర్ ఉపయోగించి లావాదేవీలను నమోదు చేయడానికి, అకౌంటింగ్ వోచర్ రూపొందించి ఉపయోగించాలి. అకౌంటింగ్ వోచర్‌ను రూపొందించడంలో వోచర్ పేరు మరియు సంఖ్య, వోచర్ తేదీ, వివరాలు, డెబిట్ మరియు క్రెడిట్ మరియు వివరణాత్మకముగా ఉంటుంది.

ఆచరణాత్మక సమస్య 1

Tally లో ఈ క్రింది లావాదేవీలను నమోదు చేయండి.

1. రాబర్ట్.₹ 1,00,000 మూలధనంతో రవాణా వ్యాపారాన్ని ప్రారంభించాడు.
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఒక ఖాతా తెరచి ₹ 30,000 డిపాజిట్ చేశాడు.
3. ₹ 10,000 నగదు చెల్లించి ఫర్నిచర్ కొనుగోలు చేసింది.
4. మొహైదీన్ నుండి అరువు మీద వస్తువులను ₹ 20,000 లకు కొనుగోలు చేసెను.
5. నగదు అమ్మకాలు ₹ 8,000
6. రత్నం నుండి వస్తువులను కొనడానికి మరియు డిపాజిట్ మెషిన్ ద్వారా చెల్లించిన మొత్తం ₹ 5,000
7. రోనీకి అరువు మీద అమ్మిన సరుకులు ₹ 60,000
8. కార్యాలయ ఉపయోగం కోసం బ్యాంకు నుండి తీసుకొన్న నగదు ₹ 9,000
9. మొహైదీన్ కు చెక్ ద్వారా పాక్షిక చెల్లింపు ₹ 10,000
10. రోనీ చెల్లించవలసిన మొత్తంలో కొంత భాగాన్ని నగదుగా చెల్లించాడు ₹ 5,000
11. ఎలక్ట్రానిక్ లావాదేవీల ద్వారా ఉద్యోగులకు చెల్లించే జీతాలు ₹ 6,000
12. నగదు రూపంలో చెల్లించే వేతనాలు ₹ 3,000
13. పాండియన్ లిమిటెడ్ నుండి అరువు మీద కొనుగోలు చేసిన స్టేషనరీ .₹ 4,000

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 337 10-03-2022 15:11:04

జవాబు:

లావాదేవీలను విశ్లేషించడం, చిట్టా పద్దులను నమోదు చేయడం, వోచర్ రకం మరియు సమూహ రకాలను గుర్తించడం:

Sl. No.	Particulars	Debit ₹	Credit ₹	Voucher type	Group
1	Cash A/c Dr. To Robert's Capital A/c	1,00,000	 1,00,000	Receipt Voucher	Cash-in-Hand Capital Account
2	State Bank of India A/c Dr. To Cash A/c	30,000	 30,000	Contra Voucher	Bank Accounts Cash-in-Hand
3	Furniture A/c Dr. To Cash A/c	10,000	 10,000	Payment Voucher	Fixed Assets Cash-in-Hand
4	Purchases A/c Dr. To Mohaideen A/c	20,000	 20,000	Purchase Voucher	Purchase Accounts Sundry Creditors
5	Cash A/c Dr. To Sales A/c	8,000	 8,000	Sales Voucher	Cash-in-Hand Sales Accounts
6	Purchases A/c Dr. To Cash A/c	5,000	 5,000	Purchase Voucher	Purchase Accounts Cash-in-Hand
7	Rony A/c Dr. To Sales A/c	60,000	 60,000	Sales Voucher	Sundry Debtors Sales Accounts
8	Cash A/c Dr. To Bank A/c	9,000	 9,000	Contra Voucher	Cash-in-Hand Bank Accounts
9	Mohaideen A/c Dr. To Bank A/c	10,000	 10,000	Payment Voucher	Sundry Creditors Bank Accounts
10	Cash A/c Dr. To Rony A/c	5,000	 5,000	Receipt Voucher	Cash-in-Hand Sundry Debtors
11	Salaries A/c Dr. To Bank A/c	6,000	 6,000	Payment Voucher	Indirect Expenses Bank Accounts
12	Wages A/c Dr. To Cash A/c	3,000	 3,000	Payment Voucher	Direct Expenses Cash-in-Hand
13	Stationery A/c Dr. To Pandian Ltd. A/c	4,000	 4,000	Journal Voucher	Indirect Expenses Sundry Creditors

Tally.ERP 9 లో లావాదేవీలను నమోదు చేయడానికి, మీరు ఈ క్రింది దశలను అనుసరించాలి.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 338 10-03-2022 15:11:04

1. కంపెనీను రూపొందించడానికి (To create company)

Company Info > Create Company


పేరును Robert అని టైప్ చేసి, మిగిలిన వాటిని అలాగే ఉంచండి మరియు అంగీకరించడానికి 'Yes' ఎంచుకోండి.



పటము 10.9 కంపెనీని రూపొందించుట

2. ఖాతాలను మాత్రమే రూపొందించడం (To maintain accounts only)

Gateway of Tally > F11 Accounting Features > General > Maintain accounts only: Yes > Accept Yes




పటము 10.10 అకౌంటింగ్ లక్షణాలు

3. ఆవర్జా (లెడ్జర్) ఖాతాలను రూపొందించడం (To create ledger accounts)

Gateway of Tally > Masters > Accounts Info > Ledgers > Single Ledger > Create

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 339 10-03-2022 15:11:05




పటము 10.11 ఆవర్జా (లెడ్జర్)ను రూపొందించుట

(i) రాబర్ట్ యొక్క మూలధన ఖాతాను రూపొందించడం

Name (పేరు) : Robert's Capital A/c

Under (కింద): Capital Account

Accept (అంగీకరించు): Yes (అవును)




పటము 10.12 మూలధనం ఖాతాను రూపొందించుట

(ii) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాను రూపొందించడం

Name: State Bank of India A/c

Under: Bank Accounts

Accept: Yes



పటము 10.13 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాను రూపొందించుట


12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 340 10-03-2022 15:11:05

(iii) To ఫర్నిచర్ ఖాతాను రూపొందించడం

Name: Furniture A/c

Under: Fixed Assets

Accept: Yes




పటము 10.14 ఫర్నిచర్ ఖాతాను రూపొందించుట

(iv) To కొనుగోళ్ల ఖాతాను రూపొందించడం

Name: Purchases A/c

Under: Purchase

Accept: Yes




పటము 10.15 కొనుగోళ్ల ఖాతాను రూపొందించుట

(v) To మొహైదీన్ ఖాతాను రూపొందించడం

Name: Mohaideen A/c

Under: Sundry Creditors

Accept: Yes




పటము 10.16 మొహైదీన్ ఖాతాను రూపొందించుట

(vi) To అమ్మకాలు ఖాతాను రూపొందించడం

Name: Sales A/c

Under: Sales Accounts

Accept: Yes



పటము 10.17 అమ్మకాలు ఖాతాను రూపొందించుట


12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 341 10-03-2022 15:11:05

(vii) To రోనీ ఖాతాను రూపొందించడం

Name : Rony A/c

Under: Sundry Debtors

Accept: Yes




పటము 10.18 రోనీ ఖాతాను రూపొందించుట

(viii) To జీతాలు ఖాతాను రూపొందించడం

Name: Salaries A/c

Under: Indirect Expenses

Accept: Yes




పటము 10.19 జీతాలు ఖాతాను రూపొందించుట

(ix) To వేతనాలు ఖాతాను రూపొందించడం

Name: Salaries A/c

Under: Indirect Expenses

Accept: Yes




పటము 10.20 వేతనాలు ఖాతాను రూపొందించుట

(x) To స్టేషనరీ ఖాతాను రూపొందించడం

Name: Stationery A/c

Under: Indirect Expenses

Accept: Yes



పటము 10.21 స్టేషనరీ ఖాతాను రూపొందించుట


12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 342 10-03-2022 15:11:05

(xi) To పాండియన్ లిమిటెడ్ ఖాతాను రూపొందించడం.

Name: Pandian Ltd. A/c

Under:Sundry Creditors

Accept: Yes



పటము 10.22 పాండియన్ కంపెనీ ఖాతాను రూపొందించుట

4. వోచర్లు ద్వారా లావాదేవీలను నమోదు చేయడం

Gateway of Tally > Transactions > Accounting Vouchers

(1) రాబర్ట్ ₹ 1,00,000 మూలధనంతో రవాణా వ్యాపారాన్ని ప్రారంభించాడు.

F6: Receipt voucher

Account (ఖాతా): Cash

Particulars (వివరాలు):


Robert's Capital A/c

(లెడ్జర్ ఖాతాల జాబితా నుండి ఎంచుకోండి)

మూలధన మొత్తాన్ని నమోదు చేయండి: ₹ 1,00,000

Narration : Capital introduced

Accept Yes



పటము 10.23 రసీదు వోచర్‌ను రూపొందించుట

(2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఒక ఖాతా తెరచారు ₹ 30,000 డిపాజిట్ చేశారు.

F4: Contra voucher


Account: State Bank of India

Particulars: Cash

Amount: ₹ 30,000

Narration: Opened bank account in SBI

Accept Yes



పటము 10.24 కాంట్రా వోచర్‌ను రూపొందించుట

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 343 10-03-2022 15:11:06

(3) ₹ 10,000 నగదు చెల్లించి ఫర్నిచర్ కొనుగోలు చేసెను.

F5: Payment voucher


Account: Cash

Particulars: Furniture A/c

Amount: ₹ 10,000

Narration: Furniture bought by cash

Accept Yes



పటము 10.25 చెల్లింపు వోచర్‌ను రూపొందించుట

(4) మొహైదీన్ నుండి అరువు మీద వస్తువులను ₹ 20,000 లకు కొనుగోలు చేశారు.

F9: Purchase voucher


Party A/c name: Mohaideen A/c

Particulars: Purchases A/c

Amount: ₹ 20,000

Narration: Goods purchased on credit from Mohaideen

Accept Yes



పటము 10.26 కొనుగోలు వోచర్‌ను రూపొందించుట

(5) నగదు అమ్మకాలు ₹ 8,000

F8: Sales voucher


Account: Cash

Particulars: Sales A/c

Amount: ₹ 8,000

Narration: Cash sales made

Accept Yes



పటము 10.27 అమ్మకాల వోచర్‌ను రూపొందించుట

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 344 10-03-2022 15:11:06

(6) రత్నం నుండి వస్తువులను కొనడానికి డిపాజిట్ మెషిన్ చెల్లించిన మొత్తం ₹5,000

F9: Purchase voucher


Account: Cash

Particulars: Purchases A/c

Amount: ₹ 5,000

Narration: Cash purchases made

Accept Yes



పటము 10.28 కొనుగోలు వోచర్‌ను రూపొందించుట

(7) రోనీకి అరువు మీద అమ్మిన సరుకులు ₹ 60,000

F8: Sales voucher


Party A/c name: Rony A/c

Particulars: Sales A/c

Amount: ₹ 60,000

Narration: Goods sold on credit to Rony

Accept Yes



పటము 10.29 అమ్మకాల వోచర్‌ను రూపొందించుట

(8) కార్యాలయ ఉపయోగం కోసం బ్యాంకు నుండి తీసుకొన్న నగదు ₹ 9,000

F4: Contra voucher


Account: Cash

Particulars: State Bank of India A/c

Amount: ₹ 9,000

Narration: Cash withdrawn from bank

Accept Yes



పటము 10.30 కాంట్రా వోచర్‌ను రూపొందించుట

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 345 10-03-2022 15:11:06

(9) మొహైదీన్‌కు చెక్కు ద్వారా పాక్షిక చెల్లింపు ₹ 10,000

F5: Payment voucher


Account: State Bank of India

Particulars: Mohaideen A/c

Amount: ₹ 10,000

Narration: Payment made to Mohaideen by cheque

Accept Yes



పటము 10.31 చెల్లింపు వోచర్‌ను రూపొందించుట

(10) రోనీ మొత్తంలో కొంత భాగాన్ని నగదుగా చెల్లించాడు ₹5,000

F6: Receipt voucher


Account: Cash

Particulars: Rony A/c

Amount: ₹ 5,000

Narration: Cash received from Rony

Accept Yes.



పటము 10.32 రసీదు వోచరును రూపొందించుట

(11) ఎలక్ట్రానిక్ లావాదేవీల ద్వారా ఉద్యోగులకు చెల్లించే జీతాలు ₹ 6,000

F5: Payment voucher


Account: State Bank of India

Particulars: Salaries A/c

Amount: ₹ 6,000

Narration: Salaries paid through ECS

Accept Yes



పటము 10.33 చెల్లింపు వోచర్‌ను రూపొందించుట

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 346 10-03-2022 15:11:06

(12) నగదు రూపంలో చెల్లించిన వేతనాలు ₹ 3,000

F5: Payment voucher


Account: Cash

Particulars: Wages A/c

Amount: ₹ 3,000

Narration: Wages paid by cash

Accept Yes



పటము 10.34 చెల్లింపు వోచర్‌ను రూపొందించుట

(13) పాండియన్ లిమిటెడ్ నుండి అరువు మీద స్టేషనరీని కొనుగోలు ₹ 4,000

F7: Journal voucher


Particulars: Stationery

Amount: ₹ 4,000

To Pandian Ltd.

Amount: ₹ 4,000

Narration: Stationery bought on credit from Pandian Ltd.




పటము 10.35 జర్నల్ వోచర్‌ను రూపొందించుట

5. నివేదికలను చూడటానికి

(i) అంకణా (ట్రయల్ బ్యాలెన్స్) చూడటానికి

Gateway of Tally > Reports > Display > Trial Balance > AltF1 (detailed)



పటము 10.36 అంకణా (ట్రయల్ బ్యాలెన్స్)


12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 347 10-03-2022 15:11:07

(ii) లాభనష్టాల ఖాతాను చూడటానికి

F10: A/c Reports > Profit & Loss A/c > AltF1 (detailed)

లేదా

Gateway of Tally > Reports > Profit & Loss A/c > AltF1 (detailed)




పటము 10.37 లాభనష్టాల ఖాతా

(iii) ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) చూడటానికి

F10: A/c Reports > Balance Sheet > AltF1 (detailed)

(లేదా)

Gateway of Tally > Reports > Balance Sheet > AltF1 (detailed)



పటము 10.38 ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)


12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 348 10-03-2022 15:11:07

(iv) నిష్పత్తి విశ్లేషణను చూడటానికి

F10: A/c Reports > Ratio Analysis

లేదా

Gateway of Tally > Reports > Ratio Analysis




పటము 10.39 నిష్పత్తి విశ్లేషణ

(v) రోజువారీ పుస్తకం చూడటానికి

F10: A/c Reports > Day Book > AltF1 (detailed)

లేదా

Gateway of Tally > Reports > Display> Day Book > AltF1 (detailed)



పటము 10.40 రోజువారీ పుస్తకం

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 349 10-03-2022 15:11:07

ఆచరణాత్మక సమస్య : 2

బ్రైట్ పుస్తకాల నుండి 1-4-2018 న ఈ క్రింది ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయబడింది.

అప్పులు	₹	ఆస్తులు	₹
మూలధనం	2,26,000	యంత్రాలు	1,00,000
వివిధ రుణదాతలు:		ఫర్నిచర్	10,000
రమేష్ ఖాతా	24,000	సరుకు నిల్వ	20,000
		వివిధ రుణగ్రస్తులు :	
		శంకర్	50,000
		చేతిలో నగదు	15,000
		బ్యాంకులో నగదు	55,000
	2,50,000		2,50,000

ఆ సంవత్సరంలో జరిగిన లావాదేవీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

(ఎ) నగదు ద్వారా చెల్లించిన వేతనాలు ₹ 2,000
(బి) చెక్ ద్వారా చెల్లించిన అద్దె ₹ 5,000
(సి) నగదు కొనుగోళ్లు ₹ 3,000
(డి) ఎంథామరై నుండి అరువు మీద కొనుగోలు చేసిన వస్తువులు ₹ 15,000
(ఇ) పుష్పరాజుకు అరువు మీద అమ్మిన వస్తువులు ₹ 25,000
(ఎఫ్) చెక్కు ద్వారా సెంథామరైకి చెల్లింపు ₹ 5,000
(జి) శంకర్ నుండి అందుకున్న నగదు ₹ 30,000
(హెచ్) నగదు అమ్మకాలను చేపట్టారు ₹ 6,000
(ఐ) యంత్రంపై తరుగుదల 10%
(జె) 31.03.2019న ముగింపు సరుకు ₹ 15,000

Tally-సహాయంతో 31-3-2019తో ముగిసిన సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

జవాబు:

ఈ దశలను అనుసరించడం ద్వారా లావాదేవీలను Tally.ERP 9 లో నమోదు చేయవచ్చు:

1. కంపెనీను సృష్టించడం (To create company)

Company Info > Create Company

పేరును బ్రైట్ అని టైప్ చేసి, మిగతా అన్ని వివరాలను అలాగే ఉంచండి మరియు అంగీకరించడానికి 'అవును' (Yes) ఎంచుకోండి.

2. ఖాతాలను మాత్రమే నిర్వహించడం (To maintain accounts only)


Gateway of Tally > F11 Accounting Features > General > Maintain accounts only: Yes > Accept Yes

3. ప్రారంభ నిల్వలతో ఆవర్జా ఖాతాలను సృష్టించడం (To create ledger accounts with opening balances)

Gateway of Tally > Masters > Accounts Info > Ledgers > Single Ledger > Create

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 350 10-03-2022 15:11:07

Creation of	Name	Under	Opening balance	Accept
Bright's Capital A/c	Bright's Capital A/c	Capital Account	2,26,000	Yes
Ramesh A/c (Sundry creditors)	Ramesh A/c	Sundry Creditors	24,000	Yes
Machinery A/c	Machinery A/c	Fixed Assets	1,00,000	Yes
Furniture A/c	Furniture A/c	Fixed Assets	10,000	Yes
Opening stock	Opening stock	Stock-in-Hand	20,000	Yes
Shankar A/c (Sundry debtors)	Shankar A/c	Sundry Debtors	50,000	Yes
Cash in hand	Cash	Cash-in-Hand	15,000	Yes
Cash at bank	Bank	Bank Accounts	55,000	Yes



పటము 10.41 బ్రైట్ యొక్క మూలధనం ఖాతాను రూపొందించుట

గమనిక

నగదు ఖాతా ఇప్పటికే నిర్వచించబడినందున మీరు దీన్ని రూపొందించవలసిన అవసరం లేదు. నగదు ఖాతాను మార్చడం ద్వారా మరియు ప్రారంభ నిల్వను మాత్రమే నమోదు చేయండి.

ప్రారంభ నగదు నిల్వ నమోదు చేయడానికి:


Gateway of Tally > Masters > Accounts Info > Ledgers > Single Ledger > Alter

మీకు తెలుసా?

లావాదేవీని తొలగించడానికి లేదా సవరించడానికి:


Gateway of Tally > Reports > Display > Day Book >(తొలగించడానికి లేదా సవరించడానికి వోచర్‌ను ఎంచుకోండి) Delete or make changes and Accept > Yes

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 351 10-03-2022 15:11:07



పటము 10.42 ప్రారంభ నగదు బ్యాలెన్స్ రికార్డింగ్

లెడ్జర్లను రూపొందించిన తరువాత మరియు లెడ్జర్ ఖాతాలలో ప్రారంభ నిల్వలను నమోదు చేసిన తరువాత బ్రైట్ యొక్క ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) క్రింది పటములో చూపిన విధంగా కనిపిస్తుంది:



పటము 10.43 ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్)

4. లావాదేవీల కోసం అవర్జా ఖాతాలను రూపొందించడం

Creation of	Name	Under	Accept
Wages A/c	Wages A/c	Direct Expenses	Yes
Rent A/c	Rent A/c	Indirect Expenses	Yes
Purchases A/c	Purchases A/c	Purchases Accounts	Yes
Senthamarai A/c	Senthamarai A/c	Sundry Creditors	Yes
Sales A/c	Sales A/c	Sales Accounts	Yes
Pushparaj A/c	Pushparaj A/c	Sundry Debtors	Yes
Depreciation A/c	Depreciation A/c	Indirect Expenses	Yes

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 352 10-03-2022 15:11:07

5. వోచర్లు ద్వారా లావాదేవీలను నమోదు చేయడం

Gateway of Tally > Transactions > Accounting Vouchers

ఉదాహరణ: నగదు ద్వారా చెల్లించే వేతనాలు ₹ 2,000

F5: Payment voucher

Account: Cash

Particulars: Wages A/c

Amount: ₹ 2,000

Narration: Wages paid by cash Accept Yes

అదే విధంగా ఇతర లావాదేవీలను నమోదు చేయండి. సెంథామరైకు చెల్లింపు అద్దె మరియు చెల్లింపు కోసం చెల్లింపు వోచర్‌ను ఉపయోగించండి.


సెంథామరై నుండి అరువు కొనుగోళ్లు మరియు నగదు కొనుగోలు చేయడానికి కొనుగోలు వోచర్‌ను ఉపయోగించండి.

పుష్పరాజ్ నగదు అమ్మకాలకు మరియు అరువు అమ్మకాల కోసం అమ్మకాల వోచర్ ఉపయోగించండి.
శంకర్ నుండి అందుకున్న నగదు కోసం వసూళ్లు వోచర్ ఉపయోగించండి.
తరుగుదల కోసం జర్నల్ వోచర్ ఉపయోగించండి.

ముగింపు స్టాక్ నమోదు చేయడానికి (To record closing stock)

అకౌంటింగ్ లక్షణాలలో 'ఖాతాలను మాత్రమే నిర్వహించండి 'అవును' మరియు 'సమగ్రఖాతాలను మరియు సరకునిల్వ 'లేదు'గా ఎంపిక చేయండి. అందువలన, సరుకు ఖాతాను మార్చడం ద్వారా ముగింపు సరుకును నమోదు చేయాలి మరియు సరుకు మూసివేసే తేదీని నమోదు చేసేటప్పుడు, సరుకు ప్రారంభించిన తేదీని నమోదు చేయాలి. క్రింది దశలను అనుసరించాలి:

Gateway of Tally > Masters > Accounts Info > Ledgers > Single Ledger > Alter > Stock > Closing balance > Date (opening date) > Amount > Accept Yes



పటము 10.44 ముగింపు సరుకు నమోదు చేయడం

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 353 10-03-2022 15:11:07


6. నివేదికలను చూడటానికి

(i) లాభనష్టాల ఖాతాను చూడటానికి

F10: A/c Reports > Profit & Loss A/c > AltF1 (detailed)

లేదా

Gateway of Tally > Reports > Profit & Loss A/c > AltF1 (detailed)




పటము 10.45 లాభనష్టాల ఖాతా

(ii) ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) చూడటానికి

F10: A/c Reports > Balance Sheet > AltF1 (detailed)

లేదా

Gateway of Tally > Reports > Balance Sheet > AltF1 (detailed)



పటము 10.46 ఆస్తి అప్పుల పట్టి

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 354 10-03-2022 15:11:07

విద్యార్థుల కార్యాచరణ

కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థకు విరుద్ధంగా చేతితో రాసిన అకౌంటింగ్ గురించి చర్చించండి.

గుర్తుంచుకోవలసిన విషయాలు

- స్వయంచాలక అకౌంటింగ్ వ్యవస్థ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ సహాయంతో ఎప్పటికప్పుడు అకౌంటింగ్ రికార్డులను నిర్వహించే ఒక పద్ధతి.
- గేట్వే ఆఫ్ టాలీ అనేది ప్రారంభ తెర Tally ప్రవేశ ద్వారం వద్ద ఉంది. లావాదేవీలు మరియు నివేదికలు వంటి జాబితా ఎంపికలతో ఇది కుడి వైపున ప్రదర్శించబడుతుంది.
- అకౌంటింగ్ సమూహం ఒకే లక్షణాలతో ఆవర్జా ఖాతాల సమాహారం.
- Tally–కి రెండు ముందే నిర్వచించిన లెడ్జర్లు ఉన్నాయి, నగదు మరియు లాభం మరియు నష్టం ఖాతాలు.
- వసూళ్లు, చెల్లింపు, అమ్మకాలు, కొనుగోళ్లు మొదలైన వివిధ రకాల వోచర్‌లను Tally–లో లావాదేవీలను నమోదు చేయడానికి ఉపయోగించవచ్చు.
- బ్యాంకు ఖాతాలోకి నగదు జమ చేయడం మరియు బ్యాంకు ఖాతా నుండి నగదు ఉపసంహరించుకోవడం కాంట్రా వోచర్‌లో నమోదు చేయబడతాయి.
- తరుగుదల, రాని బాకీలకు నిధి ఏర్పాట్లు , పద్దుల సవరణ వంటి లావాదేవీలను నమోదు చేయడానికి జర్నల్ వోచర్లను ఉపయోగిస్తారు.

స్వీయ పరీక్ష ప్రశ్నలు

W0GZD

I బహుళ ఎంపిక ప్రశ్నలు

సరియైన సమాధానం ఎన్నుకొనుము.

1. వినియోగించే వారి అవసరాలకు అనుగుణంగా తయారుచేసిన అకౌంటింగ్ నివేదిక
   (అ) సాధారణ అకౌంటింగ్ నివేదిక (ఆ) ప్రత్యేక ప్రయోజన నివేదిక
   (ఇ) ట్రయల్ బ్యాలెన్స్ (ఈ) ఆస్తి అప్పుల పట్టి
2. ఫంక్షన్ F11 కోసం ఉపయోగించబడుతుంది.
   (అ) కంపెనీ లక్షణాలు (ఆ) అకౌంటింగ్ వోచర్లు (ఇ) కంపెనీ నిర్మాణం (ఈ) వీటిలో ఏదీ లేదు
3. Tally సమూహాలు, లెడ్జర్లు మరియు వోచర్ రకాలను ఏ ఉప జాబితా ప్రదర్శిస్తుంది?
   (అ) ఇన్వెంటరీ వోచర్లు (ఆ) అకౌంటింగ్ వోచర్లు (ఇ) కంపెనీ సమాచారం (ఈ) ఖాతా సమాచారం
4. Tally-లో ముందే నిర్వచించిన లెడ్జర్ (లు) ఏమిటి?
   (i) నగదు (ii) లాభం మరియు నష్టం ఖాతా (iii) మూలధనం ఖాతా
   (అ) (i) మాత్రమే (ఆ) (ii) మాత్రమే
   (ఇ) (i) మరియు (ii) రెండూ (ఈ) (ii) మరియు (iii) రెండూ
5. కాంట్రా వోచర్ దేనికి ఉపయోగించబడుతుంది?
   (అ) నాయకత్వ నమోదు (ఆ)కార్యాలయవినియోగంకోసంబ్యాంకునుండినగదుఉపసంహరించుకోవడం
   (ఇ) నివేదికలు (ఈ) క్రెడిట్ మీద ఆస్తుల కొనుగోలు
6. కింది వాటిలో ఏది Tally–లో ముందే నిర్వచించబడిన సమూహం కాదు?
   (అ) అనామతు ఖాతా (ఆ) చెల్లించాల్సిన ఖర్చు (ఇ) అమ్మకాల ఖాతా (ఈ) పెట్టుబడులు

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 355 10-03-2022 15:11:08

7. జీతం ఖాతా క్రింది వాటిలో ఏది వస్తుంది?
(అ) ప్రత్యక్ష ఆదాయాలు (ఆ) ప్రత్యక్ష ఖర్చులు (ఇ) పరోక్ష ఆదాయాలు (ఈ) పరోక్ష ఖర్చులు

8. కార్యాలయ వినియోగం కోసం ₹ 25,000 బ్యాంకు నుండి తీసుకొన్నది. ఈ లావాదేవీలు ఏ రకమైన వోచర్‌లో నమోదు చేయబడుతుంది?
(అ) కాంట్రా వోచర్ (ఆ) వసూళ్లు వోచర్ (ఇ) చెల్లింపు వోచర్ (ఈ) అమ్మకాల వోచర్

9. ఫర్నిచర్ యొక్క అరువు కొనుగోలు Tally-లో ఏ రకమైన వోచర్‌లో నమోదు చేయబడుతుంది?
(అ) వసూళ్లు వోచర్ (ఆ) చిట్టా వోచర్ (ఇ) కొనుగోలు వోచర్ (ఈ) చెల్లింపు వోచర్

10. గేట్వే ఆఫ్ టాలీ నుండి అంకణా (ట్రయల్ బ్యాలెన్స్) చూడటానికి ఈ క్రింది ఎంపికలలో ఏది ఉపయోగించబడుతుంది?
(అ) Gateway of Tally -> Reports -> Trial Balance
(ఆ) Gateway of Tally -> Trial Balance
(ఇ) Gateway of Tally -> Reports -> Display -> Trial Balance
(ఈ) వీటిలో ఏదీ లేదు

సమాధానాలు :

1(ఆ)	2 (అ)	3 (ఈ)	4 (ఇ)	5 (ఆ)	6 (ఆ)	7 (ఈ)	8 (అ)	9 (ఆ)	10 (ఇ)

II చాలా చిన్న సమాధానం ప్రశ్నలు

1. స్వయంచాలక అకౌంటింగ్ వ్యవస్థ అంటే ఏమిటి?
2. అకౌంటింగ్ నివేదికలు ఏవి?
3. ఏదైనా ఐదు అకౌంటింగ్ నివేదికలను పేర్కొనండి.
4. అకౌంటింగ్ సమాచార వ్యవస్థ అంటే ఏమిటి?
5. Tally.ERP 9 లోని సమూహం ఏమిటి?

III చిన్న సమాధానం ప్రశ్నలు

1. అకౌంటింగ్ వోచర్లపై సంక్షిప్తగా రాయండి.
2. Tally.ERP 9 లో ముందుగా నిర్వచించిన ఆవర్జాలు ఏవి?
3. Tally.ERP 9 లో సాధారణంగా ఉపయోగించే రసీదు రకాలను పేర్కొనండి.
4. Tally.ERP 9 లో లాభం మరియు నష్టం నివేదికను ఎలా చూడాలో వివరించండి.
5. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ యొక్క ఏవైనా ఐదు అనువర్తనాలను వివరించండి.

IV అభ్యాసము

1. కింది లావాదేవీలను టాలీ–లో నమోదు చేయండి.

(ఎ) దేవి ₹ 4,00,000 మూలధనంతో వ్యాపారాన్ని ప్రారంభించింది.

(బి) ఇండియన్ బ్యాంకులో ఒక ఖాతా తెరచి ₹ 60,000 డిపాజిట్ చేసింది.

(సి) ₹ 15,000 నగదు చెల్లించి ఫర్నిచర్ కొనుగోలు చేసింది.

(డి) సుమతి నుండి అరువు మీద వస్తువులను ₹ 50,000 లకు కొనుగోలు చేశారు.

(ఇ) నగదు అమ్మకాలు ₹ 10,000.

(ఎఫ్) రాజు నుండి వస్తువులను కొనుగోలు చేసి, ₹ 5,000 చెక్కు ద్వారా చెల్లించారు.

(జి) అరుణ్‌కి అరువు మీద అమ్మిన వస్తువులు ₹ 70,000.

(హెచ్) కార్యాలయ వినియోగం కోసం ₹ 25,000 బ్యాంకు నుండి డబ్బును ఉపసంహరించుకొన్నది.

(ఐ) సుమతికి చెక్కు ద్వారా కొంత చెల్లించినది ₹ 30,000.

(జె) అరుణ్ చెల్లించిన నగదు ₹ 10,000.

(కె) ఇసిఎస్ ద్వారా ఉద్యోగులకు చెల్లించిన జీతాలు ₹ 36,000.

(ఎల్) నగదు ద్వారా చెల్లించిన ₹ 6,000 కొనుగోలు రవాణా.

(ఎం) అరువు పై ముత్తు కంపెనీ నుండి కొనుగోలు చేసిన కంప్యూటర్ ₹ 44,000.

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 356 10-03-2022 15:11:08

2. పెర్ల్ పుస్తకాల నుండి 1-4-2018 న ఈ క్రింది ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయబడింది.

అప్పులు	₹	ఆస్తులు	₹
మూలధనం	1,60,000	భవనాలు	40,000
వివిధ రుణదాతలు:		ఫర్నిచర్	20,000
మాయ ఖాతా	20,000	సరుకు నిల్వ	10,000
		వివిధ రుణగ్రస్తులు :	
		పీటర్	20,000
		చేతిలో నగదు	30,000
		బ్యాంకులో నగదు	60,000
	1,80,000		1,80,000

ఆ సంవత్సరంలో జరిగిన లావాదేవీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

(ఎ) నగదు ద్వారా చెల్లించిన వేతనాలు ₹ 4,000.
(బి) చెక్కు ద్వారా చెల్లించిన జీతాలు ₹ 10,000.
(సి) నగదు కొనుగోళ్లు ₹ 4,000.
(డి) యాసిని నుండి అరువు మీద కొనుగోలు చేసిన వస్తువులు ₹ 30,000.
(ఇ) జ్యోతికి అరువుకు అమ్మిన వస్తువులు ₹ 40,000.
(ఎఫ్) NEFT ద్వారా యాసినికి చేసిన చెల్లింపు ₹ 6,000.
(జి) పీటర్ నుండి అందుకున్న నగదు ₹ 10,000.
(హెచ్) నగదు అమ్మకాలు ₹ 4,000.
(ఐ) భవనాలలో తరుగుదల 20% ఏర్పాటు చేయండి.
(జె) 31.03.2019 న ముగింపు సరుకు ₹ 9,000.

Tally సహాయంతో 31-3-2019 తో ముగిసిన సంవత్సరానికి వర్తకపు మరియు లాభనష్టాల ఖాతా మరియు ఆస్తి అప్పుల పట్టి (బ్యాలెన్స్ షీట్) తయారు చేయండి.

సందర్భ పరిశీలన

వెంకట్ 20 సంవత్సరాలకు పైగా పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్ నడుపుతున్నాడు. నాణ్యత మరియు సేవతో వినియోగదారులు సంతృప్తి చెందారు. ఫలితంగా అతను వివిధ ప్రాంతాలలో మరికొన్ని డిపార్ట్‌మెంటల్ దుకాణాలను ప్రారంభించాడు. ప్రస్తుతం అతని దుకాణంలో 50 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. అతను అన్ని రికార్డులను చేతివ్రాతలో నిర్వహిస్తున్నాడు. వ్యాపారం పెరిగినందున సంస్థను సమర్థవంతంగా నడపడం వెంకట్‌కు కష్టమనిపిస్తుంది. ఇటీవల వ్యాపారంలో మాస్టర్స్ డిగ్రీ సంపాదించిన అతని కుమార్తె లత, తన తండ్రికి వ్యాపారంలో సహాయం చేయాలని యోచిస్తోంది. ఆమె ఈ క్రింది సమస్యలను గుర్తించింది:

- కొన్ని జాబితాలు లేవు, కానీ దానికి ఆధారాలు లేవు.
- నగదు ప్రవాహం సమస్య కానప్పటికీ సరఫరాదారులకు చెల్లింపులు ఆలస్యం అయ్యాయి.
- కొన్ని వస్తువులు అన్ని దుకాణాల్లో అధికంగా కొనుగోలు చేయబడతాయి.
- ఇటీవల తెరిచిన శాఖలలో అత్యధికంగా అమ్ముడుపోయే కొన్ని వస్తువులు నిల్వలేదు.
- ఖర్చుపై నియంత్రణ లేదు.

ఈ పరిస్థితి కొనసాగితే, సంస్థ తన ప్రతిష్టను కోల్పోవచ్చు మరియు నష్టాలను చవిచూడవచ్చని లత భావిస్తున్నారు. ఈ సమస్యలను అధిగమించడానికి కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ అవసరమని ఆమె గట్టిగా భావిస్తున్నారు. కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ సహాయంతో ఈ సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చని మీరు అనుకుంటున్నారా? మీరు అలా అనుకుంటే, మీ అభిప్రాయాన్ని సమర్థించుకోండి.

మరింత అన్వేషించడానికి

Tally మాత్రమే అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉందా? మరికొన్ని అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ అనువర్తనాలను అన్వేషించండి మరియు కనుగొనండి.

పరిశీలనా గ్రంథాలు :

Official Guide to Financial Accounting using Tally.ERP 9, Tally Education Private Limited, BPB Publications, Bengaluru

12th_Accountancy_Telugu_Meduim_Unit_10.indd 357 10-03-2022 15:11:08

పదకోశము
GLOSSARY

Accounting features	అకౌంటింగ్ లక్షణాలు
Accounting groups	అకౌంటింగ్ సమూహాలు
Accounting information system	అకౌంటింగ్ సమాచార వ్యవస్థ
Accounting ratios	అకౌంటింగ్ నిష్పత్తులు
Accounting reports	అకౌంటింగ్ నివేదికలు
Accounting software	అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్
Accumulated loss	సంచిత నష్టం
Accumulated profit	సంచిత లాభం
Additional capital	అదనపు మూలధనం
Administrative expenses	పరిపాలనాపరమైన ఖర్చులు
Admission of partner	భాగస్తుని ప్రవేశం
Allotment money	కేటాయింపు సొమ్ము
Annuity table	వార్షిక పట్టిక
Application money	దరఖాస్తు సొమ్ము
Authorised capital	అధీకృత మూలధనం
Automated accounting system	స్వయంచాలక అకౌంటింగ్ వ్యవస్థ
Average profit	సగటు లాభం
Average stock	సరాసరి సరుకు నిల్వ
Bills payable account	చెల్లించవలసిన బిల్లుల ఖాతా
Bills receivable account	స్వీకరించదగిన బిల్లుల ఖాతా
Bonus issue	బోనస్ వాటాల జారీ
Called up capital	పిలిచిన మూలధనం
Calls in advance	ముందుగా పిలిచిన పిలుపులు
Calls in arrears	పిలుపుల సొమ్ము బకాయి
Capital gearing ratio	మూలధన గేరింగ్ నిష్పత్తి
Capital ratio	మూలధన నిష్పత్తి
Capital reserve	మూలధన రిజర్వు
Capitalisation	మూలధనీకరణ
Cash and cash equivalents	నగదు లేదా నగదుకు సమానమైనవి
Closing capital	ముగింపు మూలధనం
Common seal	అధికార ముద్ర
Common size balance sheet	సాధారణ పరిమాణం అస్తి అప్పుల పట్టి
Common size income statement	సాధారణ పరిమాణం ఆదాయ నివేదిక
Company	కంపెనీ
Company features	కంపెనీ లక్షణాలు
Comparative balance sheet	తులనాత్మక బ్యాలెన్స్ షీట్
Comparative income statement	తులనాత్మక ఆదాయ నివేదిక
Comparative statement	తులనాత్మక ప్రకటన
Computerised accounting system	కంప్యూటరీకరించిన అకౌంటింగ్ వ్యవస్థ
Continuing partner	కొనసాగుతున్న భాగస్వామి
Contra voucher	ఎదురు వోచర్
Cost of revenue from operations	కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయ వ్యయం

Creditors account	రుణదాతల ఖాతా
Creditors turnover ratio	రుణదాతల టర్నోవర్ నిష్పత్తి
Current account	కరెంటు ఖాతా
Current assets	ప్రస్తుత ఆస్తులు
Current investments	ప్రస్తుత పెట్టుబడులు
Current liabilities	ప్రస్తుత అప్పులు
Current ratio	ప్రస్తుత నిష్పత్తి/ చర నిష్పత్తి
Current year	ప్రస్తుత సంవత్సరం
Death of a partner	భాగస్వామి మరణం
Debentures	డిబెంచర్లు
Debt collection period	రుణ సేకరణ కాలం
Debt equity ratio	ఈక్విటీ నిష్పత్తి
Debt payment period	రుణ చెల్లింపు కాలం
Debtors account	రుణగ్రస్తుల ఖాతా
Debtors turnover ratio	రుణగ్రస్తుల టర్నోవర్ నిష్పత్తి
Donation	విరాళం
Drawings	సొంత వాడకాలు
Entrance fees	ప్రవేశ రుసుము
Equity shares	ఈక్విటీ వాటాలు
Executor's account	ఎగ్జిక్యూటర్ ఖాతా
Expenses payable	చెల్లించాల్సిన ఖర్చులు
Face value	ముఖ విలువ
Fictitious asset	కల్పిత ఆస్తి
Final call money	తుది పిలుపు సొమ్ము
Financial statement analysis	ఆర్థిక నివేదికల విశ్లేషణ
Financial statements	ఆర్థిక నివేదికలు
Firm	సంస్థ
First call money	మొదటి పిలుపు సొమ్ము
Fixed assets turnover ratio	స్థిర ఆస్తుల టర్నోవర్ నిష్పత్తి
Fixed capital	స్థిర మూలధనం
Fluctuating capital	అస్థిర మూలధనం
Forfeiture of shares	వాటాల జప్తు
Gaining ratio	లబ్ధి నిష్పత్తి
Gateway of Tally	గేట్వే ఆఫ్ టాలీ
General reserve	సాధారణ రిజర్వు
Goodwill	గుడ్‌విల్
Gross profit ratio	స్థూల లాభ నిష్పత్తి
Income and expenditure account	ఆదాయ – వ్యయాల ఖాతా
Income received in advance	ముందుగా పొందిన ఆదాయం
Incoming partner	ప్రవేశించే భాగస్తుడు
Incomplete records	అసంపూర్ణ రికార్డులు
Intangible asset	కనిపించని ఆస్తి
Interest on capital	మూలధనంపై వడ్డి
Interest on drawings	సొంత వాడకాలపై వడ్డి

12th-Accountancy_Telugu_Meduim_Glossary.indd 358 10-03-2022 15:13:26

Inventories	సరుకు నిల్వ
Inventory turnover ratio	సరకు నిల్వ టర్నోవర్ నిష్పత్తి
Issued capital	జారీ చేసిన మూలధనం
Joint stock company	జాయింట్ స్టాక్ కంపెనీ
Journal voucher	చిట్టా వోచర్
Legacy	వారసత్వం/వీలునామా
Liquidity	ద్రవ్యత
Long term solvency	దీర్ఘకాలిక ఆర్థిక స్తోమత
Memorandum revaluation account	మెమోరాండం రీవాల్యుయేషన్ ఖాతా
Minimum subscription	కనీసపు చందా
Net profit ratio	నికర లాభ నిష్పత్తి
Net tangible assets	నికర కంటికి కనబడే ఆస్తులు
Net worth method	నికర విలువ పద్ధతి
New partner	క్రొత్త భాగస్తుడు
New profit ratio	క్రొత్త లాభ నిష్పత్తి
Non operating expenses	నిర్వహణేతర ఖర్చులు
Non operating income	నిర్వహణేతర ఆదాయం
Non recurring expenses	పునరావృతం కాని ఖర్చులు
Non recurring incomes	పునరావృతం కాని ఆదాయాలు
Non-current investments	దీర్ఘకాలిక పెట్టుబడులు
Normal profit	సాధారణ లాభం
Not-for profit organization	లాభాపేక్షలేని సంస్థలు
Number of years of purchase	కొనుగోలు చేసిన సంవత్సరాల సంఖ్య
Old partner	పాత భాగస్తుడు
Old ratio	పాత నిష్పత్తి
Opening capital	ప్రారంభ మూలధనం
Operating cost ratio	నిర్వహణ వ్యయ నిష్పత్తి
Operating expenses	నిర్వహణ వ్యయం
Operating profit	నిర్వహణ లాభం
Outgoing partner	విరమించే భాగస్తుడు
Over subscription	అధిక చందాలు
Paid up capital	చెల్లించిన మూలధనం
Partner	భాగస్తుడు
Partner's loan account	భాగస్వామి యొక్క రుణ ఖాతా
Partnership	భాగస్వామ్యం
Payments	చెల్లింపులు
Payments voucher	చెల్లింపుల రసీదు
Perpetual succession	శాశ్వత వారసత్వం
Preference shares	అధిక్యపు వాటాలు
Previous year	మునుపటి సంవత్సరం
Private company	ప్రైవేట్ సంస్థ
Private placement	ప్రైవేట్ ప్లేస్‌మెంట్
Pro rata allotment	ప్రో రాటా కేటాయింపు
Profit	లాభం
Profit and loss appropriation account	లాభనష్టాల వినియోగిత ఖాతా
Profit and loss suspense account	లాభనష్టాల అనామతు ఖాతా

Profitability	లాభదాయకత
Proprietory ratio	యాజమాన్య నిష్పత్తి
Prospectus	పరిచయ పత్రం
Public company	పబ్లిక్ కంపెనీ
Public issue	ప్రజలకు నేరుగా వాటాల జారీ
Purchase voucher	కొనుగోలు వోచర్
Quick ratio	శీఘ్ర నిష్పత్తి
Ratio analysis	నిష్పత్తి విశ్లేషణ
Receipts	వసూళ్లు
Receipts and payments account	వసూళ్లు మరియు చెల్లింపుల ఖాతా
Receipts voucher	వసూళ్లు వోచర్
Reserve capital	రిజర్వు మూలధనం
Reserves and surplus	రిజర్వులు మరియు మిగులు
Retirement of a partner	భాగస్వామి పదవీ విరమణ
Return on investment	పెట్టుబడి పై రాబడి
Revaluation account	పునర్మూల్యాంకన ఖాతా
Revaluation loss	పునర్మూల్యాంకన నష్టం
Revaluation profit	పునర్మూల్యాంకన లాభం
Revenue from operations	కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం
Right issue	రైట్ ఇష్యూ
Sacrificing ratio	త్యాగ నిష్పత్తి
Sales voucher	అమ్మకాల రశీదు
Securities premium	సెక్యూరిటీస్ ప్రీమియం
Selling and distribution expenses	అమ్మకం మరియు పంపిణీ ఖర్చులు
Share capital	వాటా మూలధనం
Shareholders funds	వాటాదారుల నిధులు
Shares	వాటాలు
Short term borrowings	స్వల్పకాలిక రుణాలు
Short term solvency	స్వల్పకాలిక ఆర్థిక స్తోమత
Single entry system	ఒంటి పద్దు విధానం
Solvency	అప్పు తీర్చే సామర్థ్యం/ ఆర్థిక స్తోమత
Statement of affairs	వ్యవహారాల నివేదిక
Subscribed capital	చందాయైన మూలధనం
Subscriptions	చందాలు
Subsequent year	తదుపరి సంవత్సరం
Super profit	అధిక లాభం
Tangible fixed assets	కంటికి కనబడే స్థిర ఆస్తులు
Trade payables	వాణిజ్య చెల్లింపులు
Trade receivables	వాణిజ్య రాబడులు
Under subscription	తక్కువ చందాలు
Undistributed profits and reserves	పంపిణీ చేయని లాభాలు మరియు రిజర్వులు
Unlimited liability	అపరిమిత బాధ్యత
Voucher	వోచర్/రసీదు
Weighted average profit	భారిత సగటు లాభం
Workmen compensation fund	కార్మికుల పరిహార నిధి

12th-Accountancy_Telugu_Meduim_Glossary.indd 359 10-03-2022 15:13:26

Higher Secondary - Class XII - Accountancy
List of Reviewers & Translators
TELUGU MEDIUM

Academic Coordinators

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

K.Chandrasekaran,
Lecturer, DIET,
Chennai.

Reviewers

G. Jaya Chandran,
P.G.T. Assistant (Commerce),
Dr.R.K.B.H.S.S, Thiruthani,
Thiruvallur District

Translators

G. Sasidhar,
P.G.T. Assistant (Commerce),
G.B.H.S.S, Pallipat
Thiruvallur District.

Rajendra Reddy
P.G.T. Assistant (Commerce),
R.V. B. H. S. S, Hosur
Krishnagiri District.

V.V. Neeraja,
B.T. Assistant (Social Science)
C.H.S, Nammalwarpet,
Chennai-12.

ICT

D. Vasuraj
P.GT. & H.O.D., (Maths),
KRM Public School, Chennai.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha

Wrapper Design

Kathir Arumugam

In-House QC

Ashok kumar
Rajesh Thangapan
Daniel
Yuvaraj Ravi
Santhiyavu Stephen
Porselvan
Balasubramani

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:

12th-Accountancy_Telugu_Meduim_Glossary.indd 360 10-03-2022 15:13:26